


బాలగంగాధర్‌తిలక్



ఉధమ్‌సింగ్



ఇది స్వాతంత్ర్యమా ?
బానిసత్వమా ?

వ్యాఖ్యాత
శ్రీరాజీవ్ దీక్షిత్

పుస్తక అనువాదము
అనంతకుమార్, D.F.T.,



శ్రీరాజీవ్ దీక్షిత్

భరతమాత ముద్దుబిడ్డ "శ్రీ రాజీవ్ దీక్షిత్" భారతదేశం యొక్క పరిపూర్ణస్వాతంత్ర్యాన్ని కాంక్షించి తన జీవితాన్ని పణంగా పెట్టి ఎంతో విలువైన, అమూల్యమైన, అతి రహస్యమైన సమాచారాన్ని ఆధారాలతో సేకరించి, వారి ప్రసంగాలతో జనులందరినీ చైతన్య పరచటానికి ప్రయత్నించిన వీరపుత్రుడు "శ్రీ రాజీవ్ దీక్షిత్" కానీ, ఈ స్వచ్ఛమైన దేశభక్తుడు, వీరమరణం పొందాడు, అయినా వీరి పరిశోధన, అనేక చోట్ల జరిపిన ప్రవచనాలు. పలు భాషలలో అందరికీ అందుతున్నాయి వాటిలో నుండి 1997వ సం॥లో జరిపిన అనేక ప్రవచనాల సమాచారమే ఈ "ఇది స్వాతంత్ర్యమా బానిసత్వమా" **ఇది గతించిన చరిత్ర కాదు. ఈనాటికీ జరుగుతున్న ఆనాటి చరిత్ర**, ఇందులోని విషయాలు ఎవ్వరినీ నొప్పించేవిగా భావించకండి, ఆలోచింపచేసేవిగా స్వీకరించండి. అందరూ బాగుండాలనే ఆకాంక్షతో ఈ ప్రవచనాలను పుస్తక రూపం తీసుకురావడం జరిగింది.

అనంతకుమార్
D.F.T.,

ఇది

పరిచయం. ఉపోద్ఘాతం. మంచిమాట.
ముందుమాట. వెనుకమాట.

ఇలాంటి మాటలతో సమయాన్ని గడిపే అవకాశమూ పరిస్థితీ
ఈ గ్రంథానికి లేవు.

అన్ని మాటలకూ, అందరికీ సమాధానమే.

ఇది స్వాతంత్ర్యమా ?

బానిసత్వమా .... ?

అనంతకుమార్, D.F.T.

ముద్రణ : 2015, విజయదశమి

ప్రతులు : 1000

ప్రతులకు : **అనంతకుమార్, D.F.T.**
ఆరోగ్యమే మహాభాగ్యము,
(ప్రకృతి జీవన విధానము)
డోర్ నెం. 12-25-93,
గణేష్ మహల్ రోడ్,
వెంకట సుబ్బమ్మ హాస్పటల్ ప్రక్కన,
కొత్తపేట, గుంటూరు - 522 001.
ఫోన్ : 92909 51930
MAIL : ANANTH.N.IDHI@GMAIL.COM

ప్రతులకు : **సాహిత్యనికేతన్**
భారత్ ప్రకాశన్ ట్రస్టువారి పుస్తక విభాగం
ఏలూరు రోడ్, గవర్నరు పేట,
విజయవాడ - 520 002.
ఫోన్ : 0866-6667421
సెల్ : 92901 86481, 9440643348

సాహిత్యనికేతన్
3-4-852, బర్కత్‌పురా,
హైదరాబాద్ - 500 027.
ఫోన్ : 040-27563236

వెల : రూ. 180/-

ఏకాత్మతా స్తోత్రమ్

1. ఓం సచ్చిదానంద రూపాయ నమోస్తు పరమాత్మనే ।
జ్యోతిర్మయస్వరూపాయ విశ్వమాంగల్యమూర్తయే ॥
2. ప్రకృతిః పంచభూతాని గ్రహాలోకాః స్వరా స్తథా ।
దిశః కాలశ్చ సర్వేషాం సదా కుర్వంతు మంగళమ్ ॥
3. రత్నాకరా ధౌతపదాం హిమాలయ కిరీటినీమ్ ।
బ్రహ్మ రాజర్షిరత్నాఢ్యాం వందే భారత మాతరమ్ ॥
4. మహేంద్రో మలయః సహ్యో దేవతాత్మా హిమాలయః ।
ధ్యేయో రైవతకో వింధ్యో గిరిశ్చారావలిస్తథా ॥
5. గంగా సరస్వతీ సింధుర్ బ్రహ్మపుత్రశ్చ గండకీ ।
కావేరీ యమునా రేవా కృష్ణా గోదా మహానదీ ॥
6. అయోధ్యా మథురా మాయా కాశీ కాంచి అవంతికా ।
వైశాలీ ద్వారికా ధ్యేయా పురీ తక్షశిలా గయా ॥
7. ప్రయాగః పాటలీపుత్రం విజయానగరం మహత్ ।
ఇంద్రప్రస్థం సోమనాథః తథాఽమృతసరః ప్రియమ్ ॥
8. చతుర్వేదాః పురాణాని సర్వోపనిషదస్తథా ।
రామాయణం భారతం చ గీతా సద్దర్శనాని చ ॥
9. జైనాగమస్త్రిపిటకాః గురుగ్రంథః సతాం గిరః ।
ఏషః జ్ఞాననిధిః శ్రేష్ఠః శ్రద్ధేయో హృది సర్వదా ॥
10. అరుంధత్యనసూయా చ సావిత్రీ జానకీ సతీ ।
ద్రౌపదీ కణ్ణగీ గార్గీ మీరా దుర్గావతీ తథా ॥
11. లక్ష్మీరహల్యా చన్నమ్మా రుద్రమాంబా సువిక్రమాః ।
నివేదితా శారదా చ ప్రణమ్యాః మాతృదేవతాః ॥
12. శ్రీరామో భరతః కృష్ణో భీష్మోధర్మస్తథార్జునః ।
మార్కండేయో హరిశ్చంద్రః ప్రహ్లాదో నారదో ధ్రువః ॥

13. హనుమాన్ జనకో వ్యాసో వశిష్ఠశ్చ శుకో బలిః ।
దధీచి విశ్వకర్మాణౌ పృథు వాల్మీకి భార్గవాః ॥

14. భగీరథశ్చైకలవ్యో మనుర్ధన్వంతరిస్తథా ।
శిబిశ్చ రంతిదేవశ్చ పురాణోద్గీతకీర్తయః ॥

15. బుద్ధా జినేంద్రా గోరక్షః పాణినిశ్చ పతంజలిః ।
శంకరో మధ్వనింబార్కౌ శ్రీరామానుజవల్లభౌ ॥

16. ఝూలేలాలోऽథ చైతన్యః తిరువల్లువర స్తథా ।
నాయన్మారాలవారాశ్చ కంబశ్చ బసవేశ్వరః ॥

17. దేవలో రవిదాసశ్చ కబీరో గురునానకః ।
నరసిస్తులసీదాసో దశమేశో దృఢవ్రతః ॥

18. శ్రీమత్ శంకరదేవశ్చ బంధూ సాయణమాధవౌ ।
జ్ఞానేశ్వర స్తుకారామో రామదాసః పురందరః ॥

19. విరసా సహజానందో రామానందస్తథా మహాన్ ।
వితరన్తు సదైవైతే దైవీం సద్గుణ సంపదమ్ ॥

20. భరతర్షిః కాళిదాసః శ్రీభోజో జకణస్తథా ।
సూరదాసస్త్యాగరాజో రసఖానశ్చ సత్కవిః ॥

21. రవివర్మా భాతఖండే భాగ్యచంద్రః స భూపతిః ।
కలావన్తశ్చ విఖ్యాతాః స్మరణీయా నిరంతరమ్ ॥

22. అగస్త్యః కంబుకౌండిన్యౌ రాజేంద్రశ్చోళవంశజః ।
అశోకః పుష్యమిత్రశ్చ ఖారవేలః సునీతిమాన్ ॥

23. చాణక్య చంద్రగుప్తౌచ విక్రమః శాలివాహనః ।
సముద్రగుప్తః శ్రీహర్షః శైలేంద్రో బప్పరావలః ॥

24. లాచిద్ భాస్కరవర్మా చ యశోధర్మా చ హూణజిత్ ।
శ్రీకృష్ణదేవరాయశ్చ లలితాదిత్య ఉద్బలః ॥

25. ముసునూరి నాయకౌ తౌ ప్రతాపః శివభూపతిః ।
రణజిత్‌సింహ ఇత్యేతే వీరా విఖ్యాత విక్రమాః ॥

26. వైజ్ఞానికాశ్చ కపిలః కణాదః సుశ్రుతస్తథా ।
చరకో భాస్కరాచార్యో వరాహమిహిరః సుధీః ॥

27. నాగార్జునో భరద్వాజ ఆర్యభట్టో బసుర్బుధః ।
ధ్యేయో వేంకటరామశ్చ విజ్ఞా రామానుజాదయః ॥

28. రామకృష్ణో దయానందో రవీంద్రో రామమోహనః ।
రామతీర్థోऽరవిందశ్చ వివేకానంద ఉద్యశాః ॥

29. దాదాభాయీ గోపబంధుః తిలకో గాంధిరాదృతాః ।
రమణో మాలవీయశ్చ శ్రీ సుబ్రహ్మణ్యభారతీ ॥

30. సుభాషః ప్రణవానందః క్రాంతివీరో వినాయకః ।
ఠక్కరో భీమరావశ్చ ఫులే నారాయణో గురుః ॥

31. సంఘశక్తిః ప్రణేతారౌ కేశవో మాధవస్తథా ।
స్మరణీయా సదైవైతే నవచైతన్యదాయకాః ॥

32. అనుక్తాయే భక్తాః ప్రభుచరణ సంసక్త హృదయాః
అనిర్దిష్టా వీరాః అధిసమరముద్ధ్వస్తరిపవః ।
సమాజోద్ధర్తారః సుహితకర విజ్ఞాననిపుణాః
నమస్తేభ్యో భూయాత్ సకలసుజనేభ్యః ప్రతిదినమ్ ॥

33. ఇదమేకాత్మతాస్తోత్రం శ్రద్ధయా యః సదా పఠేత్ ।
స రాష్ట్ర ధర్మనిష్ఠావాన్ అఖండం భారతం స్మరేత్ ॥

భారత్ మాతా కీ – జయ్

ప్రార్థన

1. నమస్తే సదా వత్సలే మాతృభూమే
త్వయా హిన్దుభూమే సుఖంవ్ వర్ధితోఽహమ్ ॥
మహామఙ్గలే పుణ్యభూమే త్వదర్థే ।
పతత్వేష కాయో నమస్తే నమస్తే ॥

2. ప్రభో శక్తిమన్ హిన్దు రాష్ట్రాఙ్గభూతా
ఇమే సాదరన్ త్వాన్ నమామో వయమ్ ।
త్వదీయాయ కార్యాయ బద్ధా కటీయమ్
శుభామాశిషన్ దేహి తత్పూర్తయే ॥
అజయ్యాఞ్చ విశ్వస్య దేహీశ శక్తిమ్
సుశీలఞ్ జగద్ యేన నమ్రమ్ భవేత్ ।
శ్రుతఞ్ చైవ యత్ కణ్టకాకీర్ణమార్గమ్
స్వయమ్ స్వీకృతన్ నస్ సుగఞ్ కారయేత్ ॥

3. సముత్కర్ష నిశ్శ్రేయ సస్యైక ముగ్రం
పరమ్ సాధనన్ నామ వీరవ్రతమ్ ।
తదన్తస్ స్ఫురత్వక్షయా ధ్యేయనిష్ఠా
హృదన్తః ప్రజాగర్తు తీవ్రాఽనిశమ్ ॥
విజేత్రీ చ నస్ సంహతా కార్యశక్తిర్
విధాయాస్య ధర్మస్య సంరక్షణమ్ ।
పరవ్ఁ వైభవన్ నేతు మేతత్ స్వరాష్ట్రమ్
సమర్థా భవత్వాశిషా తే భృశమ్ ॥

భారత్‌మాతాకీ జయ్

ప్రార్థన అర్థము

1. వాత్సల్యపూర్ణా ! ఓ మాతృభూమీ! నేను నీకు ఎల్లప్పుడు నమస్కరింతును. ఓ హిందుభూమీ, నీవల్లనే నేను సుఖముగా వర్ధిల్లినాను. మహా మంగళమయీ! ఓ పుణ్యభూమీ! నీ కార్యసాధనకై ఈ నా శరీరము సమర్పింపబడుగాక! నీకివే అనేక నమస్కారములు.

2. సర్వశక్తిమన్ ! ఓ పరమేశ్వరా ! హిందూ రాష్ట్రమునకు అవయవ స్వరూపులమైన మేము నీకు సాదరముగా నమస్కరించుచున్నాము. నీ కార్యము కొరకే కటిబద్ధులమై యున్నాము. దానిని నెరవేర్చుటకై మాకు శుభాశీస్సుల నిమ్ము. విశ్వము గెలువలేని శక్తిని, ప్రపంచము మోకరిల్లునట్టి సౌశీల్యమును, మేము బుద్ధిపూర్వకముగా స్వీకరించిన మా కంటకాకీర్ణ మార్గమును సుగమము చేయునట్టి జ్ఞానమున్ను ప్రసాదింపుము.

3. అభ్యుదయ సహిత నిశ్శ్రేయమును పొందుటకై ఒకే ఒక ఉత్తమము, తీక్షణమునైన సాధనము వీర వ్రతము. అది మా అంతఃకరణముల యందు స్ఫురించుగాక ! అక్షయము, తీవ్రమునైన ధ్యేయనిష్ఠ మా హృదయములలో ఎల్లప్పుడు జాగృతమై యుండుగాక ! విజయశీలియైన మా సంఘటిత కార్యశక్తి మా ధర్మమును సంరక్షించి, మా యీ రాష్ట్రమును పరమ వైభవ స్థితికి చేర్చుటలో నీ ఆశీస్సులతో మిక్కిలి సమర్థమగు గాక!

భారతమాతకు జయమగుగాక !



శ్రీరాజీవ్ దీక్షిత్

శ్రీరాజీవ్‌దీక్షిత్ గారు 1967 నవంబర్ 30వ తేదీన ఉత్తరప్రదేశ్‌లోని నాహ్ అనే గ్రామంలో జన్మించారు. వీరి తండ్రి గారు అయిన రాధేశ్యామ్ దీక్షిత్ తల్లిగారు మిథిలేష్ కుమారి, వారి సంరక్షణలో పదకొండవ తరగతి వరకు పూర్తి చేశారు. ఉన్నతవిద్య కోసం 1994లో అహాబాద్ (ప్రయాగ)లోని ఐ.ఐ.టి. ఇన్‌స్టిట్యూట్‌లో బి.ఇ. టెక్ చదివారు. తరువాత కాన్పూరు ఐఐటిలో శాటిలైట్ కమ్యూనికేషన్‌లో యం.టెక్ చేశారు. అలాగే ఫ్రాన్స్‌లో టెలికమ్యూనికేషన్‌లో పిహెచ్.డి. చేశారు. తరువాత ఒకప్పటి భారతీయ రాష్ట్రపతి అయిన ఎ.పి.జె. అబ్దుల్‌కలామ్ గారితో కలిసి సి.ఎస్.ఐ.ఆర్‌లో శాస్త్రవేత్తగా కలిసి పనిచేశారు. అంతేకాక రాజీవ్‌దీక్షిత్ గారు శాస్త్రవేత్తగా యు.ఎస్.ఎ.లో యు.కె.లో తన జీవితం ఎంతో సుఖంగా జీవిస్తున్నప్పటికీ భారతదేశంలో మల్టీనేషనల్ కంపెనీలు చేస్తున్న దోపిడీల గురించీ, నల్లధనం గురించి, ఇంకా భారతదేశంలోని ఆయుర్వేద వైద్యంలోని గొప్పతనాన్ని తెలియజేయటానికి భారతీయ ప్రజలను చైతన్యపరచటానికి సామాన్య భారతీయునిగా భరతమాత సేవకుడిగా జీవించారు.

1998వ సం॥లో స్విస్ బ్యాంక్‌లోని నల్లధనాన్ని గురించి తెలుసుకుని 2002లో నుండి దాని గురించి ప్రజలకు తన ఉపన్యాసాల ద్వారా తెలియచేశారు. భారతీయుల నల్లధనాన్ని జాతీయ సంపదగా గుర్తించాలని సుప్రీంకోర్టుకు విన్నవించుకున్నారు.

ఇంకా, పెప్సీ, కోకో కోలాల్లో పురుగుమందులు వున్నాయిన అవి టాయ్‌లెట్ క్లీనర్స్‌గా ఉపయోగించవచ్చని చెప్పారు. వాటికి వ్యతిరేకంగా 1998లో ఆజాదీ బచావో ఆందోళన్ ఉద్యమాన్ని నడిపించారు. సెంట్రల్ లేబరేటరీ సైంటిస్ట్ డా॥ సునీతా నారాయణ్‌గారు కూడా పెప్సీ, కోకో కోలాల్లోని పురుగు మందుల

విషయాన్ని నిజమని నిర్ధారించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికి మన రూపాయి విలువ. 1 రూపాయికి 1 డాలరు సమానంగా ఉండేది అలాగే 1 రూపాయికి బ్రిటన్ పౌండ్‌కి సమానంగా ఉండేది ఇంకా ఫ్రాంక్, దస్మా కూడా మన 1 రూపాయికి సమానంగా ఉండేవి అనే విషయాన్ని తెలియజేశారు "శ్రీరాజీవ్‌దీక్షిత్"

ఇంకా యు.ఎస్.ఎ.లోని కోల్గేట్ బాక్స్‌మీద 14 సం॥లలోపు వారికి దూరంగా ఉంచండి అని వ్రాసి ఉంటుంది, అలాగే భారతదేశంలో వాడే పెప్సోడెంట్ బాక్స్‌మీద 12 సం॥లోపు పిల్లలకు అందుబాటులో ఉంచకండి అని ఉంటుంది, కానీ వాటి ప్రచారం కోసం మాత్రం చిన్న పిల్లల్ని ఎందుకు ఉపయోగిస్తున్నారని ప్రశ్నించారు "శ్రీరాజీవ్‌దీక్షిత్"

శ్రీరాజీవ్‌దీక్షిత్ గారు డాక్టరేట్, సైంటిస్ట్ అయినప్పటికీ వారు పేరుకు ముందు గానీ వెనుక గానీ ఎప్పుడూ వాటిని వాడుకునే వారు కాదు.

అంతేకాక 09-01-2009లో భారత్ స్వాభిమాన్ అనే ఉద్యమాన్ని నడిపించారు శ్రీరాజీవ్ దీక్షిత్ చివరగా, శ్రీరాజీవ్‌దీక్షిత్ గారు 30-11-2010లో భారత్ స్వాభిమాన్ ప్రచార యాత్రలో భాగంగా చత్తీస్‌ఘడ్‌లోని బిలాయ్ అనే గ్రామంలో ఆకస్మికంగా మరణించటం జరిగింది. కారణం ఇప్పటికీ తెలియలేదు అయితే మరణించిన కొద్దిసేపటికి ఆయన శరీరం నలుపు, బ్లూ రంగులో మారడం వలన అది బహుశా విషప్రయోగం జరిగి ఉండవచ్చని తెలుస్తుంది. దీనికి కారణం ఖచ్చితంగా లంచగొండి రాజకీయ నాయకులు ఇంకా మల్టీనేషనల్ కంపెనీల వారు అయి ఉండవచ్చు. ఎందుకంటే ఇంత గొప్ప వ్యక్తి అకస్మాత్తుగా చనిపోతే కనీసం వారి శరీరాన్ని పోస్టుమార్టం కూడా చేయలేదు. అంతేకాక ఈ విషయాన్ని ఏ మీడియా కూడా ప్రచారం చేయలేదు ఎందుకని? ఇటువంటి భారతమాత ముద్దుబిడ్డ శ్రీరాజీవ్‌దీక్షిత్ లాంటి మహానుభావుని గురించి ఏ మీడియా గానీ, ఎవరూ గానీ, ప్రపంచానికి తెలియపరచకపోవచ్చు. బాధ్యత గలిగిన ప్రతి భారతీయుడు ఈ మహాపురుషుని గురించి ప్రచారం చేస్తాడు.

వందేమాతరం

జైహింద్

వందే మాతరం

వందే మాతరం
సుజలామ్ సుఫలామ్ మలయజ శీతలామ్
సస్యశ్యామలాం మాతరం. **వందేమాతరం**

శుభ్ర - జ్యోత్స్న - పులకిత యామినీమ్
పుల్లకుసుమిత ద్రుమదళ శోభినీమ్
సుహాసినీం సుమధుర భాషిణీమ్
సుఖదాం వరదాం మాతరం. **వందేమాతరం**

కోటి కోటి కంఠ కలకల నినాద కరాలే
కోటి కోటి భుజైర్ధృత ఖర కరవాలే
అబలా కే నో మాఁఎతో బలే
బహుబల ధారిణీం నమామి తారిణీం
రిపుదళ వారిణీం మాతరం. **వందేమాతరం**

తుమి విద్యా తుమి ధర్మ తుమి హృది తుమి మర్మ
త్వంహి ప్రాణాః శరీరే
బాహుతే తుమి మాఁ శక్తి హృదయే తుమి మాఁ భక్తి
తోమారయి ప్రతిమాగడి మందిరే మందిరే. **వందేమాతరం**

త్వంహి దుర్గా దశప్రహరణ ధారిణీ
కమలా కమలదళ విహారిణీ
వాణీ విద్యాదాయినీ
నమామిత్వాం
నమామి కమలాం అమలాం అతులాం
సుజలాం సుఫలాం మాతరం **వందేమాతరం**

శ్యామలాం సరళాం సుస్మితాం భూషితాం
ధరణీం భరణీం మాతరం. **వందేమాతరం**

విషయసూచిక

✣ ✣ ✣

స్వాతంత్ర్యమా ? బానిసత్వమా ?

భారతావనిలో జన్మించటం మన పూర్వపుణ్యఫలం. కేవలం ఇక్కడ పుట్టటంతో మాత్రమే మనకు వచ్చే సద్భావాలు సత్సంకల్పాలు. ఇతరులు ఏళ్ళ తరబడి శ్రమించినా పొందలేరు. పుడమిని అంతటినీ ఒకే కుటుంబంలా భావించే మన సంస్కృతి అందరూ చల్లగా ఉండాలని భావించే మన ధార్మికత ఈ భూమిపైన ఇంకెవరికీ లేదు అనేది వేల సంవత్సరాలుగా చరిత్ర చెప్పిన సత్యం. ఆత్మరక్షణ కోసమో, చెడును నిర్మూలించటం కోసమో పోరాటం తప్ప మత మౌఢ్యంతోనో కేవలం రాజ్యకాంక్ష తోనో పరులను దోచుకోవటానికో పూర్వం మన పాలకులు ఎన్నడూ ఇంకొకరిపై దండెత్తలేదు. సమాజానికి శత్రువుల నుంచి ముప్పు లేదంటే వారు జీవన ప్రమాణాలను పెంపొందించటానికే కృషిచేసేవారు. ఆ దిశగా సంగీతం, సాహిత్యం, శిల్పం వంటి కళలు వ్యక్తి ఔన్నత్యానికీ, విశ్వకళ్యాణానికీ, ధార్మికత, ప్రేమ, శాంతివంటి సద్గుణాలతో జనావళి తమతమ వృత్తులలో ఆనందమయ జీవితాన్ని గడిపేలా పాటుపడేవారు.

ఈ మార్గంలో పురోగమించి సామాజిక, ఆర్థిక, రాజకీయ ఇలా అన్నింటిలోనూ దాదాపు 8 శతాబ్దాల క్రితం వరకూ విశ్వానికే మకుటాయమానంగా వెలుగొందింది భారతదేశం. కానీ వ్యక్తి స్వార్థం, సంకుచితత్వమే పరమావధి అయిన పరదేశీయులు. కుటిల మనస్తత్వంతో మనశాంతి సహనాలను చేతకాని తనంగా భావించారు. మన ఔన్నత్యాన్ని ఆదర్శంగా తీసుకోవలసినది పోయి అక్కసుతో మనపైకి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ దాడిచేశారు. సామర్థ్యం ఉన్నా తగిన సమయంలో వారి క్రూరత్వానికీ, కుటిలత్వానికీ సరైన రీతిలో సమాధానం చెప్పలేకపోయిన మనదేశం క్రమక్రమంగా వారి చేతిలోకి జారిపోయినది. నిలువు దోపిడీకి గురిఅయినది. నిరుపేదదేశంగానూ బానిస దేశంగానూ మిగిలిపోయింది.

పేరుకు స్వాతంత్ర్యం వచ్చినా పాలకులు మారారు తప్ప దేశాన్ని దోచుకోవడం ఆగలేదు. జనుల మనసు లోని బానిసత్వమూ దూరం కాలేదు.

ఈ దశలో కూడా మనం మేలుకోకపోతే మనకెందుకులే అనే స్థబ్దతనుంచి బయటపడకపోతే నిజమైన భారతీయునిలా మనముందున్న బాధ్యతను భుజాల మీద ఎత్తుకోకపోతే నేను నావాళ్ళు బాగుంటే చాలు అన్న సంకుచిత్వం నుంచి బయటపడకపోతే భోగలాలసత్వం, వ్యసనాలు, బానిసలు, వీటిని మనం జయించకపోతే సినిమా హీరోలకూ క్రికెట్ స్టార్లకూ, కుటిల రాజకీయ నాయకులకు జైలు కొట్టడం మాని, భగత్‌సింగ్, సుభాష్‌చంద్రబోస్ వంటి మహనీయులను ఆదర్శంగా స్వీకరించి వారి మార్గాన్ని అనుసరించక పోతే మన జీవితాలకు అర్థం లేకుండా పోతుంది. మనదేశమూ మరింత పతనమవుతుంది. అన్నింటినీ మించి విశ్వకళ్యాణానికి పాటుపడే ఏకైక సంస్కృతిని సమాధి కట్టడంలో మనమూ సహకరించి నట్లవుతుంది. ఈ పాపము మన ద్వారా జరగకుండా ఉండటానికి మన కర్తవ్యాన్ని మనం సక్రమంగా నెరవేర్చటానికి భారతీయులుగా మన జీవితాన్ని మనం సార్థకం చేసుకోవటానికీ స్ఫూర్తినిచ్చే ప్రసంగాలు ఇవి.

శాస్త్రజ్ఞునిగా దేశదేశాలు తిరిగిన అనుభవంతో తగిన రుజువులతో వైజ్ఞానికంగా యోచించే మేధస్సుతో భారతావని దీనస్థితిని చూసి పరితపించి సత్వర పరిష్కారానికై సక్రమంగా పాటు పడే సహృదయంతో ఒక 29 ఏళ్ళ యువకుడు రాజీవ్ దీక్షిత్ 1997లో దేశవ్యాప్తంగా పర్యటించి ప్రసంగించిన ఉపన్యాసాల సారం తెలుగులో ఈ గ్రంథం. ఆ చరితార్థుడు మన మధ్య లేకపోవటం మన దురదృష్టకరం. వారి ప్రసంగాలలో కొన్ని అంశాలు 1997 నాటి సమస్యలను సూచించినప్పటికీ నేడు అవే సమస్యలు అత్యంత భయంకర రూపంలో మన ముందు ఉన్నాయి. నాడు కేవలం 14-15 టి.వి. ఛానళ్ళను గురించి ప్రస్తావిస్తే అవి నేడు వాటి సంఖ్య వందల్లో ఉన్నవి. వారు వందల కోట్లు జరిగిన కుంభకోణాలను గురించి వారు చెబితే నేడు లక్షల కోట్లల్లో జాతి సంపద దోచుకోబడుతుంది. ఇక ప్రపంచీకరణ ఉదారీకరణ దుష్పరిణామాలు మన కళ్ళముందే కనిపిస్తున్నాయి. అందుకే ఈ సమస్యలకు వారు సూచించే పరిష్కారాలు అత్యంత ప్రధానమైనవి. ఈ కారణంగానే వారి ప్రసంగాలను ఇలా మీకు అందించటం జరుగుతుంది. ఇవి వారు వేరు వేరు ప్రదేశాలలో చేసిన ప్రసంగాలు

కావడం వలన అక్కడక్కడా కొన్ని అంశాలను మళ్ళీ మళ్ళీ ప్రస్తావించటం జరిగింది. ధారాళంగా సాగే ఈ ప్రవచనాలకు ఆటంకం కలగరాదని ఈ వాస్తవాలను మన హృదయంలో నాటుకుపోవాలని వేటినీ తొలగించకుండా వుంచటం జరిగింది. ఈ ప్రవచనాలను శ్రద్ధగా తెలుసుకుని అనుసరించి సాధ్యమైనంత ఎక్కువమందికి తెలిపి నిజమైన భారతీయులుగా జీవించి ధన్యచరితులు కావాలని మా ఈ చిన్ని ప్రయత్నం.

"వందేమాతరం".

మాఫియాడాన్ - వాస్కోడిగామా

స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు పూర్తి అయ్యింది అని ఇలా చెబుతుంది. మన భారత ప్రభుత్వం 1947 లో ఆంగ్లేయుల బానిసత్వం నుంచి విముక్తులమయ్యాము మనకు. 1997 వచ్చింది కనుక మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు పూర్తయింది అని భావిస్తూ వుంటాం. అయితే నా ఉద్దేశ్యంలో మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు పూర్తి అవ్వటం కాదు. ఇప్పటికీ భారతదేశం బానిసత్వంలో 500 సంవత్సరాలు పూర్తి చేసుకున్నది. నేనిలా అంటే మీకు ఆశ్చర్యం కలగవచ్చు. ఎందుకు రాజీవ్‌భాయ్ ఇలా చెబుతూ వుంటారు అని, నేను ఎంతో గంభీరంగానే ఈ విషయాన్ని విశ్వసిస్తున్నాను. నిజంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు కాదు. భారతదేశం బానిసత్వంలో 500 ఏళ్ళు పూర్తి చేసుకుంది. ఈ విషయం అర్థం చేసుకోండి. నేటికి దాదాపు 500 సంవత్సరాల క్రితం వాస్కోడిగామా వచ్చాడు భారతదేశానికి. మన చరిత్ర పుస్తకాలలో మన ఇతిహాస గ్రంథాలలో మనం చదివే వుంటాం. 1498వ సంవత్సరం, మే 20 వ తేదీన వాస్కోడీగామా భారతదేశానికి వచ్చాడు. ఈ చరిత్రపాఠాలలో వాస్కోడీగామా భారతదేశాన్ని కనుగొన్నాడు అని చెబుతారు. అంటే వాస్కోడీగామా భారతదేశాన్ని కనుగునేంతవరకూ అసలు భారతదేశమనేదే లేనట్లు. వేల సంవత్సరాలుగా వెలసిల్లిన దేశం. వాస్కోడిగామా తాతముత్తాతల

కాలం నుంచీ విరాజిల్లిన దేశం ఈ భారతదేశం. అయితే మరి. ఈ చరిత్ర పాఠాల్లో ఎందుకు ఇలా చెబుతారు. వాస్కోడీగామానే, ఈ దేశాన్ని కనుగొన్నాడని ఇది పచ్చి అబద్ధమని నా విశ్వాసం. వాస్కోడీగామా భారతదేశాన్ని కనుగొనడం జరుగలేదు. భారత ఉపఖండాన్ని కనుగొనడం జరుగలేదు.

ఈ భారతదేశం ఏనాటి నుంచో వుంది వాస్కోడిగామా మనదేశానికి వచ్చింది. మనదేశాన్ని దోచుకోవడానికి. ఇదే విధంగా చరిత్ర పాఠాలలో నా ఉద్దేశ్యం ప్రకారం తప్పుగా చెప్పబడేది మరొకటి ఉంది. అది ఏమిటంటే వాస్కోడిగామా చాలా సాహసోపేతమైన నావికుడని చాలా ధైర్యవంతుడైన సైనికుడని ఎంతో ధైర్యసాహసాలతో భారతదేశాన్ని కనుగొనడానికి వచ్చాడని చెప్పారు. అటువంటిది ఏమీ లేదు. వాస్తవమేమిటంటే పోర్చుగల్‌లో తను ఆ కాలంలో ఒక డాన్, ఒక మాఫియా, ఎలాగైతే ప్రస్తుతం భారతదేశంలో ఎంతో మంది మాఫియాకింగ్‌లు ఉన్నారో వాళ్ళ పేర్లు ప్రస్తావించవలసి పనిలేదు. ఇదే విధమైన ఎందరో మాఫీయా, డాన్‌లు 15వ శతాబ్ధంలో యూరప్‌లో ఉండేవారు.

ఇక 15వ శతాబ్ధకాలంలో ఐరోపాఖండంలో రెండు దేశాలు చాలా శక్తివంతంగా ఉండేవి. వాటిలో మొదటిది స్పైన్, రెండవది పోర్చుగల్. ఈ వాస్కోడిగామా పోర్చ్‌గల్‌లో మాఫియా కింగ్ 1490 సంవత్సరం నుంచి పోర్చ్‌గల్‌లో వాస్కోడిగామా దొంగతనాలు చేయడం దోపిడీలు చెయ్యడం వంటి పనులు చేస్తూ ఉండేవాడు. మీరు అతని నిజమైన చరిత్రను పరిశీలిస్తే ఒక దోపిడీ దొంగను ఒక దుండగుడిని మన చరిత్ర ఒక హీరోని చేసి పెట్టారు. అతను ఎటువంటి దోపిడీ దొంగో అటువంటి దొంగ మరొకడు ఉండేవాడు. అతని పేరే కొలంబస్. అతను స్పైన్‌కు చెందినవాడు. జరిగినది ఏమిటంటే

కొలంబస్ అమెరికాను దోచుకోవటానికి వెళ్ళాడు. వాస్కోడిగామా భారతదేశాన్ని దోచుకోవటానికి వచ్చాడు: అయితే అసలు వీరిద్దరి మనసుల్లో ఈ ఆలోచన ఎలా కదిలింది. వీరిద్దరికీ ఈ విషయాన్ని చెప్పింది ఎవరు ? 14-15 శతాబ్దాల మధ్యకాలంలో ఐరోపా ఖండంలో రెండు దేశాలే శక్తివంతమైనదిగా భావింపబడుతుండేవి. ఒకటి స్పైన్. రెండవది పోర్చుగల్. ఈ రెండు దేశాల

మధ్య ఎప్పుడూ గొడవలు ఘర్షణలు జరుగుతూ ఉండేవి. ఇవి ఏ విషయం మీద జరుగతుండేవి. స్పైన్‌లోని దోపిడీ దొంగలు కొన్ని ఓడలను దొంగిలించేవారు అలా వారి వద్దకు కొంత సంపద వచ్చి చేరింది. అలాగే పోర్చుగల్ లోని దోపిడీ దొంగలు మరికొన్ని ఓడలను లూటీ చేసేవారు. అలా వీరి దగ్గర సంపద వచ్చి చేరేది. ఈ విషయమై వీరిద్దరి మధ్య పోటీ ఉండేది. ఎవరు ఎక్కువ సంపదను దోచుకోగలరు అని, వీరు ఇలా దోచుకున్న సంపదను పంచుకోవటంలో గొడవలు తలెత్తేవి. ఆ గొడవలు పరిష్కారం కోసం అక్కడ ధార్మిక యంత్రాంగాన్ని సంప్రదించేవారు. ఆ కాలంలో అక్కడ మతపరమైన అధికారం క్రిస్టియానిటీ యొక్క అధికారం, 1492 ప్రాంతంలో క్రైస్తవ మత అధికారాన్ని కలిగిన పోప్‌ను సిక్స్‌త్‌పోప్ అనేవారు. అంటే తను ఆరవ పోప్, ఒకసారి ఇలాగే ఘర్షణ చెలరేగింది. పోర్చ్‌గల్ మరియు స్పైన్ ప్రభుత్వాల మధ్య ఆ గొడవ దేని గురించీ దోచుకోబడిన సొమ్మును ఎవరు ఎక్కువగా తీసుకోవాలి అని. అయితే ఆ కాలంలోని పోప్ ఒక ఆదేశాన్ని జారీ చేశాడు. క్రీస్తు శకం 1492లో, అది ఏమిటంటే 1492 తరువాత మొత్తం ప్రపంచంలోని సంపద అంతా రెండు భాగాలుగా విభజించబడింది. ఆ రెండు భాగాలుగా ఎలా విభజించారంటే ఒక భాగం ప్రపంచంలో తూర్పు భాగం, రెండవ భాగం పశ్చిమ భాగం. కాబట్టి తూర్పుభాగాన్ని అంతా దోచుకునే పని పోర్చుగల్ చేస్తుంది. ప్రపంచంలో పశ్చిమ భాగాన్నంతా దోచుకునే పని స్పైన్ చేస్తుంది. ఇలా ఆదేశాలు ఇచ్చాడు పోప్. 1492లో ఇలా విభజించటం విషయంలో మౌళికంగా తలెత్తే ప్రశ్న ఏమిటంటే, ఈ విధంగా ప్రపంచాన్ని రెండు భాగాలుగా చేసి ఒక్కొక్క భాగాన్నే దోచుకోవటానికి ఒక్కో దేశానికి అప్పగించే అధికారం పోప్‌కి ఉన్నదా? అలా 1492లో జారీ చేసిన ఆదేశం ఇప్పటికీ అమలులో ఉన్నది. దీనిని బట్టి క్రైస్తవ మతాధికారం ఎంతటి భయంకరమైనదో మనం ఊహించు కోవచ్చు. అలా తూర్పుభాగాన్నంతా దోచుకునే అధికారం పోర్చ్‌గల్‌కు అప్పగించడం వల్ల ఆ అధికారాన్ని అమలుచేయటానికే వాస్కోడిగామా మనదేశానికి వచ్చాడు. ఎందుకంటే భారతదేశం ప్రపంచంలో తూర్పుభాగంలో వుంటుంది. అదే దోపిడీని కొనసాగించటానికి కొలంబస్ అమెరికా వెళ్ళాడు.

చరిత్ర చెబుతుంది. 1492లో కొలంబస్ అమెరికా చేరాడు. 1498లో వాస్కోడిగామా భారతదేశానికి చేరాడు. కొలంబస్ అమెరికాను చేరిన కాలంలో అక్కడ అనాదిగా రెడ్ ఇండియన్స్ నివసిస్తూ వుండేవారు. మాయా సంస్కృతికి చెందినవారు కొలంబస్ ఆ మాయా నాగరికతకు చెందిన వారిని దండించి, పీడించి వారి వద్ద నుంచి బంగారమూ వెండీ స్వాధీనం చేసుకోవటం ప్రారంభించాడు. చరిత్రలో ఉద్దేశపూర్వకంగా ఖచ్చితంగా తప్పుడు సమాచారాన్ని కొలంబస్ గురించి ప్రచారం చేశారు.

అతడు ఒక మహోన్నతమైన వ్యక్తి అని, నిజానికి అతను మహోన్నతుడు. ఎంత మాత్రమూ కాదు. మన సంస్కృత భాషలో పదాన్ని ఉపయోగించాలంటే తాను నరాధముడు. అదీ అతను ఏ స్థాయి నరాధముడు అంటే ఎవరి దగ్గర నుంచి అయినా బంగారమూ వెండి దోచుకోవటానికి ఆ వ్యక్తిని చంపవలసి వస్తే తాను ఏ మాత్రం వెనుకడుగు వేసేవాడు కాదు. ఆ వ్యక్తి దాదాపు 14 సంవత్సరాల పాటు నిరాటంకంగా అమెరికాలోని రెడ్ ఇండియన్లను దోచుకునేవాడు. అలా దోచుకోబడిన సొమ్ముతో నిండిన ఓడలు స్పెయిన్‌ను చేరేసరికి స్పెయిన్ జనులు అమెరికాలో ఎంతో సంపద ఉన్నది అని భావించి ఆ తరువాత స్పెయిన్ సైన్యం కూడా అమెరికా చేరింది. ఈ స్పెయిన్ సైన్యం అమెరికాను చేరి అక్కడి రెడ్ ఇండియన్స్‌ను 10 కోట్లమందిని దారుణంగా చంపింది. ఈ 10 కోట్ల మంది రెడ్ ఇండియన్స్ వాస్తవంగా అమెరికా దేశానికి చెందిన వారు అమెరికా జాతీయులు. ఈ రోజు మనకు ఏ అమెరికా అయితే కనిపిస్తూ ఉన్నదో ఈ అమెరికా దేశం 10 కోట్లమంది రెడ్ ఇండియన్స్ శవాలపై నిర్మించబడింది. దీనిని బట్టి మొదట్లో అమెరికాను దోచుకోవటానికి వెళ్ళినవారు ఎటువంటి రాక్షసులో ఎటువంటి నరాధములో అర్థం చేసుకోవాలి.

ఈ రోజు పరిస్థితి ఏమిటంటే నిజానికి ఎవరైతే అమెరికా యొక్క ఆదిమ నివాసులో వారి సంఖ్య కేవలం 65 వేల మంది మాత్రమే 10 కోట్ల మంది దారుణంగా చంపినవారు. ఈ రోజు మనకు పాఠాలు చెబుతున్నారు. భారతదేశంలో హ్యూమన్ రైట్స్ పరిస్థితి బాగోలేదు అని. ఎవరి గతచరిత్రయే హ్యూమన్ రైట్స్

యొక్క వయోలేషన్ మీదనే నిలిచి ఉన్నదో, ఎవరి మొత్తం నాగరికత 10 కోట్ల శవాల మీద నిలబడి ఉన్నదో ఎవరు సమస్తమైన అభివృద్ధి పురోగతి 10 కోట్లమంది రెడ్ ఇండియన్స్‌ల రక్తంతో వ్రాయబడి ఉందో అటువంటి అమెరికా వారు ఈ రోజు మనకు పాఠాలు చెబుతున్నారు. ఈ రోజు భారతదేశంలో హ్యూమన్ రైట్స్ పరిస్థితి అంతగా బాగోలేదు అని.

ఇలా చంపటం దోచుకోవటం వంటి దారుణ దుష్కృత్యాలను స్పెయిన్ వారు అమెరికాలో చేశారో సరిగ్గా అదే విధమైన పనులు వాస్కోడీగామా భారతదేశంలో చేశాడు. ఇతడు 1498న కాలీకట్‌ను చేరినపుడు అక్కడి రాజు జామోరీన్ రాజ్యంలోని వాళ్ళతో అన్నాడు. నేను మీ అతిధిని అప్పటికే భారతదేశంలో సనాతనంగా పాటించబడుతున్న అతిధి దేవోభవ అన్న సంప్రదాయం గురించి ఎక్కడో విన్నాడు. దానితో పాపం ఆ జామోరీన్ వాస్కోడిగామాకు స్వాగతం పలికాడు. మీ రాజ్యంలో నివసించడానికి కాస్త చోటు ఇవ్వండి అని వాస్కోడీగామా జామోరిన్‌ను అడగటంతోనే పాపం అతను కాలికట్‌లో నివసించడానికి అనుమతి ఇచ్చాడు. ఏ వాస్కోడిగామా జామోరీన్స్ అతిథిగా ఉన్నాడో ఆతిథ్యాన్ని స్వీకరించాడో అదే వాస్కోడీగామా ఆ జామోరీన్‌నే దారుణంగా చంపాడు. జామోరీన్‌ను హత్య చేసి కాలీకట్‌కు తానే ప్రభువు అయ్యాడు. అప్పుడు ఏమి చేశాడంటే ఈ కాలీకట్ కేరళలో సముద్రం దగ్గర ఉన్నది. అక్కడికి ఎన్నో ఓడలు వ్యాపారార్థం వస్తూ పోతూ ఉండేవి. ఎంతో మంది భారతీయులు తమ సరుకుతో నిండిన ఓడలతో సౌతీస్ట్‌ఏషియా, అరబ్‌దేశాలకు వెళ్ళి వ్యాపారం చేస్తూ ఉండేవారు. అక్కడి అధికారాన్ని హస్తగతం చేసుకున్న వాస్కోడిగామా ఆ ఓడలపై పన్ను విధించటం మొదలు పెట్టాడు. తనకు పన్ను చెల్లించని వ్యాపారస్తుల ఓడలను దారుణంగా సముద్రంలో ముంచి వేసేవాడు.

వాస్కోడిగామా భారతదేశానికి 1498లో వస్తే తాను తిరిగి వెళ్ళేటప్పుడు ఏడు ఓడలను బంగారు నాణాలతో నింపుకుని తీసుకువెళ్ళాడు. పోర్చుగీసులోని డాక్యుమెంట్లు ఈ నిజాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. అలా వెళ్ళి మళ్ళీ తిరిగివచ్చాడు. వాస్కోడీగామా భారతదేశానికి వరుసగా మూడుసార్లు వచ్చాడు.

నాలుగోసారి కూడా వచ్చేవాడే కానీ చనిపోయాడు. రెండవసారి వచ్చినప్పుడు భారతదేశం నుంచి 21 నుంచి 22 ఓడల నిండా బంగారు నాణాలను దోచుకుని వెళ్ళాడు.

15వ శతాబ్దంలో దోపిడి దొంగలు



కొలంబస్ వాస్కోడిగామా

ఇంతటి సంపదను వాస్కోడిగామా ఇక్కడ నుంచి దోచుకుని వెళ్ళడంతో పోర్చుగల్ జనులు అనుకున్నారు. నిజంగా భారతదేశంలోని సంపదని గురించి వారు అంతకు ముందు కూడా ఎక్కడో చదివి ఉన్నారు. కొన్ని నిజాలు తెలిసి ఉన్నాయి. భారతదేశం ఎటువంటి దేశం అంటే, మహ్మద్‌గజనీ అనే వ్యక్తి 17 సంవత్సరాల పాటు నిరాటంకంగా మనదేశానికి వచ్చి మళ్ళీ మళ్ళీ దోచుకుని వెళ్ళాడు. ఒకే మందిరాన్ని బిరావల్‌లోని సోమనాథ్ మందిరాన్ని ఆ సోమనాథ్ మందిరాన్ని గజినీ మహమ్మద్ అనేవ్యక్తి ఒకసారి వచ్చి కోటాను కోట్ల సంపదను దోచుకుని వెళ్ళి మళ్ళీ మరుసటి ఏడే వచ్చి మళ్ళీ కోటాను కోట్ల సంపదను దోచుకుపోయి మూడవ ఏడు వచ్చి మళ్ళీ దోచుకుని పోయి ఇలా 17 సంవత్సరాల పాటు నిరాటంకంగా తాను వస్తూ దోచుకుని పోతూ వుంటే దానికి సంబంధించిన వాస్తవాలు కూడా వాళ్ళకు తెలిసాయి. ఒక్కొక్క మందిరంలో ఇంతటి సంపద

ఇంతటి మూలధనమూ ఇంత సంపద ఉన్నదా భారతదేశంలో అయితే మనము బయలుదేరుదాం. దోచుకోవటానికి అని.

ఆ సమయంలోని మరో వాస్తవం ఏమిటంటే ఈ అమెరికా వారు యూరప్ వారు తమను తాము ఎంత అభివృద్ధి చెందిన దేశాలుగా చెప్పుకుంటున్నప్పటికీ వాస్తవం ఏమిటంటే 14-15 శతాబ్దముల కాలంలో ప్రపంచంలోనే అత్యధిక దారిద్ర్యం యూరప్‌లోనే ఉండేది. తినడానికి, త్రాగడానికి కూడా లేక అవస్థలు పడుతుండేవారు. ప్రకృతి మనకు ఇచ్చినట్లుగా వారికి ఏమీ ఇవ్వలేదు. వారికి మనవద్ద ఉన్నట్లుగా ప్రకృతి సంపదలేవు. అక్కడి వాతావరణమూ అనుకూలం కాదు. పంటలూ సక్రమంగా పండేవి కావు. ఇక పరిశ్రమల గురించి ప్రశ్నేలేదు. 13-14 శతాబ్దాలకాలంలో యూరప్‌లో ఏ పరిశ్రమ ఉండేది కాదు. అందుకే వారు మౌళికంగా వారి మనుగడను కొనసాగించుకోవటానికి దోపిడీపై ఆధారపడే వారు. వారికి ఎప్పుడైతే భారతదేశంలో ఇంత సంపద ఉన్నదని తెలిసిందో. సరే మనమూ వెళ్ళి దోచుకుందాం అని అలా వాస్కోడిగామా మనదేశానికివచ్చి భారతావనిని దోచుకోవడం అనే కొత్త అధ్యాయాన్ని మొదలు పెట్టాడు అతడు. మునుపు కూడా చాలామంది దోచుకు వెళ్ళారు. మహ్మద్ గజినీ వంటి వారు కూడా మనదేశాన్ని దోచుకు వెళ్ళినప్పటికీ, వాస్కోడిగామా ఎలాగైతే ఈ దోచుకోవడాన్ని ఎంత వ్యవస్థీకృతం చేశాడో, ఆ విషయాన్ని మనం అర్థం చేసుకోవలసి వుంది. ఇక వెనువెంటనే ఏమి జరిగింది పోర్చుగల్ వారు వచ్చారు.

వారు దాదాపు 70-80 సం॥లు పాటు మనదేశాన్ని దారుణంగా దోచుకున్నారు. దోచుకునే పోర్చుగల్ వారూ వెళ్ళారు. వారి వెనుకనే ఫ్రాన్స్ వారు వచ్చారు. వారు మరో 70 సంవత్సరాల పాటు మనదేశాన్ని దోచుకుని వెళ్ళారు. వారు మనదేశాన్ని కొల్లగొట్టి వెళ్ళారు.

అడుగు పెట్టిన ఆంగ్లేయులు

ఇక ఆ తరువాత ఆంగ్లేయులు వచ్చారు. వారు కేవలం మనదేశాన్ని దోచుకోవటానికే కాదు మనదేశాన్ని పాలించటానికి కూడా వచ్చారు. ఆంగ్లేయులు, దోచుకునే ప్రక్రియను మార్చారు. ఆంగ్లేయులకు పూర్వం మనదేశాన్ని దోచుకోవటానికి వచ్చిన వారు ఆర్మీనీ తీసుకు వచ్చారు. తుపాకీని తీసుకు వచ్చారు. ఖడ్గాన్ని తీసుకువచ్చారు. అలా వారు బలవంతంగా దోచుకునే వారు. ఆంగ్లేయులు ఏమి చేశారు. వీరు దోపిడీ ప్రక్రియనే మార్చారు. వారు తమ కంపెనీని ఒకటిని స్థాపించారు. దాని పేరు ఈస్టిండియా అని ఈ కంపెనీతో వారు మొట్టమొదట సూరత్‌కు వచ్చారు. ఇదే గుజరాత్‌లోనే.

మనదేశం యొక్క దురదృష్టం ఏమిటంటే మనదేశంపై ఎప్పుడు ఎప్పుడు దోపిడీలు జరిగినా అందుకు గుజరాత్‌యే మార్గంగా జరిగింది. భారతదేశాన్ని దోచుకోవటానికి ఎంత మంది వచ్చినా గుజరాత్‌గుండానే భారతదేశానికి చొరబడ్డారు. ఎందుకు ? ఎలా జరిగింది అన్న విషయాన్ని మీరు అర్థం చేసుకోవాలి. ఎందుకంటే గుజరాత్‌లో సంపద అధికంగా ఉండేది. ఇప్పుడు కూడా ఉన్నది. అందుకే ఆంగ్లేయులు అనుకున్నారు. మొట్టమొదటగా మనం దోచుకోవటానికి సూరత్ వెళదాం. భారతదేశం మొత్తం మీద మరెక్కడికీ వెళ్ళలేదు. మొదట సూరత్ వచ్చారు.

అలా సూరత్‌కు వచ్చి ఈస్టిండియా కంపెనీ కోసం ఒక దుకాణాన్ని తెరవాలని అప్పటి నవాబుకు ఒక ఆర్జీ పెట్టుకున్నారు పాపం. ఆ నవాబు వీరి కపటము తెలియనివాడు. ఆంగ్లేయులు ఈస్టిండియా కంపెనీ స్థాపించటం కోసం స్థలాన్ని ఇచ్చాడు. మీరు ఎప్పుడైనా సూరత్ వెళ్ళినప్పుడు చూడవచ్చు. ఇప్పటికీ అక్కడ ఆ భవనం నిలిచి ఉన్నది. దాని పేరు కూపర్‌విల్లా. ఒక ఆంగ్లేయుడు ఉండేవాడు. తన పేరు జేమ్స్ కూపర్. మొత్తం ఆరుగురు అధికారులు వచ్చారు. ఈస్టిండియా కంపెనీ తరఫున వారిలో ఒక అధికారి పేరు జేమ్స్ కూపర్ అని తన పేరు మీద ఆ భవనానికి కూపర్ విల్లా అని పెట్టుకున్నాడు. అది సూరత్‌లో నిర్మించబడిన

ఈస్టిండియాకు చెందిన మొట్టమొదటి భవనం. నాడు ఆ సూరత్ జనులకు తెలియదు. ఏ ఆంగ్లేయుల కోసం వ్యాపార నిమిత్తమై మనం ఇంత భూమిని ఇచ్చామో వారే తిరిగి మనపై ఆధిపత్యాన్ని చేసి మనతో వారి రక్తదాహాన్ని తీర్చుకుంటారని తెలుసుకోలేకపోయారు. వారు ఆ విషయాన్ని ఊహించగలిగి ఉంటే వారికి నిలవటానికి కూడా చోటు ఇచ్చేవారు కాదు. ఆంగ్లేయులు తరతరాలుగా చేసిందే మళ్ళీ ఇక్కడ పాటించారు. మొదట ఒక అంగడి నిర్మించు కున్నారు. వ్యాపారాన్ని ప్రారంభించారు. క్రమక్రమంగా సూరత్ నగరమంతా వారి వ్యాపారం విస్తరించింది. చివరికి 1612 వ సంవత్సరంలో సూరత్ నవాబును హత్య చేయించారు.

ఏ నవాబు దగ్గర నుంచి భూమిని తీసుకున్నారో అదే నవాబును హత్య చేయించారు. 1612 లో నవాబును హత్య చేయించిన తరువాత సూరత్ ఓడరేవు మొత్తం ఆంగ్లేయుల చేతిలోకి వెళ్ళిపోయింది. ఆంగ్లేయులు 1612 లో సూరత్‌లో ఏ పనిచేశారో అదే పని కలకత్తాలో చేశారు. అదే పని మద్రాసులో చేశారు. అదే పని ఢిల్లీలో చేశారు. అదే పని ఆగ్రాలో చేశారు. అదే పని లక్నోలో చేశారు. అంటే ఎక్కడెక్కడైతే వ్యాపారం పేరుతో అంగడి నిర్మించుకోవటానికై వెళ్ళారో ఆ ప్రతినగరాన్నీ ఆంగ్లేయులు హస్తగతం చేసుకునేవారు. ఈస్టిండియా కంపెనీ జెండా ఎగురువేసేవారు. రెండు వందల యాభై ఏళ్ళలో వ్యాపారం పేరుతో ఆంగ్లేయులు దేశమంతటనీ హస్తగతం చేసుకున్నారు. 1750 వచ్చేసరికి దేశమంతా ఆంగ్లేయులైన ఈస్టిండియా కంపెనీ యొక్క బానిసత్వంగా మారిపోయింది. ఎవ్వరూ ఊహించ లేకపోయారు. అయితే 1750లో ఈవిషయం ఊహకు అందింది. ఒక వ్యక్తి ఈ విషయాన్ని ఊహించగలిగాడు. అతని పేరే శిరాజుద్దౌలా అతను బెంగాల్ నవాబు ఇతను ఈ విషయాన్ని గుర్తించగలిగాడు.

ప్లాసీ యుద్ధం

ఆంగ్లేయులు మనదేశానికి వచ్చింది వ్యాపార నిమిత్తం కాదు. ఈ దేశాన్ని బానిస దేశంగా మార్చటానికి వచ్చారు. ఈ దేశాన్ని దోచుకోవటానికి వచ్చారు. ఎందుకంటే ఈ దేశంలో అత్యధిక సంపద ఉంది. దానితో శిరాజుద్దౌలా ఈ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఏదైనా పెద్ద పోరాటం సాగించవలసి వుంటుంది అని నిర్ణయించుకున్నాడు. ఆ మహా పోరాటంలో భాగంగానే శిరాజుద్దౌలా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాటం చేశాడు. చరిత్ర పుస్తకాల్లో మీరు చదివే వుంటారు. ప్లాసీయుద్ధం జరిగింది. 1757లో అయితే ఈ యుద్ధానికి సంబంధించిన ఒక ముఖ్య విశేషాన్ని తెలుసుకుందాం.

ఎందుకంటే నేటి పరిస్థితులలో కూడా అది అత్యంత అవసరం. 1757లో ప్లాసీయుద్ధం జరిగినప్పుడు, ఈ విషయాన్ని గురించి నేను మొట్టమొదట 9వ తరగతిలో వున్నప్పుడు నేను మా అధ్యాపకుడిని అడిగాను. సార్ ఆ సమయంలో ఆంగ్లేయుల తరఫున ఎంతమంది పోరాడారు, అని అడిగితే వారు నాకు తెలియదు అని అనేవారు. మీకెందుకు తెలియదు అని తిరిగి ప్రశ్నిస్తే మాకు ఆ విషయం ఎవ్వరూ బోధించలేదు అనేవారు. నేను మళ్ళీ అడిగాను సార్ సైనికులు లేకుండా ఏ యుద్ధమూ జరుగదు కదా. అవును జరుగదు మరి మాకు ఈ విషయం ఎందుకు చెప్పరు అని, దానితో పాటు మరో ప్రశ్నను అడిగేవాడిని సరే ఆంగ్లేయుల తరఫున ఎంతమంది సైన్యం యుద్ధంలో పాల్గొన్నదో మీకు తెలియదు. మరి భారతదేశం తరఫున ఈ శిరాజుద్దౌలా వైపు ఎంతమంది సైనికులు పాల్గొన్నారు. అంటే దానికీ వారికి సమాధానం తెలియదు అనే. ప్లాసీ యుద్ధం గురించి నేను చూసిన ఈ దేశంలో 150 పుస్తకాలు ఉన్నాయి. ఆ 150 పుస్తకాలలో దేనిలోనూ ఈ సైనికుల వివరాలేవీ తెలియజేయలేదు.

నేను మీకు వాస్తవం తెలియజేస్తున్నాను. ఈ ప్రశ్న నా చిన్ననాటి నుంచి తొలచివేస్తూ ఉండేది. చివరికి ఈ ప్రశ్నకు సమాధానం మూడు సంవత్సరాల క్రితమే తెలిసింది. అదీ భారతదేశంలో కాదు లండన్‌లో దొరికింది. లండన్‌లో

ఒక ఇండియా హౌస్ లైబ్రరీ ఉన్నది. చాలా పెద్దలైబ్రరీ అందులో భారతదేశాన్ని బానిసదేశం చేసి ఆంగ్లేయులు పరిపాలించిన కాలం నాటి 20 వేలకుపైగా దస్తావేజులు భద్రపరచబడ్డాయి. అవి మనదేశంలో లేవు. లండన్‌లో ఉన్నాయి. భారతదేశాన్ని ఆంగ్లేయులు ఎలా ముక్కలు చేశారో ఎలా బానిసలుగా చేసి పాలించారో దానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇండియా హౌస్ లైబ్రరీలో భద్రపరచబడిన ఆ 20 వేల దస్తావేజులలో సుస్పష్టంగా తెలియజేయబడి ఉన్నది.

నాకు ప్రొఫెసర్ ధరమ్‌పాల్ అనే ఒక వ్యక్తి పరిచితులు. వారు 40 ఏళ్ళకు పైగా యూరప్‌లో ఉంటున్నారు. నేను ఒకసారి వారికి లేఖ వ్రాశాను. ప్లాసీ యుద్ధంలో ఆంగ్లేయుల తరఫున ఎందరు సైనికులు పోరాడారు అని ఆయన అన్నారు. చూడు రాజీవ్ నీవు ఈ విషయాన్ని తెలుసుకోవాలనుకుంటే ఇంకా తెలుసుకోవలసిన ముఖ్యవిషయాలు మరెన్నో ఉన్నాయి. మరి వాటి అన్నింటినీ తెలుసుకోవటానికి నీవు సిద్ధమేనా అన్నారు. నేను అవన్నీ తెలుసుకోవాలనుకుంటున్నాను అని చెప్పాను. నేను చరిత్ర విద్యార్థిని కాలేకపోవచ్చును. కానీ చరిత్రను అర్థం చేసుకోవాలనుకుంటున్నాను. అసలు మనం ఆంగ్లేయులకు బానిసలం కావటానికి వెనుక ముఖ్యకారణం ఏమిటి? ఇది మనం అందరం తప్పక తెలుసుకోవలసిన విషయం. ఇంత పెద్దదేశం మనది, ఆంగ్లేయులకు బానిసలం ఎలా అయ్యాము. 34 కోట్ల జనులు ఉన్న ఈ దేశం, కేవలం 50 వేల మంది ఆంగ్లేయులకు ఎలా బానిసలం కాగలిగాం.

ఆ ప్లాసీయుద్ధాన్ని గురించి చదవినప్పుడు ఈ విషయం అర్థమైంది. ఆయన కొన్ని ముఖ్యమైన దస్తావేజులను నాకు పంపించారు. జిరాక్స్ చేసి. ఆ దస్తావేజులను చదివిన తరువాత నాకు తెలిసిన విషయం ఏమిటంటే ప్లాసీ యుద్ధంలో ఆంగ్లేయుల తరఫున కేవలం మూడు వందల మంది సైనికులు మాత్రమే ఉన్నారు. మరో వైపు శిరాజుద్దౌలా తరఫున 18వేల మంది సైనికులు ఉన్నారు. ఇప్పుడు ఈ విషయాన్ని గురించి ఎవరిని అడిగినా ఎంత సామాన్యుడిని అడిగినా చిన్నపిల్లవాడిని అడిగినా సమాధానం చెప్పగలడు. ఒక వైపున మూడువందల మంది ఉండి, మరోవైపు 18 వేల మంది ఉన్నపుడు ఏ పక్షం

గెలుస్తుంది. ఎవరివైపు అయితే 18 వేల మంది సైనికులు ఉన్నారో వారే గెలుస్తారు. కానీ గెలిచింది ఎవరు, కేవలం 300 మంది సైనికులు మాత్రమే ఉన్న వారు గెలిచారు. 18వేల మంది సైనికులు ఉన్నవారు ఓడిపోయారు.

ఇక భారతదేశానికి చెందిన సైనికులలో ఒక్కొక్క సైనికుని గురించి ఇంగ్లండ్‌లోని పార్లమెంటులో ఏమని చెప్పుకునేవారంటే భారతదేశానికి చెందిన ఒక్కొక్క సైనికుడూ 5 గురు ఆంగ్లేయ సైనికులను మట్టుపెట్టటానికి సమర్థులు అని, మరి అంత శక్తి గలిగిన 18 వేల మంది సైనికులు 300 మంది తమ కంటే బలహీనమైన ఆంగ్లేయుల సైనికుల చేత ఎలా ఓడిపోయారు. ఇది చాలా గంభీరముగా అర్థం చేసుకోవలసిన విషయం. ఆ దస్తావేజులను పరిశీలించిన మీదట మనం ఓడిపోవటం ఎలా తటస్థించిందో నాకు అర్థమైనది.

ఆంగ్లేయుల తరపున యుద్ధానికి వచ్చిన వ్యక్తి పేరు రాబర్ట్ క్లైవ్. తాను ఆంగ్లేయుల సైన్యానికి సైన్యాధిపతి మరో ప్రక్క భారతదేశం తరపున పోరాడుతున్న సైన్యానికి సైన్యాధిపతి పేరు మీర్ జాఫర్. అయితే ఇంతకీ జరిగినది ఏమిటి ? రాబర్ట్ క్లైవ్‌కు విషయం అర్థమైంది. ఆంగ్లేయులు భారతీయులను ముఖాముఖీ ఎదుర్కుంటే ఆంగ్లేయులు ఓడిపోవటం ఖాయం. యుద్ధం గంట కూడా జరిగే అవకాశం లేదు. క్లైవ్ ఈ విషయాన్ని ఎన్నోసార్లు ఆంగ్లేయ ప్రభుత్వానికి తెలియజేయటం జరిగింది. ఆ దస్తావేజులలో క్లైవ్ రాసిన రెండు ఉత్తరాలు ఉన్నాయి. ఒక లేఖలో వ్రాశాడు మన వద్ద కేవలం 300 మంది మాత్రమే సైనికులు ఉన్నారు. కనుక మనం యుద్ధం గెలిచే అవకాశం లేదు. ఒక వేళ బ్రిటీష్ పార్లమెంట్ యుద్ధంలో జయించాలని భావించేటట్లయితే మాకు అదనంగా సైన్యాన్ని పంపించవలసింది. ఈ లేఖకు జవాబుగా క్లైవ్‌కు బ్రిటీష్ పార్లమెంటు నుంచి మరో ఉత్తరం వచ్చింది. అది చాలా గమ్మత్తు అయినది. ఈ విషయాన్ని మనం బాగా అర్థం చేసుకోవాలి. ఆ లేఖలో ఏమున్నదంటే మన వైపు ఇంతకంటే అధికంగా సైనికులు లేరు. ఎందుకులేరు. ఎందుకంటే 1757లో సరిగ్గా ప్లాసీయుద్ధం జరిగిన సమయంలోనే ఆంగ్లేయులు ఫ్రాన్స్‌లో నెపోలియన్ బోనాపాట్‌తో యుద్ధం చేస్తున్నారు. మరో ప్రక్క నెపోలియన్ బోనాపాట్

ఆంగ్లేయులను ఫ్రాన్స్ నుంచి తరిమి తరిమి కొడుతున్నాడు. దానితో ఆంగ్లేయుల సైనిక బలమంతా అక్కడ ఉండటం వల్ల భారతదేశానికి సైనికులను పంపే అవకాశం లేదు. అందుకే వారి పార్లమెంటు తెలియజేసినది ఏమిటంటే ఇంతకంటే అదనంగా మేము సైన్యాన్ని పంపించలేము. ఆ 300 మంది తోటే ఆ ప్లాసీ యుద్ధాన్ని జయించవలసి ఉంటుంది అని.

దానితో రాబర్ట్ క్లైవ్ ఇద్దరు గూఢచారులను నియమించాడు. యుద్ధం జరిగితే ఓటమి ఖాయం అని గుర్తించాడు. తాను ఇద్దరితో అన్నాడు. మీరు వెళ్ళి శిలాజుద్దౌలా సైన్యంలో లంచం తీసుకునేవారు ఎవరైనా ఉన్నారేమో కనిపెట్టండి. అటువంటి లోభులు ఎవరైనా ఉంటే గుర్తించండి అని, తమ ఇరువురు గూఢచారులు శిరాజుద్దౌలా సైన్యాన్ని పరిశీలించి ఈ విషయం చెప్పారు. ఔను ఒక వ్యక్తి ఉన్నాడు. అతను మీర్‌జాఫర్. మీరు తనకు లంచమివ్వగలిగితే తాను భారతదేశాన్ని అమ్మి వేయగలడు. అంతటి లోభి అతను, మీరు అతనికి పదవిని ఎరగా చూపెట్టగలిగితే భారతదేశానికి తగిన ఏడుతరాలనైనా అమ్మి వేయగలడు. ఇక మీర్ జాఫర్ ఎటువంటి వాడంటే తాను రాత్రింబవళ్ళు ఒకటే కలనుకంటూ ఉండేవాడు. తాను ఎన్నటికైనా బెంగాల్ నవాబు కావాలని, ఆ కాలంలో బెంగాల్ నవాబు కావడం అంటే ఈ రోజు మన దగ్గర ఎందరో రాజకీయ నాయకులు ప్రధానమంత్రి కావాలని కలలు కనటం లాంటిది. అందుకోసం వారు దేశాన్ని అమ్మటానికైనా వెనుకాడరు. కాబట్టి మీర్‌జాఫర్ మనసులో ఈ లోభం ఉంటుంది. నేను ఎలాగైనా బెంగాల్‌కు నవాబును కావాలి అని, అంటే నాకు పదవి కావాలి. ఇంకా సంపద కావాలి. మూలధనం కావాలి. అధికారమూ కావాలి. సంపద కావాలి. ఈ రెండింటి పట్ల దురాశ మీర్ జాఫర్ మనసులో బాగా ఉండేది.

ఆ దురాశ ఎంతటిదో గుర్తించగలిగాడు రాబర్ట్ క్లైవ్. రాబర్ట్ క్లైవ్ మీర్ జాఫర్‌కు ఒక లేఖ వ్రాశాడు. ఆ లేఖ కూడా దస్తావేజుల్లో ఉన్నది. ఆ లేఖలో తను రెండే విషయాలు వ్రాశాడు. చూడు మీర్‌జాఫర్ నీవు ఆంగ్లేయులతో స్నేహం చేసినట్లయితే ఈస్టిండియా కంపెనీతో నీవు ఒప్పందం కుదుర్చుకున్నట్లయితే మేము యుద్ధం గెలిచిన తరువాత నిన్ను బెంగాల్‌కు నవాబును చేస్తాం. ఇక రెండవ విషయం. నీవు బెంగాల్ నవాబువు అయ్యావంటే సంపద సమస్తం నీ

సొంతమవుతుంది. ఆ సంపదలో 5 శాతం మాకు ఇవ్వు ఇక మిగిలినది నీవు. ఎంత దోచుకోవాలంటే అంత దోచుకో అప్పటికే ఎన్నో కలలు కంటున్న మీర్‌జాఫర్ ఆ లేఖకు జవాబు వ్రాశాడు. మీరు చెప్పిన రెండు విషయాలూ నాకు సమ్మతమే. ఇంతకీ నేను ఏమి చెయ్యాలో చెప్పండి. అప్పుడు రాబర్ట్ క్లైవ్ వ్రాశాడు. మీరు చేయవలసినదల్లా ఒక్కటే యుద్ధం ప్రారంభమయ్యే రోజు. మీరు మీ 18 వేల మంది సైనికులను ఎటువంటి పోరాటమూ చేయకుండా మాకు సరండర్ కావలసినదిగా తెలియజెయ్యటమే మీర్‌జాఫర్ అడిగాడు. మరి మీరు మీ మాట నిలబెట్టుకుంటారు కదా. నన్ను మీరు బెంగాల్ నవాబును చెయ్యాలి అని రాబర్ట్ అన్నాడు. ఖచ్చితంగా నిన్ను నవాబుని చేస్తాం అని. అయితే మీరు ఈ ఒక్క పనీ చేసి పెట్టండి. ఇక మీ ఆర్మీతో చెప్పండి.

ఎందుకంటే అతను సైన్యాధిపతి. మీరు మీ సైన్యానికి ఆదేశాలు జారీచెయ్యండి. యుద్ధరంగంలో వారు మా ముందు ఆయుధాలను వదిలిపెట్టాలి పోరాడకుండా. మీర్‌జాఫర్ అన్నాడు సరిగ్గా అలాగే జరుగుతుంది. చివరికి యుద్ధం ప్రారంభమైంది. చరిత్ర అందించిన సాక్ష్యాధారాలను అనుసరించి 1757 జూన్ 23వ తేదీన భారతదేశానికి చెందిన 18 వేల మంది సైనికులు కేవలం 40 నిమిషాలలో మీర్ జాఫర్ చెప్పిన కారణంగా 300 మంది ఆంగ్లేయ సైనికుల ముందు సరెండర్ అయ్యారు.

విధేయత : బానిసత్వానికి మరోపేరు - ఆచార్య రజనీష్

రాబర్ట్ క్లైవ్ ఏమి చేశాడంటే తన 300 మంది సైనికులతో ఈ 18 వేల మంది సైనికులను బందీలను చేసి, కలకత్తాలో ఒక స్థలం ఉన్నది. ఫోర్ట్‌బిలియం ఈ రోజుకీ ఉన్నది. మీరూ వెళ్తే దానిని చూడండి. ఆ ఫోర్ట్ బిలియంలో 18 వేల మంది సైనికులను బందీలుగా ఉంచాడు. 10 రోజుల పాటు భారతీయ సైనికులు ఆకలితో అలమటించేలా చేశారు. 11వ రోజు ఆ సైనికులందరినీ హతమార్చారు. ఆ హత్య చేయించడంలో మీరు జాఫర్ క్లైవ్‌కు సహకరించాడు. ఆ తరువాత రాబర్ట్ క్లైవ్ ఏమి చేశాడు. బెంగాల్ నవాబు అయిన శిరాజుద్దౌలాను ముషీదాబాద్‌లో హత్య చేయించాడు. ఎందుకంటే అప్పట్లో ముషీదాబాద్, బెంగాల్ రాజధాని. కలకత్తా కాదు. శిరాజుద్దౌలా హత్యలో రాబర్ట్ క్లైవ్ మరియు మీర్‌జాఫర్

ఇద్దరి హస్తమూ ఉన్నది. అందుకు ఫలితంగా ఏమి జరిగింది. మనదేశం నుంచి ఈస్టిండియా కంపెనీని తరిమివేయాలనుకున్న శిరాజుద్దౌలా మరణించాడు. ఈస్టిండియాతో మైత్రి బంధం కొనసాగించా లనుకున్న మీర్ జాఫర్ బెంగాల్‌కు నవాబుఅయ్యాడు.

చరిత్రలో జరిగిన ఈ మొత్తం దుర్ఘటనను నేనొక ప్రత్యేక దృష్టితో చూస్తాను. నేను ఎన్నో సార్లు ఇలా అనుకుంటూ ఉంటాను. ఈస్టిండియా కంపెనీతో స్నేహాన్ని కొనసాగిస్తే మనదేశం అంతా బానిసత్వంలోకి వెళ్ళిపోతుందన్న విషయం మీర్‌జాఫర్‌కి తెలియదా? మీర్ జాఫర్‌కు ఈ విషయం తెలుసు నేను నా పదవి కోసం ఏ పావులు కదుపుతున్నానో దానివల్ల ఈ దేశం వందల సంవత్సరాల వరకూ బానిసత్వంలో మ్రగ్గగలదని మీర్‌జాఫర్‌కు కచ్చితంగా తెలుసు. అంతేకాదు తను తన స్వార్థం కోసం తన దురాశవల్ల ఈ దేశం పట్ల ఎటువంటి ద్రోహానికి పాల్పడుతున్నాడో దాని పరిణామాలు ఎంత దారుణంగా ఉంటాయో కూడా మీర్‌జాఫర్‌కు తెలుసు. నా దురాశ తీరటానికి ఈ దేశానికి ఎటువంటి దుర్గతి పట్టినా ఫర్వాలేదు అని, తను ఆనాడు ఆలోచించి వుండకపోతే మనం 1757లోనే ఆంగ్లేయుల బానిసత్వం నుంచి విడిపడి వుండేవాళ్ళం. ఎందుకంటే మన వైపు 18 వేలమంది సైనికులున్నారు, 300 మంది ఆంగ్లేయ సైనికులను చంపటం మనకు అసలు విషయమేమీ కాదు. 1757లోనే మనం ఆంగ్లేయుల దాస్యం నుంచి విముక్తులమయ్యే వాళ్ళం. ఇది మొదటి విషయం.

రెండవ విషయం 1757 నుంచి 1947 వరకు రెండు వందల సంవత్సరాల పాటు మనం భరించిన ఈ బానిసత్వ శృంఖలాలు విడిపించటం కోసం మనదేశం అర్పించవలసి వచ్చిన 6 లక్షల అమరవీరుల ప్రాణాలు అవి మనకు దక్కి ఉండేవి. భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, ఉధమ్‌సింగ్, తాంతియాతోపే, ఝాన్సీలక్ష్మీభాయ్, సుభాష్ చంద్రబోస్, ఇలా ఎటువంటి మహావీరుల ప్రాణాలు అర్పించవలసి వచ్చినదంటే వీరెవ్వరూ సామాన్యులు కారు. సుభాష్ చంద్రబోస్, ఐ.సీ.యస్.టాపర్, ఉధమ్‌సింగ్ కావాలనుకుంటే ఎంతో ఆనందమయమైన జీవితాన్ని కొనసాగించి ఉండేవాడు. వీరు ఎంతో ధనవంతులు. భగత్‌సింగ్, చంద్రశేఖర్‌లు కూడా

అటువంటి వారే కావాలనుకుంటే వారు. తమ యవ్వన జీవితాన్ని ఆనందోత్సవాలలో గడప గలిగేవారు. తమ విలువైన నవయవ్వనాన్ని ఉరికంబానికి ఎక్కించేవారు కాదు. ఎవరి రక్తం మనదేశానికి అత్యంత ఆవశ్యకమో అటువంటి నవయువకులు వీరందరూ అటువంటి 6 లక్షల మంది ప్రాణాలు మనము అర్పించవలసి వచ్చింది. ఈ త్యాగాలన్నీ జరుగవలసిన అవసరం లేకుండా ఉండేది. మరియు ఆంగ్లేయులు పెట్టిన ఎటువంటి యాతనలను మనం సహించామో ఎటువంటి అవమానాలను మనం భరించామో ఈ దుర్గతి మనకు దాపురించి ఉండేది కాదు. ఆమీర్‌జాఫర్ అనే ఒక్కడు ఉండి ఉండకపోతే, కానీ అతడు ఒక్కడు ఉండటం వల్ల ఆ వ్యక్తిలో పదవి కోసం ధనం కోసం ఈ దురాశపేరుకు పోవడం వల్ల మనదేశం రెండు వందల ఏళ్ళు ఆంగ్లేయులకు ఊడిగం చేయవలసి వచ్చింది.

స్వదేశీ ఉద్యమం

ఈస్టిండియా కంపెనీ నుంచి బయట పడటానికి 1905 లో స్వదేశీయత ఉద్యమం జాతీయోద్యమం కొనసాగింది. భారతీయులు విదేశీ వస్తువులను పూర్తిగా బహిష్కరించారు. మహిళలు పిల్లలు, పెద్దలు, వృద్ధులు, యువకులు అందరూ ఈ స్వదేశీ ఉద్యమంలోకి దుమికారు, విదేశీ వస్తువులను అమ్మే దుకాణాలదగ్గర మహిళలు, పిల్లలు, వృద్ధులు, అందరూ సత్యాగ్రహాన్ని చేశారు. యువకులు విదేశీ వస్తువులు అమ్మే దుకాణాల దగ్గర నిలబడి, అవి కొనడానికి వచ్చే వ్యక్తులను బతిమాలి చెప్పేవారు అవి కొనవద్దని, అయినా వారు కొన్నట్లయితే సత్యాగ్రహులైన నవ యువకులు వారి దగ్గర నుంచి తిరిగి అవి కొని ఆ వస్తువులను బాహాటంగా తగుల బెట్టేవారు. అంత దృఢమైన పట్టుదలతో ఈ జాతీయ ఉద్యమం మనదేశంలో జరిగింది.

స్వదేశీ ఉద్యమం ఎంత తీవ్రతరం అయ్యినదంటే జనులు చెక్కర తినడం మానివేశారు. ఎందుకంటే ఆ కాలంలో చెక్కర ఇంగ్లండు నుండి వచ్చేది బెంగాలులో మిఠాయిలు తయారుచేసేవారు. ఈ చెక్కరతో మిఠాయిలు తయారుచేయడమే మానివేశారు. క్షురకులు బ్లేడును ఉపయోగించి క్షురకర్మ

చెయ్యడం మానివేశారు. ఎందుకంటే ఆ కాలంలో బ్లేడులు ఇంగ్లండు నుండే వచ్చేవి. ఏవివాహంలో వధువు కానీ వరుడు కానీ విదేశీ వస్త్రాలను ధరించి ఉండేవారో ఆ వివాహాన్ని చెయ్యటానికి పండితుడు, కానీ పురోహితుడు కానీ అంగీకరించేవారు కాదు. ఎందరో తమ ఇళ్ళలో ఇంగ్లాండ్‌లో తయారయ్యి భారతదేశంలో అమ్ముతున్న ఉప్పును కూడా మానివేశారు. ఈ స్వదేశీ ఉద్యమం దేశమంతటా జనులను పురికొల్పింది. ఈ ఉద్యమం ఫలితంగానే 1911 లో బెంగాల్ విభజన ప్రతిపాధనను వెనుకకు తీసుకోవలసివచ్చింది. భారతదేశంలో ఆ పైన జరిగిన స్వాతంత్ర్య ఉద్యమాలన్నింటికీ ప్రేరణ ఈ స్వదేశీ ఉద్యమమే.

ఇటువంటిదే మరో ఉదాహరణ జపాన్‌ను చెప్పుకోవచ్చు. రెండవ ప్రపంచయుద్ధంలో అమెరికా. హిరోషిమా, మరియు నాగసాకీలపై అణుబాంబు ప్రయోగం చేసి సర్వనాశనం చేసింది.

రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొనటం వల్ల జపాన్ ఆర్థికవ్యవస్థ కూడా పూర్తిగా దెబ్బతింది. విశ్వంలోనే అత్యధిక రుణగ్రస్తదేశంగా జపాన్ పిలువబడింది. ఈ దుస్థితి నుంచి బయటపడటానికి జపాన్‌లోని ప్రజలలో స్వదేశీయతను ప్రచారం చేయడం జరిగింది. జపనీయులలో స్వదేశీయుతను జాగృతం చేయటంలో తాగూచీ అన్న వ్యక్తి ప్రధాన పాత్ర పోషించాడు. 1965 తరువాత జపాన్ ముఖచిత్రం మారుతూ వచ్చింది. ఒకనాడు ప్రపంచంలోనే ఎక్కువ రుణములున్న దేశంగా పిలువబడిన జపాన్ తిరిగి తనకాళ్ళపై తను నిలబడి ఒక స్వాభిమానంతో ఎదిగింది. ఈరోజు మనముందు కనపిస్తున్న జపాన్ అక్కడ విజయవంతమైన స్వదేశీయుతకు తార్కాణం జపనీయులు నేటికీ విదేశీ వస్తువులను తిరస్కరిస్తారు. జపాన్ దేశంలో గొప్పగా ప్రకృతి వనరులు ఏమీ లేవు. అయితే జపాన్ దేశీయులలోని స్వదేశీ నిష్ట, దేశభక్తి, ఆత్మగౌరవం వాటివల్లనే జపాన్ నేడు ఈస్థితికి వచ్చింది.

రష్యాలో కూడా ప్రస్తుతం ఈ స్వదేశీ ఉద్యమం కొనసాగిస్తున్నారు. రష్యాలో అయితే రాష్ట్రపతే స్వయంగా తమ ప్రభుత్వంతో పాటుగా ఈ స్వదేశీ ఉద్యమాన్ని నడుపుతూ ఉన్నారు. రష్యా ఆర్థిక వ్యవస్థను గత ఆరు ఏడు ఏళ్ళలో బహుళ జాతీయ సంస్థలు దారుణంగా నాశనం చేశాయి. గతంలో రష్యా అధ్యక్షుడిగా

వ్యవహరించిన మిషాయిల్ గోర్‌బచేయ్ ప్రపంచీకరణ, ఉదారీకరణ పేరుతో 90 వ దశకంలో సోవియట్ ఆర్థిక వ్యవస్థను బహుళ జాతీయ సంస్థలకు అప్ప చెప్పాడు. దాని ఫలితంగానే ఒకప్పుడు శక్తి సంపన్నమైన దేశం నేడు దిక్కుమాలిన దేశంగా తయారయ్యింది. నేటి రష్యాను ఈ దుర్గతి నుంచి బయట పడవేసేందుకు రష్యా అధ్యక్షుడు బోరిస్ ఎల్సిన్ స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించాడు.

అమెరికాలో కూడా 18వ శతాబ్ది ప్రారంభంలో స్వదేశీ ఉద్యమం కొనసాగింది. చరిత్రకారుడైన ఫార్క్‌నర్, అమెరికాలో కొనసాగిన స్వదేశీ ఉద్యమాన్ని గురించి వ్రాశారు. ఆంగ్లేయులతో అమెరికాకు యుద్ధం ప్రారంభం కాకముందు అమెరికన్లు ఆంగ్లేయుల ఉత్పత్తులను బహిష్కరించారు. అంతకు పూర్వం ఇంగ్లాండ్‌లో తయారయిన ఉన్ని మరియూ నూలు వస్త్రాలు అమెరికాలో ఎక్కువగా అమ్ముడు పోతూ ఉండేవి. ఈ వస్త్రాలను పెద్ద సంఖ్యలో అమెరికాలో బహిష్కరించారు. అందుకుగాను పెద్దసంఖ్యలో అమెరికన్లు మేము గొర్రెమాంసం తినము, అని శపదం చేశారు. గొర్రె మాంసంను అమ్మే వారి దగ్గర నుంచి అది కొనగూడదని వారు నిశ్చయించుకున్నారు. తద్వారా గొర్రెలు వస్త్రాల తయారీకి గాను సంరక్షించబడాలని వారి ఉద్దేశ్యం. ఎందరో మహిళలు అమెరికాలో కుటీర పరిశ్రమలలో వస్త్రాలు తయారు చెయ్యటం ప్రారంభించారు. అమెరికాలోని గొప్పధన వంతులు కూడా తమ ఇంట తయారైన వస్త్రాలనే ధరించడం ప్రారంభించారు. అమెరికన్లు లావు పాటి ఖద్దరు వస్త్రాలను ధరించడం ప్రారంభించారు. ఆంగ్లేయుల వస్త్రాలను బహిష్కరించడం ప్రారంభించారు.

ఇదే స్వదేశీ ఉద్యమాన్ని అమెరికన్లు తరువాతి కాలంలో ఆయుధ పోరాటంతో జోడించారు. ఆంగ్లేయులతో జరిగిన యుద్ధంలో అమెరికా విజయాన్ని సాధించింది. ఇక అలా అభివృద్ధి చెందుతూ వచ్చిన అమెరికా ప్రస్తుతం ఏస్థాయిలో ఉన్నదో మనం చూడవచ్చు. ఈ ఉదాహరణలతో మనకు ఒక విషయం స్పష్టమవుతుంది. ఎప్పుడైనా ఏదైనా దేశం దారుణంగా, ఆర్థికంగా, రాజకీయ సాంస్కృతిక, సంకటపరిస్థితులలో చిక్కుకుపోతే ఆ దుర్గతినుంచి బయటపడవేసేందుకు దేశ ప్రజలందరూ స్వదేశీయతనే పాటించవలసి ఉంటుంది.

1905లో భారతీయులు పాటించిన స్వదేశీయత ఉద్యమాన్నే మనం నేడు తిరిగి ప్రారంభించవలసిన అవసరం ఉంది. అందుకుగాను విదేశీయ బహుళజాతి ఉత్పత్తులను మనం బహిష్కరించవలసి ఉంటుంది. మనం మనజీవితంలో సాధ్యమైనంత ఎక్కువగా స్వదేశీ కంపెనీల ఉత్పత్తులనే ఉపయోగించాలి. అని సంకల్పబద్ధులం కావలసి ఉంటుంది. మన జాతి యొక్క నవ నిర్మాణం కోసం మన సంస్కృతి, మన భాషల విషయంలో మనం గర్వించవలసి ఉంటుంది. మన విలువలను మన పరం పరను గౌరవించాలి. పూర్తిగా స్వదేశీయత మీదనే ఆధారపడిన జీవితాన్ని పెంపొందించుకోవాలి. మీమీ జనావాసాలు మీమీ గ్రామాలు మీ నగరాలలో స్వదేశీయతకు చెందిన భావజాలాన్ని సాధ్యమైనంత ఎక్కువగా ప్రచారం చెయ్యాలి. విదేశీ కంపెనీల ఉత్పత్తులను బహిష్కరించటానికి గాను జనులను ఉత్తేజపరచాలి. ఎంతా దారుణమైన భానిస శృంకలాలను కూడా విచ్ఛిన్నం చేయ గల డైనమేట్‌వంటిది. ఈ విదేశీ వస్తుబహిష్కరణ.

ఆజాదీ బచావ్ ఆందోళన్ గత ఎనిమిది ఏళ్ళుగా విదేశీ బహుళజాతి ఉత్పత్తులను బహిష్కరించడమే.ఏకైక లక్ష్యంగా ఉద్యమాన్ని కొనసాగిస్తూ వుంది. దేశంలో వినూత్నమైన విలువైన స్వాతంత్ర్యాన్ని తెచ్చేందుకు గాను ఈ ఆజాదీ బచావ్ ఆందోళన్, ఈస్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకుందాం. అన్న ఉద్యమం కంకణ బద్ధమై ఉంది. భౌతిక బానిసత్వం కంటే దారుణమైనది. మానసిక బానిసత్వం మన సంస్కృతి, మన పరంపరలు మన ఆచారాలలోని ఔశిష్ట్యాన్ని విస్మరించి పాశ్చాత్యులు చేసేది ఏదైనా ఔన్నత్యానికి ప్రతీక అని భావించడం బుద్ధిపరమైన ఊడిగం తప్ప మరేమీ కాదు.

ప్రశ్న: రెండవ ప్రపంచయుద్ధంలో జర్మనీ జపాన్ పూర్తిగా ధ్వంసం అయిపోయాయి. కానీ అనతి కాలంలోనే ఎంతో ప్రగతిని సాధించి నేడు అవి అగ్రరాజ్యాల జాబితాలో వున్నాయి. అటువంటిది స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు అయినా మనం తగిన ప్రగతిని సాధించలేక పోవటానికి కారణం ఏమిటి.

జవాబు: దీని గురించి ఒక ఆసక్తికరమైన విషయం ఒకటి తెలుసుకుందాం ఇదే ప్రశ్నను నేను ఒకసారి బహుశా 1991 లో అనుకుంటా అప్పుడు ఒక

జపాన్ దేశీయుడిని ఒక కాన్ఫరెన్స్‌లో కలిసినప్పుడు, జపాన్ శాస్త్రవేత్తను అడిగాను. రెండవ ప్రపంచ యుద్ధంలో మీదేశం పూర్తిగా ధ్వంసం అయ్యింది. మీ దేశంపై రెండు అణుబాంబులు ప్రయోగించబడ్డాయి. అటువంటి దారుణమైన పరిస్థితి నుంచి మీరు ఎలా బయటకి రాగలిగారు. మీరు విదేశీ పెట్టుబడులకు ఏమైనా ప్రాధాన్యతను ఇచ్చారా సాంకేతిక విజ్ఞానానికి ఎక్కువ ప్రాధాన్యతని ఇచ్చారా అమెరికాకు చెందిన లేక ఐరోపాకు చెందిన వాళ్ళ జాతి కంపెనీలను ఆహ్వానించారా మీరు ఎలా అభివృద్ధిని సాధించారు అని ఆయనను ప్రశ్నించాను. నాడు ఆయన నాకు తెలియ జేసిన సమాధానాన్నే నేడు మీకు చెబుతున్నాను. ఆయన అన్నారు. జపాన్‌ను పునరుద్ధదించడంలో విదేశీ పెట్టుబడుల పాత్ర ఏమాత్రమూ లేదు. అంతేకాదు అందులో విదేశీ సాంకేతికత పాత్ర కానీ, విదేశీ కంపెనీల పాత్ర కానీ, ఏమాత్రమూ లేదు జపాన్ దేశాన్ని మేము పునరుద్ధరించగలిగింది. కేవలం మా సంకల్ప శక్తితో. మా ఆత్మ శక్తితో మాత్రమే

ఆయన చెప్పిన సమాధానం నా హృదయాన్ని ఎలా స్పృశించినదంటే మీరు ప్రాధాన్యతను అనుసరించి మార్కులు వెయ్యవలసినది. నాకొక జాబితాను ఇస్తే విదేశీ పెట్టుబడులు విదేశీ సాంకేతిక పరిజ్ఞానం విదేశీ కంపెనీలు వీటిని చిట్టచివరి స్థానంలో ఉంచుతాను. నేను అన్నింటికంటే అత్యధిక ప్రాధాన్యతను ఇయ్యవలసిన అంశాలు ఆత్మశక్తి దృఢసంకల్పం దేశ నిర్మాణంలో ఈరెండు అంశాలే ప్రధాన పాత్రను పోషిస్తాయి. ఇవి రెండు జపాన్ దేశీయులలో పుష్కలంగా ఉన్నాయి. ఆ తరువాత ఆ శాస్త్రజ్ఞుడు జపాన్‌కు సంబంధించిన చరిత్రను వివరంగా చెప్పాడు. 1950 నుంచి 1970 వరకు జపాన్‌లో స్వదేశీయ ఉద్యమం ఎలా కొనసాగిందో 1950 నుంచి 1970 వరకూ జపాన్‌లో రగిలిన ఈ మహోద్యమం గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు ఈ మహోద్యమం యొక్క నినాదం బీజపనీస్, అండ్ బై.జపనీస్ జపనీయునిగా ఉండు మరియూ జపనీయుని ఉత్పత్తినే కొనగోలు చేయండి. ఆ శాస్త్రజ్ఞుడు తెలియజేశాడు.

జపాన్‌లో రాగూజీ అనే గొప్ప నాయకుడు ఉండేవాడు. మనదేశంలో మహాత్మాగాంధీని గౌరవించినట్లే ఆదేశంలో రాగూజీని గౌరవిస్తారు. రాగూజీ

ఏమి చేసేవాడు. జపాన్ మార్కెట్‌లో ఎక్కడైనా అమెరికన్ ఉత్పత్తిని చూశాడంటే రగిలి పోయేవాడు. ఈ అమెరికన్ ఉత్పత్తులను కొనుగోలు చేసే కంటే మన జపనీయులు చనిపోవటం మంచిది అని ఘోషించేవాడు. ఈ స్వదేశీయ భావనను తాను దేశమంతటా అందరి హృదయాలలో ప్రజ్వలింపచేయగలిగాడు. దాని పరిణామమే ఈ రోజుమనముందున్న జపాన్‌దేశం. జర్మనీ, ఫ్రాన్స్‌లోనూ జరిగింది.

ఇదే, ఫ్రాన్స్‌లో నేను ఉన్నప్పుడు నేనే ప్రత్యక్షంగా చూశాను. ఫ్రాన్స్‌లో చిన్ననాటినుంచే పిల్లలకు ఈ విషయాన్ని ఉద్భోదించే వారు, వారి పాఠశాలకు వెళ్ళినపుడు ప్రతి బ్లాక్ బోర్డుపైనా బీ ఫ్రెంచ్ అండ్ బై-ఫ్రెంచ్ అని వ్రాయబడి ఉండేది. చిన్న నాటినుంచే, అందుకే ఫ్రాన్స్ కూడా అంతగా అభివృద్ధి చెందింది. ఫ్రాన్స్‌ను అంతలా పురోగమించటానికి కారణమైనది చాల్స్ డిగోల్. 1945 తరువాత అధ్యక్షుడైన చాల్స్ డిగోల్ ఫ్రాన్స్ చరిత్రనంతటినీ తిరగరాశాడు. తను ఏమి చేశాడు. **ఆయన ఉద్దేశ్యం ప్రకారం ఫ్రాన్స్‌ను నాశనం చెయ్యడంలో ప్రధాన పాత్ర వహించినది టెలివిజన్** ఫ్రాన్స్‌లో 1926లో టెలివిజన్ వచ్చింది. మీకు తెలిసే ఉంటుంది. 1914 నుంచి 1917 మధ్యలో జరిగిన మొదటి ప్రపంచ యుద్ధంలో ఫ్రాన్స్ విజేతగా నిలిచింది. ఫ్రాన్స్ నాడు ఒక శక్తివంతమైన దేశం అదే ఫ్రాన్స్ 1945లో దారుణంగా ఓడిపోయింది. జర్మనీ చేతిలో చాల్స్‌డిగోల్ ఎప్పుడూ ఈ విషయాన్ని గురించి విశ్లేషిస్తూ ఉండేవాడు. మొదటి ప్రపంచయుద్ధంలో విజయాన్ని అందుకున్న మనం, రెండవ ప్రపంచయుద్ధంలో పరాజయం పాలుకావడానికి ప్రధానమైన కారణం ఏమిటి ఈ ప్రశ్నకు సమాధానంగా ఆయన ఎప్పుడూ ఒక విషయాన్ని చెబుతూ ఉండేవారు. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ఫ్రాన్స్‌కు ఎంతగా మదం ఎక్కినదంటే, అది ఏమిచెయ్యాలి. ఏమిచెయ్యకూడదు. అన్న విషయాన్ని పూర్తిగా విచక్షణ కోల్పోయింది. అక్కడ మొట్టమొదటగా పబ్బులు తెరువబడ్డాయి. మధ్యం సేవిస్తూ వినోదాల్లో తేలియాడే కేంద్రాలు తెరువబడ్డాయి. ఆపైన కాశినోస్ తెరువబడ్డాయి. ఇక జూద గృహాలు తెరువబడ్డాయి. అనంతరం నాటకాలు ఆ తరువాత సినిమాలు ఇక 1926లో టెలివిజన్ మొదలయ్యింది. దానిలో ఫ్రాన్స్ దేశానికి చెందిన ఒక తరం అంతా అందులో మునిగిపోయింది.

1945లో జర్మనీ ఫ్రాన్స్ పై దాడి చేసి కేవలం కొన్ని గంటలలోనే ఫ్రాన్స్ అంతటినీ చేజిక్కించుకుంది. అప్పుడే చాలస్‌డిగోల్ దృఢంగా నిశ్చయించుకున్నాడు. నా చేతికి అధికారం వస్తే నేను మొట్టమొదటగా ఈ సినిమా థియేటర్లను తగులబెడతాను. 1945 తరువాత ఆయన అధ్యక్షుడు అయ్యాడు. అధ్యక్షుడు అయిన వెంటనే ఆయన చేసిన మొదటి పని సినిమాథియేటర్లను కూలగొట్టించడం, తాను చేసిన రెండవ పని టెలివిజన్ కార్యక్రమాలను ఆపివేశాడు. ఇక మూడవ పని పబ్బులను కాశినోలనూ మూసివేయించాడు. అప్పటికే పూర్తిగా అమెరికనైజ్ అయిపోయిన, అమెరికా పరమైపోయిన ఫ్రాన్స్‌పై యువతరంలో ఫ్రెంచ్ సంస్కృతిపట్ల ఒక గౌరవ భావాన్ని రగిలించాడు. ఫ్రాన్స్‌పై పడిన జర్మనీ యొక్క ప్రభావాన్ని 20-25 సంవత్సరాలలో తాను పూర్తిగా తుడిచిపెట్టేశాడు. తత్ఫలితంగానే ఈరోజు ఫ్రాన్స్ ఈస్థితిలో వుంది. **నేడు కూడా ఫ్రాన్స్ టెలివిజన్‌లో ఒక్క అమెరికా కార్యక్రమమూ ప్రసారం కాదు. మనదగ్గర ఎంతో మంది మూర్ఖులు ఈ విషయానికి చెందిన పరిజ్ఞానం లేనివాళ్ళు మనకి తెలియజేస్తూ ఉంటారు. వాతావరణంలో ఉన్న ఈ తరంగాలను ఆపడం ఎవరి తరమూ కాదు అని. టెలీకమ్యూనికేషన్‌కు చెందిన ఇంజనీర్‌గా నేను చెబుతున్నాను. మనము ఏతరంగాలనైనా నిరోధించగలం, ఫ్రాన్స్ అదే పని చేసింది.** ఆ దేశానికి చెందిన రెండు ఉపగ్రహాలు రాత్రింబవళ్ళు చేసే పని ఒక్కటే అమెరికా ప్రసారం చేసే కార్యక్రమాలకు సంబంధించిన విధ్యుత్ అయస్కాంత తరంగాలను నిరోధించడం, ఫ్రాన్స్ దేశ పరిధిలోకి అమెరికా ప్రసారం చేసే ఒక్క కార్యక్రమం కూడా చొరబడే అవకాశమే లేదు. తలచుకుంటే మనమూ అలా చేయగలం వారు చేసి చూపించారు. అభివృద్ధిని సాధించారు. నేడు కూడా ఫ్రాన్స్‌లో బీఫ్రెంచ్‌అండ్ బై ఫ్రెంచ్ అన్న నినాదం సగర్వంగా పాటించబడుతుంది.

ఈ విషయానికి సంబంధించిన ఒక తాజా ఉదాహరణ రష్యానే, రష్యా నాశనం అయ్యింది. క్లాస్ నోస్ట్ మరియూ పెరస్ట్రోయికావల్ల 1986 లో వారు చేపట్టిన ప్రపంచీకరణ ఇంకా ఉదారీకరణ, దేశమంతా ముక్కలు ముక్కలుగా అయ్యింది. పతనమైన రష్యాను తిరిగి నిలబెట్టడానికి నేడు ఉధృతంగా ప్రయత్నాలు

జరుగుతున్నాయి. జర్నోవస్కీ అన్న గొప్ప రష్యా నాయకుడు ఈ మహత్కార్యంలో నిమగ్నమయ్యాడు, మీరు ఆయన ఉపన్యాసం వింటే ఆయన చెప్పే దానికి నేను చెప్పే దానికీ ఇసుమంత కూడా తేడా ఉండదు. తన సందేశానికి చివరగా తాను చెప్పేది అదే రష్యాను సంరక్షించు కోవాలంటే "బీ రష్యన్ అండ్ బై రష్యన్" జర్నో వస్కీ మూడురోజుల పర్యటనలో భారతదేశానికి వచ్చినపుడు, ఒక పాత్రికేయుడు విలేకరుల సమావేశంలో ముక్కలుచక్కలు అయిన, రష్యాను మీరు తిరిగి ఎంత వృద్ధిలోకి తీసుకురాగలరు. దానికి ఆయన ఇచ్చిన సమాధానం సంకల్పశక్తితో విదేశీ పెట్టబడులతో కాదు, విదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో కాదు, విదేశీ కంపెనీలతో కాదు. కేవలం సంకల్ప శక్తితోనే మేము రష్యాను పునరుద్దరించుకోగలం. బహుశా కొన్ని రోజుల తరువాత రష్యా కూడా పూర్వ వైభవాన్ని సాధించవచ్చు.

బోరిస్ ఎల్సిన్ ప్రస్తుతం అతను చెప్పిన దానినే అనుసరిస్తున్నాడు. బోరిస్ ఎల్సిన్ కూడా ప్రతి ప్రసంగంలోనూ బీరష్యన్ అండ్ బై రష్యన్ అన్న నినాధాన్ని వుపయోగిస్తాడు. ఈ దేశాలన్నీ పురోగమించినా పురోగమిస్తున్నా మనమింకా వెనుక బడి ఉండటానికి కారణం నాకు ఇదే అనిపిస్తుంది. ఈ ఒక్క విషయంలో ఆయా దేశాలతో మనకున్న వ్యత్యాసమే మనమూ అభివృద్ధిని సాధించనియ్యకుండా చేస్తుంది. మీరు మరియూ రష్మిన్‌భాయ్ చెప్పినట్లుగా ఇంత పెద్దస్థాయిలో కుట్రపన్నడం వెనుక అమెరిక ఉద్దేశ్యం ఏమి అయ్యి ఉంటుంది. వారి ఉద్దేశ్యం ఒక్కటే మన రష్మిన్ భాయ్ చెప్పినట్లుగా అమెరికా మరియూ ఐరోపాదేశాలు విశ్వసించేది ఏమిటంటే. మన తెల్లదొరలు పుట్టినదే ప్రపంచం మీద ఆధిపత్యం చలాయించటానికి అని. పూర్వకాలంలో సామ్రాజ్యాన్ని సొంతం చేసుకోవటానికని సైన్యాన్ని పంపించే వారు యుద్దాలు చేసేవారు. ఇప్పుడు ఆపద్దతి అంత సులభం కాదు. అందుకనివారు వేరే మార్గాన్ని అవలంభిస్తున్నారు. ఆయా దేశాల ప్రభుత్వాలు మన సూచనల మేరకే పనిచేస్తూ వుంటే ఇక మనం సైన్యం పంపించవలసిన అవసరం లేదు. అక్కడి సైన్యం అక్కడి పోలీస్ మనం ఎలా ఆడిస్తే అలా ఆడేటట్లయితే ఇక మనం సైన్యాన్ని పంపించవలసిన అవసరం ఏమిటి, అమెరికా

ఇప్పటికీ ప్రపంచమంతటినీ పరిపాలించవలసినది మేమే అన్న భ్రమలో ఉంది. మొదట్లో ఐరోపా ఆ భ్రమలో ఉండేది. ఇప్పుడు అమెరికా ఉంది.

ఇది సామాన్యమైన కారణం ఇక రెండవది ఇది ఎంతో ప్రధాన మైనది. అమెరికాలోనూ ఐరోపాలోనూ ఏ సంపద ఉన్నదో ఆ సంపదను స్థిరంగా నిలుపుకోవటం వారికి పెద్ద బాధ్యత వారి సంపదను అలాగే కొనసాగించాలంటే పేద దేశాలను అందుకోసం వాడుకోవడం ఒక్కటే మార్గం అమెరికాలో ఉత్పత్తుల వినియోగవ్యవస్థ ఏదైతే ఉందో అది ప్రస్తుతం ఉన్న స్థాయి కంటే క్రిందకి దిగటం వారు ఇష్టపడరు. అదే వినియోగవ్యవస్థను మనం అవలంభించేటట్లయితే మన దేశం సర్వ నాశనం అయిపోతుంది. ప్రస్తుతం వారు ఉపయోగిస్తున్న వినియోగ స్థాయిని తగ్గించటానికి ఇష్టపడని వారు మనకు సూచనలు ఇస్తూ వుంటారు. మీరు మీ జనాభాను తగ్గించుకోండి. అంటూ. ఎందుకంటే మన దగ్గర ఉన్న వనరులు వాళ్ళు అనుభవించటానికి మేము మా కంజమ్షన్‌ను మా వినియోగాన్ని తగ్గించు కుంటాము. అని అమెరికా ఎప్పటికీ అనదు. మీరు మీ జనాభాను తగ్గించుకోండి. అనే ఎప్పుడూ మొరపెట్టుకుంటూ ఉంటుంది.

కాబట్టి ఈ రెండవ ప్రధానమైన కారణం ఏమిటంటే వారి సంపద మొత్తం ఇతర పేద దేశాలను వినియోగించుకోవడం వల్లనే ప్రస్తుతం ఆ స్థాయిలో వుంది. ఇలా పేద దేశాలను ఉపయోగించుకోవటం అన్న ప్రక్రియ ఆగిపోతే అమెరికా కుప్పకూలి పోతుంది. వారికి ఏమీ మిగలదు. ఐరోపా కూడా కుప్పకూలి పోతుంది. అందుకే వారికి తప్పని పరిస్థితుల్లో అదే వలసరాజ్య విధానాన్ని గత 500 సంవత్సరాలుగా కొనసాగుతున్న వలస రాజ్య విధానాన్నే కొనసాగించటానికి ప్రయత్నిస్తూ వుంటారు. కార్యాచరణ మారుతూ వుంటుంది. కానీ ఆ వలసరాజ్య విధానం మాత్రం అలాగే కొనసాగుతూ వుంటుంది. ఇది అమెరికా ఐరోపా దేశాల ఉద్దేశ్యాల వెనుక రెండవ కారణం.

వాళ్ళిచ్చిన స్వాతంత్ర్యం

మన దేశానికి స్వాతంత్ర్యం లభిస్తున్న సమయంలో మనదేశం పట్ల దారుణమైన మోసం జరిగింది. మన దేశానికి తీరని ద్రోహం జరిగింది. ఏమౌళికమైన ప్రశ్నలు మనం లేవనెత్తవలసి ఉన్నదో మన పూర్వీకులు ఆ ప్రశ్నలను లేవనెత్తనేలేదు మరి ఎందుకు. ఈ విషయాన్ని మనం కొద్దిగా విశ్లేషించవలసి ఉన్నది. నాడు మనదేశ అధికారం కోసం అర్రులు చాచిన వ్యక్తులు ఎవరు, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, ఎవరు ఈ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, భారతదేశంలోనే అత్యధిక ధన సంపన్నుడు. అటువంటి వ్యక్తి స్వతంత్ర్య భారతావనికి ప్రప్రథమ ప్రధాని కావడం నిజంగా నా ఉద్దేశ్యంలో ఎంతో దురదృష్ట కరమైన విషయం పండిట్ నెహ్రూ విషయంలో లార్డ్‌మౌంట్ బాటన్ తన భార్యనే ఒక పావుగా ఉపయోగించాడు. ఈ విషయం ఇప్పుడు ఒక ఓపెన్ సీక్రెట్ పండిట్ నెహ్రూ ఎటువంటి వ్యక్తో మనకు తెలిపే చరిత్ర గ్రంథాలు మీకు కో కొల్లలుగా దొరుకుతాయి. అవి చదివితే మీకు తెలుస్తుంది. పండిట్ నెహ్రూ గురించి బ్రిటీష్ పార్లమెంట్‌లో చర్చ జరుగుతున్నట్లయితే ఆ డిబేట్ ఏవిధంగా జరిగేదో ఇప్పుడు చూడండి.



ఒకసారి బ్రిటీష్ పార్లమెంటులోని ఒక సభ్యుడు. ఇలా చెప్పాడు. పండిట్ నెహ్రూ కేవలం భౌతికంగా మాత్రమే భారతీయుడు మానసికముగా అతడు నూటికి నూరుపాళ్ళు ఆంగ్లేయుడు అందుకే తన చేతికి అధికారాన్ని అప్పగించడం ఎంతో సురక్షితం అన్నాడు. ఈవిధంగా అభిప్రాయపడ్డది. పండిట్ నెహ్రూ గురించి కనుక అధికారాన్ని అప్పగించటానికి అటువంటి వ్యక్తిని ఎంచుకున్నారు. తరువాత ఈ అధికారాన్ని అప్పగించటం అనే నాటకం కొనసాగింది. అధికారాన్ని అప్పగించటానికి గాను ట్రాన్స్‌ఫర్ ఆఫ్ పవర్‌కు చెందిన అగ్రిమెంట్స్ ఎన్నో జరిగాయి. వాటిలో రెండు మూడు అగ్రిమెంట్‌లు చాలా ముఖ్యమైనవి. వాటిని గురించి తప్పకుండా తెలుసుకోవాలి.

1947 నాటికి భారతదేశంలో ఆంగ్లేయుల 127 కంపెనీలు పనిచేస్తూ వుండేవి. లార్డ్ మౌంట్ బాటన్‌కు దిగులు పట్టుకున్నది. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించినట్లయితే వారు ఈ కంపెనీలు అన్నింటినీ తమ దేశం నుంచి వెళ్లగొడుతారు. దానిలో ఏ దోపిడీ అయితే కొనసాగుతూ ఉందో ఏసంపద ఏరాబడి అయితే వస్తూ వున్నదో అది రావడం ఆగిపోతుందీ అని, దీనిని గురించి ఆయన పండిట్ నెహ్రూతో చర్చించాడు. నెహ్రూ ఆయనతో అన్నారు. మీరు చింతించవలసిన అవసరం లేదు. మేము కేవలం ఒక్క కంపెనీని మాత్రమే భారతదేశంనుంచి వెళ్ళగొడతాం అదే ఈస్టిండియా కంపెనీ, అది తప్ప మిగిలిన 126 కంపెనీలనూ భారతదేశంలోనే ఉంచుకుంటాం ఈస్టిండియా కంపెనీని వెళ్ళగొట్టడం తప్పని సరి ఎందుకు అంటే దేశమంతటా ఈ కంపెనీ మీద వ్యతిరేకత ఉన్నది. అందుకే ఆ ఒక్క ఈస్టిండియా కంపెనీని మాత్రం విడిచిపెట్టండి. తక్కినవన్నీ మేము ఉంచుకుంటాం.

అలా పండిట్ నెహ్రూ వెళ్ళనివ్వనటువంటి రెండు మూడు కంపెనీల పేర్లు తెలుసుకుందాం ఒకటి బ్రూక్ బాండ్ ఇండియా లిమిటెడ్, ఇది ఆంగ్లేయుల కంపెనీ ఇది ఇప్పటిది కాదు. 1890 వ సంవత్సరానిది. లిప్టన్ ఇండియా లిమిటెడ్, ఇదీ ఆంగ్లేయుల కంపెనీయే ఇది 1892 నాటిది. ఇలా 100-150 సంవత్సరాల నుంచి ఉన్నాయి ఈ కంపెనీలు, ఇటువంటి 126 కంపెనీలు

ట్రాన్స్‌ఫర్ ఆఫ్ పవర్ అగ్రిమెంట్ ద్వారా మనదేశంలోనే కొనసాగేవిధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు పండిట్ నెహ్రూ. ఇక స్వాతంత్ర్యం అంటే ఏమిటి? ఒక్క ఈస్టిండియా కంపెనీని మాత్రం వెళ్ళగొడుతాం నిరాటంకంగా దోపిడీని కొనసాగిస్తున్న 126 కంపెనీలను మాత్రం భారతదేశంలో ఉంచుకునేటట్లు అంతేకాదు. అపైన జరిగిన మరి ఒక ఒప్పందం ఇంతకంటే ప్రమాదకరమైనదని నా అభిప్రాయం 1946 లో ఇంగ్లాండ్ పార్లమెంట్‌లో ఇండియన్ ఇండిపెండెన్స్ సంబంధించిన యాక్ట్ స్థాపించబడింది భారతీయ స్వాతంత్ర్యానికి చెందిన చట్టం నిజానికి **నన్నడిగితే బ్రిటన్ పార్లమెంటులో ఈచట్టం ఆమోదించిన మీదటనే మనకు స్వాతంత్ర్యం ఇవ్వబడింది.** అంతేకానీ ఈ స్వాతంత్ర్యాన్ని మనం సంపాదించుకోలేదు. ఎందుకంటే దీనిని ఒక దయనీయమైన పరిస్థితిగానేను భావిస్తాను.

ఎవరో చట్టాన్ని ఆమోదించి మనకు స్వాతంత్ర్యం ఇవ్వడం. నిజానికి పార్లమెంటుకు ఒక అధికారం ఉంటుంది. ఇప్పుడు ఉదాహరణకు ఈరోజు పార్లమెంటు ఒక చట్టాన్ని ఆమోదించింది. అనుకోండి. అలా ఆమోదించిన కారణంగా మనకు స్వాతంత్ర్యం వచ్చింది. రేపు అదే పార్లమెంటు ఆ చట్టాన్ని వెనుకకు తీసుకునే అధికారం ఉన్నది. మరి అప్పుడు మన స్వాతంత్ర్యం పరిస్థితి ఏమిటి. కనుక ఇది ఎంతో గంభీరమైన విషయం 1946 లో ఇంగ్లాండ్ యొక్క పార్లమెంట్ ఇండియాన్ ఇండిపెండెంట్ యాక్ట్‌ను ఆమోదించడం అలా ఆమోదించిన యాక్ట్‌ను బట్టి మనదేశంలో కొందరిని ఎన్నుకోవడం వారితో ఒక రాజ్యాంగ సభను ఏర్పాటుచేయడం ఆ రాజ్యాంగ సభను బట్టి మన రాజ్యాంగం నిర్మించబడటం.

ఇక ఈ రాజ్యాంగం కూడా ఎలా తయారయ్యిందో చూద్దాం. 1935లో ఆంగ్లేయులు గవర్నమెంట్ ఆఫ్ రూల్ ఇండియా ప్రవేశపెట్టారు. మన దేశాన్ని పరిపాలించటానికి 1935 లో వారు ప్రవేశపెట్టిన ఈ రూల్ ఏదైతే ఉన్నదో అది రాబోయే 1000 సంవత్సరాల వరకూ భారతదేశాన్ని ఆంగ్లేయులకు బానిన దేశంగా ఉండేందుకు నిర్మించబడింది. అటువంటి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

రూల్ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన రాజ్యాంగాన్ని నిర్మించటానికి గాను ఆదర్శంగా తీసుకోబడింది. ఇది నిజంగా ఎంతో దురదృష్టకరం ప్రపంచంలో ఏదేశమైనా స్వాతంత్ర్యం సంపాదించుకున్నది అంటే. అది అంతకు ముందున్న విధి విధానాలను కొనసాగించదు. పూర్తిగా తొలగించి వేస్తుంది. ఫ్రాన్స్ కూడా ఒకప్పుడు ఆంగ్లేయులచే నిర్మించబడిన రాజ్యాంగం ఆంగ్లేయుల చేత తయారు చేయబడిన చట్టాలు ఫ్రాన్స్ వారిచేత తీసి అవతల పడి వేయబడ్డాయి. అదే ఫ్రాన్స్ యొక్క స్వాతంత్ర్యానికి చిహ్నం, అమెరికా కూడా ఒకప్పుడు బానిస దేశంగా ఉండేది. ఐరోపా దేశాల క్రింద అమెరికా సివిల్ వార్ నుంచి బయటపడి స్వాతంత్ర్యాన్ని పొందిన తరువాత అమెరికా వాసులు కూడా ఆంగ్లేయుల చేత నిర్మించబడిన విధివిధానాలన్నింటినీ తీసి అవతల పడివేశారు.

కనుక మన పూర్వీకులను నేనూ ఇలా ప్రశ్నించాలను కుంటున్నాను. ఇలా ప్రశ్నించే హక్కు నాకున్నది. ఏ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూల్‌ను అయితే ఆంగ్లేయులు భారతదేశాన్ని బానిస దేశంగా నిలపడానికి ఏర్పాటు చేశారో. అటువంటి దానిని ఎందుకు తీసి అవతల పడేయలేదు. ఎందుకని దానిపైన ఆధారపడి రాజ్యాంగం నిర్మించబడింది. ఏరాజ్యాంగమైతే ఆంగ్లేయుల చట్టాలపై ఆధారపడిందో అటువంటి రాజ్యాంగం మన దేశానికి మేలు చేసే అవకాశమే లేదు. ఈ విషయంలో నాకు సందేహమేలేదు. ఇకమీరే చూడండి. **1935 లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూల్‌ను నేను తీయించాను. 1935లోని ఈ రూల్‌ను ఒక వైపు వుంచాను. భారత రాజ్యాంగాన్ని మరో వైపు ఉంచాను. వాటిని పోల్చిచూస్తే మొదటి యాక్ట్‌కు చెంది 95 ఆర్టికల్స్. 95 ప్రకరణాలు యధాతథంగా ఉన్నాయి. కనీసం కామాలు ఫల్‌స్టాప్‌లు కూడా మారలేదు.** దానినే స్వతంత్ర్య భారతావనిలో విలాస పురుషుడైన తొట్టతొలి ప్రధాన మంత్రి శిరోధార్యంగా భావించారు. ఇది ఏమి స్వాతంత్ర్యం.

ఇక అంతకంటే గంభీరమైన మూడవ ప్రశ్నను చూద్దాం. ఏచట్టాలను ఆంగ్లేయులు భారతదేశాన్ని దోచుకోవటానికి రూపొందించారో అవే చట్టాలను మనం ఇంకా ఎందుకు కొనసాగిస్తూ ఉన్నాం 1860లో ఇండియన్ పోలీస్

యాక్ట్‌ను తయారుచేశారు. 1860 లో ఈ యాక్ట్‌ను ఆంగ్లేయులు ఎందుకు తయారుచేశారంటే 1857లో తిరుగుబాటు జరిగింది. దేశమంతటా ప్రతిచోటా విప్లవం చెలరేగింది. ఆంగ్లేయులకు గుబులు పట్టుకున్నది. 1857లో జరిగిన తిరుగుబాటు మళ్ళీ జరిగితే ఇక భారతదేశాన్ని మనం వదలక తప్పదు. అందుకే అటువంటి తిరుగుబాటులను అణచి వేయటానికి ఆంగ్లేయులు పోలీసు వ్యవస్తను స్థాపించారు. ఆ పోలీసులకు ప్రత్యేక అధికారాలను కట్టబెట్టారు. ఆ అధికారాలలో ఒకటే వారి చేతికి ఒక లాఠీని అప్పగించడం జరిగింది. దానిని ఇప్పటికీ మన వాళ్ళు పట్టుకుని తిరుగుతున్నారు. అలా ఆనాడు వాళ్ళ చేతికి లాఠీని అప్పగించటంతోపాటు ఆంగ్లేయులు పోలీసులకు ప్రత్యేకమైన అధికారాలు కట్టబెట్టారు. ఏమిటంటే ఎప్పుడైనా ఎక్కడైనా 5గురికి మించి జనులు గుమిగూడినట్లు కనబడితే వారిపై లాఠీ చార్జ్ చేయవచ్చు. ఏవిధమైన హెచ్చరికా లేకుండా లాఠీ చార్జ్ చేయవచ్చు. ఆంగ్లేయులు 1860 లో వారి ప్రభుత్వాన్ని కాపాడుకోవటాని కని ఈ పోలీస్ యాక్ట్‌ను ప్రవేశపెట్టారు. మన దేశంలో మరెన్నడూ ఈ తిరుగుబాటు జరగకూడదని అవకాశం వచ్చినప్పుడల్లా భారతీయులను చితకబాదాలని 1860లో ఆంగ్లేయులు ప్రవేశపెట్టిన ఈ యాక్ట్ నేటికీ కొనసాగుతూనే ఉన్నది. అందుకే మనకు స్వాతంత్ర్యం రాలేదని నేను అంటాను.

ఇంకా అదే సంవత్సరం ఆంగ్లేయులు ఇండియన్ సర్వీస్ యాక్ట్‌ను ప్రవేశపెట్టారు. ఈ కలెక్టర్లు ఉంటారు కదా, జిల్లాలకు అధికారులు భారతదేశంలోని ప్రతి గ్రామం నుంచి రెవెన్యూను కలెక్ట్ చేయటానికి ప్రతి గ్రామంలోనూ ప్రజలపై జులుంచలాయించి వారిపై సుంఖం వసూలు చేయటానికి కలెక్టర్ పోస్ట్‌ను తయారుచేయడం జరిగింది. అదే కలెక్టర్ పోస్ట్ ఈ 1997 కీ కొనసాగుతూ వుంది. 1860 నాటి ఇండియన్ సివిల్ సర్వీస్ యాక్ట్ ఇప్పటికీ అమలులో ఉన్నది. 1858లో వారు ఇండియన్ ఎడ్యుకేషన్ యాక్ట్‌ను ప్రవేశపెట్టారు. దీనిని తయారుచేయటానికి వెనుక లార్డ్ మెకాలే అంటూ ఉండేవాడు. ఈ దేశాన్ని వేల సంవత్సరాల వరకూ బానిసత్వంలో మ్రగ్గించాలంటే భారతదేశంలో సనాతనంగా వస్తున్న విద్యావిధానాన్ని అంతం చేయాలి. ఈ స్థానంలో ఆంగ్లేయుల

విద్యావిధానాన్ని ప్రవేశపెట్టాలి. అప్పుడు ఈ దేశంలో శారీరకంగా భారతీయులు అయినప్పటికీ మానిసకంగా ఆంగ్లేయులై పుట్టుకువస్తారు. అలా మానసికంగా ఆంగ్లేయులు అయినవారు. యూనివర్శిటీల నుంచి బయటకు వస్తారు. వారు అధికారాన్ని చేపట్టినట్లయితే మనకు అనుకూలంగా వారు పాలిస్తారు. ఈ ఉద్దేశ్యంతో 1858లో ఆంగ్లేయ ప్రభుత్వం ఈ చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఆ చట్టం అమలు పరిచిన తరువాతనే కలకత్తా యూనివర్శిటీ నిర్మించబడింది. బోంబే యూనివర్శిటీ నిర్మించబడింది. మద్రాసు యూనివర్శిటీ నిర్మించబడింది. అలా 1858లో ప్రవేశపెట్టబడిన విధ్యావిధానం నేటికీ కొనసాగుతూ ఉన్నది. నాటి ఆ భానిసత్వానికి ప్రతీకలుగా నేటికీ ఆయూనివర్శిటీలు మన మధ్య నిలిచి ఉన్నాయి.


1894లో ఆంగ్లేయ ప్రభుత్వం ల్యాండ్ ఎక్విజేషన్ యాక్ట్ ప్రవేశపెట్టింది. భూసేకరణచట్టం ఇలా భూమిని కబళించే విషయంలో లార్డ్ డెల్ హౌసీ అనే ఆంగ్లేయు అధికారి సుప్రసిద్ధుడు తను ఏరాజ్యానికి వెళితే ఆ రాజ్యంలో భూమిని కభళించేవాడు. జాన్సీ స్టేట్ అలా కభళించటం వల్లనే జాన్సీరాణి లక్ష్మీభాయ్ తిరుగుబాటు చేసింది. అలా ఆంగ్లేయుల పై తిరుగుబాటు చేసిన జాన్సీరాణిలక్ష్మీ భాయ్‌ని చంపించినది ఎవరో తెలుసా. ఈ గాంధి యా సింధియా వంశానికి చెందిన వాడు నేడు వజ్ర పుటుంగరాలతో మంత్రియై కూర్చున్న మాధవ రావు సింధియా ఆ వంశానికి చెందినవాడే ఆంగ్లేయులతో కలిసి కుట్రపన్ని జాన్సీలక్ష్మీ భాయ్‌ని హత్య చేయించి నది వీరి పూర్వీకులే వారే నేటికీ మన దేశాన్ని పరిపాలిస్తూ ఉన్నారు. అదే మలినరక్తం ఆంగ్లేయులతో చేతులు కలిపి మనదేశాన్ని సర్వ నాశనం చేయటానికి ఏ అంశాన్ని వదలని అదే చెడు రక్తం నేటికీ మనదేశంలో మంత్రిగా పరిపాలన కొనసాగిస్తూ ఉంది. ఆయన తల్లి ఒక పార్టీ, ఆయన ఒక పార్టీ, ఆయనకు కుదిరితే తమ కొడుకు. కూతుళ్ళను కూడా మిగిలిన పార్టీలతో చేరుస్తాడు. ఎందుకంటే జీవితాంతం భోగలాల సత్వంతో ఎక్కిన మత్తు అంత తేలికగా దిగదు. ఇప్పుడున్న రాజులూ మహారాజులూ మరో కోవకు చెందినవారు పూర్వపు రాజులు ఒక రకానికి చెందిన వారైతే ప్రస్తుతం అందుకు భిన్నమైన రాజులు మహారాజులు పుట్టుకొచ్చారు. ఆంగ్లేయుల ద్వారా చేయబడిన ఆ చట్టాన్ని

నేటికీ అమలు చేయబడుతూ ఉన్నాయి. ఆంగ్లేయుల పరిపాలనా విధానం మన రాజ్యాంగానికి ఆధారమై కూర్చుంది. మనకు స్వాతంత్ర్యం వచ్చినది. కూడా 1946 లో ఇండియన్ ఇండిపెండెంట్స్ యాక్ట్ ఆమోదించిన మీదటనే అందుకే మన కింకా స్వాతంత్ర్యం రాలేదని నేను భావిస్తాను. ఒక **పచ్చి అబద్ధం మన చేత నిజం అని నమ్మించబడింది.** ఒక పచ్చిమోసం మీ పట్ల జరిగింది.

ఇక మన స్వాతంత్ర్యానికి సంబంధించిన మరొక విషయం లార్డ్ మౌంట్ బాటన్ మన దేశానికి స్వాతంత్ర్యం ఇచ్చే విషయాన్ని మాట్లాడుతున్నపుడు ఆ సమయంలో మనదేశంలో ఎందరో గొప్ప జ్యోతిష్కులు ఉండేవారు. నాటికి సంబంధించిన ఎన్నో ఆధారాలను పరిశీలిస్తే 1945నుంచే మనదేశంలో ఎందరో జ్యోతిష్కులు భవిష్యత్తు చెబుతూ వచ్చారు. అప్పటి జ్యోతిష్కులు అందరూ 1947 ఆగస్టు 15 రాత్రిపూట స్వాతంత్ర్యం స్వీకరించడం ఏమాత్రం మంచిది కాదనే మాటమీద ఏకాభిప్రాయం కలిగి ఉన్నారు. ఆ రోజు మంచిది కాదని వారు చెప్పారు. మనదేశంలో జ్యోతిష్యం ఎంతో వైజ్ఞానిక శాస్త్రం వారి లెక్కల ద్వారా వారికి తెలిసిన విషయం అది, ఆ శాస్త్రంలో మనదేశం ఎంతో ప్రగతిని సాధించినది. నాటి జ్యోతిష్కులు అందరూ ముక్తకంఠంతో చెప్పారు. 1947లో ఆగస్టు 15 రాత్రిన స్వాతంత్ర్యాన్ని స్వీకరించవద్దు అని సర్దార్ పటేల్‌ను వాదించారు. పండిట్ నెహ్రూని వాదించారు. కానీ అధికార మోహంలో అంధులు అవ్వటం వలన ఆంగ్లేయులు చెప్పింది. చెప్పినట్లు చేశారు.

ఆ సమయంలో ఫ్రాన్స్‌కు చెందిన ఒక రచయిత ఉండేవాడు తన పేరు. డామినిక్ ల్యాబ్రరే తను లార్డ్‌మౌంట్ బాటన్‌తో ఒకసారి ఇంటర్వ్యూ చేశాడు. అతను ఎన్నో పుస్తకాలు వ్రాశాడు. వాటిలో ఒక పుస్తకం ఫ్రీడమ్ ఎట్‌మిడ్‌నైట్ అటువంటిదే ఆయన వ్రాసిన మరొక పుస్తకం ఉంది. డివిజన్ ఆఫ్ ఇండియా అండ్ లార్డ్ మౌంట్ బాటన్ ఈ రెండవ పుస్తకంలో తను మౌంట్ బాటన్‌తో చేసిన ఇంటర్వ్యూను ప్రచురించాడు. అది చదివినపుడు నా రక్తం ఉడికిపోయింది. డామినిక్ ల్యాబ్రరే, మౌంట్ బాటన్‌ను అడిగాడు. **మీరు భారతదేశానికి 1947 ఆగష్టు 15 రాత్రికే భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వాలని ఎందుకు అనుకుంటున్నారు.**

ఇటువంటి పనులు పగటి పూటకదా చేయవలసినది. స్వాతంత్ర్యం ఇవ్వటం పుచ్చుకోవటం వంటి పనులు పగటి పూట జరగాలి. ఎందుకంటే రాత్రి పూట అత్యధికంగా చెడు పనులు జరుగుతాయి. మీరెందుకు ఇలా చేయాలనుకుంటున్నారు. ఈ ప్రశ్నకు లార్డ్ మౌంట్ బాటన్ సమాధానం. నేను కావాలనే భారతదేశానికి ఆగష్టు 15 అర్ధరాత్రి స్వాతంత్ర్యం ఇవ్వాలని నిర్ణయించుకున్నాను. ఎందుకంటే జ్యోతిష్కులు ఎందరినో సంప్రదించి చూశాను. 1947 ఆగష్టు 15 ఈ దేశానికి ఎంతో దురదృష్టకరమైన రోజు ఆరోజున ఈ దేశానికి స్వాతంత్ర్యం ఇచ్చినట్లయితే ఈ దేశం ఒక్కటిగా ఉండే అవకాశమేలేదు. ఇది విభజించబడుతుంది. ముక్కలు ముక్కలు అయిపోతుంది. ఈ కారణంచేతనే నేను 1947 ఆగష్టు 15 రాత్రి 12 గంటలకే స్వాతంత్ర్యం ఇవ్వాలని నిర్ణయించుకున్నాను అని చెప్పాడు.



ఇది ఒక కారణం ఇదిలా ఉంచితే ఇంతకంటే ప్రధానమైన మరో కారణం చెప్పాడు. అది ఏమిటంటే ఆగష్టు 15-1945న జపాన్ ఆర్మీ ఆంగ్లేయుల ముందు సరెండర్ అయ్యింది. ఎందుకు అంటే జపాన్ పైన రెండు ఆటంబాంబులు వేయబడ్డాయి. ఆగష్టు 6 ఆగష్టు 9న హిరోషిమా నాగసాకీల పైన ఆ తరువాత జపాన్ సరెండర్ అయ్యింది. రెండవ ప్రపంచ యుద్ధంలో అలా అది సరెండర్ కావడం ఇంగ్లండ్ ఆర్మీ ముందు జరిగింది. అందుకే మౌంట్ బాటన్ అన్నాడు. ఆగష్టు 15-1945 న జపాన్ సైన్యం మా సైన్యం ముందు సరెండర్ అయ్యింది. కనుక అది చరిత్రలో మేము విశ్వ విజేతలం అయ్యినరోజు అందుకే మేము ఆరోజున స్వాతంత్ర్యాన్ని ప్రకటిస్తాం. అలా స్వాతంత్ర్యం స్వీకరించడం భారతదేశానికి ఏ మాత్రం మేలు కలుగదని జ్యోతిష్య శాస్త్రవేత్తలంతా ముక్త కంఠంతో చెబుతున్న విషయం పండిట్ నెహ్రూకు తెలుసు సర్ధార్ వల్లభాయ్ పటేల్‌కు తెలుసు ఎంతో మంది పెద్దలకు తెలుసు ఎందరో జ్యోతిష్యులు చెప్పారు. ఆరోజు స్వతంత్ర్యం తీసుకుంటే రెండు మూడు సంవత్సరాలలోనే ఈ దేశం విభజించబడుతుంది అని. అలాగే జరిగింది పాకిస్థాన్ విడిపోయింది. ఆ పైన జరిగే విషయాలలో కూడా వారు ఇదే చెప్పారు. ఇక పైన కూడా ఈ దేశం మరిన్ని ముక్కలుగా విడిపోతుంది అని అందుకు ప్రయత్నాలు జరుగుతూ ఉన్నాయి. కాశ్మీర్ విడిపోవాలని, పంజాబ్ పోవాలని, త్రిపుర విడిపోవాలని, జార్కండ్ విడిపోవాలని, వీటికి చెందిన ఉద్యమాలు అన్నీ జరుగుతున్నాయి.

ఈ ఉద్యమాలకు అమెరికా మరియూ యూరప్‌లనుండి విస్తృతంగా ఆయుధ సహకారమూ ధన సహకారమూ లభిస్తూ ఉంది. మన దేశానికి కోటాను కోట్ల ఫారిన్ ఫండ్ వస్తూ వుంది. మన దేశానికి A.K. 47 రైఫిల్స్ ఎన్నో వస్తూ వున్నాయి. వయా పాకిస్తాన్, వయా చైనా ద్వారా టిబెట్ ప్రాంతం గుండా వీటిని మనదేశంలోనికి చేరవేయడం జరుగుతూ వుంది. అవే ఆయుధాలను ధరించి భావావేశాలతో రెచ్చగొట్ట బడిన నవయువకులు ఎందరో దేశాన్ని ఖండ ఖండాలుగా విభజించటానికి ప్రయత్నిస్తున్నారు.

నాగాల్యాండ్ మనదేశం నుండి విడిపోవటానికి ప్రయత్నిస్తూవుంది. ఈ విషయం తెలుసా మీకు నాగాల్యాండ్ మనదేశంలో మొట్టమొదటి రాష్ట్రం ఎక్కడా **లేనివిధంగా ఆంగ్లము మా అధికార భాష అని ప్రకటించుకున్నారు.** ఇది భారతరాజ్యాంగంలో మరెక్కడ లేదు. కేవలం నాగాల్యాండ్‌లో మాత్రమే ఇది కొనసాగుతూ వుంది. నేను నాగాల్యాండ్ పోయిన సంవత్సరం వెళ్ళాను నాగాల్యాండ్‌లో తీమాపూర్ వెలుతూ వుంటే కోయిలా గుండా దారిలో నన్ను అడ్డగించారు. నన్ను ఆపి, అక్కడి పోలీసులు మీ దగ్గర వీసా వుందా అని అడిగారు. నాలో చాలా బాధ కలిగింది. నా దేశంలోనే ఒక గ్రామానికి వెళ్ళడానికి నన్ను వీసా అడుగుతున్నారు. వారు అన్నారు. అవును. మీరు వీసా చూపించవలసినదే. లేకుంటే మీకు ప్రవేశములేదు. అదే సరిహద్దుకు ఆవలిప్రక్క మరొకవ్యక్తి ఉన్నాడు. అతను అన్నాడు. మీరు భారతదేశం నుంచి వచ్చారు అని. నేను అన్నాను, మరి మీరు భారతీయులు కాదా అని. అతను అన్నాడు. మేము భారతీయులం కాదు. మేము భారతదేశం నుండి విడిపోవాలని అనుకుంటున్నాం. ఈ భావం నాగాల్యాండ్‌లో వెళ్ళి చూస్తే తెలుస్తుంది. అక్కడి పరిస్థితిని మీరు ఊహించలేరు. **క్రిస్టియన్ మిషనరీస్ ఎంత భారీస్థాయిలో ధనాన్ని విచ్చల విడిగా ఖర్చుపెట్టి అక్కడి జనులచేత మత మార్పిడి చేయించి అంతటితో సరిపెట్టుకోకుండా వారిని భారతదేశం నుండి విడగొట్టాలి.** అన్న భావాన్ని పూర్తిగా చొప్పించారు. ఇక మీకు రేపు అక్కడ మేము మీ దేశం నుండి విడిపోతాము. అని పోరాటాలు బయలు దేరినా ఆశ్చర్యం లేదు.

ఇలా భారతదేశంలో పదికి పైగా ప్రాంతాలు తాము ఈ దేశం నుండి విడిపోవాలని ప్రయత్నిస్తున్నాయి. అందుకు గాను పూర్తి సహకారమూ ప్రణాళిక అమెరికాకు చెందిన C.I.A కు చెందిన వారు చేస్తుంటారు. ఎందుకంటే బిల్‌క్లింటన్ కూడా ఈ విషయం చెప్పాడు. అంతకంటే ముందు రోనాల్డ్ రీగన్ చెప్పాడు. ఏమిటంటే భారతదేశమూ చైనా మా హిట్‌లిస్ట్‌లో ప్రధమ స్థానంలో ఉన్నాయి అని. సోవియట్ రష్యాను మేము, ముక్కలు చేశాము. ఇక మేము, ముక్కలు చేయవలసిన దేశాలు రెండే ఉన్నాయి. అవే చైనా, లేదా భారతదేశం, భారతదేశాన్ని

ముక్కలు చేయటానికి ఏపద్ధతులను అవలంబించాలో వారికి తెలుసు అలాగే చైనాను ముక్కలు చెయ్యటానికీ వారు ప్రయత్నాలు కొనసాగిస్తూ ఉన్నారు. అందుకే నేను అంటాను. మనకు వచ్చిన స్వాతంత్ర్యం పచ్చి అబద్ధం ఈ స్వాతంత్ర్యం పూర్తిగా నిరర్థకం, మరియొక్క విషయం మన దేశానికి చెందిన నాయకుడు **మహాత్మాగాంధీగారు అన్నారు. ఈ బ్రిటీష్ పార్లమెంటరీ విధానం అనేది. ఒక గొడ్రాలు వంటిది. ఒక వేశ్య వంటిది.** అని ఆయన సహజంగా ఇలాంటి మాటలు మాటలాడరు. అటువంటి వ్యక్తి బ్రిటీష్ పార్లమెంటరీ సిస్టమ్‌ను గొడ్రాలు అనీ, వేశ్య అనీ అభివర్ణించారు. అందుకాయన కాంగ్రెస్‌ను అంతం చేయండి అని చెప్పారు. మీరు కాంగ్రెస్‌ను అయితే అంతం చేయలేదు. కానీ గాంధీని మాత్రం అంతం చేశారు. ఎందుకంటే వారి ప్రతి దుశ్చర్యకూ గాంధీజీ అడ్డు తగులుతూ ఉండేవారు. ఆంగ్లేయులు మనదేశాన్ని దోచుకున్న విధంగానే ఈ కాంగ్రెస్‌వారు కూడా మనదేశాన్ని దోచుకుంటారు. అని అనేవారు. ఎందుకంటే పార్లమెంటరీ డెమొక్రటీస్ సిస్టమ్ మనదేశానికి తగినది కాదు. ఆంగ్లేయులు బలవంతంగా మనదేశంపై రుద్దిన పాలనావ్యవస్థ ఈరోజు ఆదోపిడీ ఏస్థాయికి చేరిందో మనం చూస్తునే ఉన్నాం.

టెలివిజన్ దండయాత్ర (ఈడియట్ బాక్స్)

భారతదేశమంటే ఆంగ్లేయులకు ఒక భయం ఉండేది. ఈ భయాన్ని పోగొట్టుకోవటానికి వారు సూటిగా ఒకేఫార్ములాని పాటిస్తారు. భారతదేశంలో ఏ నవయువకుడు వివేకానందుడిగా తయారు కాకూడదని భారతదేశంలో యువకులని మైకేల్ జాక్సన్‌లుగా తయారుచెయ్యటానికి ప్రయత్నిస్తూంటారు. వారికి భరోసా అందరూ మైకేల్ జాక్సన్‌లుగా అయితే, ఇక ఈ దేశాన్ని అమ్మకానికి పెట్టినా ఎవరూ అడ్డురారు. ఈ దేశాన్ని అమ్మేందుకే అందరూ సహకరిస్తారు. భారతీయ సంస్కృతిని విక్రయించటానికే వారు ఉపక్రమిస్తారు. అందుకు భిన్నంగా ఒక వివేకానందుడు బయలుదేరితే ఈనేషనల్ కంపెనీలను తరిమితరిమి వెళ్ళగొడతాడు. ఈ భయంతో వారు. భారతీయ యువతను నిర్వీర్యం చేస్తున్నారు.

ఇదే వారి ప్రోగ్రామ్ ఈ భాగంలోనేవారు జీ, టి.వి.ని తీసుకు వచ్చారు. సి.యన్.యన్‌ని తీసుకువచ్చారు. స్టార్ టి.వి, ప్రైమ్‌టి.వి, ప్లస్ టి.వి. ఇలా అన్ని రకాల చానెళ్ళనూ తీసుకువచ్చారు. రాత్రింబవళ్ళు ఆఛానళ్ళలో చూపించేది. వినోద కార్యక్రమాలు కాదు. అవి మనందరి శీలాన్ని సర్వనాశనం చేసే సాధనాలు.

నేను తరచుగా అందరినీ అడుగుతూ వుంటాను. నిన్నటి వరకూ మీ ఇంటిలోయాంటినా కూడాలేదు. మరి ఈరోజు డిష్‌యాంటినా ఎందుకు పెట్టుకున్నారు. అంటే వారు అంటారు వినోదం కూడా వుండాలి కదా అంటారు. అలా డిష్ యాంటినా పెట్టుకునే వారు. పెట్టుకున్నారు. లేనివారు కేబుల్ కనెక్షన్ తీసుకున్నారు. నిజంగా వీరందరూ మనదేశంలో చెప్పుకో తగ్గవారే తమ ఇళ్ళలో నిప్పు రాజేసుకుంటున్నారు. పక్క ఇళ్ళనూ తగులబెడుతున్నారు. ఇంటి ఇంటిలోనూ డిష్ యాంటినా ప్రతి ఇంటిలోనూ కేబుల్ కనెక్షన్ వీటితో ఏం చేస్తారు. అని అడిగితే వారంటారు. రాజీవ్ భాయ్ రోజంతా కష్టపడి శ్రమిస్తాం. కొద్దిగా అయినా వినోదం ఉండాలికద, సరే వినోదం ఉండాలి. ఏమిటి ఆ వినోదం చిన్న చిన్న పిల్లలు కూర్చుని ఉంటారు. వారితో పాటు వారి తల్లి తండ్రులు కూర్చుని ఉంటారు. వారితో పాటుగా వారి నాయనమ్మ తాతయ్య కూర్చుని ఉంటారు. ఇలా మూడు తరాల వారు కూర్చుని టి.వి చూస్తుంటారు. టి.విలో ఏమి వస్తుంటాయి. చోళీకే పీచే క్యాహై, చీస్‌బడీ హేమస్త్ మీరు మీ గుండె పై చెయ్యి వేసుకుని ఆలోచించండి. ఇలాంటి పాటలు చూస్తుంటే మీకు వినోదం కలుగుతోందా లేదా మీలో మరేమైనా కలుగుతోందా ముఖ్యంగా నవ యువకులు బాలులు ఆలోచించండి. మీఎదురుగా మీ అమ్మ ఉన్నది అనుకోండి. టి.వి. లో ఇలాంటి పాట వస్తూ వుంది. మీ అమ్మను ప్రశ్నించగలరా దానిఅర్థం ఏమిటి అని. నాచెంత నా సోదరి ఉన్నది. అనుకోండి. ప్రతి ఏటా నామణికట్టు పై రాఖీ కట్టి నా శ్రేయస్సు కోసం భగవంతుడిని ప్రార్థించే నా చెల్లెలు నా చెంతనే ఉన్నది అనుకోండి. మరో ప్రక్క టి.వి.లో తూచీస్ బడీ హేమస్త్ అని గానం వినిపిస్తూ వుంటే కడుపులో ఎంత క్లేశం కలుగుతుందో ఊహించుకోండి. ఏపాటను మనం మన అమ్మ ముందు పాడలేమో, ఏ పాటను మనం మన

చెల్లిముందు పాడలేమో అటువంటి పాటలను ఇప్పుడు ప్రతి పిల్లవాడికీ ఇంట్లో ఎందుకు చూపిస్తూ వున్నారు.

ఇటువంటి పాటలను వ్రాసే వారి పరిస్థితిని నేను అర్థం చేసుకోగలను. ఎందుకంటే వారు వారి అంతరాత్మను అమ్ముకున్నారు. వారి దేహాన్ని అమ్ముకున్నారు. ఇటువంటి పాటలను వ్రాసేవారి ఆత్మకు తొందరగా శాంతి కలిగించమని కోరుకుంటున్నాను. కానీ అంతకంటే కోపం తెప్పించే మరో విషయం ఏ ఇళ్ళలో ఇప్పటికీ భారతీయ సంస్కృతిని గురించి మాట్లాడుతూ వుంటారో ఏ దేశంలో చిన్ననాటినుంచీ **యత్ర నార్యంతు పూజ్యతే. తత్ర రమంతి దేవతాః** అని నేర్పించబడిందో అదే దేశంలో స్త్రీని బజారు వస్తువుతో పోలుస్తూ ఇటువంటి పాటలు వినిపిస్తూ వున్నాయి. నేటి నవయువకుల నోటి వెంట ఇటువంటి పాటలు వింటూ ఉన్నప్పుడు భారతీయ సంస్కృతి సర్వనాశనం అయిపోయింది అని పిస్తుంది నాకు. మనదేశంలో నవయువకులు పాడవలసినది. అమరవీరుడు భగత్‌సింగ్ పాడినపాట "మేరేరంగ్‌దే బసంతీ చోలా" అనే పాట, కానీ ఇప్పుడు వీరు పాడుకుంటున్నది. చోళీకే పీచే క్యాహై, ఇలా సంస్కృతి సర్వనాశనం అయిపోతూ వుంది. ఇది వినోదం కాదు. నేడు ఇంటింటికీ ఈ నిప్పు రాజుకుంది. ఇంకా మంటలు విస్తరించలేదు. ఇప్పుడిప్పుడే రాజుకుంటూ వున్నాయి. ఇవే మంటలు విస్తరించినట్లు అయితే మీ పిల్లలు ఏమేమి చేస్తారో మీ కళ్ళతో మీరు చూడలేరు.

ఇప్పుడు వచ్చిన ఈ టెలివిజన్ చూపించేది రెండు అంశాలను అది బూతునైనా చూపిస్తుంది. లేదా హింసాత్మకతనైనా చూపిస్తుంది. వారు వీటిని ఏస్థాయిలో చూపిస్తున్నారంటే మీరు గొప్ప డాక్టరు అవుతారని, గొప్పసైంటిస్ట్ అవుతారని, కలలుగనే మీ చిన్నారి పొన్నారి చిట్టిపిల్లలు వీటిని చూస్తూ వీటి యొక్క దారుణ దుష్పరిణామాలకు లోను అవుతున్నారు. నేను అల్హాబాద్‌లో ఈ డిష్ యాంటినా, కేబుల్ కలెక్షన్లు ఉన్నవాళ్ళ ఇళ్ళని సర్వే చేయించాను. పిల్లలు సగటున రోజుకు 5గంటలపాటు టి.విలు చూస్తున్నారు. కనీసం 5 గంటలు జరుగుతున్నది ఏమిటి. స్కూలునుంచి వస్తారు. పుస్తకాలను అవతల పడేస్తారు. టి.వి. చూడటం మొదలు పెడతారు. అప్పుడు అమ్మగార్లు భోజనం చేయమని అంటే టి.వి కి ముందే,

హోమ్ వర్కు చెయ్యమంటే టి.వి కి ముందే, వాళ్ళను ఆడుకోమని వాళ్ళ అమ్మ చెబితే కూడా మేము బయటకి వెళ్ళము ఎందుకంటే టి.వి ఉన్నది. కద పొరిగింటి పిల్లలు మీ ఇంటికి రారు. మీ పిల్లలు పొరిగింటికి వెళ్ళరు. ఎవరి ఇళ్ళలో వారు కూర్చుని టి.వి. చూస్తారు. పిల్లలు కలసి ఆడుకునే ఆటలన్నీ మరిచిపోయారు. కేవలం టి.విలకు అతుక్కుపోయారు. ఈ టి.వి. పట్ల ఆకర్షణ అంతగా ఉంది. మేము పిల్లలు గురించి కాదు. పెద్దల గురించి చెబుతున్నాను. ఒక్కసారి చూడటం మొదలయ్యింది. అంటే ఈ సన్నివేశం బాగాలేదు. అని మీకు అనిపిస్తూ వున్నా మీరు లేచి దానిని ఆపివేయాలని మీకు అనిపించదు. అంతగా బానిసలవుతారు.

ఈ టెలివిజన్ యొక్క దండయాత్ర ఎంతబలీయంగా ఉంటుందంటే చక్కటి సునిశితమైన వివేకమున్న వ్యక్తి సూక్ష్మమైన తార్కికమైన వ్యక్తి వాళ్ళకు తెలుస్తూనే ఉంటుంది. వాళ్ళు చూసేది సరియైనది కాదు. అని అయినా వారు లేచి ఆ టి.వి.ని ఆపి వేయలేక పోతుంటారు. అంతగా బానిసలైపోతారు. అంతబలీయంగా మనల్ని లోబరుచుకుంటుంది. ఇక రాత్రింబవళ్ళు మీ పిల్లలు ఆ టి.వి.ని చూస్తు ఉంటే, నేను కొన్ని క్యాలిక్ లేషన్స్ చేశాను. 3 ఏళ్ళ పిల్లవాడు టి.వి.ని చూస్తూవుంటే తన ఇంట్లో కేబుల్ కలెక్షన్ ఉండి అన్ని చానెల్స్ దానిలో ప్రసారం అవుతూ వుంటే రోజుకి అయిదు గంటల చొప్పున ఆ బాలుడు 20 సంవత్సరాల వయస్సు వచ్చేసరికి తన కళ్ళ ముందు 33 వేల హత్యలు చూసి ఉంటాడు. అలాగే 72 వేల సార్లు ఆ అబ్బాయి రేప్ కేసులను చూస్తాడు. మీకు ఇంకా గంభీరమైన విషయం చెబుతున్నాను. ఒకసారి ఆలోచించండి. మోహన్ దాస్ కరం చంద్ గాంధీ అని ఒక పిల్లవాడు హరిశ్చంద్రుని నాటకం చూసిన తరువాత ఎంత సత్యవాధిగా మారిపోయాడు. హరిశ్చంద్రనాటకం ఆ పసివానిపై ఎంతటి చెరగని ముద్రవేసిందంటే ఇకతాను ఎన్నడూ సత్యమూ అహింస అన్న వాటిని వీడలేదు. అటువంటిది 30 వేల సార్లు మర్డర్లు చూసిన వాళ్ళు 72 వేల సార్లు రేప్ కేసులు చూసిన వాళ్ళు వారి పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించండి. అటువంటి వ్యక్తి ఒక డాక్టర్ అవుతాడని సైన్‌టిస్ట్ అవుతాడని అనుకోగలరా నేను మీకు వ్రాసిస్తాను. అటువంటి వ్యక్తి ఒక వీధి గుండా అవుతాడు. ఏ పిల్లవాడు రోజూ టి.వి. లో

అశ్లీలతను చూస్తాడో అటువంటి వాడు జీవితంలో ఒక స్థాయికి వచ్చే సరికి రోడ్డు ప్రక్కన నిలబడి ఉంటాడు. పోకిరీ చేష్టలతో జీవిస్తాడు. మిమ్మల్ని మీరు విశ్లేషించుకోండి.

ఈ రోజు మన చెల్లెళ్లను వేధిస్తున్న ఈ కుర్రవాళ్ళు ఎక్కడ నుండి పుట్టుకువచ్చారు. ఎవరు వీరంతా ఎంతటి రాక్షసత్వం ఎంతటి క్రూరత్వం చివరికి 5ఏళ్ళ పిల్లను కూడా వదిలిపెట్టరు. 10 ఏళ్ళపిల్లని 15 ఏళ్ళ పిల్లని కూడా వదిలిపెట్టరు. ఎక్కడనుండి వస్తారు వీరంతా, వారికి ఇదంతా నేర్పిస్తున్నది ఎవరు ఏదైనా స్కూళ్ళల్లో నేర్పిస్తారా చెప్పండి. భారతదేశంలోని ఏ పాఠశాలలోని ఎక్కడ సిలబస్‌లోనైనా ఈ విధంగా నేర్పిస్తారా చెప్పండి. ఏసిలబస్‌లోనూ ఇలాంటివి నేర్పించరు. ఏపాఠశాలలోనూ ఇటువంటివి నేర్పించరు. ఇంట్లో కూడా ఇటువంటివి నేర్పించరు. అయినా ఇవన్నీ మీరు ఎక్కడ నేర్చుకుంటున్నారు. రెండే కారణాలు ఉన్నాయి. ఐతే టెలివిజన్ లేదా సినిమా.

ఇక ఈ టెలివిజన్, సినిమాల దుష్ప్రభావం ఎటువంటిదంటే నేను తరచుగా చిన్న పిల్లలతో మాట్లాడుతూ వుంటాను. ఒకసారి నామిత్రుడి కొడుకు మూడేళ్ళ వాడిని అడిగాను. నీ హీరో ఎవరు అని, తను అన్నాడు సంజయ్ దత్ అని, ఎందుకుఅన్నాను. మహాత్మాగాంధీ కాదా అంటే, కాదు భగత్‌సింగ్ కాదా. కాదు. చంద్రశేఖర్ కాదా. కాదు స్వామి వివేకానందుడు హీరో కాదు. నా హీరో సంజయ్‌దత్ మరి ఎందుకు అని అడిగితే తను అంటాడు. రాజీవ్ అంకుల్ తను 26 అంతస్తుల మీద నుంచి దూకినా తనకి ఏదెబ్బ తగలదు. తన బట్టలు కూడా చినగవు. ఆ హీరో మోటరు సైకిల్ ఎక్కి గోడలను కూడా కూలగొట్టుకుంటూ వెళ్ళిపోతాడు. మోటర్ సైకిల్ విరగదు. హీరో నెత్తి పగలదు. కానీ గోడమాత్రం కూలిపోతుంది. ఇంకా చెప్పాడు. మా హీరో ఒక్క విలన్ ని ఒక్క గుద్దు గుద్దాడంటే ఇకవాడు అడ్డంగా పడిపోతాడు. నేను అతన్ని అడిగాను. బాబూ నీ హీరో అంతశక్తి మంతుడు అయితే రెండేళ్ళపాటు ముంబయిలోని జైలులో ఎందుకు గడపవలసి వచ్చింది. గోడలను పగుల గొట్టి వచ్చేవాడు. బిల్డింగ్ మీద నుంచి దూకేవాడు. ముంబయి జైలుగోడలును పగులగొట్టలేకపోయాడు. దానికి ఆ

పిల్లవాడు గంభీరంగా ఏమి అడిగాడో తెలుసా మరి ఇదంతా అబద్ధమా, నేను అన్నాను. మరి నిజం అనుకున్నావా ఆ మూడేళ్ళ పిల్లవాని అమాయకత్వాన్ని గురించి మీరు ఏమి చెప్తారు. రాత్రింబవళ్ళు అటువంటి వారికి అబద్ధం చూపించబడుతుంది. రక్తపాతం చూపించబడుతోంది.

ఇక ఈ హింసాత్మకత ఉన్నదే అది చాలా భయంకరమైనది. జరిగేది ఏమిటంటే ఎన్నిసార్లు మీ పిల్లలు మర్డర్ సీన్లు చూస్తారో, ఎంత ఎక్కువ మీ పిల్లలు రక్తపాతాన్ని చూస్తారో, అంత ఎక్కువగా మీ పిల్లలు హృదయం నుంచి ప్రేమ, దయ, కరుణ, లాంటివి దూరమైపోతాయి. మన పెద్దలు ఒక మాట అంటూ ఉంటారు. దయయే ధర్మానికి మూలం అని. నా హృదయంలో దయలేకపోతే ధర్మాన్ని ఏం పాటిస్తాను. అందుకే ఇలా విచ్చలవిడిగా చూపించబడుతున్న ఈ వైలెన్స్ ఎంతగానో భయంకరమైనదని నేను భావిస్తాను. వీటినీ వారు ఉద్దేశ్య పూర్వకంగా చూపిస్తున్నారు. వారి దగ్గర మంచి కార్యక్రమాలు లేక కాదు. మంచి కార్యక్రమాలను రూపొందించేవారు ఉన్నారు. అవి ప్రసారం చేసేవారు ఉన్నారు. కానీ వీరు ఉద్దేశ్య పూర్వకంగా ఆరెండింటినీ ఆ మితిమీరిన శృంగారం మరియూ హింసాత్మకతని చూపిస్తుంటారు.

ఎంతో ప్రమాదకరమైన మరో అంశం సెక్స్ యొక్క వాల్గారిటీ. ఈ అశ్లీలత వేల మంది, లక్షల మంది,కోట్ల మంది యువతీయువకులను నాశనం చేస్తూవుంది. వీళ్ళు నాశనం కావటం మనదేశంలోనే మొదలయ్యింది. అనికాదు. అమెరికాలోనూ, ఐరోపా దేశాలలోనూ ఇప్పటికే ఈ నాశనం జరిగింది.ఐరోపా దేశాలలో సెక్స్ వల్గారిటీవల్ల ఈ అశ్లీలత వల్ల ఎంతటి పతనం జరిగిందో మీకు ఒక ఉదాహరణ చెబుతాను. 3-4 రోజుల క్రితమే గుజరాత్ సంచార్ అనే వార్తా పత్రికలో ఒక సమాచారం ప్రచురితం అయ్యింది. ఏమిటి ఆ వార్తా? బ్రిటన్‌లో 11 ఏళ్ళ పిల్లవాడు తండ్రి అయ్యాడు.మరయితే తన భార్య వయసు ఎంతో తెలుసా?15 ఏళ్ళు ఈ వయసు స్కూళ్ళకు కాలేజీలకు వెళ్ళె వయసా? లేదా తల్లి తండ్రులు అయ్యే వయసా? ఈ వయసు వాళ్ళను ఇలా అవ్వటానికి రెచ్చగొట్టింది ఎవరు? ఇదే టెలివిజన్, ఇదే సినిమాలు. ఇవి ఐరోపాలోని యువతను నాశనం

చేశాయి. నేను ఎన్నో ఐరోపా దేశాలు తిరిగాను. ప్రతి దేశంలోనూ అక్కడి పెద్దవారిని ఒకే ప్రశ్న అడుగుతాను. మీకున్నున్న అతి పెద్దజాతీయ సమస్య ఏమిటి? వాళ్ళందరూ చెప్పే మాట ఒక్కటే. 10-11-12 ఏళ్ళ పిల్లలు, తల్లులు అయిపోతున్నారు. ఇదే ఒక గంభీరమైన సమస్య, ఇక పెళ్ళి వయసు వచ్చేసరికి ఒక పిల్ల 10సార్లు అబార్షన్ చేయించుకుంటే మరో పిల్ల 15 సార్లు ఇలా ఉంది అక్కడ. ఇది వారి సమస్య.

వర్జినిటీ అంటే ఏమిటో అది వారికి తెలియనే తెలియదు. భారతీయ సంస్కృతిలో పవిత్రతకున్న వైశిష్ట్యం వారికి తెలియదు. నిగ్రహం యొక్క విలువ ఏమిటో వారికి అర్థం కాదు. విద్యార్థి దశ నిగ్రహాన్ని పాటించవలసిన దశ అని, సంయమనాన్ని పాటించవలసిన దశే అని, మనదేశంలో ప్రతి ధర్మమూ చాటి చెపుతూవుంటుంది. అందుకే విదార్థులను గురుకులాలకు పంపిస్తుండేవారు. వారు 25 ఏళ్ళ వరకు ఆత్మనిగ్రహాన్ని పాటించి విద్యను ఆర్జించేవారు. ఈ సంస్కృతిని గురించి వారికి తెలియదు. ప్రస్తుతం మనదేశంలో నిజమైన గంభీరమైన విషయాలను ప్రవచించే పరంపర అడుగంటి పోయిందని మనందరికీ తెలుసు. ఈ మధ్య మనదేశంలో ఎటువంటి ప్రసంగాలు, వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయో అటువంటి ఉపన్యాసాలు దేశానికి సరియైన దిశానిర్దేశం చెయ్యగలవని నేను అనుకోవటం లేదు. గంభీరమైన విషయాలపై చర్చ జరగటం లేదు. బయట సమాజంలోనూ జరగటంలేదు. పార్లమెంటులోనూ జరగటంలేదు. దేశానికి దిశానిర్దేశం చెయ్యవలసిన వారే దిక్కుతోచని స్థితిలో వున్నారు. తమకే దిశ తెలియనివారు సమాజానికి ఎలా దారి చూపగలరు.

ఈ హింసాపూరితమైన దృశ్యాలను వేలాదిసార్లు చూసి చూసి మనం ఏస్థాయిలో మనలోని సున్నితత్వాన్ని కోల్పోయామంటే 1984 లో భోపాల్‌లో 10 వేలమంది చనిపోయినా ఎవ్వరి కంటినుండీ కన్నీటి చుక్క కూడా రాలేదు. అంతగా మొద్దు బారిపోయాం మనం, సినిమాల్లో మర్డర్లు చూసి చూసి టెలివిజన్‌లో హింసాత్మక దృశ్యాలను చూసి చూసి మన హృదయంలోని కరుణ పూర్తిగా ఎండిపోయింది. మన హృదయంలోని దయపూర్తిగా అంతమైపోయింది. మన

కళ్ళ ముందే ఏదైనా హత్య జరిగినా మనం ఆప్రక్క నుంచే మన త్రోవన మనం పోతూ ఉంటాం మనలోని మానవత్వం మనలోని సున్నితత్వం మొద్దు బారిపోయాయి. టెలివిజన్ యొక్క ప్రభావం అంత దారుణంగా ఉంటుంది.

అందుకే మీతో నేను రెండే విషయాలు చెప్పదలుచుకున్నాను. ఒక ప్రక్కన ఏ దోపిడీ జరుగుతుందో దీనిని ఆపండి. లేకుంటే ఈ దేశం మిగలదు. మరోవైపు ఈ టెలివిజన్ యొక్క దండయాత్ర ఏదైతే జరుగుతున్నదో దీనిని ఆపండి. లేకుంటే మీ ఇల్లు మిగలదు. దేశాన్ని సమాజాన్ని సంరక్షించుకోవటం లాంటివి. చాలా పెద్ద విషయాలు నేను మిమ్మల్ని సవినయంగా ప్రార్థిస్తున్నాను. మీ ఇంటిని మీరు రక్షించుకోండి. ఇలా చెప్పడానికి కారణం ప్రతి మమ్మీకి ప్రతి డాడీకి సంసారాన్ని రక్షించుకోవడం కంటే పెద్ద కార్యక్రమం మరొకటి ఉండదు. అటువంటి ప్రియమైన తన సంతానాన్ని మానవత్వంమంటే ఏమిటో తెలియని సున్నితత్వం అంటే ఏమిటో అర్థం కాని ఆ రాక్షసులకు ఆ తోడేళ్ళకు మీ అంతట మీరు అప్పగిస్తున్నారు. ఈ రోజు ఇంటి ఇంటికీ డిష్ యాంటినా వచ్చింది. ప్రతి ఇంటికీ కేబుల్ కనెక్షన్ వచ్చింది. దీనితో అందరూ ఒక్కటే పరుగు ప్రక్క వారింట్లో ఏది ఉంటే మా ఇంట్లో కూడా అది ఉండాలి. అది నేర్పించేది ఏమిటో మీకు తెలుసా అది ఎంత భయంకరమైనదో కాస్త గంభీరంగా మీరు ఆలోచించండి.

టెలివిజన్స్ నేర్పించేది. నైబర్స్ ENVY ఓనర్స్ ప్రైడ్, మీ ఇల్లు వెలిగిపోవాలి. పొరుగు వారు కుళ్ళి కుళ్ళిపోవాలి. దీని అర్థం ఏమిటో అర్థం చేసుకోండి. మీ పోరుగువారు కుళ్ళి కుళ్ళి చచ్చినపుడే మీ ఇల్లు వైభవంగా వెలిగినట్లు, మీధర్మం చెప్పేది ఏమిటి పొరుగువారిని ప్రేమించండి. మరి టెలివిజన్ చెప్పేది ఏమిటి. పొరుగు వారు ఈర్ష్యతో దహించుకుపోవాలని ఈ వ్యాపార ప్రకటనలు చూసి మనం చేస్తున్నది. ఏమిటి. మన పొరిగింటి వారు కుళ్ళి కుళ్ళి చావాలని మనం ఒకరినొకరు నాశనం చెయ్యటానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఇక ఏక్షణానైనా వీళ్ళు ఇళ్ళు తగలపడి పోవచ్చు. ఎప్పుడైతే ఒక సామాన్యుని మనసులో ఇటువంటి భావాలు కలుగుతాయో అప్పుడు మనం అంతా ఆక్రోశిస్తూ ఉంటాం

కదా కరెప్షన్ కరెప్షన్ అని ఈ కరప్షన్‌కు మాతృక ఏమిటి. దీనికి మూలం ఏమిటి ఆ విషయాన్ని కాస్త గమనించండి.

నేను ఒక ఉదాహరణతో మీకు చాలా లోతైన విషయాన్ని తెలిజేయటానికి ప్రయత్నిస్తున్నాను. ఎప్పుడైతే రాజీవ్ దీక్షిత్ వంటి సామాన్య యువకుని మనసులో మన ఇంటికి ఒనీడా వచ్చినప్పుడే మన గౌరవం పెరుగుతుంది. అన్న భావం స్థిరపడి పోతుందో మన ఇంటికి B.P.L. వాషింగ్ మెషిన్ వచ్చినప్పుడే మన ఇంటి వైభవం పెరుగుతుంది. అన్న భావం వచ్చినప్పుడు, మారుతీ కారు వచ్చినప్పుడే ప్రక్క వారి కంటే మనస్థాయి పెరిగిపోతుంది. అన్న భావం నిలిచిపోతుందో అప్పుడు రాజీవ్ దీక్షిత్ అనుకుంటాడు. నా జేబులో అయితే పది రూపాయలు కూడా లేదు. కాబట్టి నావంటి నిజాయితీపరుడు కూడా ఒనిడా టెలివిజన్ 17 వేల రూపాయలు కనుక ఇక రాత్రింబవళ్ళు నా మనసులో ఇదే యావ తిరుగుతూ-వుంటుంది. నా ఇల్లు వెలిగిపోవాలి. ప్రక్క వాళ్ళు కుళ్ళీ కుళ్ళీ చావాలి. ఇలా జరిగీ జరిగీ ఒకానొకరోజు రాజీవ్ దీక్షిత్ ఆ 17 వేల ఒనీడా T.V. కోసం తన ఆత్మను అమ్ముకుంటాడు. దేశాన్ని అమ్మకానికి పెడతాడు. ఎందుకంటే ఒక టెలివిజన్ కొని తెచ్చుకోవాలి. కనుక ఇక్కడ నుంచే ఒక నిజాయితీ పరుడు అవి నీతి ప్రస్థానం. మొదలవుతుంది. ఒక నిజాయితీ పరుడుని కూడా రోజూ నీ ఇంటి గొప్పతనం పెరగాలి. ప్రక్క వాడు కుళ్ళి కుళ్ళి చావాలి. అని రోజు మళ్ళీ మళ్ళీ రెచ్చగొడుతూ వుంటే ఇక ఆ నిజాయితీ పరుడే ఎలాగైనా ఆ 17 వేలు సంపాదించాలని లంచం తీసుకుంటాడు. దొంగతనం చేస్తాడు. అరాచకం చేస్తాడు. తన ఆత్మను అమ్ముకోవలసి వస్తే దానికీ సిద్ధపడతాడు. తన ఇంటికి T.V. తెచ్చుకుంటాడు. ఒక్కసారి ఆలోచించండి. నావంటి యువకుని మనసులలో ఇటువంటి ఆలోచన కదిలి తాను లంచగొండిగా మారాడంటే.

అలాగే మా తండ్రి గారి మనసులో మీ ఇంటి వైభవం పెరగాలంటే మీరు కారును సొంతం చేసుకోవాలి. అనే ఆలోచన పెరిగితే మానాన్న ఏం చేస్తారు. ఎలాగైనా లక్షన్నర తెమ్మని నాపై ఒత్తిడి తెస్తారు. ఎందుకంటే కారు

లేకుంటే గొప్పతనం లేదు. అలా మరొక నిజాయితీ పరుడు అవినీతి పరుడు అవుతాడు. అలాగే మా అమ్మగారి మనసులో కూడా ఈ ఆలోచన కలిగింది. అనుకోండి. మా అమ్మగారు ఉద్యోగిని కాదు. వారెక్కడా బిజినెస్ కూడా చేయరు. వారు కేవలం గృహిణి మాత్రమే దానితో ఆమె ఏమని భావిస్తారు. ఈ పిల్లవాడి పెళ్ళి చేసినపుడు కట్నం రూపంలో అవన్నీ తీసుకుందాం. అలా ఒక నిజాయితీ పరురాలైన ఒక తల్లి అవినీతి పరురాలుగా అవుతుంది. ఆ అవినీతిని కూడా ఆమె ఎంత సహేతుకంగా ప్రదర్శిస్తుందో చూడండి. చూడండి బాబు మీరు మాకేమీ పెట్టవలసిన పనిలేదు. మీరు పెట్టవలసినది ఏదో మీ అమ్మాయికే పెట్టుకోండి. తనకు తెలుసు అది ఎలాగూ వచ్చేది తన ఇంటికేనని ఒకవైపు మేము ఏమీ తీసుకోము అంటుంది. మరోవైపు T.V. ఇవ్వండి. వాషింగ్ మెషిన్ ఇవ్వండి. కారు ఇవ్వండి. అసలు ఇంతకీ ఎందుకు ఇవ్వాలండీ. అరే అబ్బాయిని ఇంజనీర్‌ను చేశాం, లక్షల రూపాయలు ఖర్చుపెట్టాం. ఎంత ఇన్వెస్ట్ చేశాం అదంతా వసూలు చేసుకోవాలావద్దా ఇక ఆ పైన ఏమి జరుగుతుంది. కావలసిన వస్తువులన్నీ తీసుకువచ్చినా ఒక్కటే టెలివిజన్ తీసుకురా లేకపోవటం వల్ల వరకట్నం కోసం ఇంటికి వచ్చిన నవవధువుని ఉన్న ఆమెను ఉన్నట్లుగానే నిలువునా కాల్చి చంపేస్తారు. ఈ దారుణాలను ఈదేశంలోనే చూశాను. ఇంకెక్కడో కాదు. టెలివిజన్ కోసం ఒక వ్యక్తిని కాల్చి చంపుతున్నామంటే ఇంతకంటే సంస్కృతి యొక్క పతనం మరి ఇంకేమీ ఉంటుంది. ఆ క్షణంలో నా గుండె రగిలి పోతుంది. ఈ రోజు మన దేశంలో ఒక నిండు ప్రాణాలతో జీవించే ఒక సోదరీ కంటే టెలివిజన్ విలువ ఎక్కువ అయ్యింది. ఇలా ప్రాణాల కంటే వస్తువుల విలువ అధికమైన దశలో ఇక మీరు ప్రతిరోజూ పత్రికలు చూడండి. వరకట్నం కోసం చంపినరోజు లేకుండా ఒక్కరోజు కూడా గడువదు.

ఇక ప్రస్తుతం పరిస్థితి మరింత భయంకరంగా తయారయ్యింది. గర్భంలో పెరుగుతున్న పిండం ఆడ శిశువు అయితే ఆపరేషన్ చేసి తీసివేయడం గర్భం నుంచి బయటకు వచ్చిన తరువాత చంపితే అది హత్య అదే గర్భంలో ఉన్నప్పుడే

చంపితే అది అబార్షన్ ఇదీ విచిత్రమైన చట్టం. ఈ దేశంలో నేను మీకు గ్యారంటీ చెబుతున్నాను. నేను మా నగరంలో సర్వే చేయించాను. అబార్షన్ కేసులు అన్నింటిలోనూ 99 శాతం గర్భస్థ శిశువులు ఆడ పిల్లలు అయినప్పుడే జరుగుతాయి. దీని పరిణామం ఏమి జరుగుతుందో తెలుసా ఒక ప్రక్క వరకట్నం గురించి చంపుతున్నారు. మరోప్రక్క పుట్టకముందే చంపుతున్నారు. దీనితో క్రమక్రమంగా స్త్రీల సంఖ్య తగ్గిపోతూ వస్తుంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఏదో ఒకనాటికి భారత దేశంలో ప్రతి వెయ్యిమంది సోదరులకు కేవలం 500 మంది సోదరీ మణులు మాత్రమే దొరుకుతారు. ఇకనాటి పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో చూడండి. ఎటువంటి బాస్టడ్ సొసైటీగా పరిణామం చెందుతున్నామో చూడండి.

మనం ఏర్పరుచుకున్న నిర్వచనాలు కూడా ఎంత విచిత్రమైనవో చూడండి. పూర్వకాలంలో ఎవరైనా స్త్రీలను చంపితే వారిని రాక్షసులుగా పిలిచేవారు. అటువంటిది ప్రస్తుతం డిగ్రీలు సంపాదించి తెల్లకోటులు ధరించి ఈ స్త్రీలను చంపుతున్న వారిని మనం డాక్టర్లు గా పిలుస్తున్నాం. వారు రాక్షసులు కారా పరిస్థితి ఇలాగే కొనసాగితే ఇక మనం సమాజాన్ని సంరక్షించుకోలేము. అందుకే నేను మీకు విన్నవిస్తున్నాను. మీకు రెండు విషయాలు ప్రార్థనా పూర్వకంగా తెలియజేస్తున్నాను. **ఈ దేశంలో దిన దినం జరుగుతున్న దోపిడీని గురించి ఈ దేశాన్ని సంరక్షించుకోండి. ఈ మహత్కార్యం మీరు మాత్రమే చెయ్యాలి. రాజకీయ పార్టీలు చెయ్యవు. ఎందుకంటే రాజకీయ పార్టీలు దేశాన్ని అమ్మే పనిలో నిమగ్నమై ఉన్నారు.**

మరి ఈ దేశాన్ని సంరక్షించుకోవడం ఎలా నేను మీకు చిన్న చిన్న విషయాలు విన్నవిస్తాను. మీరు ఇప్పుడే దృఢంగా నిశ్చయించుకోండి. నేటి తరువాత మీ ఇంటికి పెప్సీకానీ కోకోకోలా గానీ రాకూడదు. ఒక ప్రక్క మనదేశంలో కోట్లమంది త్రాగునీరు కూడా లేకుండా అలమటిస్తూ ఉంటే మీ ఇంట్లో మీ పిల్లలు పెప్సీ, కోకోకోలాలు త్రాగడం దానిని మించిన నేషనల్ క్రైమ్ మరొకటి లేదు. అలాగే మీ ఇంటికి కోల్గేట్, క్లోజప్, సిబాకా, ఫోర్‌హాన్స్, రానేకూడదు. ఈవిషయంపట్ల మీరు దృఢనిర్ణయం తీసుకోవాలి. మనదేశంలోనే తయారైన నీమ్ పళ్ళపొడి, లేక

పైన్‌గానీ లేదా బబూల్ పళ్ళపొడి, పేస్ట్‌లను కానీ అలాగే పతంజలీ పళ్ళపొడి, పేస్ట్‌లను కానీ మరేదైనా మనదేశంలోనే తయారుచేయబడిన పళ్ళపొడి మరియూ పేస్ట్‌లను ఏదైనా వాడుకోండి మనదేశంలోని ధర్మాన్ని బయటి దేశాలకు వెళ్ళనీయకూడదు. మన ఇంట్లోకి, లక్స్, లిరిల్, లైఫ్‌భాయ్‌లు రాకూడదు. ఎందుకంటే ఇవి విదేశీ కంపెనీల ఉత్పత్తులు మన పిల్లలు బాటా, అడిదాస్, చెప్పులు తొడుక్కోకూడదు. చెప్పులు కుట్టేవారు తయారుచేసే చెప్పులను మాత్రమే తొడుక్కోవాలి. **నేను మీతో ఈవిషయాన్ని మాత్రమే విన్నవించ దలుచుకున్నాను. ఓటు అడగటానికి రాలేదు.** రాను కూడా.

నేను మిమ్మల్ని ప్రార్థించేది ఏమిటంటే మన దేశాన్ని సంరక్షించు కోవాలంటే మొట్టమొదటగా మీ మీ ఇళ్ళలో విదేశీ కంపెనీ ఉత్పత్తులను భహిష్కరించండి. వారి వస్తువులను కొనుగోలు చేయటం పూర్తిగా ఆపండి శత్రువులతో యుద్ధం చేసేటప్పుడు మొట్టమొదటి వారి సప్లైలైన్‌ను ఆపడం జరుగుతుంది. ఈ సప్లైలైన్ మన ఇళ్ళతో ముడిపడి ఉంది. మనం మన ఇళ్ళలో రోజువారి వాడకానికి గానూ విదేశీ కంపెనీల ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నాం. తద్వారా మన సంపద విదేశాలకు పంపడం ఆపండి. మీ ఇళ్ళలో స్వదేశీయతను పాటించండి. ఇక స్వదేశీయత విషయంలో నా అభిప్రాయం ఏమిటంటే టాటా, బిర్లా, దాల్మియా, వీరి ఉత్పత్తులు స్వదేశీయం అని కాదు. ఈ పొరపాటు ఎప్పుడూ చేయకండి. నా ఉద్దేశ్యంలో వేప పుల్ల స్వదేశీయం మన గ్రామంలో ఏదైనా సబ్బు తయారయితే అది నా ఉద్దేశ్యంలో నిజంగా స్వదేశీయం, మన గ్రామంలో తయారు చేయబడే చెప్పులే వాస్తవంగా స్వదేశీయం నా ఉద్దేశ్యంలో స్వదేశీయం. ఖాదీ వస్త్రాలు నా భావాలతో స్వదేశీయతకు నిర్వచనం సుస్పష్టం, **నాకు అత్యంత సమీపంలో తయారైన నా సాటి భారతీయునికి ఉపాధిని కల్పించేది.** వాస్తవంగా స్వదేశీయమైనది. అదే నిర్వచనాన్ని మీరూ పాటించండి. కనుక మన గ్రామంలో తయారయ్యేది. మన నగరంలో తయారయ్యేది. వాస్తవంగా స్వదేశీయమైనది. ఈపెద్దలయిన టాటా, బిర్లా, దాల్మియా కూడా స్వదేశీయులు కాదు.

ఎందుకంటే వీరు రోజూ విదేశీయుల ముందు తమను తాము సరెండర్ చేసుకుంటున్నారు. రోజూ కొలాబరేషన్ చేస్తున్నాయి. టాటా తనను తాను హిందూస్థాన్ లీవర్‌కు అమ్ముకున్నది, పార్లే తనను తాను కోకోకోలాకు అమ్ముకున్నది. మల్హోత్రా(ప్రొడక్ట్స్) వారు జిల్లేట్‌కు అమ్ముకున్నారు. 30 అత్యున్నత భారతీయ కంపెనీలు ఇంటర్ నేషనల్ కంపెనీల ముందు సరెండర్ అయ్యాయి. కనుక అవి విదేశీయ కంపెనీలుగా ఎప్పుడు మారుతాయో చెప్పలేము. విదేశీయులు సాగించే దోపీడీలో తామూ పాలు పంచుకోవాలని అనుకుంటే అటువంటి వారు స్వదేశీయులు ఎన్నటికీ కాలేరు. స్వదేశీయత అంటే సరళత్వం, **స్వదేశీయత అంటే నా గ్రామంలో తయారయి నా భారతీయ సోదరునికి ఉపాధికల్పించేది, స్వదేశీయత అంటే ఈ దేశం యొక్క ధనాన్ని విదేశానికి పంపకుండా చేసేది.** కనుక మొట్టమొదటగా మీరు మీ ఇళ్ళలో స్వదేశీ ఉత్పత్తులనే కొనుగోలు చేయటానికి సంకల్ప బదులు కండి. రెండవది ఈ దేశ సంస్కృతిపై జరుగుతున్న దండయాత్ర నుంచి ఈ దేశాన్ని సంరక్షించుకోండి. మీమీ ఇళ్ళలో టెలివిజన్‌లను ఆపండి. ఈ శక్తి మీ చేతుల్లోనే ఉన్నది. ఇందుకుగాను మీరు ఎవరినుంచీ అనుమతి తీసుకోవలసినవసం లేదు. ఈ పనిచేయటానికి మీరు రాజీవ్ భాయ్ పార్లమెంటులో బిల్లు ఆమొదించిన తరువాత తనే మేము ఇలా చేస్తాం అనడానికి లేదు. ఈ రిమోట్ మీ చేతుల్లోనే ఉన్నది. ధైర్యం చెయ్యండి. ఆఫ్ చెయ్యండి ఆఫ్ చెయ్యడానికి శక్తి ఏమీ అవసరం లేదు. మనసులో దృఢసంకల్పం కావాలి అంతే.


మీరు ఆపినట్లయితే పిల్లలూ ఆపివేస్తారు. అంతేగానీ ఒక ప్రక్క మీరు టి.వి. చూస్తూ పిల్లలను చూడవద్దు అనడం వీలుపడదు. ఈ టి.వి.ని ఆపివేయడం వల్ల మీకు ఎంతో సమయం కలిసి వస్తుంది. మీకు కలిసివచ్చిన సమయంలో మీరు ఎన్నో మంచి పనులు చేయవచ్చు. జీవితంలో మీస్థాయికి తగ్గ పనులు చేయండి. నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టండి. ధార్మిక కార్యాలు చేయండి. మనకు ధార్మికతను తెలియజెప్పే సజ్జనుల ఎందరో ఉన్నారు. వారి సందేశాలను పాటించండి. అన్నిటి కంటే ఉత్తమమైన ధర్మం మీ పొరిగింటికి వెళ్ళండి. వారి కష్టాలలో పాలుపంచుకోండి. మనం పొరిగింటికి వెళ్ళడం మానివేశాం పొరిగింటి

పటిష్టమైన సత్సంబంధాలు ఈరోజు కొరవడుతున్నాయి. పొరిగింటికి వెళ్ళటం మీరు ప్రారంభించాలంటే మీకు సమయం దొరకాలి. మీరు టీ.వి. చూడటం ఆపితే మీకెంతో సమయం దొరుకుతుంది.

ప్రశ్న: ఈ టెలివిజన్ ఛానల్స్ వారితో మనం ఏమి మాట్లాడలేమా

జవాబు: మనం తప్పకుండా మాట్లాడవచ్చు. మనం మాట్లాడాలి కూడా అంతే కాదు. మనం మాట్లాడుతున్నాం కూడా నా విషయం మీకు చెప్పాలంటే ప్రస్తుతం నేను ఒక కేసులో పోరాడుతున్నాను. అన్నీ విదేశీ ఛానళ్ళకు వ్యతిరేకంగా దూరదర్శన్ కు కూడా వ్యతిరేకంగా, మొదట ఈ కేసు వాదనలో ప్రేమ్‌కుమార్‌గారి న్యాయస్థానంలో ఢిల్లీలో జరిగాయి. ప్రేమ్ కుమార్‌గారు 1996 జూలై 3న తీర్పును ఇచ్చారు. మాకు అనుకూలంగా ఆ తీర్పులోని సారాంశం ఏమిటంటే విదేశీ ఛానళ్ళలన్నింటి ప్రసారాన్ని మనం ఆపివేయాలి. దానితోపాటుగా మన దూరదర్శన్‌లో వస్తున్న చిత్రహార్ వంటి కార్యక్రమాలని కూడా మనం నిలిపివేయాలి. అటువంటి కార్యక్రమాలలో శృంగారాత్మకత మరియూ హింసాత్మకత చూపించకూడదు. ఈ తీర్పు వెలువడడంతోటే ఇది దేశమంతా అమలు అవుతుంది. అని మాకు అనిపించింది. అయితే ఇక్కడ మీరు గ్రహించవలసిన విషయం ఏమిటంటే ఈ విదేశీ టెలివిజన్ కంపెనీలు నడిపేవారి లాబీ చాలా బలోపేతమైనది. వారితో రూపర్డ్ మర్డాక్ ఉన్నాడు. అతడు స్టార్ టి.వి. యజమాని వారిలో జీ, టి.వి యజమానులు ఉన్నారు. E.T.N. యజమానులున్నారు. అమితా బచ్చన్ ఉన్నారు. వీరంతా ఏమి చేశారంటే ప్రేమ్ కుమార్ గారి న్యాయస్థానంలో మేము కేసు గెలవటంతోటే వీరంతా కలిసి హైకోర్టుకువెళ్ళారు. హైకోర్టులో ఇప్పుడు ఆ కేసు నడుస్తూ వుంది. హైకోర్టులో మమ్మల్ని ఆశ్చర్యానికి గురిచేసిన విషయం ఏమిటంటే ఈ క్రికెట్ జనులందరితో పాటుగా భారతీయ ప్రభుత్వం కూడా వారి తరపున నిలిచింది. అయితే ఈ విదేశీ టెలివిజన్ తరఫున ఎవరెవరు న్యాయవాదులుగా ఉన్నారో మీరు తెలుసుకోవాలి. వారి పేరు భారతదేశంలో అందరికంటే ఎక్కువ పేరున్న సోలీసురాబ్జీ ఆయన విదేశీ కంపెనీల తరఫున మాకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఢిల్లీ హైకోర్టులో వీరితోపాటుగా

పి.యన్ లేఖీ, పేరు మోసిన న్యాయవాదులందరూ ఈ విదేశీ కంపెనీల తరఫున వాదిస్తూ ఉంటే దురదృష్టవశాత్తు మావైపున న్యాయవాదే లేకుండా పోయారు.



ఎందుకంటే మా దగ్గర డబ్బులేదు. మీకు వాస్తవం చెబుతున్నాను. కాబట్టి మా కేసును మేమే వాదించుకుంటున్నాం. లోవర్ కోర్టులో కూడా నేనే వాదనలు వినిపించాను. ప్రేమ్ కుమార్ గారి దగ్గర. మామిత్రులు వాదనలు వినిపించారు. ఇప్పుడు హైకోర్టులో కూడా ఇలాగే కొనసాగుతూ ఉన్నది. ఒక్కొసారి నేను ఒక్కొసారి నా మిత్రులూ వెళుతూ వుంటారు. అయినప్పటికీ ఇప్పటి వరకూ జరిగిన వాదనలను బట్టి ఇంతపేరు మోసిన న్యాయవాదులు వారి వైపు ఉన్నప్పటికీ తీర్పు మావైపు వెలువడుతుందన్న విశ్వాసం మాకు ఉంది. ఎందుకంటే మేం కోర్టులో ఏ హేతువులను ముందుంచామో ఆ హేతువులకు ఈ పేరుమోసిన లాయర్లు ఎవ్వరూ జవాబు ఇవ్వలేకపోయారు. నా విశ్వాసం ఏమిటంటే రావణాసురుడు ఎంత శక్తివంతుడైనప్పటికీ ఆయన పక్షాన ఎందరు రాక్షసులున్నప్పటికీ సత్యమే గెలుస్తుంది. కాబట్టి ఇలా హైకోర్టులో ఈ కేసు కొనసాగుతూ వుంది. హైకోర్టులో తీర్పు మాకు అనుకూలంగా వెలువడితే అది చట్టంలా పార్లమెంట్‌లో ఆమోదించబడే లాగా మేము ఆమోదిస్తాం. ఈ మధ్యలో వారు సుప్రీంకోర్టు వరకూ వెళ్ళదలిస్తే సుప్రీం కోర్టు కూడా వెళ్ళి మేము వాదించటానికి మేము సిద్ధంగా ఉన్నాం. ఈ కేసును ఎట్టి పరిస్థితులలోనూ మేము వదిలిపెట్టము.

ఈ మధ్యలో మేము మరొక కార్యక్రమాన్ని కూడా చేపట్టాము. ఈ కేబుల్ టి.వి. ఆపరేటర్స్ ఎవరైతే ఉన్నారో వీరందరూ మన తోటి సోదరులే ఈస్టార్ టి.వి. విదేశీకంపెనీ అయినప్పటికీ ఇది మన దగ్గర నడిపేవారు మాత్రం మన భారతీయులే ఈ మధ్యనే నేను డిల్లీలో కేబుల్ టి.వి. ఆపరేటర్స్ సమావేశంలో నేను పాల్గొన్నాను. నేను ఆసోదరులందరికీ గుడ్‌సెన్స్‌లో అప్పీల్ చేశాను. సోదరులారా మీకు పిల్లలున్నారు. నాకు చెల్లెళ్ళు తమ్ముళ్ళు ఉన్నారు. మీరు చేసేవ్యాపారం వల్ల మన ఇళ్ళన్నీ పతనం అవుతూవుంటే మరి మీరు ఈ వ్యాపారాన్ని వదిలిపెట్టాలి. అని ఎందుకు ఆలోచించరు. నేనిలా చెప్పినప్పుడు అక్కడ సంతోషించదగ్గ విషయం ఏమిటంటే వారిలో 60 శాతముకు పైగా కేబుల్ ఆపరేటర్లు నాతో అన్నారు. రాజీవ్ భాయ్ మీరు కోర్టులో కేసు ఓడిపోయినట్లు అయితే అదే రోజు మేము ఈ వ్యాపారాన్ని వదిలిపెట్టేస్తాము. కాబట్టి వారి వైపునుంచి వారు మనకు ఆ భరోసా ఇచ్చారు వారంతట వారే చెప్పారు. బొంబాయి కేబుల్ టి.వి. ఆపరేటర్ల సంఘం ద్వారా కూడా మేము మీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తాం. వారితో కూడా చర్చించి మేము మా అభిప్రాయాన్ని తెలియజేస్తాం. అని అన్నారు. కనుక వారిని కూడా మనం కన్విన్స్ చెయ్యగలిగితే ఈ విదేశీకంపెనీల మూలాలను పెకలింపచేయగలం. ఇదీ ఇప్పటివరకూ జరిగిన విషయం కాబట్టి ఈ విషయంలో మనం ఛానళ్ళు వారికి మన అభిప్రాయం చెప్పవచ్చు. వారితో పోరాడవచ్చు.

ప్రశ్న: ఇప్పుడు అమెరికాలో వారి తరమంతా ఇలా నాశనం అయిపోతూ వుంటే వారి పిల్లలందరూ ఇలా నాశనం అయిపోతూ వుంటే దానిని నిరోధించటానికి ఎటువంటి చర్యలూ చేపట్టరా.

జవాబు: ఇది ఒక ఆసక్తికరమైన ప్రశ్న అమెరికాలో పిల్లలు నాశనం అయిపోతూ వున్నప్పటికీ, అమెరికాలో ఇప్పటికీ కొందరున్నారు. మీకు కూడా బహుశా తెలిసే ఉండవచ్చు. ఆవివరాలు ఇప్పుడు తెలియజేస్తాను. C. I.A మరియూ పెంటగాన్‌లో పనిచేసే వారెవ్వరూ టెలివిజన్ చూడరు. వారు చూడలేరు. కూడా C.I.A మరియూ పెంటగాన్‌లో పనిచేసే వారికి ప్రపంచంలోని

ఇతర దేశాలకు సంబంధించి ఏవిధమైన సమాచారం అందిస్తారంటే అది అమెరికా వారికోసం ప్రత్యేకించి తయారుచేసినది అయ్యి వుంటుంది. వారి ఆలోచనా విధానంతోనే ఈ దేశాలన్నింటినీ మీరు నాశనం చెయ్యాలి. అన్నభావననే దృఢంగా నాటడం జరుగుతుంది. ఒక మోసపూరితమైన ప్రక్రియ ద్వారా వారిలో ఈ భావాలన్నీ చొప్పించబడతాయి. మీరు ఇతర దేశాలను నాశనం చెయ్యవలసిందే అని అమెరికా మొత్తంలో కేవలం ఒక్కశాతం ప్రజలు మాత్రమే ఈ రకమైన కుట్రలో పాలుపంచు కుంటారు. మొత్తం అమెరికన్లు అందరూ కాదు. ఆ ఒక్కశాతానికి చెందిన వారే లారెన్‌సమర్స్, బిల్‌క్లింటన్, రోనాల్డ్‌రీగన్, ఉల్ఫన్సన్, ఇటువంటివాళ్ళు ఆ ఒక్క శాతానికీ చెందినవారు. 50 ఏళ్ళ తరువాత కూడా ప్రణాళికను సిద్దంచేసుకుని తదనుగుణంగా ప్రవర్తిస్తూ ఉంటారు. ఇక వారికి మరో విధమైన పనులతో సంబంధమే లేదు.

ఈరకమైన ఆలోచనా విధానమే కలిగి ఉండి రాత్రింబవళ్ళు అదే ఉద్దేశ్యంతో పనిచేసే వ్యక్తులలో నాకు వరసకు మామగారు అయ్యే వ్యక్తి కూడా ఉండేవారు. భగవంతుడి దయ వల్ల ఆయనకు ఈ మధ్యనే సద్బుద్ధి కలిగి అవన్నీ వదిలిపెట్టి, భారత్‌కు తిరిగి వచ్చాడు. ఆ రంగంలో ఎటువంటి పనులు జరుగుతాయో సవివరంగా చెబుతూంటాడు. ఆయన అక్కడ జరిగే విషయాలు సవివరంగా చెబుతూవుంటే వెంట్రుకలు నిక్కబొడుచుకుంటాయి. నాకు మరెప్పుడైనా కుదిరినప్పుడు అమెరికాలో కుట్రలు ఎలా పన్నబడతాయో అనే విషయాన్ని గురించి చెప్పుకుందాం.

చివరగా ఇంకొక్క విషయం ఈ విదేశీ కంపెనీల బహిష్కరణ ఎప్పుడు విజయవంతమవుతుంది. ఇది జరగాలంటే మీ ఇంట్లో టెలివిజన్ మూతపడాలి. ఎందుకు అంటే ఈ విదేశీ కంపెనీల ప్రభావమంతా టెలివిజన్లపై పడుతుంది. రాత్రింబవళ్ళు ఈ వ్యాపార ప్రకటనలు మనకు చూపించీ, చూపించి వాళ్ళు బలవంతంగా మనకు ఆ వస్తువులను కొనిపిస్తారు. మన సంస్కృతిలో మనకి చెప్పేది ఏమిటి మనం సంపదను కోల్పోతే ఏమి కోల్పోనట్లే. అదే మనం ఆరోగ్యాన్ని కోల్పోతే చాలా పోగొట్టుకున్నట్లే. అదే వ్యక్తిత్వాన్ని కోల్పోతే సమస్తాన్ని కోల్పోయినట్టే.

సారహీనమైన సాంకేతికత

ఇక రెండవ విషయానికి వస్తే నేను ఒక ప్రశ్న వేయించాను లోక్‌సభలో. మీరు ఫారిన్ టెక్నాలజీ, హైటెక్నాలజీ అని గొంతు చించుకుని అరుస్తూ ఉంటారు కదా. ఎందుకంటే నేను సైన్‌టిస్ట్‌ని కాబట్టి నాకు టెక్నాలజీ గురించి కొద్దిగా తెలుసు. ఏది నిజమైన టెక్నాలజీయో, ఏది కాదో నాకు తెలుసు. నేను ఒకసారి మన పార్లమెంటులో ఏమని అడిగించానంటే 1991 తరువాత సంతకం చేయబడిన యం.ఒ.యు.లలో హైటెక్ ఏరియాలు ఎన్ని ? ప్రభుత్వం ఇచ్చిన సమాధానం ఏమిటంటే సంతకం చేయబడ్డ యం.ఓ.యు.లలో 70 శాతం జీరో టెక్నాలజీకి చెందిన రంగాలు. వాటికి టెక్నాలజీతో ఏవిధమైన సంబంధమూ లేదు. ఇక 10 నుండి 15 శాతం వరకూ ఇంటర్‌మీడియట్ టెక్నాలజీకి సంబందించినది. అతి కష్టంమీద 5 నుంచి 10 శాతం యం.ఓ.యు.లు మాత్రమే హైటెక్ ఏరియాకు సంబందించి సంతకం చెయ్యబడ్డాయి.

ఐతే నేను ఇప్పటికీ ఎదురు చూస్తూ ఉన్నాను. ఏమైనా హైటెక్ వచ్చిందా. ఈ దేశంలో అవి ఏమీ రాలేదు. అంతకుమించి ఈ దేశానికి వచ్చినది ఏమిటి? పెప్సీకోలా వచ్చింది. అది జీరో టెక్నాలజీకి చెందినదీ, అంకుల్ చిప్స్ వచ్చాయి. ఇంకా రఫెల్ చిప్స్, హోస్టెస్ బిస్నీస్ వచ్చింది అంటే బంగాళదుంప చిప్స్ వచ్చాయి. ఇలా చాలా రకాలు జీరో టెక్నాలజీ వస్తువులు వచ్చాయి. మీ దేశంలో విదేశానికి చెందిన ఉప్పు అమ్మబడుతుంది. అదే క్యాప్టెన్‌కుక్ మరియు అన్నపూర్ణా. అందులో టెక్నాలజీ ఏమిటో నాకు అర్ధంకాదు. విదేశీ కంపెనీకి చెందిన గోధుమ పిండి అమ్మబడుతుంది. కెప్టెన్‌కుక్, అన్నపూర్ణ, చెప్పులు అమ్ముతున్నాయి విదేశీ కంపెనీలు. అందులో హైటెక్నాలజీ ఏమిటో . బనియన్‌లు, అండర్‌వేర్లు ఇంపోర్టు చేసుకుంటున్నాం. అందులో హైటెక్నాలజీ ఏమిటో నాకు అర్ధం కాదు. ఎన్నో కాస్మొటిక్ వస్తువులు దిగుమతి చేయబడుతున్నాయి. అందులో ఏముందో హైటెక్నాలజీ, ఇవన్నీ జీరో టెక్నాలజీకి చెందినవి.

ఒకసారి నేను ఒక ప్రత్యేకమైన ప్రశ్నను వేయించాను. 1977లో మురార్జీ దేశాయ్ గారి ప్రభుత్వంలో ఆయన ఒక లిష్టు తయారు చేయించారు. అది జీరో టెక్నాలజీకి చెందిన 840 ఉత్పత్తుల జాబితా. ఆ 840 ఉత్పత్తుల విషయంలో దిగుమతులను అనుమతించకూడదు అని ఆనాడు మురార్జీ దేశాయ్ గారు ప్రతిపాదించారు. మల్టీనేషనల్స్ రావాలనుకుంటే కూడా వీటికంటే భిన్నంగా ఎన్నో ఉత్పత్తులు ఉన్నాయి. వాటి విషయంలో రావాలి. దానితో మల్టీ నేషనల్ కంపెనీలు జొరబడగలిగేవి కావు. మరి వారు ఏమిచేసేవారు? ఒక భారతీయ కంపెని వెదికే వారు. దాని భుజాలను ఆధారం చేసుకుని తుపాకీని కాల్చేవారు. ఈ వ్యవహారం మనదేశంలో ఎన్నో రోజులు కొనసాగింది. వారు నేరుగా ప్రవేశించగలిగేవారు కాదు. ఎందుకంటే నిబంధన ఉండేది. **మన్మోహన్ సింగ్ ఆ నిబంధనను తొలగించేశాడు.** ఆ చిన్నతరహా పరిశ్రమలకు చెందిన, జీరోటెక్నాలజీకి చెందిన ఆ 840 ఉత్పత్తుల విషయంలో కూడా ఈ సడలింపును వర్తింపచేశారు. దానితో పోలోమని మల్టినేషనల్ కంపెనీలు అన్నీ ఆ ఉత్పత్తుల రంగంలోకి చొరబడ్డాయి.

అసలు వాస్తవం ఏమిటంటే ఏ మల్టినేషనల్ కంపెనీ కూడా మీ దేశానికి టెక్నాలజీని తీసుకురాదు. మరివారు ఏమి తీసుకు వస్తారు? వారి వద్ద పనికిరానిదిగా 20 ఏళ్ళ క్రితమే ప్రక్కన పడవేసిన దానిని మన దగ్గర డంప్ చెయ్యటానికి తీసుకువస్తారు. దాన్ని తెచ్చి మీదేశంలో పడివేయడంతో హైటెక్నాలజీ వచ్చిందని మీరు గంతులు వేస్తారు. ఏవిధమైన హైటెక్నాలజీ రాదు. ఏరంగంలో నేడు మల్టినేషనల్ కంపెనీలన్నీ ఈ దేశంలో పనిచేస్తూ ఉన్నాయి. మీరే చెప్పండి టూత్‌పేస్ట్ తయారు చేయ్యటానికి ఏ టెక్నాలజీ కావాలి, సబ్బులు తయారు చెయ్యటానికి ఏ టెక్నాలజీ కావాలి, చెప్పులు తయారుచేయటానికి ఏ టెక్నాలజీ కావాలి, టమోటా చెట్నీ చెయ్యటానికి ఏ టెక్నాలజీ కావాలి, నెస్ట్లేని తీసుకువచ్చి పెట్టుకున్నాం మన దగ్గర, మ్యాగీ హాట్ మరియు స్వీట్ తయారు చెయ్యటానికి. మీరే చెప్పండి టమోటా చెట్ని తయారు చెయ్యటంలో ఎటువంటి హైటెక్నాలజీని ఉపయోగించవలసి వుంటుంది లేదా ఉప్పును పాలిథీన్ సంచిలో పొట్లం కట్టడానికి

ఏ హైటెక్నాలజీ అవసరం ఉంటుంది. బంగాళదుంప చిప్స్ అమ్మటం, క్యాడ్బరీస్ చాక్లెట్లు తయారు చేయటం, బిస్కట్లు తయారు చెయటం. ఇందులో ఏమి గొప్ప టెక్నాలజీ అవసరం ఉంటుంది. ఇవన్నీ 1977లో భారత ప్రభుత్వం జీరోటెక్నాలజీగా పరిగణించిన 840 ఉత్పత్తులలోనివే. వచ్చిన మల్టీనేషనల్ కంపెనీలు అన్నీ ఈ రంగాలలోనే జొరబడి కూర్చున్నాయి.

అంతేగాని ఏ మల్టీనేషనల్ కంపెనీ కూడా మీదగ్గర శాటిలైట్ తయారు చెయ్యటానికి రాదు. శాటిలైట్ తయారు చెయ్యడం హైటెక్నాలజీకి సంబంధించినది. దానికోసం మన దేశానికి వచ్చిన మల్టీనేషనల్ కంపెనీ ఏదీ లేదు. మిస్సైల్ ఒక హైటెక్నాలజీ విషయం. దాన్ని తయారు చెయ్యటానికి మన దేశానికి ఏ మల్టీనేషనల్ కంపెనీ రాలేదు. టెలీకమ్యూనికేషన్ రంగంలో డిజిటల్ ఎలక్ట్రానిక్ ఎక్విప్‌మెంట్‌ను తయారు చెయ్యటం హైటెక్నాలజీగా భావిస్తూ ఉంటారు. అయితే ఆరంగంలో మనదేశానికి సేవలందించటానికి ఏ ఒక్క మల్టినేషనల్ కంపెనీ రాలేదు. వాస్తవం ఏమిటంటే హైటెక్నాలజీకి చెందిన రంగంలో మీకు టెక్నాలజీని ఎవ్వరూ ఇవ్వరు. పైగా మీఅంతట మీరు ఎప్పుడైనా ఆ టెక్నాలజీని తీసుకోవటానికి ప్రయత్నిస్తే మీకు అడ్డుతగులుతారు. దీనికి సంబంధించిన ఒక స్పష్టమైన ఉదాహరణ మీకు చెబుతాను.


రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నపుడు ఏడుస్తూ ఏడుస్తూ అమెరికాకు వెళ్ళాడు. మనదేశంలో యాచకుడిలాగా మాట్లాడటం అనే దుర్వ్యసనం ఒకటి ఉన్నది. మనదేశ ప్రధాని కూడా బిచ్చగాడిలా మాట్లాడుతూ ఉంటాడు. బిక్షాపాత్ర పట్టుకుని రోనాల్డ్ రీగన్ దగ్గరకు వెళ్ళాడు. మాకు సూపర్ కంప్యూటర్‌ను ప్రాసిదించండి అని మొరపెట్టుకున్నారు. మనదేశ శాస్త్రజ్ఞులు ఆయనకు ఎంతో నచ్చచెప్పారు. మీరు వెళ్ళకండి పరువు పోతుంది అని. కానీ వినలేదు. ఎందుకంటే ఎలాగైనా మన దేశాన్ని 21వ శతాబ్ధిలో పరుగులు తీయించాలి అని ఊగిపోతూ ఉండేవాడు. ఆయన తీసుకువెళితే తప్ప మనదేశం 21వ శతాబ్ధంలో ముందుకు అడుగు వెయ్యలేదు అన్నట్లుగా. దానితో యాచకుడిలాగా రోనాల్డ్ రీగన్ దగ్గరకు పరిగెత్తాడు. రెండు కంపెనీలు ఉండేవి ఒకటి ఐ.బి.యం. ఇంటర్నేషనల్ బిజినెస్ మెషీన్ ఆ

కంపెనీకి మాత్రం భారతదేశంలో ఏదైనా ఒప్పందం కుదిరితే మన సూపర్ కంప్యూటర్‌ను భారతదేశంలోనూ అమ్ముకోవచ్చు అనే ఆలోచన ఉండేది అయితే అలా వీలు పడదు అని రోనాల్డ్ రీగన్ చెప్పాడు ఆ తరువాత మెగ్నడోల్డ్ డెగ్లస్ కూడా ఆశించాడు తను ఇప్పటికీ ఆశిస్తున్నాడు కూడా భారతదేశానికి క్రయొజనిక్ ఇంజెన్‌ను అమ్ముదామని అయితే రోనాల్డ్‌రీగన్ దానికీ వీలుపడదు అన్నాడు దానితో మూతివేలాడేసుకుని అమెరికా నుంచి తిరిగి వచ్చాడు కాళీ చేతులతో.

తిరిగి వచ్చిన తరువాత ఒకసారి సి.యస్.ఐ.ఆర్. శాస్త్రజ్ఞుల సమావేశంలో అవమానం తట్టుకోలేక భోరున ఏడ్చాడు అప్పట్లో మన దగ్గర డా.యస్.కె.జోషి డైరెక్టర్‌గా వుండేవాడు. నేనూ అప్పట్లో సి.యస్.ఐ.ఆర్.లో ఒక రీసెర్చ్ ప్రాజెక్ట్‌లో పనిచేస్తూ ఉన్నాను. వారు అన్నారు మేము మీకు ముందుగానే వారించాం అమెరికా ఎప్పటికీ మనకి హైటెక్నాలజీని ఇవ్వనుగాక ఇవ్వదు అని, మరి మీరు ఎందుకు వెళ్ళారు పరువు తియ్యటానికి అని అంటే. మరి ఏదో ఒకటి చెయ్యండి అన్నాడు. మరి రష్యాతో ఒప్పందం కుదుర్చుకోండి అని కొందరు సలహా ఇచ్చారు. రష్యాలో గ్లాకాస్మో అనే ఒక ఏజెన్సీ ఉంది వారి దగ్గర క్రయోజనిక్ ఇంజెన్ ఉంది బహుశా వారి దగ్గర మీకు దొరక వచ్చు అంటే అప్పుడు రష్యాతో ఒప్పందం కుదుర్చుకున్నాడు రాజీవ్‌గాంధీ ఆ తరువాత క్రయోజనిక్ ఇంజన్ డెలీవరి చేసే సమయంలో, అమెరికా మళ్ళీ మోకాలు అడ్డం పెట్టింది రష్యాను బ్లాక్ లిస్టులోకి చేర్చింది దానితో రష్యా భయపడింది ఈ పరిణామంతో రష్యా అధ్యక్షుడు కూడా మేము మీకు క్రయోజనిక్ ఇంజన్‌ను అమ్మలేము అని చెప్పారు. ఒకసారి మన శాస్త్రజ్ఞులు అన్నారు మీరు ఊరికే భిక్షాపాత్ర పట్టుకుని తిరిగే బదులు సూపర్ కంప్యూటర్ తయారు చెయ్యమని భారతీయ శాస్త్రజ్ఞులనే ఎందుకు అడుగరు మీరు క్రయోజనిక్ ఇంజన్ తయారు చెయ్యమని మనదేశపు శాస్త్రజ్ఞులకే చెప్పవచ్చుగదా, చెప్పలేదు ఎందుకంటే అయనకు భారతీయ శాస్త్రజ్ఞుల మీద నమ్మకమే లేదు సి.యస్.ఐ.ఆర్. శాస్త్రజ్ఞులు అమెరికా శాస్త్రజ్ఞుల కంటే ఏమాత్రమూ తీసిపోరని వారికి కావలసినదల్లా వారకి పనిచెప్పాలి భద్రత కల్పించాలి మొత్తానికి జంకుతూనే ఆ పని సి.యస్.ఐ.ఆర్. వారికి అప్పజెప్పాడు సరే మీరు తయారు చెయ్యగలిగితే మీరు తయారు చెయ్యండి అని.


పరమ్ సూపర్ కంప్యూటర్






న్యూఢిల్లీ: భారత శాస్త్రవేత్తలు రూపొందించిన పరమ్ యువ- 2 సూపర్ కంప్యూటర్ ప్రపంచంలో విద్యుత్‌ను సమర్థంగా వినియోగించుకునే కంప్యూటర్ సిస్టమ్‌లలో ఒకటిగా నిలిచింది. అమెరికాలోని డెన్వర్‌లో జరిగిన సూపర్ కంప్యూటింగ్ కాన్ఫరెన్స్(ఎస్‌సీ 2013)లో ఈ మేరకు 'గ్రీన్ 500' జాబితా విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్(సీ-డాక్) తయారు చేసిన పరమ్ యువ-2 సూపర్ కంప్యూటర్ దేశంలో మొదటి స్థానంలో.. ఆసియాలో 9వ స్థానంలో, ప్రపంచంలో 44వ స్థానంలో నిలిచింది. విద్యుత్‌ను తక్కువగా వినియోగించుకునే కంప్యూటర్లకు 'గ్రీన్-500' ర్యాంకులను ప్రకటిస్తూ ఉంటుంది.

భారతీయ శాస్త్రజ్ఞులు తయారు చేసిన పరమ్ నేటికీ (2014) ఈ కంప్యూటర్ విజయవంతంగా నడుస్తుంది అని పత్రికలు తెలియజేస్తున్నాయి.





క్రయోజెనిక్ ఇంజిన్ అంటే?



నేటికి (2014) క్రయోజనిక్ ఇంజిన్ విజయవంతమైనట్లుగా పత్రికా ప్రకటనలు

పూనాలో సీడాక్ అని సి. యస్. ఐ. ఆర్. కు అనుబంధ సంస్థ ఒకటి ఉన్నది. మీరు సూపర్ కంప్యూటర్ తయారు చేయ్యండి అని వారికి అప్పచెప్పారు సీడాక్ శాస్త్రజ్ఞులు రాత్రింబవళ్ళు కష్టపడి మూడు ఏళ్ళలో సూపర్ కంప్యూటర్ తయారు చేశారు భారతదేశంలో తయారైన మొట్టమొదటి కంప్యూటర్ " పరమ్" నేటికీ సగర్వంగా పని చేస్తూవుంది టెలివిజన్‌లో వాతావరణ స్థితిగతులను కళ్ళకు కట్టినట్టుగా చెబుతూ ఉంటారు గదా అది నూటికి నూరు పాళ్ళు మనదేశంలో తయారైన "పరమ్" చేస్తున్న పని, ఇప్పుడు కేవలం "పరమ్" మాత్రమే కాదు ఈ మధ్యనే పూనాకు వెళ్ళాను వారితో ఫోన్‌లో మాట్లాడితే వారు చెప్పినది ఏమిటి అంటే పరమ్ కంటే అత్యాధునికమైన మూడు క్రొత్త సూపర్ కంప్యూటర్లు తయారు చెయ్యబడి సిద్ధంగా ఉన్నాయి. వచ్చే సంవత్సరము అవి తమ పనిని ప్రారంభిస్తాయి దాని సామర్థ్యం ఎంత అని నేను అడిగాను అమెరికాలోని ఏకంపెనీ చేసిన సూపర్ కంప్యూటర్ కన్నా తక్కువేమి కాదు అని అన్నారు అమెరికాలో ప్రస్తుతం ఆధునికమైన సూపర్ కంప్యూటర్ 64000 మెగాబైట్ల సామర్థ్యం కలిగినది దానిని మనవాళ్ళు 3 ఏళ్ళలో తయారు చేశారు.

సి. యస్. ఐ. ఆర్. యొక్క మరొక అనుబంధ సంస్థ డి. ఆర్. డి. ఓ. డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజింగ్. అక్కడి శాస్త్రజ్ఞులు రాత్రింబవళ్ళు శ్రమించి క్రయోజనిక్ ఇంజన్‌ను తయారు చేశారు. కాబట్టి టెక్నాలజీ ఎప్పుడూ అక్కడ నుండి రాదు. ప్రతిదేశమూ తమ టెక్నాలజీని తామే తయారు చేసుకోవలసి ఉంటుంది. ఇది విశ్వవ్యాప్తంగా అందరూ అంగీకరించవలసిన సత్యం. ఎందుకంటే నేడు ప్రపంచంలో టెక్నాలజీయే అన్నిటి కంటే బలీయమైన ఆయుధం. అందుకే ఏదేశమూ మరో దేశానికి తమ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇవ్వదు. వాళ్ళకి ఇక పనికి రాకుండా పోయిన టెక్నాలజీని మాత్రమే మీకు ఇస్తారు. అందుకే భారతదేశానికి ఐరోపా, అమెరికాకు చెందిన కంపెనీలు ఎప్పటికీ హైటెక్నాలజీ ఐటమ్‌లను ఇవ్వవు.

దీన్ని గురించిన వాస్తవాలు మీకు చెబుతాను. భారతదేశానికి లిబరలైజేషన్ పేరుతో గత 5 ఏళ్ళలో ట్రాన్స్‌ఫర్ చేయబడిన టెక్నాలజీ ఐరోపాలోని ఎన్నో దేశాలలో నిషేధించబడినది. పూర్తిగా రిజెక్టెడ్ మరియు రిడెండెట్ టెక్నాలజీని

వాపీ నుంచి మేసానా వరకు వున్న ప్రాంతమంతా ఉంది కద.
తీసుకు వచ్చి వాపీ నుంచి మేసానా వరకు వున్న ప్రాంతమంతా ఉంది కద.
గుజరాత్‌లో అత్యధికంగా అక్కడే తీసుకువచ్చి పెట్టారు. ఆ టెక్నాలజీ యొక్క
దుష్ప్రభావాన్ని 2-3 ఏళ్ళలో మీరే చూస్తారు రాబోయే 2-3 ఏళ్ళలో ఈ మొత్తం
ప్రాంతంలో కనీసం 60 భోపాల్‌ను పోలిన దుర్ఘటనలు జరిగే అవకాశం ఉంది
ఈ వాపీ నుంచి మేసానా మధ్యలో రసాయన పరిశ్రమల రంగంలో
భారతదేశంలోకి దిగుబడి చెయ్యబడిన సాంకేతిక పరిజ్ఞానం దారుణ
విషపూరితమైన పరిజ్ఞానం. ఇది ఎందుకు వచ్చింది ఈ విషయాన్ని గ్రహించండి.

నా దగ్గర లారెన్స్ సమర్స్ వ్రాసిన లేఖ ఒకటి ఉన్నది ఈయన అమెరికాలో
గొప్ప అర్థ శాస్త్ర నిపుణుడు. ఆయనకు ఆర్థిక శాస్త్రానికి సంబంధించిన పరిజ్ఞానం
ఉంది అని నేను అయితే నమ్మను. అయినా అందరిలోనూ ఆ పేరు ఉన్నది. ఆయన
ప్రపంచ బ్యాంక్‌కు అధ్యక్షుడుగా పని చేశాడు ఆకాలంలో ఇతర అధికారులకు
ఒక లేఖ వ్రాశాడు అది పొరపాటున బయటకు వచ్చింది దాని కాపీ నా దగ్గర
ఉన్నది అందులో మనం ఈ లిబరలైజేషన్ ద్వారా పూర్తి లబ్ధిపొందుతూ
లిబరలైజేషన్ అని వ్రాసి బ్రాకెట్‌లో ఇండియా అని వ్రాశాడు. కాబట్టి
భారతదేశంలోని లిబరలైజేషన్ వంకతో మనము ఫస్ట్ వరల్డ్ కంట్రీస్ యొక్క
హేసార్టర్స్ కెమికల్ ఇండస్ట్రీస్ అన్నింటినీ అంటే అభివృద్ధి చెందిన దేశాలలో
ప్రమాదకర వ్యర్థాలతో కూడిన రసాయన పరిశ్రమలన్నింటినీ భారతదేశానికి
బదిలీ చెయ్యాలి. ఎందుకు చెయ్యాలి. దీనికి సమాధానం అయన ఆక్రింది
ప్యారాగ్రాఫులోనే వ్రాశాడు. భారతదేశంలో చనిపోయిన వ్యక్తి యొక్క విలువ
అమెరికాలో చనిపోయిన వ్యక్తి విలువ కంటే చాలా తక్కువ అంటే మీరు అమెరికా
ప్రయోగశాలలో ఎలుకల వంటి వారు. అక్కడ లేబరేటరీలలోని గిన్నిపిక్స్ వంటి
వారు. ఇలా ఆ పరిశ్రమలన్నింటినీ భారతదేశానికి ట్రాన్స్‌ఫర్ చెయ్యమంటున్నాడు.
ఏ పేరుతో లిబరలైజేషన్ పేరుతో ఇలా వారు లబ్ధిపొందటానికి భారతదేశంలో
ఈతతంగమంతా కొనసాగుతూ వుంది. లిబరలైజేషన్ పేరుతో ఎటువంటి
ఒప్పందాల మీద సంతకాలు చెయ్యబడ్డాయంటే మీకు తెలిస్తే ఆశ్చర్యపోతారు.

అమెరికాకు చెందిన కంపెనీ ఒకటి ఉన్నది. పెప్సీకోలా అని, ఈ
పెప్సీకోలాతో భారత ప్రభుత్వం ఒక ఒప్పందంపై సంతకం చేసింది దానిని

అనుసరించి పెప్సీకోలా ప్రతి సంవత్సరం అమెరికా నుంచి పదివేల మెట్రిక్
టన్నుల కెమికల్ వేస్టును తీసుకువచ్చి భారతదేశంలో డంప్ చేస్తుంది. ఇదీ
లిబరలైజేషన్. గత రెండు సంవత్సరాలుగా ఈ డంపింగ్ కొనసాగుతూ వుంది.
మొట్టమొదటగా మద్రాసు సమీపంలో ఒక గ్రామంలో డంప్ చేసింది. ఇక ఈ
సంవత్సరం పెప్సీకోలా ఆ కెమికల్ వేస్టును కేరళ సమీపంలో ఒక ప్రాంతం
వుంది, వైపీన్ ఇది ఒక అందమైన ద్వీపం అక్కడికి వెళ్తే తిరిగి రాబుద్ధి కాదు.
ఇప్పుడు ఆ వైపీన్ ద్వీపంలో ఆ అమెరికా నుంచి తేబడిన పదివేల మెట్రిక్ టన్నుల
కెమికల్ వేస్టు అంతా డంప్ చేయబడుతూ వుంది. పెప్సీకోలా ఈ పనిని
చేస్తూవుంది. ఇది ఎందుకు జరుగుతూ వుంది. అంటే మన దేశంలో లిబరలైజేషన్
జరుగుతూ వుంది. గ్లోబలైజేషన్ జరుగుతూ వుంది. ఇలా ఒకటి కాదు వందలాది
ఒప్పందాలపైన సంతకాలు చేయబడ్డాయి. కెనడియన్ కంపెనీలతో, ఆస్ట్రేలియన్
కంపెనీలతో, న్యూజిలాండ్ కంపెనీలతో. ఇక కెనడాకు చెందిన ఒక కంపెనీతో
ఎటువంటి అగ్రిమెంట్ సైన్ చేయబడినది అంటే దానిపైన మేము పిటీషన్ వేశాము.
అగ్రిమెంట్ ఏమిటంటే కెనడాకు చెందిన ఆ కంపెనీ తన ఎటామిక్ వేస్టును
తీసుకువచ్చి భారతదేశంలో డంప్ చేస్తుంది. నిజానికి ఈ కంపెనీ బంగ్లాదేశ్‌తో
ఒప్పందం కుదుర్చుకోవాలని ప్రయత్నం చేసింది. బంగ్లాదేశ్ వారు కూడా ఎంతో
జాగరూకతతో వ్యవహరించారు. ఇంతకీ వారు ఏమి డంప్ చెయ్యాలని చూస్తున్నారు
అన్నది పరిశీలించారు. ఎప్పుడైతో వారు తెచ్చిపడవెయ్యా లనుకున్నది. ఎటామిక్
వేస్ట్ అని వారికి అర్థమయిందో వారు అందుకు అంగీకరించలేదు. అంటే బంగ్లాదేశ్
ప్రభుత్వం అంగీకరించనటువంటి ఒప్పందాన్ని మన భారత ప్రభుత్వం
అంగీకరించినది కెనడాకు చెందిన కంపెనీతో ఇటువంటి వందలాది ఒప్పందాలపై
సంతకాలు చెయ్యబడ్డాయి, దానితో ప్రతి ఏటా వేలాది మెట్రిక్ టన్నుల ప్రమాదకర
వ్యర్థాలు భారతదేశంలో డంప్ చేయబడుతూ ఉంటాయి.

అటువంటిది హాలెండ్‌కు చెందిన కంపెనీ ఒకటి ఉన్నది. సిజ్‌వాన్ వి.వి.
అని దానితో మన్మోహన్ సింగ్ ఒక ఒప్పందంపై సంతకం చేశాడు. అది ఏమిటంటే

ఏడూ భారతదేశంలో డంప్ కోటి టన్నులు ప్రతి ఏడూ భారతదేశంలో డంప్
హాలెండ్‌లోని పందుల మలం కోటి టన్నులు ప్రతి
హాలెండ్‌లోని పందుల మలం కోటి టన్నులు కుదుర్చుకున్నాడు. మన్మోహన్‌సింగ్ ఎందుకు
చేయబడుతుంది. ఈ ఒప్పందం కుదుర్చుకున్నాడు. మన్మోహన్‌సింగ్ ఎందుకు
చేయబడుతుంది. ఈ ఒప్పందం చూపించే హేతువు ఏమిటంటే
చేశాడు. ఇలా అని అడిగితే దీనికి ఆయన చూపించే హేతువు ఏమిటంటే
చేశాడు. ఇలా అని అడిగితే ఎంతో నాణ్యమైనది, ఎందుకు అది మంచి
హాలెండ్‌లోని పందుల మలము ఎంతో నాణ్యమైనది, ఎందుకు అది మంచి
హాలెండ్‌లోని పందుల మలము వేసినపుడు దీనికి సమాధానంగా
క్వాలిటీకి చెందినది అని, ఈ ప్రశ్న మేము వేసినపుడు దీనికి సమాధానంగా
క్వాలిటీకి చెందినది అని, ఈ హాలెండ్‌లోని పందులు సోయాబీన్స్ తింటాయి.
ఢిల్లీలోని ఒక మీటింగ్‌లో చెప్పాడు. హాలెండ్‌లోని పందులు సోయాబీన్స్ తింటాయి.
ఢిల్లీలోని ఒక మీటింగ్‌లో చెప్పాడు. ఇంతకీ ఈ సోయాబీన్ వెళ్ళేది ఎక్కడ నుంచి
నేను ఆయనను తిరిగి ప్రశ్నించాను. ఇంతకీ ఈ సోయాబీన్ వెళ్ళేది ఎక్కడ నుంచి
నేను ఆయనను తిరిగి ప్రశ్నించాను. మన దేశంలో మధ్యప్రదేశ్ నుంచి వెళుతుంది.
మనదేశం నుంచి వెళుతుంది. మన దేశంలో మధ్యప్రదేశ్ నుంచి వెళుతుంది.
మనదేశం నుంచి వెళుతుంది. మధ్యప్రదేశ్‌ని సోయాబీన్ ఉత్పత్తి చేసే బెల్ట్‌గా
మీకు తెలుసా మన దేశంలో మధ్యప్రదేశ్‌ని సోయాబీన్ ఉత్పత్తి చేసే బెల్ట్‌గా
మీకు తెలుసా మన దేశంలో మధ్యప్రదేశ్‌ని ఏమి జరుగుతోంది.
తయారు చేశారు. ఇదే గ్లోబలైజేషన్ అనే వలలోపడి దానితో ఏమి జరుగుతోంది.
తయారు చేశారు. ఇదే గ్లోబలైజేషన్ అనే పంట పొలాలు నాశనం చెయ్యబడుతున్నాయి.
సోయాబీన్ కోసం వేలాది హెక్టార్ల పంట పొలాలు నాశనం చెయ్యబడుతున్నాయి.
సోయాబీన్ కోసం వేలాది హెక్టార్ల పంట పొలాలు పది సంవత్సరాల పాటు
ప్రపంచవ్యాప్తంగా శాస్త్రజ్ఞులు చెప్పేది ఏమిటంటే పది సంవత్సరాల పాటు
సోయాబిన్స్‌ను పండిస్తే పదకొండవ ఏట ఆభూమి మరే పంట పండించటానికీ
పనికిరాదు. అది బంజరుభూమిగా తయారు అవుతుంది. అందుకే ఐరోపాలోని
దేశాల్లో సోయాబీన్‌ను ఉత్పత్తి చెయ్యవు. అయినప్పటికీ హాలెండ్‌లో మాత్రం
పందుల పెంపకం విరివిగా జరుగుతుంది. నేను హాలెండ్‌లో చూశాను. అక్కడ
పందుల కోసం పెద్దపెద్ద పాకలు ఉంటాయి. మన దగ్గర ఆవులకోసం పాకలు
ఉన్నట్లుగా. పందుల పెంపకం ఎందుకు, మాంసం కోసం, పంది మాంసం
రుచికరంగా ఉండాలంటే అవి సోయాబీన్ తినాలి అయితే హాలెండ్ ప్రభుత్వం
తమ దేశంలోని పంట పొల్లాల్లో సోయాబీన్ ఉత్పత్తి చెయ్యటానికి అంగీకరించదు
అందుకుగాను అవి పండించటానికి భారతదేశంతో ఒప్పందం కుదుర్చుకున్నాయి
కాబట్టి ఇక్కడ పండించిన సోయాబీన్ అక్కడకు తీసుకువెళ్ళబడుతుంది. అక్కడ
పందులు తింటాయి అవి విడిచిన మలాన్ని తీసుకువచ్చి మనదేశంలో పడవేస్తారు
ఇలా ఒప్పందం కుదుర్చుకున్నారు. పైగా ఈ ఒప్పందం కుదుర్చుకున్నది
భారతదేశంలోనే ఉత్తమ ఆర్థిక మంత్రిగా గుర్తింపు పొందిన వ్యక్తి.

దీని గురించి మేము కోర్టును ఆశ్రయిస్తే ఇక మన్మోహన్ సింగ్‌కు తాను సమాధానం చెప్పక తప్పదన్న విషయం అర్థమైనట్లు ఉంది చివరకు కోర్టు నోటీసు


జారీ చేసింది. ప్రజా ప్రయోజనం పేరుతో మేము అర్జీ పెట్టుకున్నాం. దానితో
ఒత్తిడికి లోనైన మన్మోహన్ సింగ్ తరువాతి కాలంలో ఆ ఒప్పందాన్ని రద్దు
చేశాడు. గ్లోబలైజేషన్, లిబరలైజేషన్ పేరుతో ఇటువంటి ఒప్పందాలపై సంతకాలు
చేయబడుతూ వుంటాయి. ఎటువంటి ఒప్పంధాల మీద సంతకాలు
చేయబడుతున్నాయి. వాటి పరిణామాలు ఎలా వుంటాయి అనే విషయాన్ని
పరిశీలించటానికి ఏ విధమైన మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చెయ్యబడలేదు
ఈ దేశంలో.

ఇక సాంకేతిక పేరుతో బదిలీ చేయబడే ఒప్పందాలన్నీ పనికిరాని తిరస్కరించబడిన సాంకేతిక పరిజ్ఞానానికి చెందినవే. ఇక టెక్నాలజీ ఎలా వస్తుంది అనటానికి ఒక ఉదాహరణ నేను చెపుతాను భారతదేశానికి ఒక కంపెనీ వచ్చింది దాని పేరు కెల్వినేటర్. అమెరికాకు చెందిన బహుళజాతి పరిశ్రమ రిఫ్రిజిరేటర్ తయారు చెయ్యటానికని అది మనదేశానికి వచ్చింది. ఎందుకు వచ్చింది భారతీయులకు చల్లటి నీళ్ళు త్రాగించాలని వాళ్ళకు ప్రేమ పొంగుకు వచ్చిందా. నిజానికి ఐరోపాలో వారి మార్కెటింగ్ పూర్తిగా ముగిసింది. అమెరికాలో కూడా ఎందుకలాజరిగింది. అమెరికాలోనూ, ఐరోపా దేశాలలోనూ బహిర్గతమవుతున్న క్లోరోఫ్లోరో కార్బన్ వాయువుల వల్ల ఎన్నో సమస్యలు వచ్చిపడ్డాయి ముఖ్యంగా నార్కిక్ కంట్రీస్, స్కండెనీవియాన్ కంట్రీస్ పైన అంటే ఉత్తర ఐరోపా ఉత్తర ఆట్లాంటిక్ ప్రాంతానికి చెందిన దేశాలపై ఈ సి.యఫ్.సి. ఎమిషన్స్ ప్రభావం తీవ్రంగా పడింది. ఈ మొత్తం రిఫ్రిజిరేటర్ టెక్నాలజీలో సి.యఫ్.సి. వాయువులు దారుణంగా బహిర్గతమవుతూ వుంటాయి. ఈ సి.యఫ్.సి. ఎమిషన్ వల్ల ఏమవుతుంది.

మన వాతావరణంలో ఓజోన్ ఉంటుంది. ఈ ఓజోన్ మనకు ఎంతో అవసరమైనది వాతావరణంలో ఓజోన్ లేకపోతే మనము జీవించి ఉండలేము. ఎందుకంటే సూర్యుని కిరణాలలో అల్ట్రావైలేట్ రేస్ ఉంటాయి. అతినీలలోహిత కిరణాలు అవి ఎంత భయంకరమైన వంటే అవి మీ చర్మంపైన నేరుగా ప్రసరిస్తే

మీ చర్మం కాలిపోతుంది. స్కిన్ కేన్సర్ వచ్చే అవకాశాలు పెరుగుతాయి ఇలా ప్రపంచ వ్యాప్తంగా రిఫ్రిజిరేటర్ మరియు ఎయిర్ కండీషన్ వంటి సాంకేతిక పరిజ్ఞానం యొక్క దారుణమైన దుష్పరిణామం ఏమిటంటే సి.యఫ్.సి. ఉద్గారాలు బాగా పెరిగాయి అవి ఎంతగా పెరిగిపోయాయి అంటే, నార్డిక్ కంట్రీస్ పైన ఓజోన్ పొరలో పెద్ద చిల్లు పడింది దానితో ఏమి జరిగింది వేడిమి పెరిగింది దీనివల్ల మంచు కరగటం మొదలయ్యింది మీకు తెలుసుకద మొత్తం ఐరోపా దేశాలలో నాలుగింట మూడు వంతులు మంచే కప్పబడి ఉంటుంది. దీని వల్ల మంచు ఎక్కువగా కరగడం మొదలయ్యింది. వరదలు వచ్చాయి. మీకు తెలుసుకదా ఏడాది క్రితం లాస్ఏంజిలస్‌లో వరద వచ్చింది. దానితో నగరం మొత్తంపై దాని ప్రభావం పడింది. విపత్తుల నుండి సంరక్షించు కోవటానికి గొప్ప వ్యవస్థ కలిగినదిగా చెప్పుకునే అమెరికా ఏమి చేయలేక పోయింది. ఈ స్థాయిలో ప్రమాదం సంభవించటానికి కారణం ఏమిటని పరిశీలిస్తే వారికి తెలిసిన విషయం ఏమిటంటే వేడిమి బాగా పెరిగింది ఆ కారణంగా మంచు ఎక్కువగా కరుగుతుంది. హిమనదాలు కరుగుతున్నాయి. నదులలో నీటి మట్టం పెరుగుతుంది.

ఎందుకు పెరిగింది అంటే కార్బన్ ఎమిషన్ ఉంది. సి.యఫ్.సి. ఎమిషన్ ఉంది. ఇవి రెండూ ఉష్ణోగ్రతను పెంచుతూ ఉన్నాయి. దానితో ఈదేశాలన్నీ భయంతో గజగజా వణికాయి ఆ భయం కారణంగా గొప్ప దేశాలుగా పరిగణించబడే ఈ 12-13 దేశాలు ఒక ఒప్పందానికి వచ్చాయి. క్రమక్రమంగా మనము సి.యఫ్.సి. వాయువులను అరికడుతూ వెళ్ళాలి. 2000 సంవత్సరం నాటికి మనం పూర్తిగా నిరోధించాలి. మరి సి.యఫ్.సి. ఎమిషన్‌తో కూడిన ఈ సాంకేతికతకు సంబందించిన సమస్య వచ్చి పడింది. దానితో ఒకరు అన్నారు దాన్ని తీసుకువెళ్ళి భారతదేశంలో పడెయ్యండి. అది చాలా మంచిదేశం అని ఇక కెల్వినేటర్ వాళ్ళు మనదగ్గరకు వచ్చారు ఇక్కడ వ్యాపార ప్రకటనలు ప్రారంభించారు. రిఫ్రిజిరేటర్ ఇంటికి గౌరవం, రిఫ్రిజిరేటర్ లేకుంటే ఇంటికి విలువ లేదు. భారతదేశంలోని మూర్ఖులు ఒక్క క్షణం కూడా ఆలోచించలేదు. ఈ రిఫ్రిజిరేటర్ మనకు అసలు ఎందుకని.



అక్కడ దేశాలలో ఈ రిఫ్రిజిరేటర్ ఎందుకు వచ్చింది. సరళమైన సమాధానం ఏమిటంటే ఆ ప్రాంతం పొడిబారి ఉండటం వల్ల అక్కడ ఆహార పదార్థాలు ఎక్కువ నిలువ ఉండవు. పైగా అక్కడ తరతరాలుగా వారి అలవాట్లు కూడా వేరు. వారంలో ఒకరోజు మాత్రమే వంట చెయ్యడము నేను ఐరోపాలో ఉన్నప్పుడు చూశాను వారు కేవలం శుక్రవారం పూట మాత్రమే వంట చేస్తారు. దానిని ఫ్రీజర్‌లో ఉంచి తక్కిన రోజులలో కొద్దికొద్దిగా తీసుకుని తింటూ వుంటారు. ఎందుకంటే వారికి రోజూ వేడివేడిగా వండుకోవటానికి సమయమే లేదు. పైగా కాయగూరలూ రోజూ దొరకవు. నేను ఫ్రాన్స్‌లో ఉన్నపుడు బీన్స్ కావాలంటే కేవలం వారంలో ఒకే రోజు దొరికేవి అదీ భారత్ నుండి అక్కడ దిగుమతి అయిన తరువాతనే క్యాలీఫ్లవర్ కావాలంటే వారంలో ఒక్కరోజే కాబట్టి వారికి వారమంతా కాయగూరలు దొరకవు కాయగూరలు కావాలంటే ఇక్కడ నుండి అయినా వెళ్ళాలి లేదా లాటిన్ అమెరికా నుంచి కానీ ఆఫ్రికా నుంచిగానీ రావాలి. పండ్లు కూడా ఆఫ్రికా నుంచి పెద్దమోతాదులో అక్కడకి వెళతాయి. అక్కడ ఏమి జరుగుతుంది. ఎవరైతే మొదటే వచ్చి ఎక్కువగా కొనుక్కుంటారో వారే వాటిని నిలువ వుంచుకుని తింటూ ఉంటారు. తక్కిన వారికి అవి దొరకవు అందుకే వారికి రిఫ్రిజిరేటర్ ఎంతో అవసరం.

పదార్థాలను నిలువ వుంచుకోవటానికి రిఫ్రిజిరేషన్‌కు చెందిన సైద్ధాంతికత మనకూ తెలుసు ఆ సైద్ధాంతికత విశ్వవ్యాప్తంగా అందరికీ తెలుసు. సిద్ధాంతాలు ఎప్పుడూ విశ్వవ్యాప్తమై ఉంటాయి. సాంకేతికత మాత్రమే స్థానికమై ఉంటుంది. థియరీ యూనివర్సల్ అయ్యి ఉంటుంది. టెక్నాలజీ లోకల్ అయ్యి ఉంటుంది.

అలా, ఆ థియరీస్ మనకూ తెలుసు భారతదేశంలో రిఫ్రిజిరేటర్ యొక్క సైద్ధాంతికత 5-6 వందల సంవత్సరాల నుంచే ఉంది. అది మనకు తెలియనిది కాదు అయినా మనం రిఫ్రిజిరేటర్ తయారు చెయ్యలేదు. ఎందుకు తయారు చెయ్యలేదు మనకు అవరంలేదు మన దేశంలో ప్రతిరోజు ఉదయము తాజా కూరగాయలు దొరుకుతాయి ఇక నేనుండే నగరంలో అయితే మూడు పూటల దొరుకుతాయి. తాజా కూరగాయలు మరొక అద్భుతమైన వ్యవస్థ ఇక్కడ ఉంది ప్రతిరోజు మా అమ్మ వేడివేడిగా రొట్టెలు వేసి నాకు తినిపిస్తూవుంది. ఐరోపాలో ఏ తల్లి తన బిడ్డకు వేడి వేడి రొట్టెలు వేసి తినిపించదు. వారికి రొట్టెలు తయారు చెయ్యటం తెలియదు కూడా. అది వారి సమస్య, కనుక రిఫ్రిజిరేటర్‌ను ఉపయోగించటం జరిగింది. మనకు ఏమాత్రమూ సంబంధం లేని ఊబిలో ఇరుక్కుని నేడు మనుమూ దాన్ని తెచ్చుకుని ఇంట్లో పెట్టుకున్నాం.

కాబట్టి జరిగేది ఏమిటంటే సాంకేతిక పరిజ్ఞానం మీకు అవసరం లేనప్పటికీ దానిని బలవంతంగా మీకు అవసరం అని చిత్రించటం జరుగుతుంది. అలా వారు రిఫ్రిజిరేటర్ మీకు నిత్యావసరం అన్నట్లు పరిచయం చేశారు. ఎందుకంటే వారు రిఫ్రిజిరేటర్‌ను మీ దగ్గర డంప్ చేయవలసిన అవసరం వచ్చింది కనుక వారు తమ దేశంలో సి.యఫ్.సి. ఎమిషన్స్ నుంచి విముక్తి పొందాలి. దానితో వారికి పనికి రాకుండా పోయిన ఆ సాంకేతికత పరిజ్ఞానాన్ని తీసుకువచ్చి మీ దగ్గర పడవేశారు అటువంటి పనికిమాలిన వస్తువును అమ్మడం ఎలా? దానికోసం భారీస్థాయిలో వారు వ్యాపార ప్రకటనలు ఇచ్చారు. ఆ వ్యాపార ప్రకటనలు ప్రతివ్యక్తినీ రెచ్చగొడుతూ వుంటాయి. మీ ఇంట్లో రిఫ్రిజిరేటర్ లేకపోతే అది ఇల్లేకాదు అని ఇలా రాత్రింబవళ్ళు రెచ్చకొడుతూ వుంటే ఇక ఏదో ఒకరోజు మీ ఇంటి గౌరవం నిలబెట్టుకోవడానికి మీరు రిఫ్రిజిరేటర్ తీసుకునే వస్తారు. ఎందుకంటే రోజూ అదే గోల ఇలా మన ఇళ్ళకు తీసుకువచ్చాం ఇప్పుడు అది ఎందుకు ఉపయోగించాలో మనకు అర్థంకాదు ఎందుకంటే అది మన భారతదేశానికి చెందినది కాదు అది ఐరోపాకు చెందినది సైద్ధాంతికత భారత్‌లోనూ ఐరోపాలోనూ ఒక్కటే కానీ దానియొక్క సాంకేతికత వ్యక్తీకరణ ఐరోపాకు భారత్‌కు సమంగా

ఉండదు. వారి అవసరానికి అనుగుణంగా వారు తయారు చేసుకున్నారు. మనకి అవసరం లేదు గనుక మనం తయారు చేసుకోలేదు. ఇప్పుడు మన ఇంటికి ఫ్రిజ్ వచ్చింది. ఇక మన ఇల్లు ఎలా మారుతుందో చూడండి.

నేను చూశాను ఎవరెవరి ఇళ్ళకు రిఫ్రిజిరేటర్ వచ్చిందో వారు దానికి అనుగుణంగా తమ ఇళ్ళను రీస్ట్రక్చర్ చేశారు. జీవన విధానాన్ని దానికి అనుగుణంగా మార్చారు. ఎలా అంటే వారు ప్రతిరోజూ తాజా కూరగాయలు కొనుక్కునే వారు అటువంటి వారు ఒకేసారి పది పది కిలోల కూరగాయలు కొనడం మొదలుపెట్టారు ఎందుకంటే ఫ్రిజ్ నిండాలి కదా. అలా తీసుకొచ్చి నింపటం మొదలు పెట్టారు. అలా క్రమక్రమంగా మనదేశంలో ఏనాటి నుంచో లభిస్తున్న స్వచ్ఛమైన శుద్ధమైన కుండలోని నీటిని కాదని ప్లాస్టిక్ సీసాల్లో నీటిని నింపి ఫ్రిజ్‌లో ఉంచటం మొదలు పెట్టారు. కుండని కాదని ఇలా ప్లాస్టిక్ సీసాలో నింపిన నీటిని వాడేవారు నిజంగా మూర్ఖులు, లోకంలోనే అత్యధిక పనికిమాలిన పదార్థం ప్లాస్టిక్. ఐరోపాలో, ఇంకా ఎన్నో దేశాలలో ప్లాస్టిక్‌ను పూర్తిగా బ్యాన్ చేయనున్నారు. జపాన్ దేశం అయితే మొదటే దానిని నిషేధించినది. గత 5-6 ఏళ్ళుగా జపాన్‌లో ప్లాస్టిక్ వస్తువుల ఉత్పత్తి క్రమక్రమంగా తగ్గిస్తూ వస్తున్నారు. జపాన్‌లో ఒక నియమం ఏమిటంటే ఏవిధమైన ఆహార పదార్థాన్నీ ప్లాస్టిక్‌లో ప్యాక్ చేయకూడదు. అందుకు అనుగుణంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ మనం ఏమి చేశాం. మనం ఫ్రిజ్‌ను తీసుకువచ్చాం. ఫ్రిజ్‌ను ఎలా ఉపయోగించాలో తెలియదు. దానితో నీళ్ళను అందులో ఉంచటానికని ప్లాస్టిక్ డబ్బాలను ఉపయోగిస్తున్నాం. ఇప్పుడు ఎవరైనా అతిథులు వస్తే నేరుగా ఆ ప్లాస్టిక్ డబ్బానే వారి చేతికి అందించడం ఒక గ్లాసులో నీళ్ళు పోసి వారికి ఇవ్వం ఎందుకంటే మన ఇంట్లో ఫ్రిజ్ ఉన్నట్లు వారికి తెలియాలి కదా. గ్లాసులో పోసి తీసుకువెళితే వారు కుండలో నీళ్ళు అనుకుంటారేమో. వారికి మన ఇంట్లో ఫ్రిజ్ ఉన్నట్లు తెలియాలంటే నేరుగా సీసానే వారికి అందించాలి.

ఇక ప్రపంచమంతటా శాస్త్రజ్ఞులు కానీ వైజ్ఞావిజ్ఞానానికి చెందిన నిపుణులు కానీ చెప్పేది ఒక్కటే ఫ్రిజ్‌లో నిలువ వుంచిన నీరు చేసే పని ఒక్కటే అది

మలబద్ధకాన్ని పెంచటం. ఐరోపాలోనూ అమెరికాలోనూ ఉన్నంతకాలం చూశాను. అక్కడ ప్రతి ముగ్గురులో ఒక్కరు మలబద్ధకంతో బాధపడే రోగులే. ఈ మధ్య వారి సంఖ్యకు చెందిన గణాంకాలు అబ్బుర పరిచేలా ఉన్నాయి. ఐరోపా దేశంలో 90 శాతం జనాభా మలబద్ధకం బారిన పడి బాధ పడుతున్నారు. అదీ ఎంత దారుణంగా ఉండేది అంటే నాలుగు ఐదురోజులైనా వారికి మల విసర్జన అయ్యేది కాదు. ఒకసారి డా.జుకర్సన్ అనే ఆయనతో నాకు పరిచయం ఏర్పడింది. ఆయన ఎంతో పేరున్న డాక్టర్ మీ దేశంలో ఈ సమస్య ఇంతగా ప్రబలి ఉండటానికి కారణం ఏమిటి అని అడిగితే, అందుకు ఆయన చెప్పారు కారణం సింపుల్ ఇక్కడ అందరూ ఫ్రిజ్‌లో నీరు త్రాగుతారు. పైగా ఐస్‌ను ఎంత ఎక్కువగా ఉపయోగిస్తారంటే కొద్దిపాటి నీళ్ళలో నాలుగింట మూడు వంతులు ఐస్‌నే వేస్తారు. పెప్సీ త్రాగాలన్నా కోక్ త్రాగాలన్నా అందులో మూడు వంతులు ఐస్ ఉంటుంది.ఒక వంతు మాత్రం ఆ సాఫ్ట్ డ్రింక్ గానీ, హాట్ డ్రింక్ గానీ ఉంటుంది. ఐస్‌ను ఇంత ఎక్కువగా వాడుతారు కనుక కొనేవారికి ఈ సమస్య మరి మీ దగ్గరకు వచ్చే రోగులకు మీరు ఏమని సలహా ఇస్తూ ఉంటారు. అని అడిగితే ఆయన అన్నారు అందరికీ ఫ్రిజ్‌లో నీరు త్రాగడం మానివెయ్యమని చెపుతాను అన్నారు. పైగా వీలుంటే గోరు వెచ్చని నీళ్ళు త్రాగమని చెబుతాను అన్నారు. నేను ఆయనతో చెప్పాను భారతదేశంలో వేలాది సంవత్సరాలుగా ఈ పరంపర కొనసాగుతూ వుంది. గోరువెచ్చని నీరు త్రాగడం మనకి ఎందుకు ఈ రిఫ్రిజిరేటర్ ఈ రోగాల కుంపటిని మనమెందుకు తెచ్చినెత్తిన పెట్టుకోవటం.

పాశ్చాత్యదేశాలలో బాధపడే రోగుల సంఖ్య చాలా ఎక్కువ అందుకు ప్రధానకారణం రిఫ్రిజిరేటర్‌ను ఉపయోగించటం ఫ్రిజ్‌లోని నీరు త్రాగటం కాబట్టి మనలో నిజమైన పరివర్తన ఏది నిజమైన సాంకేతిక పరిజ్ఞానమో ఏది నిరుపమైన సాంకేతిక పరిజ్ఞానమో వివేంచి కూడా చూడలేని దయనీయ పరిస్థితిలో ఉన్నాం నేడు మనం. ఈ బహుళ జాతీయ సంస్థలు ఐరాపా దేశాలలో ఏదైతే నిషిద్ధముగా ప్రకటించబడినదో అటువంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకొచ్చి మన దగ్గర వ్యాపారం చేస్తూ వుంటారు. ఇందుకు మరొక తాజా ఉదాహరణ చూదాం.

పేజర్ 20 సంవత్సరాల క్రితమే ఐరాపా దేశాలలో విఫలమైంది. ఎందుకు విఫలమైంది అంటే పేజర్‌ను వాడటానికి F.M. ఫ్రీకెన్సీస్ F.M. పౌనః పుణ్యం ఉన్న చానెల్స్ కావాలి. అందుకు గాను ప్రత్యేకమైన రిశీవర్లు ఉంటాయి. వాటిని తయారుచేయ్యటం ఎంతో ఖర్చుతో కూడుకున్న పని పేజర్ వాడకం వల్ల ఆర్థికంగా తమ దేశం పై అదనపు భారం పడుతుందని వారు గమనించారు. అందుకే ఐరోపా దేశాల వారు క్రమక్రమంగా పేజర్‌ను వదిలించుకున్నారు. మన దగ్గర ఆ F.M. ఫ్రీకెన్సీస్‌కు చెందిన ఛానుల్స్‌ను మన ప్రభుత్వం దిగుమతి చేసుకున్నది నరసింహారావు ప్రభుత్వం. ఇప్పుడు అవి మన దగ్గరకు చేరాయి. వాటితో ఏమి చెయ్యాలో అర్థంకాదు. అవి అలా పడి ఉన్నాయి. అప్పుడు ఈ దేశంలో ఒక అద్భుతమైన వ్యక్తి ఉన్నాడు. అతని పేరు చెప్పవలసిన అవసరం లేదు. అతను ప్రధాన మంత్రికి సలహా ఇచ్చాడు. వీటిని తెచ్చి పడేశారు. ఇవి తుప్పు పట్టి పాడైపోతున్నాయి. కాబట్టి పేజర్ లాంటిది ఏదైనా మొదలుపెట్టండి. అప్పటి ఆర్థిక కార్యదర్శి S.P. శుక్లా నాతో చెప్పారు. ఆరోజు క్యాబినేట్ సమావేశంలో ఎంత చర్చ జరిగిందంటే ఇంతకీ అసలు ఐరోపాదేశాలలో పేజర్‌ను నిషేధించినది ఎందుకు? వారు ఆలోచించే ఈ నిర్ణయం తీసుకుని ఉంటారు. మరి వారు నిషేదించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని నువ్వెందుకు తీసుకువస్తున్నావు. అయితే మనకు ఐరోపా వేసే చెత్తను మోయటం అలవాటయిపోయింది. మనలో మానసిక బానిసత్వం ఏస్థాయిలో ఉన్నదంటే ఐరోపావారు వదిలివేసిన చెత్తను నెత్తినపెట్టుకుని ఇదేగొప్ప సాంకేతికత అంటూ గెంతులేస్తూ వుంటాం.

వాస్తవం ఏమిటంటే వారి దగ్గర పేజర్ టెక్నాలజీ నిషేదించబడింది. నిషేదించటానికి ప్రధాన కారణం ఈ టెక్నాలజీ వల్ల ఖర్చు అధికమే తప్ప ప్రయోజనం ఏమీ లేదు. జాతీయ ద్రవ్యం వ్యర్థం కావడం తప్ప దీని వల్ల జరిగేది ఏమీలేదు. అని గుర్తించి మొట్టమొదటగా ఫ్రాన్స్ దీనిని వదిలిపెట్టినది. తరువాత జర్మనీ దీనిని వదిలిపెట్టినది. ఆ పైన తక్కిన దేశాలు కూడ క్రమక్రమంగా దీనిని వదిలిపెట్టాయి. వారు వదిలిపెట్టేశారు. అయితే ఆ యంత్రాలన్నీ కాళీగా పడి ఉన్నాయి. వాటిని ఏమి చెయ్యాలి. వాటిని తెచ్చిభారతదేశంలో విడిచి పెట్టారు.

అవి ఇక్కడ పనిచేస్తూ ఉన్నాయి. అందరూ ఇవి దగ్గర పెట్టుకొని తిరుగుతున్నారు. ఆఖరికి అది ఈ దేశంలో గొప్పదనానికి ప్రతీకగా మిగిలిపోయింది. ఎవరినైనా మీరు అడగండి. దీనిని ఉపయోగించటం ఎట్లా అని ఎవరికీ తెలియదు.

నేను టెలీకమ్యూనికేషన్‌లో పనిచేసి ఉన్నాను. గనుక నాకు తెలుసు దానిని వాడడం అందరివల్లా అయ్యే పనికాదు. కానీ .మనవాళ్ళు అందరూ దానిని మోసుకుంటూ తిరుగుతున్నారు. నిష్కారణంగా మనజాతీయ ఆదాయాన్ని వ్యర్థం చేసుకుంటున్నాం పైగా గొప్ప టెక్నాలజీ మన దేశానికి వచ్చిందని ఉబ్బితబ్బిబైపోతున్నాం. నిజానికీ సాంకేతికత అనేది ఎప్పుడూ అలా రాదు. థియరీస్ మాత్రం యూనివర్సల్ అయ్యి ఉంటాయి. సైద్ధాంతికత మాత్రం విశ్వమంతటికీ చెందినదై ఉంటుంది. ఈ టెక్నాలజీ యొక్క దుష్ప్రభావాన్ని మీరు రాబాయే పది పన్నెండు సంవత్సరాలలో చూస్తారు. భోపాల్ వాయువు యొక్క హత్యా ఘటన జరిగినపుడు కూడా ఇటువంటి నిషిద్ధ సాంకేతిక పరిజ్ఞానమే మన దేశానికి వచ్చింది. అది అమెరికా మనదేశానికి తీసుకువచ్చిన సాంకేతికత.

మీకు తెలుసా యూనియన్ కార్బైడ్ దానిని మన దేశానికి తీసుకువచ్చింది. ఆ సందర్భంలో మనదేశంలో పేరు మోసిన శాస్త్రజ్ఞు లందరూ చెప్పారు. దానిని తీసుకురావడం మనదేశానికి ఏమాత్రం భద్రత కాదు. అని తెలియజేశారు. అయితే సాంకేతికతకు చెందిన అంధులు ఎందరో ఉన్నారు మనదేశంలో. వారి ఉద్దేశ్యంలో అమెరికాకు చెందిన సాంకేతిక పరిజ్ఞానం ఏదైనా సాక్షాత్తు భగవంతుడే, మన సాంకేతిక పరిజ్ఞానం మాత్రం కేవలం చెత్త అనీ ఎందుకూ పనికిరానిదని వారి అభిప్రాయం, మన దగ్గర ఉన్న సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకోవాలనే ఉద్దేశ్యం ఏ మాత్రమూలేదు. అమెరికా వారు పడివేసిన చెత్తను మాత్రం ఏరుకుని తెచ్చుకుంటారు. మన దేశంలో జరుగుతున్నది ఇదే.

సాంకేతిక పరిజ్ఞానం పేరుతో గత 40-50 ఏళ్ళుగా ఎటువంటి నాటకాలు మనదేశంలో జరుగుతున్నాయంటే వాటి కథను వినిపిస్తూపోతే ఎంతో సమయం పడుతుంది. ఎందుకంటే నేను టెక్నాలజీ రంగంలో పనిచేసి ఉన్నాను. మనదేశంలో మన వాస్తవికంగా ఉన్న సాంకేతికత గురించి ఆలోచించే సమయం కూడా

దగ్గరలేదు. దాన్ని ఎలా అభివృద్ధి చెయ్యాలి. దానికి ఎలా మెరుగులుదిద్దాలి. వ్యవహార స్థాయిలోకి దానిని ఎలా తీసుకురావాలి. దీనిపైన ఎవరూ దృష్టిపెట్టరు. దీనికి సంబంధించి చిన్న ఉదాహరణను చూద్దాం.

భారతదేశంలో ఒకరీసర్చ్ ప్రాజెక్ట్ ఒక పరిశోధనా పథకం కొనసాగుతూ ఉంది. దాన్ని గురించి వందలకోట్లు ఖర్చు చేస్తూ వున్నారు. ఆ పథకం ఏమిటి తెలుసా చంద్రుని నుంచి కొన్ని రాళ్ళముక్కలు వచ్చాయి. వాటి పై రీసెర్చ్ చేస్తూ వున్నారు. వందలకోట్లు దానిపై ఖర్చు చేస్తూ వున్నారు. నేను C.S.I.R లో ఉన్నప్పుడూ రాత్రింబవళ్ళు మొత్తుకునేవాడిని చంద్రుని నుంచి వచ్చిన రాళ్ళు మీకు ఏమి పనిచేస్తాయి. అమెరికా వాళ్ళను చేయనివ్వండి. పరిశోధన ఐరోపా వారిని చేయనివ్వండి. ఎందుకంటే వారికి ఎలాగూ మరో పనిలేదు. కాబట్టి వారు చంద్రుని గురించి లేదా ఇంకేదైనా గ్రహాన్ని గురించి పరిశోధన చేయవచ్చు. వారిని చేయనివ్వండి.

మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు అయినా ఇప్పటికీ ఎన్నో పల్లెలు త్రాగునీటి సౌకర్యం లేకుండా ఉన్నాయి. ఇప్పటికీ ఈ విషయమై మనం పనిచేయవలసి ఉంది. భారతదేశంలో నేడు 40 కోట్ల మంది రెండు పూటలా కడుపునిండా భోజనం చేయలేకపోతున్నారు. మనదేశంలో 40 కోట్లమందికి పైగా దారిద్ర్యరేఖకు క్రిందఉన్నారు. ఇటువంటి పరిస్థితులలో కోట్లాది రూపాయలను మీరు చంద్రుని నుంచి వచ్చిన రాళ్ళను పరిశోధించటానికి ఖర్చుపెడితే దానివల్ల ఒరిగేది ఏమిటి. నిజానికి ఈ ప్రశ్నకు సమాధానం ఆపరిశోధన చేస్తున్న వారికి కూడా తెలియదు. వారు చెప్పేది. ఒక్కటే రాజీవ్‌భాయ్ మా పరిశోధన పత్రాలు కొన్ని పేపర్లో పడ్డాయనుకో మాకు అమెరికా వెళ్ళే అవకాశం రావచ్చు. అంతే అంతకు మించి మరేమీ కాదు. భారతదేశం విషయం ఏమైతే మాకెందుకు మాకు అమెరికా వెళ్ళే అవకాశం రావాలి అంతే దానికోసం చంద్రుని నుంచి వచ్చిన రాళ్ళను పట్టుకుని కూర్చున్నారు. నేను ఆరోజుల్లో C.S.I.R లో గొంతుచించుకుని మొత్తుకునేవాడిని అది దాదాపు 120-130 కోట్ల ప్రాజెక్టు ఇంతటి భారీ మొత్తాన్ని ఇలా వ్యర్థం చేస్తూ వున్నారు. భారతదేశంలోని

ప్రతిగ్రామంలోనూ గోబర్ గ్యాస్ ప్లాంట్ నిర్మించటానికి వెచ్చిస్తే మనపల్లెలలో ఇందన సమస్య శాశ్వతంగా పరిష్కరించబడుతుంది. ఆపనిమాత్రం చెయ్యరు.

నేను ఒకసారి సమావేశంలో ఈ విషయాన్ని ప్రస్తావిస్తే అందరూ నన్ను చూసి నవ్వారు. భారతదేశంలో ఉత్పత్తుల రవాణా వ్యవస్థ ఏస్థితిలో ఉందో మీకు తెలుసా అని నేను వారిని అడిగాను. మన శాస్త్రజ్ఞుల బుర్రలు ఎలా పనిచేస్తాయో చూడండి. మన ఆర్థిక మంత్రుల బుర్రలూ ఇదేవిధంగా పనిచేస్తుంటాయి. ఈ దేశంలో మస్తిష్కాలన్నీ పూర్తిగా భానిసత్వంలో కూరుకుపోయాయి. ఈ బుర్రలు కొత్త విషయాలను ఆలోచించలేవు. ఆ భానిసత్వానికి చెందిన విషయాలనే ఆలోచిస్తూ వుంటాయి. మీకు తెలుసా ఆయిల్ పూల్‌యొక్క డెఫిసిట్ ఉంది. కానీ మస్తిష్కాలు ఎలాపనిచేస్తున్నాయి అంటే మనదేశంలో కార్ల ఉత్పాధనలు పెంచాలని, పెట్రోల్ కొరత ఉంది. డీజిల్ కొరత ఉంది. మనదేశంలో, వినియోగం రోజు రోజుకీ పెరిగి పోతూ వుంది, మరి వీరి బుర్రలు ఎలా పనిచేస్తున్నాయి. C.L.O.B తయారుచేయించాలని D.O ను కూడా పిలిపించాలి. వీటికి లైసెన్స్, ఉచితంగా ఇప్పించాలి. మరో కంపెనీని కూడా పిలిపించాలి. ఎన్నికార్లు మన మార్కెట్‌లో రాగలిగితే అన్నికార్లను రప్పించాలి. వీలైనన్ని ఎక్కువ ద్విచక్రవాహనాలని రప్పించాలి. చతుశ్చక్రవాహనాలని రప్పించాలి. గత 4-5 ఏళ్ళలో మనదేశంలో కార్ల ఉత్పాదన మూడురెట్లు పెరిగింది. ఈ ప్రపంచీకరణ, ఉదారీకరణ భ్రమలోపడి, మరోప్రక్క మన దగ్గర డీజిల్, లేదు. పెట్రోల్ లేదు. అని రోజూ మొత్తుకోవటమే.

కాబట్టి వీరు ఏంచేస్తున్నారు. రవాణా సౌకర్యాలు విలాసవంతంగా ఉండేందుకుగాను వీరు నాలుగు చక్రాల ఉత్పాదన పెంచుతూ పోతున్నారు. నేను ఒకసారి సమావేశంలో మీరు ఇందుకు వ్యతిరేకంగా ఎందుకు చెయ్యరు. అని ప్రశ్నించాను. మీరు పెట్రోలు వినియోగం తగ్గించే ఉపాయం ఎందుకు ఆలోచించరు అని అడిగాను. దీనికి వారు అన్నారు. మీరు ఎందుకు ఇలా విరుద్ధంగా ఆలోచిస్తున్నారు. అని తిరిగి నన్ను ప్రశ్నిస్తున్నారు. నేను వారితో చెప్పాను. ఇదే సక్రమమైన ఆలోచనా పద్ధతి. పెట్రోలు, డీజిలు, వినియోగాన్ని ఎలా తగ్గించాలి, అని మీరు ఆలోచించకపోతే మీరు ఈ దేశాన్ని సర్వనాశనం

చేస్తారు. ఎన్నాళ్ళని విదేశీరుణాలను తీసుకుని మీరు మీ కార్లను నడుపుతుంటారు. ఎన్నాళ్ళని విదేశాలు ఇచ్చిన అప్పులతో మీడీజిల్ కొరతను తీర్చుకుంటారు. మరి దీనికి ఏమిటి పరిష్కారం అని వారు అడిగితే నేను చెప్పాను.

మీరు ఒక సర్వే చేయించండి. భారతదేశంలో ట్రాన్స్ పోర్టేషన్ ఆఫ్ గూడ్స్ యొక్క పరిస్థితి ఏమిటి, ఉత్పత్తుల రవాణా వ్యవస్థ ఏ స్థాయిలో ఉంది, బెంగూళూరులో ఒక రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఉంది, దానికి చెందిన శాస్త్రజ్ఞులు ఒకరు ఆ సమావేశంలో కూర్చుని ఉన్నారు. ఆయనకు ఈ విషయం నచ్చింది. ఆయన అన్నారు. రాజీవ్‌భాయ్ నేను ఈవిషయంలో పనిచేస్తాను అని. అలాగే తప్పక చెయ్యండి. అని అన్నాను. ఆయన ఒకటి ఒకటిన్నర సంవత్సరం పాటు ఎంతో కష్టపడి పనిచేశారు. ఎంతగానో సర్వే చేశారు. సర్వే రిపోర్టు వచ్చింది. ఏమిటి నివేధిక, అది ఏమిటంటే **భారతదేశంలో నేడుకూడా ఉత్పత్తుల రవాణా విభాగంలో 60శాతం పాత్ర ఎడ్లబండిదే, మనదేశంలో ఇప్పటికీ 60శాతం రవాణావ్యవస్థ ఎండ్లబండి మీదనే జరుగుతుంది.** తక్కిన 40 శాతం రవాణా మాత్రమే నాలుగు చక్రాల వాహనాల ద్వారాగాని, రైళ్ళ ద్వారాగానీ లేదా విమానాల ద్వారా గానీ జరుగుతూ వుంది. అప్పుడు నేను ఈ రంగంలో పరిశ్రమించిన కచాల్‌కర్‌గారు చాలాగొప్ప వ్యక్తి నేను ఆయనతో అన్నాను. ఆయన ఆర్థిక శాస్త్రం కూడా చదివిన వారు నేనూ ఆయనను ప్రశ్నించాను. ఒకవేళ ప్రస్తుతం ఎడ్లబండి ద్వారా జరుగుతున్న రవాణానంత ట్రక్కుల ద్వారా గానీ, రైళ్ళ ద్వారా గానీ విమానాల ద్వారా గానీ, చేసినట్లయితే ఎంత ఖర్చుఅవుతుంది. ఈ ప్రశ్నకు ఆయన సరళముగా ఒకే వాక్యంతో సమాధానం చెప్పారు. రాజీవ్ బాయ్ అప్పుడు ఈ దేశంలో ఆయిల్ పూల్ యొక్కడెఫిసిటి 70 వేలకోట్లకు చేరుకుంటుంది. అది ప్రస్తుతం 20 వేలకోట్లు మాత్రమే ఉంది. అప్పుడు అది 70 వేల కోట్లకు చేరుకుంటుంది. అదే గనుక జరిగితే మీ మొత్తం ఎకానమీ కొలాబ్స్ అయిపోతుంది. ఆర్థికవ్యవస్థ సమస్తం పతనం అయిపోతుంది.

ఆ రిపోర్టు వచ్చిన తరువాత నేను C.S.I.R లో సమావేశంలో చెప్పాను. మరి మీకు ఎటువంటి పరిస్థితులలో ఈ 60 శాతం ఉన్న రవాణా పద్ధతులను

80శాతంగా చేసేది ఎలా అని ఎందుకు ఆలోచించరు. ఇదెలా సాధ్యం అని వారు అడిగితే నేను చెప్పాను. అందుకు పరిష్కారం అత్యంత సులభం ఎడ్లబండి చక్రానికి బేరింగ్‌ను ఉపయోగించడమే దానికి వారు ఆలోచించినది. ఎడ్లబండి చక్రానికి భేరింగ్ వేయడం సులభమే గానీ దానితో వారు అమెరికాకు వెళ్ళే అవకాశం మాత్రం దొరకదు. ఈ విషయాన్ని నాతో ఒక పేరు మోసిన శాస్త్రజ్ఞుడు చెప్పాడు. నువ్వు చెప్పిన మాట వాస్తవమే ఎడ్లబండి చక్రానికి బేరింగ్ వేసినట్లయితే ఆ ఎడ్లపై పడే భారం త్రగ్గుతుంది. దానితో అది మునుపటి కన్నా ఒకటి ఒకటిన్నర రెట్లు అధికంగా ఉత్పత్తులను రవాణా చేయగలుతుంది. నువ్వు చెప్పుతున్న విషయం వాస్తవమే అయితే దానికి భేరింగ్ వేయటం వల్ల నాకు లభించేది ఏమిటి నేను అమెరికా వెళ్ళలేను. నేను అమెరికా వెళ్ళాలంటే ఏమీ చెయ్యాలి. పెట్రోల్ మీద రీసెర్చ్ చెయ్యాలి. డీజిల్ మీద రీసెర్చ్ చెయ్యాలి. ఇటువంటి పనులు చేస్తే నేను అమెరికా వెళ్ళే అవకాశం లభిస్తుంది. ఎడ్లబండి చక్రానికి బేరింగ్ వెయ్యాలంటే నేను పల్లెటూరుకు పోవాలి. ఈ దేశంలో బుద్ధి ఇలా పనిచేస్తుంది.

వాస్తవంగా మనకు అవసరమైన టెక్నాలజీ ఎడ్లబండి చక్రంలో ఉంది. ఎడ్లబండి చక్రాన్ని మనం మెరుగుపరిచినట్లయితే భారతదేశం యొక్క ఆయిల్ పూల్ ఎకౌంట్‌లోని నష్టాన్ని మనం పూర్తిగా అంతం చేయగలం. అలా కాకుండా కార్ల సంఖ్యను పెంచడం ద్వారా, మోటారుసైకిళ్ళు, స్కూటర్ల సంఖ్య పెంచటం ద్వారా, మీరు మన దేశం పై పడుతున్న భారాన్ని మరింత పెంచుతున్నారే తప్ప తగ్గించడం లేదు. ఎందుకంటే మీకు తెలుసా భారతదేశంలో పెట్రోలు ఉత్పత్తి అంతగాలేదు. మనకు అవసరమైన దానిలో కేవలం 40 నుంచి 50 శాతం వరకు మాత్రమే మనం పెట్రోలును ఉత్పత్తి చేయగలుగుతున్నాం తక్కిన పెట్రోలు అంతా మనం బయటనుంచి దిగుమతి చేసుకోవలసి ఉంటుంది. బహుశా మీకు తెలిసే ఉండవచ్చు. మన దిగుమతికి సంబంధించిన బిల్లులో అత్యధిక భాగం పెట్రోలుదే. ప్రతి ఏటా వేలకోట్లు మనం పెట్రోలు కోసం వెచ్చించవలసి వుంటుంది. అయితే దీన్ని ఆపగలం ఆపడానికి మార్గాలు కూడా ఉన్నాయి. మార్గాలు లేవని కాదు. కానీ ఎవరికీ ఆసక్తేలేదు. ఆసక్తి ఎందుకులేదు అంటే. వారికి అమెరికా వెళ్ళే

అవకాశం దొరకదు. కనుక భారతదేశంలో గ్రామాలకు వెళ్ళవలసి వుంటుంది. గ్రామాలంటే అందరికీ ఏహ్యాభావం కలుగుతుంది. గ్రామం అన్న పేరు వినగానే వారికెందుకో ఒకవిధమైన వణుకుపుట్టుకొస్తుంది. ఇకవారు పల్లెలకు వెళ్ళటానికి ఏమి ఇష్టపడతారు. ఎక్కడ సాంకేతికత ఉన్నదో ఎక్కడ సాంకేతికతను పెంపొందించవలసిన అవసరం ఉందో దానిపైన ఎవరూ దృష్టి పెట్టరు.

మీరు ఒక నిజాన్ని తెలుసుకుంటే ఆశ్చర్యపోతారు. C.S.I.R కు చెంది 44 ప్రయోగశాలలు ఉన్నాయి మనదేశంలో. 60వేలమంది శాస్త్రజ్ఞులు అందులో పనిచేస్తూ ఉంటారు. వారిలో ఒక్క శాస్త్రజ్ఞుడు కూడా ఈ ఎడ్లబండికి బేరింగ్ అమర్చడం అనే విషయమై పనిచేయటంలేదు. ప్రతి ఒక్కరూ వేలలో జీతాలు పొందుతున్నారు. చంద్రుని నుంచి వచ్చిన రాళ్ళపై అయితే ప్రయోగాలు చేస్తున్నారు గానీ. మన దేశంలో 60 శాతం రవాణా సంస్థను మోసే ఎడ్లబండి గురించి ఆలోచించరు. కానీ ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానంపై మనం పనిచెయ్యాలో ఎటువంటి సాంకేతికతపై పని చెయ్యకూడదో కూడా మనకు తెలియడం లేదు. ఈ సాంకేతిక పరిజ్ఞానంకు సంబంధించి ఎన్నోసార్లు ఎంత దారుణమైన భ్రమల్లో జనాన్ని ఉంచడం జరుగుతుంది.

ప్రశ్న: భారతదేశంలో విద్యార్జన చేసిన ఎందరో శాస్త్రజ్ఞులు అమెరికాకు వెళ్ళి ఆ దేశానికి సేవలందిస్తూ అక్కడే స్థిర నివాసం ఏర్పరచుకోవటం ఎంత వరకు సబబు ఒకవేళ వాళ్ళు అక్కడికి వెళ్లటానికి డబ్బే కారణం అయితే మనదేశంలో కూడా డబ్బుకు కొదవేమీ లేదు కదా. ఒక వినాయక చవితి వచ్చిందంటే కోట్లలో ఖర్చుపెడుతారు మనవాళ్ళు. అలాంటప్పుడు ఎందుకిలా జరుగుతుంది.

జవాబు: మీ అభిప్రాయంతో నేనూ ఏకీభవిస్తాను. మన దగ్గర విద్యనార్జించిన వారు ఉన్నత విద్యల కోసం అక్కడకు వెళ్ళవచ్చు. కానీ వారు తిరిగి మనదేశానికీ వచ్చి సేవలు అందించే విధంగా ఒక చట్టాన్ని రూపొందించాలి. మన వద్ద తగినంత ధనం వుంది. అనే మీ వాదన కూడా కొంత వరకు వాస్తవమే అయితే ఇక్కడ ముందుగానే చెప్పినట్లుగా వారు పాశ్చాత్య దేశాలకు వెళ్లాలనుకోవటానికి

కారణం మానసిక భానిసత్వం, ఏమిటి ఆ మానసిక బానిసత్వం మనం అమెరికాకు వెళితేనే మనం ఏదైనా సాధించగలం అనే అభిప్రాయం అందుకు ఉదాహరణగా మీకందరికీ తెలిసిన ఒక వ్యక్తిపేరు చెబుతాను.

నాకెంతో భాదగా ఉంటుంది. అలా చెప్పవలసి వచ్చినప్పుడు, హరగో విండ్ ఖురానా భారతదేశంలో ఏమి లోటు వచ్చింది. ఆయనకు ఆయన చేస్తున్న పరిశోధనకు భారతదేశంలో ఎటువంటిలోటూ రాలేదు. పైగా ఆయన పరిశోధన దాదావుగా పూర్తయ్యింది కూడా. కానీ ఆయనలో ఈ మానసిక బానిసత్వం ఎంత బలంగా ఉందంటే ఆయన ఆ రీసెర్చ్ పేపర్లను ఆపరిశోధనా ఫలితాలను అక్కడకు వెళ్ళే సమర్పించారు. ఇక్కడ ఉండి సమర్పించలేదు. ఇటువంటి అమెరికన్ శాస్త్రజ్ఞులు ప్రపంచమంతటా పేరు గఢిస్తారు. అదే సి.వి రామన్ గారిని చూడండి. అమెరికా ఎన్నోసార్లు ఆయనను తమదేశానికి రప్పించుకోవటానికి ప్రయత్నం చేసింది. కానీ సి.వి. రామన్‌గారు ధృడంగా ఒకే మాట చెప్పారు. పరిశోధనకై నాకు ఇక్కడున్న సౌకర్యాలు ఏవిధంగా ఉన్నప్పటికీ నేను పరిశోధన ఇక్కడే చేస్తాను. మీ దగ్గరికి మాత్రం రాను అని తెగేసి చెప్పారు.

ఇలాగే ఎంతోమంది చేశారు. కానీ ఈ మానసిక భానిసత్వం ఎంతో ప్రమాదకరమైనది డబ్బు ఈ విషయంలో ముఖ్యంకాదు. ఈ మానసిక భానిసత్వం నుంచి జనులను బయటకు తీసుకురావాలి. అది సాధ్యపడాలంటే ఒక మహోద్యమం మన దేశంలో జరగాలి. మనం ఇప్పుడు ప్రారంభించిన ఈ స్వదేశీ ఉద్యమం ఉగ్రరూపం ధరిస్తే బహుశా మనదేశ ప్రజలందరూ మానసిక భానిసత్వం నుండి బయట పడగలరని ఆలోచిస్తున్నాను. ఒక వేళ అదే గనుగ జరిగితే భారతీయులందరూ ఎటువంటి బానిసత్వానికి లోను కాని పరిస్థితిలో ఉంటే అది మనం సాధించే మహోత్కృష్టమైన పని అవుతుంది.

గ్లోబలైజేషన్ - లిబరలైజేషన్
ప్రపంచీకరణ - ఉధారీకరణ

గ్లోబలైజేషన్ గురించి గత కొన్ని సంవత్సరాలుగా విజ్ఞాన శాస్త్రానికి చెందిన విధ్యార్ధిగా నేను అర్ధం చేసుకోవటానికి ప్రయత్నిస్తున్నాను. నేను ఆర్ధిక శాస్త్రం విద్యార్ధిని కాదు. నేను ఎప్పుడూ ఎకనామిక్స్ చదువలేదు. మేనేజ్‌మెంట్‌ను గురించి నాకు గొప్పగా తెలియదు. ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయస్థాయిలో జరిగే ఎగ్రిమెంట్స్, ట్రేడ్‌ల విషయంలో మరీలోతుగా నేను అధ్యయనం చేయలేదు. ఆయితే ప్రపంచ వ్యాప్తంగా ఏమి జరుగుతుందో ఒక చిత్త శుద్ధితో కూడిన విద్దార్ధిగా తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూ ఉన్నాను. గత కొన్ని సంవత్సరాలుగా ఈ గ్లోబలైజేషన్, లిబరలైజేషన్, ప్రైవేటేజైషన్ వగైరా వగైరా మాటలు వినబడుతున్నాయి. కేవలం మన దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో, దక్షిణ అమెరికా దేశాలలో కూడా ఈ మాటలు వినబడుతున్నాయి. ఐరోపా ఖండంలోని దేశాలలో కూడా కొన్ని దేశాలలో ఈ మాటలు వినిపిస్తూవుంటాయి. ముఖ్యంగా పోర్చుగల్ వంటి బీద దేశాలలో దక్షిణ ప్రాచ్య దేశాలలో కూడా ఇవే అంశాలను గురించి చర్చిస్తూ వుంటారు.

ఈ విషయానికి గొప్ప ఉదాహరణగా సోవియట్ రష్యాని గురించి చెప్పుకోవచ్చు. అక్కడ కూడా గ్లోబలైజేషన్ జరిగింది. 1986లో అక్కడ జరిగిన గ్లోబలైజేషన్‌కు వారు ఉపయోగించిన పేరు గ్లాస్‌నోస్ట్ మరియు పెరిస్త్రోయికా. గ్లాస్‌నోస్ట్ అంటే గ్లోబలైజేషన్, పెరస్త్రోయికా అంటే లిబరలైజేషన్. ఇలా వారి దగ్గరా జరిగింది. మన దగ్గరా జరుగుతూవుంది. మరి ప్రపంచంలోని ఇతర దేశాలలో ఏం జరిగింది. మన దగ్గర ఏమి జరుగుతోంది అన్న అంశాలపై మీతో కలసి భావాలను పంచుకునే ప్రయత్నం చేస్తాను. లాటిన్ అమెరికాకు చెందిన దేశాలలో మన కంటే 20 సం.రాల ముందే గ్లోబలైజేషన్ జరిగింది. 1970 ప్రాంతంలో అక్కడ ప్రారంభమైంది. 1980 ప్రాంతాలలో అది చాలా ఉధృత రూపం దాల్చింది. ఈ గ్లోబలైజేషన్ యొక్క ప్యాకేజి ఏదైతే ఉన్నదో ఇది ఒక

ప్రిస్క్రిప్షన్. దీనిని అక్కడి ప్రభుత్వాలు తమ ఇన్స్టిట్యూషన్‌తో తయారు చేసి వుంటే పరిస్థితి మరో విధంగా ఉండేది. నిజానికి ఈ మొత్తం ప్యాకేజి అంతా డిక్టేటెడ్.

ఈ గ్లోబలైజేషన్ మరియు లిబరలైజేషన్ల విషయంలో వరల్డ్ బ్యాంక్ మరియు ఐ.యం.యఫ్.కు చెందిన కొందరు వ్యక్తులు వుంటారు. అక్కడ ఒక రకమైన లాబీ వుంది. అక్కడ ఆర్థిక తత్వవేత్తలకు చెందిన ఒక స్కూలు భావజాలం వుంది. అక్కడ నుండి వ్యక్తమైనవి ఇవి. అక్కడ కొన్ని ప్రత్యేకమైన అభిప్రాయాలు వుంటాయి. ఏవిధంగా ఉంటే మీరింకా గ్లోబలైజేషన్ కానట్లు. ఒక్కోసారి నాలో నాకే నవ్వు వస్తుంటుంది. మనం బహుశా 1991కి ముందు గ్లోబలైజేషన్ కాదు. 1991కి తరువాత గ్లోబల్ అయ్యాము. గ్లోబల్ ఎలా అయ్యాము మనము. మన కరెన్సీని డీవాల్యూయేషన్ చేశాము.

మన్మోహన్‌సింగ్ గారు వచ్చారు. ఆయన అన్నారు గ్లోబలైజేషన్ కోసం భారతదేశము యొక్క కరెన్సీని డీవాల్యూయేషన్ చెయ్యటం ఎంతో అవసరం. ఒక రోజు ఇలా చెప్పారు తరువాత రోజు పత్రికల్లో ఇలా చెయ్యబోవటం లేదు అని చెప్పారు. మూడవ రోజే చేశేశారు. మన్మోహన్ సింగ్ స్థాయిలో ఒక వ్యక్తి విషయంలో ఇది చాలా విచిత్రంగా అనిపిస్తూ వుంటుంది. జూలై 2వ తేదీన నేను చేస్తాను. కొద్దిగా 12-13 శాతం వరకు అంతకు మించి చెయ్యను. 3వ తేదీ పత్రికలో చూస్తే 12-13 శాతానికి మించి వుండదు అన్న వార్త వస్తుంది. 4వ తేది చూసేసరికి 23 శాతం వరకూ అయిపోయి ఉంటుంది. ఇది డైరెక్ట్‌గా జరిగినది, ఇన్‌డైరక్టుగా జరిగినది కూడా కలిపి చూస్తే అది 30-35 శాతానికి మించి జరిగింది. 1991 సమయంలోనే కాబట్టీ మనం మొదట డీవాల్యూయేషన్ చేయకమునుపు గ్లోబల్ కాదు, డీవాల్యూయేషన్ చేశాక గ్లోబల్ అయ్యాము.

ఆ తరువాత వారు మరో ప్రిస్క్రిప్షన్ సూచించారు. మీరు మరింత గ్లోబల్ కానున్నారు. ఎప్పుడూ ముందుగా మీరు మీరు మీ ఇంపోర్టెడ్ డ్యూటీలను తీసివేయాలి. అలా అవీ ఎత్తివేశారు. ఇక మరింత గ్లోబల్ అయినట్లుగా సూచించారు. ఇక వారు సూచించిన మూడవ అంశం ఏమిటంటే మీయొక్క

సోషల్ ఎక్స్పెండిచర్‌ను క్రమక్రమంగా తగ్గిస్తూపోండి. ప్రభుత్వము సామాజిక వ్యయాన్ని గురించి ఖర్చు చేయవలసిన అవసరం వుండదు. ఎడ్యుకేషన్‌పై మీ ఖర్చును తగ్గించండి. హెల్త్‌పై మీ ఖర్చును తగ్గించండి. హైజిన్ గురించి మేము ఎక్కుగా ఖర్చు చేయవలసిన అవసరం లేదు. శానిటేషన్ పై మీ ఖర్చును తగ్గించండి. ఇటువంటివి అన్నీ తగ్గుతూ ఉండటంలో మనం మరింత గ్లోబల్ అయినట్లుగా విశ్వశించారు.

తరువాత ఒకరోజు ఏమి జరిగింది అంటే మన్మోహన్ గారి లెక్చర్ విన్నాను. ఆయన అన్నారు మనం మరింత గ్లోబలైజ్ కావటానికిగాను ఫారిన్ ఫైనాన్స్, ఇన్సిట్యూషన్‌ను భారతదేశంలోకి నిరాటంకంగా స్వాగతించవలసి వుంటుంది. అవి రానంతవరకూ మనదేశంలో గ్లోబలైజేషన్ పూర్తి అయినట్లు కాదు అని అన్నారు. అది కూడా మనం చేశాం. దానితో విదేశీ పెట్టుబడిదారులకు భారతదేశం తలుపులు తెరుచుకుంది. షేర్ మార్కెట్‌కు ద్వారం తెరుచుకుంది. ఇలా మనం మరింత గ్లోబల్ అయినట్లుగా భావిస్తూ వచ్చాం. ఇలా జరిగీ జరిగీ ఈ రోజు 1997లో ఈ స్థితిలో ఉన్నాం.

ఇంతకీ ఆబ్జెక్టీవ్‌గా జరిగినది ఏమిటో అదీ పరిశీలించి చూద్దాం గత 5-6 సంవత్సరాలలో మన దేశంలో ఎటువంటి మార్పులు సంభవించాయి అనే విషయాన్ని మన ప్రభుత్వం ఏమి చెబుతుందో దానిని మీతో షేర్ చేసుకుంటాను. నేను పార్లమెంటులో కొన్ని ప్రశ్నలు వేయించాను. ఈ గ్లోబలైజేషన్‌కు సంబంధించి లోక్‌సభలో గ్లోబలైజేషన్‌ను సమర్థిస్తూ హేతువులు వున్నాయి. ఉదాహరణకి మొదటి హేతువు ఏమిటంటే మనకు పెట్టుబడులు అవసరం భారతదేశంలో పెట్టుబడులు చాలా తక్కువగా ఉన్నాయి. కనుక విదేశీ పెట్టుబడులు రానంతవరకు, ఫారిన్ క్యాపిటల్ రానంతవరకు యఫ్.డి.ఐ. రానంతవరకు ఈ దేశానికి మేలు జరిగే అవకాశమే లేదు. ఇది పెట్టుబడులకు సంబంధించి, ఇక వారు చెప్పే రెండవ హేతువు ఏమిటంటే మనదేశంలో టెక్నాలజీ బాగా వెనుకబడి వుంది. కాబట్టి టెక్నాలజీ మనకు రావాలంటే యఫ్.డి.ఐ.కి మీరు తలుపులు తెరవాలి ఫారిన్ ఇన్‌వెస్ట్‌మెంట్ వచ్చినపుడే మనదేశం టెక్నాలజీలో అభివృద్ధి చెందుతుంది.

ఇక వారు చెప్పే 3వ విషయం మనదేశంలో ఎగుమతులు బాగా తక్కువగా వున్నాయి. మల్టీనేషనల్స్ రానంతవరకు మన ఎగుమతులు పెరిగే అవకాశమే లేదు. కాబట్టి వారిక్కడ విచ్చలవిడిగా ఆడుకునే విధంగా మీరు వారికి అనుమతిని ఇవ్వాలి. మీరు వారిపై ఎటువంటి నిర్బంధమూ ఉండకూడదు. నాల్గవ కారణం దేశంలో ఉద్యోగ అవకాశాలు తక్కువగా వున్నాయి. కాబట్టి విదేశీ కంపెనీలు వస్తే మన దగ్గర ఎంప్లాయిమెంట్ పెరుగుతుంది. ఇంకా ఇటువంటివే మరో రెండు, మూడు హేతువులు వున్నాయి. మన ఎకానమీ సస్‌టేనబుల్‌గా తయారవుతుంది. ఇలాంటివి ఇవే హేతువులను ఈ 5-6 ఏళ్ళుగా నేను ఆబ్జెక్టివ్‌గా ఫాలో చేస్తూవున్నాను.

ఉదాహరణకు నేను లోక్‌సభలో ఒక యం.పి.ద్వారా ఒక ప్రశ్నను అడిగించాను. మీరు ప్రభుత్వాన్ని అడగండి. 1991 తరువాత గ్లోబలైజేషన్ తరువాత జూన్ 1997 వరకు భారతదేశానికి ఎంత ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్‌కి సంబంధించి సైన్ చేసిన, యం.ఓ.యు.స్, ప్రపోజల్స్ ఏవైతే సైన్ చేశామో, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ ద్వారా ఏ ప్రపోజల్స్ సైన్ అయ్యాయో మెమోరాండం అఫ్ అండర్‌స్టాండింగ్ ఏవైతే జరిగాయో అవి దాదాపు 94 వేల కోట్ల విలువ కలిగినవి. ఇలా సమాధానం వచ్చింది. నేను అన్నాను ఇది పూర్తిగా తప్పు త్రోవ పట్టించేది. మీరు ఎవర్ని వెర్రి వాళ్ళను చేయాలని చూస్తున్నారు. 94 వేల కోట్లు సైన్ అయ్యాయి అని నమ్మించి మీరు యం.పి.లను మూర్ఖులను చేయవచ్చు.

నేను తిరిగి రెండవ ప్రశ్న వేయించాను. ఆ యం.పి.తో చెప్పాను ఇవి వాస్తవాలు కాదు వారు అబద్దాలు చెబుతున్నారు. అసలు నిజానికి యాక్చువల్ ఇన్‌ఫ్లో ఎంత అని అడగండి 94 వేల కోట్లకు సంబందించి యం.ఓ.యు.లు సైన్ చేశామని చెబుతున్నారు. ఇంతకీ వాస్తవముగా ఎంత వచ్చింది. ఇలా ప్రశ్నను మరింత సూటిగా అడిగేసరికి వారు బయపడిపోయారు. సమాధానం ఇవ్వట్లేదు. వాయిదా వేస్తూ వచ్చారు. వాయిదా వేస్తూ పోతూ వుంటే మీరు ఇలా సమాధానం చెప్పరు అని నాకు అనిపించింది. దానితో ఎన్నో పార్టీలకు చెందిన యం.పి.లను

ఇదే ప్రశ్నను అడగలసినదిగా కోరాను. మొత్తానికి అతి కష్టం మీద మన ఆర్థిక మంత్రి పార్లమెంటులో జవాబు ఇప్పించారు. వారిచ్చిన జవాబు ఏమిటంటే యాక్చువల్ ఇన్‌ఫ్లో దాదాపు 19 వేల 7 వందల కోట్లు మాత్రమే.

అంటే 94 వేల కోట్లకు సంబంధించిన యం.ఓ.స్ సైన్ అయ్యాయి. ప్రపోజల్స్ సంతకం చేయబడ్డాయి కానీ వచ్చిన పెట్టుబడి ఎంత అతికష్టంమీద 20 వేల కోట్లు పెట్టుబడి వచ్చింది. అదీ డాలర్లు కాదు నేను రూపాయల్లో చెబుతున్నాను. ఇదీ నా సమాధానం కాదు పార్లమెంటులో ఫైనాన్స్ మినిష్టర్ ఇచ్చిన సమాధానం ఈ పెట్టుబడి రావడానికి పట్టిన సమయం ఎంత 1991 నుండి 1997 వరకు అంటే 6 ఏళ్ళలో ఇంత హడావుడి చేసిన తరువాత 20 వేల కోట్ల రూపాయలు మాత్రం వచ్చింది. ఇంతకీ ఈ 20 వేల కోట్లు వచ్చింది కదా, ఇది ఏమిటి యాక్చువల్‌గా ఇది ఫైనాన్షియల్ క్యాపిటల్. ఈ ఫైనాన్షియల్ క్యాపిటల్ ఎప్పుడూ ఏ దేశంలోనూ ప్రొడక్టివిటీని పెంచదు. ఈ క్యాపిటల్‌తో ఎప్పుడూ ఏ దేశంలోనూ కర్మాగారాలు నిర్మించబడవు. ఫైనాన్షియల్ క్యాపిటల్‌తో ఎప్పుడూ ఏదేశంలోనూ ఉత్పాదకత పెరుగదు. ఫైనాన్షియల్ క్యాపిటల్‌తో ఎప్పుడూ ఎంప్లాయిమెంట్ జనరేట్ కాదు. దీనితో ఎప్పుడూ ఎకానమీపై ఏ ప్రభావమూ పడదు. ఫైనాన్షియల్ క్యాపిటల్ వచ్చేది. షేర్ మార్కెట్‌లో షేర్‌ల విలువ పెంచుకోవటానికే కాబట్టి ఈ 6 ఏళ్ళలో ఏ 20 వేల కోట్లు వచ్చిందో అందులో అత్యధిక భాగం ఫైనాన్షియల్ లేదా ఫినాన్షియల్ క్యాపిటల్ మాత్రమే.

ఈ ఫినాన్షియల్ క్యాపిటల్ ఈ రోజు మీ మార్కెట్‌లో ఉండవచ్చు రేపు సింగపూర్‌కి వెళ్ళవచ్చును, ఎల్లుండి న్యూయార్క్‌కి వెళ్ళవచ్చు అంటే వారికి ఎక్కడ బుద్ధిపుడితే అక్కడకి పోతుంది. అది మీ దేశంలోనే వుంటుంది అన్న గ్యారెంటీ లేదు. మరో వైపు నేను చూసినది ఏమిటంటే ఈ దేశంలో 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడి, ఇంత హడావిడి చేసిన తరువాత ఇన్నిక్లీషెస్ ఉపయోగించిన తరువాత 1991 నుంచి 1997 మధ్యకాలంలో వచ్చినది. ఇంతకీ మన దేశంలో మూలధనం పరిస్థితి ఏమిటి. ఇక్కడ నామాటలు చెప్పడం లేదు. భారతదేశపు మాజీ ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ చెప్పిన మాటలను నేను ఇక్కడ

ఉదహరిస్తూన్నాను. ఆయన ఒకసారి పార్లమెంటులో చెప్పారు. భారతదేశంలో డొమెస్టిక్ సేవింగ్స్ యొక్క రేటులో డి.పి.లో 24 శాతం వుంది. అంటే ఒక సంవత్సరానికి సంబందించి మనలో డి.పి. దాదాపు 8 లక్షల కోట్ల విలువైనది. అందులో 24 శాతం మన డొమెస్టిక్ సేవింగ్స్ ప్రతి సంవత్సరం ఎంత అవుతుంది. దాదాపు రెండు లక్షల కోట్లు అవుతుంది. కాబట్టి రెండు లక్షల కోట్లు మన డొమెస్టిక్ సేవింగ్స్ సంవత్సరానికి. ఇవి నా మాటలు కాదు మన్మోహన్ సింగ్ మాటలు. ఏ దేశంలో అయితే సంవత్సరానికి రెండు లక్షల కోట్లు ఆదా చేయబడుతున్నాయో అటువంటి దేశం విదేశీ పెట్టుబడుల కోసం ఆరాటపడటం ఎందుకో అర్ధంకాదు.

ఆ రెండు లక్షల కోట్లలో వచ్చిన 20 వేల కోట్లు ఎంత శాతం, ఎంత పర్సెంట్ అవుతుంది. అంటే మనం ప్రతి సంవత్సరము ఈ దేశంలో 2 లక్షల కోట్ల రూపాయలు జనరేట్ చేస్తున్నాం. డొమెస్టిక్ సేవింగ్స్ రూపంలో మరోవైపు అరు ఏళ్ళలో మనకు వచ్చిన పెట్టుబడి 20 వేల కోట్ల రూపాయలు. మనం డంఖా వాయించుకుని చెప్పుకుంటున్నాం. మన దేశంలో గ్లోబలైజేషన్ జరిగింది అంటూ ఎవర్ని పిచ్చి వాళ్ళను చేస్తున్నారు. దీనితోపాటు మరోవైపు పరిశీలించి చూస్తే, ఇప్పుడు మీకు 20 వేల కోట్లు వచ్చింది కదా. మన దేశం నుంచి వెళ్ళినది ఎంత. ఎందుకంటే విదేశీ పెట్టుబడులు మనదేశానికి వచ్చేది మనకి లాభం చేకూర్చటానికి కాదు. వారు లాభం పొందటానికి మీ ప్రయోజనం కోసం మీ దేశంలో పెట్టుబడులను పెట్టే అంత పిచ్చి దేశం ప్రపంచంలో ఏదేశమూ లేదు.

ఒక వైపు వాస్తవం ఏమిటంటే 1980 నుంచి యురోపియన్ మార్కెట్‌లో దారుణమైన రిసేషన్ ఉంది. అమెరికన్ మార్కెట్‌లో కూడా దారుణమైన రిసేషన్ ఉంది. నాకు ఉన్న అర్ధశాస్త్ర పరిజ్ఞానాన్ని బట్టి ఎక్కడ ఎక్కడ రిసేషన్ కొనసాగుతూవుందో వారికి మొట్టమొదటగా రిసేషన్‌ను దూరం చేసుకోవటానికి గాను పెట్టుబడులు అవసరం వుంటుంది. మరి ఐరోపా మార్కెట్‌లో 1980 నుంచి రిసేషన్ కొనసాగుతూ వుంటే, అమెరికా మార్కెట్‌లో 1980 నుంచీ రిసేషన్ కొనసాగుతూ వుంటే నిజానికి వారికి పెట్టుబడుల అవసరం వుంది. వారికే

పెట్టుబడులు అవసరమైన స్థితిలో ఇక మీ దగ్గర ఇన్వెస్ట్ చేయడానికి వారి దగ్గర ఏం మిగిలి వుంది. ఇది ప్రధానంగా ఆలోచించవలసిన విషయం వాళ్ళ మార్కెట్‌లో ఎటువంటి రిసేషన్ లేకుండా మాంధ్యానికి సంబందించిన పరిస్థితులు ఏమి లేకుండా ఉండి ఉంటే అటువంటి పరిస్థితులలో వారు పెట్టుబడి గురించి మాట్లాడితే అర్థం చేసుకోవచ్చు. వారి దగ్గర పెట్టుబడులే లేవు వారికి నష్టం వాటిల్లినా మీకు మేలు కలగాలని భావించే సాధు మహాత్ములు కాదు. ఐరోపాకు చెందిన వారు అమెరికాకు చెందిన వారు. వారు గతంలోనూ అటువంటి మహాత్ములు కారు. భవిష్యత్తులోనూ అటువంటి మహాత్ములు కారు.

వారికి అంత పెట్టుబడులు పెట్టె అవకాశం లేనందున కేవలం 20 శాతం మాత్రమే వచ్చింది. 6 ఏళ్ళలో 20 వేల కోట్లు మాత్రమే వచ్చింది. అంటే సంవత్సరానికి కేవలం 3 నుంచి 31/2 వేల కోట్లు మాత్రమే వచ్చింది. 2 లక్షల కోట్ల జాతీయ వార్షిక బడ్జెట్ ఉన్న దేశంలో ఈ 31/2 వేల కోట్లు ఏ మూలకి వస్తాయి. కనుక వాస్తవం ఏమిటంటే గ్లోబలైజేషన్ పేరుతో మనదేశానికి ఏవిధమైన పెట్టుబడీ రాలేదు. సరే వచ్చినది అనుకున్నా పోతున్నది ఎంత? ఈ ప్రశ్ననూ నేను లోక్‌సభలో అడిగించాను. 91 నుంచి 97 వరకూ 20 వేల కోట్ల యఫ్.డి.ఐ. వచ్చింది కదా. అదే సమయంలో 91 నుంచి 97 మధ్యలో భారతదేశం నుంచి బయటకు వెళ్ళినది కూడా ఉంది కదా మరి అది ఎంత? దీనికి ఆర్ధిక శాఖా మంత్రి ఇచ్చిన సమాధానం ఏమిటంటే 91 నుంచి 97 వరకు మధ్యలో మనదేశం నుంచి బయటకు వెళ్ళిన మొత్తం 34 వేల కోట్లు అంటే 20 వేల కోట్లు వచ్చింది. 34 వేల కోట్లు వెళ్ళింది. ఇప్పుడు ఇంతకీ ఎవరు ఎవరికి పెట్టుబడులు ఇస్తున్నట్లు? వారు మనకు పెట్టుబడులు ఇస్తున్నారా? మనం వారికి పెట్టుబడిని ఇస్తున్నామా? పైగా ఎల్లప్పుడూ ప్రపంచంలో ఫస్ట్ వరల్డ్ కంట్రీస్ ఏవి అయితే ఉన్నాయో డెవలప్డ్ కంట్రీస్‌గా తమను తాము పిలచుకునేవి ఏవి అయితే వున్నాయో నిజానికి నా ఉద్దేశ్యంలో అవి డెవలప్డ్ అని నేను అంగీకరించను. ఐతే అలా పిలువబడినవి ఏవైతే ఉన్నాయో అవి ఎప్పుడూ బీద దేశాల నుంచి పెట్టుబడులను తీసుకుపోతూ వుంటాయి.

ఇది ఎలా కొనసాగుతుంది అంకటాడ్ యొక్క గణాంకాలు ఉన్నాయి నాదగ్గర. "యునైటెడ్ నేషన్స్ కమీషన్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలెప్‌మెంట్" వారి రిపోర్టులు కొన్ని ఉన్నాయి. 1995-1996కు చెందిన అంకటాడ్ రిపోర్ట్ ప్రకారం ప్రపంచంలో ధనిక దేశాల నుంచి బీదదేశాలకు ఎంత మూల ధనం వెళ్ళింది, బీదదేశాల నుంచి ధనిక దేశాలకు ఎంత ధనం వచ్చింది అన్న వివరాలు ఇలా ఉన్నాయి. సరే పేద దేశాల నుండి ఐరోపా దేశాలకు అమెరికాకు ఎంత ధనం వెళ్ళింది అనేది తరువాత చూద్దాం. ముందు ఈ దేశాల నుంచి పేద దేశాలకు ఎంత వెళ్ళిందో చూద్దాం. అంకటాడ్ రిపోర్టు ప్రకారం డెవలపింగ్ కంట్రీస్ వర్ధమాన దేశాలు పేద దేశాల సంఖ్య 120. ఈ 120 దేశాలకు ఒక సంవత్సరంలో వచ్చిన ధనం 500 మిలియన్ డాలర్లు. ఏఏ రూపంలో వచ్చింది ఫారన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ రూపంలో, ఫారన్ లోన్ రూపంలో, ఫారన్ ఎయిడ్ రూపంలో, విదేశీ పెట్టుబడి, విదేశీ రుణం, విదేశీ సహకారం ఈ మూడు రూపాల్లో వచ్చింది. ఈ మూడింటి రూపేణా పేద దేశాలకు ఒక సంవత్సరంలో వచ్చిన మొత్తం 500ల మిలియన్ డాలర్లు మరి అదే సమయంలో అదే సంవత్సరాల కాలంలో ఈ దేశాల నుంచి ఆమెరికా మరియు ఐరోపా దేశాలకు వెళ్ళిన మొత్తం ఎంత అంటే 725 బిలియన్ డాలర్లు. అంటే 725 బిలియన్ డాలర్లు పేద దేశాల నుండి ధనిక దేశాలకు వెళితే, ధనిక దేశాల నుంచి పేద దేశాలకు 500 మిలియన్ డాలర్లు మాత్రం వచ్చింది. ఇప్పుడు ఎవరు ఎవరికి ధనాన్ని ఇస్తునట్లు.

ఎంత పై స్థాయిలో ఎంత పెద్ద మోసం జరుగుతుందో చూడండి. ప్రపంచంలో ధనిక దేశాలు ఎప్పుడూ పేద దేశాలకు పెట్టుబడి పెట్టవు. పెట్టుబడి ఎప్పుడూ పేద దేశాల నుండి ధనిక దేశాలకు వెళుతుంది. సౌత్ కమీషన్ అని ఒకటి ఉంది డా.మన్మోహన్‌సింగ్ సౌత్ సౌత్ కమీషన్‌కు సెక్రటరీ జనరల్ గా వ్యవహరించేవారు. 1986 నుంచి 1989 వరకూ వారు ఈ బాధ్యతలు నిర్వహించారు, అంటే భారత దేశంలో ఆర్ధిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించక మునుపు వారు మూడు ప్రభుత్వాలకు సలహాదారుగా పని చేశారు. భారతీయ రిజర్వుబ్యాంకు గవర్నరుగా బాధ్యతలు నిర్వర్తించారు. ఢిల్లీ స్కూల్ ఆఫ్

ఎకనామిక్స్‌లో పేరుగాంచిన ఆర్ధశాస్త్ర నిపుణులు గొప్ప అర్ధశాస్త్ర నిపుణుడిగా ప్రపంచంలో మంచి పేరు ఉన్నది. ఈ వ్యక్తి భారతదేశంలో అర్ధశాస్త్ర నిపుణుడిగా వ్యవహరించేటప్పుడు ఏమి చెప్పారు. వారు ఆర్ధిక మంత్రి అయినపుడు ఏం చెప్పారు. వీరు సౌత్ సౌత్ కమీషన్‌కు సెక్రటరీ జనరల్‌గా ఉన్నపడు ఒక కేస్‌ను చేశారు. ఆ కేసు స్టడీ వివరాలు నా దగ్గర ఉన్నాయి. దాని మీద ఎన్నో వ్యాసాలు కూడా వ్రాశాను. అవి ఏమిటంటే


1986 నుంచి 1989 మధ్యలో ప్రపంచంలో 17 పేద దేశాలకు సంభందించిన గణాంకాలు వారు తెలియజేశారు. అందులో మనదేశమూ, పాకిస్తాన్, బంగ్లా, బర్మా, మలేషియా దేశాలలో ఈ మధ్యకాలంలో ఎంత పెట్టుబడులు వచ్చాయి, ఎంత వెళ్ళాయి? క్యాపిటల్ ఫ్లైట్ రూపంలో ఈ వివరాలను వారు తెలియజేశారు. ఆ స్టాటిస్‌టిక్స్ ప్రకారం1986 నుంచి 1989 మధ్యలో ఈ 17 పేద దేశాలకు ధనిక దేశాల నుండి 215 బిలియన్ డాలర్లు వచ్చింది. అందులో యఫ్.డి.ఐ. ఉంది. ఫారిన్‌లోన్ ఉంది. ఫారిన్ అసిస్టెన్స్ ఉంది. ఫారిన్ ఎయిడ్ ఉంది. అన్నీ కలిపి 86 నుండి 89 మధ్యలో ధనిక దేశాల నంచి వచ్చిన మొత్తం 215 బిలియన్ డాలర్లు అయితే ఇక వెళ్ళినది ఎంత. అదే సమయంలో పేద దేశాల నుండి ధనిక దేశాలకు వెళ్ళిన మొత్తం 345 బిలియన్ డాలర్లు. ఇలా ధనిక దేశాల నుంచి పేద దేశాలకు పెట్టుబడి రాదు అని తామే స్వయంగా తెలియజేసిన వ్యక్తి ఆర్ధిక మంత్రిగా మారిన తరువాత 180 డిగ్రీల మలుపు ఎలా తీసుకున్నారో నాకు అర్ధం కాదు.


మన్మోహన్‌సింగ్ గారు ఆర్ధిక మంత్రిగా భాధ్యతలు తీసుకోవటానికి 1-2 నెలల ముందు మాత్రమే ఫ్రాన్స్‌లోని లమోంద్ అని ఒక పత్రికలో ఒక వార్తా కథనం ప్రచురించబడింది. అది ఏమిటంటే రాబోయే కాలంలో భారత దేశంలో ఏపార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ, కాబోయే ఆర్ధిక శాఖా మంత్రి డా.మన్మోహన్ సింగే అని, నేను చెబుతున్న ఈ విషయం 1991 మే నెలలోనిది. 1991 మేలో ఎన్నికలు కాలేదు. ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతూ వున్నది. అప్పటికి రాజీవ్ గాంధీ జీవించే వున్నారు. ఆయన 1991 మే 20న


చనిపోయారు. ఈ ఆర్టికల్ అంతకు మునుపుదే లమోండ్‌లో ప్రచురించబడినది.
నామిత్రుడు ఒకాయన దీనిని పంపించారు. చూడు దీనిని ఏమిటి ఇది అని
ప్రశ్నించారు ఆయన. నేనూ ఎంతో ఆశ్చర్యంగా చూశాను. మన్మోహన్ సింగ్
భారతదేశానికి కాబోయే ఆర్థిక మంత్రి అన్న విషయాన్ని లెమోండ్ ఎలా
ప్రచురించగలదు. అందులో ఫ్రెంచ్ భాషలో ఉన్న పదాలను నేను మనకు మన
భాషలో అనువదించి చెబుతున్నాను. అందులో (విశ్వసనీయ వర్గాల ప్రకారం
భారతదేశానికి కాబోయే ఆర్థిక శాఖా మంత్రి డా.మన్మోహన్‌సింగ్, ఏ పార్టీ
అధికారం లోకి వచ్చినప్పటికీ అని వ్రాసి ఉన్నది.) నేను ఇక్కడ ఎంతో మందికి
అది చూపించినపుడు. అందరూ దానిని ఒక అభూత కల్పనగా కొట్టిపారేశారు.
బ్రిటన్‌లో ఇలాంటివి ఎన్నో ప్రచురిస్తూ వుంటారు. అలాగే ఫ్రాన్స్‌లో కూడా ఈ
గాలి వార్తను ఇలా ప్రచురించి వుంటారు అని అన్నారు.

ఐతే తరువాత డా.మన్మోహన్ సింగ్ గారు ఆర్థిక మంత్రిగా ప్రమాణం స్వీకారం చేస్తూ వుంటే నేను ఎంతో సంభ్రమానికి లోను అయ్యాను. ఇది ఎలా సాధ్యం? నా పరిచయస్తులు ఒకాయన వరల్డ్ బ్యాంక్‌లో పనిచేస్తారు. ఆయన అలహాబాద్‌కు చెందిన వారు. నేను ఆయనకు ఉత్తరం వ్రాశాను. ఈ విషయాన్ని గురించి ఆయన నాకు జవాబు ఇచ్చారు. అసలు విషయం నీకు తెలియదు. భారతదేశానికి మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక మంత్రిని చేయాలని వరల్డ్ బ్యాంక్ ఎప్పుడో నిర్ణయించింది. ఇంతకీ వరల్డ్ బ్యాంక్‌తో మన్మోహన్ సింగ్‌కు ఏమిటీ సంబందం అని నేను అడిగాను. ఆయన చెప్పారు **మన్మోహన్ సింగ్ వరల్డ్ బ్యాంక్‌కు పది సంవత్సరాలు పాటు తన సేవలు అందించారు. ఆవిధంగా ఆయన ఆ బ్యాంక్‌కు రుణగ్రస్తుడు అయ్యాడు. గనుక ఆ రుణాన్ని తీర్చుకోవడానికి వరల్డ్ బ్యాంక్ అయనను ఆర్థిక శాఖా మంత్రిని చేస్తుంది. ఆయన ఆర్థిక శాఖకు మంత్రి కాకుండా ఆపే శక్తి మీలో ఎవరికీ లేదు.**

మన దేశం యొక్క రాజకీయ సార్వభౌమత్వం ఏమైపోయింది అనిపించింది. మన దేశానికి కాబోయే ఆర్థిక శాఖా మంత్రి ఎవరన్న విషయాన్ని మన పార్లమెంట్ నిర్ణయించడం లేదు. వరల్డ్ బ్యాంక్ నిర్ణయిస్తుంది. ఐ.యం.యఫ్. నిర్ణయిస్తుంది. ఇలా ఎందుకు జరుగుతుంది అంటే ఆ వరల్డ్ బ్యాంక్ గానీ, ఆ ఐ.యం.యఫ్.







కానీ తమ కొన్ని నిబంధనలను మనదేశంలో అమలు చేయించవలసి వుంది. అందుకుగాను ఆ స్థానంలో తమ మనిషిని ఉంచుతున్నారు. తరువాత కాలంలో తమరు ఆర్థిక శాఖా మంత్రిగా భాధ్యతలను చేపట్టిన తరువాత తమ పూర్తి పదవీ కాలంలో వారు కేవలం ఒక రూపాయి 25 పైసలు మాత్రమే టోకన్ మనీని జీతంగా స్వీకరిస్తూ ఉన్నారు. మరి ఇతనికి తక్కిన ధనమంతా ఎక్కడ నుండి వస్తుంది అనేది నాకు అర్థం కాలేదు. కనుక ఖచ్చితంగా వరల్డ్ బ్యాంక్ యొక్క పేరుపై పని చేసే వ్యక్తి మనదేశంలో ఆర్థిక మంత్రిగా నియమింపబడ్డారు. ఇలాంటి వ్యక్తి ఏం చేస్తారు? వరల్డ్ బ్యాంక్ ఏమి చెప్తే అదే చేస్తారు. ఏ వ్యక్తి ఆర్థిక శాఖా మంత్రి కాక మునుపు ఒక విషయాన్ని చెప్పి ఆర్థిక మంత్రి అయిన తరువాత దానికి పూర్తిగా విరుద్ధమైన విషయాన్ని చెపుతున్నాడో అటువంటి వ్యక్తిని నేను ఒక ఇంటలెక్చువల్ ప్రాస్టిట్యూట్‌గా తప్ప మరో విధంగా భావించవలెను. ఇది చాలా కటువుగా మీకు అనిపించవచ్చు. కానీ ఇది వాస్తవం.

రిజర్వు బ్యాంకు గవర్నర్‌గా ముగ్గురు ప్రధాన మంత్రులకు ఆర్థిక సలహాదారుగా ఉన్నప్పుడు చెప్పిన మాటలకు పూర్తి విరుద్ధముగా ప్రవర్తించారు. డా.మన్మోహన్ సింగ్ ఈయనే ఆర్థికశాఖా మంత్రి అయిన తరువాత వారు ప్రవేశపెట్టిన ఈ దుష్పరిమాణాలను రాబోయే 20 ఏళ్ళ వరకూ భారత దేశం అనుభవించవలసి ఉంటుంది.

మరి ఆ తరువాత ఒక పెద్ద డ్రామా జరిగింది. ఒకసారి డా.మన్మోహన్ సింగ్ రాజీనామా చేశారు. ఈ విషయం అందరికీ తెలిసే వుంటుంది. ఈ రాజీనామా విషయం బయట పెట్టగానే మొట్టమొదటి లేఖ వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్ నుంచి భారత దేశ ప్రధాన మంత్రికి వచ్చింది. ఆయన రాజీనామాను మీరు ఆమోదించవద్దు అని. తదనుగుణంగానే ఆయన రాజీనామాను తిరస్కరించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో మన్మోహన్ సింగ్‌కి తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికీ, ఆయన గ్లోబలైజేషన్ విధానాలు కాంగ్రెస్‌లో ఎంతో మందికి నచ్చలేదు. వారి లిబరలైజేషన్ కూడా వీరికి మింగుడు పడలేదు. వారందరూ ముక్త కంఠంతో ఆయనను ప్రశ్నించేవారు. మీ గ్లోబలైజేషన్ వల్ల ఒరిగినది ఏమిటి? ఆకాశాన్నంటిన ధరలను మూడు నెలల్లో నేల పైకి తెస్తానని వాగ్దానాలు చేస్తుండేవాడు. ఆయన వాస్తవానికి ఆమూడు నెలల్లో ధరలు మూడు రెట్లు పెరిగాయి. దానితో కాంగ్రెస్ వారికి తమ ఓటు బ్యాంక్ కోల్పోతామన్న భయం పట్టుకుంది. అందుకే అందరూ కలసికట్టుగా మన్మోహన్ సింగ్‌కు వ్యతిరేకంగా పోరాడారు. ఇక ఆయన రాజీనామా చేయక తప్పలేదు. అయితే వెనువెంటనే వరల్డ్ బ్యాంక్ నుంచి మన దేశానికి లేఖ వచ్చింది. మీరు ఆయన రాజీనామాను ఆమోదించ కూడదు అంతే రాజీనామా ఆమోదించబడలేదు.

ఇదే డ్రామా కొద్ది రోజుల క్రితం చిదంబరం విషయంలోనూ జరిగింది. మీకు గుర్తుండవచ్చు చిదంబరం కూడా రాజీనామా చేస్తానని బెదిరించాడు. చిదంబరం రాజీనామా వార్త రావడంతోనే వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్ నుంచి ప్రకటన వెలువడింది. చిదంబరం రాజీనామా చేసినట్లయితే ఇక గ్లోబలైజేషన్

పరిస్థితి ఏమిటి? ఇక లిబరలైజేషన్ ఎలా జరుగుతుంది? అంటే వారు సూటిగా చెబుతున్నది ఏమిటి? అంటే, వరల్డ్ బ్యాంకు యొక్క ఇంట్రెస్ట్‌ల మాట ఏమిటి? ఈ మాటను సూటిగా చెప్పవలసినది పోయి గ్లోబలైజేషన్, లిబరలైజేషన్‌ల మాట గురించి చెబుతారు వారు. ఇవే మాటలు మన్మోహన్ సింగ్ విషయంలోనూ ఉపయోగించారు. ఇక వీరు ఎంత పెద్ద ఇంటలెక్చువల్ ప్రాస్టిట్యూట్స్ అయివున్నారో మీరు గుర్తించవచ్చు. చిదంబరం అయితే మన్మోహన్ సింగ్ కంటే రెండు అడుగులు ముందుకు వేశారు. ఆయన లండన్ వెళ్ళారు. 1996 అక్టోబర్‌లో జరిగినది ఈ విషయం; అక్కడకు వెళ్ళి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశాడు. అక్కడ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఏమిటి అంటే ఈస్టిండియా కంపెనీ మరియు ఆంగ్లేయులు రెండు వందల సంవత్సరాలు భారతదేశాన్ని దోచుకోవటానికి వచ్చారు. నేను మీకు మళ్ళీ ఆహ్వానం పంపుతున్నాను. రాబోయే రెండు వందల ఏళ్ళు తిరిగి మా దేశాన్ని దోచుకోవటానికి రండి అందుకుగాను మీకు అమోఘమైన ప్రోత్సాహకాలు ఉంటాయి అని. మరి ఇతడిని ఏమనాలి ఒక ట్రైటర్, ఒక దేశద్రోహి అనడం కన్నా ఇంకేమంటాం. ఇటువంటి వ్యక్తి భారతదేశానికి ఆర్థిక మంత్రిగా వ్యవహరిస్తున్నారంటే ఆయన నేరుగా ఇంగ్లాడ్ వెళ్ళి ఇలా చెప్పాడంటే ఇటువంటి వారి వల్ల మనదేశం గతి ఏమౌతుంది.

తరువాత నాకు ఇంకో సందేహం పట్టుకుంది. వాస్తవంగా ఇక్కడ జరుగుతున్నది లిబరలైజేషనేనా? ఇప్పుడు జరుగుతున్నది లిబరలైజేషన్ అని నాకు అనిపించదు. నిజానికి జరుగుతున్నది రీకానలైజేషన్ యొక్క ప్రక్రియ మాత్రమే. దీని దుష్పరిణామాలు ఏమిటి విదేశీ పెట్టుబడుల పేరుతో మనకు వచ్చినది ఏమీ లేదు. ఎంత అయితే వచ్చిందో అంతకు మించి పోయినది. ఇక ఇతర లెక్కలను కూడా జోడించి చూస్తే ఫినాన్షియల్ పేరుతో వచ్చిన ఈ కొద్దిపాటి పెట్టుబడుల మూలంగా 100-150 రూపాయలు ఉన్న షేర్ విలువ 1500-2000 రూపాయలకు చేరింది. ఎవర్ని చూసినా షేర్‌లను కొనడానికి పిచ్చివాళ్ళలాగా వెంపర్లాడుతున్నారు. నాకు ఒక విషయం బాగా గుర్తు. అలహాబాద్‌లో మా ఇంటికి ఎదురుగా కిళ్ళీలు కట్టుకునే వ్యక్తి ప్రతిరోజు ప్రొద్దు ప్రొద్దున్నే నావద్దకు

వచ్చి రాజీవ్ భాయ్ ఏ.సి.సి. ధర ఎంత పలుకుతుందో ఒకసారి చూసి చెప్పు అని అడిగేవాడు. దానితో నీకేమిటి సంబంధం అని అడిగితే, నేను ఏ.సి.సి. షేర్లు కొన్నాను అనేవాడు. ఎలా కొన్నావు? అంటే భార్య నగలు తాకట్టు పెట్టి కొన్నాను అనేవాడు. దానివల్ల నీకేమిటి ప్రయోజనం అని అడిగితే, నీకు తెలియదులే నీవు పిచ్చివాడివి నేను రాత్రికి రాత్రే లక్షాధికారిని అయిపోతాను అనేవాడు. ఈ రోజు దాని విలువ 1500 వున్నది తరువాత దాని విలువ 2000 అవుతుంది, తరువాత 3000 అవుతుంది అంటూ ఉండేవాడు. భారతదేశంలో ఇటువంటి ప్రభుద్దులు ఎంతో మంది ఉన్నారు. తమ ఫ్యాక్టరీలు కూడా మూసుకుని షేర్ మార్కెట్‌లో డబ్బులు పెట్టిన వారు వున్నారు. భార్య మెడలో నగలు తాకట్టు పెట్టి షేర్స్‌లో డబ్బులు పెట్టిన వారు ఉన్నారు. తమ మారుతీ కారు అమ్మి షేర్స్‌లో డబ్బులు పెట్టిన వారున్నారు. గ్లోబలైజేషన్ ఫలితాలు ఎంత గొప్పగా ఉన్నాయొ చూడండి అంటూ మన్మోహన్ సింగ్ గొంతు చించుకుని అరుస్తూ వుండేవారు. ఎకానమీ బూమ్ అవుతుంది అనేవారు.

అంటే షేర్‌ల ధరలు పెరుగుతున్నాయి. అంటే ఎకానమీ బూమ్ అవుతుంది అని మన్మోహన్ సింగ్ అనేవారు. షేర్ల ధరలు పెరిగినంత మాత్రాన కంపెనీల ఉత్పాదకత పై ఎటువంటి లోతైన ప్రభావం ఉండదు అన్న విషయాన్ని అర్ధశాస్త్రంలో సామాన్యమైన పరిజ్ఞానం ఉన్న ఎవరైనా చెబుతారు. ఒక కంపెనీ యొక్క షేర్ ధరలు పెరుగుతున్నాయి అంటే దాని అర్థం ఆ కంపెనీ గొప్ప ఫలితాలను ఇస్తుంది అని కాదు. ఎన్నో సార్లు ఇవి ఇన్‌ఫ్లేటెడ్ అయివుంటాయి. అయితే మన్మోహన్ సింగ్ వంటి వ్యక్తి పార్లమెంటులో హేతువులు చూపిస్తూ వుండేవారు. నేను తీసుకువచ్చిన గ్లోబలైజేషన్ వల్ల లిబరలైజేషన్ వల్ల షేర్ మార్కెట్ ఎలా ఎగసిపడుతుందో చూడండి అంటూ, మొత్తానికి ఒకరోజు ఆ పెద్దగాలి బుడగ పేలిపోయిందని తెలిసివచ్చింది. గాలి ఊదగా, ఊదగా పెద్దదైన బుడగ ఒక్క క్షణంలో టపేల్ మని పేలిపోయింది. దానిలో రెండు వేలు మూడు వేలకు అమ్ముడుపోయిన షేర్లు నేలరాలి వంద,రెండు వందలకు కూడా ఎవ్వరూ కొనలేని దిక్కులేని స్థితికి దిగజారాయి దానితో.

మనదేశంలో రామ్ నివాస్ మీర్జా అధ్యక్షతన ఒక పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయబడింది. వారు ఆవిషయంలో పనిచేసారు. రెండు మూడు నెలల్లో రిపోర్టు వచ్చింది. విదేశీ పెట్టుబడులను మన షేర్ మార్కెట్‌లోనికి అనుమతించడం వల్లనే ఇదంతా జరిగింది. వారు మొదట షేర్‌ల ధరలను పెంచారు. దానితో మన భారతీయులంతా కష్టపడి సంపాదించిన డబ్బునంతా షేర్లలో పెట్టారు. వారికి అవసరం వచ్చినపుడు ఇక్కడ నుండి తీసుకొని ఎగిరి పోయారు. ఆకాశం నుంచి నేలపైకి చతికిల పడ్డామని మనకు అప్పుడు అర్థం అయింది. ఇవి కమిటీ చెబుతున్న వాస్తవాలు. 'నేను చెబుతున్నవి కావు. విదేశీ పెట్టుబడిదారులు భారతదేశంలో కొన్ని వేల కోట్ల రూపాయలను పెట్టుబడి పెట్టి, భారతీయులకు చెందిన 70 వేల కోట్లను దోచుకున్నారు. ఇంత భారీ స్థాయిలో ఈ దోపిడి జరిగినా ఎవ్వరూ కనీసం యఫ్.ఐ.ఆర్. కూడా నమోదు చెయ్యలేదు. ఇక మహా మహా పండితులుగా అభివర్ణించుకునే వారు షేర్ మార్కెట్ నాడిని పసిగట్టడం, మాకు నీళ్ళు నమిలినంత తేలిక అని చెప్పుకునేవారు. అందరూ నోళ్ళు మూసుకుని ఎక్కడెక్కడికో వెళ్ళి దాక్కున్నారు. గ్లోబలైజేషన్, లిబరలైజేషన్ పేరుతో మనదేశంలోనే ఎన్నో మోసాలు జరిగాయి.

ఏదో ఒక కంపెనీ వస్తుంది, ఓ నాలుగు వందల కోట్లు సంపాదించుకుని పోతుంది. చివరకు తెలిసేది ఏమిటంటే అసలు ఆపేరుతో కంపెనీయేలేదు అని. కనీసం ఒక నట్టూ,బోల్టు కూడా తయారు చెయ్యని కంపెనీలు ఉత్పాదక క్షేత్రంలో నయాపైసా కూడా ఖర్చు చెయ్యని కంపెనీలు. అటువంటి కంపెనీలు వచ్చి ఇలా దోచుకుని వెళ్తున్నాయి. ఇలా ఎన్నో కంపెనీలు అంటే దోపిడీకి హద్దుఅదుపు లేకుండా, దీనికి ఏచట్టమూ లేదు, ఏ నిబంధనా లేదు, ఏ నియమావళి లేదు. ఈ దేశపు అభివృద్ధి ఎంతగా ముందుకు వెళ్తుందో చూడండి అని గొంతు చించుకుని అరుస్తూ వుండేవారు మన్మోహన్ సింగ్. మరోప్రక్క భారతీయుల జేబులు కత్తిరించబడుతూ వున్నాయి. చివరికి మనకు వాటిల్లిన నష్టం ఎంత అని లెక్క కడితే మనదేశ ప్రజలు చెమటోడ్చి సంపాదించుకున్న 70 వేల కోట్ల రూపాయలు షేర్ మార్కెట్‌లో మునిగిపోయాయి. అవి ఎప్పుడు వస్తాయో అసలు వస్తాయో

లేదో కూడా తెలియదు. ఇటువంటి పరిస్థితులలో మన్మోహన్ సింగ్‌ను తీసుకువచ్చి మన మధ్య నిలబెట్టి కనీసం రెండు మూడు ప్రశ్నలైనా ప్రశ్నించాలి కదా.

ఒకప్పుడు మీరు పార్లమెంటులో గొంతు చించుకుని గొప్పలు చెప్పుకున్నారు కదా చూడండి. ఇది నా లిబరలైజేషన్ ప్రభావమే షేర్ మార్కెట్ ఎలా ముందుకు పోతుందో చూడండి అని చెప్పేవారు కదా. మరి ఏమి జరిగింది. ఇందులో ఎందుకని 70 వేల కోట్లు మునిగిపోయాయి. దీనికి ఎవరు బాధ్యులు? ఇంత భారీ నష్టానికి జవాబు ఇవ్వవలసిన వారు ఎవరైనా ఉన్నారా లేదా? ఈ దేశంలో దీనికి భాధ్యత వహించేవారు ఎవ్వరూ లేరు. పార్లమెంట్ కమిటీ మన్మోహన్ సింగ్‌కి కొన్ని సూచనలు ఇచ్చింది. ఈ నాటకం అంతా సిటీ బ్యాంక్ సూచనల మేరకే జరిగింది. హర్షద్ మెహతా కేవలం అందులో ఒక తోలు బొమ్మలా తన పాత్రను తాను పోషించాడు. ఇవి నా మాటలు కావు. పార్లమెంటరీ కమిటీ గ్రహించిన వాస్తవాలు. అంతేకాదు సిటీ బ్యాంక్ ఆఫ్ ఇండియాను మూటముల్లే సర్దుకుని తరిమి వేయవలసినదిగా కమిటీ సూచించినది. దానిని మన్మోహన్ సింగ్ అంగీకరించలేదు. మనం ఈ బ్యాంకును ఇక్కడ నుండి తరిమి వేసినట్లయితే ప్రపంచానికి మనం తప్పుడు సంకేతాలని ఇచ్చిన వారం అవుతాము. అంటే దొంగను దొంగ అని పిలువలేం. మనము దుండగుడిని దుండగుడు అని అనలేము. ఎందుకంటే ప్రపంచానికి తప్పుడు సంకేతాలు వెళతాయి. ఏమి దేశం ఇది ఏ ఫైనాన్స్ మినిష్టర్ ఈ దేశాన్ని పరిపాలిస్తున్నాడు. ప్రపంచంలో మరే దేశంలోనైనా, ఒక వేళ అమెరికాలో ఇటువంటి స్కాం జరిగితే మన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందులో పాత్ర వహించి ఉండి ఉంటే, అక్కడ నుంచి దానిని పంపించి వేయడంలో అమెరికా ప్రభుత్వం ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయ్యదు. రాజకీయంగా భానిసత్వంలో మ్రగ్గుతున్న దేశంలో నిలబడి మాట్లాడుతున్నాను. నేను సిటీ బ్యాంక్ ఆఫ్ ఇండియాకి వ్యతిరేకంగా అన్నీ సాక్ష్యాలు ఉన్నప్పటికీ, మనదేశం నుంచి తరిమి వేయడం జరుగలేదు. ఎందుకంటే మన్మోహన్ సింగ్‌కు ఇష్టం లేదు కనుక.

నేను ఒక్కోసారి ఆరోపిస్తూ వుంటాను. మన్మోహన్ సింగ్ కేవలం మన్మోహన్ సింగ్ మాత్రమే కాదు. అతను నూట ఒక్క శాతం అమెరికాకు

ఏజెంట్. తను చేతులారా మన ఆర్థిక వ్యవస్థను అంతా పై స్థాయికి తీసుకువెళ్ళి క్రిందకు పడివేశాడు. మీకు తెలుసా అలా కోల్పోయిన డబ్బు వల్లనే మార్కెట్‌లో రిసెషన్ ఇప్పటికీ కొనసాగుతూ వుంది. ఎన్నో కర్మాగారాలు మూతపడ్డాయి. వేల కర్మాగారాలు మూతపడ్డాయి ఈ దేశంలో. ఎందుకంటే వాటి డబ్బు షేర్‌మార్కెట్‌లో పెట్టుబడి పెట్టబడింది. నేను, నా ఉత్తర్ ప్రదేశ్ గురించి చెబుతాను. మీకు నోయిడా పరిసర ప్రాంతాల్లో దాదాపు 80 వేల చిన్న తరహా ఉత్పత్తి కేంద్రాలు ఉండేవి. అవన్నీ మునిగిపోయాయి. ఎందుకంటే వాటి డబ్బు షేర్ మార్కెట్‌లో ఇరుక్కుపోయింది. వాటిని నడిపే అవకాశమే లేదు. అలాగే కోటీశ్వరులు కావాలని బయలుదేరి రోడ్డు పైకి వచ్చిన వారెందరో ఉన్నారు. షేర్ మార్కెట్‌లో డబ్బులు అంతా మునిగిపోయింది. ఇలా మునిగిన సొమ్మును వెనక్కి తేవడానికి మన్మోహన్ దగ్గర కానీ, చిదంబరం దగ్గర కానీ ఎటువంటి ఉపాయములేదు. ఎలా తిరిగి వస్తుంది ఆడబ్బు, రాదు.

జరిగినది గ్లోబలైజేషన్ కాదు, లిబరలైజేషన్ కాదు కేవలం దోపిడీ మాత్రమే కాకపోతే దోపిడీ చేసే పద్ధతులు మారుతున్నాయి. అంతే మొదట్లో ఈస్టిండియా కంపెనీ వచ్చినప్పుడు, ఆంగ్లేయులు వచ్చినపుడు కత్తులు తుపాకీలతో దోచుకుని వెళ్ళారు. మరి ఇప్పుడో ఆపద్ధతిని మార్చి గ్లోబలైజేషన్, లిబరలైజేషన్ పేరుతో మీ దగ్గరకు వస్తారు. ఇలాగే వేల కోట్లను దోచుకుని వెళతారు. మీరు మాత్రం నిశ్చేష్టులై అలా చూస్తునే ఉంటారు. మనదేశంలో ఒక హర్షద్ మెహతాకు ఎప్పుడు ఉరి పడుతుందో చెప్పలేం. ఇలాగే మరో రెండేళ్ళు గడిస్తే మనదేశంలో ఇంత పెద్ద స్కాం ఒకటి జరిగిన సంగతి మీరూ మరచిపోతారు. నేనూ మరిచిపోతాను. మీరే చూడండి ఈ స్కామ్ గ్లోబలైజేషన్, లిబరలైజేషన్‌లో భాగమే. పార్లమెంట్ నివేదిక ప్రకారం నాఅభిప్రాయాలుకాదు. పార్లమెంట్ నివేదిక ప్రకారం 1991 నుంచి 1997 మధ్యలో మనదేశంలో జరిగిన కుంభకోణాల వల్ల దేశ ప్రజలు చెమటోడ్చి సంపాదించిన 70 వేల కోట్లు దోపిడీకి గురయినాయి. కాబట్టి 20 వేల కోట్లు వచ్చింది. 70 వేల కోట్లు నిండా మునిగింది. ఇదే గ్లోబలైజేషన్ యొక్క నిజమైన ముఖచిత్రం. అక్కడ నుంచి వస్తున్న పెట్టుబడి అంటూ ఏమిలేదు. కేవలం మీ ధనం మీ నుంచి దోచుకోబడుతుంది.

ఈస్టిండియా కంపెనీ వారు దోచుకున్న దానికంటే కొన్నివేల రెట్లు అధికంగా ఈ విదేశీ కంపెనీలు మన దేశాన్ని దోచుకుంటూ ఉన్నాయి. ఇదే ప్రపంచీకరణ అంటే, ఇదే ఉదారీకరణ అంటే, ఈ గ్లోబరైజేషన్ ఈలిబరలైజేషన్ ఇంతకు మునుపు కూడా ఎంతో చక్కగా కొనసాగింది. ఇప్పుడే మొట్ట మొదటసారిగా మనదేశానికి వచ్చాయని కాదు. ఆంగ్లేయులు చేసినది. ఇదే మీరొక సత్యం తెలిస్తే ఆశ్చర్యపోతారు. ఈ ఫ్రీట్రెడ్ అంటే ఈ స్వేచ్ఛా వ్యాపారం అనేది మన దేశానికి కొత్త ఏమాత్రమూ కాదు. ఇది మా దేశంలో 1813 నుండే కొనసాగింది. 1813లో బ్రిటన్‌లోని హౌస్ ఆఫ్ కామన్స్‌లో చర్చ జరుగుతూ ఉండింది. ఏ అంశానికి చెందిన చర్చ అంటే భారతదేశంలో ఫ్రీట్రేడ్‌కు సంబంధించిన చర్చ, అక్కడ ఒక M.P మరొక M.P ని అడిగాడు. ఫ్రీట్రేడ్ అంటే మీ ఉద్దేశ్యంలో ఏమిటి. విల్బర్ ఫోర్స్ అనే ఒక M.P ఆకాలంలో ఒక గొప్ప M.P పిలువబడేవాడు. ఆయనను ఫాధర్ ఆఫ్ విక్టోరియా పీపుల్ అని కూడా అంటారు. విల్బర్ ఫోర్స్ సమాధానం ఇచ్చాడు. 1813 లో హౌస్ ఆఫ్ కామన్స్‌లో ఫ్రీట్రేడ్ అంటే బ్రిటీష్ ఉత్పత్తులన్నీ భారతదేశపు బజారులో అంతా నిండిపోవటం, ఫ్రీట్రేడ్ అంటే భారతీయ కంపెనీలు ఇంగ్లాండ్ కంపెనీల ముందు మోకరిల్లడం, ఫ్రీట్రేడ్ అంటే భారతదేశానికి చెందిన ఏ వస్తువూ ఇంగ్లాండ్ బజారులో అమ్మబడదు. కానీ ఇంగ్లండుకు చెందిన ప్రతీ వస్తువూ భారతదేశంలో అమ్మబడుతూ వుంటుంది.

ఫ్రీట్రేడ్ అంటే భారతదేశం నుంచి ముడిసరుకు పైసా ఖర్చు లేకుండా ఇంగ్లాండ్‌కు రావాలి. ఇంగ్లాండ్‌లో తయారైన ఉత్పత్తులు అత్యధిక లాభాలతో భారతదేశంలోనే అమ్మబడాలి. ఇదీ ఫ్రీట్రేడ్‌కు ఆంగ్లేయులు ఇచ్చిన నిర్వచనం అవే నిర్వచనాలను అనుసరించి వారు భారతదేశంలో పనిచేశారు. ఏమి ఏమి చేశారు అంటే, భారతదేశంలో ఆంగ్లేయులు ఫ్రీట్రేడ్‌ను కొనసాగించింది. ఇక్కడి వాణిజ్య వ్యవస్థను ధ్వంసం చేయటానికీ 1813లో కంపెనీలు ప్రభుత్వ సహకారంతో కొనసాగేవి. కనుక ప్రభుత్వ సహకారంతోటే వారు ఈ పనికి చేశారు. హౌస్ ఆఫ్ కామన్స్‌లో జరిగిన చర్చకు చెందిన పత్రాలు నా దగ్గర

ఉన్నాయి. బ్రిటన్ యొక్క దస్తావేజుల నకళ్ళు నా దగ్గర ఉన్నాయి. వాటిని బట్టి అర్థమయ్యే విషయం ఏమిటంటే ఆంగ్లేయులు ఏకైక ఉద్దేశ్యంతో పనిచేశారు. అది ఏమిటి భారతదేశ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేయడం దానికోసం వారు ఏమి ఏమి చేశారంటే 1813లో జరిగిన చర్చల అనంతరం కొన్ని నిర్ణయాలు తీసుకోబడ్డాయి. ఆ నిర్ణయాలను అనుసరించి భారతదేశంలో పన్నుల విధానాన్ని క్రమక్రమంగా పెంపొందిస్తూ వచ్చారు.

అందులో భాగంగానే మొట్టమొదటగా సెంట్రల్ ఎక్సైజ్ అండ్ సాల్ టాక్స్ విధించబడింది. ఎందుకు అంటే బ్రిటీష్ పార్లమెంట్‌లో ఈ విషయమై చర్చ జరుగుతూవుంది. భారతేదేశంలో మనం ఎక్సైజ్ సుంఖాన్ని ఎందుకు విధించాలి. ఎందుకంటే భారతీయ వ్యాపారవేత్తలు భారతీయ పారిశ్రామికవేత్తలు ఆంగ్లేయుల కెదురుగా నిలబడలేని స్థితిరావాలి. ఎందుకంటే బ్రిటన్ కంపెనీల ఉత్పత్తులపై ఎటువంటి పన్నూ విధించబడదు. భారతదేశానికి వచ్చే బ్రిటన్ ఉత్పత్తులపైన ఒక్క రూపాయి కూడా టాక్స్ పడేదికాదు. మరో ప్రక్క భారతదేశంలో తయారుచేసే ఉత్పత్తుల మీద పన్ను విధించాలి. అలా చేయటం వల్ల భారతీయులు చేసిన ఉత్పత్తుల పైన ఖరీదు ఎక్కువగా ఉంటుంది. ఆంగ్లేయుల ఉత్పత్తుల ఖరీదు తక్కువగా ఉంటుంది. ఈ ఫ్రీట్రేడ్‌లో భాగంగా వారు చేసినది ఇది రెండవది ప్రతి ఒక్క వ్యాపారవేత్తపైన ప్రతి ఒక్క పారిశ్రామికవేత్త పైనా ఇన్‌కమ్ టాక్స్ విధించడం ఆదాయపన్ను విధించడం.

ఆంగ్లేయులు ఎంత ఆదాయపు పన్ను విధించారు. మొదటి సారే 97 శాతం ఆదాయపుపన్ను విధించారు. ఆంగ్లేయులు 1844 నాటి విషయం చెబుతున్నాను మీకు, ఈనాటి విషయం కాదు. ఎక్సైజ్ సుంఖం విధించి ఆదాయపు పన్ను విధించారు. లోకల్ టాక్సెస్ విధించారు. అమ్మకపు పన్ను విధించారు. మున్సిపల్ టాక్సెస్ కూడా విధించారు. ఈ దేశంలో ఆంగ్లేయులు, ఈ మధ్య మీరు టోల్ సుంఖం చెల్లిస్తూంటారు కదా. అది ప్రారంభించినది కూడా ఆంగ్లేయులే ఈ పన్నుల వ్యవస్థ అంతా ఆంగ్లేయులు ప్రవేశపెట్టినవే. ఆంగ్లేయులు ఇలా ఎందుకు చేశారు. భారతీయ పారిశ్రామికవేత్తలందరూ నాశనం అయిపోవటానికి

వారు ఎంతటి పన్ను విధించారంటే 1844 నాటి చర్చలను అనుసరించి నేను కొన్ని ఆసక్తికరమైన చర్చలు కట్టాను. వాటిని బట్టి అర్థమైనది ఏమిటంటే వెయ్యిరూపాయల ఆదాయం ఉంటే దానిపై పడే మొత్తం పన్ను 127 నుండి 130 రూపాయలు ఉంటుంది. మరి ఈ రోజు మీరు చూడండి. అంతకంటే భిన్నమైన పరిస్థితి ఏమీలేదు. మనదేశంలో స్వాతంత్ర్యం వచ్చి ఎన్నో ఏళ్లవరకూ 97% ఇన్‌కమ్‌టాక్స్ పడుతూ వచ్చింది. దీనిని ప్రారంభించినది ఆంగ్లేయులు ఎందుకు ప్రారంభించారు. మనల్ని నాశనం చెయ్యటానికి.

ఒకసారి బ్రిటీష్ పార్లమెంటులో మరో చర్చ జరిగింది. వీరు మొట్టమొదటి సారిగా ఇన్‌కమ్‌టాక్స్ యాక్ట్‌ను తయారు చేసినపుడు పన్నుల చట్టాన్ని రూపొందించినపుడు ఎందరో M.P లు ఇదిచాలా క్లిష్టంగా ఉందని చదవటానికి కూడా అనుకూలంగా లేదనిచెప్పారు. దానికి మరో M.P ఇచ్చే సమాధానం ఏమిటంటే కావాలనే దీనిని ఇంత సంక్లిష్టంగా తయారుచెయ్యటం జరిగింది. ఎందుకంటే భారతదేశానికి చెందిన ఏవ్యక్తి దీనిని చదవటానికి అనుకూలంగా ఉండకూడదు. చదువులేనిస్థితిలో తను ఏమిచేస్తాడు. మళ్ళీ మళ్ళీ దానిపై విశ్లేషణ కోరుతూ మన దగ్గరకే వస్తాడు. ఈ రోజు కూడా మీరు పరిశీలించి చూస్తే భారతదేశానికి చెందిన పన్నుల చట్టం ప్రపంచంలోనే అత్యంత క్లిష్టమైన చట్టాలలో ఒకటి, మా నగరంలో హైకోర్టులో ప్రాక్టీసు చేసేవారు. 40 ఏళ్ళుగా ఇన్‌కమ్‌టాక్స్‌లో అనుభవం ఉన్నవారు. అటువంటి వ్యక్తి ఒకరు నాతో చెప్పారు. రాజీవ్ 40 ఏళ్ళుగా అధ్యయనం చేస్తున్నాను గానీ ఈ ఇన్‌కమ్‌టాక్స్ అన్నది, ఏమిటో నాకు అర్థం కాలేదు అన్నారు. ఆయన ఎంతో నిజాయితీగా నాకు ఈ విషయం చెప్పారు. నేను దీనిని చదవటం మొదలుపెడితే నేను మొదటి వాక్యాన్ని చదివిన తరువాత క్రమక్రమంగా చివ్వరి వాక్యాన్ని చదివేసరికి ఆమొదటి వాక్యం మరచిపోతూవుంటాను. కాల్ కూడా చేయలేకపోతూ ఉంటాను. ఉద్దేశ్య పూర్వకంగానే వారు ఇలాంటి కాంప్లికేటెడ్ స్ట్రక్చర్‌ని తయారు చేశారు. మీరు దానిని అర్థం చేసుకోవటానికి సమర్థులు కాకూడదని తద్వారా మీరు నాశనం అయ్యి పోవాలని ఇదంతా ఫ్రీట్రేడ్ పేరుతో చెయ్యబడింది.

అదే ఫ్రీట్రేడ్ ఈరోజూ జరుగుతుంది. ఈరోజు ఇది ఎలా జరుగుతుంది. బయట నుండి దిగుమతి చేయబడే ఉత్పత్తులన్నిటి పైనా దిగుమతి సుంఖాలు తొలగించబడ్డాయి. భారతీయ కంపెనీలను మాత్రం ఇదే పన్నుల మాయాజాలంలో ఇరికించి ఉంచారు. మిమ్మల్ని ఈ ఉచ్చు నుంచి బయటపడనివ్వరు. బయటనుండి వచ్చే కంపెనీలకు మాత్రం తలుపులు బార్లా తెరచి ఉంచారు. కొన్ని కంపెనీలకైతే పదిఏళ్ళ వరకు పన్ను మినహాయింపు నిచ్చారు. మన విషయంలో అయితే మాత్రం ఆధాయపుపన్ను శాఖ గుండెలపైనే కూర్చుని ఉంటుంది. ఇటువంటి పరిస్థితులలో మనం అంతంకాక తప్పదు. ఇలాగే అంతం చేశారు. బ్రిటీషువారు 1844 లో మొదలైన ఈ పన్నుల విధానాలు క్రమక్రమంగా 1890 వచ్చేసరికి భారతీయ పరిశ్రమలు పూర్తిగా నాశనమయ్యాయి. ఏమీ మిగలలేదు. ఈదేశంలో ఫ్రీట్రేడ్ ప్రభావం అటువంటిది.

ఈ రోజు కొనసాగుతున్న ఫ్రీట్రేడ్ కూడా అదే విధానాలను అనుసరించి కొనసాగుతుంది. అంతకంటే ఏమాత్రం భిన్నంగా కాదు ఇవేవో వినూత్న ఆర్థిక విధానాలు అని మీరు భావిస్తున్నారు. నిజానికి ఇవి ఏనాడో ఆంగ్లేయులు ప్రవేశపెట్టిన పాత ఆర్థిక విధానాలు ఇది వలసరాజ్య విధానాల కోసం ప్రారంభించబడింది. తిరిగి అలాంటి విధానాల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే మీ దేశ భవిష్యత్తు ఎలా ఉంటుందో ఆలోచించండి. ఇవి నామాటలు ద్వారా కాదు. ఇంటర్ నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ అంతర్జాతీయ శ్రామిక సంస్థనుంచి ఒక నివేదిక వచ్చింది. అది తెలియజేస్తుంది. ఈ ఉదారీకరణ తరువాత భారతదేశంలో నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగింది. ఇది I.L.O. రిపోర్టు సంవత్సరానికి 40 లక్షల మంది నిరుద్యోగుల చొప్పున ఈ 5-6- ఏళ్ళలో దాదాపు రెండున్నర కోట్లమంది నిరుద్యోగులయినారు.

ఒక ప్రక్క ఇలా ఉంటే మరో ప్రక్క మనదేశంలోనే ప్రణాళికా సంఘం నివేదిక పరిశీలిస్తే లిబరలైజేషన్ తరువాత ఉదారీకరణ తరువాత మనదేశంలో ఏడుకోట్ల మంది మరింత పేదవారు అయినారు. మొదట దారిద్ర్యరేఖకు క్రింద ఉన్నవారి సంఖ్య 31-32 కోట్లమందిగా ఉంటే ఇప్పుడు ఆసంఖ్య 38-39 కోట్లకు

చేరింది. అంటే దాదాపు 40 కోట్లమంది దారిద్ర్యరేఖకు క్రిందకు చేరారు. ఇక ఈ పేద వారి దైన్యస్థితి ఎటువంటిదో మీరు ఊహించనేలేరు. వారిలో 5కోట్లమంది రోజుకు 50 పైసలు కూడా ఖర్చు చేయలేనిస్థితిలో ఉన్నారు. ఇకపదికోట్ల మంది ఎంత పేదరికాన్ని అనుభవిస్తున్నారంటే రోజుకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేని స్థితిలో ఉన్నారు. 15 కోట్ల మంది దగ్గర రోజుకు ఖర్చు చేయటానికి 5 రూపాయలు కూడా లేవు. ఇంతకీ ఎవరికోసం ఈ లిబర్‌లైజేషన్, మరో ప్రక్కన గొంతు చించుకుని అరుస్తూ ఉన్నారు. మరొక్క 20 సంవత్సరాలు వేచిచూడండి. ఈ ఉదారీకరణ సత్ఫలితాలు మీరే చూస్తారు అని.

అంటే మరో 20 సంవత్సరాలు పాటు పూర్తిగా మునిగి పొమ్మని చెబుతున్నారు ఈ దేశంలో, మళ్ళీ బయట పడే అవకాశమే లేకుండా మొదట రెండు మూడుసంవత్సరాలు వేచి చూడమని చెప్పారు. అలా వేచిచూడవలసిన కాలం క్రమక్రమంగా 20 సంవత్సరాలకు చేరింది. ఇంకెన్నేళ్ళు ఎదురుచూడాలి. ఈ లిబర్‌లైజేషన్ సత్ఫలితాలకోసం ఉదారీకరణను పాటించిన దేశాలన్నీ కూడా క్రమక్రమంగా మునిగిపోవటమే మనం చూశాము గానీ తిరిగి బయట పడిన దేశాన్ని ఒక్కటి కూడా చూడలేదు. మన కళ్ళతో మరేవైన దేశాలు ప్రగతిని సాధించినప్పటికీ ఉదాహణరకు దక్షిణ కొరియాను గానీ చైనాను గానీ తీసుకుంటే అక్కడ అభివృద్ధి ఎలా జరిగింది. అందుకు గాను వారు పాటించిన సూత్రం ఏమిటంటే వారు డొమెస్టిక్ సేవింగ్స్‌ను ఆంతరంగిక ఆదాయాలను పెంపొందించుకున్నారు. ఇలా పాటించిన వారే అభివృద్ధిని సాధించగలిగారు. మన దగ్గర అయితే ఈ డొమెస్టిక్ సేవింగ్స్‌ను ఇలా ఇంటింటి స్థాయిలో ఆదా చేయబడిన ధనాన్ని, ఎలా సర్వ నాశనం చేయ్యాలి. అన్న ఉద్దేశ్యంతోటి రాత్రింబవళ్ళు టెలివిజన్‌లో ప్రచారం జరుగుతూ వుంది. ఎలా ఆదా చెయ్యాలి. అన్న దాని గురించి ప్రచారం కాదు. ఇది కొనండి అది కొనండి. దీన్ని తీసుకురండి. దాన్ని తీసుకురండి.

ఇక ఏమి ఆదా చేస్తారు. ఖర్చులే పెరుగుతాయి. ఏఏ దేశాలు ఈ డొమెస్టిక్ సేవింగ్స్‌ను పెంచుకున్నాయో ఆయా దేశాలే ఏదైనా అభివృద్ధిని సాధించ

గలిగాయి. తమను తాము నిరూపించుకోగలిగాయి. అంతర్జాతీయ విపణిలో తమకంటూ ఒక స్థానాన్ని ఏర్పరచుకోగలిగాయి.

మరో ప్రక్క మీరు నిరంతరం ఆదా చేసుకున్న దానిని నాశనం చేసుకోవటానికే ప్రయత్నిస్తూన్నారు. ఉదారీకరణ కాదు అందుకు విరుద్ధంగా మీరు జీవిస్తూన్నారు. రాబోయే తరం ఖచ్చితంగా మిమ్మల్ని ఇలా ప్రశ్నిస్తుంది. ఆనాడు మీదగ్గర ఏ సమాధానం ఉండదు. ఇదంతా జరుగుతూఉంటే మీరు ఏమీచేస్తున్నారు అని. రాబోయే తరానికి సమాధానం మన దగ్గర ఉండాలి. నేను మాతండ్రిని ప్రశ్నిస్తూ ఉంటాను. స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో ఈ నాటకం అంతా కొనసాగుతూ వుంటే మీరు ఎలా చేతులు ముడుచుకుని కూర్చోగలిగారు. ఈ ప్రశ్నకు ఆయన చెప్పే సమాధానం ఒక్కటే అప్పట్లో మాకు అంత వివేచనలేదు. మేము మా మా వ్యాపకాల్లో మునిగి ఉన్నాం రాబోయే తరానికి మీరు కూడా ఇదే సమాధానం ఇచ్చేటట్లయితే వారు మిమ్మల్ని క్షమించరు. ఎందుకంటే మీ వ్యాపారమూ, మీ ఉద్యోగమూ సక్రమంగా సాగితే సరిపోదు. సమాజము కానీ దేశము కానీ అంతకంటే ఎంతో ప్రధానమైనవి. ఈ దేశానికే హాని వాటిల్లితే ఇక మీరు మీవ్యాపారమూ సక్రమంగా కొనసాగే అవకాశమే లేదు. ఇకమీ ఎకౌంటెంట్ రంగంలో అయితే దేశం నాశనం కావడానికి రంగం సన్నద్ధం అయ్యింది. అలా కాకూడదనే భగవంతుడిని ప్రార్థిద్దాం కానీ అందుకు రంగం మాత్రం పూర్తిగా సిద్ధం అయ్యింది.

మీ గణాంక రంగంలో ఇప్పటికీ 6-7 కంపెనీలు మనదేశంలో ప్రవేశించాయి. మిమ్మల్ని రోడ్డుపై నిలబెట్టడానికి రంగం తయారవుతుంది. చార్టెడ్ ఎకౌంటెన్సీకి సంబంధించిన కంపెనీలు మనదేశానికి వచ్చాయి. ఈ విషయాన్ని నాకు జయంత్ భాయ్ గారు చెబుతున్నారు. 6-7 సంస్థలు ఇప్పటికే వచ్చాయి. వారు వారి వ్యాపారాన్ని మొదలుపెట్టారు కూడా. వారి వ్యాపారం ఊపందుకున్నదంటే ఇక మీరంగంలో పేరు మోసిన మొనగాళ్ళు కూడా రోడ్డుపైకి వస్తారు. మీరు ఇప్పటికీ మేలుకోకపోతే ఇక ఒకనాడు మీరు అంతారోడ్డు పైకి వచ్చే అవకాశం ఉంది. అందుకే నేను చెబుతున్నాను. దేశాన్ని రక్షించటానికి పోరాడటం అనేది

అట్లా ఉంచండి. కనీసం మిమ్మల్ని మీరు సంరక్షించుకోవటానికి పోరాడండి. మీరు నాశనం కాబోతున్నారు.

అలాగే ఈ దేశంలో లాయర్లు కూడా నాశనం కాబోతున్నారు. ఎందుకంటే న్యాయవ్యవస్థలో పని చెయ్యటానికి కూడా విదేశీ సంస్థలు వస్తున్నాయి. మన దేశంలోకి అందుకు వారికి అనుమతి లభించింది. ఇక వారూ సమసిపోతారు. విదేశీ కంపెనీలకు ప్రతి రంగంలోనూ అనుమతి లభిస్తుంది. ఇక న్యాయవాదులు దిక్కులేని వారు అవుతారు. మీరూ దిక్కులేని వారు అవుతారు. ప్రొఫెషనల్స్ అందరూ వృత్తి విద్యానిపుణులందరూ ఏదో ఒకరోజు రోడ్డున పడతారు. మీరు ఇంకా ఈ మత్తును వీడనట్లయితే ఆంగ్లంలో ఒక సామెత ఉంది. దాని అర్థం ఏమీటంటే, సమరమో సమసిపోవడమో మరో దారే లేదు మనకు. అందుకే ఏదైనా చేయండి.

ఏదైనా చేయండి. అంటే ఏమి చెయ్యాలి. నేను చెప్పేది ఏమిటంటే పెద్ద పెద్ద పనులు మీరు చెయ్యలేకపోతే కనీసం చిన్న చిన్న పనులైనా చెయ్యండి. మీ ఎదురుగా మీకు హాని తలపెట్టడానికి మీ శత్రువు నిలబడి ఉన్నాడనుకోండి. కనీస స్థాయిలో మీరు మొట్టమొదట చేయవలసిన పని మీ శత్రువుకు మీ ద్వారా శక్తి లభించకుండా జాగ్రత్త పడటం, వాస్తవం ఏమీటంటే మన శత్రువులకు ధనాన్ని మనమే ఇస్తున్నాం మనమే పెప్సీ త్రాగుతున్నాం. మానమే కోకోకోలా త్రాగుతున్నాం. మనమే డబ్బు ఇస్తున్నాం. మన శత్రువులకు, మనమే కోల్గేట్ కొంటాం, మనమే క్లోజ్‌అప్ కొంటాం మనమే డబ్బులు ఇస్తాం. మన శత్రువులకు, మనమే బాటా చెప్పులు కొంటున్నాం. మనమే డబ్బులు ఇస్తున్నాం. మన శత్రువులకు, ఇలా మన శత్రువులకు మన ఇంట్లో డబ్బులు మనమే ఇస్తున్నాం, మొట్టమొదట ఈ పనిని ఆపాలి. కాబట్టి మీ ఇంటి అవసరాలకోసం విదేశీ వస్తువులను కొనుగోలు చెయ్యటం పూర్తిగా మానివెయ్యాలి.

మీరు చెయ్యవలసిన రెండవ చిన్న పని మీరు ఒకవేళ విదేశీ కంపెనీలకు చెందిన షేర్లను కొనుగోలు చేసి ఉంటే అది కూడా ఆపండి. ఎందుకంటే మీ డబ్బుతోటి మిమ్మల్నే దెబ్బకొట్టే ప్రయత్నం జరుగుతుంది. కాబట్టి వారి వాటాలలో మీరు పెట్టుబడులు పెట్టడం ఆపండి. ఆ వెంచర్లలో పెట్టుబడులు పెట్టడం ఆపండి.

ఇక అతి ముఖ్యమైన మూడవ అంశం ప్రపంచీకరణకు ప్రధానమైన పార్శ్వం ఒకటి ఉంది. అది మన సంస్కృతిపై జరిగే దాడి అది టెలివిజన్ ద్వారా జరుగుతుంది. జీ.టివి. సి.ఎన్.ఎన్. స్టార్, ఇలా, చాలా ఛానెల్స్ మన దేశానికి వచ్చాయి. అన్నీ ప్రపంచీకరణ పేరుతోనే వచ్చాయి. అవి మీ ఇంటింట ఎంతటి దారుణమైన పతనాన్ని కలుగజేస్తున్నాయి అంటే, అది మీకు ప్రస్తుతం కనిపించడమే లేదు. యూరప్‌లో ఎలాగూ ఆదుష్ప్రభావం కనిపిస్తూనే వుంది. 10-11 వ రోజుల క్రితం బ్రిటన్ నుంచి వార్త ఒకటి వచ్చింది. బ్రిటన్‌లో 11 ఏళ్ళ పిల్లవాడు తండ్రి అయ్యాడు. ఇదీ బ్రిటన్ నుంచి వచ్చిన వార్త, ఇక తల్లి అయిన అతని భార్య వయస్సు 15 సంవత్సరాలు 11 ఏళ్ళ పిల్లవాడు తండ్రి అయ్యి 15 ఏళ్ళ పాప తల్లి అయినట్లయితే ఇక ఈ ప్రపంచీకరణ పరిస్థితి ఏస్థాయిలో ఉంటుందో మీరు ఊహించుకోవచ్చు. ప్రపంచీకరణ పేరుతో మీ ఇంటికి వచ్చిన టెలివిజన్ వాస్తవానికి చేస్తున్నది. ప్రపంచీకరణ కాదు. అది మీ ఇంటిని పతనావస్తకు చేర్చటానికి వచ్చింది.

టెలివిజన్ అమెరికాలో పిల్లల్ని అందరినీ నాశనం చేసేసింది. ఐరోపాలోనూ నాశనం చేసింది. ఐరోపాలో నేను 17-18 దేశాలు చూశాను. సాధారణంగా నేను ఆదేశానికి వెళ్ళి అక్కడి సామాజిక శాస్త్రవేత్తలందరినీ నేను ఒకే ప్రశ్నవేస్తూ వుండేవాడిని మీ దేశం ఎదుర్కుంటున్న భయంకరమైన సామాజిక ముప్పు ఏమిటి అని. సాధారణంగా అందరినుండి వచ్చే సమాధానం ఒక్కటే రాజీవ్ భాయ్ మా దేశంలో పెద్ద సమస్య ఏమిటంటే 10-12 ఏళ్ళ చిన్న చిన్న పిల్లలే తల్లులు అయిపోతున్నారు. పెళ్ళికి ముందే దాదాపు ఒక్కొక్కరికీ 8నుంచి 10 అబార్షన్లు అయిపోతున్నాయి. తాను పెళ్ళి చేసుకోబోయే వ్యక్తి పవిత్రంగా ఉన్నారా లేదా అనే పరిస్థితిని పట్టించుకునే వారే లేకుండా పోయారు. అటువంటి ఆలోచనకే వాళ్ళు నీళ్ళు వదిలారు. ఇక కుటుంబ వ్యవస్థ నాశనం అయిపోయినది మా పిల్లల్లో బాల్యమే లేదు. అంటున్నారు. వారు అక్కడ పిల్లలు బాల్యావస్థలేకుండానే యువ అవస్థకు చేరుకుంటున్నారు. ఇది చాలా గంభీరమైన సమస్య కేవలం టెలివిజన్ వల్లనే ఈ దుస్థితి దాపురించినది.

అయితే అమెరికాలో ఏమి జరుగుతుంది. ప్రస్తుతం అమెరికాలో నా ఇద్దరు మిత్రులు ఓ కమిషన్ విషయంలో పని చేస్తున్నారు. కమిషన్ ఫర్ వికరెన్యువల్, బిల్ క్లింటన్ దానిని ఏర్పాటు చేశారు. అందులో నామిత్రులు ఇద్దరు ఉన్నారు. వారీ మధ్యనే ఒక నివేధికను ఇచ్చారు. అందులో ఒకే వాక్యాన్ని మీతో పంచుకుంటున్నాను. 90 మిలియన్ల అమెరికన్ యువజనులు టెలివిజన్ వల్ల, సినిమా వల్ల చెడిపోయారు. 9 కోట్ల మంది అమెరికన్ యువకులు టెలివిజన్ మరియూ సినిమాల ఉచ్చులోపడి చెడిపోయారు. ఆ 9 కోట్లమందిలో 3కోట్లమంది నూటికి నూరుపాళ్ళు సిజోఫ్రినిక్‌గా మారిపోయారు. అంటే పిచ్చివాళ్ళు అయిపోయారు.

అదే నివేదికలో మరో భాగంలో మరో విషయం తెలియజేయబడింది. అది ఏమిటంటే అమెరికాలో ప్రపంచంలోనే అత్యధికంగా పాఠశాల చదువులు మధ్యలో ముగించే వారుంటారు. ప్రతి ఏడు ప్రతిఏటా అక్కడ దాదాపు ఆరున్నర లక్షల మంది విద్యార్థులు 9వ తరగతి ఫెయిల్ అవుతూవుంటారు. ప్రతి ఏటా అదే సంఖ్యలో పదవ తరగతి ఫెయిల్ అవుతూ వుంటారు. **గత పది ఏళ్ళలో అమెరికాకు చెందిన ఏ విశ్వ విద్యాలయంలోనూ, అమెరికాకు చెందిన ఏ విద్యార్థుడు కానీ, విద్యార్థిని కానీ, అగ్రస్థానాన్ని చేరుకోవటం అనేది జరుగనే లేదు. అమెరికా దేశీయులు కాక ఇతరులే అక్కడ యూనివర్శిటీలలో టాపర్స్‌గా వస్తూ వుంటారు. కారణం టెలివిజన్ ఇదే వారిని నాశనం చేసేసింది. అదే టెలివిజన్ ఇప్పుడు మీ ఇంట్లోకీ వచ్చి కూర్చుంది.** మీ పిల్లలకు ఇప్పటినుంచే చోలీకే పీచే క్యాహై అంటూ, తూచీస్ బడీహే మస్త్‌మస్త్ అని వింటూ వింటూ మీ పిల్లలు యువజనులు అవుతున్నారు. ఇకవారు ఏమి సాధించగలుగుతారు.

చివరగా ఒక్క విషయం మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ అని ఒక బాలుడు ఉండేవాడు. ఆయన ఒకరోజు సత్య హరిశ్చంద్ర నాటకం చూశాడు. హరిశ్చంద్ర నాటకాన్ని చూడకముందు ఆయన అబద్దాలు కూడా చెప్పేవాడు. అప్పుడప్పుడు దొంగతనాలు కూడా చేసేవాడు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా

తన ఆత్మకథలో రాసుకున్నాడు. అయితే హరిశ్చంద్ర నాటకాన్ని చూసిన రోజే ఆయన తీర్మానించుకున్నాడు. ఇక పై నేను ఎన్నడూ అసత్యం పలుకను, దొంగతనం చెయ్యను. జీవితాంతం సత్యమూ అహింసలలోనే జీవిస్తాను అని. కాబట్టి హరిశ్చంద్రుని నాటకాన్ని చూసి ఒక బాలుడు మహాత్మునిగా మారగలిగితే నేటి ఈ టెలివిజన్ సీరియల్స్ చూసి మన పిల్లలు ఎలా తయారవుతారో మనం అర్థం చేసుకోవచ్చు. ఒక్క క్షణం ఆలోచించండి. మీరు వినోదం కోసం ఏర్పాటు చేసుకున్న ఈ డిష్ యాంటినా ఈ కేబుల్ ఏదో ఒకనాడు మీకుటుంబంలోనే చిచ్చుపెట్టవచ్చు. ఈ రోజు బ్రిటన్ నుండి వస్తున్న వార్తలే రేపు మీఇళ్ళలోనూ వాస్తవాలు కావచ్చు మరింత ఆలస్యం కాకముందే మీరు మేలుకుంటే మంచిది.

నేను మీకు చివరగా చెప్పుకునేది ఒక్కటే మీరు ఈ గ్లోబలైజేషన్‌కు వ్యతిరేకంగా పోరాడదలుచుకునేటట్లయితే మీ ఇంటిలోని టెలివిజన్‌ను ఆపివెయ్యండి. మీ డిష్ యాంటినా కనెక్షన్ తీసివేయండి. దానివల్ల మీ ఇంట్లో మనశ్శాంతి, ప్రశాంతత పెరగవచ్చునేమోగానీ మరే విధమైన నష్టమూ జరుగదు. మీ పిల్లలు విద్యాధ్యయనంలో మరింత దృష్టి పెట్టగలుగుతారు. మీరూ మీ పిల్లల కోసం మరికొంత ఎక్కువ సమయం కేటాయించ గలుగుతారు. ఈ రోజు పరిస్థితి ఏమిటి. నాయనమ్మ మనవళ్ళు కలసి కూర్చుని టీవి చూస్తుంటారు. నాయనమ్మ మనవళ్ళకు కథలు చెప్పే తీరికలేదు. మనవడికి నాయనమ్మ చెప్పె కథలు వినే తీరికాలేదు. చక్కటి కథలు వినకుండా పిల్లల మానసిక పురోగతి సాధ్యంకాదు. పిల్లల యొక్క సక్రమమైన మానసిక పురోభివృద్ధి కోసం మంచి కథలు తప్పనిసరి అందుకే టీ.విని ఆపివేయండి. మీ మీ పిల్లలకు మంచి ఉత్తమమైన కథలు నేర్పించండి. బహుశా వారు రాబోయేకాలంలో ఉన్నతులైన భారతీయ పౌరులుగా తయారుకాగలరు.

ఈ ప్రపంచీకరణకు వ్యతిరేకంగా మిమ్మల్ని నేను అర్థిస్తున్నాను. నేను అడుగుతున్నది. ఓట్లను కాదు. వాటిని ఎప్పుడూ అడుగను కూడా నేను ఏదో ఒక పార్టీకి మేలు చేయటానికి ఇదంతా చెప్పటం లేదు. ఏ పార్టీ కూడా మనదేశహితంకోసం పాటు పడటం లేదు. అన్ని పార్టీలు తమ తమ స్వార్థపూరిత

ఉద్దేశ్యాలను నెరవేర్చుకోవటానికి అందు కోసమే అహర్నిశలూ కృషి చేస్తూ వున్నాయి. నేను మిమ్మల్ని ఒక్కటే అడుగుతున్నాను. మీమనసులోని దృఢమైన సంకల్పాన్ని అర్థిస్తున్నాను. అదే **బి.ఇండియన్. బై ఇండియన్ భారతీయులుగా ఉండండి. భారతీయ ఉత్పత్తులనే కొనండి.** ఇక నేను మీనుంచి ఆశించే రెండవ సంకల్పం మీరు మీ ఇళ్ళలో మీ టెలివిజన్లను ఆపివేయాలని బహుశా రాబోయే కాలంలో మనం ఈ పోరాటంలో విజయం సాధించగలం ఇదే ఆకాంక్షతోనూ నమ్మకంతోనూ మీ అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

ఫారిన్ ఎక్స్చేంజ్ రెగ్యులేషన్ యాక్ట్నాస్పెషలైజేషన్ 1989లో ముంబాయిలో మొట్టమొదటిసారిగా ఫెరాషడ్‌బీ స్క్రాప్డ్ అనే వ్యాసాన్ని వ్రాశాను. ఫారిన్ ఎక్స్చేంజ్ రెగ్యులేషన్ యాక్ట్‌ను తొలగించాలి అని, నేను ఎల్లప్పుడూ ప్రధానంగా తెలియజేసేది ఏమిటంటే, భారతీయులు ఏర్పాటు చేసే చట్టాలు ఎక్కువగా భారతీయులనే కట్టడి చేసేవిగా ఉంటాయి. ఇటువంటి నిబంధనలను తొలగించవలసిన అవసరం ఎంతో ఉంది. 1991లో మన్మోహన్‌సింగ్ గారు. ఫెరాఈజ్ బిఇంగ్ లిబరలైజ్డ్ అన్నప్పుడు విదేశీ మారకము యొక్క వినిమయ చట్టము సఫలీకృతం చేయబడింది. అని తెలియజేసినపుడు నాకు మొట్టమొదటగా దిగ్భ్రాంతిని కలిగించిన విషయం ఏమిటంటే భారతీయుల పట్ల విధానాలను సఫలీకృతం చేయటానికి బదులు, ప్రవాస భారతీయుల పట్ల విదేశీయుల పట్ల విధానాలను సఫలీకృతం చేయటం ఏమిటి. సడలింపులన్నీ వారికి, మనకు కాదు. ఇదే పరం పరకొనసాగుతూ వుంది. నేను మీకు ఒక విషయం తెలియజేస్తాను. దీనిని ప్యారడైమ్ కన్స్పిరసీ అంటారు. ఇదొక కుట్ర, ఇందులో భాగంగా జనులందరి దృక్పధాన్ని ఆలోచనా విధానాన్ని సంకుచితంగా చేయడం జరుగుతుంది. లేదా దానిని పూర్తిగా మార్చివేయడం జరుగుతుంది. ఇందుకు ఉదాహరణగా గత రెండు వందల సంవత్సరాలుగా ఆంగ్లేయులు మన మస్తిష్కాలలో ప్రతిష్టించిన విషయాన్ని మనం ఇక్కడ ప్రస్థావించవచ్చు.

అది ఏమిటంటే తెల్లదొరలు గొప్ప తెలివితేటలు గలిగిన వారు. వారు పుట్టినదే ప్రపంచం మీద ఆధిపత్యాన్ని చెలాయించటానికి అన్నట్లు, మనం

పరతంత్రులమై ఉన్నంతకాలం ఈ విషయాన్ని విశ్వశించాం నేటికి కూడా ఎవరైనా తెల్లవారు కనిపిస్తే వారి పట్ల ఎక్కడలేని మర్యాదలూ ప్రదర్శిస్తాం. భారతదేశం పట్ల ఎటువంటి కుట్రలు జరుగుతున్నాయి. అన్న దానిపట్ల విరామం లేకుండా ఎంతసేపైనా మాట్లాడుకోవచ్చు. అయితే ప్రస్తుతానికి ఒక విషయం తెలుసుకుందాం.

నేను ప్రభుత్వంలోనూ రిజర్వుబ్యాంక్‌లోనూ ఎంతో సీనియర్లను కలిసాను. పదిమంది అధికారులలో కనీసం ఒక్క అధికారి అయినా తప్పకుండా నిజమైన భారతీయతను కాంక్షించే వారై ఉంటారు. ఈ కుట్రలు పన్నుతున్నది. అమెరికన్ అన్న విషయం ఈ అధికారులకు తెలుసు ప్రపంచ బ్యాంక్, మరియు ఐ.యమ్.యఫ్. ఈ కుట్రలో సాధనాలన్న విషయమూ వారికి తెలుసు మన దేశానికి లక్షల కోట్లలో నష్టాన్ని కలిగించాలన్నదే వీరి పన్నాగం, బాంబే చార్టెడ్ ఎకౌంట్ సొసైటీ మరియూ చార్టెడ్ ఎకౌంట్స్ పత్రికలో ఉదహరించబడిన విషయాన్ని నేను ఇక్కడ ప్రస్తావిస్తున్నాను. **1991 జూన్‌లో మన్మోహన్ సింగ్‌గారు మన ఆర్థిక మంత్రికాక ముందు రూపాయి విలువ డాలరుకు 18 రూపాయల చొప్పున ఉండేది అటువంటిది. ఈ రోజు రూపాయి విలువ (1997లో) డాలరుకు 36 రూపాయలు** మనకు సులభంగా అర్థం కావటానికి గాను సామాన్యమైన గణాంకాలు మనం పరిగణంలోకి తీసుకుంటే అప్పట్లో మన విదేశీ మారకం 82 బిలియన్ డాలర్లు అంటే ఈ రోజు (1997) అది 120 బిలియన్ డాలర్లు అంటే మనం చెల్లించవలసిన రుణం 100బిలియన్ డాలర్లు ఉన్నదనుకోండి. అప్పటి పరిస్థితుల్లో 1800 బిలియన్ డాలర్లు చెల్లిస్తే సరిపోతుంది. అదే నేడు అయితే 3600 బిలియన్ డాలర్లు చెల్లించవలసి ఉంటుంది. మనం ఒకరూ పాయికూడా అధనంగా రుణం తీసుకోనప్పటికీ మనం చెల్లించవలసిన రుణం రెట్టింపు అయ్యింది. ఒక పేద దేశం నుంచి ధనిక దేశానికి ధనం ఎలా బదిలీ చెయ్యబడుతున్నది. అనటానికి ఇదొక చిన్న ఉదాహరణ.

ట్రాన్స్‌ఫర్ అఫ్ వెల్త్ ఫ్రమ్ పూర్ కంట్రీస్ టూరిచ్ కంట్రీస్ "పేద దేశాల నుంచి ధనిక దేశాలకు సంపద యొక్క బదిలీ" ఈ అంశంపై నేను ఎంతగానో వ్రాశాను. అయితే దుఃఖించవలసిన విషయం ఏమిటంటే వీటిని గురించి తెలుసుకునే వారు ఈ సత్యాలను గ్రహించే వారు చాలా తక్కువగా ఉన్నారు.

ఆర్థిక మంత్రికి బొంబాయి చార్టెడ్ ఎకౌంట్స్ తరపున ఈ విషయమై నివేధిక కూడా ఇవ్వటం జరిగింది. కానీ దీనిని చదివేవారు ఎవరు ఈ విషయాన్ని ఒక గొప్ప సీనియర్ అధికారి వద్ద ప్రస్తావించినపుడు ఆయన దీనిని అంగీకరిస్తూ తెలియజేశారు. అవును నిజమే ఇది అమెరికా యొక్క కుట్రయే అమెరికన్ కరెన్సీ రీవ్యాల్యూయేషన్ కావటానికీ ముడి సరుకులు సరఫరా చేసే దేశాల యొక్క కరెన్సీ డీవ్యాల్యూయేషన్ కావటానికీ ఈవిధంగా చెయ్యటం జరుగుతుంది. ఈవిధమైన ప్రక్రియతోటే అమెరికాకు సంపద బదిలీ చేయబడుతుంది. ఈ విషయాన్ని నిర్ధారిస్తూ ఎంతైనా చెప్పుకోవచ్చు.

అయితే నేను మీకు విన్నవించేది ఏమిటంటే మన రాజీవ్ దీక్షిత్ గారు చెప్పినది నూటికి నూరుపాళ్ళు నిజం వారే ప్రస్థావించినట్లుగా మూర్ఖులు మనదేశంలో మెజారిటీ ఎక్కువగా ఉంది. అధిక సంఖ్యాకులు శ్రమించటానికి ఇష్టపడరు. వారి బలహీనతల కారణంగా వారినే పూర్తిగా దోచుకోవటం జరుగుతుంది. తాము నెరవేర్చవలసిన బాధ్యతను బుజాలకెత్తు కోవడానికి సిద్ధపడని ఈ మూర్ఖులు కేవలం అవకాశవాదులై, సోమరులై, మన పూర్వజన్మల పాపాల ఫలితంగా మనం ఈ కష్టాలను అనుభవిస్తూ వున్నాం. మనల్ని రక్షించటానికి భగవంతుడే దిగి వస్తాడు. అని చేతకాని వారిలా ఎదురు చూస్తూ వుంటారు. చైతన్య విహీనమైన భావాలతో కూడుకున్న వ్యక్తులతో కూడిన దేశం ఎప్పటికీ పురోగమించదు. మన రాజీవ్ దీక్షిత్ వంటి ఎందరో సంఘసంస్కర్తలు ఈ రోజు సమాజంలోకి అడుగిడవలసిన అవసరం ఉంది. మనమే స్వయంగా ఆ బాధ్యతను బుజాలకెత్తుకోగలిగితే కనీసం అటువంటివారికి మనం సంపూర్ణ సహకారాన్ని అందించిన వారం అవుతాము.

ఇదిగో ఈస్టిండియా కంపెనీ

దాదాపు 400 సం.రాల క్రితం భారతదేశానికి వ్యాపార నిమిత్తం ఒక విదేశీ కంపెనీ వచ్చింది. ఆ కంపెనీ పేరు ఈస్టిండియాకంపెనీ ఇది ఇంగ్లాండ్‌కు చెందిన కంపెనీ ఇంగ్లండ్ రాజు భారతదేశంలో వ్యాపారం చేసుకోవటానికి అని ఈ కంపెనీకి చాప్టర్ తీసుకుని ఈస్టిండియా కంపెనీ మనదేశానికి వచ్చింది. ఆ సమయంలో మనదేశాన్ని మొగల్ చక్రవర్తి ఔరంగజేబు పరిపాలిస్తూ ఉండేవాడు. ఈ కంపెనీ అధికారులు తమ వ్యాపార కేంద్రాన్ని తయారు చేసుకోవటానికిగాను మొట్టమొదట సూరత్‌లో కొంత భూమిని తీసుకున్నారు. మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సూరత్‌లో కొంత భూమిని వేరే వారికి జాగీరుగా ఇచ్చి ఈస్టిండియా యొక్క వ్యాపార కేంద్రాన్ని మొట్టమొదటగా ప్రారంభం చేశాడు. వ్యాపారం కోసం పరిశ్రమల కోసం మనదేశంలో అడుగు పెట్టి సూరత్‌లో వారి కంపెనీ వ్యాపారం ప్రారంభమైనది. అది క్రమక్రమంగా వృద్ధి చెంది సూరత్ అంతటా విస్తరించింది. అది మొట్టమొదట ఈస్టిండియా కంపెనీ సూరత్ మార్కెట్ మొత్తాన్ని సూరత్ బజారు అంతటినీ ఆక్రమించుకున్నది. అదే పద్దతిలోనే ఈస్టిండియా కంపెనీ భారతదేశంలోని పెద్దపెద్ద నగరాలు అన్నింటిలోనూ తమ వ్యాపార సంస్థలను తెరచి నగరాలన్నింటినీ కూడా ఆక్రమించుకుంది. వ్యాపారం పేరుతో వచ్చి క్రమక్రమంగా ఆ నగరాన్ని అంతటినీ ఆక్రమించటం అనే పద్దతి మద్రాసులో చేసింది, కలకత్తాలో చేసింది, ఆగ్రాలో చేసింది, ఢిల్లీలో చేసింది. అలా క్రమక్రమంగా భారతదేశంలోని పెద్ద నగారలన్నింటి లోనూ చేసింది.

ఈస్టిండియా వ్యాపారాలు స్థాపించిన నగరాలు అన్నీ భారతదేశానికి చెందినవి. అయినప్పటికీ అవి ఒక్కొక్కటిగా ఆ కంపెనీ హస్తగతమయ్యాయి. 150 సంవత్సరాల వరకూ వ్యాపారం పేరుతో ఈ కంపెనీ మనదేశంలో తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తూ పోయింది. 1750 వరకూ వ్యాపారం పేరుతో మనదేశంలో విస్తరిస్తూ పోయిన ఈ కంపెనీ 1757 ప్లాసీ యుద్ధం తరువాత ఇక భారతదేశమంతా తన సొంతం అయినట్లుగా భావించింది. అలాగే ప్రకటించింది కూడా. 1757 నుంచి 1815 వరకూ ఈస్టిండియా కంపెనీ

మనదేశాన్ని దారుణంగా కొల్లగొట్టింది. ఈకంపెనీ పైకి మాత్రం వ్యాపారం పేరుతో వచ్చింది నిజానికి వీరు వచ్చింది. మన దేశాన్ని దోచుకోవటానికి.

ఎందుకంటే ప్రపంచం అంతటికీ తెలుసు పైగా చరిత్రలో కూడా ఇందుకు ఆధారాలు ఉన్నాయి. 17వ శతాబ్ధం ప్రారంభం నాటికి భారతదేశం ప్రపంచంలోనే అత్తున్నతమైన వాణిజ్య పారిశ్రామిక కేంద్రంగా వెలసిల్లినది. 17వ శతాబ్ధం ప్రారంభం నాటికి మనదేశం వస్తువుల అమ్మకాలలో ప్రపంచంలో అగ్రస్థానంగా నిలిచింది. ఎగుమతులలో కూడా అగ్రస్థానంలో నిలచింది. సంపద, డబ్బు, మూల ధనం, మనదేశంలో అత్యధికంగా ఉండేవి. ఈస్టిండియా కంపెనీ ద్వారా వ్యాపారానికి వారు ఇక్కడికి రాలేదు. దేశ సంపదను దోచుకోవటానికి ఇక్కడకు వచ్చారు. ప్రతిచోటా చిన్నచిన్న రాజులూ, మహారాజులతో మైత్రీ బందాలు పెంచుకొవటం పేరుతో, ఒప్పందాలు కుదుర్చుకునే పేరుతో క్రమక్రమంగా వారి రాజ్యాలను ఆక్రమించుకోవడం ద్వారా మన సంపద అంతా ఆంగ్లేయుల వద్దకు పోయింది. ఇక మరికొన్ని ఇతర సామ్రాజ్యాలలోఎక్కడ అయితే వారు ఒప్పందాలు కుదుర్చుకోలేక పోయారో ఎక్కడెక్కడ జనులు సంఘటితమై వారిని ఎదుర్కొన్నారో అటువంటి చోట్ల జనులను దండించి, శిక్షించి, చంపి, కొట్టి తమదారిలోకి తెచ్చుకునేలా చేశారు. తమదిగా చెప్పుకునే చట్టం పేరుతో అక్కడి సంపదను దోచుకున్నారు.

అలా ఈస్టిండియా కంపెనీ 150 ఏళ్ళలో మొదట 17వ శతాబ్ధం ప్రారంభం నుంచి 1750-1760 వరకు వ్యాపారం పేరుతో అ తరువాత ఒక ప్రణాళికాబద్ధమైన పేరుతో మన దేశాన్ని దోచుకున్నారు. ఈస్టిండియా కంపెనీ మన దేశానికి వచ్చినపుడు కేవలం 50 వేల పౌండ్లు మాత్రమే తీసుకువచ్చింది. అలా వచ్చి 1757-1815 మధ్య కాలంలో భారత దేశం నుంచి దాదాపు 15 వందల కోట్ల సంపదను ఇంగ్లాండ్‌కు తరలించింది. అంటే ప్లాసీ యుద్ధం జరిగిన సమయం నుంచి వాటర్‌లూ యుద్ధం జరిగిన సమయం వరకు 1757 నుండి 1815 వరకూ మనదేశానికి చెందిన 15 వందల కోట్ల రూపాయల సంపద ఇంగ్లాండ్‌కు చేరినది. ఈస్టిండియా కంపెనీ పేరుతో.

ఇక తరువాత కాలంలో తరలించిన సంపదను చూస్తే సరాసరి ప్రతి ఏటా దాదాపు 50 నుండి 60 కోట్ల రూపాయల సంపద భారతదేశం నుంచి ఇంగ్లాండుకు చేరసాగింది. ఈస్టిండియా కంపెనీ మనదేశంలో చేసినదంతా ఓపెన్ మార్కెట్ పేరుతో, బహిరంగ వ్యాపారం పేరుతో ఈదేశాన్ని దోచుకోవటానికి, ఈ కంపెనీ మరియూ దాని ప్రభుత్వం రకరకాల చట్టాలు అమలు చేశాయి. ఆంగ్లేయ ప్రభుత్వం ఇంగ్లాండులో రకరకాల చట్టాలు రూపొందిస్తూ వుండేది. ఆచట్టాలను అనుసరించి ఈస్టిండియా కంపెనీ మనదేశాన్ని రకరకాలుగా దోచుకుంటూ ఉండేది. ఉదాహరణకు 1813లో బ్రిటీష్ పార్లమెంట్ ఆంగ్లేయుల చట్టసభ చార్టర్ ఆఫ్ రీట్రేడ్‌ను ఆమోదించింది. ఈస్టిండియా కంపెనీకి ప్రతి 20 ఏళ్ళకు ఒకసారి చార్టర్‌ను ఇస్తూ ఉండేవారు అలా 20 ఏళ్ళకు ఒకసారి లభించే ఆ చార్టర్స్ అధికార పత్రాల పేరుతో మనదేశంలో తన సామ్రాజ్యాన్ని బలోపేతం చేస్తూ పోయేది. విస్తరిస్తూ పోయేది. అటువంటిదే ఒక అధికార పత్రాన్ని ఒక చార్టర్‌ను ఇంగ్లండ్ పార్లమెంటు ఈస్టిండియా కంపెనీకి ఇచ్చింది. 1813లో జారీ చేయబడిన ఆ అధికార పత్రం ద్వారా భారతదేశంలో ఈస్టిండియా కంపెనీకి అన్ని రకాలైన సౌకర్యాలు అన్ని రకాలైన అధికారాలు అందించబడ్డాయి. అసౌకర్యాలను అధికారాలను మనదేశాన్ని మరింత దోచుకోవటానికి ఉపయోగించింది.

కాబట్టి 1757 నుండి 1815 వరకు ఎంతగా అయితే మన దేశం దోచుకోబడిందో అంతకు ఎన్నో రెట్లు ఎక్కువగా 1813 తరువాత మనదేశం కొల్లగొట్టబడింది. ఆ దోపిడీ పరిణామంగానే ఏదేశమైతే 17వ శతాబ్ధం ప్రారంభంలో ప్రపంచంలోనే అత్యధికంగా ఎగుమతులు చేసే దేశంగా పేరు పొందినదో ఎంతో సంపద కలిగిన, సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన దేశంగా మారి పోయినదో, 1890 నాటికి ఒక బీద దేశంగా మారి పోయినది. 1813లో జారీ చేయబడిన అధికార పత్రం ద్వారా పొందిన అధికారాలను ఉపయోగించుకుని ఈస్టిండియా కంపెనీ మనదేశంలో వైభవోపేతంగా వెలసిల్లిన వస్త్ర వ్యాపారాలను ధ్వంసం చేసింది. వస్త్ర పరిశ్రమతో పాటుగా మనదేశంలో అభివృద్ధి చెందిన మరి ఎన్నో పరిశ్రమలను ఈస్టిండియా కంపెనీ అధికారులు నాశనం చేసి ఈ

వ్యాపార రంగాలను తమదైన పద్ధతులలో స్థాపించారు. కేవలం తమ స్వార్ధం కోసం తమ దోపిడిని కొనసాగించటం కోసం ఇలా 1813 నుంచి 1890 మధ్య కాలంలో జరిగిన దోపిడీ 1757 నుంచి 1813 మధ్యలో జరిగిన దోపిడీ కంటే ఎన్నోరెట్లు ఎక్కువ.

ఇలా దోపిడీ చెయ్యబడిన ధనమే ఇంగ్లండ్‌కు చేరడంవల్ల, లండన్‌కు చేరడం వల్ల అదే ధనంతో ఇంగ్లండ్ పారిశ్రామిక విప్లవాన్ని సాధించినది అని ఎందరో చరిత్రకారులు ఈ విధంగా విశ్లేషించారు. భారత దేశం ఈ విధంగా దోపిడీకి గురికాకుండా ఉండి ఉంటే బహుశ ఇంగ్లండ్‌లో పారిశ్రామిక విప్లవం వచ్చే అవకాశమే ఉండి ఉండేది కాదు. కాబట్టి ఆంగ్లేయులు మనదేశాన్ని దోచుకోవటానికి వచ్చారు. మన సంపదను కొల్లగొట్టడానికి వచ్చారు. వాస్తవం ఏమిటంటే 14-15వ శతాబ్దకాలం నాటికి ఇంగ్లండ్ సంపన్నమైన దేశంగా ఎప్పుడూ పరిగణించబడలేదు. అదొక బీదదేశం, సంపదలేని ఏ విశేషములేని దేశం, భారతదేశం నుంచి ఇంగ్లాండ్‌కు చెందిన సంపదతోటే అది ఒక సంపన్న దేశంగా తయారయ్యింది. అదే సంపద వల్ల అక్కడ పారిశ్రామిక విప్లవం ప్రారంభమైంది.వారు సాంకేతిక రంగంలో అడుగుపెట్టగలిగారు. ఇలా ఒక ప్రక్క భారతదేశం నాశనమవుతూ ఉంటే మరో ప్రక్క ఇంగ్లాండ్‌లో వైభవం పెరుగసాగింది. ఈ విధంగా భారతదేశాన్ని పేద దేశంగా చేసి ఇంగ్లాండ్‌ను ధనిక దేశంగా చేసే కార్యక్రమాన్ని అమలు చేసింది ఈస్టిండియా కంపెనీ.

ఈ తతంగమంతా దేశ ప్రజల కళ్ళుగప్పి స్వేచ్ఛా వ్యాపారం పేరుతో చేసింది ఈ విధంగా మన దేశాన్ని భానిస దేశంగా మార్చటానికి ఈస్టిండియా కంపెనీ వచ్చిందని తెలియటానికి మనకు చాలా సమయం పట్టింది. 1857 వరకూ మన దేశంలో ఈ కంపెనీ పరిపాలన కొనసాగింది 1858 నుంచి వీరి స్థానంలోనే నేరుగా ఆంగ్లేయ ప్రభుత్వమే స్థాపించబడింది. అప్పుడు ఇక్కడ ప్రజలకు విషయం అర్ధమైంది. ఆంగ్లేయులు మనదేశానికి వ్యాపారం కోసం రాలేదు. మనదేశాన్ని దోచుకోవటానికి వచ్చారు అని, ఆ దోపిడీకి వ్యతిరేకంగా దేశ జనులు ఏకం కాసాగారు. దేశ ప్రజలు చైతన్యవంతులు అవ్వసాగారు. దేశ

ప్రజలు చైతన్యవంతులు కావడంతో మనదేశంలో గొప్ప స్వాతంత్ర్య పోరాటం మొదలయ్యింది. 1857లో అది ప్రారంభం అయింది. నిజానికి ఈ స్వతంత్ర ఉద్యమపోరాటం మనదేశంలో చిన్నస్థాయిలో అక్కడక్కడ అప్పుడప్పుడూ జరుగుతూ ఉండేది. శక్తి సామర్థ్యాలు ఉన్నవారు అవకాశం ఉన్నప్పుడల్లా ఈ పోరాటాన్ని కొనసాగించేవారు. అదనుచిక్కినప్పుడల్లా ఆంగ్లేయులను దండిస్తూ ఉండేవారు.

అయితే 1819 తరువాత దేశమంతటా ఒక తిరుగుబాటు నినాదం ఊపందుకుంది. ఆ ఉద్యమం 1890 నాటికి మరింత బలోపేతం అయ్యింది. 20వ శతాబ్ధి ప్రారంభంలో మనదేశంలో స్వాతంత్ర్య ఉద్యమం ఉధృతంగా కొనసాగింది. 1905లో ఆంగ్లేయులు లార్డ్‌కర్జన్ బెంగాలును రెండుగా విభజించాడు. దానికి వ్యతిరేకంగా దేశమంతటా స్వతంత్ర్య పోరాటం జరిగింది. అది ఎంత ఉధృతంగా జరిగినది అంటే 1911లో ఆంగ్లేయ ప్రభుత్వం బెంగాలు విభజనను వెనకకు తీసుకుంది. ఇలాంటి విషయం చరిత్రలో చాలా అరుదుగా జరుగుతూ వుంటుంది. ఇదే స్వాతంత్ర్య పోరాటం దేశ ప్రజలందరినీ ఏకం చేసే మహాత్కార్యాన్ని చేసింది.

మనదేశానికి చెందిన మహానాయకులు లోకమాన్యతిలక్, గోపాలకృష్ణగోఖలే, మహాత్మాగాంధీ, గాంధీ కంటే ముందు దయానంద సరస్వతి, దయానంద సరస్వతి వారి స్థాయిలోనే దివ్య విభూతులుగా పరిగణించదగిన మహోన్నత నాయకులు మన దేశంలో భయలుదేరినపుడు ఈ ఉద్యమం కోసం మన దేశ ప్రజలందరూ ఒక్కటయ్యారు ఇందుకు తోడుగా ఈ దేశంలో చంద్రశేఖర్ ఆజాద్, భగత్‌సింగ్, కుటీరాం బోస్, సుభాస్ చంద్రబోస్, తాంతియా తోపే, ఝాన్సీలక్ష్మీ భాయి వంటి మహా వీరులెందరో ఈ స్వాతంత్ర్య పోరాటంలో వివిధ సమయాలలో క్రియాశీలకంగా పాల్గొంటూ వచ్చారు. ఈ మహాయజ్ఞానికి సమిధలు సమర్పించుకుంటూ వచ్చారు. ఒక సుధీర్ఘ పోరాటం తరువాత 1947లో మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. 1857 నుంచి 1947 వరకూ 90 ఏళ్ళపాటు పోరాడిన ఫలితమది, అంతకు పూర్వం కూడా పోరాటాలు జరిగినప్పటికీ 1857 నుంచి 1947 మధ్యకాలం మనదేశ స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో అత్యంత ప్రధానమైనది.

1947లో మనం స్వాతంత్ర్యాన్ని పొందాం, ఈస్టిండియా కంపెనీ నుంచి ఆంగ్లేయుల భానిసత్వం నుంచి అయితే ఈ రోజు మన దౌర్భాగ్యం ఏమిటంటే బాధపడవలసిన విషయం ఏమిటంటే, స్వాతంత్ర్యం వచ్చిన 50 ఏళ్ళ తరువాత తిరిగి ఈ దేశంలోకి వేలకొద్దీ విదేశీ కంపెనీలు వచ్చాయి. మొదట ఒక్క ఈస్టిండియా కంపెనీ వచ్చింది. అది మనదేశాన్ని రెండున్నర శతాబ్ధాలపాటు ఇష్టారాజ్యంగా పరిపాలించి దోచుకుంది ఒక అభివృద్ధి చెందిన దేశాన్ని అడుక్కునే దేశంలా చేసింది. అటువంటిది ఇప్పుడు నాలుగు వేల కంపెనీలకు పైగా విదేశాల నుంచి దోచుకోవటానికి వచ్చాయి. 1991 తరువాత మన దేశంలో ఒక క్రొత్తనినాదం పుట్టుకొచ్చింది. ప్రపంచీకరణకు సంబందించి ఉదారీకరణకు సంబందించి గ్లోబలైజేషన్ అని లిబరలైజేషన్ అని.

ఈ ఉదారీకరణ, ప్రపంచీకరణ తరువాత మనదేశంలోకి వస్తున్న విదేశీ కంపెనీల సంఖ్య బాగా పెరిగింది. 1947 నుంచి 1991 మధ్య కాలంలో మన దేశంలోకి ఎన్ని విదేశీ కంపెనీలు వచ్చాయొ అంతకంటే ఎంతో ఎక్కువ సంఖ్యలో 1991 నుంచి 1996 మధ్యలో మనదేశానికి విదేశీ కంపెనీలు వచ్చాయి. వేలకు వేల విదేశీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోవటం జరిగింది. మన దేశంలో రాజకీయ వ్యవస్థ మొత్తము విదేశీ కంపెనీలకు తివాచీలు పరచి పని చేస్తున్నట్లుగా కనిపిస్తుంది. ఏవ్యక్తి మనదేశానికి ప్రధాన మంత్రి అయినా ఆర్ధిక మంత్రి అయినా, లేదు. ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినా చేసే మొట్టమొదటి పని విదేశీ కంపెనీలకు ఆహ్వానం పంపటం, లేదు. విదేశాలకు వెళతాడు, లేదు. భారతదేశంలోనే ప్రకటన జారీ చేస్తాడు. విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తాము ప్రకటిస్తాడు ఇష్టం వచ్చినట్లు దోచుకొవటానికి అని, దేశాన్ని అప్పనంగా అప్పుజెప్పటం జరిగినది.

17వ శతాబ్ధి ప్రారంభంలో ఔరంగజేబు ప్రభుత్వం ఈస్టిండియా కంపెనీకి వ్యాపారార్ధం స్థలాన్ని ఇవ్వటం ద్వారా ఏ పొరబాటు జరిగిందో అదే పొరబాటు ఇక్కడ పునరావృతం చేయబడుతుంది. ఈస్టిండియా కంపెనీని పోలిన కంపెనీలను ఈస్టిండియా కంపెనీ కంటే శక్తివంతమైన ఎన్నో బహుళ జాతీయ సంస్థలను

మన దేశంలోకి ఆహ్వానించటం జరుగుతుంది. ఇలా విదేశీ కంపెనీలను పిలిపించటానికి కారణాలుగా వారు కొన్ని హేతువులు చెబుతూ వుంటారు.

మనదేశంలో విదేశీ కంపెనీలను సమర్ధించేవారు కొన్ని హేతువులను చూపెడుతూ వుంటారు.

వాటిలో వారు చెప్పే మొదటి హేతువు ఏమిటంటే మనదేశంలోకి బహుళజాతి కంపెనీలు వస్తే మనదేశానికి పెట్టుబడులు వస్తాయి. డబ్బు వస్తుంది. ఎందుకంటే మనదేశంలో పెట్టుబడి తక్కువగా ఉంది సంపద తక్కువగా వుంది అని. వారు చెప్పే రెండవ కారణం ఏమిటంటే మనదేశానికి విదేశీ కంపెనీలు వచ్చినట్లయితే సాంకేతిక ప్రమాణాలు మెరుగు అవుతాయి. క్రొత్త సాంకేతిక పరిజ్ఞానం లభిస్తుంది. దీనితోటే మనదేశంలో నాణ్యమైన వస్తువులు లభిస్తాయి. అనివారి వాదన. ఇక వారు చెప్పే మూడవ కారణం విదేశీ కంపెనీలు వచ్చినట్లయితే మనదేశంలో నిరుద్యోగం ఎక్కువగా ఉంది. దీని వల్ల పేదరికం కూడా దూరం అవుతుంది. ఇక వారు చెప్పే నాలుగవ కారణం విదేశీ కంపెనీలు మనదేశానికి ఉన్నత సాంకేతికత అందించటం వలన నాణ్యమైన వస్తువులను ఉత్పత్తి చెయ్యటం వలన మన దేశం యొక్క ఎగుమతులు ఎంతో వేగంగా పెరుగుతాయి. ఈ నాలుగు హేతువులను మనం పరిశీలించాలి.

భారతదేశంలోని అన్నీ పరిశోధన సంస్థల ద్వారా వేరు సమయాలలో చేయబడిన పరిశోధనలను బట్టి భారత ప్రభుత్వానికి చెందిన మంత్రులు వివిధ ప్రశ్నలకు ఇచ్చిన జవాబులను బట్టి మనకు తెలిసే విషయాలు ఏమిటంటే ఏకారణాల వల్ల విదేశీ కంపెనీలను ఆహ్వానించటం జరుగుతోందో ఆకారణాలు ఏ మాత్రం నెరవేరడం లేదు. ఉదాహరణకు ఈ మధ్యనే పార్లమెంటులో ఒక ప్రశ్న వేయడం జరిగింది. విదేశీ కంపెనీల ద్వారా గత ఐదు ఆరు సంవత్సరాలలో మనదేశానికి ఎంత మొత్తంలో పెట్టుబడులు వచ్చాయి. ఎప్పటి నుంచి అయితే ఈ ఉదారీకరణ, ప్రపంచీకరణ ప్రారంభం అయ్యిందో విదేశీ కంపెనీలను ఆహ్వానించటానికిగాను సకలమైన రాయితీలు ఇవ్వబడ్డాయో అప్పటి నుంచి ఎంత పెట్టుబడులు వచ్చాయి. ఈ ప్రశ్న చట్ట సభలో వెయ్యటం జరిగింది. ఈ

ప్రశ్నకు సమాధానంగా భారత ప్రభుత్వంలో సంబంధిత శాఖకు చెందిన మంత్రివర్యులచే ఇవ్వబడిన సమాధానాన్ని బట్టి మన ముందుకు వచ్చే గణాంకాలు ఏమిటంటే 1991 జులై మాసం నుంచీ 1996 నవంబర్ మాసం వరకు ఈ దేశానికి విదేశీ పెట్టుబడుల రూపంలో 92 వేల 556 కోట్లకు చెందిన విదేశీ పెట్టుబడులకు చెందిన అభ్యర్థనలను స్వీకరించబడటం జరిగినది. అయితే ఈ 92 వేల 556 కోట్ల చెందిన ప్రతిపాదనలలో వాస్తవంగా అమలులోకి వచ్చిన ప్రతిపాదనలు ఎన్ని అంటే విదేశీ పెట్టుబడులకు చెందిన ఎన్ని ప్రతిపాదనలు ఆమోదించబడ్డాయా అవన్నీ వాస్తవంగా అమలు చేయబడ్డాయా అని ప్రశ్నిస్తే అందుకు సమాధానం కాలేదు అని వచ్చింది.

నిజానికి జరిగేది ఏమిటంటే ఎన్ని ప్రతిపాదనలు అయితే స్వీకరించబడతాయో ఎన్ని ప్రతిపాదనలు అయితే ఆమోదించబడతాయో భారత ప్రభుత్వం ఎన్ని ప్రస్తావనల పై సంతకం చేస్తుందో అంతకు చాలా తక్కువ సంఖ్యలో ఈ ప్రతిపాదనలు అమలు చేయబడతాయి అంటే వాస్తవంగా మనదేశానికి వచ్చే పెట్టుబడుల మొత్తం చాలా తక్కువగా ఉంటుంది. కాబట్టి భారత ప్రభుత్వమే చెప్పే లెక్కల ప్రకారం 1991 నుంచి 1996 మధ్యలో 92 వేల 556 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలపై సంతకం చేయబడితే అందులో మనదేశానికి వాస్తవంగా వచ్చిన విదేశీ పెట్టుబడులు మొత్తం కేవలం 19 వేల 469 కోట్లు మాత్రమే అంటే ఆమోదించబడిన పెట్టుబడులు మొత్తంలో వాస్తవంగా అందిన పెట్టుబడుల మొత్తం కేవలం 20 శాతం మాత్రమే దీన్ని బట్టీ మనం అర్థం చేసుకోవచ్చు విదేశీ పెట్టుబడుల గురించి ఎంత గొప్పలు చెప్పుకుంటారో అంత కంటే చాలా తక్కువగా మనకు పెట్టుబడుల వస్తాయని. దీనినే మరో విధంగా చెప్పాలంటే విదేశీ పెట్టుబడులకు సంబందించి ఆమోదించబడిన ప్రతిపాదనలలో 5వ వంతు మాత్రమే వాస్తవంగా అమలు చేయబడతాయి.

ఇక మరొక వాస్తవం ఏమిటంటే ఈ 19వేల 469 కోట్ల పెట్టుబడి ఏ పద్దతిలో వచ్చింది. అది ఏరూపంలో వుంది. అంటే మనకి అర్థమయ్యే విషయం ఏమిటంటే ఇలా వచ్చిన పెట్టుబడుల మొత్తంలో అత్యధిక శాతం పెట్టుబడి

ద్రవ్య సంబంధమైన పెట్టుబడి ద్రవ్య సంబంధమైన పెట్టుబడి అంటే షేర్ మార్కెట్లు. అంటే ఈ మార్కెట్ జూదంలో ఉండే ధనరాశి అంటే ఈ షేర్ మార్కెట్‌లో ఈ మార్కెట్ జూదంలో ఉంచబడే ద్రవ్య సంబంధమైన పెట్టుబడులలో ఉత్పాదకత పెరుగదు. ఉద్యోగ అవకాశాలు పెరుగవు. ద్రవ్య సంబందమైన పెట్టుబడి షేర్ల కొనుగోలుపై వెచ్చించబడుతుంది. ఈ మార్కెట్ జూదంలో వెచ్చించబడుతుంది. కనుక భారతదేశానికి వాస్తవంగా వచ్చిన పెట్టుబడిలో అత్యధిక భాగం ఈ మార్కెట్ జూదంలో వెచ్చించిబడింది. అందుకే ఆ పెట్టుబడిలో మనదేశానికి వొరిగిన మేలు అంటూ ఏదీ లేదు. గత 5-6 ఏళ్ళలో పెట్టుబడితో మన దగ్గర ఉత్పాదకత పెరిగినదీ లేదు ఉద్యోగావకాశాలు పెరిగినదీ లేదు. ఇది హాట్ మనీ రూపంలో వచ్చింది. ఇలా వచ్చిన హాట్ మనీ ఒకప్పుడు ఒక దేశంలో ఉండవచ్చు మరొకప్పుడు ఇంకో దేశానికి పొవచ్చు ఏ విదేశీ కంపెనీలు మనదేశంలోని షేర్ మార్కెట్‌లో తన పెట్టుబడిని ఉంచాయో ఏ విదేశీ ఆర్థిక సంస్థలు మనదేశం యొక్క ఈ షేర్ మార్కెట్‌లో మార్కెట్ జూదంలో ధనరాశిని ఉంచాయొ వారికి భారత దేశంలో కంటే ఈ వ్యాపారం హాంకాంగ్‌లో మెరుగ్గా ఉందనిపించినా లేదూ చైనాలో మెరుగ్గా ఉందనిపించినా లేదూ తైవాన్‌లో మెరుగ్గా ఉందనిపించినా లేదా మరేదైనా దేశంలో మార్కెట్ మెరుగ్గా ఉందని అనిఫించినా ఆ మొత్తం అక్షణమే ఆదేశానికి తరలించబడుతుంది. ఉత్పత్తి కోసముగానీ, ఉపాధి అవకాశాలు పెంచడంకోసము గానీ, ఈ పెట్టుబడి వెచ్చించకపోవడం వల్ల మనదేశానికి కలిగే ప్రయోజనం ఏమీ లేదు.

కాబట్టి విదేశీ పెట్టుబడుల పేరుతో ఇంత పెద్ద మోసం జరుగుతూ వుంది. విదేశీ పెట్టుబడి అన్నపేరుతో మన దేశానికి కలిగే ప్రయోజనం ఏమీ లేదని ప్రభుత్వం చెప్పే లెక్కలే నిర్ధారించాయి. ఒక ప్రక్క ఎంత విదేశీ ధనరాశి మనదేశానికి వస్తుందో అంతకు ఎన్నో రెట్లు అధికమైన ధనం మనదేశం నుంచి బయటకు పోతుంది. ప్రభుత్వం యొక్క రిజర్వు బ్యాంకు విడుదల చేసిన గణాంకాల ప్రకారమే 1981 నుంచి 1989 మధ్యకాలంలో భారతదేశానికి అందిన మొత్తం విదేశీ పెట్టుబడి 11,453 కోట్లు. మరో ప్రక్క ఇదే కాలపరిధిలో అంటే 1981

నుంచి 1989 మధ్యలోనే మనదేశం నుంచి బయటకు వెళ్ళిన ధనరాశి 13,930 కోట్లు అంటే 11,453 కోట్లు వచ్చింది. 13,930 కోట్ల రూపాయల ధనరాశి డాలర్ల రూపంలో మనదేశం నుండి బయటకు పోయింది. ఇదే విధంగా జూలై 1991 నుంచి నవంబర్ 1996 మధ్యలో భారతదేశానికి వచ్చిన విదేశీ ధనరాశి 19,469 కోట్ల రూపాయలు అయితే ఇదే కాలంలో దాదాపు 34,240 కోట్ల రూపాయల ధనరాశి భారతదేశం నుంచి బయటకు పోయింది. జూలై 91 నుంచి నవంబర్ 96 మధ్యలో ఎంత మొత్తం విదేశీ పెట్టుబడులకు సంబంధించిన ప్రతిపాదనలు ఆమోదించబడ్డాయో, వాటిలో కేవలం 20 శాతం ప్రతిపాదనలకు చెందిన పెట్టుబడులు మనదేశానికి రాగా, మన దేశానికి వచ్చిన పెట్టుబడుల కంటే దాదాపు రెట్టింపు ధనరాశి మన దేశం నుంచి బయటకు పోయింది.

కాబట్టి విదేశీ పెట్టుబడులకు సంబంధించిన తప్పుడు ప్రచారాలలో మనదేశాన్ని దారుణంగా మోసం చేసి విదేశీ కంపెనీల కోసం మన తలుపులు బార్లా తెరవడం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా విదేశీ కంపెనీల ద్వారా జరిగేది. ఇదే విదేశీ కంపెనీలు చాలా తక్కువ పెట్టుబడితో ఒక దేశానికి ప్రవేశిస్తాయి. అంతకు ఎన్నో రెట్లు అధిక లాభాన్ని ఆ దేశం నుంచి గడించి తీసుకు వెళతాయి. మనదేశంలో కూడా ఈ విదేశీ కంపెనీలు ఎంత పెట్టుబడితో వస్తాయి ఎంత ధనరాశిని తీసుకువస్తాయి. ఎంత ధనరాశిని తీసుకువెళతాయి అన్న గణాంకాలు మనకు లభిస్తూ వున్నాయి. సాధారణంగా ఒక విదేశీ కంపెనీ ఎంత పెట్టుబడిని మనదేశంలో పెడతుందో అంతకు మూడురెట్లు మూలధనాన్ని మనదేశం నుంచి మొదటి సంవత్సరంలోనే సంపాదించి తీసుకువెళుతుంది. వాస్తవంగా జరిగేది ఏమిటంటే ఏదైనా విదేశీ కంపెనీ మనదేశంలో వ్యాపారం చెయ్యటానికి వచ్చినపుడు అది పెట్టే ఇనీషియల్ పేడమ్ క్యాపిటల్ ఏదయితే ఉంటుందో అంటే ప్రారంభ స్థాయిలో అది పెట్టే పెట్టుబడి ఏదైతే ఉంటుందో అది మొత్తం పెట్టుబడిలో కేవలం 5 శాతం మాత్రమే అయి ఉంటుంది. తక్కిన 95 శాతాన్ని అవి మన దగ్గర నుండీ సంపాదిస్తాయి ఎలాగంటే.

అవి షేర్ బజారులో షేర్‌లను ఫ్లోట్ చేస్తాయి. ఈ షేర్ మార్కెట్ ద్వారా తమ డిబించర్లను ఫ్లోట్ చేస్తాయి. ఈ డిబించర్లు తమ మార్కెట్‌లో అమ్ముడుపోతాయి. షేర్లు తమ మార్కెట్‌లో అమ్ముడుపోతాయి. మనదేశానికి చెందిన ఆర్థిక సంస్థల నుంచి రుణాలు తీసుకుంటాయి. మన ప్రభుత్వానికే చెందిన ఇతర అనుభంద సంస్థల నుంచి అప్పులను తీసుకుంటాయి. ఇలా తమ దేశం నుంచి తీసుకువచ్చే పెట్టుబడి కేవలం 5 శాతం మాత్రమే ఉంటుంది. 95 శాతం పెట్టుబడిని అది మనదేశం నుంచే సేకరిస్తుంది. కనుక వాస్తవంగా బయట నుండి వచ్చే పెట్టుబడి మొత్తం, పెట్టుబడిలో చాలా తక్కువ శాతం ఉంటుంది. అందుకే ఈ విదేశీ కంపెనీలు లాభాలు గడించడం ప్రారంభిస్తే అవి ఎన్నో రెట్లు లాభాన్ని మొదటి సంవత్సరంలోనే తీసుకుపోతాయి. ఇందుకు కొన్ని ఉదాహరణలు చెప్పుకొవచ్చు. ముంబాయిలోని స్టాక్ ఎక్స్చేంజ్ మార్కెట్‌కు చెందిన లెక్కలను పరిశీలించి చూస్తే మనకు తెలుస్తుంది.

విదేశీ కంపెనీలు

ఉదాహరణకు హిందూస్థాన్ లీవర్ అన్నపేరుతో ఒక కంపెనీ ఉంది. అది హాలెండుకు చెందినది. మనదేశానికి 1933లో వ్యాపార నిమిత్తం వచ్చింది. ఆకంపెనీ కేవలం 24 లక్షల రూపాయల పెట్టుబడి పెట్టింది అంటే ఈ కంపెనీ మనదేశంలో ప్రాథమికముగా చెల్లించిన పెట్టుబడి కేవలం 24 లక్షల రూపాయలు మాత్రమే అటువంటిది ఈ రోజు ఆ కంపెనీ మనదేశం నుంచి ఎంత లాభాలు గడించిందో వాటి ఆధారంగా ఎదిగిన కంపెనీ ప్రస్తుతం సంపద మొత్తం 563 కోట్ల రూపాయలు. అంటే కేవలం 24 లక్షల రూపాయలతో మనదేశానికి వచ్చిన హిందుస్థాన్ లీవర్ దగ్గర ప్రస్తుతం 563 కోట్ల రూపాయల సంపద ఉన్నది. మరియూ ఈ కంపెనీ ప్రతి ఏటా 240 కోట్ల నికర లాభం నెట్ ప్రాఫిట్‌ను పొందుతూ వుంది. గత సంవత్సరం 1995-1996 యాన్యువల్ రిపోర్టు వార్షిక నివేదిక ఆధారంగా ఈ కంపెనీ గత ఆర్థిక సంవత్సరంలో 240 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. దీనిని బట్టీ మనం అర్థం చేసుకోవచ్చు. 1933 నుంచీ ఈ కంపెనీ మనదేశంలో పనిచేస్తూ వుంది. అంటే దాదాపుగా ఈ కంపెనీ

65 సం.రాలుగా మనదేశంలో పనిచేస్తూవుంది. లాభాలు గడిస్తూవుంది. ఈ 65 ఏళ్ళలో మనదేశం నుంచి ఈ కంపెనీ తీసుకువెళ్ళిన సంపద అది, పెట్టుబడి పెట్టిన 24 లక్షల కంటే కొన్ని వేల రెట్లు అధికంగా ఉంటుంది. ఈ లెక్కలుగట్టి మనం చూస్తే మన దేశం నుంచి ఎంత కొల్లగొట్టిందో. దీనిని బట్టి మనం అంచనా కట్టవచ్చు.

ఇలాగే అమెరికాకు చెందిన మరో కంపెనీ వుంది. కోల్గేట్ పామోలీవ్ ఇది 1937 నుంచీ మనదేశంలో వ్యాపారం చేస్తూవుంది. 1937లో ఈ కంపెనీ వ్యాపారం ప్రారంభించినపుడు పెట్టిన పెట్టుబడి కేవలం లక్షా యాభైవేలు. మరి ఈ రోజు ఈ కంపెనీకి 187 కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నాయి. 1996లోని ఈ కంపెనీ వార్షిక నివేదిక ఆధారంగా ఒక సంవత్సరములో ఈ కంపెనీ సంపాదిస్తున్న నికర లాభం దాదాపు 77 కోట్ల రూపాయలు అంటే లక్షన్నరతో మొదలుపెట్టిన ఈ కంపెనీ ఈ రోజు 77 కోట్ల రూపాయలు ప్రతి ఏటా మనదేశం నుంచి సంపాదిస్తూ వుంది. ఇవి కాక వారికి చేరిన ఆస్తులు 187 కోట్ల రూపాయలు వున్నాయి.

ఇలాగే బాటా ఇండియా లిమిటెడ్ అన్నది మరొక కంపెనీ ఉంది. ఇది 1931లో భారతదేశానికి వ్యాపారం కోసం వచ్చింది. 70 లక్షల రూపాయలతో ఈ కంపెనీ వ్యాపారం స్థాపించింది. ఈ కంపెనీ ఈ రోజు మనదేశంలో 115 కోట్ల రూపాయల విలువైన ఆస్తులు ఉన్నాయి.

సీబాగాయగీ స్విట్జర్ల్యాండ్‌కు చెందిన ఒక బహుళజాతీయ సంస్థ ఈ కంపెనీ 1947లో వ్యాపారార్థం మనదేశానికి వచ్చింది. 1947లో సీబాగాయిగీ ప్రారంబంలో కేవలం 48 లక్షలు పెట్టుబడి పెట్టింది. ఈ కంపెనీ దగ్గర ఈరోజు 170 కోట్లకు చెందిన ఆస్తులు ఉన్నాయి. గత సంవత్సరం ఈ కంపెనీ సంపాదించిన లాభం అంటే 1996లో సంపాదించిన లాభం దాదాపు 23 కోట్లు.

అమెరికాకు చెందిన మరో కంపెనీ జాన్సన్ అండ్ జాన్సన్. అది 1957 నుండీ మనదేశంలో వ్యాపారం చేస్తూవుంది. అది 24 లక్షల రూపాయలను మనదేశంలో పెట్టుబడిని పెట్టింది. కోట్ల కొద్దీ ధనాన్ని లాభాల రూపంలో

మనదేశం నుండి తీసుకుపోయింది. అవి కాక కోట్ల రూపాయల ఆస్తులను మనదేశంలోనే కలిగి ఉన్నది.

అటువంటిదే మరో కంపెనీ హేక్స్ ఇది జర్మనీకి చెందిన కంపెనీ. 1956 నుంచీ మనదేశంలో పనిచేస్తూ వుంది. ఇది మనదేశంలో ప్రాథమిక పెట్టుబడి కింద 2 కోట్ల 72 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టింది. కానీ ఈ రోజు ఈ కంపెనీ 218 కోట్ల రూపాయల సంపదను సొంతం చేసుకుని వుంది.

అలాగే మరో కంపెనీ బాయర్ 1957లోనే ఈ కంపెనీ కూడా మనదేశంలో వ్యాపారాన్ని మొదలు పెట్టింది 3 కోట్ల 59 లక్షల రూపాయలను ప్రాథమిక పెట్టుబడితో వ్యాపారాన్ని ప్రారంభించిన ఈ కంపెనీ ఈ రోజు మనదేశంలో 144 కోట్ల సంపదను చేకూర్చుకుని వుంది.

జర్మన్ రెమిడీస్ అని మరొక కంపెనీ వుంది. అది 1949లో మనదేశంలో వ్యాపారాన్ని మొదలు పెట్టింది 64 కోట్ల రూపాయలు ప్రాథమిక పెట్టుబడితో మొదలు పెట్టింది. అటువంటిది ఈ రోజు 50 కోట్లకు మించిన ఆస్తులు ఉన్నాయి.



మరొక తాజా ఉదాహరణ పెప్సీకోలా ఇది అమెరికాకు చెందిన కంపెనీ ఇది 90వ దశకంలో మనదేశంలో 40 కోట్ల రూపాయలతో వ్యాపారాన్ని మొదలు పెట్టింది. ఇది ఒక సంవత్సరంలో సంపాదిస్తున్న నికర లాభం గత ఏడాది లాభం దాదాపు 240 కోట్ల రూపాయలు.

వీటిని బట్టే మనం అర్థం చేసుకోవచ్చు విదేశీ కంపెనీలు చాలా తక్కువ పెట్టుబడితో మనదేశానికి వస్తాయి. ఆ పెట్టుబడికి ఎన్నో వేల రెట్లు సంపధను మనదేశం నుంచి తీసుకుని పోతాయి. నిజానికి ఈ కంపెనీల ద్వారా మనదేశానికి

సంపద రావటం లేదు. ఈ కంపెనీల ద్వారా మన సంపద తరలించబడుతూ వుంది. ఈస్టిండియా కంపెనీ చేసింది కూడా ఇదే. కేవలం 50 వేల పౌండ్లతో వ్యాపారాన్ని మొదలు పెట్టింది 60 కోట్ల విలువ చేసే సంపదను సరాసరి ప్రతి ఏటా మనదేశం నుంచి తీసుకుపోయింది. 250 ఏళ్ళపాటు మనదేశాన్ని దోచుకున్నది ఆ కంపెనీ ఎన్ని లక్షల కోట్లను మనదేశం నుంచి తరలించినదో మనం అంచనా కట్టుకోవచ్చు. నాడు ఈస్టిండియా చేసిన పనినే నేడు ఈ విదేశీ కంపెనీలు అన్నీ చేస్తున్నాయి. నామ మాత్రపు పెట్టుబడితో మనదేశానికి వస్తున్నాయి. వేల కోట్లు తమ దేశానికి తరలించుకుపోతున్నాయి. **ఇక్కడ కేవలం 9-10 కంపెనీలను మాత్రమే ఉదహరించడం జరిగినది. ఇటువంటివి మన దేశంలో 4వేల కంపెనీలు ఉన్నాయంటే** ఎన్ని వేల కోట్ల సంపద ప్రతి ఏటా విదేశీ కంపెనీలు మనదేశం నుండి తీసుకుపోతూ వుందో మనం అర్థం చేసుకోవచ్చు.

ఇక విదేశీ కంపెనీలపై వారు చూపే రెండవ హేతువును పరిశీలిద్దాం. విదేశీ కంపెనీల వల్ల ఉన్నత సాంకేతిక ప్రమాణాలు మన దేశానికి లభిస్తాయని ఎంతో నాణ్యమైన ఉత్పత్తులు మనదేశంలో తయారవుతాయని వీరు చూపించే హేతువు. ఇది పూర్తిగా అసంబద్ధమైనది. సత్యదూరమైనది, ఏ విదేశీ కంపెనీ కూడా మన దేశానికి ఉన్నతమైన సాంకేతిక ప్రమాణాలను తీసుకురాదు. 1991 నుంచి విదేశీకంపెనీల రూపంలో బహుళ జాతీయ సంస్థలుగా వచ్చిన కంపెనీలన్నింటిలోనూ అత్యధిక శాతం కంపెనీలు మనదేశంలో జీరోటెక్నాలజీ రూపంలో సాంకేతికతతో సంబంధంలేని రంగానికి చెందినవి మాత్రమే మనదేశంలో వ్యాపారాన్ని ప్రారంభించాయి. గత 50 ఏళ్ళ అనుభవం మనకు చెపుతున్నది ఇదే, అంటే ఏ కంపెనీ కూడా మనదేశానికి అత్యాధునిక సాంకేతికతను తీసుకురాదు. మరోకలాగా చెప్పాలంటే, ఈ రోజు ఐరోపా దేశాలలోనూ అమెరికా దేశాలలోనూ అభివృద్ధి చెందినవిగా భావించబడే దేశాలలోనూ అత్యాధునిక సాంకేతికముగా భావించబడేవి మనదేశానికి ఏ కంపెనీలు కూడా తీసుకురావు.

పెప్సీ కోలాలు

మన వారికి మరొక అపోహ ఉంది. ఈ విదేశీ కంపెనీలు అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో పాటుగా నాణ్యమైనటువంటి ఉత్పత్తులను మనకు అందిస్తాయి అని, నాణ్యత వంటిది ఏదీ లేదు ఎన్నోసార్లు ఈ కంపెనీలు విషాన్ని అమ్ముతూ వుంటాయి. నాణ్యత అనే పేరుతో. ఉదాహరణకు పెప్సీకోలా, కోకోకోలా అనే రెండు విదేశీ కంపెనీలు మనదేశానికి వచ్చాయి. రెండూ అమెరికాకు చెందిన కంపెనీలే మీరు మనదేశంలో అమ్ముతున్నది ఏమిటి సీసాలో నీటిని నింపి అమ్ముతున్నాయి. సాఫ్ట్ డ్రింక్ పేరుతో సీసాలలో నింపి వీరు అమ్ముతున్న నీళ్ళు విషంతో సమానం ఎందుకు అంటే ఈ పెప్సికోలా, కోకోకోలాలు తయారు చేసే చల్లటి పానీయాలు అన్నింటిలోనూ సోడియంబెంజైట్, పొటాషియంసోర్బెట్, ఫాస్ఫోరిక్‌యాసిడ్, సిట్రిక్ యాసిడ్, యూటిలేటెడ్‌హైడ్రాక్సీ అనిసోల్, బీటాకెరటీన్ మొదలైన ఎన్నో అత్యంత ప్రమాదకరమైన రసాయనాలు కలుపబడతాయి. ఇటువంటి హానికరమైన రసాయనిక పదార్థాలతో ఈ పెప్సీకోలా, కోకోకోలా వంటి చల్లటి పానీయాలు తయారు చెయ్యబడతాయి. ఈ రసాయన పదార్థాలన్నీ స్లోపాయిజన్‌గా అంటే క్రమముగా విషాన్ని నింపేవిగా పరిగణించబడతాయి. ఈ రసాయన పదార్థాలే క్యాన్సర్ వంటి బయంకర రోగాలకు కారణం అవుతూవుంటాయి. ఇలాంటి విషపూరితాలను విక్రయించటం నాణ్యత అని ఏలా అనిపించుకుంటుంది.

ఇక మరో విషయం సామాన్యమైన శారీరక పరిజ్ఞానం ఉన్నవారికి ఎవరికైనా తెలిసిన సత్యం ఏమిటంటే, మనము శ్వాస ప్రకియ ద్వారా నిరంతరం ఆక్సిజన్ వాయువును లోనికి తీసుకుంటూ వుంటాం, కార్బన్‌డయాక్సైడ్‌ను బయటకు వదిలి పెడతాం, కానీ ఈ సాఫ్ట్ డ్రింక్స్ అన్నీ చల్లని పానీయాలు అన్నీ కార్బన్‌డయాక్సైడ్‌తో తయారు అవుతాయి. వీటిని సాంకేతిక పరిభాషలో కార్బోనేటెడ్ వాటర్ అని కూడా అంటారు. అంటే ఇవన్నీ కార్బన్‌డయాక్సైడ్ కలిగిన నీళ్ళు, సామాన్యంగానే కార్బన్ దయాక్సైడ్‌ను బయటకు వదలాలని

ఆక్సిజన్‌ను లోనికి తీసుకోవాలనీ శరీర విజ్ఞానం మనకు తెలియజేస్తుంది. కానీ ఈ చల్లటి పానీయాలు తీసుకుంటున్న వారందరూ ఈ శారీరక విజ్ఞానానికి వ్యతిరేకంగా నడుస్తున్నారు ఈ కార్బన్‌డయాక్సైడ్ గొంతులోకి దిగగానే ముక్కులో ఒకరకమైన చికాకును కలిగిస్తుంది. తలనొప్పికి కారణం అవుతుంది. పులిత్రేన్పులు వచ్చేటట్లు చేస్తుంది. తరచుగా ఇవి త్రాగే వాళ్ళు అంటూ వుంటారు. ఇవి త్రాగటంతోనే గొంతులో మండినట్లు ఉంటుందని తల త్రిప్పినట్లు ఉంటుందని ఎందుకు జరుగుతుంది. ఇలా జరగటానికి కారణం మీరు కార్బన్‌డయాక్సైడ్‌ను త్రాగుతున్నారు కనుక మీరు విషాన్ని సేవిస్తున్నారు కనుక శరీరంలోకి ఇటువంటి విషపూరిత పదార్థం తీసుకున్నపుడల్లా శరీరం సహజంగా స్పందిస్తుంది. ప్రకృతి సిద్ధమైన ప్రతి స్పందనద్వారా శరీరం మీరు ఇది సేవించవద్దు అని తెలియజేస్తుంది. కానీ మీరు ఇది ఒక నాణ్యమైన వస్తువుగా భావిస్తుంటారు.

కనుక వాస్తవం పూర్తిగా విరుద్ధం విదేశీ కంపెనీలు ఉన్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని మన దగ్గరకు తీసుకురావు. నాణ్యమైన ఉత్పత్తులనూ తయారు చెయ్యవు. దీనికి సంబంధించే మనం గ్రహించవలసిన విషయం మరొకటి ఉన్నది. ఇలా 7 రూపాయలకు, 8 రూపాయలకు బజారులో అమ్మే ఈ పెప్సీకోలా, కోకోకోలాలు వారు అమ్ముతున్న ఈ సీసా పరిమాణంలో వారి కర్మాగారంలో తయారు చెయ్యటానికి అయే ఖర్చు కేవలం 70 పైసలు మాత్రమే. ఇటువంటి 70 పైసలకే తయారయ్యే కార్బోనేటెడ్ వాటర్‌ని సాఫ్ట్ డ్రింక్‌ను బజారులో 7-8 రూపాయలకు పైగా అమ్ముతూ ఉంటారు. దీనిని బట్టి మనకు అర్థం అవుతున్నది ఏమిటి అతి తక్కువ ఖర్చుతో తయారయ్యే ఒక ఉత్పత్తిని, మన జేబులను కత్తిరించి మార్కెట్‌లో అమ్ముతూ ఉన్నారు. వారు పెట్టిన ఖర్చుకు 70 రెట్లు అధికంగా మన జేబులో నుంచి తీసుకుంటున్నారు. ఈ డబ్బును వారికి చెల్లిస్తున్నది ఎవరు? మనమే ఈ డబ్బే ప్రతి ఏటా 240 కోట్లు. ఈ విదేశీ కంపెనీలకు అందుతూ ఉన్నది. పెప్సీకోలాను గురించి మరొక విషయాన్ని ప్రస్తావించడం అవసరం.

అమెరికాకు చెందిన ఈ కంపెనీ, చల్లటి పానీయాలను తయారు చేసి అమ్మడం అన్నపేరుతో మనదేశానికి వచ్చింది. దానితోపాటుగా ఈ కంపెనీ చేసే

ప్రమాదకరమైన పని ఒకటి ఉంది. ఆ హానికరమైన పనియే అమెరికా నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను తీసుకువచ్చి మనదేశంలో పడవేయటం. ఇప్పటి వరకూ **పెప్సీకోలా కంపెనీ పదివేల టన్నుల వ్యర్థాలను అమెరికా నుంచి తీసుకువచ్చి మనదేశంలో దింపింది.** అంటే ఏవ్యర్థాలను అమెరికాలో నిషేదించబడ్డాయో ఏ వ్యర్థాలు ఐరోపా దేశాలలో నిషేధించబడ్డాయో ఏ వ్యర్థాలను అక్కడ వెయ్యటానికి అనుమతి లేదో అటువంటి వ్యర్థాలను తీసుకువచ్చి ఈ పెప్సీకోలా కంపెనీ మనదేశంలో పడవేస్తూ వుంది. మరో ప్రక్కన మనం పెప్సీకోలా మన దేశానికి నాణ్యత తీసుకువచ్చిందని సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకువచ్చిందని సంబరపడిపోతూ ఉంటాం. ఇక్కడ నాణ్యతా లేదు. సాంకేతిక ప్రమాణాలు లేవు.

ఇక ఈ దేశం యొక్క దౌర్భాగ్యం ఏమిటో చూడండి. **స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు గడచినా, నేటికీ ప్రభుత్వ గణాంకాల ప్రకారమే, ఈ దేశంలో దాదాపు రెండు లక్షల గ్రామాలలో త్రాగునీటి సౌకర్యం లేదు.** ఇలా ఉంటే మరో ప్రక్క ఈ పెప్సీకోలా, కోకోకోలా వంటి విషపదార్థాలు ఊరూరా అమ్ముడు పోతూ వున్నాయి. స్వాతంత్ర్య భారతంలోని ఈ వింత పరిస్థితిని చూడండి. పెప్సీకోలా మనదగ్గర నుంచి సంపాదిస్తున్న ధనంతో మనం ఈ గ్రామాలకు త్రాగునీటి సౌకర్యం కల్పించవచ్చు. ఒక ప్రక్క త్రాగటానికి నీళ్ళులేవు కానీ మరో ప్రక్క పెప్సీకోలాలు అమ్ముడుపోతూ వున్నాయి. ఇవి చాలా గంభీరమైన విషయాలు ఇంతకీ మన పయనం ఎటుసాగుతూంది. మనకు త్రాగునీరు ముఖ్యమా పెప్సీకోలా ముఖ్యమా అన్నవిషయాన్ని మొట్టమొదటగా ఈ దేశంలో నిర్ధారించుకోవాలి. మనదేశ స్వాతంత్ర్యాన్ని గురించిన మహోన్నత స్వప్నంతో అత్యధికంగా శ్రమించిన మహాత్మాగాంధీ, ఆయన ఉద్దేశ్యాలను మనం గ్రహించగలిగితే ఆయన భావాలను అనుసరించి మనదేశంలో అందరికీ మొట్టమొదటగా అందరికీ త్రాగునీరు అందించాలి. పెప్సీకోలాలు కాదు కావలసినది.

టూత్‌పేస్ట్‌లు

మహాత్మాగాంధీ మన దేశానికి కొన్ని ప్రాథమిక సూత్రాలను తెలియజేశారు. అయన తరచూ అంటూ ఉండేవారు. మనం ఏవైనా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లయితే వాటిని సమీక్షించటానికిగాను కొన్ని సూత్రాలను మన ముందు ఉంచారు. మనము ఆ పధకాలను విధి విధానాలను సమాజంలోని చిట్టచివరి వ్యక్తిని కూడా దృష్టిలో వుంచుకుని చేపట్టాలి. ఆపధకంతో అట్టడుగు వ్యక్తులకు కూడా ప్రయోజనం చేకూరగలదు అని అనిపించినపుడే అటువంటి పధకాన్ని ప్రవేశ పెట్టాలి. ఆయన మనకు అందించిన ఈ కొలబద్దని బట్టి చూస్తే మనదేశంలో ఈ పెప్సీకోలా, కోకోకోలా అవసరం ఏమాత్రమూ లేదు. మహాత్ముల ఉద్దేశ్యాలను అనుసరించినట్లయితే ప్రతి గ్రామంలోనూ ప్రప్రథమంగా త్రాగునీటిని అందించాలి.కానీ ఊరూరా ఈ పెప్సీకోలాలు అమ్ముడుపోతూ ఉన్నాయి. మరో ప్రక్క ప్రజలు చెమటోడ్చి సంపాదించిన 240 కోట్ల రూపాయలు దేశాన్నిదాటి తరలిపోతూ వున్నాయి.

అలాగే మరికొన్ని విదేశీ కంపెనీలు మనదేశంలో టూత్ పేస్టు అమ్ముతూ వున్నాయి. కోల్గేట్, క్లోజప్, సిబాకా, ఫోర్‌హాన్స్, అందరూ ఈ టూత్‌పేస్టులోనూ టూత్‌పౌడర్‌లలోనూ గొప్ప క్వాలిటీ ఉన్నదని చాలా టెక్నాలజీ ఉందని భ్రమపడుతూ వుంటారు. వాస్తవానికి ఈ టూత్‌పేస్టు కూడా జీరో టెక్నాలజీకి చెందినవే. సాంకేతిక ప్రమాణ శూన్యమైనవే వీటిలో కూడా ఏవిధమైన నాణ్యతా ఉండవు. సాధారణంగా ఈ **టూత్‌పేస్టులు డైకాల్షియం ఫాస్పేట్‌తో తయారవుతాయి. ఈ డైకాల్షియమ్ ఫాస్ఫేట్ ఎక్కడ నుండి వస్తుంది. చనిపోయిన జంతువుల ఎముకల నుంచి ఇది తియ్య బడుతుంది.** ఇలా చనిపోయిన జంతువుల ఎముకల నుంచి తీసిన డైకాల్షియమ్ ఫాస్ఫేట్‌ను ప్రతి రోజూ ప్రొద్దుప్రొద్దున్నే మనం మన పళ్ళకు పూసి తోమి దాని కారణంగా మనం మన నోటి దుర్వాసన పోతుందని భావిస్తున్నామంటే దీనికి మించిన అపోహ మరొకటి ఉండదు. ఇదొక పిచ్చిభ్రమ సాంకేతికతకు చెందిన భ్రమ, నాణ్యతకు చెందిన భ్రమ. డైకాల్షియమ్

ఫాస్పేట్ జంతువుల ఎముకల నుంచి వస్తుంది అంటే ఇందులో సాంకేతికత ఏమీలేదు దీనిలో నాణ్యత అనేది ఏమీలేదు.

మరొక విషయం టూత్‌పేస్ట్‌ల అన్నింటిలోనూ సింథటిక్ డిటర్జెంట్‌ను ఉపయోగిస్తారు. నురగ కోసం, నురగ పుట్టించటానికి, షేవింగ్ క్రీమ్‌లలో వాడే సింథటిక్ డిటర్జెంట్‌నే టూత్‌పేస్ట్‌లలో, నురగ కోసం వాడుతారు. షేవింగ్ క్రీమ్ ఫార్ములా, టూత్‌పేస్టు ఫార్ములా దాదాపు ఒకటే ఎంత ఎక్కువ నురగ వస్తే అంత ఎక్కువ మంచిది అనే భ్రమ జనులలో ఉంది అని అర్థం. ఇది శరీరానికి ఎంతో ప్రమాదకరం చర్మానికి కూడా అది ఎంతో ప్రమాదకరం కాబట్టి సింథటిక్ డిటర్జెంట్ పైన ప్లాస్టిక్ బ్రష్, ప్రపంచ వ్యాప్తంగా దంత వైద్యులందరూ చెప్పేది ఏమిటంటే మీరు ఒక ప్లాస్టిక్ బ్రష్‌ను తీసుకుని దానితో మీ పళ్ళను తోమడం ప్రారంభిస్తే అలా రెండు,మూడు రోజులు చేయడంతోటే ఆ బ్రష్‌లో ఎన్నో రకాల క్రిమికీటకాలు వచ్చి చేరుతాయి. ఆ బ్రెష్‌ను మీరు 50 సార్లు కడిగినా అవి పోవు ఇక మన దగ్గర అయితే ఒక్కోక్కరు సంవత్సరానికిపైగా వాడతారు.ఇక దానిలో ఎన్నిక్రిములు పుట్టుకొచ్చి ఉంటాయో చెప్పలేం. అటువంటి క్రిములతో కూడిన బ్రెష్‌ను ఉపయోగించి ప్రతిరోజు ఉదయాన్నే మన పళ్ళను తోముతూ ఉంటాం. జంతువుల ఎముకలతో తయారైన డైకాల్షియమ్ ఫాస్పేట్‌తో మనం పళ్ళను తోముతూ ఉంటాం.మరో ప్రక్క మనకు ఏదో నాణ్యమైన వస్తువు దొరికినట్లుగా పిచ్చి భ్రమలో జీవిస్తూ ఉన్నాం.

మరొక వాస్తవం కూడా ఉంది. ఏఏ దేశాలలో టూత్‌పేస్టులను వాడబడుతూ ఉన్నాయో ఏఏ దేశాలలో ఈ ప్లాస్టిక్ బ్రష్‌లను ఉపయోగించబడుతూ ఉన్నాయో ఆయా దేశాలలోనే ఈ దంతాలకు చెందిన సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. అమెరికాలోనూ ఐరోపాలోనూ దంత రోగాల భారిన పడినవారి సంఖ్య అత్యధికంగా వున్నది. దీనికి కారణం టూత్ బ్రష్‌లు, టూత్ పేస్ట్‌లే. అందుకే ఆయా దేశాలలో ఈ టూత్ పేస్ట్, టూత్ బ్రష్‌లను నిషేధించాలన్న దిశగా జనులు చైతన్యవంతులు అవుతూ వున్నారు. ప్రపంచ వ్యాప్తంగా దంత వైద్యులందరూ ఈ మధ్య కొత్తగా సలహాలిస్తూ వున్నారు. మీరు చేతివ్రేలితో దంత దావనం చేసినట్లయితే మీ చిగుళ్ళకూ

మాలిష్ జరుగుతుంది. దంతాలకూ మాలిష్ జరుగుతుంది. మీ పళ్ళు మనుపటికంటే బాగా ఉంటాయి. ఆక్యుప్రెషర్‌ను అనుసరించి మీరు వ్రేలితో పళ్ళుతోముకోవడం వలన శరీరంలోని వివిధ భాగాలతో జోడించబడి వున్న ఆ వ్రేలిలోని నాడీ బిందువులు వొత్తబడతాయి. కనుక వ్రేలితో పళ్ళు తోముకోవడం గొప్ప శాస్త్రీయ ప్రక్రియ కానీ నేటి ఈ విపరీతపు పోకడలలో మూర్ఖత్వం. మితిమీరిన నేటి తరంలో టూత్‌పేస్ట్,టూత్ బ్రష్‌తో దంతదావనం చెయ్యటం నాణ్యమైన ప్రక్రియ అని వ్రేలితో పళ్ళు తోముకోవడం మంచిది కాదని ప్రచారం జరుగుతూ వుంది. నిజానికి వ్రేలితో పళ్ళుతోముకోవటమే నాణ్యమైన ప్రక్రియ. దానితో మీ చిగుళ్ళు కూడా మాలిష్ చెయ్యబడతాయి. మీ దంతాలు కూడా సురక్షితంగా ఉంటాయి. కాబట్టి ఈ విదేశీ కంపెనీలు గొప్ప సాంకేతికతను తీసుకొస్తాయని ఎంతో నాణ్యమైన వస్తువులను తయారు చేస్తాయని భావించడం వట్టి భ్రమ. అందరూ ఈ భ్రమ నుండి బయటపడవలసి వుంది.

టీ, కాఫీలు


ఇటువంటిదే మూడవ ఉదాహరణను మనం చెప్పుకోవచ్చు. 25-30 ఏళ్ళ క్రితం వరకూ మనదేశంలో ఎవ్వరూ టీ త్రాగేవారు కాదు. కాఫీ త్రాగేవారు కాదు. ఎందుకంటే, మనదేశపు సంస్కృతి సంప్రదాయాలను అనుసరించి కాఫీ,టీలవంటి పదార్ధాలు పనికిమాలిన పదార్ధాలుగా పరిగణించబడేవి. అయితే ఈ విదేశీ బహుళ జాతీయ కంపెనీలు వారి వ్యాపార ప్రకటనలకులోనై, నేడు ఇంటింటా కాఫీ త్రాగించబడుతుంది. వైజ్ఞానికముగా పరిశీలించి చూస్తే, టీలో టెనిన్ అనే విషపదార్థం ఉంటుంది. కాబట్టి మీరు ఎన్నిసార్లు టీ త్రాగుతారో అన్నిసార్లు మీ శరీరంలోకి టెనిన్ ప్రవేశిస్తుంది. ఎన్నిసార్లు మీరు కాఫీ త్రాగుతారో అన్నిసార్లు మీ శరీరంలోకి కెఫిన్ ప్రవేశిస్తుంది. ఈ టెనిన్ మరియు కెఫిన్ క్యాన్సర్ కారకాలు, కాబట్టి ఎక్కువ మోతాదులో మీశరంలోకి ఈ టెనిన్ కానీ, కెఫిన్ కానీ చేరితే క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉంది. కాబట్టి మనకు గొప్పగా ప్రచారం చెయ్యబడుతూ వుంది. టీను త్రాగించబడుతూ వున్నాయి.

అంతకుమించిన వాస్తవం మరొకటి వుంది. ఏ విదేశీ కంపెనీ కూడా టీని మనదేశంలో తయారు చెయ్యదు. తేయాకు మన భూముల్లో పండుతుంది. మన కర్షకులు తేయాకును పండిస్తారు. దానిని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఈ విదేశీ కంపెనీలు తమ డబ్బాలలో ప్యాక్ చెయ్యబడిన టీ పొడిని అధిక ధరలకు మనదేశంలోనే అమ్మి అత్యధిక లాభాలను గడిస్తూవుంటాయి. దీనిని బట్టే ఈ విదేశీ కంపెనీలు మనదేశానికి గొప్ప సాంకేతితను తీసుకువస్తాయని జనులందరిలో ఉన్న భావన ఎంత సత్యదూరమో మనం అర్ధంచేసుకోవచ్చు.

సౌందర్య సాధనాలు

ఇక మరో రెండు ఉపమానాలు కూడా చెప్పుకోవచ్చు. ఉదాహరణకు ఎన్నో రకాల సౌందర్య సాధనాల ఉత్పత్తులు మనదేశంలో రోజూ అమ్మబడుతూ వుంటాయి. ఈ ఉత్పత్తులను విదేశీ కంపెనీలు తమ తమ దేశాలలో తయారు చేస్తూ వుంటాయి. వీటి తయారీలో ఎంతో జీవ హింస జరుగుతూ ఉంటుంది. వీటి తయారీ కోసమని లక్షల కోట్ల మూగ అమాయక ప్రాణులను చంపడం జరుగుతుంది. లక్షల్లో,కోట్లల్లో మూగ జీవాలను చంపి తయారు చేయబడే వస్తువులు మనుషుల సౌందర్యాలను పెంచటానికి ఎలా ఉపయోగించబడతాయి. ఏపదార్ధముల ఉత్పత్తి జీవహింసతోనో ప్రకృతికి హాని కలిగించటంతోనూ కూడుకుని ఉంటుందో అటువంటి పదార్ధాలు వ్యక్తి సౌందర్యాన్ని ఎలా ఇనుమడింపచేస్తాయి. మీరు ఇక్కడ గ్రహించవలసిన ముఖ్యవిషయం మరొకటి వుంది. సౌందర్యాన్ని పెంచుతాయి అనే ఈ ఉత్పత్తులను వాడటం వల్ల కొత్తగా సుందరంగా తయారయ్యేవారంటూ ఎవ్వరూ ఉండరు. భగవంతుడు మనల్ని ఎలా తయారు చేస్తాడో అలానే మనం ఉండగలం మీరు ఒకటికాదు వంద సౌందర్య సాధనాలు ఉపయొగించినప్పటికీ వెయ్యి సౌందర్య సాధనాలు వాడినప్పటికీ మీ శరీరమూ మీ ముఖమూ, మీ రంగూ అలాగే ఉంటాయి తప్ప వాటిలో ఏవిధమైన మార్పు జరుగదు. అయినా మనము ఈ వలలో మళ్ళీమళ్ళీ ఎందుకు పడతామో మనకు అర్ధం కాదు.





ఇక్కడ మనం గ్రహించవలసిన విషయం మరొకటి ఉంది. కొద్దిగా లోతైన విషయమే అయితే భారతీయ సంస్కృతికి చెందిన విషయం సౌందర్యం అనేది బజారులో కొనబడేది కాదు. అది ప్రకృతి ప్రసాదించినది ప్రకృతి మనకు అందించిన దానిని భగవంతుడు మనకు ఇచ్చిన దానిని మరింత మెరుగు పరచుకోవడం మనవల్ల కాదు. అయినా వీరు ఎటువంటి అబద్ధాలను ప్రచారం చేస్తారంటే ఒక విదేశీ కంపెనీ వుంది. అది చర్మం తెల్లబడే ఉత్పత్తిని తయారు చేస్తుంది. అదే ఫెయిర్ అండ్ లవ్‌లీ. ఇది పూసుకోవడంతోటే మనుషులందరూ తెల్లగా అయిపోయేటట్లయితే ఈ రోజు భారతదేశంలో ఎవ్వరూ నల్లగా మిగిలి వుండేవారు కాదు. మన దక్షిణ భారతదేశంలో కానీ, దక్షిణ ఆఫ్రికాలో కానీ

ప్రపంచంలో ఎవ్వరూ ఇక నల్లగా మిగిలే అవకాశమే లేదు. నిజానికి ఎన్ని ఫెయిర్ అండ్ లవ్‌లీలు వ్రాసుకున్నా చర్మం తెల్లబడదు. ఇది పూసుకున్నంత సేపూ బహుశా మీరంగు తెల్లబడినట్లు అనిపించవచ్చు. కానీ కొంతసేపటికి అది మన పూర్వపు రంగునే కలిగి ఉంటుంది. ఇటువంటి ఎన్నో సౌందర్య సాధనలైన ఉత్పత్తులను గురించి మనం టెలివిజన్‌లో వ్యాపార ప్రకటనలు చూస్తూ వుంటాం. ఇలా ప్రకటనలు చూసి చూసి మనం బజారులో ఆ ఉత్పత్తులను కొంటూ ఉంటాం. వాటిలో నాణ్యతగానీ సాంకేతిక ప్రమాణాలు కానీ ఏమీ ఉండవు. ఉండేదల్లా కేవలం వ్యాపార ప్రకటన మాత్రమే. ఈ వ్యాపార ప్రకటనలతో ప్రజలను మభ్యపెట్టి ఈ కంపెనీలన్నీ తాము తయారు చేసే ఉత్పత్తులను అమ్ముకుంటూ ఉంటాయి.

సబ్బులు

ఇలాగే సబ్బులను తయారు చేసే వారిని గురించి మనం చెప్పుకోవచ్చు. మనదేశంలో రకరకాల సబ్బులను అమ్ముతూ వుంటారు. ఒక సబ్బు వుంది. అది చర్మానికి రక్షణని ఇచ్చే లైఫ్‌బాయ్ అలాగే సినీతారల సౌందర్య రహస్యం లక్స్. నిజానికి సినిమా తారలు సబ్బును ఉపయోగించి స్నానం చేసేది. చాలా తక్కువ. వారు సహజ ఉత్పత్తులను ఉపయోగిస్తారు. చందనాన్ని ఉపయోగించి, పసుపును ఉపయోగించి లేదా నలుగు పిండిని తయారు చేసి, ఇంకా ఏదైనా ప్రకృతిని అనుసరించి స్నానం చేస్తూ వుంటారు. ఎక్కువ మంది సినిమా తారలు అసలు సబ్బును ఉపయోగించినట్లయితే ఖచ్చితంగా వారి చర్మం యొక్క మెరుపు చర్మంపై ఉండే మెలనిన్ అనే పదార్థం సబ్బును ఎంత ఎక్కువగా ఉపయోగిస్తే అంత త్వరగా తరిగిపోతూ వుంటుంది. అది పూర్తిగా అంతమయి పోతుంది. అందువల్ల చర్మాన్ని సబ్బులు ఎలాగూ పాడు చేస్తాయి. నిజానికి మనదేశంలో వేల సంవత్సరాలుగా ఎప్పుడూ సబ్బును వాడలేదు. సబ్బును వాడలేదు అంటే సబ్బు స్థానంలో మరేదో వారు వాడారు. పైగా వారి సౌందర్యానికి ఏడోకాలేదు. నిజానికి నేడు కూడా సబ్బును ఉపయోగించే వారి కంటే సబ్బును ఉపయోగించని

వారికి తేడా ఏమీ లేదు. ఇలా సౌందర్యానికి చెందిన భ్రమను ప్రచారం చేశారు. ఏ విదేశీ కంపెనీ అయినా సబ్బును తయారు చేసే ఉత్పత్తిలో సౌందర్యాన్ని పెంపొందించగలదు అంటే, అది పచ్చి అబద్ధం.

ఈ అబద్ధాలకు వ్యతిరేకంగా మనదేశ ప్రజలు గొంతెత్తవలసిన సమయం ఆసన్నమయ్యింది. ఈ అబద్ధాలతో మభ్యపెట్టి మన జేబులను కత్తిరిస్తున్న వారికి వ్యతిరేకంగా మనల్ని మోసం చేస్తున్న వారికి వ్యతిరేకంగా మనం కొద్దిగా లోతుగా ఆలోచించలసిన అవసరం ఉంది. వ్యాపార ప్రకటనలతో మోసం చెయ్యటం తప్ప, ఉన్నత సాంకేతిక ప్రమాణాలు కానీ, నాణ్యత కానీ, విదేశీ కంపెనీల దగ్గర ఏమీ లేదు. స్పష్టంగా చెప్పాలంటే, ఈ కంపెనీల వ్యాపార ప్రకటనలు మాత్రమే అమ్ముడుపోతాయి. ఈ దేశంలో వ్యాపార ప్రకటనల ద్వారా ఆ బ్రాండ్ నేమ్ విలువ పెరుగుతుంది. ఒక్కో కంపెనీకి చెందిన ఒక్కో ఉత్పత్తిని గురించి. ప్రతి రోజూ 20 సార్లు,30సార్లు టెలివిజన్‌లో వస్తూ ఉంటాయి. పెద్ద పెద్ద హోర్డింగ్‌లపై ప్రదర్శితమవుతూ వుంటాయి. ఒకే వ్యాపార ప్రకటనను మనం రోజూ పదే పదే వింటూ చూస్తూ వుంటే ఆ ప్రకటన మన మనసులోనే తిష్టవేస్తుంది.

పిల్లలు రెండు మూడు సంవత్సరాల వయస్సు ఎడాది వయసునుంచే ఈ మాటలు వింటూ వుంటారు. కనుక వారు పెద్దయిన తరువాత అవే పేర్లు వారి మనసులో తిష్ట వేసుకుని ఉంటాయి. వ్యాపార ప్రకటనల ద్వారా ఆయా ఉత్పత్తుల పేర్లు వీరి మనసులో స్థిరపడి ఉండటమే వారి వ్యాపారానికి విలువలు కానీ, వాటి నాణ్యత ఏమీ కాదు, ఒక నిజం ఉంది. అది ఏమిటంటే ఎటువంటి అబద్ధాన్నైనా మళ్ళీ మళ్ళీ చెబితే ఎన్నోసార్లు చెబితే కొన్ని రోజుల తరువాత అది నిజమేనేమో అనిపిస్తుంది. ఇప్పుడు జరుగుతున్నది ఇదే, ఈ విదేశీకంపెనీలు వ్యాపార ప్రకటనల ద్వారా ఎన్నో అబద్దాలను రోజూ చెబుతూ ఉంటాయి. ఆ అబద్దాలను వినీ వినీ చిన్న పిల్లలనుంచి పెద్దవాళ్ళ వరకు అందరికీ ఇది నిజమేనేమో అనిపిస్తుంది. నిజానికి అది అబద్ధమే అయినా ఆ భ్రమలోనే దానిని నమ్మి మనం మనజేబులను కత్తిరించుకుంటాం చెమటోడ్చి సంపాదించిన ధనాన్ని వేలకోట్లలో విదేశీ కంపెనీల ఉత్పత్తులను కొని మనదేశం బయటకు తరలింపజేసుకుంటున్నాం.

అంతేకానీ, ఈ విదేశీ కంపెనీలు ఎన్నటికీ మనకి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించవు. నాణ్యమైన వస్తువులను మనకు అందించవు. వాస్తవానికి మనకు ఏ ఏ రంగాలలో సాంకేతిక పరిజ్ఞానం అవసరమో, ఆయా రంగాలలో విదేశాలు మనకు ఎన్నడూ సహకరించవు. నేడు మనం మళ్ళీ విదేశీ బానిసత్వంలోకి చొచ్చుకుని పోతున్నాం, **ఆంగ్లేయులకాలంలో కేవలం మనం భౌతికంగానే బానిసలం, కానీ నేడు మానసికంగా కూడా మనం బానిసత్వంలోకి చొచ్చుకు పోతున్నాం.** నేటి ఈ క్రొత్త భానిసత్వం నుంచి మనం తప్పక బయటపడాలి. మనము ఈ బానిసత్వాన్నించి బయటపడటానికి ఒకే మార్గం స్వదేశీయత, ఇది కాక బానిసత్వం నుంచి బయట పడటానికి మరో మార్గమే లేదు.

మందులు - టానిక్‌లు

మనదేశంలో డ్రగ్స్ అండ్ ఫార్మా స్యూటికల్ రంగం ఉన్నది. కదా ఇది హైటెక్ రంగంగా పరిగణించబడుతుంది. అటువంటిది మీకు తెలియక పోవచ్చు. **మనం తీసుకునే మందులలో 90 శాతం విషమే ఉంటుంది.** ప్రపంచ వ్యాప్తంగా నిషేదించబడిన తిరస్కరించబడిన మందులనే ఈ బహుళ జాతీయ సంస్థలు విదేశీకంపెనీలు మన దేశానికి తీసుకువచ్చి మీకు అమ్ముతూ ఉన్నారు. A క్లాసుకు చెందిన విషాలుగా గుర్తించబడిన మందులు ఈ దేశంలో బజారులో బాహాటంగా అమ్ముడు పోతూ ఉన్నాయి. ఉదాహరణకు బ్రూఫిన్ ఇది A క్లాసుకు చెందిన పాయిజన్, బ్రూఫిన్ తీసుకుంటే కిడ్నీ కూడా పాడవుతుంది. లివరుకూడా పాడవుతుంది. ఈ విషయం మన డాక్టర్లకు చక్కగా తెలుసు అయినా అది బాహాటంగా మన బజారులో అమ్ముడు పోతూ వుంది. మీ శరీరంలో ఏ మాత్రం నొప్పి కలిగినా బ్రూఫిన్ తీసుకోమని సూచిస్తారు డాక్టర్లు, ఇందులో వాస్తవం ఏమిటి సాంకేతిక పరిజ్ఞానంతో మీరు పరిశీలించి చూస్తే.

మీ శరీరంలో ఎక్కడ నొప్పి ఉన్నప్పటికీ ఆనొప్పిని తగ్గించటానికి బహుశా 1మిల్లీ గ్రామ్ బ్రూఫిన్ అవసరం ఉంటుంది. మహా అంటే అత్యధికంగా అవసరమైతే ఒక్క మిల్లీగ్రాము చాలు, కానీ మీకు ఇవ్వబడే మాత్ర 400 మిల్లీగ్రాముల బ్రూఫిన్

ఉంటుంది. 250 మిల్లీ గ్రాముల కంటే తక్కువగా బ్రూఫిన్ మాత్ర తయారుకాదు. ఆలిండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో మామిత్రుడు ఒకాయన ఉన్నాడు. ఆయన నాతోపాటు B.Sc లో చదివేవాడు. తరువాత తను బయోగ్రూప్‌లోకి వెళ్ళాడు. చాలా గొప్ప డాక్టర్ అయ్యాడు. తాను ఎన్నో మౌళిక పరిశోధనలు చేస్తూ ఉంటాడు. ఒక రోజు నేను తనను అడిగాను. నాకు ఒకమిల్లీగ్రాము బ్రూఫిన్ తినవలసిన అవసరం ఉంటే నా నొప్పి తగ్గించుకోవటానికి, కానీ నేను 400 మిల్లీగ్రాముల బ్రూఫిన్ తీసుకుంటే నాకు ఏమి జరుగుతుంది అని అడిగాను. దీనికి అతను అన్నాడు. నీ శరీరంలో అవసరానికి మించిన అదనంగా ప్రవేశించిన 399 మిల్లీగ్రాముల బ్రూఫిన్, ఖచ్చితంగా ఎదో ఒక చోట తన దుష్ప్రభావాన్ని చూపుతుంది. అయితే దాని గురించి మీ వైద్యుడు మీకు తెలియజేయడు. అది తన చెడు ప్రభావాన్ని చూపించి తరువాత తిరిగి నువ్వు వైద్యుని దగ్గరకు వెళతావు. నా మూత్రపిండాలు, నా కాలేయం ఇవేవీ సరిగ్గా పనిచేయడం లేదు. అని మొరపెట్టుకుంటావు. దానికి ఆ వైద్యుడు సరే ఇంకొకమందు తీసుకోండి అని మరొక మందు వ్రాసి ఇస్తాడు. ఇక ఆమందు తిన్న తరువాత వారికి బ్రెయిన్ హ్యామరేజ్ కూడా రావచ్చు. నువ్వు ఎలాగూ పైకి పోతావు. డాక్టర్ చేతులు దులుపుకుని ఏమి చేస్తాం మందులు రియాక్షన్ వల్ల మనిషి చనిపోయాడు. అంటాడు. వారిలో ఏవిధమైన జవాబు దారీ తనమూ ఉండదు. వారిచ్చిన మందుల వల్లనే రోగి చనిపోయినా దానికి మాకేమిటి సంబంధం అంటాడు. వారు పట్టించుకునేది. వారి ఫీజు విషయం మాత్రమే.

అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం ఉన్నవిగా మనదేశంలో అడుగుపెట్టే ఈ బహుళజాతి విదేశీకంపెనీలు, మనదేశంలో ఎటువంటి మందులను తయారుచేస్తున్నాయో తెలుసుకుంటే ఆశ్చర్యపోతారు. ముంబాయిలో ఒక గొప్ప న్యాయమూర్తి ఉన్నారు. ఆయన పేరు జస్టిస్‌హోతి. గొప్ప నిజాయితీ పరుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆయనను కొనలేదు. అని ఆయన గురించి చెప్పుకుంటారు. అది వాస్తవం కూడా జస్టిస్ హోతీ అధ్యక్షతన ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది భారత ప్రభుత్వం, ఈ బహుళ జాతి సంస్థలు తయారుచేస్తున్న మందుల్లో

అవసరమైనవి ఎన్నో, అవసరం లేనివి ఎన్నో, పరిశీలించి తెలియజేయండి. అని ప్రభుత్వం వారు చెప్పారు. జస్టిస్‌హోతీగారి నివేదిక వచ్చింది. పార్లమెంట్‌లో దానిపై రెండు మూడు సార్లు చర్చకూడా జరిగింది. తరువాత ఆ నివేదికను బుట్టదాఖలు చేశారు. ఆ నివేదిక ఏమి చెబుతుంది. భారతదేశంలో మొత్తం ఎన్ని రకాల రోగాలు ఉన్నాయో అన్నింటినీ నయం చెయ్యటానికి మొత్తం 117 రకాల ఔషధాల అవసరం ఉంది. ఈ 117 మాత్రల రూపంలో ఉన్నా, ఇంజెక్షన్ల రూపంలో ఉన్నా, మరే రూపంలో ఉన్నా సరే. ఈ 117 రకాల మందులతో భారతదేశంలో ఉన్న రోగాలన్నింటినీ నయం చెయ్యగలరు అయితే అదే నివేదికలో వారు తెలియజేశారు. ఏమిటంటే, వాస్తవం అనేది ఇలా ఉంటే ఈ సత్యాన్ని తెలియజేయటానికి చింతిస్తున్నాను. అది ఏమిటంటే.

భారతదేశంలో ప్రస్తుతం 84 వేల రకాల మందులు అమ్ముడు పోతూ ఉన్నాయి. అన్నీ వ్యర్థమే అవేవీ అవసరమే లేదు. అటువంటి పనికి మాలిన మందులే మీకు సూచించబడుతూ ఉంటాయి. ఆయన మరో విషయం కూడా వెల్లడించారు. సర్వసాధారణంగా వైద్యుడు మీకు పదిమందులను వ్రాస్తే వాటిలో ఒక మందు మాత్రమే నిజానికి మీకు ఉపయోగపడేది. అయ్యి ఉంటుంది. తక్కినవన్నీ కేవలం వ్యర్థమే. మీకు అవి ఎందుకూ పనికిరావు కానీ మందులబిల్లు పెరగాలి. డాక్టరు యొక్క ప్రభావం మీ మనసుపై ముద్ర వేయాలి. ఈ దేశంలో మానసికస్థితి ఎలా ఉన్నదంటే, కూరగాయలు తిన్నట్లుగా మందులు తింటే వారు చాలా గొప్పవారు, అదే అతి తక్కువగా మందులు తీసుకునేటట్లయితే వారికి అసలు విలువేలేదు. బాగా తక్కువగా మందులు తీసుకునేటట్లయితే ఇక మీజీవితం ఎందుకూ పనికిరానిది ఏ డాక్టరు 500 ఫీజు తీసుకుని మీరోగాన్ని నయం చేసినా వారికి ఏమాత్రం విలువ ఉండదు. ఇలా వారు ఒక విషవలయాన్ని సృష్టించారు. అందులో చిక్కుకుని వున్న మనం, పూర్తిగా నిషేదించబడిన తిరస్కరించబడిన మందులను వాడుతూ పోతూ వుంటాం.

W.H.O. ప్రపంచ ఆరోగ్యసంస్థ ఎన్నో సార్లు భారతదేశంలో 72 వేలకు పైగా మందులను నిషేదించాలని ప్రకటించింది. తక్షణమే బ్యాన్ చెయ్యాలని

చెప్పింది. కానీ ఎవ్వరూ వినేవారే లేరు. ఎందుకంటే వాటిని విక్రయించేది బహుళ జాతి సంస్థలు కనుక, ఇక మన మనసులో ఎటువంటి అభిప్రాయం త్రిష్ట వేసి ఉన్నదంటే, బహుళ జాతి సంస్థలు అంటే సాక్షాత్తూ భగవంతుడి స్వరూపమే అని, అవి ఏమి ఇచ్చినా ఖచ్చితంగా నాణ్యమైనవే ఇస్తాయి అని, అయితే మీకు తెలియని వాస్తవం ఏమిటంటే అవి అమ్మే మందులు వారి వారి దేశాలలోనే నిషేధించబడ్డవి. హేక్స్ కంపెనీ భారతదేశంలో ఎన్ని మందులను విక్రయిస్తూ వుందో వాటిలో ఏ ఒక్కటీ జర్మనీలో అమ్ముడు పోదు. అలాగే బాయర్ ఏఏ మందులను భారత దేశంలో అమ్ముతూ వుందో ఆమందులు ఏవీ? జర్మనీలో కానీ. అమెరికాలో కానీ అమ్ముడు పోవు. శాండోజర్స్, సీబాగాయగీ ఈరెండు కంపెనీలూ భారతదేశంలో అమ్మే మందులు, ఏవీ స్విస్ దేశాలలో అమ్ముడు పోవు అమెరికన్ లేబొరేటరీ మనదేశంలో ఏఏ మందులను అమ్ముతుందో, జాన్సన్ అండ్ జాన్సన్ మనదేశంలో ఏఏ మందులను అమ్ముతుందో పార్క్‌డేవిస్ మనదేశంలో ఏఏ మందులను అమ్ముతుందో అవేవీ అమెరికాలో అమ్మబడవు. నిషేధించబడ్డాయి.

అమెరికా కంపెనీలు తయారు చేస్తున్న క్లోరం ఫెనికాల్ మరియూ స్ట్రెప్టో మైసిన్‌ల కాంబినేషన్లన్నీ ప్రపంచంలోని మిగతా అన్ని దేశాలలో బ్యాన్ చేయబడ్డాయి. కేవలం భారతదేశంలో మాత్రం బాహాటంగా అమ్మబడుతూ ఉన్నాయి. జపాన్‌లో దాదాపు మూడేళ్ళ క్రితం జపాన్ ప్రభుత్వం ప్యారాసెట్ అమూల్‌ను నిషేధించబడింది. ఎందుకంటే దీనివల్ల దాదాపు లక్షన్నర మంది వికలాంగులుగా పుట్టారు. పోలియో బారిన పడ్డారు. నాటి నుంచీ అక్కడ ప్యారాసెట్ అమూల్ నిషేధించబడింది. మరి ఇక్కడ పరిస్థితి ఎలా ఉంది. చిన్న పిల్లవాడిని జ్వరం వచ్చిందని తీసుకు వెళితే, డాక్టరు మొట్టమొదటగా ప్యారాసెట్ అమూల్ తీసికోమని వ్రాసి ఇస్తాడు. ఇది టెక్నాలజీనా విశ్వమంతటి విషాన్ని తీసుకొచ్చి మీ దగ్గర డంప్ చేస్తూ వుంటే మీకు కనీసం తెలియనుకూడా తెలియటం లేదు.

వారు మీతో మృత్యుక్రీడలు ఆడుతున్నారు. పైగా ఏమాత్ర తయారుచెయ్యటానికి కేవలం 5పైసలు పడుతుందో అటువంటి మాత్రను బజారులో 2-3 రూపాయలకు కూడా అమ్ముతూ వుంటారు. బ్రూఫిన్ తయారీ ఖర్చు కేవలం

5పైసలు మాత్రమే, కానీ అది మార్కెట్‌లో 2-3-4 ఒక్కోసారి బ్లాక్ మార్కెట్ కారణంగా 5రూపాయలకు కూడా అమ్ముడు పోతుంది. మీరు చార్టెడ్ ఎకౌంటెంట్‌లు మీరు ఒకసారి హోమ్ వర్క్ చేసి చూడండి. మీరే అంచనా కట్టగలుగుతారు. డ్రగ్స్ మరియూ ఫార్మాస్యూటికల్స్ రంగంలో ఉండే లాభాలు శాతం వేలకు వేలలో వుంటుంది. పదిశాతమో 20 శాతమో 50 శాతమో కాదు. వేల శాతంలో లాభం ఉంటుంది. ఏమందును కిలో 20 రూపాయలకు తయారుచేసేందుకు ఖర్చు అవుతుందో దానిని మాత్రలుగా మార్చిన తరువాత 200 మిల్లీగ్రాములు 300ల మిల్లీగ్రాములు 2-50 రూ 3-50 రూ కు అమ్ముతూ వుంటారు. మౌళిక ఔషధం 15-20 రూపాయలకు కిలో చొప్పున తయారు అయితే దానిని మాత్రలుగా మరల్చి 2-50 రూ.కు 3 రూపాయలకు 200 మిల్లీగ్రాములు అమ్ముతూ ఉంటారు. దానిలో ఎంత లాభాల శాతం ఉంటుందంటే మీరు ఊహించను కూడా ఊహించరు.

నేను ఈ రంగంలో పనిచేసిన వాడిని కనుక, నాకు తెలుసు డ్రగ్స్ అండ్ ఫార్మా స్యూటికల్స్ రంగంలో వారు గడించే లాభాలు ఎన్ని వేలవేల శాతంలో ఉంటాయంటే, ఆవిషయం తెలిస్తే ఎవరైనా ఆశ్చర్యపోతారు. ఒక ప్రక్కవేల కోట్లలో దేశ సంపద నశించిపోతూ ఉండి, మరో ప్రక్క దేశ ప్రజలందరూ విషాన్ని సేవిస్తున్నా, మనదేశంలో ఎందరో పోషకాహార నిపుణులు తెలియజేశారు. ఈ బూస్ట్, హార్లిక్స్, కాంప్లాన్, మాల్టోవా, మరియూ బోర్నవిటా, వీటిలో ఏవిధమైన శక్తి సామర్థ్యకాలు లేవు. మీరు కావాలంటే వందలాది బూస్ట్‌ప్యాకెట్స్ తినండి, పిల్లలకు తినిపించండి. శక్తి ఏమాత్రమూ పెరిగే అవకాశమే లేదు. హార్లిక్స్ వేల ప్యాకెట్‌లు మింగినా శక్తి పెరిగే అవకాశమే లేదు. అసలు **బూస్ట్ అంటే ఏమిటి.** వేరు శనగ పొట్టు ఈవేరుశనగ పొట్టు బజారులో కిలో 15-20 రూపాయలకు దొరుకుతుంది. అదే బూస్ట్ పేరుతో 180-200 రూపాయలకు కిలో అమ్మబడుతుంది. **హార్లిక్స్‌లో ఏమీలేదు. శనగలపిప్పి మరియూ యవలపిప్పి** ఆంగ్లంలో మాల్ట్ అంటారు. **మాల్ట్‌అంటే శనగపిండి, బార్లీగింజల పిండి నేను** ఎవరితోనైనా శనగపిండిని గానీ బార్లీగింజల పిండిని కానీ తినమని చెబితే వారు నన్ను పిచ్చి వాడిని చూసినట్లు చూస్తారు. మేము శనగపిండి, బార్లీగింజల

పిండి ఎందుకుతింటాం అంటారు. అదే వారితో హార్లిక్స్ తినమంటే తప్పకుండా తింటాం అంటారు. దానిమీద స్పష్టంగా వ్రాయబడి ఉంటుంది. మాల్ట్ అని. మాల్ట్ అంటే శనగ యవల. ఇంకా పేలపిండి అని అర్థం.


न हार्लिक्स में पावर, न काम्पलान में दम

दिन विशेष

सरकार ने शुरू की 38 ब्रांड्स की जांच, 19 को नोटिस

बीमारियों से मुनाफा

फरेब का चल रहा कारोबार, सफोला का दावा गलत


అయితే చదువుకున్న మూర్ఖులు మనదేశంలో ఎందరో ఉన్నారు. నిజానికి వారివల్లనే మనదేశంలో ఈ బహుళజాతీయుల మార్కెట్ జరుగుతూ వుంది కాంప్లాన్ ఎందుకు అమ్ముడుపోతూ వుంది. దానిలో ఏదో హైటెక్నాలజీ ఉన్నదనో ఇంకా ఏదో శక్తి ఉన్నదనో ఏమాత్రమూ కాదు. అది అమ్ముడు పోవటానికి కారణం టెలివిజన్లో ఒక పిల్లవాడు అంటాడు. అయామ్ కాంప్లాన్ బాయ్ అని, ఒక చిన్న పాప అంటుంది. అయామ్ కాంప్లాన్ గర్ల్ అని, మరి కాంప్లాన్ **అంటే ఏమిటి. రేకు డబ్బా మీరే చెప్పండి.** ఒక రేకు డబ్బాకు బాబులు పాపలు పుడతారా, నూటికి నూరుపాళ్ళు మూర్ఖత్వం వల్లనే అమ్ముడు పోతూ వుంది. కాంప్లాన్ అందులో ఎటువంటి శక్తిలేదు ఏవిధమైన టానిక్ లేదు. ఇటువంటి పనికి మాలిన ఎన్నో హెల్త్ టానిక్లు తినీ తినీ మనం ప్రతి ఏటా వేల కోట్ల రూపాయలను భారతదేశం నుంచి భయటకు తరలిస్తూ వున్నాం. ఫార్మాస్యూటికల్స్ అమ్మే విషాన్ని తింటూ ప్రతి ఏటా 4-5 కోట్ల రూపాయలను భారతదేశం నుండి బయటకు పంపుతున్నాం. ఆపైన ఈ హెల్త్ టానిక్లను తింటూ వెయ్యి కోట్లకు పైగా భారతదేశం నుంచి తరలిస్తున్నాం.

మెకాలే విద్యా విధానం

వేల సంవత్సరాలుగా భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టడానికి ప్రధాన పాత్ర పోషించినది భారతీయ సంస్కృతి. ఆ భారతీయ సంస్కృతి పునాదులను కదిలించడానికి భారతీయ సాంస్కృతిక వ్యవస్థను దెబ్బతీయటానికి ఆంగ్లేయులు మెకాలేను ఇక్కడకు పంపించారు. మెకాలే ఇక్కడకు వచ్చి దేశమంతా ఒక సర్వే చేయించాడు. ఆ సర్వే యొక్క నివేధిక ఏమని వచ్చింది అంటే. భారతదేశం యొక్క సాంస్కృతిక వ్యవస్థ ఇక్కడి గురుకులాల పైన ఆధారపడి వుంది. మన దేశంలో, అప్పట్లో నడబడుతున్న పాఠశాలలను గురుకులాలు అంటూండేవారు. అది ఏవిధంగా జరిగేది. ఈ సర్వే 1835లో జరిగింది. ఆ సర్వే యొక్క రిపోర్టునే ఇప్పుడు తెలుసుకుందాం. మెకాలే. ఆదేశాలను పాటిస్తూ దాదాపు 1500-1600ల మంది ఆంగ్లేయ అధికారులు ఈ సర్వేలో పాల్గొన్నారు.

భారతదేశం యొక్క సంస్కృతి ఏ పునాదులపై నిలబడి ఉంది. ఆ సర్వే ఫలితాల ప్రకారం ఇక్కడి సాంస్కృతిక వ్యవస్థ సమస్తం ఇక్కడి గురుకులాల పైన, ఆశ్రమాలపైన, ఇక్కడి విధ్యాబోధన పద్ధతులపైన, ఆధారపడి ఉన్నదని తేలింది. నాటి గురుకులాలలో ఏమేమీ భోధించేవారు. అప్పటి సర్వేలోని ఒక్క చిన్న అంశాన్ని మాత్రమే నేను ఇప్పుడు మీతో పంచుకుంటున్నాను. నాడు మనదేశం ఏవిధంగా ఉండి ఉండేదో మీరు గ్రహించగలగడానికి 1835లో మద్రాసు ప్రెసిడెన్సీలో ఆంగ్లేయులు గావించిన సర్వే ఏమని తెలియజేస్తుందంటే మొత్తం ప్రెసిడెన్సీలో లక్షన్నర కళాశాలలు ఉన్నాయి. నేను ఇండియా ఆఫీస్ గ్రంథాలయం నుంచి ల్యాండ్ రెవిన్యూ రికార్డులను తీయించాను. **భూమిశిస్తూ రికార్డులను.** అందుకు కారణం 1835-1840 ప్రాంతాలలో అసలు మద్రాసు ప్రెసిడెన్సీలో ఉన్న గ్రామాల సంఖ్య ఎంతో తెలుసుకోవడానికే, నాడు ఉన్న మొత్తం గ్రామాల సంఖ్య లక్షాయాభై ఏడువేలు మరి కాలేజీల సంఖ్య లక్షన్నర, అంటే సరా సరిన ప్రతి గ్రామానికీ ఒక్క కాలేజీ వుంది. ఆ కాలేజీలను గురించి ఆంగ్లేయులు ఏమని అభివర్ణిస్తున్నారు తమ పరిభాషలో. అదే పరిభాషలోనేను మీకు తెలియజేస్తున్నాను. హైయర్

లెర్నింగ్ ఇన్‌స్టిట్యూట్స్ అంటే ఉన్నత విద్యా కేంద్రాలు ప్రాథమిక స్థాయికి చెందినవి కావు అవి.



పాఠశాలల గురించి అయితే ప్రతిగ్రామంలోనూ రెండు మూడు ఉన్నాయని తెలియజేశారు. మరి ఈ కళాశాలల్లోనే నేర్పించిన విద్య ఏమిటి. ఆంగ్లేయులే తెలియజేస్తున్నారు. వీటిలో మొత్తం 1500 కళాశాలలలో సర్జరీని గురించి నేర్పించడం జరుగుతుంది. అంటే శస్త్ర చికిత్సను గురించి, అంటే నేటి మన M.S డిగ్రీ తో సమానమైన విద్య ఈవివరాలన్నీ కేవలం మద్రాసు ప్రెసిడెన్సీకి చెందినవే దేశంమొత్తానికీ సంబంధించి చెప్పటం లేదు. దేశంలో కేవలం మూడు వంతుకు చెందిన వివరాలు మాత్రమే మరి ఆ శస్త్ర చికిత్సకు సంబంధించిన విద్యను అభ్యసించి పట్ట భద్రులై ఆ విద్యాలయాలనుంచి బయటికి వచ్చేవారు ఎవరు అంటే ఇది కూడా ఎంతో ఆసక్తికరమైన అంశం నాడు భారతదేశంలో ఒక ప్రత్యేక వర్గానికి చెందిన ప్రజలు ఉండేవారు. వారిని మంగలి వారు అంటారు. **వాస్తవంగా ఆ 1500 కళాశాలలలోనూ ఈ విద్యను అభ్యసించేవారంతా, నాయి బ్రాహ్మణులు అంటే మంగలివారు.**

మనదేశంలో ఒకప్పుడు ప్రచారం విపరీతంగా జరిగింది. ఆంగ్లేయుల ద్వారా. అది ఏమిటంటే శూద్రులను మనదేశంలో అసలు చదివించనే చదివించలేదని బ్రాహ్మణులు శూద్రులను దారుణంగా అణచివేశారని వారు విద్యార్జన చెయ్యటానికి ఎటువంటి సదుపాయాలు చేయలేదని ఈ ఆంగ్లేయులు

ప్రచారం చేశారు. అదే గనక వాస్తవం అయ్యి ఉంటే ఇలా 1500 కళాశాలలనుంచి నాయీ బ్రాహ్మణులు శస్త్ర విద్యకు సంబంధించి పట్ట బద్రులు కావటం ఎలా సాధ్యపడింది. ఆ పైన ఆయా కళాశాలలో చదివే విద్యార్ధులలో ఏప వర్ణం వారు ఎంతెంత శాతం మంది ఉన్నారు. అన్న వివరాలను కూడా విభజించి తెలియజేశారు. ఆంగ్లేయులు, ఆ కళాశాలల్లో చదివే విద్యార్థులు 70 శాతం మంది శూద్రులు, తక్కిన 30 శాతంలో బ్రాహ్మణులు, క్షత్రీయులు, వైశ్యులు, ఉండేవారు. మరియూ అదే నివేధికలో తెలియజేసిన మరో విషయం ఏమిటంటే భారతదేశంలోని శూద్రులచేతిలో చాలా గొప్ప సాంకేతిక పరిజ్ఞానం ఉంది. అని తెలియజేయబడింది. ఆంగ్లేయుల నివేదికలో. మన నివేదిక కాదు. సాంకేతిక పరిజ్ఞానం శూద్రులచేతిలో ఉంది. మరియూ ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇతరులకు అందించడం కూడా అజాతి వారే చేసే పని.

అందుకే మద్రాసు కానీ, దాని పరిసర ప్రాంతాలకు గానీ, మీరు నేడు కూడా వెళ్ళి చూడండి. అక్కడ ఒక వర్గానికి చెందిన వారున్నారు. వారిని పెరియార్ అంటారు. ఈ పెరియార్ వర్గానికి చెందినవారు. మొత్తం దక్షిణ భారతదేశంలో అందరికంటే వెనుక బడిన వర్గానికి చెందినవారిగా పరిగణించబడుతూ వుంటారు. కానీ నాడు ఆంగ్లేయులు చేసిన సర్వే ప్రకారం 1835లో ఈ పెరియార్ జాతి వారి స్థాయి ఎటువంటిది. అని పరిశీలిస్తే అప్పట్లో భవన నిర్మాణాన్ని బోధించే కళాశాలలు వీటిలో 2200- 2300 వరకు ఉండేవి. మొత్తం మద్రాసు ప్రెసిడెన్సీలో ఈ ఆర్కిటెక్‌లకు సంబంధించిన ఈ శిల్పశాస్త్రమూ వాస్తు శాస్త్రమూ, బోధించే అధ్యాపకులందరూ ఈ పెరియార్ జాతికి చెందినవారే ఉండేవారు.

వారివద్ద విద్యనభ్యసించే గొప్ప గొప్ప శిల్పులు, వాస్తు శాస్త్ర నిపుణులు ఆర్కిటెక్‌లు కూడా పెరియార్ వర్గానికి చెందినవారే వుండేవారు. దక్షిణ భారతదేశంలో మీరు ఎన్నో గొప్ప దేవాలయాలు చూసేవుంటారు. కంచి కామాక్షి గానీ, మధురమీనాక్షి గానీ, నేను దక్షిణ భారతదేశంలో ఎటువంటి ఆలయాలను చూశానంటే ఆలయాన ఏదో ఒక మూలను నిలబడి గట్టిగా చప్పుడు చేస్తే అది మూడు కిలోమీటర్లలో ఉన్న వ్యక్తికి కూడా వినబడుతుంది. ఆ నిర్మాణ కౌశల్యం

అటువంటిది. ఈ విజ్ఞానం కలిగి ఉన్నవారు పెరియార్లు ఎన్నో గొప్ప ఆలయాలను నిర్మించే ఈ పెరియార్లు అందరూ, దక్షిణ భారతదేశం అంతటిలోనూ చాలా పటిష్టమైన జాతిగా గుర్తింపును పొందుతూ వుండేవారు. తరువాతి కాలంలో ఏమి జరిగింది. అదే పెరియార్ జాతి వారిని 1890 తరువాత సర్వనాశనం చేశారు ఆంగ్లేయులు.

ఎలా నాశనం చేశారంటే ఒక ఆంగ్లేయ అధికారి ఉండేవాడు. **తన పేరు ఏ. ఓ. హ్యూమ్ తానే తరువాతి కాలంలో కాంగ్రెస్‌ను ఏర్పాటు చేశాడు.** తను మద్రాసు కలెక్టర్‌గా పనిచేశాడు. ఆహోదాలో తాను ఒక ప్రకటనను జారీ చేశాడు. అంటే ఒక చట్టాన్ని రూపొందించాడు. అది ఏమిటంటే అప్పటి వరకూ దక్షిణ భారతదేశంలో నిర్మించబడిన మందిరాలన్నీ పెరియార్లచేత నిర్మించబడినవైతే ఈ ఏ.ఓ. హ్యూమ్. ఇకపై పెరియార్లు మందిర నిర్మాణం చేయకూడదని ఒక వేళ వారు మందిరనిర్మాణం చేపట్టినట్లయితే అది చట్టరీత్యా నేరం అవుతుందని తను చట్టాన్ని రూపొందించాడు. ఇలా చట్టాన్ని తయారుచేసి మొత్తం ఆ వర్గానికి చెందిన వారందరినీ సర్వనాశనం చేశాడు. ఈ చట్టం ప్రభావంతో క్రమక్రమంగా 50-60 సంవత్సరాలు గడిచేసరికి ఆ జాతి పూర్తిగా అట్టడుగు స్థాయికి చేరింది. ఈ రోజు కొన ఊపిరితో పడి ఉంది.

ఆంగ్లేయులు ఈవిధంగా భారతీయ సమాజాన్ని ఛిద్రం చేశారు. భారతీయ సంస్కృతి యొక్క అత్యున్నత వైశిష్యం ఏమిటి అంటే, సమాజమంతా పూర్తిగా ఇంటర్‌డిపెండెంట్, పరస్పర ఆధారిత వ్యవస్థపై ఆధారపడి ఉండేది. ఈవ్యవస్థను గురించి ఆంగ్లేయులు తమ పరిభాషలో **ఫేస్ టూ ఫేస్** కమ్యూనిటీ అని వివరించారు. అంటే ప్రతి వర్గము చెంత తమదైన ఒక నైపుణ్యము సామర్థ్యము ఉండేది. దానితో ప్రతి వర్గానికీ మరొక వర్గం అవసరం వస్తూ ఉండేది. ఉదాహరణకు ఒక వ్యక్తికి చెప్పులు తయారు చేసే నైపుణ్యం ఉందనుకోండి. అతని దగ్గర చెప్పులు తీసుకున్న వ్యక్తి బదులుగా తనకు ధాన్యాన్ని ఇస్తాడు. బియ్యముగానీ గోధుమలు కానీ ఇస్తాడు. నేనూ నా చిన్నతనంలో చూస్తూ ఉండేవాడిని గ్రామంలో వస్త్రాలు శుభ్రం చేయగల నైపుణ్యం గలిగిన

చాకలిఉండేవారు వారు బట్టలు ఉతికి తీసుకొచ్చినందుకు గాను మానాయనమ్మ బదులుగా వారికి ధాన్యాన్ని గోధుమలు పప్పు దినుసులు ఇస్తూండేది. ఈ విధంగా ఒక్కో వర్గమూ ఒక ప్రత్యేకమైన నైపుణ్యానికి పేరుగాంచి ఉండేది. అన్ని వర్గాల చెంత అన్ని నైపుణ్యాలు ఉండేవికాదు. ఆవిధమైన చేతి వృత్తులలో నిపుణులైన కుశలురను మన దేశంలో శూద్రులుగా పిలుస్తూ ఉండేవారు.

ఆంగ్లేయులు వారిస్థాయిని దిగజార్చి వేశారు. భారతీయ సమాజాన్ని ఛిద్రం చేయటానికి గాను మెకాలే ఆంగ్లేయులకు ఒక ఉదాహరణను ఇచ్చాడు. ఎలాగైతే భూమిలో క్రొత్త పంటను వెయ్యటానికి మునుపటి పంటకు చెందిన సంకేతాలన్నింటినీ బాగా దున్ని రూపు మాపడం జరుగుతుందో అదేవిధంగా భారతీయ సామాజిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేసి ఆపైన పాశ్చాత్య నాగరికతకు చెందిన బీజాలను మన క్షేత్రంలో నాటినపుడే మన ప్రయత్నం విజయవంతం కాగలదు. అని తెలియజేశాడు. అందుకోసం ఏమి చెయ్యాలి. భారతీయ సంస్కృతిని నాశనం చెయ్యటానికి అతను సూచించిన రెండు ప్రధానమైన విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

తను ఏమంటాడంటే మొట్టమొదటగా భారతదేశంలోని న్యాయ వ్యవస్థను నాశనం చెయ్యాలి. రెండవది భారతదేశంలోని భోధనా పద్ధతిని అంతం చెయ్యాలి. భారతదేశంలో విద్యావ్యవస్థ ఎంతటి మహోన్నత స్థాయిలో ఉండేదో తాను వర్ణిస్తున్నాడు. 1836 నాటి విషయం ఇది. ఇంగ్లాండులో శస్త్ర చికిత్సకు చెందిన బోధన మొట్టమొదట ప్రారంభమైనది. 1910-1911 లో భారతదేశంలో వేల సంవత్సరాలుగా శస్త్రచికిత్సకు చెందిన విజ్ఞానాన్ని అందిస్తూ వస్తున్నారు.

ఆంగ్లేయులకు 1860 వరకు ప్లాస్టిక్ సర్జరీ అంటే తెలియదు. భారతదేశంలో ప్లాస్టిక్ సర్జరీని గురించి వందల సంవత్సరాలుగా తెలియను కూడా బోధిస్తూ వస్తున్నారు. నా దగ్గర ఒక ఆంగ్లేయ సైనికాధికారి ఇచ్చిన ప్రకటన ఒకటి ఉన్నది. అది ప్రచురించబడిన ప్రకటన ఆయన పేరు కల్నల్‌గూట్.

భారతదేశంలో యుద్ధం చేయటానికి వచ్చిన సైనికాధికారి కల్నల్‌గూట్ అతను హైదర్ అలీతో యుద్ధం చేశాడు. హైదర్ అలీ ఒకగొప్పరాజు ఆంగ్లేయులు తనను ఎప్పుడూ గెలవలేకపోయారు. యుద్ధంలో కల్నల్ గూట్ ఓడిపోయాడు. హైదర్ అలీ తనను చంపకుండా అతని ముక్కు కోసి వేశాడు. హైదర్ అలీ అతనితో చెప్పాడు. నువ్వుపోయి నీ దేశంలో చూపించుకో ముక్కు కోశారు భారతీయులు అని. భారతదేశంలో పరువు పోగొట్టడానికి ముక్క కోయడం అన్నది ప్రాచుర్యంలో ఉంది. అందుకే హైదర్ అలీ ఆంగ్లేయుల పరువు తీసినందుకు సూచనగా అతని ముక్కు కోశాడు. అలా కోయబడిన ముక్కును చేత పట్టుకుని కల్నల్ గూట్ పరుగు తీశాడు. అలా హైదర్ అలీ రాజ్యం పరిధి దాటిన తరువాత ఒక గ్రామానికి చేరాడు. అక్కడ ఒక వ్యక్తి కనిపించాడు. తెగిన ముక్కుతో ఎక్కడికి పోతున్నావు. అని అడిగారు. నాకు ప్రమాదవశాత్తూ దెబ్బ తగిలి ముక్కు తెగిపోయింది. అని అబద్ధం చెప్పాడు కల్నల్ గూట్, అప్పుడు ఆ వ్యక్తి మా గ్రామంలో వైద్యుడు ఉన్నాడని అతని దగ్గరకు తీసుకు వెళతాను రమ్మని, తనను ఆ వైద్యుని దగ్గరకు తీసుకువెళ్ళాడు. కల్నల్ గూట్ తన జ్ఞాపకాలన్నింటినీ ఒక పుస్తకంలో భద్రపరిచాడు. అందులో సవివరంగా ఏమని ఉన్నదంటే ఆశస్త్ర చికిత్స గంటన్నర పాటు జరిగింది. ఆ చికిత్సతో ఆ వైద్యుడు నా ముక్కును తిరిగి జోడించాడు. తాను ఇంగ్లాండు తిరిగి వెళ్ళిన తరువాత తన మిత్రుడైన ఒక వైద్యునితో నీకు తెలిసిన వైద్యం అంతంత మాత్రమేనని నువ్వు భారతదేశానికి వెళ్ళి నేర్చుకోమని చెప్పాడు. ఆ వైద్యుడు భారతదేశానికి వచ్చి 6-7 సంవత్సరాల పాటు ఇక్కడ ఉండి శస్త్రచికిత్సను గురించి నేర్చుకుని ఆ తరువాత ఇంగ్లాండ్ వెళ్ళాడు. ఆ విధంగా ఇంగ్లాండ్‌కు శస్త్రచికిత్స పరిచయం జరిగింది.


మనకు చెప్పేది మాత్రం పూర్తిగా వ్యతిరేకంగా చెప్తారు. మనకు అందిన పరిజ్ఞానమంతా ఆంగ్లేయులు ప్రసాదించినదే అని. అంతకుముందు మన వద్ద ఏమీలేదని చెప్తూ వుంటారు. వాస్తవం పూర్తిగా విరుద్ధం, ఆంగ్లేయులు ఇక్కడ నుండి తీసుకువెళ్ళిన దానిమీదనే తమ ముద్రను వేసి తిరిగి మన దగ్గరకు

తెచ్చి. చూడండి మేమే దీనిని తీసుకువచ్చింది. అని గొప్పలు చెప్తుంటారు. ఇంతటి మహోన్నతమైన విద్యావ్యవస్థ మనదేశంలో ప్రాచుర్యంలో ఉండింది. అంటే దానికి వెనుక ఎంతటి సామాజిక వ్యవస్థ ఉన్నదో మనం అర్థం చేసుకోవచ్చు. ఆంగ్లేయులు దానిని సమూలంగా నాశనం చెయ్యటానికి ఉపక్రమించారు.

అదే ఉద్దేశ్యంతో మెకాలే చట్టాన్ని రూపొందించాడు. ఆ చట్టం పేరే, ఇండియన్ ఎడ్యుకేషన్ యాక్ట్ భారతీయ విద్యాబోధన చట్టం, ఈ చట్టంలోని మొట్టమొదటి అంశం ఏమిటంటే నాడు మనదేశంలో జరుగుతున్న గురుకుల పాఠశాలలన్నింటినీ చట్టవిరుద్ధం అని ప్రకటించటం ఇలా నిర్ణయించుంది. ఆంగ్లేయుల ప్రభుత్వం, గురుకుల పాఠశాలలన్నింటినీ చట్టవిరుద్ధమైనవిగా ప్రకటించినట్లయితే ఇక ఆ పాఠశాలలను పోషిస్తున్న వారందరు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్న వారుగా పరిగణించబడతారు. దానితో గురుకులాలను పోషించటానికి ఎవ్వరూ ముందుకురారు. తద్వారా గురుకులాలన్నీ వాటి అంతట అవే మూతబడతాయి. ఆ తరువాత మనం ఏమి చేస్తాం ఈ దేశంలో కాన్వెంట్ స్కూళ్ళను తెరుస్తాం, ఇది తన ప్రణాళిక. ఈ ప్రణాళికను అనుసరించే గురుకులాలన్నీ చట్ట విరుద్ధాలుగా ప్రకటించబడ్డాయి. దానితో గురుకుల పాఠశాలలకు పోషకులు కరువయ్యారు. బోధకులను దౌర్జన్యంగా హింసించి దండించి, జైళ్ళలో వేయించి, శిక్షించడం జరిగింది.

అలా క్రమక్రమంగా కొంతకాలానికి గురుకుల పాఠశాలలన్నీ మూతపడిన తరువాత, ఆంగ్లేయులు మొట్టమొదటి సారిగా కలకత్తాలో మొట్టమొదటి కాన్వెంట్ స్కూలుని తెరిచారు. ఆ కాన్వెంట్ స్కూలులో పిల్లల్ని చేర్పించటానికి గాను మన దేశంలో ఒక వ్యక్తిని ఏర్పాటు చేశారు. ఆ వ్యక్తి పేరే రాజా రామ్మోహన్‌రాయ్ ఆంగ్లేయుల చేత **ఆంగ్లేయుల ప్రతినిధిగా రాజారామ్మోహన్‌రాయ్ నిలబెట్టపడ్డాడు.** ఎందుకు అంటే పిల్లల్ని కాన్వెంట్ స్కూల్లో జేర్పించటానికి. రాజారామ్మోహన్‌రాయ్, ఆంగ్లేయుల విధానాన్ని ఎంతగానో సమర్ధించిన వ్యక్తి, భారతదేశంలో అనేక గ్రామాలలో కాన్వెంట్ స్కూళ్ళు తెరిపించి వాటిలో పిల్లలను చేర్పించటంలో రాజారామ్మోహన్‌రాయ్ ప్రధానపాత్ర పోషించాడన్న విషయాన్ని మీరు చరిత్ర

పుస్తకాల్లో చదివే వుంటారు. అంతకు పూర్వం రాజారామ్మోహన్‌రాయ్ ఈస్టిండియా కంపెనీలో గుమస్తాగా పనిచేసేవాడు. ఆగుమస్తా బాధ్యతల నుంచి తనను విడుదల చేసి నీ జీతం నీకు లభిస్తుంది. నువ్వు చెయ్యవలసినదల్లా ఊరూరికీ వెళ్ళి మన పాఠశాలలను తెరచి అందులోకి పిల్లలను రప్పించటమే అని చెప్పారు వారు. ఆ కాలంలో తల్లి తండ్రులు ఎవ్వరూ తమ పిల్లల్ని కాన్వెంట్ స్కూళ్ళకు పంపటానికి ఇష్టపడే వారు కాదు. ఎందుకు అంటే అది ఒక పనికి మాలిన స్కూలు అని అందరికీ తెలుసు దానితో రాజారామ్మోహన్ రాయ్ ఊరూర తిరిగాడు.



రాజారామ్మోహన్‌రాయ్

ఒక ఊరిలో జరిగిన విషయాన్ని ఇక్కడ చూద్దాం వర్ధమాన్ అని కలకత్తాకు దగ్గరలో ఒక గ్రామముంది. రాజా రామ్మోహన్‌రాయ్ ఆ గ్రామానికి వెళ్ళి అక్కడి ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మీ మీ పిల్లల్ని ఈ కాన్వెంట్ స్కూల్లో చేర్పించండి. అని వారిని ఒప్పించటానికి ప్రయత్నిస్తున్నాడు. ఆ గ్రామంలోని ఒక రైతు ఇంతకీ ఆస్కూల్లో మా పిల్లలకి దొరికేది ఏమిటి అని అడిగాడు. దానికి రాజారామ్మోహన్‌రాయ్ సమాధానం, అక్కడ ఆంగ్లం బోధించబడుతుంది. ఆంగ్లంతో ఏమి వస్తుంది. అని తిరిగి ప్రశ్నించాడు. మీ పిల్లలూ ఆంగ్లేయులుగా తయారవుతారు అని సమాధానంఇచ్చారు. మా పిల్లలు ఆంగ్లేయులుగా అయితే మాకేమిటి ప్రయోజనం అని అడిగారు. దానికి ఏమీ చెప్పాలో ఆయనకు అర్థం కాలేదు. చివరికి ఆయన చెప్పినది ఏమంటే మీ పిల్లలు టై కట్టుకుంటారు. సూటు బూటుతో ఆడుకుంటారు. దానితో ఆ ఊరివాళ్ళు అడిగారు. ఇంతకీ టై అంటే ఏమిటి అన్నారు. ఎందుకంటే వారికి టై అంటే ఏమిటో తెలియదు. అది సమంజసం కూడా **ఈ వేడిదేశంలో టై కట్టుకోవడంలో అర్థమేలేదు.** దానికి సమాధానంగా ఆయన ఒక వస్త్రం వుంటుంది. దానిని మెడచుట్టూ చుట్టడం జరుగుతుంది. అని అన్నాడు. ఇలా చెప్పిన ఆయనతో తిరిగి రైతు, ఇంతకీ దాని

ప్రయోజనం ఏమిటి అన్నాడు. దానికి రాజా రామ్మోహన్‌రాయ్ చెప్పాడు చూడు బాబు బ్రిటన్‌లో చల్లదనం ఎక్కువగా వుంటుంది. మంచు కురుస్తూ వుంటుంది. అందువల్ల వారికి జలుబు చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే జలుబు చేసినప్పుడల్లా ముక్కు తుడుచుకోవటానికి వారు మెడలో ఒక వస్త్రాన్ని చుట్టుకొని ఉంటారు. దానికి రైతు అన్నాడు. మన దేశంలో అయితే వేడిమి ఎక్కువగా ఉంటుంది. ఇక అలా బట్టకట్టుకుని తిరిగే అవసరం ఏమి ఉన్నది. అని అడగడంతో ఇక వారిని ఒప్పించలేక నిరాశతో వెను తిరిగారు రాజారామ్మోహన్‌రాయ్. ఎందుకంటే ఆ గ్రామంలో ఎవ్వరూ తమ పిల్లల్ని కాన్వెంటు పాఠశాలలో చేర్పించటానికి ఇష్టపడలేదు. దీనికే సంబంధించిన మరొక విషయం చూద్దాం.

ఇంతకీ ఈ కాన్వెంట్ స్కూళ్ళు ఐరోపాలో ఎందుకు తెరువబడ్డాయి. అక్కడ ఎందుకు నడపబడ్డాయి. ఐరోపాలో వేల సంవత్సరాలుగా ఒక పరం పరకొనసాగుతూ వుంది. అది ఏమిటంటే అక్కడ పిల్లల్ని అనాధలుగా వదిలిపెట్టడం జరుగుతుంది. గత రెండు వందల సంవత్సరాలు క్రితమే ఇది ఆగింది. అంతకు పూర్వం అందరి విషయంలోనూ అలాగే జరిగేది. బిడ్డ పుట్టడంతోటే చర్చికి ముందు వదిలివేయడం, బిడ్డపుట్టడంతోటే అనాధ ఆశ్రమంలో వదిలివేయడం జరుగుతుంది. వారు ఇదే పద్ధతిని అవలంభించే వారు. ఎందుకిలా జరుగుతూ వచ్చింది. ఇంగ్లాండ్ చరిత్రను చదివిన తరువాత నాకు దాని సమాధానం తెలిసింది. ఆ దేశం మొదటి నుంచీ ఎంతో పేద దేశం దానితో తల్లి తండ్రులు పిల్లలను పోషించే వారు కారు. అందుకని పిల్లలను చర్చి దగ్గరనో, అనాధ గృహాల దగ్గరో, వదిలిపెడుతూ వుండేవారు. అందుకే మీకు కూడా తెలిసే వుంటుంది. అక్కడ నేటికీ 10-11 సంవత్సరాల వయస్సు తరువాత పిల్లలెవ్వరు తల్లిదండ్రులతో కలసి ఉండరు. అందరూ వదిలిపెట్టి వెళ్ళిపోతారు. ఇకవేల సంవత్సరాలుగా అయితే చిన్ననాటినుంచే వారి దగ్గర ఉంచుకునే వారు కాదు. ఇప్పుడు ఈ పద్ధతి కొద్దిగా మారింది. ఇలా వదిలిపెట్టబడిన అనాధ పిల్లలందరినీ ఎక్కడ ఉంచాలి. అన్నది. ఐరోపాలో ఒక పెద్ద సమస్యగా వుంది. వారి కోసమే

కాన్వెంట్ స్కూళ్ళు తెరువబడ్డాయి. అంటే ఐరోపాలో కాన్వెంటు స్కూళ్ళకి ఏ పిల్లలైతే వెళతారో, వారికి తల్లి ఎవరో, తండ్రి ఎవరో, తెలియదో వారు వెళుతూ ఉండేవారు. అది స్థాపించినది అనాథలకోసం అటువంటిది మన పిల్లలకు ఎందుకు. ఇక్కడ పిల్లలకు తల్లీ తండ్రీ ఉన్నారు కదా. నేటికి రెండువందల ఏళ్ళ క్రితం టై కట్టుకోవచ్చునీ సూటూ బూటూ వేసుకోవచ్చని ఎన్ని రకరకాల కారణాలు చూపించినా తమ పిల్లల్ని కాన్వెంటు స్కూళ్ళలో చేర్పించటానికి ఏమాత్రం ఇష్టపడలేదు తల్లిదండ్రులు. అటువంటిది. నేడు ముందే లైన్లు కట్టి మరీపడిగాపులు కాస్తున్నారు. పిల్లల్ని కాన్వెంటులో చేర్పించటానికి బిడ్డపుట్టను కూడా పుట్టకముందే పాఠశాలలో చోటు దొరకదేమో అని ముందుగానే ధరకాస్తులు పెట్టుకుంటున్నారు. కేవలం 250 ఏళ్ళలో ఈ దేశంలో ఇన్ని మార్పులు వచ్చాయి. ఈ కాన్వెంటు స్కూళ్ళు కూడా ఎంత విచిత్రంగా ఉన్నాయో చూడండి.

నేను ఈ మధ్యనే ఒక గ్రామానికి వెళ్ళివచ్చాను అక్కడ ఉన్న ఒక కాన్వెంటు స్కూలు పేరు ఏమిటంటే భజరంగబలి కాన్వెంట్ స్కూలు, భజరంగబలికి కాన్వెంట్ స్కూలుతో ఏమి సంబంధం. కానీ ఇప్పుడు జరిగింది అదే. ప్రతి ఊరిలోనూ ప్రతీ సందులోనూ ఒక కాన్వెంట్ స్కూలు దానంతట అది వచ్చినది. కాదు. మెకాలే మన నెత్తిమీద రుద్దినది. మెకాలే ఎంతో ప్రణాళిక బద్ధంగా దీనిని అమలు చేశాడు. ఆ పాఠశాలల్లో బోధించబడే సిలబస్ ఏమిటి? పాఠ్యాంశాలు ఏమిటి 1858లో కాన్వెంట్ స్కూళ్ళలో బోధించవలసిన పాఠశాలలను నిర్ధారించారు. కాన్వెంట్ స్కూళ్ళలో **మొట్టమొదటగా క్రైస్తవమతాన్ని గురించి బోధించటం జరుగుతుంది.** దీనిని అనుసరించే, పాఠ్యాంశాలు నిర్ణయించబడుతూ వుంటాయి. దీనిని అనుసరించే పాఠ్యపుస్తకాలు తయారవుతూ వుంటాయి. ఈ కాన్వెంటు స్కూళ్ళను బలవంతంగా మనదేశంలో ప్రవేశపెట్టడం జరిగింది. నిజానికి 1860లో ఈ కాన్వెంట్ స్కూళ్ళు మన దేశంలో ప్రవేశపెట్టబడినప్పుడు అప్పటి దస్తావేజులను పరిశీలించి చూస్తే, **ఈ స్కూళ్ళను కాన్వెంటు స్కూళ్ళు అనేవారు కాదు. వీటిని ఫ్రీస్కూల్స్ అనేవారు. ఉచిత పాఠశాలలు ఇప్పుడు అవన్నీ కాన్వెంట్ స్కూళ్ళుగానే పిలువబడుతున్నాయి.** యూరప్‌లో కాన్వెంట్ స్కూళ్ళు ఎందుకు తెరువబడ్డాయి.

ఆ పిల్లలకు తల్లిలేదు. తండ్రిలేడు సోదరుడు లేడు. సోదరీ లేదు. ఎవరు ఎవరికి పుట్టారో తెలియదు. ఎవరూ లేని అనాథలు గనుక వారికోసం కాన్వెంటు స్కూళ్ళు తెరువబడ్డాయి. మరి మనకెందుకు ఈ కాన్వెంట్ స్కూళ్ళు.

సరే ఒక విషయం మనం అర్థం చేసుకోవచ్చు. 1947కు పూర్వం ఆంగ్లేయుల పరిపాలన ఉండేది వారు చెప్పినట్లు నడుచుకోవలసి వచ్చేది. కనుక కాన్వెంట్ స్కూళ్ళు నడిచాయి. అంటే అర్థం చేసుకోవచ్చు. నేను ఒకసారి లెక్కకట్టి చూస్తే 1947 కు పూర్వం మనదేశంలో ఎన్ని కాన్వెంట్ స్కూళ్ళు ఉండేవో స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు దాటిన తరువాత కూడా ఆ కాన్వెంట్ల సంఖ్య 3నుండి 4రెట్లు పెరిగింది. ఆంగ్లేయులు మనదేశంలో ఆ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టారు. అంటే అందుకు కారణం మన సంస్కృతీ వ్యవస్థను ధ్వంసం చేయటానికి.



"I have travelled across the length and breadth of India and I have not seen one person who is a beggar, who is a thief such wealth I have seen in this country, such high moral values, people of such caliber, that I do not think we would ever conquer this country, unless we break the very backbone of this nation, which is her spiritual and cultural heritage and therefore, I propose that we replace her old and **ancient education system,** her culture, for if the Indians think that all that is foreign and English is good and greater than their own, they will lose their selfesteem, their native culture and they will become what we want them, a truly dominated nation".

2.2.1835

Lord Macaulay's Address to the British Parliament on 2nd Feb 1835

మెకాలే తన తండ్రికి ఒకసారి ఒక లేఖ వ్రాశాడు. చాలా పేరు గాంచిన లేఖ అది ఎందరో చరిత్రకారులు ఆ లేఖను ఉదహరిస్తూ ఉంటారు. తను ఏమని వ్రాశాడంటే ఈ కాన్వెంటు స్కూళ్ళలో భారతీయులు విద్యాభ్యాసం చేసినట్లయితే వారు శారీరికంగా భారతీయులుగా ఉంటారే కానీ, మానసికంగా మాత్రం పూర్తిగా ఆంగ్లేయులుగా తయారవుతారు. వారి మస్తిష్కం ఏ స్థాయిలో ఆంగ్లేయులుగా మరల్చబడుతుంది అంటే, వారికి తమ దేశాన్ని గురించి ఏమాత్రం తెలిసి ఉండదు.

వారికి వారి సంస్కృతిని గురించి ఏమాత్రమూ తెలిసి ఉండదు. వారికి వారి సత్సంప్రదాయాల గురించి ఏమాత్రమూ తెలిసి వుండదు. వారికి వారి పరిభాషను గురించిగానీ సామెతలు కానీ, అలవాట్లు కానీ ఏవీ తెలిసి వుండవు. ఇలా వారు పూర్తిగా విదేశీయులుగా తయారు అవుతారు. అటువంటి పిల్లలు ఈ దేశంలో పుట్టుకొస్తూపోతే ఇక ఆంగ్లేయులు ఈ దేశాన్ని వదిలివెళ్ళినప్పటికీ ఆంగ్లేయత మాత్రం ఈ దేశాన్ని ఎన్నటికీ విడిచిపెట్టదు. అని వ్రాశాడు. మెకాలే ఆ ఉత్తరంలో.

ఆంగ్లం వద్దు - మాతృభాషే ముద్దు

ఆ మాటలే నిజాలై నేడు మన ముందు కనిపిస్తుంది. కాన్వెంటు స్కూళ్ళను ఎందుకు ప్రోత్సహించాలి. అనడానికి మనం చూపించే యుక్తి ఏమిటి, చూడు బాబు ఆంగ్లం అనేది. అంతర్జాతీయ భాష, ప్రపంచంలో ఎవరైనా ఆంగ్లం అంతర్జాతీయ భాష అనే ప్రతి వ్యక్తినీ నేను సవాలు చేస్తాను. ప్రపంచంలో **ప్రస్తుతం 200కు పైగా దేశాలున్నాయి. కేవలం 12 దేశాలలో** మాత్రమే ఆంగ్లం **వాడుకలో ఉంది.** కేవలం 12 దేశాలలో, 188 దేశాలలో వారి వారి మాతృభాష వాడుకలో ఉంది. మరి ఆంగ్లం అంతర్జాతీయ భాష ఎలా అయ్యింది. ప్రపంచంలోని రెండు వందల దేశాలలో 150 దేశాలలో ఆంగ్లం వాడుకలో ఉండి కేవలం 50 దేశాలలో వారి వారి భాష వాడుకలో ఉండిఉంటే, అప్పుడు ఆంగ్లం అంతర్జాతీయ భాష అని అంగీకరించవచ్చు. కేవలం 12 దేశాలలో మాత్రమే ఆంగ్లం వాడుకలో వుంది. అమెరికా, కెనడా, బ్రిటన్, ఇంకా కొన్ని **లాటిన్ అమెరికా** దేశాలలోనే ఆంగ్లం వాడుకలో ఉంది.

నిజానికి అది పూర్తి ఆంగ్లం అని కూడా నేను అంగీకరించను. అక్కడ లాటిన్ భాషే ఎక్కువ వాడుకలో ఉంది. ఆ లాటిన్‌తో కలిసి ఆంగ్లం కిచిడీగా తయారయ్యింది. ఇక వీరు చెప్పే మరో హేతువు. ఆంగ్లంలో ఎన్నో శబ్దాలు ఉన్నాయి అని. ఆంగ్లంలో ఎన్ని శబ్దాలు ఉన్నాయో మీరే ఒకసారి లెక్కపెట్టండి. ఎంత పెద్ద నిఘంటువునైనా తీసుకురండి. చాంబర్స్ అయినా తీసుకురండి.

లేదా ఆక్స్‌ఫర్డ్ అయినా తీసుకురండి. లేదూ కేంబ్రిడ్జ్ అయినా తీసుకురండి. ఆంగ్లంలోని మాటలను లెక్కబెట్టండి. వాటిలో వాస్తవంగా ఆంగ్లభాషకు చెందిన పదాలు ఎన్ని, ఇతర భాషలనుండి తీసుకోబడిన పదాలు ఎన్ని: మీకే తెలుస్తుంది. ఎందుకంటే మొత్తం ఆంగ్లభాషలో వారి యొక్క ఒరిజనల్ పదాలు పూర్తిగా ఆ భాషకు స్వంతమయిన పదాలు కేవలం 12 వేలు మాత్రమే, అటువంటిది కేవలం గుజరాతీలోనే వాస్తవమైన పదాల సంఖ్య 40 వేలు, ఇక హిందీ విషయం అటుంచండి. మరాఠీలో వాస్తవమైన పదాల సంఖ్య 40 నుండి 45 వేలు. హిందీలో తన దైన పదాల సంఖ్య 70 వేలకు పై బడి ఉన్నది. ఇక ఆంగ్లంలో పదాల విషయానికి వస్తే ఆంగ్లంలో పదాలన్నీ ఇతర భాషలనుండి దొంగిలించబడినవే అవి ఫ్రెంచ్‌వి అయినా, లేదా లాటిన్‌వైనా, లేదు ప్రాచీన గ్రీకు భాషవైనా, లేదు ఆసియాలో దక్షిణ ప్రాంతంలో వాడుకలో నుంచి తీసుకున్న పదాలున్నాయి. ఆంగ్లంలో తన దైన పదం అన్నది ఏదీ లేదు.

ఇక ఆ భాష ఎంత దిక్కుమాలినది అంటే, ఎటువంటి కుంటిభాష అంటే, మేనమామ అయినా. మామ అయినా, బాబాయి అయినా, పెదనాన్న అయినా, అందరూ అంకులే. అత్త అయినా, పిన్నమ్మ అయినా, పెద్దమ్మ అయినా, అందరూ ఆంటీలే, ఇంతకు మించి వారి వద్ద పదాలేలేవు. ఏ భాషలో అయితే ఒక వ్యక్తి తన బంధువులను పిలుచు కోవటానికి కూడా మాటలు కరువయ్యాయో ఆ భాష గొప్ప భాష ఎలా అవుతుంది. ఒక్కోసారి ఎంత గందరగోళంగా ఉంటుందంటే, ఇన్‌లాడ్ అంటారు. అంటే వారు అమ్మాయి తరపువాళ్ళా, అబ్బాయి తరపు వాళ్ళా, అనేది కూడా అర్థం కాదు ఇద్దరూ ఇన్‌లాస్‌యే అవుతారు. భారతదేశంలో కుటుంబంలోని సభ్యులందరూ ఎంతటి సూక్ష్మస్థాయిలో వివరించబడతారంటే ప్రతీ బంధుత్వాన్ని సూచించటానికి ప్రత్యేకమైన పదం ఉంటుంది. ఆంగ్లంలో అలా కాదు. ఒక్కోసారి ఆంగ్లంలో విధ్యాబోధనను సమర్థిస్తూ ఒక హేతువును చూపెడుతూ వుంటారు. అది ఏమిటంటే.

ఆంగ్లంలో విద్యాబోధన జరగకపోతే, సైన్స్ మరియూ టెక్నాలజీలను, విజ్ఞానశాస్త్రము, సాంకేతికతలను బోధించటం అసాధ్యం అని వారి వాదన

వారికి నేను చెప్పే సమాధానం ఏమిటంటే, ఆంగ్లంతో ఏమాత్రం సంబంధం లేకుండా విజ్ఞానశాస్త్రము, సాంకేతికతలను బోధించడం సమర్ధవంతముగా జరుగుతుంది. రెండు దేశాలు ఇందుకు ఉదాహరణలు జపాన్ మరియు ఫ్రాన్స్ మీరు జపాన్ అంతటా తిరిగి చూడండి. అక్కడ ఇంజనీరింగ్ కళాశాలలు ఎన్ని ఉన్నా, మెడిసిన్ కళాశాలలు ఎన్ని ఉన్నా, అన్నింటిలోనూ విద్యాబోధన జపనీస్ భాషలో జరుగుతుంది. ఆంగ్లంలో కాదు. జపాన్‌కు చెందిన చార్టెడ్ ఎకౌంట్స్ జపాన్‌లో మేనేజ్‌మెంట్‌కు చెందిన విద్యను గడించే వారందరూ జపనీస్ భాషలోనే విద్యను సముపార్జిస్తారు. కాబట్టి **సైన్స్ మరియూ టెక్నాలజీల బోధన ఆంగ్లంలో మాత్రమే జరుగుతుంది. అన్న హేతువు పూర్తిగా అసంబద్ధమైనది** ఫ్రాన్స్‌లో చూడండి. ప్రాథమిక స్థాయి నుంచి అత్యున్నత స్థాయి వరకు విద్యాబోధన అంతా ఫ్రెంచ్ భాషలోనే జరుగుతుంది. ఇక ఫ్రాన్స్‌లో నేను ఉన్నాను. కాబట్టి నాకు తెలుసు ఎవరితోనైనా మీరు ఆంగ్లంలో మాట్లాడితే ఆ వ్యక్తి మిమ్మల్ని కొరకొరా చూస్తాడు. అదే మీరు సక్రమంగా రాకపోయినప్పటికీ, ఫ్రెంచ్ మాటలు మాట్లాడినట్లయితే మీరు మాట్లాడిన రెండు మూడు ఫ్రెంచ్ మాటలు వినే వారు. అమితంగా సంతోషిస్తూ వుంటారు.

నేను ఫ్రాన్స్‌లోని సార్బోన్‌లో శాస్త్రజ్ఞుడిగా ఉన్నప్పుడు అక్కడి శాస్త్రజ్ఞుడితో కలిసి పనిచేశాను. నేను ఒకసారి ఆయనను అడిగాను. మీరు మీ థీసెస్‌ను ఏ భాషలో వ్రాశారు. అని అడిగాను. ఆయన ప్రస్తుతం ఫ్రాన్స్‌లో గొప్ప శాస్త్రజ్ఞుడు రెండు సంవత్సరాల క్రితమే ఆయనకు నోబెల్ బహుమతి వచ్చింది. నేను ఆయనతో కలసి పనిచేస్తున్న కాలంలో ఆయన పేరు నోబెల్ ప్యానల్‌లో ఉండింది. కానీ ఆయనకు అప్పట్లో నోబెల్ ప్రైజ్ రాలేదు. రెండేళ్ళ క్రితమే వచ్చింది. నేను ఆయనను అడిగిన ప్రశ్నకు ఆయన ఎంతో సహజంగా నా థీసెస్ అంతా ఫ్రెంచ్ భాషలో వ్రాశాను. అని చెప్పాడు. నేను ఆయనను తిరిగి ప్రశ్నించాను. మిమ్మల్ని ఎవరూ ఎప్పుడూ ఆంగ్లంలో థీసెస్ ఎందుకు వ్రాయలేదు. అని ఆక్షేపించలేదా అని అడిగితే, దానికి ఆయన సమాధానం ఫ్రెంచి వాళ్ళు రకరకాలుగా ప్రేలుతూ వుంటారు. నేను ఏ భాషలో అయితే నా భావాన్ని సుస్పష్టంగా వ్యక్తీకరించగలనో

ఆ భాషలోనే నా థీసెస్‌ను అందించటానికి ఇష్టపడతాను గానీ, వేరే భాషలో నేను ఎలా సమర్పిస్తాను. ఆయన ఆ సందర్భంగా నాతో ఇంకో విషయం తెలియజేశారు. ఆ సత్యాన్ని నేను నాజీవితంలో కూడా అనుభవించి చూశాను. ఆయన ఏమి అన్నారంటే రాజీవ్ ఎప్పుడైనా ఏదైనా మౌళికమైన కార్యాన్ని నీవు చేయదలుచుకుంటే నీవు ఆ పనిని విదేశీభాషలో చేయనేలేవు. గుర్తుంచుకో మౌళికమైన కార్యాన్ని చేయవలసి వస్తే నీవు నీ మాతృభాషలోనే చేయగలవు. కానీ వేరే భాషలో చేయలేవు. మౌళికమైన సహజమైన పనికి బదులుగా నీవు మరొక పనిని అనుకరించ దలుచుకుంటే నీవు మరో భాషలో చేయగలవు. ఆయన నాతో సరదాగా మరోవిషయం అన్నారు. అది ఏమిటంటే

భారతదేశంలో నోబెల్ గ్రహీతలు ఎందుకు పుట్టడం లేదని నువ్వు అనుకుంటున్నావు. అని నన్ను అడిగారు. నీ దేశం భానిసత్వంలో ఉన్నప్పుడు ఇద్దరు నోబెల్ గ్రహీతలు పుట్టారు. మొదటి వ్యక్తి రవీంద్రనాథ్ ఠాగూర్ ఈయన ఏభాషలో గీతాంజలిని వ్రాశారు. బెంగాలీలో వ్రాశారు. బెంగాలీలో వ్రాయబడిన గీతాంజలికి గానూ ఆయనకు నోబెల్ బహుమతి లభించినది ఆంగ్లంలో వ్రాయబడిన మరేదో పత్రాలకు కాదు. ఎందుకు లభించలేదు. ఎందుకంటే రవీంద్రనాథ్ ఠాగూర్ బెంగాలీలో ఎంత సమర్ధవంతంగా వ్రాయగలడో ఆ స్థాయిలో ఆంగ్లంలో వ్రాయలేదు. ఇక నోబెల్ బహుమతి పొందిన రెండవ వ్యక్తి చంద్రబోస్ ఈయన తన సిద్ధాంతమంతటినీ బెంగాలీ భాషలో వ్రాశారు. ఆంగ్లంలో కాదు.

ఆయన అన్నారు. మీ దేశంలో ఆంగ్లేయులు పరిపాలించిన రోజుల్లోనే మీరు ఇద్దరు నోబెల్ పురస్కార గ్రహీతలను పుట్టించారంటే ప్రస్తుతం మీ దేశాన్ని మీరే పరిపాలించుకుంటున్నారు. కాబట్టి ఇప్పుడు నోబెల్ పురస్కార గ్రహీతలు ఎంతమంది క్యూ కట్టాలి మీ దేశంలో. వాస్తవం ఏమిటంటే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఒక్కరుకూడా నోబెల్ పురస్కారాన్ని అందుకోలేదు. నోబెల్ పురస్కార గ్రహీతలకు ఈ దేశంలో కరవు వచ్చింది. మరో ప్రక్క మనకంటే చిన్న చిన్న దేశాలు స్వీడన్ అయినా డెన్మార్క్ అయినా, నార్వే అయినా, వీటిని నగర దేశాలుగా పేర్కొనవచ్చు. మన దేశంలో ఒక నగరంలో ఎంత జనాభా ఉంటుందో ఆదేశం

మొత్తం మీద అంత జనాభా ఉంటుంది. కాబట్టి ప్రపంచంలోని చిన్న చిన్న దేశాలలోనే ప్రతి సంవత్సరం నోబెల్ పురస్కారాలను అందుకుంటున్నారు. మన దగ్గర 96 కోట్లమంది ఉన్నప్పటికీ నోబెల్ పురస్కార గ్రహీతలు ఒక్కరూ పుట్టలేదు.

కారణం ఏమిటి మన ఆలోచనా విధానం మాతృభాషలో జరగకపోతే ఎన్నటికీ అభివృద్ధి సాధ్యం కాదు. మనలో ఒకపెద్ద అపోహ వుంది. మన పిల్లలు ఆంగ్లంలో చదువుకుంటే చాలా గొప్ప బుద్ధిమంతులు అవుతారు అని. నేనిక్కడ నా అభిప్రాయాన్ని చెప్పటం లేదు. ఆ శాస్త్రజ్ఞుడి అభిప్రాయాన్ని తెలియజేస్తున్నాను. ఫ్రాన్స్‌లో ప్రసిద్ధి గాంచిన ఆ శాస్త్రజ్ఞుడు చెబుతున్న విషయం ఏమిటంటే ఒక బాలుడు ఒక విషయాన్ని తన మాతృభాషలో గుర్తుపెట్టుకునేందుకు ఎంత సమయం పడుతుందో అదే విషయాన్ని పరభాషలో గుర్తుపెట్టుకోవటానికి ప్రయత్నించినట్లయితే, మాతృభాషలో గుర్తుపెట్టుకునేందుకు పట్టేసమయం కన్నా ఆరురెట్లు ఎక్కువ సమయం పడుతుంది. అంతేకాదు తాను ఆ విదేశీ భాషలో గుర్తుపెట్టుకోలేడు. కేవలం బట్టీ పడతాడు. అలా బట్టీ పట్టిన మాటలను పరీక్షలో వ్రాసి వస్తాడు. ఆ తరువాతిరోజు మరచిపోతాడు. మీరు ఏపిల్లవాడినైనా అడిగి చూడండి. తాను ప్రస్తుతం తొమ్మిదవ తరగతి చదువుతుంటాడు. 8వతరగతిలో ఏఏ విషయాలను బట్టీ పట్టినేర్చుకున్నాడో అవి గుర్తుండవు. ఆ ముందు తరగతి విషయం ప్రక్కన పెట్టండి. మూడు నెలల క్రితం 9వ తరగతిలో ఏ విషయం బట్టీ పట్టాడో చెప్పమనండి. అతనికి గుర్తుండదు. అది అసాధ్యం మాతృభాషలో తెలియజేయబడిన పదాన్ని మీరు ఎంతో తేలికగా గుర్తుపెట్టుకోగలరు. విదేశీ భాషలోని సిద్ధం చేయబడిన విషయాన్ని గ్రహించటానికి 6 రెట్లు ఎక్కువ సహాయం పడుతుంది.

ఈ విషయం తెలిసినపుడే నాకు అర్థమైంది. మన దేశంలో M.B.B.S చదవటానికి 5 ఏళ్ళు ఎందుకు పడుతుంది అనే విషయం. చార్టెడ్ ఎకౌంటెన్సీ చదవటానికి 6-7 ఏళ్ళు పడుతుంది. ఇంకా M.B.B.S తరువాత M.D చేశావు అంటే, మరో పదేళ్ళు పోయినట్లే, వాస్తవం ఏమిటంటే M.B.B.S. మొత్తము పాఠ్యప్రణాళిక కేవలం ఒకటీ ముప్పావు సంవత్సరం పడుతుంది. కేవలం 2

నెలలో ఎవరైనా M.B.B.S. ను పూర్తి చెయ్యగలరు. అందులోని విషయం అటువంటిది. అయితే మాధ్యమం ఆంగ్లభాష కావటం వలన ఎంతో సమయం పడుతుంది.

అదే విధంగా ఇంజనీరింగ్ విషయాన్ని పరిశీలిస్తే నేను ఐ.ఐ.టి.లో ఉన్నాను గనుక నాకు తెలుసు. ఇంజనీరింగ్ పాఠ్యప్రణాళికను అనుసరించి ఎంత విషయమైతే విద్యార్థులకు బోధించబడుతుందో, అదే విషయాన్ని నా మాతృభాషలో నాకు నేర్పించినట్లయితే,నేను మూడున్నర ఏళ్ళలో యం.టెక్. పూర్తి చేసే వాడిని. కాని అదే యం.టెక్.పూర్తి చెయ్యటానికి నాకు దాదాపు 7-8 సంవత్సరములు పట్టింది. ఇలా నా జీవితంలో ఎంతో విలువైన కాలాన్ని, గోల్డెన్ పీరియడ్స్‌ను స్వర్ణకాలంగా చెప్పవలసిన కాలం కేవలం విదేశీ భాష వలన నాశనం జరిగింది. నేను అందుకే అప్పుడప్పుడూ తల్లితండ్రులను అడుగుతూ వుంటాను. మీ పిల్లలకు సంబంధించి విలువైన కోటానుకోట్ల గంటల సమయాన్ని నాశనం చేసే అధికారం మీకు ఎవరిచ్చారు?నేను వారిని ప్రశ్నించే మరొక విషయం తల్లితండ్రులైన మీరు సలక్షణంగా ఉండగా మీ పిల్లల్ని అనాథల కోసం కేటాయించిన ఆ కాన్వెంటు స్కూళ్ళలో జేర్పించే హక్కు మీకెవరిచ్చారు? మీ పిల్లల్ని ఆంగ్లంలో చదివిస్తూ వారిపై దారుణమైన దౌర్జన్యాన్ని చలాయిస్తున్నారు. ఆ పిల్లల హృదయ వేదన ఎలా వుంటుందో మీకు తెలియదు నాకు తెలుసు ఎందుకంటే నేను ఆ స్థితిని దాటి వచ్చాను. ఆ పిల్లవాడి హృదయ వేదన ఏమిటో మీతో పంచుకుంటున్నాను.

అది ఏమిటంటే నేను ఏమి చదువుతున్నానన్నది నా తల్లికి తెలియదు. నేను చదువుతున్నది ఏమిటో నా తల్లికి తెలియదు కనుక ఒక ట్యూటర్‌ను నియమిస్తుంది. తల్లిని మించి ప్రపంచంలో మరో ట్యూటర్ ఉండే సమస్యే లేదు. ఆధునిక విజ్ఞాన శాస్త్రం కూడా ఈ విషయాన్ని ఆమోదిస్తూవుంది. తల్లినిమించిన బోధకురాలు బిడ్డకు మరొకరు ఉండే అవకాశమే లేదు. కానీ నేను విద్యను సముపార్జిస్తునంత కాలం నా తల్లికి నేను ఏమి చదువుతున్నానో తెలియదు ఎందుకు? ఎందుకంటే అమ్మ స్మృతులు ఏవో, అమ్మ యొక్క శిక్షణ ఏదో,అమ్మ యొక్క జ్ఞానం ఏదో, అజ్ఞానంతో ఈ ఆంగ్లం విద్యా బోధనకు ఎటువంటి సంబంధం లేదు. పైగా ఈ

విజ్ఞాన విధానం వల్ల మనం మన తల్లులను వారు తెలివితక్కువ వారు అని వారికి ఏమీ తెలియదని మనంతట మనమే ఎలా ప్రచారం చేస్తున్నామో చూడండి. నిజానికి మనదేశంలో తల్లి తన ఇంటి ప్రాంగణంలో తులసి మొక్కకు నీరు పోస్తూ వుంది. అంటే తను ఎంతో వైజ్ఞానిక ప్రక్రియను ఆచరిస్తున్నట్లు, కానీ నేడు మన దేశమే వారిని తిరస్కరించినది. ఎందుకంటే వారికి P.H.D.డిగ్రీ లేదు కనుక. వారి దగ్గర యం.టెక్.డిగ్రీ లేదు కనుక. కాని ఆచరిస్తున్న ప్రక్రియ ఎంత వైజ్ఞానికమైనదో చూడండి.

వారు ప్రతి రోజూ తులసి మొక్కకు నీరు పోస్తున్నారు ఎందుకు? ఎందుకంటే తులసి మొక్క ఆక్సిజన్‌ను అందిస్తున్నది. ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసే కర్మాగారం లాంటిది తులసి మొక్క. మీరు తులసి మొక్కకు నీటిని పోయటంతోటే ఆ మొక్కకు నీటి నుండి ఆక్సిజన్ వాయువును, హైడ్రోజన్ వాయువును వేరుచేస్తుంది. ఆ మొక్కకు కిరణజన్య సంయోగ క్రియ జరగటానికి నీరు ఎంతో అవసరం కనుక మా అమ్మ ప్రతిరోజూ తులసి మొక్కకు నీరు పోస్తుంది. ఇంత గొప్ప వైజ్ఞానిక కార్యం చేస్తున్నప్పటికీ, వారిని ఎందుకూ కొరగాని వారిగా చూస్తున్నాం. ఎందుకంటే ఆమెకు పి.హెచ్.డి. లేదు కనుక. నిజానికి అక్షరాస్యులను చేయవలసినది ఎవరిని? మా అమ్మ దగ్గరకు వచ్చి మీరు అక్షరాస్యులుకాండి అని చెబుతారు. ఎందుకంటే అమ్మకు ఎ,బి,సి,డి లు రావు కనుక. అయితే ఆమె ఎంత గొప్ప శాస్త్రవేత్త

అంటే ప్రతిరోజూ తులసి చెట్టుకు నీళ్ళుపోస్తూ వుంటే డిగ్రీలు పుచ్చుకుని యూనివర్శిటీల నుంచి వచ్చిన నావంటి మూర్ఖులకు ఆమహోన్నత కార్యంలోని వైశిష్ట్యం అర్ధం కాదు. ఇంట్లో తులసి మొక్కను వుంచి నీరు పోయాలని మాకు ఎవ్వరూ చెప్పలేదు. మా అమ్మకు ఇంటిలో తులసి మొక్కను ఉంచుకుని నీరు పోయాలన్న విషయాన్ని వారి అమ్మ తెలియజేసింది. అందరి మేలు కోసం ఇంత గొప్ప వైజ్ఞానిక ప్రక్రియను ఆచరిస్తున్న తల్లిని నేటితరం వారు ఏమీ తెలియని మూర్ఖురాలిగా పరిగణిస్తూ వుంటారు. అందుకుగాను వీరు చెప్పే కారణం వారు అక్షరాస్యులు కారని అంటే మనకంటే ఎంతోగొప్పగా వైజ్ఞానికతను

ఆచరిస్తున్న వారిని అక్షరాస్యులను చెయ్యటానికి ప్రయత్నిస్తున్నాం. జీవితంలో అడుగడుగున ఉపకరించే వైజ్ఞానికత అర్థం కాని మనం మనల్ని మనం గొప్ప అక్షరాస్యులుగా, శాస్త్రవేత్తలుగా భావించుకుంటూ ఉన్నాం. ఎందుకంటే మనకు తెలిసిన విద్య ఏ ఫర్ యాపిల్, బి ఫర్ బాల్, సి ఫర్ క్యాట్, ఈ విషయాలు మా అమ్మకు తెలియదు. ఆమే ఈ విషయములు చెప్పవలసి వస్తే ఇంకో రకంగా చెప్పుతుంది. అ తో అమ్మ అంటుంది. ఏ ఫర్ యాపిల్ అన్నది ఆమెకు తెలియదు, దానితో మనం ఒక నిర్ధారణకు వచ్చాం. వారికేమీ తెలియదు, వారు చదువుకున్న వారు కాదు. వారికి ఇప్పుడు అక్షరాస్యత నేర్పించాలని అనుకుంటున్నాం. నిజానికి మనమే వారి దగ్గర నేర్చుకోవలసినది ఉంది. ఇంటిలో తులసి మొక్కను ఉంచి నీళ్ళు పోయుటలో గొప్ప వైజ్ఞానికం ఉంది. ఈ వైజ్ఞానిక ప్రక్రియను గురించి మనకు తెలియనే తెలియదు.

అలాగే వేప పుల్లతో ఎందుకు పళ్ళుతోముకోవాలి అనేది ప్రపంచంలోనే ఒక గొప్ప వైజ్ఞానికత. ఇటువంటి వైజ్ఞానికత తెలిసినవారు భారతదేశంలో ఊరూరిలోనూ ఉన్నారు. కానీ మనమేమి చేశాం? వారికి ఆంగ్లం తెలియదు అని ఒకే ఒక కారణంతో వారిని మూర్ఖులుగా భావిస్తున్నాం. బహుశా నేననుకుంటాను ఆంగ్లం తెలిసినటువంటి మనం ప్రపంచంలోనే ఏమీ తెలియని మూర్ఖులం. నేను తగిన పరిశీలన చేసిన తురువాతనే ఈ విషయాన్ని తెలియజేస్తున్నాను. మనలో ఏవ్యక్తికి కూడా ఒక గ్రామంలో ఒక రైతు చేసే పని చేయలేము. ఒకసారి నేను ఒక గ్రామానికి వెళ్ళి ఒక రైతును చూశాను. అతను ఎడ్లను తోలే విధానము, పొలాన్ని దున్నే విధానం గమనించాను. నేను ఒక్క రెండు నిముషాలలో అనుకున్నాను, ఇదే పనిని ఒక వేళ నేను చెయ్యవలసి వస్తే, నేను ఎక్కడో ఉంటాను. ఎద్దు ఎక్కడో వుంటుంది. నేను ఆ పని చెయ్యలేను. ఎద్దును ఎలా విడిపించి నాగలికి కట్టాలో అది నావల్ల అయ్యే పని కాదు. మరి ఏ వ్యక్తి చెంత ఇటువంటి నైపుణ్యం ఉన్నదో అటువంటి వ్యక్తిని మనం నైపుణ్యంలోని శ్రామికునిగా పరిగణించి ప్రక్కన బెట్టాం. ఇది ఆంగ్లేయులు మనకిచ్చిన పరిభాష, తప్పుడు నిర్వచనాలన్నీ బయలుదేరినది అక్కడనుంచే? ఇదే ఆంగ్లేయ విద్యావిధానం.

మన దృష్టిలో బుద్ధిమంతులు ఎవరు నాలుగు ఇంగ్లీషు మాటలు లుడలుడా మాట్లాడిన వ్యక్తిని గొప్ప ఇంటిలిజెంట్‌గా భావిస్తూ వుంటాం. మాట్లాడిన మాటల్లో ఎన్ని వ్యాకరణ దోషాలు ఉన్నప్పటికీ, ఎవరు ఎంత వేగంగా ఆంగ్లంలో మాట్లాడగలిగితే వారు అంత బుద్ధిమంతులు. మేధస్సును అంచనా కట్టడానికి మన దగ్గర ఉన్న కొలబద్ద ఇదికాదు. గుజరాత్‌లో మాట్లాడగలగినప్పటికీ,మరాఠీలో మాట్లాడగలిగినప్పటికీ కేవలం ఇతరుల మెప్పు పొందటానికి గడగడా ఇంగ్లీషులో మాట్లాడుతున్నారు. ఇతరుల కంటే వీరు అధికులమని చూపించుకోవటానికి ఎవరికంటే అధికుడివి నాయనా నువ్వు. నీ ఆంతర్యంలో నీవే ఎంత నీచుడివి అయ్యావంటే నీ **మాతృభాషలో మాట్లాడటానికి నువ్వు సిగ్గుడపడుతున్నావు, తన భాషనుండి దూరమైన సమాజానికి ఎప్పటికీ మేలు జరుగదు.**

జపాన్ **ఆంగ్లేయుల బానిసత్వంలో ఉండేది.** ఇది ఇప్పటి విషయం గాదు. 300-350 సంవత్సరాల క్రితం మాట జపాన్‌లో నాడు కాన్వెంట్ స్కూళ్ళను కూడా తెరిచారు ఆంగ్లేయులు. ఆ కాన్వెంటు సూళ్ళలో తమ పిల్లల్ని చేర్పించటానికి దాదాపు లక్ష మంది జెస్విటీ జెనులతో సైన్యాన్ని సిద్ధం చేసింది. ఆంగ్లేయ ప్రభుత్వం బ్రిటన్ భానిసత్వం నుంచి జపాన్ విముక్తి పొందిన తరువాత జపాన్ వారు చేసిన మొట్టమొదటి పని ఏమిటో తెలుసా? ఆంగ్లేయుల స్కూళ్ళను ధ్వంసం చేశారు. నాడే జపనీయులు దీక్షబూనారు. జపాన్‌లో ఏ విద్యార్థి ఆంగ్లం నేర్వకూడదు. ఇలా ధృడ సంకల్పం చేసుకున్న తాము జపనీస్ భాషలోనే విద్యనంతా తయారు చేసుకున్నారు. అటువంటి జపాన్ యొక్క ఆర్థిక వ్యవస్థ ఈ రోజు అమెరికా ఆర్థిక వ్యవస్థనే సవాలు చేస్తుంది.

మరొక దేశం చైనా. చైనాలో కూడా ఎవ్వరూ అంగ్లంలో విద్యార్జన చెయ్యరు. అటువంటి చైనా ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే ద్వితీయ ఉత్తమ ఆర్థిక వ్యవస్థగా నేడు పరిగణించబడుతుంది. రోజు రోజుకీ ముందుకు దూసుకువెళుతున్న ఆర్థిక వ్యవస్థ చైనాది.

అలాగే ఫ్రాన్స్‌లో కూడా ఎవ్వరూ ఆంగ్లంలో చదువరు. ఈ రోజు ఐరోపా దేశాలలో ఫ్రాన్స్ ముందంజలో ఉంది. అటువంటిది మనలో ఒక భావం

వేళ్ళూనుకుపోయింది. ఆంగ్లంలో చదివితేనే మనం అభివృద్ధిని సాధించగలం అని. ఈ మానసిక భానిసత్వం నుంచి బయట పడండి. ఇది ఆంగ్లేయులు ప్రయత్నపూర్వకంగా దౌర్జన్యంగా మన మనసులలో నింపినది.

నేను అందుకే చెబుతాను ఆంగ్లేయులు తమ ఆధిపత్యం కోసం తమ బాగుకోసం ప్రవేశపెట్టిన ఈ విద్యావిధానం మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు పూర్తవుతున్నా, ఇంకా మన దేశంలో ఉధృతంగా కొనసాగుతూవుంది. ఇప్పటికీ మనదేశంలో ఆంగ్లేయులు తయారు చేసిన I.P.C. కొనసాగుతుంది, C.R.P.C. కొనసాగుతుంది, C.P.C. కొనసాగుతుంది. ఒక్కోసారి కొందరు నా మిత్రులు నాతో చమత్కరిస్తూ వుంటారు. ఆంగ్లేయులే మన దేశానికి వచ్చి ఉండకపోతే దేశంలో ఎవరికీ న్యాయం **జరిగి ఉండేది కాదు** అని. ఎందుకంటే ఆంగ్లేయులు ప్రవేశపెట్టిన న్యాయ వ్యవస్థనే నేటికీ మనం శిరోధార్యంగా భావిస్తూ కొనసాగిస్తూ వున్నాం. ఇలా చమత్కరించే మిత్రులతో నేనెప్పుడూ ఒక కథ చెపుతూ వుంటాను. ఆంగ్లేయులు రాక పూర్వం మన దేశంలో న్యాయ వ్యవస్థ ఎలా ఉండేది? వారు వచ్చిన తరువాత ఎలా వుంది? అనే విషయానికి సంబంధించి

మన దేశంలో ఒక రాజు ఉండేవాడు. ఆయన పేరు చంద్రగుప్త విక్రమాదిత్యుడు. ఆయన సామ్రాజ్యంలో ఒకసారి ఇద్దరు మహిళల మధ్య వివాదం చెలరేగింది. అది ఏమిటంటే ఒక పసిబిడ్డకు నేను తల్లిని అంటే నేను తల్లిని అని వారిద్దరూ గొడవ పడుతున్నారు. పరిష్కారం కోసమని వారు న్యాయవ్యవస్థను ఆశ్రయించారు. **రాజుగారి దగ్గర** న్యాయ నిపుణులందరూ కూర్చుని ఉన్నారు. దావా ప్రవేశ పెట్టబడినది. ఒక మహిళ లేచి నిలబడి ఈ బిడ్డ తన బిడ్డయే అని నిరూపించింది. మరో ప్రక్కన ఇంకొక మహిళ తాను కూడా ఈ బిడ్డ తన బిడ్డయే అని నిరూపించినది. రాజు అన్నాడు ఖడ్గం తీసుకురండి ఈ బిడ్డను రెండు ముక్కలు చేయండి ఇరువురికి సగం సగం చొప్పున పంచండి. రాజు ఈ ప్రస్థావనను ముందుంచగానే ఆ బిడ్డ యొక్క అసలు తల్లి కంగారుగా లేదు లేదు దయచేసి అంత పని చేయకండి. ఈ బిడ్డ ఏ తల్లి దగ్గర పెరిగినా ఫరవాలేదు అని ఏడుస్తూ చెప్పింది. ఎందుకంటే నిజమైన తల్లి ఎన్నడూ తన కన్న బిడ్డ తన కళ్ళ ముందు

బాధపడుతూ వుండడాన్ని చూసి భరించలేదు. ఆ స్త్రీయే ఆ బిడ్డకు అసలు తల్లి అని గుర్తించగలిగారు. ఆ బిడ్డను ఆ తల్లికి అప్పగించాడు. రెండున్నర నిమిషాలలో వివాదం పూర్తిగా పరిష్కరించబడింది.

ఇదే కేసును తీసుకువెళ్ళి మీరు సుప్రీంకోర్టును ఆశ్రయించండి 20 సంవత్సరాలు పడుతుంది. కానీ ఎవరు అసలు తల్లో ఎవరు నకిలీ తల్లో మాత్రం తెలియదు. 20 సంవత్సరాలలోపే **ఆ విధంగా పై తీర్పు వచ్చే అవకాశమే** లేదు. ఆంగ్లేయులకు పూర్వం మన దేశంలో రెండున్నర నిముషాలలో వివాదాలు పరిష్కరించబడేవి. ఆంగ్లేయులు వచ్చిన తరువాత 20 ఏళ్ళు పడుతుంది. ఆ తల్లులు చనిపోతారు బిడ్డకూడా చనిపోతాడు. ఎవరు ఎవరి బిడ్డో ఎన్నటికీ తెలియదు. ఎవరు గెలిచారో ఎవరు ఓడారో ఎవరికీ తెలియదు. కోటానుకోట్ల కేసులు పెండింగ్‌లో ఉంటాయి. న్యాయం దొరకదు. **ఇది ఆంగ్లేయుల న్యాయ వ్యవస్థ.** మన వ్యవస్థలో రెండున్నర నిముషాలలోనే న్యాయం లభించేది. కాబట్టి మీ మనసుల్లోని ఈ తప్పుడు భావాలను తుడుచుకోండి. ఎంతోమంది అనుకుంటూ వుంటారు. ఈస్టిండియా కంపెనీ వచ్చి ఉండకపోతే అంగ్లేయులు మనల్ని పాలించి ఉండకపోతే మనకు అభివృద్ధి లభించేదికాదు. మనం వెనుకబడి ఉండేవాళ్ళం అనీ వగైరా వగైరా. ఇటువంటి భావాలన్నీ మనగత వైభవాన్ని విస్మరించి భానిసత్వంలో కూరుకుపోయి. వారు చెప్పినదే సత్యం అనీ భావించడం వల్ల ఏర్పడిన భావాలు. భారతీయులమై, మనమంతా బానిసల కాలం నాటి ఈ భావజాలం నుంచి బయటపడగలిగితే మానసికంగా బయటపడగలిగితే చాలు. భౌతికంగా తరువాత బయట పడదాం. మానసికంగా భానిసత్వం నుంచి బయట పడగలిగితే బహుశా భారతదేశం ఒకనాటి స్వర్ణయుగాన్ని తిరిగి అవిష్కరించ గలదేమో అనిపిస్తుంది. మనము భౌతికముగా బానిసలము కాకపోయినా మానసికముగా మాత్రం పూర్తిగా బానిసలము అయ్యాము.

మనకు నిరంతరం అమెరికా వైపు, ఐరోపా వైపు, బ్రిటన్ వైపు చూడడం మనలను అలవాటు అయిపోయినది. వారు చేసేదే మనం అనుసరిస్తూ వుంటాం. ఇంతటి సుదీర్ఘంగా మనం పరికించి చూసుకునే అలవాటు మనకు లేదు.

చెప్పుకోవటంలో నా ఉద్దేశ్యం ఒక్కటే. మీరంతా ఆ మానసిక బానిసత్వం నుంచి బయట పడాలన్నదే **మన ఆకాంక్ష.** ఈ మానసిక బానిసత్వం చాలా ప్రమాదకరమైనది. దీని నండి బయట పడడానికి ఏ పద్ధతులను అవలంబించాలంటే మొట్టమొదట తరతరాల మన దేశ సత్సాంప్రదాయాలను, సభ్యతలను, సంస్కారాలను, మన దేశ చరిత్రను ఉన్నది ఉన్నట్లుగా తెలుకోవటానికి ప్రయత్నించాలి. మనకు మన పరంపరలను గురించి ఏమాత్రమూ తెలియదు. ఎవరు వాటిని గురించి తెలియజేస్తే అవును ఇలాగే అయి ఉండవచ్చు అని అనుకుంటూ ఉంటాం. మన దేశం యొక్క పరంపరలను గురించి మనకులోతైన అవగాహన లేకపోతే మన దేశ సంస్కృతిని గురించి. స్పష్టంగా అర్థమయ్యే అవకాశం లేదు.

కాబట్టి మన పరంపరలు మన సంస్కృతికి చెందిన విజ్ఞానం. మనం సక్రమంగా పొందగలిగితే ఈ మానసిక బానిసత్వం నుంచి మనం తేలికగా బయటపడగలం. మనమే గనుక ఈ మానసిక బానిసత్వం నుంచి బయట పడగలిగినట్లయితే మనం ఈ దేశాన్ని అద్భుతంగా నడిపించగలం. ఎందుకంటే మానసికంగా బానిస అయిన వ్యక్తి ఎన్నటికీ ప్రగతిని సాధించలేడు. తాను శాశ్వతంగా తమ తప్పుడు భావాలకు కూలీగానే మిగిలిపోతాడు, దాసునిగా ఉండిపోతాడు, అల్లునిగా నిలిచిపోతాడు. అటువంటివాడు ఎన్నటికీ యజమాని కాలేడు. ప్రస్తుతం మన తాహత్తు ఇదే, మొదట ఆంగ్లేయులకు బానిసలుగా బ్రతికాం, ఇప్పుడు అమెరికాకు బానిసలుగా బ్రతుకుతున్నాం. మొదట ఐరోపాకు బానిసలం. ఈ బానిసత్వపు పరంపర అంతం కావడంలేదు. ఈ బానిసత్వం నుంచి బయటపడాలి. దీనికి మనం పాటించ వలసిన సిద్ధాంతం ఏమిటి? భారతీయ దార్శనికతలో ఒక వాక్యం ఉంది. నేతి నేతి, అంటే న-ఇతి న-ఇతి అని అర్థం, అంటే ఇది కాదు ఇది కాదు అని. మన విషయంలో ఏమి జరిగినది? అంటే మనం బానిసలం అయినప్పటి నుండి మనం కాదు అనడం మానివేశాము. సరే అలాగే అనడం అలవర్చుకున్నాం.

బానిస వ్యక్తి వ్యవహారం ఎలా వుంటుంది. ఎస్‌సర్, ఓకేసర్, రైట్‌సర్, గుడ్‌సర్, ఫైన్‌సర్ ఇలా ఉంటుంది. నోసర్ అని ఎప్పటికీ అనలేడు. ఇది తప్పు

మీరు కూడా ఇటువంటి బానిసలను ఎంతోమందిని చూసి వుంటారు. ఫైళ్ళు చేత పట్టుకుని యస్‌సర్,ఓకేసర్ అనే వాళ్ళను. వీళ్ళే బానిసలు ఏ ప్రజలకు "కాదు ఇది తప్పు" అనే ధైర్యం లేదో తప్పుని తప్పు అని అంగీకరించే సాహసం లేదో ఆ ప్రజలందరూ ఎప్పటికీ బానిసలే కనుక తప్పుని తప్పు అని చెప్పే ధైర్యాన్ని సంపాదించండి. అంతేకాదు అది తప్పు అయితే ఆ తప్పుతో మీకున్న సంబంధాన్ని తెంపివేయటానికి ప్రయత్నించండి. తప్పును ప్రోత్సాహించకండి. ఇప్పుడు ఆంగ్లేయుల స్కూళ్ళు, కాన్వెంట్ స్కూళ్ళు తప్పు అన్న విషయం మీకు అర్ధమయితే, వాటివల్ల ఎటువంటి మేలు కలగడం లేదు అని మీరు గ్రహించగలిగితే, వాటితో మీకున్న సంబంధాన్ని తెగతెంపులు చేసుకోండి. మీ పిల్లల్ని ఈ ఆంగ్లేయుల పాఠశాలకు పంపించడం మాన్పించండి.

అప్పుడు ఏమి జరుగుతుందో అని సందేహించవచ్చు. బహశా రెండు మూడు ఏళ్ళ తరువాత మాతృభాషలోని పాఠశాలలే ఎంతో గొప్పవి అవ్వవచ్చు. ఎలా అంటే ఇప్పుడు ఆంగ్ల పాఠశాలలకు వెళుతున్న మీ ధనం అంతా అప్పుడు మీ మాతృ భాష పాఠశాలలకు మరలించబడుతుంది. దానితో అవి ఎంతో మెరుగు పడతాయి. మీ డొనేషన్ అంగ్ల పాఠశాలలకు బదులుగా మాతృభాష పాఠశాలలకు వెళ్ళినపుడు అవి ఇప్పుడున్న అంగ్ల పాఠశాలలాగానే ఎంతో అభివృద్ధి జరుగుతాయి. మీ ధన ప్రభావం ఆ దిశగా ఉండబట్టే ఇవన్నీ ఎండిపోయాయి. అవి అంతగా ప్రగతిని సాధించాయి. అదే ధన ప్రవాహం ఇటు మరలినట్లయితే మళ్ళీ మన పాఠశాలలు చక్కగా కళకళలాడుతాయి. ఆ ఆంగ్ల పాఠశాలలు వెనుకబడతాయి. కాబట్టి మీ పిల్లలు ఇటు మరలినట్లయితే, చదువు కోసం మాతృభాషలో పిల్లలు అధ్యయనం చేసినట్లయితే, ఈ ఆంగ్లేయులనుంచి మన సంబంధం విడిపడుతుంది. ఈ మానసిక బానిసత్వం నుండి బయటపడటం జరుగుతుంది.

ఉదాహరణకు 50వ దశకంలో సర్వనాశనం అయిన జపాన్ దేశం అంతగా ప్రకృతి వనరులు లేకపోయినా ఇంత తక్కువ కాలంలోనే అంతటి ప్రగతిని సాధించినదంటే కారణం వారు వారి మాతృభాషను ప్రేమించడం. తమ మాతృభాషను ప్రేమించినట్లుగానే తమ మాతృ దేశాన్ని ప్రేమించడం. ఏ దేశ ప్రజలు తమ

మాతృభాషను ప్రేమించలేరో వారు వారి మాతృదేశాన్ని ప్రేమించలేరు వాళ్ళు కేవలం నటిస్తారు అంతే, తమ మాతృభాష మీదనే ప్రేమ లేనివారు తమ దేశాన్ని ఎలా ప్రేమిస్తారు. అందుకే జపాన్ దేశంలో చిన్న పిల్లలుగా ఉన్నప్పటి నుంచే వారిలో నరనరాలలోనూ జాతీయతా భావం నింపబడుతుంది. కాబట్టి మీలో ఉన్న ఈ అపోహను తొలగించండి. మీ పిల్లలు ఆంగ్లంలో చదివినప్పుడే గొప్పవారు అవుతారు అనే అపోహను మానేయండి. వాస్తవం దీనికి పూర్తిగా విరుద్ధం ఏ పిల్లలైతే తమ మాతృభాషలోనే చదువుతారో వారే విషయాన్ని స్పష్టంగా గ్రహించగలిగి ఎక్కువ ప్రజ్ఞావంతులు కాగలుగుతారు. అందుకు కారణం ఎంతో సరళం మీ బాబుగానీ,మీపాప గానీ మాతృభాషలో చెప్పబడిన విషయానికి ఎంత సమయం పడుతుందో అదే విషయాన్ని ఆంగ్లంలో చెప్పబడినప్పుడు గుర్తుంచుకోవడానికి ఆరు రెట్లు ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి ఇక్కడ జరుగుతున్నది ఏమిటి తమ జీవితంలో ఆరురెట్లు కాలాన్ని చిద్రం చేసుకుంటున్నారు.

అంటే ఇప్పుడు ఉదాహరణకు మనదేశంలో విద్యార్థుల సంఖ్య పది కోట్లు ఉన్నట్లయితే వారు తమ జీవితంలో నిష్కారణంగా వ్యర్థం చేసుకుంటున్న సమయం 60 కోట్లు. అందుకు ఒకే ఒక కారణం మన పిల్లలు ఆంగ్ల భాషా మాధ్యమంలో విద్యను అభ్యసించడం. కాబట్టి ఆంగ్లం శుద్ధమైన భాష కాదు. శుద్దమైన భాషలంటే హిందీ, గుజరాతీ, మరాఠీ, తెలుగు, తమిళం, కన్నడం, మళయాళం. ఈ భాషలన్నీ సమృద్ధమైనవి. ఇక మీకు మరో విషయం చెబుతున్నాను. ఆంగ్లం ప్రపంచంలోనే చెత్త భాష. ఎందుకంటే ఈ భాషలోని నియమాలు ఎప్పుడూ ఒకే విధంగా ఉండవు. ఎల్లప్పుడూ ఒకే నియమాలు కలిగి ఉండే భాషకే ప్రాధాన్యం ఉంటుంది. సంస్కృత భాషలోని నియమాలు వేల సంవత్సరాల క్రితం. ఎలా ఉన్నాయో ఈ రోజుకీ అలాగే ఉన్నాయి. కానీ ఆంగ్లభాష విషయంలో అలా ఉండవు. ఆంగ్లంలో కేవలం రెండు వందల సంవత్సరాల క్రితమే దిస్ అని వ్రాయటానికి Tis అని వ్రాసేవారు. అదే విధంగా ఈ రోజు This అని వ్రాస్తున్నారు. ఇలా ఉన్నదంటే ఇది ఎక్కడి పద్ధతి. అంతేకాదు 150 సంవత్సరాల క్రితం ఎన్నో పదాలకు ఉన్న స్పెల్లింగ్స్ ఇప్పుడు పూర్తిగా మారిపోయాయి. ఇలా 150 సంవత్సరాలలోనే స్పెల్లింగ్‌లు మారిపోయిన

సంఖ్య చాలా ఎక్కువ. ఇక ఆంగ్ల భాషలో ఎపుడూ ప్రనౌన్‌సేషన్ ఎప్పుడూ ఒకేలా ఉండదు. ఉచ్చారణా పద్దతులు రకరకాలుగా మారిపోతుంటాయి.

మీరు బ్రిటన్‌కు వెళితే అక్కడ టుడే అనే మాటని ఆస్ట్రేలియాకు వెళితే అక్కడ టుడాయ్ టుడాయ్ అని అంటారు. నేను అక్కడ ఈ మాట విని ఆశ్చర్యపోయే వాడిని టుడాయ్ అంటే ఏమిటి? To Dai అంటే చనిపోవడం కోసం అని, తరువాత నాకు అర్ధమైంది. ఈ రోజు అన్న అర్ధంలో అమాటను ఉపయోగిస్తున్నాడని. మీరు స్కాట్‌లాండ్‌కు వెళ్ళి చూస్తే ప్రనౌన్‌సేషన్ ఒకలా ఉంటుంది. ఐర్లాండ్‌కు వెళితే మరోలా ఉంటుంది. ఆస్ట్రేలియాలో చూస్తే మరోలా ఉంటుంది. అమెరికాలో ఇంకోలా ఉంటుంది. అమెరికాకు,బ్రిటన్‌కు ఈ విషయం గురించే గొడవ జరుగుతూ ఉంటుంది. ఒకరి ఆంగ్ల భాషలో Z ఎక్కువగా ఉపయోగిస్తారు. మరొకరి భాషలో S ను ఎక్కువగా ఉపయోగిస్తారు. దీనికి సంబంధించి వారు నేటి వరకు ఏవిధమైన నియమాన్ని రూపొందించలేక పోయారు. దీనిని బట్టి చూస్తే అంగ్లం ప్రపంచవ్యాప్తంగా ఉన్న భాషలన్నింటిలోనూ చెత్త భాష అని తెలుస్తుంది. ఇంకా మీకు మరొక హేతువు చెబుతున్నాను. చాలా మంది భావిస్తూ వుంటారు ఆంగ్లం **అంతర్జాతీయ భాష** అని, మీరు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే ప్రపంచంలో ఉన్న దాదాపు రెండు వందల దేశాలలో కేవలం 12 దేశాలలో మాత్రమే ఆంగ్ల భాషా ఉంది. తక్కిన అన్ని దేశాలలో ఆంగ్ల భాషలేనే లేదు. ఆ మిగిలిన దేశాలన్నింటిలోనూ వారి వారి మాతృభాషనే ఉపయోగిస్తారు. ఆంగ్లానికి పూర్తిగా భిన్నం మరి అటువంటి పరిస్థితులలో 200 దేశాల్లో కేవలం 12 దేశాలల్లో చలామణి అవుతున్న భాష అంతర్జాతీయ భాషగా ఎలా పిలువబడుతుంది. ఇది మైనారిటికి చెందిన భాష

ఇక జనాభాపరంగా చూస్తే ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఆంగ్లం మాట్లాడే జనుల సంఖ్య మొత్తం జనాభాలో కేవలం రెండు నుంచి మూడు శాతం మాత్రమే. మొత్తం జనాభా 600 కోట్లు అయితే అందులో కేవలం రెండు నుంచి మూడు శాతం మాత్రమే ఆంగ్లం మాట్లాడుతారు. అలాంటప్పుడు అది అంతర్జాతీయ భాష ఎలా అవుతుంది. ఆ మాట కొస్తే అంతర్జాతీయ భాష కింద చైనా భాష

వస్తుంది. ఎందుకంటే ప్రపంచ జనాభాలో అత్యధిక జనులు చైనా భాషలో మాటాడుతారు. ఇక ఈ విషయంలో రెండవ భాషగా ఏదైనా ఉంటే, అది హిందీ మాత్రమే. ఎందుకంటే ప్రపంచంలో చైనీస్ భాష తరువాత అత్యధిక సంఖ్యాకులచే మాట్లాడబడే భాష హిందీ భాష. ఇక ఆంగ్లం అన్నింటికంటే చెత్తభాష ఆంగ్లేయులు మన దేశానికి రావడం వల్ల పొరబాటున మనం వారికి బానిసలం కావడం వలన ఈ రోజు ఇక్కడ ఆంగ్లం మాట్లాడే వారున్నారు. **ఆంగ్లేయులే వచ్చి ఉండకపోతే బహుశా నేడు సంస్కృతం జాతీయ భాషగా వెలసిల్లుతూ ఉండేది.** మీకు ఈ రోజు మరొక ముఖ్య విషయాన్ని తెలియజేస్తున్నాను.

ప్రపంచంలో కంప్యూటర్‌కు అత్యంత అనుకూలమైన భాష అంటూ ఏదైనా వుంటే అది సంస్కృతం. శాస్త్రజ్ఞులు అందరూ చెప్పేది ఇదే, కంప్యూటర్‌ను నడపడానికి తయారు చేయబడిన అత్యుత్తమ ఆల్గారిథమ్ సంస్కృత భాష యొక్క సహకారంతో చేయబడింది. అమెరికాలో నడుపబడుతున్న సూపర్ కంప్యూటర్స్ విషయములో వాటి ప్రోగ్రామింగ్‌ను, సంస్కృత భాషను అనుసరించి చేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మీకు బహుశా తెలియదేమో మన దేశం కంటే ఎక్కువగా సంస్కృత భాషపై పరిశోధన ఇప్పుడు జర్మనీలో జరుగుతోంది. ఎందుకు పరిశోధనలు జరుగుతున్నాయి. వారేమీ పిచ్చివాళ్ళు కాదు. వాళ్ళకు తెలుసు ఈ భాషలో ఎంతటి నిధి నిక్షిప్తమైనదో, భారతదేశంలో ఇప్పటికీ అమూల్యమైన వ్రాత ప్రతులు లక్షల సంఖ్యలో భద్రపరచి ఉన్నాయని వారికి తెలుసు. వాటిలో ఎనలేని విషయాలు ఉన్నాయని వారికి తెలుసు. అటువంటిది మిమ్మల్ని మీ భాషనుంచి విడదీసి ఒక విదేశీ భాషలో పడవేయటం జరుగుతోంది.

ఈ విదేశీ భాషవల్ల ఎంతో తీవ్రమైన ప్రభావం మస్తిష్కంపైన పడుతుంది. నేను సవాలు చేసి చెబుతున్నాను. ఎంత గొప్ప మేధావి అయినా అంగ్లంలో మాట్లాడుతున్నాడంటే తను ఏం చేస్తాడో తెలుసా, ముందుగా మాతృభాషలో ఆలోచిస్తాడు. తరువాత దానిని ఆంగ్ల భాషలోకి అనువదిస్తాడు. అంటే రెండు రెట్లు అధికంగా శ్రమించిన తరువాతనే తను అంగ్లంలో మాట్లాడగలుగుతాడు. ఇంకా మీకు మరొక ముఖ్యవిషయం చెబుతున్నాను. మీ జీవితంలో మీ నోటినుంచి


కేవలం మాతృభాషలోనే పదాలు వస్తాయి కానీ. ఇంకా మీకు మరొక ముఖ్య విషయం చెబుతున్నాను. మీ జీవితంలో నిజమైన సహజమైన క్షణాలు మీ నోటి నుంచి కేవలం మాతృభాషలోని పదాలే వస్తాయి. కానీ మరొక భాషలో రావు. ఏదైనా రోగ మొచ్చినా హఠాత్తుగా ఏదైనా కష్టం వాటిల్లినా నోటినుండి అమ్మ అనివస్తుంది. కానీ మదర్ అనో మమ్మీ, అనో, మామ్ అనోరాదు. ఎందుకని అలాగే మీరు తీవ్రమైన కోపంలో ఉన్నప్పుడు కూడా మీ నోటినుండి తిట్లు అయినా మాతృభాషలోనే వస్తాయి. ఆంగ్లంలో రావు.

కాబట్టి మీరు మీమీ జీవితాలలో పూర్తిగా మీ వైన క్షణాలలో మీ సహజ ప్రకృతితో మమేకమైన ప్రతిసారీ మీ మాటలు మీమాతృభాషలో వస్తాయే కానీ మరో భాషలో రావు అటువంటిది. మీరు విద్యాభోధన కోసం ఆంగ్లాన్ని మాద్యమంగా నిర్ణయించి మీ పిల్లలను ఆంగ్లమాధ్యమమున్న పాఠశాలల్లో జేర్పిస్తే అది వారి మస్తిష్కంపై ఎంతటి పెనుభారాన్ని మోపుతుందో మీరు ఊహించలేరు. ఇంటిలో మీమీ మాతృభాషలో మాట్లాడుకుంటూ వుంటారు. పిల్లలు అదే భాషను వింటూ వింటూ నేర్చుకుంటారు. పిల్లలు నేర్చుకునే ప్రక్రియ ఎలా ఉంటుంది. పిల్లలు అనుకరించి నేర్చుకుంటారు. మీరు ఒక పదాన్ని ఎలా ఉచ్చరిస్తారో గమనించి పిల్లలూ అదేవిధంగా నేర్చుకుంటారు. ఈవిధంగా వారిలోని భాషాజ్ఞానం తెలుస్తుంది. ఇలా సహజమైన భాషలో కాకుండా అందుకు పూర్తిగా భిన్నమైన మరొక భాషలలో మీరు ఆ బాలుని విధ్యాబోధనను నేర్పిస్తే దానివలన జరిగేది ఏమిటి.

దానివల్ల ఆ పిల్లవాడు విషయాన్ని గ్రహించటానికీ అర్థం చేసుకోవటానికీ బదులుగా కేవలం విషయాలను బట్టీ కొడతాడు. అదే విషయాన్ని తెలుగులో ఒక చెప్పాలంటే బడుద్దాయిలా తయారు అవుతాడు. ఇట్లాంటి బడుద్దాయిలు ఒక ప్రత్యేకమైన లక్షణాన్ని కలిగి ఉంటారు. ఏమీటది, మీరు ఇలా చదివే ఏవిద్యార్థినైనా తీసుకోండి. మీ పిల్లవాడు 8 వ తరగతి చదువుతున్నాడనుకోండి. పరీక్షలు దగ్గర పడ్డాయి. తను కేవలం బట్టికొడతాడు. అవి బట్టీ కొట్టిన జవాబులను పరీక్షల్లో వ్రాస్తాడు. పరిక్షరాసిన రెండు రోజుల తరువాత అడగండి. ఏమీ వ్రాశాడో

చెప్పలేడు తను వ్రాసింది రెండు రోజులలోనే మరిచిపోతాడు. సంవత్సరం తరువాత నేనూ ఆంగ్లంలో ఏఏ విషయాలు బట్టీ కొట్టానో అవేవీ నాకిప్పుడు గుర్తు లేవు. ఇంకా ఈ ఆంగ్ల మాద్యమంలో విద్యాభోధన ఎలా సర్వనాశనం చేస్తుందో నేను నా స్వీయ జీవితం నుంచి ఒక ఉదాహరణ చెప్తాను.

నేను 9 వ తరగతి చదువుతున్నప్పుడు నన్ను కొట్టీ కొట్టీ నా కొక సమీకరణాన్ని నేర్పించారు. ఏమిటది $(X + y)^2 = x^2 + 2xy + y^2$ దానినే మరోవిధంగా నేర్పించారు. $(x - y)^2 = x^2 - 2xy + y^2$ సాధారణంగా ఏమి జరిగేదంటే నేనెప్పుడూ మరిచి పోతూ వుండే వాడిని ఏమి మరిచిపోతూ వుండే వాడిని అంటే $(x + y)^2$ లో + ఉంటుందని $(x - y)^2$ లో – ఉంటుందని దానితో ఏమి జరిగేది $(x + y)^2$ కి $-2xy$ అని వ్రాసేవాడిని $(x - y)^2$ కి $+2xy$ అని వ్రాసే వాడిని దానితో నాకు గణితంలో మార్కులు చాలా తక్కువగా వస్తూ ఉండేవి. అందుకు గాను నన్ను తీవ్రంగా దండించేవారు ఈతతంగానికి బయపడి నేను ఒక సారి 3నెలలపాటు తక్కిన విషయాలన్నీ ప్రక్కనబెట్టి కేవలం ఈరెండు సూత్రాలనే బట్టీ కొడుతూ కూర్చున్నాను. కొన్ని కిలోల పుస్తకాలు నింపేసి వుంటాను. ఇవే రెండు ఫార్ములాలు వ్రాయటానికి ఐతే ఈ రోజు నేను మీకు చెబుతున్నాను. ఈరెండు సూత్రాలు నాకు నా జీవితంలో ఏరోజూ, ఏ సందర్భంలో, ఎప్పుడూ, ఉపకరించలేదు. నేను ఒక శాస్త్రజ్ఞుడిగా రెండు సంవత్సరాలపాటు ఒక రీసెర్చ్ ప్రాజెక్ట్‌పై పనిచేశాను. అయినప్పటికీ అవి నాకెప్పుడూ అవసరం పడలేదు. అటువంటి రెండు సూత్రాలని నేర్చుకోవటానికి నా జీవితంలో 3నెలలు పూర్తిగా కేటాయించాను. ఎన్నో దెబ్బలు తిన్నాను. తిట్లుతిన్నాను, అధ్యాపకుడు చేసే అవమానాలన్నీ భరించాను. నువ్వు ఒక పనికి మాలినవాడివని రెండు సూత్రాలు కూడా గుర్తుంచుకోలేనివాడివని వారు తిట్టిన తిట్లన్నీ భరించాను. ఇంత సామర్థ్యాన్ని వెచ్చించి సాధించిన ఈ రెండు సూత్రాలు ఏమి చేసుకోవాలి నేను.



ఇటువంటివి ఒకటి కాదు. నేను కొన్ని వందల వేల ఉదాహరణలు చెప్పగలను. మీ పిల్లలు ఏదైతే చదువుతున్నారో ఏవిధానైతే గుర్తుపెట్టు కోవడానికి నానాతంటాలు పడుతున్నారో అందులో మహా అంటే 5శాతం మాత్రమే ఉపయోగపడేవి. 95 శాతం ఎందుకూ పనికి రాకుండాపోయేవే గుట్టలు గుట్టలుగా మన పిల్లలపై భారం వేస్తూన్నారు. వీరు. మన పిల్లల్ని ఎలా తయారుచేస్తున్నారో తెలుసా, గాడిదలుగా తయారుచేస్తున్నారు. గాడిద విషయంలో ఏం చేస్తూ వుంటారు. దాని వీపుపైన బరువును వేస్తూనే వేస్తూనే వుంటారు. అదేవిధంగా నేడు మన పిల్లలపై కూడా పాఠ్య ప్రణాళిక పేరుతో బరువును వేసీ వేసీ వాళ్ళను గాడిదలుగా తయారుచేస్తున్నారు. ఎంత హోంవర్క్, ట్యూషన్ చదివిస్తే అక్కడా హోంవర్కు ఇస్తారు. ఏ హోంవర్కునైతే టీచర్లు పిల్లలు నెత్తిమీద రుద్దుతున్నారో ఆహోంవర్కును ఒక మనిషి ఒక రోజులో చేయగలడా అంటే ఆ టీచర్లే స్వయంగా చేయలేక పోతారు.

నా కొక చిరకాలమిత్రుడు ఉన్నాడు హరీష్ భాయ్, వారి పిల్లవాడు కాన్వెంట్ స్కూల్లో చదువుతాడు. నేనీమధ్యనే వారింటికి వెళ్ళాను. అతను ఏడుస్తువున్నాడు. ఏమిటి అంటే టీచర్ హోం వర్కు ఇచ్చారు. ఏమిటి ఆ హోం వర్కు, సైకిల్‌లోని విడిభాగాలన్నింటి పేర్లు వివరించి ఒక్కొక్క పేరుపై ఆ భాగానికి సంబంధించి, ఒక్కొక్క వాక్యం వ్రాయాలి. నేను ఆ పిల్లవాడితో చెప్పాను. నువ్వు ముందు ఇదే పనిని ఆ టీచర్‌ను చెయ్యమని చెప్పు ఆమె గొప్ప మేధావినని ఒప్పుకుంటాను. అధ్యాపకులు కూడా చేయలేని పనిని పిల్లలనెత్తిన వేస్తారు. ఆ పైన ఏమి చేస్తారు వీరు హోంవర్కు చేయకపోతే వారి కసినంతా తీర్చుకోవటానికి


వీళ్ళని కొడతారు. తిడతారు. అందరి ముందు అవమానిస్తారు. పిల్లల మస్తిష్కం కుంచించుకుపోయేలా చేస్తారు. ఈ విద్యావిధానం పిల్లల్ని గాడిదలా తయారుచేసే విధ్యావిధానం, మెకాలే ఈవిద్యావిధానాన్ని ఈ దేశంలో ప్రవేశపెట్టిందే అందుకు ఈ దేశంలోని పిల్లలు గాడిదలు కావాలని, ఏమాత్రం మేధావులు కాకూడదని, ఈ విద్యావిధానం యొక్క ప్రభావమే. ఇప్పుడు మనదేశంలో కనిపిస్తూ వుంది.

మనం భానిసలుగా ఉన్నప్పుడు కూడా ఇద్దరు నోబెల్ పురస్కార గ్రహీతలున్న మనదేశం సాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు గడుస్తున్నా ఒక్క నోబెల్ పురస్కార గ్రహీతనూ పుట్టించలేకపోయాం మనతో పోల్చుకుంటే అతి చిన్నవిగా పోల్చబడే దేశాలు కూడా ప్రతి సంవత్సరం నోబెల్ గ్రహీతలు పుడుతున్నారు. ఈ నోబెల్ పురస్కార గ్రహీతలు ఎవరో తెలుసా, ఏ విద్యార్థి తనదైన మౌళిక స్వభావంతో ఒక వినూత్నమై కార్యాన్ని ఆవిష్కరింపచేస్తాడో, అటువంటి వాడే నోబెల్ పురస్కారాన్ని గ్రహించటానికి అర్హుడు అవుతాడు. నోబెల్ ప్రైజ్ పొందటానికి P.H.D. చెయ్యనవసరం లేదు. బీటెక్‌లు యమ్ టెక్‌లు చెయ్యనవరం లేదు. న్యూటన్ తొమ్మిదవ తరగతిలో ఫెయిల్ అయ్యాడు. ఆన్యూటన్‌ను ఇప్పుడు మనమంతా గుర్తుకు తెచ్చుకుంటున్నాం. ఐన్‌స్టీన్ పదవ తరగతిని దాటి చదువనేలేదు. ఆ ఐన్‌స్టీన్‌ను ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారు. మాక్స్ ప్లాంక్ ప్రపంచానికి ఒక అద్భుత సిద్ధాంతాన్ని అందించాడు. ఈయన అసలు పాఠశాలకు వెళ్ళనే లేదు. అతను ఎప్పుడూ స్కూలు మొహమే చూడలేదు. షేక్స్ పియర్ ఏదో విద్యాలయంలో P.H.D. చేసిన వాడు కాదు.


ఇక మనదేశంలో చూడండి. తులసీదాసు ఏ విశ్వవిద్యాలయంలో P.H.D. చేశాడు. ఆయన చేసిన రామ చరితమానసం భారతదేశంలో ఊరూరా ప్రతినోటా మారు మ్రోగుతూ వుంటుంది. వేద వ్యాసుడు ఏ యూనివర్శిటీలో డిగ్రీ చేశాడు. ఆయన వ్రాసిన మహాభారతం భారతదేశమంతటా స్మరించబడుతుంది. ఆ ఉద్గ్రంథంపై పరిశోధనలు కూడా జరుగుతున్నాయి. **ఒక వ్యక్తి బుద్ధిమంతుడు కావటానికి తాను డిగ్రీని పొందటానికి ఏ సంబంధమూ లేదు.** నిజానికి

మనదేశంలో నిరూపించబడిన నిజం ఏమిటి. ఎవరైతే ఏవిధమైన పట్టాలూ స్వీకరించలేదో వారే కొన్ని మౌళికమైన వినూత్నమైన కార్యాలను ఆవిష్కరించారు. డిగ్రీలు పొందిన వారు బరువు క్రింద నలిగిపోతూ వుంటారు. వారి మానసిక పరిపక్వత సక్రమంగా జరుగదు.

కనుక నేను ఒక విషయాన్ని విన్నవిస్తున్నాను. మనదేశంలో ఆంగ్లేయుల పాలనలో ఉన్నప్పటి బానిస పద్ధతులే నేటికీ కొనసాగుతున్నాయి. ఆంగ్లేయుల కాలం నాటి బోధనా పద్ధతులే నేడూ కొనసాగుతూ వున్నాయి. ఆంగ్లేయుల కాలం నాటి న్యాయవ్యవస్థయే నేటికీ కొనసాగుతూ వుంది. ఆంగ్లేయుల కాలం నాటి చట్టాలే నేటికీ అమలులో ఉన్నాయి. ఆంగ్లేయుల కాలం నాటి ఆర్థిక వ్యవస్థయే నేటికీ అమలులో వుంది. ఇప్పుడు మీరు అడగవచ్చు. మరి దీని నుంచి బయటపడటానికి మార్గం ఏమిటి. అందుకు గాను మొట్టమొదటగా మీరు చేయవలసినది. ఏమిటంటే మీరు మేలుకున్న రోజే ఉదయం అయినట్లుగా భావించండి. ఇది వరకు మీరు నిద్రలో మునిగి ఉన్నారు. సరే విషయం అర్థం కాలేదు. ఇన్నాళ్ళు మాకు తెలియలేదు. కానీ ఇప్పుడు తెలిసింది. ఇప్పుడే ఉదయం అయినట్లుగా భావిద్దాం. ఈ ఉదయాన్ని ఎలా ప్రారంభిద్దాం. మీమీ పిల్లలను కాన్వెంటు స్కూళ్ళనుండి బయటకు తీసుకురండి. వారిని మీమీ మాతృభాషా పాఠశాలల్లో చేర్పించండి. పొరబాటున కూడా పిల్లల్ని ఆంగ్ల మాధ్యమం ఉన్న స్కూళ్ళలో చేర్పించమని సలహా కూడా ఇవ్వకండి. ఎందుకంటే ఈ ఆంగ్లేయ వ్యవస్థను మార్చాలనుకుంటే మీ పిల్లలు మాతృభాషలోనే చదువవలసి వుంటుంది. మాతృభాషలో లేకుంటే వారు ఈ ఆంగ్లేయతలోనే చిక్కుకుపోతూ వుంటారు. మాతృభాషలో విద్యార్జన కావించడం ద్వారా మీ పిల్లలు తేలికగా విషయాన్ని గ్రహించ గలుగుతారు. కేవలం బట్టీ కొట్టడం కాకుండా నిజమైన మేథా సంపన్నులు అవుతారు. ఈ విద్య కేవలం భౌతికంగానే కాకుండా మానసికంగా కూడా భారతీయులుగా ఒక తరం బయలుదేరితే భారతావనికి నిజమైన స్వాతంత్ర్యం తప్పక లభిస్తుంది.



మహాభారతం రచించిన వ్యాస మహర్షి



రామ చరిత మానసం రచించన తులసీదాస్

అమెరికాలోని యూనివర్సిటీలలో గత పది సంవత్సరాలలో టాపర్స్‌గా బయటికి వస్తున్నవారు. అందరూ ఆంగ్లేయ ఇతరులే ఈ విషయం గుర్తుంచుకోండి. ఇతర దేశాలలో కూడా అదే పరిస్థితి, మన మనస్సుల్లో ఇది ఒక పెద్ద భ్రమగా నిలిచిపోయి ఉన్నది. ఆంగ్లం బాగా చదువుకుంటే ఎంతో ప్రగతిని సాధిస్తారు అని. **ప్రపంచంలో ఎన్నో దేశాలు ఆంగ్లంతో పరిచయం కూడా లేకుండా ఎంతో ప్రగతిని సాధించాయి. ఎంతో అభివృద్ధి పొందాయి.** కనుక ఆంగ్లంలో చదివితేనే మన పిల్లలు అభివృద్ధిలోకి వస్తారు అనే అపోహ మనలో నుంచి తొలగించండి. మీ పిల్లలు చక్కగా పురోగమించాలంటే వారి విద్యాబోధన మాతృభాషలో జరిగినప్పుడే అది సాధ్యమవుతుంది. మీ మాతృభాష తెలుగు అయితే మీ పిల్లలను తెలుగులోనే చదివించండి. ఆంగ్ల భాషలో చదివించవద్దు. ఈ ఆంగ్ల విద్యావిధానం లార్డ్ మెకాలే మనదేశంలో ప్రవేశపెట్టాడు. తను మనదేశాన్ని భానిసదేశంగా ఉంచటానికే ఈ ఆంగ్లభాషను ప్రవేశపెట్టాడు. కనుక స్వతంత్ర్యం వచ్చిన తరువాత కూడా మనం మన పిల్లల్ని బలవంతంగా భానిసలుగా మారుస్తున్నాం. తల్లిదండ్రులు ఉన్నప్పటికీ వారిని అనాధలుగా పెంచుతున్నాం గుర్తుంచుకోండి. కాన్వెంట్ స్కూల్స్ ఉన్నది. అనాధల కోసమే యూరప్‌లో, మీ పిల్లలు అనాధపిల్లలు కాదు గనుక వారు చక్కగా తల్లిదండ్రులు ఉన్నటువంటి పిల్లలు గనుక వీరిని కాన్వెంట్ స్కూళ్ళకు పంపకండి. తద్వారా వారిలో ఆంగ్లేయ సంస్కృతి ప్రవేశించడం తగ్గిపోతుంది.

ఈ ఆంగ్లేయుల సంస్కృతి చాలా దారుణమైనది ఈ ఆంగ్లేయుల సంస్కృతి ఎంత దారుణమైనదో అంత దారుణమైన వారు ఆంగ్లేయులు కూడా కారు, ప్రపంచమంతటినీ సర్వనాశనం చెయ్యటానికి తయారయ్యింది. ఈ ఆంగ్లేయుల సంస్కృతి అదొక రాక్షససంస్కృతి అందులో ఏవిధమైన మానవీయ విలువలులేవు. నైతిక విలువలూ లేవు. కనుక మళ్ళీ ముఖ్యమైన విషయాలను గుర్తుచేసుకుందాం. ఇంటింటా స్వదేశీయత, మీ పిల్లలకు మాతృభాషలోనే విద్యాబోధన కొనసాగించండి. మీ పిల్లలు మరింత బుద్ధిమంతులు అవుతారు. ఎంతో గొప్ప వివేకవంతులు అవుతారు. మరియూ మీమీ ఇళ్ళలో ఈ టెలివిజన్ అనే విషవలయం నుంచి మీరు బయటపడండి. మీ పిల్లలనూ సంరక్షించండి. ఈ దేశానికి శుభం చేకూరుతుంది.

మీకు సందేహం కలుగవచ్చు. రాజీవ్ భాయ్ మీరు మానుంచి ఒక ఓటు అడగలేదు. ఒకనోటు అడగలేదు. ఈ ఓట్ల సమయంలో చాలామంది మన దగ్గరకు వస్తారు. ఎన్నో ప్రసంగాలు చేస్తారు. చివరగా పలానా గుర్తుకు ఓటు వేయండి. అని అంటారు. కానీ నేను వచ్చింది అలా చెప్పటానికి కాదు. అలా అడగటానికి మరెప్పుడూ రాను కూడా అయితే నేను మరొకటి అర్థించటానికి వచ్చాను. నాకు మీ సమయాన్ని ధానం ఇవ్వండి. మీ జీవితంలోని కొంత కాలాన్ని నాకు ధానం ఇవ్వండి. నాకు మీఓటు వద్దు. మీనోటువద్దు. మరి ఏంచెయ్యాలి. ఒకరోజులో **24 గంటలు సమయం ఉంది మీకు.** ఈ 24 గంటలలో 23 గంటలు మీ పిల్లలకోసం మీ వ్యాపారం కోసం మీకుటుంబం కోసం వెచ్చించండి. ఒక్క గంట సమయాన్ని మాత్రం దేశం కోసం గడపండి. మీరివ్వవలసిన ఒక్క గంట సమయం. ఈ దేశానికి ఎంతో అవసరం ఉంది. ప్రస్తుతం ఈ ఒక్క గంటకాలంలో మీరు ఏమి చెయ్యాలి.

ఈ చిన్నవిషయం తెలుసుకుందాం 1757లో ప్లాసీయుద్ధం జరిగినప్పుడు 300 మంది సైనికులను వెంటబెట్టుకుని వచ్చాడు. రాబర్ట్‌క్లైవ్ 18వేలమంది భారతీయ సైనికుల మీద విజయాన్ని సాధించాడు. గెలుపొందిన తరువాత తాను ఏమి చేశాడో తెలుసా ఒక గొప్ప ఊరేగింపును నిర్వహించాడు. దానికి సంబంధించి తన డైరీలో వ్రాసుకున్నాడు. ఆ విజయోత్సాహాన్ని ప్రకటించేందుకుగాను కలకత్తానుంచి ముర్షదాబాద్ వరకు ఊరేగింపును నిర్వహించాడు. ఆ ఊరేగింపు ఎలా జరిగింది. క్లైవ్ గుర్రంపై గూర్చుని ముందూ వెళుతూ ఉంటే వెనకు 300 మంది సైనికులు వెళ్తూండేవారు. క్లైవ్ రాసుకున్నాడు. తన 300 మంది ఊరేగింపును చూడటానికి రహదారికి ఇరుప్రక్కల కోటానుకోట్లమంది భారతీయులు వచ్చేవారు తను చిట్టచివరగా ఒక వాక్యాన్ని వ్రాసుకున్నాడు. **ఆ ఊరేగింపును చూడటానికి తండోపతండాలుగా వచ్చిన వారు అక్కడ చప్పట్లు చరుస్తూ నిల్చున్నవారు** ఒక్కొక్కరాయిని తీసుకుని మా మీద విసిరినట్లయితే **చరిత్ర మరో మలుపు తిరిగి** ఉండేది. ఈ విషయం నాగుండెల్లో నిరంతరం అగ్గిలాభగభగ మండుతూ ఉంటుంది. వాళ్ళు 300 మంది మాత్రమే మనం కోటానుకోట్ల మంది ఉండి కూడా అక్కడ

నిర్వాకం చూస్తూ ఉన్నాము. చప్పట్లు చరుస్తూ వున్నాము. కానీ ఒక్కరాయిని తీసుకుని వారిపై విసిరిన వారు ఒక్కరూలేరు. ఈ రోజూ అదే జరుగుతుంది. అందుకే నేను మీకు తెలియజేస్తున్నాను. కనీసం ప్రతిరోజు ఒక గంట సమయాన్ని వెచ్చిచండి. ధైర్యం చేసి ఒక్కరాయినైనా విసిరికొట్టండి. మన పూర్వీకులు చేసిన తప్పునే మీరూ చెయ్యకండి. మరి మనం కొట్టవలసిన ఆరాయి ఏమిటి అనుకోవచ్చు. నేను మీకు చెప్పిన విషయాన్ని మీరు ప్రతిరోజూ ఇంకొక్కరికైనా చెప్పండి. దీని వలన మన దేశం అనతికాలంలోనే నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందగలదు.

అశ్లీల ఆంగ్లం

ప్రశ్న: భారతదేశంలో ప్రభుత్వ వ్యవహారాలన్నీ ఆంగ్ల భాషలోనే ఎందుకు జరుగుతాయి.

ప్రశ్న: ఈ కంప్యూటర్ల భాష ఆంగ్లంలోనే ఎందుకు ఉంటుంది.

జవాబు: నేను మీకు ఉన్న విషయం చెబుతున్నాను. ఆంగ్లంలో కార్యకలాపాలు కొనసాగించడం అన్నది. ఒక గౌరవ ప్రధమైన విషయం లాగా ఈ దేశంలో భావిస్తూంటారు. నిజానికి ఇది భానిసత్వానికి సూచన ఇందులో ఏవిధమైన గౌరవమూ లేదు. వారు మనల్ని 300 ఏళ్ళపాటు ఏలినందుకు గాను ఇంకా ఆ భాషని నెత్తిన వేసుకుని మోస్తున్నాం. ఆంగ్లభాషను వాడడం గౌరవం అనే భావాన్ని మనబుద్ధులలో నుంచి తొలగించాలి. ఈ విషయాన్ని గురించి ఇంకా తెలుసుకుందాం.

మీరు సంతకం చేస్తున్నప్పుడల్లా మీ మనసులో ఒక ఘర్షణ చెలరేగాలి. నేను ఆంగ్లంలో చెయ్యాలా తెలుగులో చెయ్యాలా హిందీలో చెయ్యాలా అని మీ మనసుల్లో ఈ ఘర్షణ చెలరేగనంతవరకూ ఆంగ్లం మననుంచి దూరం కాదు. అలాగే మీ పిల్లలకు పేర్లు పెట్టేటప్పుడు, డింపీ - డింపల్ అని ఏమిటి. ఈ పేర్లు బాబీ అని ఇవన్నీ మన మూర్ఖత్వానికి చిహ్నాలు కనుక మీ మనసుల్లో ఈ

ఘర్షణ చెలరేగాలి. నేను నా పిల్లలకు ఇలాంటి అర్థం పర్థంలేని పేర్లను పెట్టకూడదు. స్వదేశీయమైన భారతీయ సంస్కృతికి చెందిన పేర్లను పెట్టుకోవాలి. ఇది ప్రతి ఒక్క వ్యక్తి ద్వారా జరుగవలసిన పోరాటం ఇలా మీమీ ఇళ్ళనుంచే పోరాటం మొదలైతే మీరు తప్పకుండా ఏదో ఒకరోజు పూర్తిగా ఆంగ్లభాషను మనదేశం నుండి తరిమి గొట్టగలరు. అనే విశ్వాసం నాకున్నది. మీరు మీమీ వ్యక్తిగత జీవితాలలో ఈ నియమాలను పాటించినట్లయితే ఈ ఆంగ్లం ఎలాగూపోతుంది. ఆంగ్లేయులను ఎలాగైతే తన్నితరిమి కొట్టామో అలాగే ఈ ఆంగ్లభాషనూ తరిమికొట్టాలి. లేకుంటే ఇది పోదు.

ఇంకామీరు ఆంగ్ల దినపత్రికలను కొనడం మానివేయండి. వారికి గుణపాఠం నేర్పండి. ఈ ఆంగ్ల పత్రికలు చేసేది ఏమిటి. మీరు చూడండి. నేను పేర్లతో చెబుతున్నాను. టైమ్స్ ఆఫ్ ఇండియా, ఇది ఎవరిది అశోకజైన్‌ది, ఏమిటి ఇది చేసేది. ప్రతిరోజు ఈ పత్రికలో ఏదో ఒక అమ్మాయిది పూర్తినగ్నమైన లేదా అర్థనగ్నమైన ఫోటో ఉంటుంది. ఈ పత్రిక. భారతీయ సంస్కృతిని సర్వనాశనం చేసింది. మీకు తెలుసా ఈ టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రికే మిస్ ఇండియా, మిస్ ఫెమినా ఇటువంటి పోటీలన్నింటినీ మొదలుపెట్టింది. ఇదే టైమ్స్ గ్రూప్, ఫెమినా వారి పత్రికే మిస్ ఇండియా, మిస్ ఫెమినా పోటీలను మొదలుపెట్టింది. ఇప్పుడు ఆ మిస్ ఇండియాలు, మిస్‌వరల్డ్ ఇంకా మిస్ యూనివర్సల్‌లు అయ్యారు. ఇక అందరూ అదే వ్యాపారంలో నిమగ్నం అయ్యారు. ఇక వీరికి వేరే వ్యాపారమే లేదు. మీరు ఏరోజు టైమ్స్ ఆఫ్ ఇండియా పేపరు తీసి చూడండి. ఒకరోజు మొదటి పేజీలోనే పెద్దఫోటో ఉంటుంది. మరోరోజు ఇంకో పేజీలో మరో పెద్దఫోటో ఉంటుంది. అసలు ఆ అవసరమే ఉండదు. వాటికి సంబంధించిన వార్త ఏమీ ఉండదు. వార్తలతో ఆ ఫోటోకి సంభంధమే ఉండదు. బలవంతంగా స్త్రీల అర్ధనగ్న చిత్రాలను ప్రదర్శించటమే వారి పాత్రికేయత ఇలా చేసేటువంటి పత్రిక ఏదైనా ఇలా ప్రచురించే పత్రికలన్నింటి గురించి నేను చెబుతున్నాను.

ఇప్పుడు వీరిని కంట్రోల్ చెయ్యగలిగినది. ఎవరు ఈ పత్రికలకు చెందిన వారందరూ ఎవరో దేవదూతలు అని మీరు భావించకండి మీడియాలో కూడా

కరెప్షన్ ఉంది. కేవలం పాలిటిక్స్‌లోనే కాదు మీడియాలో కూడా ఉంది. కనుక కనీసం అటువంటి పత్రికలను కొనడం మీరు ఆపండి. మొట్టమొదటగా మీరు టైమ్స్ ఆఫ్ ఇండియాను బహిష్కరించండి. నేను మీకు గ్యారంటీ ఇస్తున్నాను. ఏరోజు అయితే ముంబయిలో టైమ్స్ ఆఫ్ఇండియా పత్రికలు 50 వేలు కంటే తక్కువగా అమ్ముడు పోతాయో ఆరోజు ఇక అశోకజైన్ శీర్షాసం వేయడం మొదలుపెడతాడు. ఇక అప్పుడు మీరు చెప్పినట్లు చేస్తాడు. కనుక ఇటువంటి వాళ్ళకు బుద్ధి చెప్పాలంటే ఎవరి ఎవరి ఇంటికి టైమ్స్ ఆఫ్ ఇండియా వస్తుందో వారు అది మానివేయండి. అంతేకాకుండా ఆ పత్రిక ఎడిటర్‌కు లేఖ వ్రాయండి. మేము మీ పత్రికను కొనడం ఆపివేస్తున్నాం. ఎందుకంటే మీరు ఈ నగ్నత్వాన్ని ప్రచారం చేస్తున్నారు కనుక.

ఒక ప్రక్క ఆంగ్లాన్ని ప్రచారం చేయడం ఇంకో ప్రక్క అశ్లీలాన్ని ప్రచారం చేయడం, మా చెల్లెళ్ళు, బిడ్డలకు చెందిన అడ్డదిడ్డమైన చిత్రాలను ప్రచారం చెయడం మీరు మా కుటుంబాలను సర్వనాశనం చెయ్యడం, ఈ విషయాన్ని వారికి తెలియజేసి మరీ ఈ పత్రికను ఆపివేయండి. ఇంకా మరొక విషయం తెలుసుకుందాం. మీ కాండవలీకి చెందిన జైనసమాజం మీరు రేపు కానీ వారం రోజుల తరువాత గానీ లేదా వీలైతే హోలీ రోజుగానీ టైమ్స్ ఆఫ్ ఇండియాను తగులపెట్టండి. అంతేకాకుండా ఈ విషయాన్ని అందరికీ తెలియజెప్పండి. ఈ పని మీరు చేసినట్లయితే ఈ వార్త దేశమంతటా వ్యాపిస్తుంది. ఒకవేళ వారు మీ మాటవినకపోతే మీరు వారిని భహిష్కరించే అధికారం మీకు పూర్తిగా ఉంది. మిడ్ డే పత్రిక విషయంలో ఇలా అని మీరు చెబుతున్నారు. కనుక ఒకరోజు 5-6 వేల మిడ్ డే పత్రికలను తీసుకుని ఇక్కడే తగులబెట్టండి. అప్పుడు వారికి బుద్ధి వస్తుంది. ఇతర పత్రికల్లో మిడ్ డేను హోళీలో తగులబెట్టి పండుగ జరుపుకున్నారు. ఈ జైన సమాజంకు చెందిన వారు, అన్న వార్త ఎప్పుడు వస్తుందో, అప్పుడు వారు ఖచ్చితంగా దిగివస్తారు. ఇటువంటి పనులకు నేను సదామీకు నిలుస్తాను. ఎందుకంటే అటువంటి పనులను చేయవలసిన అవసరం ఎంతో వుంది. వీరికి బుద్ధి చెప్పవలసిన అవసరం ఎంతో ఉంది.

ప్రశ్న: ఈదేశానికి రాజీవ్ గాంధీ వంటి ప్రధానులు అయితే దొరుకుతారు కానీ, రాజీవ్ దీక్షిత్ వంటి ప్రధానులు ఎందుకు దొరకరు.

జవాబు: ఈ ప్రశ్న వ్యక్తిగతంగా ఉన్నది కాబట్టి వారికి నేను వ్యక్తిగతంగానే సమాధానమిస్తాను.

విదేశీ సంస్థలపై కర్ర తీసుకుని వెంబడించే రాజీవ్ దీక్షిత్ లాంటివారు అలా అయ్యేందుకు అవకాశమేలేదు. ఎందుకంటే విదేశీ కంపెనీల వారికి తెలుసు ఈ వ్యక్తి కనీసం 24 గంటలు ప్రధానమంత్రిగా ఉన్నట్లయితే వేరే పనులు ఏమి చేసినా చేయకున్నా మల్టీనేషనల్ కంపెనీలు అన్నింటినీ ఈ దేశం నుంచి తరిమి కొట్టుడం కాయం అని, అందుకు గాను వారు తమ బలాన్నంతా ప్రయోగిస్తారు. అందుకే అటువంటి వారిని వారు ఎక్కువకాలం నిలువనివ్వరు. ఇది కేవలం రాజీవ్ దీక్షిత్‌కు సంబంధించినది కాదు, ఎవరైనా సరే, అందువల్ల అటువంటి ఊహలకే అవకాశం లేదు. అయితే మన దేశంలో బహుళ జాతి సంస్థలకు వ్యతిరేకంగా ఒక మహోద్యమం కదిలి దానిలో భాగంగా నేను నా ప్రాణాలనే కోల్పోవలసివచ్చినా ఆనందమే, అలా జరిగితే నా జీవితం సార్థకమైనట్లుగా నేను భావిస్తాను. ప్రధానమంత్రి కావడం కన్నా అత్యుత్తమమైన విషయం ఈ విదేశీ కంపెనీలను తరిమికొట్టడమే ముఖ్యమని నేను భావిస్తాను. అలాగే కనుక జరిగితే నా హృదయంలోని ఆకాంక్ష నెరవేరినట్లుగా నేను భావిస్తాను.

నేటి - మీర్‌జాఫర్‌లు

నేను ఇంతకీ మీకు తెలియజెయ్యాలనుకునే ముఖ్య విషయం 1757లో కేవలం ఒక మీర్‌జాఫర్ ఉన్నాడు. కానీ ఈ రోజు మనదేశంలో వేలాదిమంది మీర్‌జాఫర్‌లు ఉన్నారు. నాడు మీర్‌జాఫర్ మనదేశాన్ని ఎలా బానిస దేశంగా మార్చాడో అదే విధంగా నేడు తిరిగి మనదేశాన్ని బానిసత్వంలోకి నెట్టే కార్యంలో నిమగ్నమయి ఉన్నారు వీరంతా. మీర్‌జాఫర్ ఏమి చేశాడు. పిలిచి ఒక విదేశీ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. విదేశీ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకోవటం వలన అతనికి పదవి లభించింది. డబ్బు లభించింది.

ఈ రోజు మీకు తెలుసా ? భారతదేశంలో ఏ నాయకుడు ప్రధానమంత్రి అవుతాడో ముఖ్యమంత్రి అవుతాడో తను చేసే మొట్ట మొదటి పని ఏమిటో తెలుసా ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి విదేశీ కంపెనీలలారా రండి మా దేశానికి స్వాగతం అని ప్రకటిస్తారు. మీరు ఇక్కడ ఆ విషయాన్ని మరిచిపోకండి. 1757లో మీర్‌జాఫర్ ఖచ్చితంగా ఇదే చేశాడు. తనూ ఇలాగే అన్నాడు. ఆంగ్లేయులారా రండి. ఐతే ఇందుకు బదులుగా మీరు నాకు పదవినీ ధనాన్ని ఇవ్వవలసి ఉంటుంది అంతే. నేటి నాయకులు కూడా అంటున్నది ఇదే, విదేశీ కంపెనీలారా రండి మీకు స్వాగతం మరి మీరు మా కోసం ఏమి చేయవలసి ఉంటుంది ఏమీ లేదు. ముఖ్యమంత్రిని చెయ్యండి. ప్రధానమంత్రిని చెయ్యండి. వంద కోట్లో రెండు వందల కోట్లో లంచం ఇప్పించండి ఛాలు అది భోఫోర్స్ విషయంలో కావచ్చు ఇంకేదైనా విషయం కావచ్చు. మేము దానితోనే తృప్తి పడిపోతాం. ఇక మా దేశాన్ని అంతా మీ చేతికి అప్పగిస్తాం. ఇది ఇప్పుడు జరుగుతోంది. 1757 వ సంవత్సరంలో మనదేశ చరిత్రలో జరిగిన అదే తప్పిదం మళ్ళీ మళ్ళీ పునరావృతం చేయబడుతూ వుంది.

నేను మీతో నా హృదయంలోని వేదనను పంచుకుంటున్నాను. కేవలం ఒకే ఒక్క ఈస్టిండియా కంపెనీ మనదేశాన్ని రెండు వందల నుంచి రెండువందల యాభైఏళ్ళపాటు ధాస్యంలో ముంచగలిగితే దారుణంగా దోచుకోగలిగితే ఇక మన నేటి మీర్‌జాఫర్‌లు మన దేశానికి రప్పించిన 4000 కంపెనీల విషయం ఇక చెప్పేది ఏమున్నది ? మీకు తెలుసా ఈ దేశంలో ప్రతిరోజూ ఒప్పందాలు కుదుర్చుకుంటూ ఉంటారు విదేశీ కంపెనీలతో.

ఇక తలుపులు తెరిచి విదేశీ కంపెనీలను ఎలా పిలుస్తున్నారంటే మన దేశ భవిష్యత్తును ఇక నిర్ధారించవలసినది వారే అనేటట్లుగా తయారయ్యింది పరిస్థితి. ఈ విషయంలో ప్రతి పార్టీ భాగస్వామియే వీరందరూ దొంగలే మీర్‌జాఫర్‌కు వారసులే ఎవరి పేరు ప్రస్తావించనవసరం లేదు. అధికారంలో లేనంత వరకూ విదేశీ కంపెనీలను నిందిస్తూ ఉంటారు. అధికారం లభించినంతనే మొట్టమొదట విదేశీ కంపెనీలను పిలిచి వారి ముందు సాష్టాంగదండ ప్రణామాలు

ఆచరిస్తారు. ఏ ఒక్క నాయకుడూ ఈ రకమైన ఆలోచనకు అతీతుడు కాదు. ఈ దేశంలో ప్రతిపార్టీకీ అధికారం లభించినది. కొందరికి తక్కువ కాలం కొందరికి ఎక్కువ కాలం. సాధ్యమైనంత ఎక్కువగా విదేశీ కంపెనీలను ఆహ్వానించడం, అన్ని పార్టీలు చేసింది ఇదే. దీనివల్ల ఏమి జరుగుతుందో తెలుసా ?

మహారాష్ట్రలో ఈమధ్యనే తిరునాళ్ళ వంటి కార్యక్రమం ఒకటి పెట్టారు. మీరు పత్రికలో చదివే ఉంటారు. రెండు మూడు రోజులు అదే చర్చనీయాంశం అయి కూర్చుంది. అది ఏమిటంటే అడ్వాంటేజ్ మహారాష్ట్ర. అంటే మహారాష్ట్రకు విదేశీ కంపెనీలను సాదరంగా ఆహ్వానిస్తున్నాము. మీరు దయచేసి వచ్చి దోచుకోండి అని ప్రకటించుకోవటానికి ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసుకున్నారు. ఇటువంటి జాతరలు భారతదేశంలో ప్రతి రాష్ట్రంలోనూ జరుగుతున్నాయి. ఇంకా విచిత్రం ఏమిటంటే ప్రతి ముఖ్యమంత్రీ మరో ముఖ్యమంత్రితో పోటీపడుతున్నాడు. వారి రాష్ట్రం కంటే మన రాష్ట్రంలో ఎక్కువ విదేశీ కంపెనీలు రావాలి అని. అంత భారీస్థాయిలో ఈనాటకం కొనసాగుతూ ఉంది. ఈ నాటకానికి మౌలిక కారణం ఏమిటో మనం గమనించాలి. ఇప్పటివరకూ పరిస్థితి ఏమిటంటే మనదేశానికి విదేశీ కంపెనీలు రావాలంటే అందుకు గాను కొన్ని నియమాలు నిబంధనలు ఉండేవి. అవి అమలులో ఉన్నందువలన విదేశీ కంపెనీలు కేవలం 39 శాతం మాత్రమే పెట్టుబడి పెట్టడానికి అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు ప్రభుత్వం లిబరలైజేషన్ పేరుతో విదేశీ కంపెనీలకు 39 శాతం బదులుగా 51 శాతం పెట్టుబడులు పెట్టే వెసులబాటు కల్పించింది. 51 శాతం అని నిర్ణయించిన తరువాత 74 శాతం వరకూ విదేశీ కంపెనీలు పెట్టుబడి పెట్టే అవకాశాన్నిచ్చింది. ఇక ఇప్పుడైతే నూరుశాతం పెట్టుబడి పెట్టే అవకాశాన్ని కల్పించింది. అంటే 100% అవకాశం ఉన్నది. వాళ్ళు వస్తూనే ఉన్నారు.

మీరు ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోండి. మొట్టమొదట వారు కత్తులు చేతపట్టుకుని తుపాకీలు చేత పట్టుకుని దోచుకోవటానికి వచ్చారు. ఈసారి వారు దోచుకోవటానికి వారికి కత్తులు, తుపాకులూ అవసర లేదు. వారికి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవలసిన అవసరం లేదు. ఇక్కడ ప్రతి నాయకుడు

మీర్ జాఫర్ అయితే ఇక వారు రాబర్ట్ క్లైవ్‌ను పంపించవలసిన అవసరం ఏమి ఉన్నది. ఇక ఏ విషయమై చర్చలు జరుగుతున్నాయో తెలుసా మీరు పత్రికలను సునిశితంగా పరీక్షించగలిగిన వారైతే ఈ మధ్య ఒక పెద్ద నాయకుడి స్టేట్‌మెంట్ ఒకటి వచ్చింది. మనదేశానికి మాజీ ఆర్థికమంత్రి అయిన ఒక నాయకుడు. ఆయన అభిప్రాయం ఏమిటంటే, ప్రతి ఒక్క పార్టీ ఎమ్.పి. పార్లమెంట్‌లో విదేశీ కంపెనీకి ఏజెంటుగా పనిచేసే అవకాశాన్ని కల్పించాలి అని. ఇదీ ఆయన ప్రకటన. అది ఎందుకు ? ఎందుకంటే మనము దళారీ రుసుము. బ్రోకరేజ్ తీసుకోవాలి, ప్రతికంపెనీ నుంచి కాబట్టి, భారతదేశంలో ఈ బ్రోకరేజి వసూలు చేయటానికి పూర్తి స్వేచ్ఛ ఉండాలి. అలా దళారీ రుసుమును సేకరించటానికి గాను ఏదైనా చట్టం వస్తే కూడా భారతదేశపు పార్లమెంటు ఆ చట్టాన్ని తయారు చేయాలి. ఇలా ప్రకటించినది ఒక పెద్ద పార్టీకి చెందిన ఒక పెద్దనాయకుడు. ఆర్థిక మంత్రిగా పనిచేసిన వ్యక్తి. ఆయన చెప్పిన మాటలు ఇవి.

ఆయన ఉద్దేశ్యం ఏమిటంటే భారతదేశానికి ఎన్ని విదేశీ కంపెనీలు వస్తాయో వాటిలో ప్రతి కంపెనీ తరపున దళారులుగా పనిచేసే అవకాశం వారికి ఇవ్వాలి. అంటే, ఆ మీర్ జాఫర్‌కి కూడా తాతలు వీళ్ళు, ఇటువంటి నాయకులు ఒక ప్రక్క భారతీయ సంస్కృతి గురించి మాటలాడుతూ వుంటారు. మరో ప్రక్క పార్లమెంటులో విదేశీ కంపెనీల క్రింద దళారులుగా పనిచేసే అవకాశం కావాలని అడుగుతూంటారు. ఇలా భారతదేశంలో 540 మంది ఎమ్.పీ.లు ఉన్నారు. వీళ్ళందరూ నిజంగానే విదేశీ కంపెనీలకు ఏజెంట్లుగా అయ్యారు అనుకోండి. మనదేశంలోని కంపెనీలకు ఏదైనా విపత్తు వచ్చినది అనుకోండి వాళ్ళు ఇక ఏమి చేస్తారు. ఈ దేశం అంతటినీ ఒక కంపెనీగా తయారు చేస్తారు. ఇక ఒక వ్యాపార సంస్థను నడిపినట్లుగా ఈ దేశాన్ని నడుపుతారు. వాళ్ళ బుద్ధికి తోచినట్లుగా చట్టాలు తయారు చేస్తారు. విదేశీ కంపెనీలు చెప్పాయి. మేము భారతదేశాన్ని దోచుకోవటానికి ఎటువంటి ఇబ్బందులూ ఉండకూడదు కాబట్టి ఈ ఫెరా చట్టాన్ని తొలగించండి అని చెప్పడంతోటే మన ప్రభుత్వం ఆ ఫెరా చట్టాన్ని తొలగించడానికి నిర్ణయించుకున్నది. అదే విధంగా విదేశీ కంపెనీలు మేము విచ్చలవిడిగా

దోచుకోవటానికి గాను M.R.T.P. చట్టాన్ని తొలగించండి అని చెప్పటంతోటే మన ప్రభుత్వం అలాగే నిర్ణయించుకుంది.

అంతేకాకుండా విదేశీ కంపెనీలు మాపైన ఇన్‌కంటాక్స్ ఎక్కువగా వేస్తున్నారు. అది తగ్గించండి అని చెప్పటంతోటే మన ప్రభుత్వం విదేశీ కంపెనీలపై 40 శాతం ఉన్న ఆదాయపు పన్నును 10 శాతానికి తగ్గించింది. విదేశీ కంపెనీలు మాకు కాపిటల్ గైన్‌టాక్స్‌లో వెసులుబాటును కల్పించాలి అని, వెంటనే అడిగాయి. మన ప్రభుత్వం 40 శాతం ఉన్న టాక్స్‌ను 20 శాతానికి తగ్గించింది. ఇది ఇలా ఉండగా, మరో వైపు స్వదేశీయులపైన, భారతీయులపైన, రోజురోజుకీ టాక్స్‌లు పెంచుతూ ఉండటం, విదేశీ కంపెనీలకు మాత్రం టాక్స్ విషయంలో వెసులుబాటు స్వదేశీ కంపెనీలపై మాత్రం పన్నులు విధించటం. ఇప్పుడు మీకు ఏదైనా కంపెనీ ఉన్నది అంటే మీరు ఎట్టి పరిస్థితులలోనూ 40 శాతం క్యాపిటల్ గైన్‌టాక్స్‌ను కట్టవలసిందే. అదే విదేశీ కంపెనీ అయితే మాత్రం వారు 20 శాతం క్యాపిటల్ గైన్‌టాక్స్ ఇస్తే సరిపోతుంది. అదే మీకంపెనీ అయితే భారతీయ కంపెనీ అయితే స్వదేశీ కంపెనీ అయినట్లయితే మీరు కార్పొరేట్ ట్యాక్స్ కూడా కట్టవలసి వుంటుంది. ఇన్‌కమ్ ట్యాక్స్ కూడా కట్టవలసి వుంటుంది. అదే విదేశీ కంపెనీ అయినట్లయితే వారు కార్పొరేట్ ట్యాక్స్ కట్టనవసరం లేదు. ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టనవసరం లేదు. ఇక కొన్ని రంగాల విషయంలో భారత ప్రభుత్వం. ఏ స్థాయికి చేరినది. అంటే వారు నూరుశాతం మా ఉత్పత్తులను మేము ఎగుమతి చేస్తాము. అని ఊరికే రాసినిచ్చినా వారిపై ఐదు నుంచి పది సంవత్సరాల వరకూ ఎటువంటి పన్నూ విధించబడదు. ట్యాక్స్ హాలిడే అమలులో ఉంటుంది. ఇలా కొనసాగుతూ ఉంటుంది.

మరి అంతేకాదు. ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. విదేశీ కంపెనీలకు చెందినవారు కేవలం కొన్ని లక్షలు లేదా కొన్ని కోట్ల పెట్టుబడిని మనదేశంలో పెట్టినంత మాత్రం చేతనే ఆ విదేశీ కంపెనీల అధికారులు భారతీయ పౌరులుగా గుర్తించబడతారు. డ్యూయల్ సిటిజెన్ షిప్. ఈ విషయాన్ని మన ప్రధాన మంత్రి విదేశాలకు వెళ్ళిన సందర్భంలో అక్కడ ప్రకటించి వచ్చారు. ఇక్కడ పార్లమెంటులో

చెప్పలేదు. విదేశీ పర్యటనలో న్యూయార్క్ వెళ్ళినపుడు అక్కడివారు ప్రశ్నించారు. డ్యూయల్ సిటిజన్ షిప్ పై మీ అభిప్రాయం ఏమిటి? అని, దానికి మన ప్రధానమంత్రి రొమ్ము విరుచుకుని మీరు రండీ కొన్ని కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టండి. మేము మిమ్మల్ని భారతీయ పౌరులుగా గుర్తించటానికి సిద్ధంగా ఉన్నాము. ఇక విదేశీ కంపెనీలకు చెందినవారు. కేవలం కొంత పెట్టుబడి పెట్టినంతనే భారతీయ పౌర సత్వాన్ని పొందేటట్లయితే ఇక ఈ దేశంలో వారి అధికారం మీ అధికారంతో సమానం అవుతుంది. ఇలా విదేశీ కంపెనీకి చెందిన ఒక అధికారి మన దేశ పౌరసత్వాన్ని స్వీకరించినట్లయితే మన దేశంలోని పార్లమెంట్ ఎన్నికల్లో కూడా పోటీ చేయగలడు. ఎందుకంటే **ఈ దేశంలో పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయటానికి ఏ విధమైన అర్హతలు అవసరం లేదు.** కేవలం మీరు ఈ దేశ పౌరుడు అయ్యి ఉంటే చాలు, మీరు దొంగ అయినా ఎన్నికల్లో పోటీ చేయవచ్చు. మిగతా విషయాలు విడిచిపెట్టండి. మీరు ఓ 30 మర్డర్లు చేసినా మీరు ఎన్నికల్లో పోటీ చేయవచ్చు. పార్లమెంట్‌కు వెళ్ళవచ్చు. అదీ అలా ఒక్కరో ఇద్దరో కాదు. ఎంతమంది ఉన్నారు. నేను మా ఇంటికి చెందిన విషయం ఒకటి చెబుతాను.

మా నాన్న గారి అన్నగారు ఉత్తరప్రదేశ్‌లో ఒక పోలీస్ ఉన్నతాధికారి. నేను అయనతో అంటూ ఉంటాను. ఈ విషయం ఆయనతో చెప్పుచున్నప్పుడల్లా నా హృదయం కాలిపోతూ ఉంటుంది. ఆయనేమో నేను నరదాకి మాట్లాడుతున్నానేమో అనుకుంటూ ఉంటారు. ఆయన మొదట్లో పూలన్ దేవిని అరెస్ట్ చెయ్యటానికి జేబులో వారెంట్ పెట్టుకుని తిరిగేవారు. ఎందుకంటే పూలన్ దేవి ఒక నొటోరియస్ క్రిమినల్ ఆమె 30 కి పైగా హత్యలు చేసింది. కాబట్టి మాపెదనాన్న గారు అక్కడి పోలీస్ ఉన్నతాధికారి అవ్వటం వలన వారి జేబులో ఆమెను అరెస్ట్ చెయ్యటానికి వారెంట్ ఎప్పుడూ ఉండేది. మరి ఈ రోజు అవ్యక్తి గతి ఏమిటో చెప్పమంటారా అదే వ్యక్తి ఈ రోజు పూలన్ దేవికి పోలీస్ సెక్యూరిటీగా పనిచేస్తున్నారు. ఇదీ పరిస్థితి.

నేను వారితో అంటూ ఉంటాను. నికృష్టమైన పనిచేసే కంటే ఈ ఉద్యోగాన్ని వదిలేసి బయటకు వస్తే మంచిదని. మరి అలాంటి వారు మన పార్లమెంట్‌లో

ఎందరో ఉన్నారు. వారికున్న అర్హతల్లా ఏమిటో కాదు. వారు హత్యలు చేశారు. దోపిడీలు చేశారు. దొంగతనాలు చేశారు. అసత్యాలు పలికారు. ఎవరు ఎంత ఎక్కువ సంఖ్యలో మర్డర్లు చేసి ఉంటే అంతేగొప్ప నాయకులు ఈ దేశంలో మరి, ఈ దేశ ప్రజల విషయం కూడా చూడండి. ఇటువంటి వ్యక్తులనే బంపర్ మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపిస్తుంటారు. ఇది నిజానికి మన దేశంలో డెమొక్రటిక్ పార్లమెంటరీ సిస్టమ్ పై సిగ్గుపడవలసిన చెంపదెబ్బ, అంటే నేటివరకూ ఎవరైతే చట్టాన్ని వ్యతిరేకించి ఉన్నారో వారే రేపు చట్టాన్ని తయారుచేసేవారై ఉంటారు. అటువంటి పాలకుల చేత ప్రజలు పాలించబడి ఉంటారు. అంటే వట్టిమూర్ఖులు, దొంగలూ, దోపిడీ కోరులూ మీనెత్తినెక్కి పాలిస్తూ ఉంటారు. మంత్రులుగా భాధ్యతలు నిర్వహిస్తుంటారు. మీరు వారికి పూలదండలతో సత్కారాలు చేస్తూ ఉంటారు. ఇంతకంటే సిగ్గుఏముంటుంది.


కాబట్టి భారతప్రభుత్వం తీర్మానించింది. మన దేశానికి విదేశీకంపెనీలవారు కొద్దిపాటి పెట్టుబడితో వస్తే సరిపోతుంది. ఇకవారు మన ఎన్నికలలోనే పోటీచేయవచ్చును. పార్లమెంట్‌కు వెళ్ళవచ్చు. ఇక ఎన్నికల్లో ఎలా పోటీచెయ్యాలో ఎన్నికల్లో ఎలాగెలవాలో చెప్పవలసిన పనిలేదు. ఎన్నికల్లో గెలవడానికి రౌడీయిజం కావాలి. ఎన్నికల్లో గెలవడానికి డబ్బు కావాలి. ఈరెండు శక్తులు విదేశీ కంపెనీల వద్ద ఉన్నాయి. కాబట్టి ఇప్పటికి విదేశీ కంపెనీలు చెందినవారికి ఎంతటి స్వేచ్ఛ కల్పించబడిందంటే వారు మన దేశానికి రావచ్చు. కొద్దిపాటి పెట్టుబడీ పెట్టవచ్చు. మన దేశం యొక్క పౌరసత్వం స్వీకరించవచ్చు. ఈ దేశ పౌరులైనందున వారు ఎన్నికల్లోనూ పోటీ చేయవచ్చు. దాని ద్వారా పార్లమెంటుకూ వెళ్ళవచ్చు. అదే గనుక జరిగి విదేశీ కంపెనీకి చెందిన అధికారులు భారతదేశంలో ఎన్నికల్లో పోటీ చేసి పార్లమెంట్‌కు వెళ్ళడం ప్రారంభించినట్లయితే ఇక భారతదేశానికి 1947కు పూర్వం గతే పడుతుంది.

అప్పట్లో లార్డ్ మౌంటు బాటన్ మన పార్లమెంటులో కూర్చునేవాడు. ఇది కేవలం ఊహలకు సంబంధించిన విషయం కాదు. ఇది ఇప్పటికే మొదలయ్యింది. రాజ్యసభలో ప్రస్తుతం ఇద్దరు పార్లమెంట్ సభ్యులు విదేశీ పౌరులు అయిఉండి

మన పార్లమెంటులో సభ్యత్వాన్ని కలిగి ఉన్నారు. నాన్ రెసిడెన్స్ ఇండియా హోదాలో ఇద్దరికి పార్లమెంటులో స్థానం కల్పించబడింది. ఇక బీహార్ అసెంబ్లీలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఎటువంటివారంటే వారు నూరుశాతం విదేశీ పౌరులు అయినా వారు బీహార్ అసెంబ్లీలో స్థానం సంపాదించుకున్నారు. కనుక ఇప్పుడు విదేశీయులు ఏ అడ్డూ లేకుండా పార్లమెంటులో కూర్చోగలుగుతారు. పూర్వం వారు పార్లమెంటుకు వేరే పద్ధతిలో చేరేవారు. ప్రస్తుతం వారు పార్లమెంటుకు చేరే పద్ధతి కాస్త భిన్నంగా ఉంది. అంతే తప్ప నా ఉద్దేశ్యంలో నేటి పరిస్థితికీ 1946లో ఉన్న పరిస్థితికీ ఏ వ్యత్యాసమూ లేదు. అందుకు నేను మీకు ముందే చెప్పాను. మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు అయ్యాయి అని అంగీకరించటానికి నేను సిద్దంగా లేను అని నేను మళ్ళీ మళ్ళీ చెప్పున్నది. ఇదే 500 సంవత్సరాలక్రితం ఏ భానిసత్వం ప్రారంభమయ్యిందో అదే ఇంకా కొనసాగుతూనే ఉంది. స్వాతంత్ర్యం రానేలేదు.

దేశబడ్జెట్

మరోప్రశ్నకు సమాధానం: నిజానికి మన బడ్జెట్‌ను మనమే తయారుచేసుకోవాలి. అయితే నేను చెప్పినట్లుగా మన నాయకులు దేశమంతటినీ అమ్మివేశారు. I.M.F. వరల్డ్ బ్యాంక్ అధికారులు ఈ బడ్జెట్‌ను తయారుచేస్తారు. మన దేశానికి చెందిన వారు కేవలం మరోదారి లేక వారితోపాటు కూర్చుంటారు. మీరు ఒక విషయం తెలుసుకోవాలి. ప్రస్తుతం బడ్జెట్ తయారుచేస్తున్నది. చిదంబరం కాదు. ప్రస్తుతం ఆరుగురు I.M.F. అధికారులు సౌత్ బ్లాక్‌లో ఉన్నారు. వాళ్ళురాత్రింబవళ్ళు బడ్జెట్‌ను తయారుచేస్తున్నారు. కాబట్టి మనదేశానికి చెందిన బడ్జెట్‌ను మనమే తయారుచేసుకోవాలి. విదేశీయులు మన బడ్జెట్‌ను తయారుచేయడం నిజంగా మన దేశానికి అవమానకరం చిదంబరం వంటివాళ్ళు మన్‌మోహన్ సింగ్ వంటివాళ్ళు ఆర్థిక మంత్రులు అయితే ఇలా కాక మరెలా జరుగుతుంది. మీరు ఈ విషయాన్ని కొద్దిగా లోతుగా ఆలోచించాలి. ఈ విషయం అఫిషియల్‌గా కూడా డిక్లర్ చేయబడింది. బహుశా ఒకటి రెండు పత్రికల్లో కూడా వచ్చి వుంటుంది.



వరల్డ్‌బ్యాంక్

ఇప్పుడు చూడండి. చిదంబరం ఏదో ఒకరోజు బొంబాయి వస్తాడు. ఆరోజు మీరు ధైర్యం చేయండి. నేనూ నాపనులన్నీ వదిలి పెట్టివస్తాను. మనం తనని ఎయిర్ పోర్టు నుంచి ముంబాయి నగరంలోకి రానివ్వనే కూడదు. చిదంబరం మన్మోహన్‌సింగ్ వీరిలో ఎవరు వచ్చినా ఇలాగే చేయాలి. వాళ్ళకు మనం తెలియచెప్పాలి. అసలు మీరు ఎవరు, మీరు వరల్డ్ బ్యాంక్ మరియూ I.M.F. ల ఏజెంట్లు మిమ్మల్ని ఈ పవిత్ర భూమిలోకి అడుగుపెట్టనివ్వం ఇలా చేసే శక్తి మనకు ఉన్నది. ఇదే ప్రజాశక్తి ఇలా మీరందరూ ఒక్కటిగా ఉంటే వీళ్ళకేంటి ఎవరికైనా బుద్ధిచెప్పగలం వీళ్ళకి తమ కంటూ ఏ ఔన్నత్యమూ లేదు. ఏసామర్థ్యమూలేదు, వీళ్ళ సమర్థత అంతా కేవలం మనందరం అమాయకంగా ఉన్నంత వరకే, ఖారి మోసం నుండి మీరు భయట పడినరోజే ఈ చిదంబరం వంటి వాళ్ళందరూ దారికి వస్తారు. ఇలా ఖచ్చితంగా జరిగి తీరుతుంది.

ప్రివీపర్స్

మీకు గుర్తుండే ఉంటుంది. ఈ కాంగ్రేస్ ప్రభుత్వాలు పార్లమెంటుకు వెళ్ళిన తరవాత, మొట్టమొదటగా ప్రివీపర్స్ గురించి మాట్లాడారు. మనదేశంలో నాటివరకూ పాలించిన రాజులు మహారాజులకు, ప్రభుత్వం తరపున కొంత ధనాన్ని

ఇవ్వటం జరుగుతూ ఉండేది. కొందరికి నెలకు ఒకసారి కొందరికి 6నెలలకు ఒకసారి కొందరికి ఏడాదికి ఒకసారి అందుకుగాను ఆకాలంలోని ఈ కాంగ్రెస్ M.P లు అందరూ పార్లమెంటులో ఎంతో గొడవచేసేవారు. రాచరిక వ్యవస్థ పూర్తిగా అంతమయినప్పటికీ వీరికి ఎందుకు ప్రివీపర్స్ ఇవ్వడం జరుగుతుంది దానితో ఒక్కసారిగా ఈ ప్రివీపర్స్‌ను ఆపి వేయడం జరిగింది. ఈ రోజు అదే M.P లు మాజీతాలు పెంచమని అడుగుతున్నారు. మా D.A. లు T.A.లు S.R.A.లు మా ఎలవెన్సెస్ పెంచమని అడుగుతున్నారు. అయినా వాళ్ళకడుపు నిండదు. **ఈ M.P. లకు వేతనంగా ఈ దేశ పౌరులు ఒక్కొక్కరిపై రెండున్నర లక్షల రూపాయలు భారం పడుతూ ఉన్నది.** మీ జేబులూ మన జేబులు నుంచి పెట్టబడుతున్న ఖర్చు అది ఆనాడు రాజులుకు చెల్లించిన ధనం గురించి విని మీరు వారిని నిందించి వుండవచ్చు. కానీ నేటి వీరందరూ కూడా రాజులూ మహారాజులే. ఒక వ్యక్తి M.P. అయితే తన కొడుకూ M.P. అవుతాడు. తన మనవడు కూడా M.P. అయ్యేలాగా చూస్తాడు. వాడికి తగిన సామర్థ్యం ఉన్నాలేకున్నా, ఒకనాడు రాజుల విషయంలో ఇలా జరుగుతూ వుండేది. ఇప్పుడూ అది అలాగే వుంది. పెద్ద పెద్దనాయకులు కూడా సామర్థ్యం ఉన్నా లేకున్నా తన కొడుకునో కూతురినో పార్లమెంటులోకి చొప్పిస్తూ వుంటారు. ఇలా ఒక్కో M.P. గురించి రెండున్నర లక్ష ఖర్చు అవుతూ వుంది. మన జేబులో నుండి ఇది మీరూ మేము పన్ను కట్టిన ధనం ఆ డబ్బుతో వారు జల్సాలు చేస్తూంటారు. విలాసాల్లో మునిగి తేలుతారు. ఇక ఎన్నోసార్లు ఆ ధనంతో విదేశీ ప్రయాణాలు చేస్తూ వుంటారు.

కొంతమంది M.P. లు అయితే ప్రభుత్వ ధనంతో తమగుండె ఆపరేషన్ చేయించుకుంటారు. ఇలా ఖర్చు పెట్టబడుతూ వుంది ఆ ధనం. అది కూడా చాలా విచిత్రమైన వంకలతో వీరు విదేశాలకు బయలుదేరుతారంటే ఇతర దేశాలలో పార్లమెంటు గురించి సమీక్షించటానికి అని వెళతారు. వాళ్ళ సొంత అవసరాలకోసం కావలసిన వస్తువులు కొనుక్కుని వస్తారు. భార్యలకోసం చీరలు లిప్‌స్టిక్‌లు, నెయిల్ పాలిష్‌లు వంటివి కొనుక్కుని వస్తారు. ఏదో గొప్ప సాధించాం అంటూ వుంటారు.

ఈ పార్లమెంటరీ డెమొక్రటిక్ సిస్టమ్ మనకు తగినది కానేకాదు. ఈ విషయంలో M.P. లనే కాకుండా అసెంబ్లీ సభ్యులందరినీ జోడిస్తే మనలో ఒక్కొక్కరిపై పడుతున్న ఈ రెండున్నర లక్షల ఖర్చు ఎంత పార్లమెంటు నడపడానికి అయ్యే ఒక్కొక్క నిమిషానికీ లెక్కిస్తే అది ఒక్కొక్కరిపై పడే భారాన్ని పది లక్షల వరకూ పెరుగుతుంది. **ఈ దేశంలో ప్రతీ వ్యక్తి నుంచి పది లక్షల వరకూ ఖర్చు పెట్టబడుతున్నది.** కేవలం ఈ గొడ్రాలు వంటీ వేశ్యవంటి పార్లమెంటు వ్యవస్థ కోసం .

ఇది ఈ దేశంలోని పార్లమెంట్ డెమొక్రటీ సిస్టమ్. మరి ఇంతకీ అక్కడ జరిగేది ఏమిటి. ఏమీ జరగదు. ఒక్క పని తప్ప, బుద్ధిపుట్టినపుడల్లా వాకౌట్ చెయ్యడం మీరు చూసినట్లయితే ప్రస్తుతం జీరోఅవర్‌కు చెందిన గంటసేపూ పార్లమెంటరీ వ్యవహారాలు ప్రత్యక్ష ప్రసారాలు కాబడుతున్నాయి. మీరు అది గమనిస్తే మీకు ఎప్పుడైనా భారత పార్లమెంటులో జరిగే వ్యవహారాలు ఒక మంటిస్సోరీ స్కూల్లో పిల్లలు చేసే గోల కంటే ఇంకేమైనా అని పించాయా, ఎక్కడయితే పిల్లలు పరస్పరం కీచూలాడుకుంటూ ఉంటారో నువ్వా నేనూ అంటూ తిట్టుకుంటూ కొట్టుకుంటూ ఉంటారో, అంతకంటే ఉన్నతంగా మీకు పార్లమెంటు వ్యవహారాలు గోచరించాయా, ఏవిధంగా పరస్పరం గొడవ పడుతూ ఉంటారో ఇవి చూసిన ఎవరికైనా వారు M.P.లు లాగా కనిపిస్తారు.

ఇక అక్కడ వ్యవహారాలు ప్రక్కనపెడితే మా ఉత్తరప్రదేశ్‌లోనే ఏమి జరిగిందంటే మైకులు విరగకొట్టి దభేల్‌మని పక్కని వ్యక్తి నెత్తిమీద కొట్టారు. ఇదీ వీళ్ళు చేసే ఘనకార్యం. పేపర్ వైట్లతో కొట్టుకునే సరికి వాళ్ళ తలలు పగిలాయి. ఇది ఉత్తరప్రదేశ్‌లో జరిగింది. ఇక బీహార్ అసెంబ్లీలో అయితే రోజూ ఇదే వాలకం అంటే ఈ దేశంలో ఒక్కొక్క వ్యక్తిపైనా పదిలక్షల రూపాయల భారం పడుతూవుంది. పార్లమెంటు వ్యవహారాల గురించి. అయినా ఆ పార్లమెంటు మనకిఇస్తున్నది. ఏమిటి ఒక పనిని మాత్రం నిరాటంకంగా చేస్తూ వుంటుంది. అది ఏమిటంటే దేశాన్ని అమ్మడం, ఇండియాఈజ్‌ఆన్‌సేల్ స్వాతంత్ర్యం వచ్చి యాభైసంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంగా మనం భారతదేశాన్ని అమ్మకానికి పెట్టింది. ఈరకంగా మనదేశంలో స్వర్ణజయంతి ఉత్సవారు జరుగుతున్నాయి.

స్వాతంత్ర్యానికి ఇక ఈ ఒప్పందాలు ఎలా జరుగుతాయో మీకు తెలుసా మీరెప్పుడైనా టెలివిజన్‌లో చూశారా మన ప్రధానమంత్రి మరొక దేశ ప్రధానమంత్రితో చిరునవ్వులు చిందిస్తూ కరచాలనం చేస్తూ వుంటారు. ఈయన ఒక ఫైల్ ఆయన చేతికి ఇస్తారు. ఆయన ఒక ఫైలు ఈయన చేతికిఇస్తారు. దేశం అమ్మకానికి సంభంధించిన ఒప్పందం సమాప్తమవుతుంది. ఫైలులో ఏమి వ్రాయబడిందో మనకెప్పటికీ తెలియనివ్వరు. అది కూడా చిరునవ్వులు చిందిస్తూ ఈ పనిని చేస్తారు. అంటే దేశాన్ని అమ్మడం కూడా చిరునవ్వులు చిందిస్తూ చేస్తూ వుంటారు. ఇటువంటివన్నీ ఒక ప్రక్కన జరుగుతూవుంటే మరోప్రక్కన మనం మూర్ఖుల లాగా ఈ దేశంలోని పార్లమెంటేరియర్స్ మీద లక్షలరూపాయలు ఖర్చుపెడుతూ వుంటాం. అందుకే నేను అన్నాను. మనదేశానికి ఏవిధమైన స్వాతంత్ర్యం రాలేదు. ఆంగ్లేయులు ఈ పార్లమెంటును తమ స్వార్థంకోసం చేసుకుంటే అదే పార్లమెంటు ఇప్పటికీ ఈ దేశంలో కొనసాగుతూ వుంది.

ఇదీ ప్రగతి

ఆంగ్లేయులు తమ స్వార్థం కోసం ఏరాజ్యాంగాన్ని నిర్మించుకున్నారో అదే రాజ్యాంగం మన దేశాన్ని ఇప్పటికీ మనల్ని పాలిస్తూ వుంది. ఆంగ్లేయుల తమస్వార్థం కోసం ఏర్పరచుకున్న ఆర్థికవ్యవస్థే ఇప్పటికీ అమలులో వుంది. కానీ మనందరితో మాత్రం దేశం ప్రగతి దిశలో పరిగెడుతూ వుంది. అని చెప్పారు. దేశం మునుపు ఎన్నడూ ఇంతటి దారుణమైన భ్రమకు గురికాలేదు. దేశం ప్రగతిని సాధిస్తూ వుంది. అని మనం అనుకుంటున్న ప్రగతికి ఆధారాలేమిటో చూద్దాం **1947 లో మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటికి మనపై ఒక్క నయాపైసా కూడా ఋణం లేదు.** మరి ఇప్పుడు ఎంత ప్రగతిని సాధించింది. ఇప్పుడు భారతదేశంలో ప్రతిపౌరుడు మీద 8500 రూపాయల ఋణభారం ఉంది. ఇది మనం సాధించిన ప్రగతి మొదట మనపై ఒక్క నయాపైసా కూడా ఋణభారం లేదు. రెండు వందలసంవత్సరాల పాటు ఆంగ్లేయులు దోచుకున్నారు.

ఐనా మనపైన నయా పైసా కూడా అప్పులేదు. మరి మనకు స్వాతంత్ర్యం వచ్చి **50 సంవత్సరాలు పూర్తయిన** సందర్భంగా ఇప్పుడు మనదేశంలో ప్రతి బిడ్డా **ఋణగ్రస్తుడు అయ్యేపుడుతున్నాడు.** ఇదీ మనం సాధించిన ప్రగతి.

ప్రగతికి చెందిన మరొక నిర్వచనం చూద్దాం. భారతదేశం 1947-1948లో స్వాతంత్ర్యాన్ని సాధించినపుడు ప్రపంచ వ్యాప్తంగా ఎంత ఎక్స్‌పోర్టు జరుగుతూ ఉండేదో ఎంతగా ఉత్పత్తులు అమ్మబడుతూ ఉండేవో దానిలో భారతదేశం యొక్క వాటా రెండు శాతం ఉండేది. అటువంటిది ఈ రోజు 1997లో 50సంవత్సరాల తరువాత విశ్వవ్యాపార క్షేత్రంలో భారతదేశం యొక్క వాటాకేవలం 0.4 శాతానికి దిగిపోయింది. ఇదీ మనం సాధించిన ప్రగతి ఇంకేం ప్రగతిని సాధించింది 1947లో మనదేశం విదేశీ వ్యాపారం వల్ల కలిగిన లోటు అంటే ఎగుమతి, దిగుమతి వల్ల జరిగే లోటు దిగుమతి ఎక్కువగా ఉంటుంది. ఎగుమతి తక్కువగావుంటుంది. దానివల్ల వాణిజ్యంలో లోటు సంభవిస్తుంది. 1947-1948 లో రిజర్వుబ్యాంక్ గణాంకాల ప్రకారం ఎగుమతి దిగుమతిలోని లోటు రెండు కోట్లరూపాయలు మాత్రం ఉండేది. ఈరోజు 1997 లో ఈలోటు 15వేల కోట్లు రూపాయలకు చేరింది. ఇదీ ఈదేశం సాధించిన ప్రగతి.

ఇంకా మనం సాధించిన ప్రగతికి చెందిన మరిన్ని విషయాలు తెలుసుకుందాం 1947-1948లో మనదేశంలో పావలాకు శేరు గోధుమలు లభిస్తే ఈరోజు కిలోగోధుమలు 18 రూపాయలు అయ్యింది. ఇది మనం సాధించిన ప్రగతి 1947-1948 రిజర్వుబ్యాంక్ గణాంకాల ప్రకారం 6 అణాలకు శుద్ధమైన ఆవు పాలు లభించేవి. అటువంటిది ఇప్పుడు పౌడర్ పాలను 20 రూపాయలకు లీటరు చొప్పున కొంటున్నాం ఇదీ మనం సాధించిన ప్రగతి 1947-1948లో 3పైసలుకు శేరు బరువున్న కూరగాయలు లభించేవి. ఈ రోజు 20 రూపాయలకు పావుకిలో కూరగాయలు దొరికితే మనం అదృష్టవంతులమే, ఇదీ మనం సాధించిన ప్రగతి 1947-1948లో మీకు ముందుతరం వాళ్ళకు బహుశా ఒక్క పైసాకు మామిడి పళ్ళు తను తినడం కాక ఇతరులకు పంచడానికి సరిపడావచ్చేవి. అటువంటిది ఇప్పుడు 1997లో మామిడి

పండు విషయం ప్రక్కన బెడితే 160 రూపాయలకు కిలో చొప్పున మ్యాంగో ఫ్రూటీ దొరుకుతుంది. ఇదీ మనం సాధించిన ప్రగతి.

మనదేశంలో భూజల వనరులు విస్తారంగా ఉండేది. నదులన్నీ నిండుగా కళకళలాడుతూ ఉండేవి. అటువంటిది ఈ రోజు 500 గజాలు త్రవ్వినా నీరు రావడం లేదు. ఇదీ మనం సాధించిన ప్రగతి క్రమక్రమంగా పరిస్థితి ఏస్థాయికి దిగజారిందంటే ఒకప్పుడు మనవాళ్ళు విశాలమైన సరస్సులను చూసి ఆనందించేవారు. అపారమైన జల సంపదతో నిండిన నదులను చూసి ఆనందించే వారు. అటువంటిది. ఇప్పుడు చిన్న పాటి ఫౌంటేన్‌లు నీళ్ళు చిలకరించడాన్ని చూసి ఆనందించే పరిస్థితి ఉంది. ఇదీ మనం సాధించిన ప్రగతి ఇప్పుడు 12 రూపాయలకు లీటరు నీరు బాటిల్ దొరుకుతుంది. భారతీయ సంస్కృతిలో నీరు ఎన్నడూ అమ్మదగిన వస్తువు కాదు. నీళ్ళు, పాలు మనదేశంలో ఎన్నడూ అమ్మదగినవి కావు. భూమికూడా మనదేశంలో అమ్మబడినది కాదు. అటువంటి దేశంలో నీళ్ళు అమ్మబడుతున్నాయి. అంటే అర్థం చేసుకోవచ్చు. ఇదా ప్రగతికి నిదర్శనం ఇంకా కొంత కాలానికి గాలి కూడా అమ్మబడుతుంది. ఏస్థాయిలో కాలుష్యం పెరిగిపోతుంది. అంటే ఇక ఆక్సిజన్ మాస్కులు ఆక్సిజన్ సిలిండర్లు అమ్మబడుతాయి.

క్రమక్రమంగా ఇక్కడ పిరిస్థితి జపాన్‌లా తయారయ్యే లాగా ఉన్నది. భారతప్రభుత్వం అక్కడక్కడ టెలిఫోన్ బూత్‌ల లాగా ఆక్సిజన్ బూత్‌లను ఏర్పాటు చేస్తుంది. దానితో మీరు పది నిమిషాలు నడిచినంతనే ఆక్సిజన్ బూత్‌లోకి చొరబడవలసి వుంటుంది. మళ్ళీ పది నిమిషాలు నడిచిన తరువాత మళ్ళీ ఆక్సిజన్ బూత్‌లోకి చొరబడాలి. ఇలా ఎప్పటికో మీరుమీ ఇంటికి చేరగలుగుతారు. ఇదీ మీరు సాధించిన ప్రగతి అంటే మనదేశంలో ప్రగతికి ఉన్న నిర్వచనం ఎంత దిక్కుమాలినదో మీరు అర్థం చేసుకోండి. అసలు ఇంతకీ ఈ దేశంలో ప్రగతికి కొలబద్ధ ఏమిటో నాకు అర్థం కాదు. మనం సాధించిన ప్రగతి ఆ మాత్రం మంచినీళ్ళు పెట్రోలుకు మించిన ధరకు అమ్మబడుతూ వుంటాయి. మనం మాత్రం ప్రగతిని సాధించాం అనుకుంటాం ఎలాగో మీరే లెక్కచూసుకోండి.

పెప్సీకోలా, కోకోకోలా 8రూపాయాలకు బాటిల్ అమ్ముతారు. 300 మిల్లీలీటర్ల నీళ్ళు ఆనీటిలో మరేదో కాదు కార్బన్ డయాక్సైడ్ కలపబడింది. ప్రపంచంలో ఏవిజ్ఞానమైనా మనకు తెలియజేసేది. ఏమిటంటే కార్బన్ డయాక్సైడ్ అనేది మన శరీరం నుంచి బయటకు వదలవలసినది అటువంటిది మనం నీటిలో కలుపబడిన కార్బన్ డయాక్సైడ్‌ను గటగటా త్రాగుతున్నాం దానితో గర్వంగా చెప్పుకుంటున్నాం మనం ప్రగతిని సాధించామని మనమెంతో అభివృద్ధిని సాధించామని ఎందుకంటే కార్బన్‌డయాక్సైడ్ త్రాగుతున్నాం కనుక ఇదీ మన ప్రగతి.

అలాగే మనదేశంలో చాక్లెట్‌లు తయారుచేసే విదేశీ కంపెనీలు ఉన్నాయి. వీటికి దేశం మొత్తం మీద 14 కర్మాగారాలు ఉన్నాయి. వీళ్ళు 5నుంచి 6రూపాయల చొప్పున రైతును నుంచి పాలను కొంటారు. వీరు ఒక్కొక్క కంపెనీ ప్రతిరోజూ 30 వేల లీటర్లు పాలను నాశనం చేస్తుంది. ఇలా రెండు కంపెనీలు కలసి కోట్ల లీటర్ల పాలను నాశనం చేస్తూన్నాయి. లీటరు 5-6 రూపాయలకు రైతువద్ద కొన్న పాలతో వీరు చేసిన చాక్లెట్స్ కిలో ధర 180 రూపాయలు ఈక్యాడ్బరీస్ చాక్లెట్, నిజానికి బాదంపప్పుతో చేయబడిన బర్ఫీ కూడా కిలో 180 రూ కాదు. **ఇంతధర అమ్మే చాక్లెట్‌లో నికల్ మరియూ క్రోమియం అనే విష పదార్థాలు కలుపబడ్డాయి.** అంటే విషము బాధం పప్పు కంటే ఎక్కువ ధర పలుకుతుంటే మనమేమో ప్రగతిని సాధించాం అని చెప్పుకుంటున్నాం. మనదేశంలో ప్రగతి యొక్క నిదర్శనం నిజంగా విచిత్రమైనది.

మిత్రులారా నిజం చెప్పాలంటే మనదేశం సాధించినది. వికాసం కాదు. వినాశనం మాత్రమే మరి ఈ వినాశనం ఎలా జరుగుతుందో తెలుసుకోండి. మీరు ఒక ప్రక్క నన్ను అడుగవచ్చు. రాజీవ్ భాయ్ ఇక్కడ సియోలాకార్లు తిరుగుతున్నాయి. మారుతీ కార్లు తిరుగుతున్నాయి. ఫైవ్‌స్టార్ హోటళ్ళు తయారయ్యాయి. ఇంత పెద్ద పెద్ద ఫ్లైఓవర్లు నిర్మించబడ్డాయి. నగరాలు ఎన్నో తళుకులను బెళుకులను సంతరించుకుంది. ఫ్రైజ్ చికెన్ వచ్చింది. మెక్ డోవెల్ వచ్చింది. మరి ఇది అంతా ప్రగతికాదా కేవలం మూర్ఖత్వమేనా అని, నేను

కూడా మీకు అదే చెప్పదలచుకున్నాను. మీరు చూస్తున్నది. అంతా అరువు తెచ్చుకున్న అభివృద్ధి అప్పు తీసుకున్నారు. దానితో ఇవన్నీ చేశారు. అప్పుని ఎట్టి పరిస్థితిలోనూ మీరు తీర్చవలసి వుంటుంది. ఆ అప్పు తీర్చే సామర్థ్యాన్ని భారత ప్రభుత్వం పూర్తిగా కోల్పోయింది. మీకు వాస్తవంగా జరుగుచున్నది. ఏమిటో తెలుసా ప్రతీ సంవత్సరం భారత ప్రభుత్వం అప్పులను తీర్చటానికి కొత్త అప్పులను చేస్తుంది. ప్రస్తుతం సంవత్సరం పరిస్థితి ఏమిటి. 60 వేల కోట్లు వడ్డీ చెల్లించవలసి వుంది. అసలు తీర్చే విషయం ప్రక్కన పెట్టండి. మనదేశంలో బడ్జెట్ పరిస్థితి పరిశీలిస్తే తెలుస్తుంది.

ప్రగతికి ఎంత ప్రాధాన్యతని ఇస్తారో భారత ప్రభుత్వం యొక్క నేషనల్ బడ్జెట్‌లో అది సంవత్సరానికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ అయితే రెండు లక్షల కోట్ల నేషనల్ బడ్జెట్‌లో 60 వేలకోట్ల రూపాయలు కేవలం విదేశీ రుణాల వడ్డీగా చెల్లించబడుతుంది. అంటే మొత్తం బడ్జెట్‌లో మూడవ వంతు 60 వేలకోట్ల రూపాయలు వడ్డీ కింద జమ చేస్తూ వుంటే ఇక 54 వేలకోట్ల రూపాయలు ప్లాండ్ ఎక్స్పెండీచర్ అయ్యి వుంటుంది. అంటే దేశంలో అభివృద్ధి పథకాలు అమలు కోసం 54వేలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తే ఆ అభివృద్ధి పథకాల కోసం చేసే అప్పుకు వడ్డీగా 60 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయబడుతూ వుంది. మరో ప్రక్క దేశం ప్రగతిని సాధించింది. అని చప్పట్లూ కొడుతూ వుంటారు.

ఇంకా ఏమి జరుగుతూ వుంది. ఏ రోజు అయితే భారత ప్రభుత్వానికీ వరల్డ్ బ్యాంక్ నుంచి గానీ I.M.F. నుంచి గానీ రుణం లభిస్తుందో ఆరోజు భారతదేశంలోని ప్రముఖ వార్తా పత్రికలు అన్నీ పెద్ద పెద్ద అక్షలరాలతో ఎయిడ్ ఇండియా కన్సోర్టియం నుంచి 5.6 మిలియన్ల అప్పు లభించింది. 10 మిలియన్ డాలర్ల అప్పు లభించింది. 15 మిలియన్ డాలర్ల్ లభించింది అని. ఇది నేషనల్ న్యూస్ అవుతుంది. ఏది అయితే మనం సిగ్గుపడవలసిన విషయమో అది నేషనల్ న్యూస్ అవుతుంది. మీడియాలో కూర్చున్న వ్యక్తుల మానసిక పరిపక్వత కూడా ఆస్థాయికి చేరింది. ఏవిషయం మీదనైతే దేశం అప్పురోజు రోజుకీ అప్పు పెరిగి పోతుంది. అని సంపాదకీయాలు వ్రాయవలసివున్నదో, ఆ విషయాన్ని ప్రముఖమైన వార్తగా ప్రచురిస్తూ వున్నాయి వార్తాపత్రికలు.

ఇది అలా వుంచితే పార్లమెంటులో చప్పట్లు చరిచీ చరిచీ ఈ విషయాన్ని స్వాగతిస్తారు. మనకు విదేశీ రుణం లభించింది. అని గర్వకారణంగా చెప్పుకుంటారు. ఇక ఈ ప్రభుత్వం యొక్క చరిత్ర మీకు తెలుసా ఈ ప్రభుత్వం బెగ్గర్స్ యాక్ట్ అని తయారు చేసింది. మీకు తెలుసా బిచ్చగాళ్ళు చట్టం. ఈ బిచ్చగాళ్ళ చట్టం ఢిల్లీలో అమలులో వుంది, ఇక్కడ కూడా అమలులో వుంది. ఇంకా ఎన్నో ప్రాంతాలలో అమలులో వుంది ఏమిటి అది, ఎవరైనా బిచ్చగాడు 5 పైసలు బిచ్చము అడిగితే, 50 పైసలు అడుగుకుంటే, 1రూపాయి ఇవ్వమని అడుగుకుంటే, ఆవ్యక్తిని అరెస్ట్ చేసే అధికారం పోలీసుకువుంది. అదే బెగ్గర్స్ యాక్ట్, అంటే ఎవరైనా 10 పైసలుగానీ రూపాయిగానీ అడుక్కుంటే జైళ్ళలో బందిస్తారు. అటువంటిది. వీరు 5 వేలకోట్లు అడుక్కుని తెచ్చుకుని పార్లమెంటులో కరతాళ ధ్వనుల మధ్య ఘనంగా చెప్పుకుంటారు. వీళ్ళని జైళ్ళలో బంధించటానికి లేదు. ఒకసారి అడగండి. పాపం ఒక వ్యక్తి 50 పైసలు అడుక్కుంటున్నాడు. పేదవాడు దయనీయమైన స్థితిలో ఉన్నాడు. అటువంటి వారిని పట్టుకుని తీహార్ జైళ్ళలో బంధిస్తున్నారు. మరో ప్రక్క 5వేల కోట్లు అడుక్కుని తీసుకువచ్చిన వారికి బెస్ట్ ఫైనాన్స్ మినిస్టర్ అని అవార్డులు ఇస్తున్నారు. ఇదే ఈ దేశానికి పట్టిన దౌర్భాగ్యం ఇలా విదేశీయుల వద్ద తెచ్చిన అప్పు తోటి ఈ ఆర్భాటాలన్నీ కొనసాగిస్తూ వున్నారు.

మీకు తెలుసా ప్రపంచంలో ఏఏ దేశాలు విదేశీరుణాలపై ఆధారపడి అభివృద్ధిని సాధించాయో ఆ దేశాలన్నీ బ్యాంక్‌ట్రప్ అయిపోయాయి. దివాలు తీశాయి. మీరు ఆవిషయం నిర్ధారించుకోవాలనుకుంటే మెక్సికో కథను చదవండి. మీరు ఆ విషయం తెలుసుకోవాలనుకుంటే బ్రెజిల్ కథను చదవండి. మీరు ఆవిషయం తెలుసుకోవాలంటే కోస్టారికా కథను చదవండి. కొలంబియా కథవినండి. ఇథియోపియా కథను చదవండి. సోమాలియా కథను చదవండి. ఇథియోపియాలోనూ సోమాలియాలోనూ ఏం జరిగిందో మీకు తెలుసా ఆ దేశంలో ఎంతో నేషనల్ ప్రాపర్టీ వున్నప్పటికీ, నేడు ఆదేశం ఆకలి చావులతో అంతమయ్యేస్థితికి వచ్చింది. ఎందుకు అంటే, ఆదేశాలనేషనల్ ప్రాపర్టీ అంతా

అమెరికాదేశం యొక్క హస్త గతం అయిపోయింది. ఎందుకు అలా జరిగింది అంటే, ఆయా ప్రభుత్వాలు పది సంవత్సరాల క్రితం ఇదే మార్గాన్ని అవలంభించాయి. అప్పులు తీసుకోవటం అభివృద్ధి పదకాలుచేపట్టటం అప్పులు తీసుకునీ తీసుకునీ ఏస్థాయికి దిగజారింది అంటే, ఈ రోజు తమ జాతీయ సంపదను అంతటినీ ఇచ్చినప్పటికీ తమపై ఉన్న రుణాన్ని తీర్చుకోలేదు. అటువంటి దుస్థితికి చేరుకుంది. ఎలా ఈ దేశాలు అప్పు తీసుకుని అభివృద్ధి చేయటం అనే మార్గాన్ని అవలంభించాయో అదే మార్గాన్ని నేడు మనం అవలంభిస్తున్నాం. మీరు గమనిస్తే క్రమక్రమంగా మన పరిస్థితి కూడా అలాగే తయారు అవుతుంది.

ప్రస్తుతం భారత ప్రభుత్వం యొక్క నెట్ ఇన్‌కమ్‌ను పరిశీలించి నట్లయితే మొత్తం రాబడిలో 60 శాతం విదేశీ రుణాలకు వడ్డీగా చెల్లించబడుతూ వుంది. భారత ప్రభుత్వం యొక్క మొత్తం ఆధాయం లక్షాపదివేల కోట్లు దానిలో 60 వేల కోట్ల రూపాయలు విదేశీ రుణాలకు వడ్డీగా చెల్లిస్తూ వుంది. ఇదీ ప్రస్తుతం కొనసాగుతున్న పరిస్థితి ఇంతకీ ఈ బడ్జెట్ ఎలా తయారువుతుంది. ఈ విషయం అర్థం చేసుకోండి. బడ్జెట్‌లో సింహభాగం విదేశీ రుణాలకు వడ్డీ రూపంలో పోతుంది. ఆ పైన 20 వేలకోట్ల రూపాయలు ప్రభుత్వం ఉద్యోగులకు జీత భత్యాలకు చెల్లించబడతాయి. తరువాత దాదాపు 5నుంచి 6 వేలకోట్ల రూపాయలు పెన్షన్ల్ రూపంలో చెల్లించబడుతాయి. ఆ తరువాత భారతదేశం యొక్క భద్రతా వ్యవస్థకు 20 నుంచి 22 వేలకోట్ల ఎక్సపెండీచర్‌గా ఖర్చు అవుతూ వుంది. ప్లాన్ ఎక్సపెండిచర్ కంటే ఎన్నో రెట్లు ఎక్కువగా నాన్ ప్లాండ్ ఎక్సపెండిచర్ ఉంటుంది. అంటే ఏరంగంలో అయితే డబ్బు ఖర్చు చేయబడాలో ఆరంగంలో ఖర్చు చేయబడదు. దేనికి డబ్బు ఖర్చు చేయకూడదో ఆరంగంలో డబ్బు అధికంగా ఖర్చు చేయబడుతుంది. ఇలా నిరాటంకంగా లోటు కొనసాగుతూనే ఉంటుంది. ఈ లోటును భర్తీ చేయటానికి ఏమి చేస్తారు. నోట్లు ముద్రిస్తారు. అలా నోట్లు ముద్రించినందువల్ల కూడా లోటు తీరకపోతే ఇక విదేశీరుణాలు తెచ్చుకుంటారు.

ఇక ఈ సారి అయితే ప్రభుత్వం మనల్ని దోచుకోవటానికి చక్కటి ప్రణాళికను ఏర్పరిచింది. అది ఏమిటంటే భారత ప్రభుత్వం యొక్క రిజర్వుబ్యాంక్

నిర్ణయించింది. ఈ సంవత్సరం **100** రూపాయల నాణాన్ని తయారుచేయాలని ఆ 100 రూపాయల నాణెం మీకు **200** రూపాయలకు అమ్మబడుతుంది. ఒకసారి ఆలోచించండి. ఇవి స్వతంత్ర భారతావనిలోని నియమాలు 100 రూపాయల నాణెం తయారుచేయబడుతుంది. అది మీకు 200 రూపాయలకు అమ్మబడుతుంది. అంటే ప్రతీ వ్యక్తి జేబులో నుంచి 100 రూపాయలు లాక్కోబడతాయి. వీరు చేస్తున్నది. పరిపాలించడమా దోచుకోవడమా ఆలోచించండి. వీరిని ప్రభుత్వం అనడం, ప్రభుత్వం అనే మాటకే అవమానకరం. నిజానికి మిత్రులారా ఆంగ్లేయులు మన దేశాన్ని ఎంతగా దోచుకున్నారో అంతకంటే అధికంగా గత 50 సంవత్సరాలలో వీరు దోచుకున్నారు. ఇదే దేశానికి చెందిన ప్రముఖ అర్థశాస్త్ర వేత్తలు ప్రొఫెసర్ యస్. కె. గోయల్ మరియూ బ్రహ్మానందం వంటివారు. వాళ్ళ రఫ్ ఎస్టిమేట్ ఉన్నది. నేను ఒకసారి ఆలోచిస్తూ ఉన్నాను. ఈస్టిండియా కంపెనీ మనదేశం నుంచి ఎంత ధనాన్ని దోచుకున్నది. ఈస్టిండియా కంపెనీకి భారతదేశం నుంచి సంవత్సరానికి నెట్‌ప్రాఫిట్ 60 కోట్ల రూపాయలు ఉండేది. కాబట్టి ప్రతీ సంవత్సరం ఇలాగే ఉండేది. మరి ఇప్పుడు ఎంత దోచుకుంటున్నారు. భారతదేశంలో మొత్తం 4వేల విదేశీ కంపెనీలు ఉన్నాయి. ఆ కంపెనీలు అన్నీ కలిపి ప్రతీ సంవత్సరం 70 వేల కోట్ల రూపాయలు దోచుకుని వెళుతున్నాయి. మనము భానిసలుగా ఉన్నప్పుడు మనల్ని దోచుకున్నది. తక్కువ మనం స్వాతంత్ర్యాన్ని పొందిన తరువాత మనల్ని ఎక్కువ దోచుకుంటున్నారు.

మరి కొంత ఉదాహరణ చూద్దాం ఈ దోపిడీ ఎలా జరుగుతోంది. పెప్సీ కోలా మరియూ కోకోకోలా అవి అమ్మేది ఏమీలేదు. కేవలం నీళ్ళే అవి నీళ్ళను అమ్మి గతసంవత్సరం 240 కోట్ల రూపాయలను మనదేశం నుంచి దోచుకుని వెళ్ళాయి. ఒక ప్రక్క ఈ దేశంలో లక్షల గ్రామాలలో త్రాగునీటి వసతిలేదు. భారతప్రభుత్వమే స్వయంగా ఈ విషయాన్ని పార్లమెంటులో ప్రకటిస్తుంది. ఇది సిగ్గుపడవలసిన విషయం, స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు అయినా నేటికీ లక్షల కొలది గ్రామాలలో కనీసం త్రాగునీటి వసతి లేకపోవటం మీరిది వాస్తవమో కాదో తెలుసుకోండి. గుజరాత్‌లోని కచ్ ప్రాంతానికి వెళ్ళి చూడండి. నేను

అక్కడ 3నెలలపాటు ఉన్నాను. కార్గిల్ కంపెనీకి వ్యతిరేకంగా ఉద్యమం జరిగినప్పుడు అక్కడ 3నెలలపాటు కచ్‌లో ఉన్నాను. నాలుగు ఐదురోజులకు ఒకసారి ఒక్కో్గ్రామానికి ఒక ట్యాంకర్ వస్తుంది. త్రాగటానికి నీరు దొరకదు. కానీ అదే గ్రామాలలో ఈ పెప్సీ, కోకోకోలా అమ్మడం నేను చూశాను. త్రాగడానికి స్వచ్ఛమైన జలం మాత్రం దొరకదు. పెప్సీలు మాత్రం దొరకుతాయి. ఈ దేశంలో పెప్సీ లాంటి కంపెనీల ద్వారా భారతీయుల కష్టాన్ని 140 కోట్ల రూపాయలు అమెరికా తీసుకుపోతుంది. ఇదే 240 కోట్లతో భారతదేశంలో రెండున్నర లక్షల గ్రామాలలో త్రాగునీటి వసతిని కల్పించవచ్చును. అతి పెద్ద మొత్తంలో మనం ఈ పెప్సీ, కోకోకోలాను త్రాగి అంత ధన్నాని మనం అమెరికాకు పంపిస్తున్నాం. మరొ ప్రక్క గొంతు చించుకుని అరుస్తాం. భారతమాతకు జై అని.

భారతమాతకు జయము ఎలా కలుగుతుంది. మనము కూడా అలాగే భావిస్తూ వుంటాం. పెప్సీ కోకోకోలా త్రాగనంతవరకూ మనం అభివృద్ధినే సాధించలేదని భావిస్తూ వుంటాం. మనం ఎవరైనా ఇంటికి వెళితే బత్తాయిరసం త్రాగించేవారు. లేదా నిమ్మరసం మామిడి రసం, ఇలా త్రాగించేవారు ఇప్పుడు ఏ ఇంటిలోకి అడుగుపెట్టి చూసినా రాజీవ్ భాయ్ టీ త్రాగుతారా లేదా కాఫీ త్రాగుతారా, లేదా ఏదైనా చల్లని పానియం తీసుకుంటారా. పెప్సీగానీ, కోకోకోలా గానీ త్రాగుతారా. అంటే రాజీవ్ భాయ్‌ని టీత్రాగించి చంపాలి. ఎందుకంటే అందులో కెఫిన్, నికోటిన్ అని రెండూ త్రాగించి కూడా రాజీవ్‌భాయ్‌ని ఛంపించటమే, అతిథిగా విచ్చేస్తారు రాజీవ్ భాయ్, వారికి ఇచ్చేది మాత్రం. కోకోకోలా అంటే కార్బన్ డయక్సైడ్ బుద్ది ఎలా మొద్దు బారిపోయినదంటే ఆలోచించలేకపోతున్నాం. అభివృద్ధి పేరుతో జరుగుచున్నది ఇది.

ఇక ఒక్కొక్క కంపెనీ మన దేశానికి వస్తుంది. ఉదాహరణకు ఒక కంపెనీ ఉంది. కోల్గేట్ పామోలీవ్ అమెరికాకు చెందిన కంపెనీ మనదేశానికి వచ్చింది. కేవలం 50 వేల పెట్టుబడితో అది మన దేశానికి వచ్చింది. ఈ రోజు కోల్గేట్ పామోలీవ్ ప్రాఫిట్ సంవత్సరానికి 180 కోట్ల రూపాయలు, హిందూస్తాన్ లీవర్ హాలెండ్‌కు చెందిన కంపెనీ దాని అసలు పేరు యూనీ లివర్ వ్యాపారం కోసం

మన దేశానికి వచ్చింది. 24 లక్షల రూపాయలతో వ్యాపారాన్ని స్థాపించింది. ఈరోజు ఆ కంపెనీ యొక్క ప్రాఫిట్ 480 కోట్ల రూపాయలు ప్రతీ సంవత్సరం వారు మన వద్ద పెట్టుబడులు పెట్టడం కాదు. మూలధనం మనదగ్గర నుంచి వారి దగ్గరకు వెళుతుంది. బీద దేశాల అన్నింటి పరిస్థితీ అంతే.

ప్రపంచ వ్యాప్తంగా 120 పేద దేశాల నుంచి ఎంత అత్యధికంగా పెద్ద దేశాలకు మూలధనం వెళ్ళిందో మీరు ఊహించలేరు. "అంకటాడ్ యునైటేడ్ నేషన్స్ కమీషన్ అండ్ ట్రేడ్ డెవలెప్‌మెంట్" వారి గత సంవత్సరం బుక్‌లేట్ తెలియజేసిన లెక్కల ప్రకారం వాటిని చూద్దాం. 120 దేశాలకు సంవత్సరానికి ధనిక దేశాల నుంచి దాదాపు 500 బిలియన్ డాలర్స్ మూలధనం వస్తుంది. రుణం రూపేణ డైరెక్ట్ ఫారిన్ ఇన్‌వెస్ట్ మెంట్ రూపేణ ఫారిన్ ఎయిడ్ రూపేణ, ఇదే పేద దేశాల నుంచి ప్రతి సంవత్సరం ధనికదేశాలకు వెళ్ళే ధనరాశి 745 మిలియన్ డాలర్స్ వెళుతుంది. అక్కడనుండివచ్చేది. తక్కువ అక్కడికి పెట్టుబడులు పెట్టడం కాదు. మనమే వారికి మూలధనాన్ని సమర్పించుకుంటున్నాము. ఇలా వ్యతిరేకంగా పనిచేస్తున్న విషవలయం ఒకటి తయారుచేయబడింది. ఇదే విషవలయాన్ని నిరాటంకంగా కొనసాగించటానికి గాను లిబరలైజేషన్ వుంది. గ్లోబలైజేషన్ వుంది. గ్యాట్ ఉంది. I.M.F వుంది, వరల్డ్ బ్యాంక్ వుంది, W.T.O.వుంది, ఇటువంటి సంస్థలు అన్నీ ఇదే దోపిడీని నిరాటంకంగా కొనసాగించటానికి పని చేస్తున్నాయి.

ఒక ముఖ్యవిషయం ఒకవైపు ఈ దోపిడీ జరుగుతుంది. ఆర్థిక పరపీడన జరుగుతోంది. రాజకీయ వ్యవస్థ ఎలా నపుంసకమై కూర్చుందో మీరు చూస్తూనే వున్నారు. మనదేశం యొక్క పార్లమెంటు ద్వారానే సమస్తం అమ్మబడుతూ వుంది. ఇకపైన వజ్రపు ఖనిజాలు అమ్మబడుతాయి. విదేశి కంపెనీలకు బంగారు ఖనిజాలు అమ్మబడతాయి. బొగ్గు గనులను విదేశీ కంపెనీలకు అమ్మడానికి ఒప్పందం కుదిరింది. భూగర్భవనరులైన ఆయిల్ మరియూ గ్యాసును కూడా విదేశీ కంపెనీలకు అప్పగిస్తున్నారు. అందుకు సంబంధించి ప్రధాన మంత్రిగారు ప్రకటన చేసి వెళ్ళారు. కనుక మన భూగర్భంలో వున్న బంగారమూ, వెండీ, వజ్రాలు,

ఇనుప ఖనిజమూ, బొగ్గు ఖనిజమూ, లేదా మీ భూమిలో వున్న ఆయిల్ మరియూ నేచురల్ గ్యాస్ ఇవన్నీ విదేశీ కంపెనీలకు అమ్మబడుతాయి. ఈ దుశ్చర్యబాహాటంగా జరుగుతుంది. వీటితో పాటుగా, పబ్లిక్ సెక్టార్లన్నీ అమ్మబడుతాయి. అందుకుగాను వీరు పార్లమెంటులో అనుమతి తీసుకోవటానికి ఒక శకను కూడా ఆలోచించలేదు. మా క్యాబినేట్ నిర్ణయించింది. మేము అమ్ముతాం అంటున్నారు. వారు అంటే ఈ క్యాబినేట్ దేశాన్ని అమ్మకానికి పెట్టమంటే కూడా దేశాన్ని అమ్ముతారు వీరు.

అయితే ఇంతకీ ఎందుకు ఈ దేశాన్ని అమ్మాలనుకుంటున్నారు. వీరు ఒక్కసారి బుద్ధిపెట్టి ఆలోచించండి. మీర్ జాఫర్ మనదేశాన్ని ఎందుకు అమ్మాడు. పదవికోసం ధనం కోసం, ప్రతి నాయకుడికీ కావలసినవి ఇవి రెండే. ఇలా ఒక ప్రక్క మనదేశం అమ్మబడుతూ వుంటే మరోప్రక్క వారిలో దిగులు పట్టుకున్నది. ఈదోపిడీల గురించి నిజానిజాలను వున్నవి వున్నట్లుగా గ్రహించిన నవయువకులు మన దేశంలో బయలుదేరితే ఒక రాజీవ్ దీక్షిత్, ఒక అతుల్‌షా లేదా ఇంకా ఎవరైనా ఇటువంటి వారు ఎవరైనా వారికి ఎదురు తిరిగితే ఇక మరో వివేకానందుడు కూడా పుట్టుకురావచ్చు. అన్న భయం పట్టుకున్నది. మీకు తెలుసా ఈ భయం వల్లవారు ఏమి చేస్తారంటే ఈ విదేశీ కంపెనీల వారికీ ఈ విదేశీ శక్తులకు ఎప్పుడూ ఒక భయం పట్టుకుని వుంటుంది. ఎందుకంటే ఈ మట్టిలోని ప్రత్యేకత అటువంటిది. ఈ మట్టినుండి ఒక భగత్‌సింగ్ పుట్టుకువస్తాడు. ఒక చంద్రశేఖర్ పుట్టుకువస్తాడు. ఉధమ్‌సింగ్ పుట్టుకువస్తాడు. ఒక దయానందుడు బయలు దేరుతాడు. అటువంటిది. ఈ మట్టిలో ప్రత్యేకత వీరులు లేకుండా ఈ మట్టి ఎప్పుడూ లేదు. వేల సంవత్సరాల భారతచరిత్ర మనకు చెపుతున్నది ఇదే.

ఒకటి, రెండు, మూడు - ఇంకా...

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా మీరు అందరు మనకు స్వాతంత్ర్యం వచ్చిందని, వచ్చి 50 ఏళ్ళు పూర్తయిందని భావిస్తున్నారు. నిజానికి మనం ఈ యాభైఏళ్ళలో మరింత భానిసలుగా తయారయ్యామనే విషయం తెలియజేయటానికే ఈ ప్రవచనాలు, అప్పట్లో కేవలం ఒక్క ఈస్టిండియా కంపెనీకే బానిసలుగా

బ్రతికాం, ఇప్పుడు మనదేశంలో 4000 విదేశికంపెనీలు ఉన్నాయి. ఇంతకీ ఇక్కడ జరుగుచున్నది ఏమిటి. మనదేశానికి చెందిన పెద్ద పెద్దనాయకులు డబ్బులు తింటారు. లంచాలు తింటారు. విదేశీ కంపెనీలను పిలుచుకువస్తారు. వాళ్ళు ఎంతెంత స్థాయిలో డబ్బులు తింటారో నేను ఒకటి రెండు ఉదాహరణలలో తెలియజేస్తారు. మనదేశంలో ఒక వ్యక్తి ఉన్నాడు. అతనిపేరు సుఖరాం ఈ మధ్య తనెంతో దుఃఖంలో ఉన్నాడు. ఎందుకు దుఃఖంలో ఉన్నాడో తెలుసా ఒకరోజు వారింటికి C.B.I. వాళ్ళు వెళ్ళారు. తన ఇంట్లో తనుపడుకునే పరుపుక్రింద నాలుగు కోట్లరూపాయలు వారికి దొరికాయి. అప్పుడు వాళ్ళు అతనిని అడిగారు. మీ పరుపు క్రింద నుంచే నాలుగు కోట్లు బయటపడ్డాయంటే ఇక మీబ్యాంకు ఖాతాలో ఎంత ఉండిఉంటుంది. ఇలా అడగడంతో అతను లేదు లేదు. నా దగ్గర ఏమి లేదని చెప్పాడు. తనను నమ్మని వాళ్ళు తన లాకర్స్ అన్నింటినీ సీజ్‌చేశారు. తన ఖాతాలన్నింటినీ సీజ్ చేశారు. తరువాత తెలిసినది ఏమిటంటే వందలాది కోట్లరూపాయలు వాటినుండి బయట పడ్డాయి.

వారు ఆయనిని అడిగారు. సుఖరాంగారు మీకు ఈ డబ్బంతా ఎక్కడ నుండి వచ్చినది అంటే, ఆయన నాకు భగవంతుడు ఇచ్చాడు అని చెప్పాడు. అది విన్న అధికారి ఒకాయన అన్నారు. ఆ దేవుడు మీకే ఎందుకు ఇస్తాడు. మాకెందుకు ఇవ్వడు అని, తరువాత సుఖరాం గురించి ఎంక్వైరీచేసిన



సుఖరామ్

తరువాత తెలిసినది ఏమంటే, ఈ వ్యక్తి భారత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసినపుడు, శాటిలైట్ టెలీకమ్యూనికేషన్ రంగానికి మంత్రిగా పనిచేసినపుడు తను ఏమి

చేశాడంటే భారతదేశంలో ఒక పెద్ద కంపెనీ వుంది I.T.I. అది స్వదేశిసంస్థ, టెలిఫోన్ తయారుచేస్తుంది. ఈ కంపెనీ టెలిఫోన్ పరికారాన్ని మనకు 100-125 150-200 రూపాయలకు ఇస్తూవుంటుంది. ఈ సుఖరాం గారు ఏమి చేశారు. మనం I.T.I. తయారుచేసిన ఫోన్‌ను తీసుకోవద్దు అమెరికా తయారుచేసినది. తీసుకుందాం అని నిర్ణయించాడు. ఆ అమెరికా కంపెనీ, అదే టెలిఫోన్ పరికరాన్ని 600 రూపాయలకు అమ్మడం మొదలుపెట్టింది. మనదేశంలో అది 150 రూపాయలకు తయారవుతుంది. సుఖరాంగారు దాన్ని కొనుగోలు చేయలేదు. అమెరికా వారి పరికరాన్ని 600 రూపాయలకు కొనుగోలుచేశాడు. దానివల్ల ఏమి జరిగింది. ఆ అమెరికాకు అందుతున్న 450 రూ. లాభంలో సుఖరాం గారికి కొంత కమిషన్ లభిస్తుంది. దీనిపరిణామం ఏమి జరిగింది. మన దేశానికి చెందిన భారీ కర్మాగారమైన I.T.I.లో టెలిఫోన్ తయారుచేసే రెండు విభాగాలు మూతబడ్డాయి. రాబోయే కాలంలో మరో నాలుగు డివిజన్స్ మూతపడుతున్నాయి. ఐ.టి.ఐ కి దేశవ్యాప్తంగా 6 డివిజన్లు ఉన్నాయి. ఈ కారణంచేత అది ఇప్పటికే రెండు డివిజన్లను మూయవలసి వచ్చింది. అందుకు కారణం ఇది. ఈ వ్యవహారంలో కోట్ల రూపాయల కుంభకోణంలో బయటపడ్డారు. అతనికి వచ్చిన డబ్బంతా అటువంటిదే మరి అతను మీర్‌జాఫర్ కంటే తక్కువ వాడా కానీ దురదృష్టం ఏమిటంటే ఈవ్యక్తిని మనం 5సంవత్సరాలు పాటు మంత్రిగా కూర్చొబెట్టాం. ఈ కాలంలో తను ఈ దేశాన్ని ఏం చేసి ఉంటాడో ఊహించుకోండి.


ఇలాగే మీర్‌జాఫర్‌ను మించిన మరోవ్యక్తి వుంది. ఆమె కుమారి జయలలిత, ఆమె ఎవరూ, తమిళనాడుకు ముఖ్యమంత్రి, ఆమె తమిళనాడుకు ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో, ఆమె జీతం ఎంతో తెలుసా, రూపాయి. ఇరవై ఐదు పైసలు రూ1-25 పైసలు పర్‌మంత్ ఇది ఆమె జీతం. ఈ జీతాన్ని తీసుకునే ఆ సోదరిఇంటికి సి.బి.ఐ. వాళ్ళు వెళ్ళినపుడు వారికి ఏమి దొరికిందో తెలుసా, 40 కిలోల బంగారం, 800 కిలోల వెండి, 10,500 చీరెలు, ఇంకా చూడండి. 7500 శాండిల్స్ ఎత్తుమడమల చెప్పులు, 44 ఎయిర్ కండిషన్‌లు ఇంకా చూడండి. 19 లెమ్యూజిన్ కార్లు, ఒక లెమ్యూజిన్ కారు ఖరీదు, ప్రస్తుతం ఐదున్నర లక్షలు అటువంటివి 19 కార్లు ఇక చివరిగా 65 కోట్ల రూపాయల నగదు, ఈవింతచూడండి. ఆమెకు వచ్చే నెలసరిజీతం రూ. 1-25పై మరి ఇంత సంపద ఎక్కడ నుండి వచ్చినది. ఇక ఈవిషయమే విచారణ చేపడితే ఈ మధ్యనే విచారణ పూర్తయ్యింది. సి.బి.ఐ. వాళ్ళు చెప్పారు.



ఈమె తమిళనాడుకు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు తమిళనాడులో చందన వృక్షాల అడవులు ఉన్నాయి. వేల హెక్టార్లు విస్తరించి ఉన్న ఆచందన వృక్షాల అడవులు ఉచితంగా ఆమె విదేశీ కంపెనీలకు అప్పగించింది. ఆ విదేశీ వ్యాపార సంస్థలు ఏమి చేశాయి. ఇందుకు బదులుగా ఆమెకు లంచాలు తినిపించాయి. అలా ఆమె లంచాలు మింగింది. ఇప్పుడు ఆమె పైన న్యాయస్థానంలో విచారణ జరుగుతుంది. ఈ విచారణ ఎంతకాలం జరుగుతుందో ఎవరికీ తెలియదు. ఆమెకు ఉరిశిక్ష అయినా పడుతుందేమో తెలియదు. మరి మనదేశంలో ఎటువంటి వ్యక్తులున్నారో చూడండి. రెండవ నెంబర్ మీర్‌జాఫర్ కథ ఇది.

మీర్‌జాఫర్ నెం3- మరొకవ్యక్తి ఉన్నాడు. ఆయన పేరు లాలూప్రసాద్ యాదవ్ ఇక తను ఏం చేశాడు. అతను వీరిద్దరినీ తలతన్నిన వాడు. తను ఏమి చేశాడు. 960 కోట్ల రూపాయలు స్వాహాచేశాడు. అంటే ఎంత మొత్తంలో బీహార్‌లోని పశువులన్నింటికీ ఆహారం దొరుకుతుందో, అక్కడ ఆవులకు గేదెలకు, గొర్రెలకు వీటి మేతకు సంబంధించిన ధనం మొత్తం, తాను ఒక్కడే తిన్నాడు. మేతకు చెందిన కుంభకోణం జరిగింది ఇదే, ఇక మన దౌర్భాగ్యం ఎటువంటిదో చూడండి. 960 కోట్లు స్వాహా చేసిన వ్యక్తి 7 సంవత్సరాల పాటు బీహార్‌కు

ముఖ్యమంత్రిగా ఉన్నాడు. ఇప్పుడు కూడా తన భార్యేముఖ్యమంత్రి కాబట్టి మిమ్మల్ని మీరే ప్రశ్నించుకోండి. నేను చెబుతున్నానని కాదు ఇంతటి మహామహ మీర్‌జాఫర్లు మనదేశంలో ఉంటే ఇక మనదేశం పరిస్థితి ఏ మౌతుంది. ఒక్కసారి ఆలోచించండి. మీర్‌జాఫర్ కోటి రెండు కోట్లకు మాత్రమే అమ్ముడు పోయాడు. ఇప్పుడు మన మధ్య 960 కోట్లు మ్రింగిన వాళ్ళు ఉన్నారు. మీరు ప్రతిరోజూ వార్తాపత్రిక చదివితే వేలకోట్లు కుంబకోణాలకు సంబంధించిన వార్త లేకుండా మీకు ఒక్క రోజూ గడవదు. మీరే ఆలోచించండి, ఇందుకోసమేనా మనం స్వాతంత్ర్యాన్ని పొందినది. ఒక్క మీర్‌జాఫర్ వల్ల మనం 250 సంవత్సరాలు మనం బానిసలుగా బ్రతికాం, అటువంటి మీర్‌జాఫర్‌ను తలదన్నే వారెందరో నేడు మన చుట్టు ఉన్నారు. ఎటువంటిదారుణమైన పరిస్థితుల్లో మనదేశం ఉన్నదో ఒక్కసారి ఆలోచించండి. ఏమిటి ఈవిపత్తు ఈ పెద్దపెద్ద నాయకులందరూ విదేశీ కంపెనీలను పిలిచి పిలిచి వారిచ్చిన లంచాలను మింగిమింగి భారతదేశాన్ని అమ్మకానికి పెట్టారు. ఇది ఒక దారుణమైన పరిస్థితి అయితే దీని విషయం అటుంచితే మరోవైపు ఇంకా దారుణమైన విషయం జరుగుతుంది. ఏమిటంటే.



భోపాల్ ఘటన

ప్రశ్న: యూనియన్ కార్బైట్ వారి దుర్ఘటన వెనుక నిజా నిజాలేమిటి.


జవాబు: యూనియన్ కార్బైట్ దుర్ఘటన గురించి దేశమంతటికీ ఏమి తెలియజేశారంటే ఇది ఉన్నపాటున భోపాల్‌లో వారి కర్మాగారం నుంచి గ్యాస్ లీకైంది అని. మిథైల్ సోసైనేడ్ దానితో జనులు చనిపోయారు అని. ఐతే ఆయూనియన్ కార్బైట్ చేసే పనికి సంభంధించి చాలా లోతుగా అధ్యయనం చేశాను. ఇంకా ఆ కంపెనీని గురించి చాలా విస్తారంగా ఆ కేసు స్టడీ చేశాను. నా విద్యార్థి దశలో, వాస్తవం ఏమిటంటే భోపాల్‌లోని కర్మాగారంలో 1984-డిసెంబర్ 3 వ తేదీ రాత్రి ఏ విషవాయువు బయట పడిందో అది దానంతట అది బయటపడలేదు. అది ప్రయత్న పూర్వకంగా చేయబడిన ఓ ఎక్స్పురిమెంట్ భోపాల్ దుర్ఘటన ఒక యాక్సిడెంట్ కాదు. అది ఒక ఎక్స్‌ఫర్‌మెంట్, అది ఏమిటంటే

యూనియన్ కార్బైడ్ అమెరికా దేశానికి చెందిన కంపెనీ ప్రపంచంలో ఇటువంటి ధనికదేశానికి చెందిన ఎన్నో కంపెనీలు ఆయుధాలు తయారుచేస్తూ వుంటాయి. మీ దేశానికి ఈ కంపెనీలు వచ్చి సబ్బులు అమ్ముతాయి, పేస్టులు అమ్ముతాయి, చెప్పులు, బూట్లు అమ్ముతూవుంటాయి, కానీ ఈ కంపెనీలు తమ తమ దేశాలలో ఎన్నో ఆయుధాలను చేస్తూ వుంటాయి. ఇక అమెరికా వంటి దేశానికి ఆధాయంలో అత్యధిక భాగం ఆయుధాల విక్రయంతోటేవస్తుంది. అమెరికా యొక్క మొత్తం ఎకానమీ మొత్తం ఆర్థిక వ్యవస్థ ఆయుధాల వ్యాపారం పై ఆధారపడి ఉన్నది. దానితో ఈ ఆయుధాల వ్యాపారం నిరాటంకంగా కొనసాగడం వారికి ఎంతో అవసరం ఆయుధాల వ్యాపారం నిరాటంకంగా కొనసాగాలంటే రెండే పరిస్థితులలో సాధ్యం ఏవైనా రెండు దేశాల మధ్య యుద్ధం జరుగుతూ వుంటే ఆ దేశాలకు ఆయుధాలను పంపిణీ చేయటం, ఆయుధాల అమ్మకానికి ఇది ఒక పద్ధతి, మరోపద్ధతి ఏమిటంటే పరస్పరం రెండు దేశాల మధ్యనే కాక ప్రపంచమంతటా యుద్ధవాతావరణం నెల కొని ఉంటే ఆపరిస్థితులలోనూ ఆయుధాలను అమ్మవచ్చు.

నేటిరోజుల్లో ప్రపంచమంతటా ఒక ఆ ప్రకటితయుద్ధం నిరంతరం కొనసాగుతూ వుంది. దాని పేరే ఉగ్రవాదం ఈ ఉగ్రవాద చర్యల్లో పాల్గొనే వారు ఎవరైనా వారు కాశ్మీర్‌లో ఉన్నా, వారు అస్సాంలో ఉన్నా, నాగాల్యాండ్‌లో ఉన్నా త్రిపురలో ఉన్నా, మణిపూర్‌లో ఉన్నా, లేదా మరే ఇతర దేశాలలో ఉన్నా, ఈ ఉగ్రవాదసంస్థలన్నింటికీ ఆయుధాలను అమ్మే పనిని ఈ భారీ కంపెనీలు చేస్తుంటాయి. ఒక తుపాకీ ఉంది. దాని పేరు మీరు వినే ఉంటారు. ఎ.కె. 47 ఈ ఆయుధం అమెరికాకు చెందిన కంపెనీల్లో తయారయినదే ఇది భారతదేశానికి ఎలా వస్తుంది. మెదట అమెరికాకు చెందిన కంపెనీలు వీటిని చైనాకు పంపిస్తాయి, చైనా వాటిని పాకిస్తాన్‌కు పంపిస్తుంది. అలా అవి పాకిస్తాన్ ద్వారా భారతదేశానికి వస్తాయి. ప్రతి సంవత్సరం అమెరికా మరియూ ఐరోపాకు చెందిన ఇతర దేశాలు లక్షల కోట్ల రూపాయలలో ఈ ఆయుధాల వ్యాపారం చేస్తూవుంటాయి. ఆయుధాలు రెండు రకాలు ఒక రకం ఆయుధాలు తుపాకీ వంటివి. ఫిరంగుల వంటివి.

కానీ ప్రస్తుతం ప్రపంచంలో మరింత భయంకరమైన ఆయుధాలు కూడా తయారవుతున్నాయి. వాటిని మనం కెమికల్ బాంబ్స్ అంటాం. ఈ కెమికల్ బాంబ్స్ ఫిరంగి గుండ్ల కంటే భిన్నమైనవి. వాటిలో విషవాయువులను నింపడం జరుగుతుంది. ఆబాంబు పేలినప్పుడు అందులోని విషవాయువులు వాతావరణం అంతావ్యాపిస్తాయి. అటువంటి వాతావరణంలో ఆ గాలిని పీల్చిన ప్రతి ఒక్కరూ చనిపోతారు. కనుక ఫిరంగిగుండు కంటే ఎంతో ప్రమాధకరమైనది. కెమికల్ బాంబ్ అమెరికాకు చెందిన ఎన్నో కంపెనీలు ఇటువంటి కెమికల్ బాంబులను తయారుచేస్తూ వుంటాయి. ఆ కెమికల్ బాంబులను తయారుచేయటానికి రెండు మూడు విషవాయువులను ప్రయోగించటం జరుగుతుంది. వాటిలో ఒక గ్యాస్ పేరు ఫాస్‌జీన్, రెండవ దాని పేరు మిథైల్ ఐసోసైనేజ్, ఇటువంటి రెండు మూడు ఇతర విషవాయువులు కూడా ఉన్నాయి. భోపాల్‌లో భయటపడిన గ్యాస్ మిథైల్ ఐసోసైనేడ్. ఈ గ్యాస్ ఎంతమందిని చంపగలదు. అన్నది. టెస్ట్ చేసి చూడాలంటే అది అమెరికాలో వీలు పడదు. ఎందుకంటే అమెరికాలో తమ జీవితాలు ఎంతో విలువైనవి అని వారి అభిప్రాయం అందుకే అమెరికాలో ఆ ప్రయోగాన్ని చేయలేరు.

అమెరికాలోనే కాదు. ఏ ధనికదేశంలోనూ అటువంటి ప్రయోగాలు చేయలేరు. ఎందుకంటే వారి దేశాలలో పర్యావరణానికి చెందిన చట్టాలు ఎంతో కఠినమైనవి ప్రభుత్వాలు ఎవరైనా ఎక్స్పిరిమెంట్ చేయటం వల్ల అక్కడి జనులకు ఏవిధమైన హనీజరుగకూడని విధంగా చట్టాలను ఏర్పాటు చేశారు. అందుకే అటువంటి కంపెనీలు ఇటువంటి ప్రయోగాలు చెయ్యటానికి విషవాయువుతో ప్రయోగాలు చెయ్యటానికి భారతదేశంవంటి దేశాలను వెతుకుతూ వుంటాయి. భోపాల్‌లో జరిగింది ఇదే. మిథైల్ ఐసోసైనేడ్ గ్యాస్‌బయటపడింది. ఒక్క రాత్రిలో పదివేల మంది చనిపోయారు. అదిగాక గత 12 ఏళ్ళలో 5 లక్షల మందికి పైగా దాని దుష్పరిణామానికి లోనయినారు ఇప్పటికీ మృత్యువు తాండవిస్తూ వుంటుంది. భోపాల్‌లో ఆ విషవాయువు ప్రభావం వల్ల నేటికీ జనులు చనిపోతుంటారు. అది వాళ్ళు విచ్చలవిడిగా చేసిన ప్రయోగం.



ఈ ప్రయోగం జరిగిన తరువాత అమెరికా సైనికులు యూరప్ దేశాలకు చెందిన సైనికులు గల్ఫ్ యుద్ధంలో కెమికల్ బాంబులను ప్రయోగించారు. దానికి తగ్గ ఫలితాలను వారు పొందారు. ఐతే వారు అక్కడ బాంబువెయ్యటానికి ముందుగా చేసిన ప్రయోగాలు మాత్రం భారతదేశం వంటి దేశాలలో చేశారు. బ్రెజిల్ వంటి దేశాల్లో చేశారు. చిలీ, కోస్టారీకా వంటిదేశాల్లో చేశారు. కొలంబియా వంటిదేశాల్లో చేశారు. ఎక్కడ ప్రభుత్వాలైతే అమ్ముడు పోవటానికి సిద్దంగా ఉంటాయో అటువంటి పేద దేశాలలో ఈ రకమైన ఎక్స్పిరిమెంట్లు జరుగుతూవుంటాయి. భోపాల్‌లో జరిగినది ఒకదుర్ఘటన కాదు. భారతీయులపై జరిపిన ఒక ప్రయోగం అది ఇటువంటి ప్రయోగాలు రానున్న కాలంలో ఇంకా పెరుగుతాయి. ఇటువంటి వందలాది ఎక్స్పిరిమెంట్‌లు జరుగుతాయి.

ఒక విదేశీ కంపెనీ వచ్చింది. అది భారతదేశంలో ఔషధాలను అమ్ముతుంది. వారు తయారుచేసిన మందులు ప్రపంచంలోని మరేదేశంలోనూ అమ్ముడు పోవు. ఇప్పటి వరకూ ఆమందుపై ఎటువంటి క్లినికల్ టెస్ట్ చేయలేదు. ఎటువంటి క్లినికల్ ట్రైల్ చేయబడలేదు. ఐతే ఇక్కడి జనులమీద మాత్రం ఆమందు యొక్క క్లినికల్ టెస్ట్ మరియూ ట్రైల్ జరుగుతుంది. ఆమందు పేరు 'నార్‌ప్లాంట్' మన చెల్లెళ్ళపై జరుగుతూ వుంది. ఢిల్లీలో ఇలా జరుగుతూ ఉంది. ఈ మందును గురించి ఏవిధమైన క్లినికల్ టెస్ట్ జరుగలేదని అయినా ఇది భారతదేశానికి పంపించబడిందని డిల్లీలోని డాక్టర్ల అందరికీ తెలుసు. అటువంటిది ఒక్కటి కాదు మీరు లిస్టు తయారుచేసు కునేటట్లయితే మీకు వందలాది మందులున్నాయి. వాటిని ఇతర దేశాలు విషంగా ప్రకటించాయి. అటువంటి మందులు భారతదేశంలో అడ్డూ అదుపూ లేకుండా అమ్మబడుతూ వుంటాయి. ఇటువంటి కంపెనీలే వాటిని తీసుకువస్తూ వుంటాయి. అదేవిధంగా ప్రపంచంలో ఎటువంటి టెక్నాలజీని, సాంకేతిపరిజ్ఞానాన్ని ఎన్నో దేశాలు బహిష్కరించాయో ఆ సాంకేతికతను జర్మనీలో ఉపయోగించరు, ఫ్రాన్స్‌లో ఉపయోగించరూ, అమెరికా బ్రిటన్‌లోనూ ఉపయోగించరు. అటువంటి సాంకేతికతను భారతదేశానికి తీసుకు వచ్చి డంప్ చేస్తూ వుంటారు.

మీరు ఇప్పుడు తెలుసుకోండి. ఈ బొంబాయి ఉంది కద, దీనికి ప్రక్కనే గుజరాత్ ఉంది. నేను చెబుతున్నాను. జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఇప్పటి వరకూ భారతదేశంలో ఒకే భోపాల్ సంఘటన జరిగింది. గుజరాత్‌లో భోపాల్ లాగా ఏరోజైనా పరిణమించే స్థలాలు 50 కి పైగా ఉన్నాయి. మీకు అసలు ఈ గుజరాత్ చరిత్ర తెలుసా ఈ గుజరాత్ ఒకప్పుడు వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రం అటువంటిది ఇప్పుడు ఆ రాష్ట్రం అంతా కెమికల్ ఇండస్ట్రీకి చెందిన రాష్ట్రంగా తయారయ్యింది. నేను ఎప్పుడు బడోదా మీదుగావెళ్ళినా బరూచ్ మరియూ అంకలేశ్వర్ మీదుగా నేను ప్రయాణించే ట్రైన్ అటు వైపుగా వెళ్తే నాకు కళ్ళు తిరుగాయి. బడోదా వాసులు నాతో చెబుతూ వుంటారు. నేను బడోదా వెలుతూ వుంటాను. అక్కడి నీరు విషతుల్యమై పోయింది. భూమి నుంచిపైకి వచ్చేనీరు

కూడా విషత్యులం అయిపోయింది. అటువంటివి 60కి పైగా గుజరాత్‌లో పనిచేస్తూ ఉన్నాయి. ఏ టెక్నాలజీ ప్రపంచంలోని అన్ని దేశాలలో బహిష్కరించబడిందో అటువంటి టెక్నాలజీ గుజరాత్‌కు తేబడింది, అన్ని చోట్లా ఆ కర్మాగారాలు పనిచేస్తూ ఉన్నాయి. కేవలం వాతావరణ కాలుష్యం పెరగటంమాత్రమే కాదు. అందరి చావుకూ రంగం సిద్దమవుతూ వుంది. ఏదో ఒక రోజు మనకు వార్త వినిపిస్తుంది. బడోదారెండో భోపాల్‌గా తయారయ్యిందని లేదా బడోదా దగ్గరలోని ఏ ప్రాంతంలో అయినా జరుగవచ్చు.

అలా ఒకసారి పెద్ద అపాయం తప్పింది. బడోదాకు దగ్గరలో కెమికల్ టెక్నాలజీకి చెందిన ఒక ప్రాజెక్ట్‌లో అటువంటి దుర్ఘటన సంభవించింది. భగవంతుని దయవల్ల ఆరోజుగాలి బడోదాకు భయటవైపుకు వీచింది. ఆ గాలి బడోదా వైపు వీస్తూ ఉన్నట్లయితే బడోదా మనకు మిగిలి ఉండేది కాదు. అటువంటి ప్రమాదకరమైన ప్రాజెక్టులను తీసుకువస్తున్నారు. వీటి అన్నింటినీ టెక్నాలజీ పేరుతో తీసుకువచ్చారు. ఇలా ఎన్నోచోట్ల వినాశాన్ని సృష్టించేకర్మాగారాలు సృష్టించారు. ఈ కెమికల్ ఇండస్ట్రీలు అన్నీ అక్కడ పూర్తిగా ఆపివేస్తున్నారు. అమెరికాలో నూ ఐరోపాలోనూ పూర్తిగా మూసివేసి మన దగ్గర స్థాపిస్తున్నారు. నాకు గుండెల్లో ఎంతో వేధన ఉంది. భోపాల్ విషయంలో ఇన్ని సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటికీ ఎవరికీ న్యాయం లభించలేదు. మన వంటివారు 12 ఏళ్ళుగా పోరాడుతూ ఉన్నారు. నేను నా విద్యార్థిదశనుండే వేడుకుంటున్నాను. "వారన్ అండర్సన్ యూనియన్ కార్బైడ్స్‌కు" చెందిన అత్యున్నత అధికారి, తనను ఖైదు చేసి దోషిగా నిలబెట్టి దావా కొనసాగించాలని, కానీ నేటివరకూ తనని అరెస్ట్ చేసే తీరిక ఏ ప్రభుత్వానికీ లేదు.

భారతదేశంలో న్యాయవ్యవస్థ ఏదిశలో ఉంది. మీకళ్ళ ముందు నాకళ్ళ ముందూ వేలాది మంది చంపబడ్డారు. ఇన్నేళ్ళయినా వారికి న్యాయం కల్పించలేకపోతున్నారు. ఇది ఎక్కడి న్యాయవ్యవస్థ ఇలా ఒక భోపాల్‌లో జరిగింది. ఇంకా ఎన్నో చోట్ల జరగటానికి రంగం సన్నద్ధం అవుతూ వుంది. అందుకే నేను మిమ్మల్ని హెచ్చరిస్తూన్నాను. ఇది కేవలం ఒక్క దుర్ఘటన కాదు. ఇలా భారతదేశంలో

60-70 దుర్ఘటనలు జరిగే అవకాశం ఉంది. అక్కడ కూడా ఇటువంటి ఎక్స్పరిమెంట్‌లు జరిగినపుడు ఇటువంటి దుష్పరిణామాలే వస్తాయి. ఎందుకంటే **వారి అభిప్రాయం ప్రకారం, మనం అంటే మనవంటి దేశాలకు చెందిన ప్రజలు లేబరేటరీలలో ఎలుకల వంటివారు.** వాటికీ మన జీవితాలకూ ఎటువంటి విలువాలేదు. చనిపోతే చనిపోనీ.

అంతకంటే బాధాకరమైన విషయం మరొకటి ఉంది. భోపాల్‌లో వేలమంది చనిపోయినా మన హృదయంలో కూడా ఎటువంటి స్పందనా కలుగలేదు. దేశమంతటా స్తబ్ధంగా ఈ సంఘటనను చూస్తూ ఊరుకుంది. ప్రభుత్వం అమ్ముడుపోయిందంటే అర్థం చేసుకోవచ్చు. న్యాయస్థానం న్యాయాన్ని కల్పించలేదంటే అర్థం చేసుకోవచ్చు. కానీ దేశవాసులందరూ ఎంతగా నిర్జీవులు అయ్యారంటే నా సోదరుడు చనిపోయాడు. నా పొరుగూ వారు చనిపోయారు. అయినా కంటినుండి ఒక్క కన్నీటి **చుక్కరాల లేదంటే అందుకు కారణం** ఏమిటో తెలుసా నేను నా ప్రసంగంలో చెప్పినట్లుగా సున్నితత్వాన్ని కోల్పోయి మొద్దు బారిపోయింది. మన మనసు, భోపాల్ ఒక హెచ్చరిక రాబోయే సంవత్సరాలల్లో మనం కనుక మేలుకొనక పోతే భారతదేశంలో అనేకచోట్ల ఇలాగే జరుగుతాయి.

విదేశీ కంపెనీపై పోరాటం

ప్రశ్న: రాజీవ్ భాయ్ మీరు ఇప్పటి వరకు ఏదైనా మల్టీనేషనల్ కంపెనీలను తరిమికొట్టారా ?

జవాబు: నిజానికి మా కున్న పరిమితమైన శక్తితోటే మేము కొన్ని పనులు చేశాం. ఈ మధ్యనే రాజస్థాన్‌లోని తాజా ఉదాహరణనే చూద్దాం. రాజస్థాన్‌లో అల్వర్ జిల్లా అని ఒకటి ఉంది. అక్కడ తెజారా అని ఒక ప్రాంతం ఉంది. తెజారా అంటే ప్రకృతి గాంచిన జైనతీర్థస్థానం. దిగంబర జైనులకు అది ఒక పవిత్ర తీర్థక్షేత్రం, అక్కడ ఏమి జరిగినది అంటే. విల్సన్ అని అమెరికా కంపెనీ ఒకటి ఉన్నది. కేడియా అని భారతదేశానికి చెందిన కంపెనీ ఒకటి ఉంది. ఈ రెండు కంపెనీలు కలసి మద్యం తయారుచేసే కర్మాగారాలకోసం తెజారా దగ్గరలో

450 గ్రామాలకు చెందిన దాదాపు 32వేల ఎకరాల భూమిని కొనుగోలు చేశాయి. నేనుఒకసారి అల్వర్ వెళ్ళాను. అక్కడి కొందరు సోదరులు రాజీవ్ భాయ్ మీరు ఎప్పుడూ విదేశీ కంపెనీలపై బెత్తం పుచ్చుకుని తిరుగుతూ వుంటారు కదా. మాస్వంత ఊరిలోనే ఒక విదేశీకంపెనీ వస్తుంది. అని చెప్పారు. వారు ఏమి చెయ్యటానికి వచ్చారు అని అడిగాను. మద్యం ఉత్పత్తి చేయటానికి అని చెప్పారు. ఈ ఊరినుంచి ఎంతదూరం అని అడిగితే దగ్గరలోనే ఉంది కావాలంటే వెళ్ళి చూడవచ్చు. అన్నారు.

మరుసటి రోజు అన్ని పనులు ఆపుకుని వెళ్ళి ఆస్థావరం చూశాను. ఎదురుగానే జైనమందిరం ఉన్నది. ఆమందిరంకు ప్రక్కనే ఉన్న స్థలాన్ని మద్యం తయారుచెయ్యటానికి అప్పగించడం జరిగింది. ఎవరు ఇచ్చారు అంటే ప్రభుత్వమే ఏ పార్టీ ప్రభుత్వం. భారతీయ జనతా పార్టీ, నాకు ఎంతో కోపం వచ్చింది. నేను అక్కడి గ్రామస్తులను అడిగాను. అసలు భూమిని మీరు ఎందుకు అమ్మారు అని, వారు అన్నారు. మేము అసలు మా భూమిని అమ్మనే లేదు. వారు బలవంతంగా మా చేత వేలిముద్ర వేయించారు. రాత్రి రెండు గంటలు సమయంలో కలెక్టరు S.P. వాళ్ళు భద్రతా దళాలను తీసుకుని వెళ్ళి ఊరూర ఉన్న గ్రామీణులందరినీ బెదిరించడం భూమిని అమ్మండి. లేకుంటే జైలులో వేస్తాం అని వారే మాచేత చేయించుకున్నారు. ఈ విధంగా గ్రామస్తు లందరినీ భయపెట్టి భూమిని వ్రాయించుకున్నారు. ఇదే వాస్తవం అయితే తప్పకుండా పోరాడదామనుకున్నాను. మీరూ సహకరిస్తారా అని వారిని అడిగాను అలాగే సహకరిస్తాం అన్నారు. దానికోసం మీరు ఏమి చెప్పినా చేస్తాం అన్నారు. మొట్టమొదటగా గ్రామపంచాయితీ మీటింగును ఏర్పాటు చెయ్యమని చెప్పాను.

ఆ మీటింగులోనే నేను వారిని అడిగాను. మీరు మీ భూముల అమ్మకం విషయాన్ని ఆమోదించడం జరిగిందా. వారు అన్నారు. మేము ఈ విషయాన్ని గురించి ఏరోజూ ప్రస్తావించడం జరుగలేదు అన్నారు. మీరు అమ్మిన భూమిలో పచ్చికబైళ్ళు కూడా ఉన్నాయా అని కూడా అడిగాను. ఉన్నాయి అన్నారు వారు. నేను చెప్పాను. మీరు రెజుల్యూషన్ పాస్ చెయ్యండి అని. గ్రామపంచాయితీ

గ్రామ సభ భూమి అమ్మకానికి సంబంధించి ఎటువంటి ప్రస్తావనను ఆమోదించడం జరుగలేదు. అయినప్పటికీ బలవంతంగా భూమిని కొనుగోలు చెయ్యటం జరిగింది. అలా గ్రామ ప్రస్తావన గ్రామపంచాయితీ ఆమోదించింది. అలా 40 గ్రామాలలో మేము చేశాం. 40 గ్రామాలలోనూ ఈ ప్రస్తావన ఆమోదించిన తరువాత మేము కోర్టుకు వెళ్ళాం కోర్టులో వాదించాం. అడ్డు అదుపులేకుండా చట్టం ఎలా ఉల్లంగించబడుతుందో చూడండి.

ఇవి సాగుభూములు వ్యవసాయం జరుగుతూ వుంది. అలాగే మీరు మీ ప్రాజెక్టు రిపోర్టును ఇవ్వండి. అని అలా కంపెనీలు వారి వెంచర్ల యొక్క గణాంకాలను నేను చూశాను. అందులో వ్రాయబడి ఉన్నది. ఏమిటంటే వారికి ప్రతిరోజూ 5కోట్లలీటర్లు నీరు కావాలి. మధ్యం తయారు చెయ్యటానికి ఆ ఏరియా అంతటినీ రాజస్థాన్ ప్రభుత్వం డార్క్ జోన్ గా ప్రకటించింది. డార్క్ జోన్ అంటే ఎండిపోయిన నీరులేని ప్రాంతం, అక్కడ భూమిలో 100 అడుగులలోతు వరకూ నీరే లేదు. మరి వీరికి ప్రతిరోజూ 5కోట్ల లీటర్ల నీరు కావాలంటే ఎక్కడ నుండి తీసుకువస్తారు. అనేది నాకు అర్థం కాలేదు. అదే ప్రాజెక్టురిపోర్టును మరింత చదివిన తరువాత అర్థమైన విషయం ఏమిటంటే వారు నీటిని సేకరించటానికి గాను పంపులు వేస్తారు. పంపులు వేసి భూమి లోపలి నీటిని వెలికి తీస్తారు. ఇలా ప్రతిరోజూ 5 కోట్ల లీటర్ల నీరుతీసుకున్నట్లయితే ఆప్రాంతం అంతా రెండు మూడు ఏళ్ళలోనే ఎండిపోతుంది. అప్పుడు ఈ 40 గ్రామాలలోని నివసించే ప్రజల పరిస్థితి ఏమిటి, వారైతే మధ్యాన్ని తయారుచేస్తారు. అమ్ముతారు. లాభాలు గడిస్తారు. దేశాన్ని అంతా మత్తులో ముంచుతారు. కానీ ఈ గ్రామస్తుల పరిస్థితి ఏమిటి.


పెప్సీకోకు తెలుగుగంగ!
రోజుకు 50 లక్షల లీటర్ల వినియోగానికి అనుమతి
ఈనాడు, హైదరాబాద్: నీటిలభ్యత లేదని సంబంధిత ఇంజనీర్లు పేర్కొంటున్నా.. రోజుకు యాభై లక్షల లీటర్ల చొప్పున తెలుగుగంగ నీటిని పెప్సీకో సంస్థకు కేటాయించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిసింది. ఇప్పటికే నీటి లభ్యత కంటే వినియోగం ఎక్కువ ఉందని, నీటి కేటాయింపునకు సిఫార్సు చేస్తే సమస్యలొస్తాయని (మిగతా 2లో)

ఇప్పటికీ(2014) మన ప్రభుత్వాలు ఇటువంటి కంపెనీలకు అనుమతులు ఇస్తున్నట్లుగా పత్రికా ప్రకటనలు

ఈ విషయంపై మేము ఉద్యమాన్ని ప్రారంభించాం. ప్రతి గ్రామంలోనూ మేము పాదయాత్రలు చేశాం. మూడు నెలలపాటు నేను అక్కడే ఉన్నాను. కాలినడకనే నేను ఆ ఊళ్ళు అన్నీ తిరిగేవాడిని క్రమక్రమంగా నాతోపాటు యువకులతో కూడిన ఒక బృందం తయారయ్యింది. అందులో అన్ని మతాలవారూ ఉన్నారు. అక్కడికి ఒకసారి దిగంబర సమాజానికి చెందిన ఒక **సాధు మహాత్ముడు** వచ్చాడు. వారికి నేను విషయాన్ని వివరించాను. ఈ ఉద్యమం విజయవంతం కావటానికి, ఈ దారుణం ఆగటానికి మీ ఆశీర్వాదం కావాలి అని అడిగాను. వారు ఇటువంటి మహోన్నత కార్యాలకు సదా మా ఆశీర్వాదాలు ఉంటాయి. అని చెప్పారు. మేము మీరు ఈ ఉద్యమానికి సహకరించవలసినదిగా మీజైన్ సమాజానికి పిలుపు నివ్వండి. అని చెప్పాము. వారు అలాగే చేశారు. దానితో జైనసమాజం అంతా ఈ కార్యంలో మాకు అండగా నిలిచింది.

ఆ తరువాత మేము ఒక మౌలానా సాహెబ్‌ను కలిసాం అక్కడ మహ్మదీయ మతానికి చెందిన వారెందరో ఉన్నారు. వారికీ ఈ విషయాన్ని వివరించాం. వారూ మాకు సహకరించారు. అంతేకాకుండా వారి పిలుపు మేరకు అక్కడి మహ్మదీయులంతా మాకు సహకరించారు. హిందువులు అప్పటికే ఉద్యమంలో,

ఉన్నారు. దానితో ఉద్యమం ఎంత విస్తృత రూపందాల్చినదంటే పదివేల మందికి పైగా ఆఉద్యమంలో పాల్గొన్నారు. మేము అందరికీ చెప్పినది ఒక్కటే, మీరు ఏ **పార్టీకి ఎందిన వారైనా ఆవిషయం ఇంట్లో ఉంచండి.** ఇప్పుడు మన భూమి మన చేయి జారిపోతుంది. విదేశీ కంపెనీల చేతుల్లోకి వెళ్ళిపోతుంది. దీనిని రక్షించుకోవటమే మన ప్రధాన కర్తవ్యం. ప్రతి గ్రామస్తుని హృదయంలోనూ ఈ భూమిని రక్షించబడాలి అనే భావన ఉండేది. ఒకసారి మేము పదివేల మందిమి కలసి ఒక్కటిగా బయలుదేరి ఈ కర్మాగారాన్ని నిర్మించే స్థావరానికి వెళ్ళాము. అక్కడ కొన్ని వస్తువులు ఉన్నాయి. మేము ఏమి చేయలేదు. ఆబారికేడ్లను అక్కడి వస్తువులను ఒక ప్రక్కన పెట్టి ఈ స్థలము గ్రామానిది అని అక్కడ ఒక బోర్డు తగిలించాము. ఇది ఎప్పటికీ విదేశీ కంపెనీలకు చేరదు అని వ్రాశాము.

ఆది చూసిన తరువాత గ్రామస్తులలో ఎంతో ధైర్యం వచ్చింది.అప్పటి వరకూ ఈ విదేశీ కంపెనీలకు ఎలా వ్యతిరేకంగా పోరాడగలము అని భావించారు. పోలీసులు కొడతారేమో అని భావించారు. ఆంతకంటే ఏమి చేస్తారు అని వారికి చెప్పాను. మేము ఈ కార్యక్రమం చేపట్టిన రోజు ఆ విదేశీ కంపెనీలకు చెందిన గూండాలు వచ్చారు. వారు మాపై తూటాలు పేల్చారు. నాచెంతనే ఉన్న ఒక సోదరుడికి గాయమైంది. అయినా మేము ఆపనిని ఆపలేదు. ఇది వారు మమ్మల్ని బెదిరించటానికి చేసిన ప్రయత్నం. మేము మిమ్మల్ని చంపేస్తాం అని వారు బెదిరించారు. మాకు చావంటే భయం లేదు. అయినా మమ్మల్ని చంపి మీరు సాధించేది ఏమిటి అని తిరిగి ప్రశ్నించాము. చివరికి జరిగింది ఏమిటంటే తుపాకి గుండు పేలటంతో గ్రామ ప్రజలకు మరింత ఉత్సాహం పెల్లుబికింది. దానితో పదివేల మందితో ప్రారంభమైన ఉద్యమం పాతిక వేల మందితో మహోద్యమంగా తయారయ్యింది.

క్రమ క్రమంగా ఈ విషయాలన్నీ పత్రికల్లో రాసాగాయి. వార్తా పత్రికల ద్వారా ఈ విషయం ప్రాచుర్యం పొందిన తరువాత మేము అక్కడి మంత్రిగారి ద్వారా ఆమద్యం కర్మాగారాన్ని ప్రారంభిస్తూ శంఖుస్థాపన రాయి ఒకటి ఉంది. మేము కొందరు యువకులతో కలసి శిలాఫలకాన్ని తీసి అవతల

పారవేయించాము. తరువాత ఊరంతా ప్రచారం చేయించాము. నేటి నుంచి ఈ భూమి మనది. మనం ఇక్కడ వ్యవసాయం చేద్దాం. పంటలు పండిద్దాం ఎవరు అడ్డు వస్తారో చూద్దాం. మేము ఊరంతా భారికేడ్లు ఏర్పాటు చేశాం. నేటి తరువాత ఈ గ్రామంలోకి ఏ పోలీసు కానీ, ఏ మేజిస్ట్రేటు కాని, గ్రామ సభ అనుమతి లేకుండా రాకూడదు. మీరు జైపూర్‌లో కావాలంటే ప్రభుత్వాన్ని నడుపుకోండి, మా గ్రామంలో మాత్రం మా ప్రభుత్వమే కొనసాగుతుంది. నేటి తరువాత ఏ మంత్రి అయినా, ఏ యం.ఎల్.ఏ. అయినా, ఏ కలెక్టరు అయినా గ్రామ సభ అనుమతి లేకుండా గ్రామంలోకి ప్రవేశించకూడదు.

ఒకసారి డిస్ట్రిక్ మేజిస్ట్రేట్ ప్రయత్నించారు. తన వాహనంలో వచ్చాడు. ఎర్రటి బల్బులతో సైరన్ మ్రోగించుకుంటూ బారికేడ్లు ఏర్పాటు చేయడంతో, అక్కడ ఆపి వాటిని తొలగించమని అదేశించాడు. గ్రామంలో ఆడవాళ్ళందరూ ఒక్కొక్కరూ ఒక్కో కర్ర పుచ్చుకుని అవాహనం అద్దాలు పగులకొట్టారు. వెంటనే తను అక్కడ నుండి పారిపోయాడు. గ్రామస్తులందరూ ఒక విషయాన్ని గమనించారు. నేడు మేము డి.యం.నే తరిమికొట్టామంటే ఇక ప్రపంచంలో ఏశక్తినైనా తరిమికొట్టగలం. వారిలో అంతటి ధైర్యం, ఉత్తేజం వచ్చింది. ఫలితం ఏమి జరిగిందంటే నేడు రాజస్థాన్ ప్రభుత్వం ఆ లైసెన్స్‌ను రద్దు చేయవలసి వచ్చింది. ఉద్యమాల స్థితిగతులు ఇలాగే ఉంటాయి ఆరంభంలో. అలా జరిగే అవకాశమే లేదు అని ఎంతో మంది అడ్డుకుంటారు. అయితే ధృఢ సంకల్పంతో మనసులో పవిత్రత కలిగి మహోన్నత ఉద్దేశ్యం కోసం దేశ శ్రేయస్సు కోసం చేపట్టిన ఉద్యమం అయితే అది తప్పకుండా విజయం సాధిస్తుంది. నేడు మనశక్తి పరిమితంగానే ఉండవచ్చు, కానీ రేపు అది పెరిగి పెద్దది అవుతుంది. మంచి కోసం చేయబడే ఎటువంటి పోరాటమైనా అది విజయం సాధిస్తుంది.

మేము చేస్తున్నది ఇదే. 1992లో ముగ్గురం, నలుగురం కలసి ప్రారంభించాం. అప్పుడు అందరూ మమ్మల్ని వెక్కిరించారు. ఎందుకు ఈ పనికి రాని పనుల కోసం మీ సమయాన్ని వృధా చేసుకుంటారు అని మాకు సలహాలిచ్చారు. కుటుంబ సభ్యులకు కోపం, బంధువులకు కోపం, మేము వారికి చెప్పాం. మీ

కోపాన్ని మీ దగ్గరే ఉంచుకోండి. ఇలా పశువుల్లా బ్రతకటం మాకు చేతకాదు. డబ్బులు,డబ్బులు అని బ్రతకటం మావల్ల కాదు. ఈ అల్పమైన కోరికల కోసం కాకుండా మహోన్నతమైన లక్ష్యం మాది. ఒకానొక సమయంలో భగత్‌సింగ్ పుట్టినపుడు, చంద్రశేఖర్ పుట్టినపుడు ఇటువంటి పరిస్థితులే ఉన్నాయి. ఎవరో **ఒకరు ఆపనికి పూనుకోవలసిందే.** అందుకే మేము ఉన్మాదులలాగా పూనుకున్నాము. అలా క్రమక్రమంగా ఈ రోజు మా చెంత వేల మంది ఉన్నారు. ఇంకా నాలుగు ఏళ్ళు ఇలాగే జరిగితే, ఇక ఈ దుష్ట శక్తులను ముఖాముఖి ఎదుర్కొంటాం. అది ఈ మహోన్నతమైన మార్పుకోసం చేసే యుద్ధంలో అంతమవుతుంది. ఇందుకుగాను మీ ఆశీశ్శులు మాకు కావాలి. మీ దీవెనలు మాకు కావాలి. మీ సహకారం మాకు కావాలి. మీ సమర్ధన మాకు కావాలి. ఈ మహా సంగ్రామంలో ఈ ధర్మయుద్ధంలో మీరు చేతనయినంత వరకు మాకు సహకరిస్తే, మేము మీకు ఎప్పటికి కృతజ్ఞులమై ఉంటాము. ఇలా ఈ **ఆజాదీ బచావ్ ఆందోళన్, స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకుందాం** అన్న ఈ మహోద్యమం దేశానికి నిజమైన స్వాతంత్ర్యాన్ని ప్రసాదించేందుకుగాను కంకణబద్ధమైవుంది.

అదండీ పార్లమెంట్

ప్రశ్న: మీరు ఎన్నికల్లో ఎందుకు పోటీచేయరు.

జవాబు: నేను ఎన్నికల్లో నెగ్గి పార్లమెంటుకు వెళ్లినా ఈ **పార్లమెంటరీ డెమోక్రటీ సిస్టమ్ నాది కాదు. అది నాస్వదేశానికి చెందినది కాదు, ఇది విదేశాలకు సంబంధించినది.** ఇటువంటి విదేశీ వ్యవస్థలోనికి మీరు ఎంతటి ఉత్తముణ్ణి పంపించినా ఈ రోజు జరుగుతున్నదే జరుగుతుంది. ఒక ఉదాహరణ చూద్దాం. మన దగ్గర ఏం జరుగుతుంది. అంటే ఈ మొత్తం వ్యవస్థ అంతా ఒకమోటారు వాహనం వంటిది. మీరు డ్రైవర్‌ను మార్చినప్పటికీ వాహనం మాత్రం అదే ఒక డ్రైవర్‌పోతాడు. మరో డ్రైవర్ వస్తాడు. తర్వాత ఇంకొకడు వస్తాడు. తర్వాత ఇంకొకడు వస్తాడు. ఆ కారుని మాత్రం మార్చలేరు. ఆ కారు తనకు తోచినట్లు తను వెళుతూ వుంటుంది. క్రమక్రమంగా మీకు మరో విషయం అర్థమవుతుంది.

ప్రస్తుతానికి వారు ఇండియన్ డ్రైవర్‌తోటే పని కొనసాగిస్తున్నారు. నాలుగు ఐదు ఏళ్ళు ఆగిచూడండి. ఇండియన్ డ్రైవర్‌ను తీసిపడేసి వాళ్ళే కూర్చుంటారు. స్వయంగాడ్రైవర్ సీట్లో.

నేను మీకు చెప్పినట్లుగా వారు పార్లమెంటుకూ చేరుకోనున్నారు. కాబట్టి వారికి మీ డ్రైవర్ అవసరం కూడా లేదు. అందుకే ఏపార్టీ కూడా మీది అయ్యే అవకాశమే లేదు. ఈ విషయాన్ని గురించి లోతుగా ఆలోచించండి. మనకు ఇటువంటి సిస్టమ్ అవసరమా, ఇంకొక గంభీరమైన విషయం చూద్దాం . ప్రపంచంలో ఈపార్లమెంటరీ డెమోక్రటిక్ సిస్టమ్ కొనసాగిన ప్రతి దేశంలోనూ అది ఫెయిల్ అయ్యింది. ఏ దేశమైనా అంతే అది అమెరికా అయినా బ్రిటన్ అయినా, జర్మనీ అయినా ఫ్రాన్స్ అయినా ప్రతిదేశంలోనూ పాలిటిక్స్‌లో క్రైసిస్ కొనసాగుతూ వుంది. ఆ క్రైసిస్ సందేహస్థితి ఈ సిస్టమ్‌లోనే వుంది. అటువంటి సిస్టమ్‌ను మనము అనుసరిస్తుఉన్నాం. కాబట్టి ఈ పార్లమెంటరీ డెమోక్రటీసిస్టమ్ మీద మీరు నమ్మకం ఉంచటం వ్యర్థం.

కాంగ్రెస్‌ను తొలగిస్తే జనతాదళ్ వస్తుంది. అది తొలసిగిస్తే సి.పి. ఎమ్. వస్తుంది. అదీ తొలగిస్తే బి.జే.పి. వస్తుంది. ఏపార్టీ వచ్చినా చేసేది ఇదే. లేకుంటే మీరే ప్రయత్నించి చూడండి. కొన్ని రాష్ట్రలలో (గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్) ప్రయత్నం చేసి చూశారు. కానీ విదేశీ కంపెనీలు రానిరాష్ట్రాలు ఉన్నాయేమో చూపించండి. మీ కొక విషయం చెప్తాను. మీరు ఏపార్టీ మేనిఫెస్టోనైనా చూడండి. వాటి కవర్ పేజీలు చింపివేయండి. వాటి అన్నీ కలిపి వేయండి. వాటిని మీము ముందు ఉంచితే ఏ పార్టీమేనిపెస్టో ఏదో మీరు చెప్పలేరు. అన్నీ ఒక్కటే తేడా ఏమైనా ఉంటే, ఒక పార్టీమేని ఫెస్టోలో ఒక అంశం ఒకటవ పేజీలోఉంటే, అదే మరో పార్టీమేనిపెస్టోలో రెండవ నెంబర్ పేజీలో ఉంటుంది. వ్యత్యాసం ఇంత మాత్రమే, క్వాలిటీలో ఏబేధమూ ఉండదు. అందుకే నేను మీకు చెబుతున్నాను. ఇది చాలా గంభీరంగా ఆలోచించవలసిన విషయం ఈపార్లమెంటరీ ప్రజాస్వామ్యం మనకు కావలసినదేనా. ఒకవేళ ఇదే మనకు కావలసినదైతే దాని స్వరూప స్వభావాలు ఏవిధంగా ఉండాలి.

గత కొన్ని సంవత్సరాలుగా ఆలోచించి నేను ఈ నిర్ణయానికి వచ్చాను. బహుశా నా నిర్ధారణ తప్పుకావచ్చునేమో ఇదే అంతిమ సత్యం అని నేను చెప్పడం లేదు. భారతదేశంలో ఈ పార్టీల ఫ్యాషన్‌ను అంతం చెయ్యాలన్నదే నా ఉద్దేశ్యం, ఈ పార్టీలనే తొలగించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే నేను నాఇంటి ఉదాహరణ చెబుతాను. ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికలు జరిగాయి. ఎన్నికల సమయంలో మానాన్నగారు నాకు ఫోన్ చేశారు. నేను ఇలాగే ప్రసంగించటానికి ఒక చోటికి వెళ్లాను. మానాన్న గారు ఫోన్‌చేసి ఇంటికి రమన్నారు. ఎందుకు అంటే ఓటు వెయ్యాలి అన్నారు. ఓటు ఎందుకు వెయ్యాలి అని అడిగాను. ఓటు వెయ్యడం ఎంతో పవిత్రమైన కార్యం అని వారు అన్నారు. నేను ఇంటికి ఎందుకు రావాలి. అన్న విషయాన్ని వివరిస్తూ 45 నిమిషాలపాటు S.T.D. లో మాట్లాడారు. మా నాన్నగారు చివరగా ఆయన చెప్పినది. ఏమిటంటే నువ్వు రావటానికి అసలు కారణం నువ్వు కాంగ్రెస్‌కు ఓటు వెయ్యాలి కనుక. అంతలో ఫోన్ మా అమ్మగారు తీసుకున్నారు. వారు అన్నారు నువ్వు భా.జ.పాకి ఓటు వెయ్యాలి. కనుక ఇక్కడికి రావాలి అని, అక్కడే నా సోదరుడు ఉన్నాడు. తను అన్నాడు. అన్నయ్యా మనం కాంగ్రెస్‌కు భా.జ.పాకు ఓటువెయ్యకూడదు. మనం ఒక ఇండిపెండెంట్‌కు ఓటు వెయ్యాలి అన్నాడు. మా ఇంటి విషయంలోనే ఇలా అన్నారు. నేను అన్నాను అసలు ఓటు వెయ్యాలసిన అవసరమే లేదు. ఎందుకంటే అది ఎలాగూపడుతుంది. ఇలా ఈరాజకీయవిధానం తయారుచేసినది ఏమిటి. నా ఇంటిని నలుగురు నాలుగు భాగాలుగా విడిపోయేటట్లు చేసింది.

అంటే నేను నాఇంటిని కూడా ఐక్యంగా ఉంచలేకపోతున్నాను. నాలుగు అంశాలుగా విడిపోయింది. ప్రతి ఇంటిలోనూ ఇదే పరిస్థితి ఆంగ్లేయులు మనదేశాన్ని ఎలా విడదీశారో తెలుసా సామ, ధాన, భేద, దండోపాయములు ఉన్నాయి. వీటిలో సామముతో ముక్కలు చేయలేక పోయారు. దండనీతితో చెయ్యాలేకపోయారు. వారి భేధోపాయం మాత్రం చక్కగా ఉపయోగపడింది. సమాజంలో ప్రతిస్థాయిలోనూ భేదాలు పుట్టించారు. సమాజం అంతటినీ ముక్కలు చేశారు. భారతదేశమంతటినీ ముక్కలు చేసి సర్వనాశనం చేశారు. ఇలా చేయటానికి

ఆంగ్లేయులు ఏ భేదోపాయాన్ని ఉపయోగించారో అదే పద్ధతిని ఇప్పుడు మన నాయకులు వాడుకుంటున్నారు. ఇంటింటా సంకట పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నువ్వు ఆపార్టీకి వెళ్ళు, నువ్వు ఈ పార్టీకి వెళ్ళు, అని అందరి ఉద్దేశ్యాలు ఒక్కటే కానీ పోరాటాలు మాత్రం వేరువేరుగా చేస్తున్నారు. నేను ఏ పార్టీకి ఓటు వేశానో ఆ పార్టీ అధికారంలోకి వచ్చాక నన్ను మరచిపోతూంది. అని నాకు తెలుసు.

అంతకు ముందు మాత్రం మా ఇంటికి వచ్చిచేతులు జోడిస్తారు. కాళ్ళు పట్టుకుంటారు. అమ్మా బాబు అంటారు. ఎందుకంటే ఓటుకావాలి. అందుకే ఈ పొలిటికల్ సిస్టమ్ మనకి పనికిరాదు. ఆంగ్లేయులు మనల్ని నాశనం చెయ్యటానికి ఏర్పరచినది ఇదే. ఇలాగే మరింతకొనసాగిస్తే సమాజం ఇంకా ముక్కలు అవుతుంది. నా వేధన అంతా సమాజం విచ్ఛిన్నం అవుతున్నందుకే ఇల్లిల్లూ ముక్కలవుతుంది. దానిపై రాజకీయాలు కొనసాగుతూ వున్నాయి. ఏదైనా గొప్పలక్ష్యం గురించి ఇలా జరుగుతున్నదంటే అర్థం చేసుకోవచ్చు. **ఇప్పుడు అందరి లక్ష్యం కేవలం అధికారాన్ని హస్తగతం చేసుకోవటం, పదవీభోగాలు అనుభవించడం.** మహాఅంటే ఏమవుతుంది. మనచుట్టూ బ్లాక్‌క్యాట్ కమేండోస్‌వుంటారు. అదే మనకు స్టేటస్ సింబల్ ఒక్కసారి మంత్రి పదవి లభించిందంటే ఇక ఈ సెక్యూరిటీ లభిస్తుంది. అందరూ చేస్తున్నది ఇదే.

మీరు ప్రజానాయకులైతే మీరు ఈదేశంలో జాతీయ నాయకులైతే మీకు బ్లాక్‌క్యాట్‌కమేండోస్ అవసరం ఏమిటి ఎవరైనా మిమ్మల్ని చంపేస్తారు. అనుకునేటట్లయితే అందుకు సిద్దంగా ఉండండి. మరణించటానికి భయం ఎందుకు. మరణించిన ప్రతివాడు తిరగి పుడతాడని చాటిచెప్పిన దేశంకదా మనది. చనిపోతామేమో అన్నభయందేనికి. మృత్యువు అంటే అపారమైన భయం, మరోప్రక్క మేము ప్రజానాయకులం జాతీయ నాయకులం అని చెప్పు కుంటూ తిరుగుతారు. మీ కొక వాస్తవం చెబుతున్నాను. మిమ్మల్ని చంపటానికి ఒకరు పూనుకుంటే ఈ బ్లాక్ క్యాంట్ కమేండోలు కాదు కదా. ఎవ్వరూ మిమ్మల్ని చావునుండి తప్పించలేరు. రక్షణ పొందగలమనకుంటే రాజీవ్ గాంధీకి ఏమి జరిగింది, దారుణంగా చంపబడ్డారు. మిమ్మల్ని చంపటానికి ఎవరైనా పూనుకున్నారంటే ఇక మీరు

బ్రతుకు పైన ఆశలు వదులుకోవచ్చు. మన వద్ద విశ్వాసం ఏమిటి భగవంతుడిని నమ్ముకున్న వారిని భగవంతుడే రక్షిస్తాడు. భగవంతుడే నిర్ణయించిన తరువాత ఇక మీకు రక్షణ భయమెందుకు ఈ సత్యాన్ని నిలుపుకోండి.

భారతీయ సంస్కృతిలో ఎవ్వరూ ఎన్నడూ చావుకు భయపడరు. అటువంటిది నేడు అందరూ పిరికిపందలైన నాయకులు పుట్టుకొచ్చారు. ముందు వెనుక రక్షణ ఉంచుకుని తిరుగుతూంటారు. ఇవన్నీ పార్లమెంటరీకి చెందిన దుష్పరిణామాలు ఇక ప్రపంచవ్యాప్తంగా మీరు మాత్రమే కాదు. నేను అన్ని దేశాలని చూడనప్పటికీ కొన్ని దేశాల విషయం స్పష్టంగా చెప్పగలను. ఏదేశంలోనూ యమ్.పీలకు గృహ వసతి కల్పించబడదు. ఇక్కడ ఉంది. వారికి పెద్దపెద్ద భవనాలే ఉన్నాయి. జర్మనీలో లేవు, ఫ్రాన్స్‌లో లేవు, అమెరికాలో కూడా లేవు. బ్రిటన్‌లో లేవు. స్వీడన్‌లో లేవు. ప్రభుత్వం తరపున యమ్.పి. లకు ఇంటి వసతి కల్పించబడదు. వారు అద్దె ఇంటిలోనైనా ఉండాలి. లేదా సొంత ఇంటిలో నైనా ఉండాలి. ఆంగ్లేయులు భారతదేశంలో ఈ పద్ధతిని ప్రవేశపెట్టారు. దానిని మనవారు ఇప్పటికీ కొనసాగిస్తువున్నారు. ఒక్కొక్క యమ్.పి. కీ రెండు రెండు ఇళ్ళు, మూడు మూడు ఇళ్ళు, ఒక ఇల్లు పార్టీకోసం ఒక ఇల్లు తమకోసం, ఎందుకు ఇవ్వాలి బాబూ మీకు ఇళ్ళు, అద్దె ఇళ్ళలో వుండవచ్చు కద. వీరిని మనం సమాజసేవకులుగా గుర్తించాలి. జీతం తీసుకుని పనిచేసే గుమస్తాల వంటివారు ఈ నాయకులు.

తమ T.A. లు పెంచాలన్నా D.A. లు పెంచాలన్నా పార్లమెంటు అంతా ఒక్కటి అయిపోతుంది. క్షణాల మీద బిల్లు ఆమోదించబడుతుంది. అంతే కాదు. చివరికి పరిస్థితి ఎంతవరకూ వచ్చింది అంటే, మీరు ఒక్కసారి పార్లమెంటులోకి చొరబడ్డారంటే మీకు తరతరాలుకు. మీకు మీ కొడుకులకీ, మీమనవళ్ళకు మీ మునిమనవళ్ళకు కూడా పెన్షన్ వస్తుంది. ఎందుకు ఇవన్నీ, ఒకవైపు మీరు ప్రజానాయకులు అంటారు. ఒకవైపు మీరు జాతీయ నాయకులు అంటారు. మరోవైపు జీతభత్యాలు తీసుకుంటూ పనిచేస్తుంటారు. **జీతం తీసుకుని పనిచేసే వారు గుమాస్తాలు అవుతారుగానీ ప్రజాసేవకులు ఎలా అవుతారు.** కాబట్టి యమ్.పిలు మా పార్టీలు జీతాలు తీసుకోరు అనే విధంగా చూడండి.

మరి వారిని పోషించేది ఎవరూ అంటారు. అది మనం చేస్తాం సమాజం చేస్తుంది. మన దేశంలో యుగయుగాలుగా ఈ పరంపరకొనసాగుతూ వుంది. ఎవరైతే సమాజం కోసమే జీవిస్తారో వారి సర్వస్వమూ సమాజమే చూసుకుంటుంది. ఇది ఈ నాటిది కాదు. వేల సంవత్సరాలుగా ఈ దేశంలో కొనసాగినది ఇదే. కానీ వీరందరూ జీత భత్యాలను భోగించడానికే అలవాటుపడిన వారు ఉద్యోగుల లాగానే ఎప్పుడూ T.A.లు D.A. లు పెరుగుతూ వుండాలి. ఇప్పుడు ఒక కొత్త బ్రేక్ కమీషన్‌ను సమావేశ పరిచారు. దీని ద్వారా అధికారుల జీతాలు పెరుగుతాయి. దానితో పాటుగా M.L.A లు M.P. లు జీతాలు కూడా పెంచే పనిలో ఉన్నారు. ఇదెక్కడి పొలిటికల్ సిస్టమ్.

అందుకే మిత్రులారా నేను ఈదేశంలోని పొలిటికల్ సిస్టమ్‌లోకి ప్రవేశించడం దేశద్రోహం లాగా భావిస్తాను. అందుకే నేను ఎన్నికల్లో పోటీచెయ్యను. మీకు మరొక విషయం చెబుతున్నాను. ఎన్నికల్లో గెలిచి పార్లమెంటులోకి వెళ్ళడం ద్వారా విప్లవం రాదు. నేను ఎందరో మహామహులను చూశాను. గొప్పగొప్ప ఆదర్శాలను కలిగిన దిగ్గజాలు ఎందరో 1977 లో పార్లమెంటులో ప్రవేశించారు. మీకు తెలుసా ఈదేశంలో చాలా గొప్ప ఉద్యమం చెలరేగింది. జె.పి. ఉద్యమం జయప్రకాశ్ ఉద్యమం అందులో గొప్ప గొప్ప ఉద్యమవీరులున్నారు. బడోదా డైనమేట్‌కేసులో దోషులుగా నిలబడినటువంటి ఉద్యమ వీరులు ఎందరో ఉన్నారు. ఈ దేశ నవయువకులలో వారు నూతన ఉత్సాహాన్ని రగిల్చారు. కానీ వారు పార్లమెంటులోకి ప్రవేశించినంతనే వారితేజస్సు అంతా నాశనం అయిపోయింది. అది జనులకు ఏమాత్రం పనికి రాకుండా పోయింది. చివరికి వారు ఈ పార్టీని ఆశ్రయిద్దామా ఆ పార్టీని ఆశ్రయిద్దామా అని, వారి జీవితాంతం ఆ పనిలో మునిగిపోయారు. పార్లమెంటుకు వెళ్ళకమునుపు మాటలతోనిప్పులు కక్కించిన మహానాయకులు ఎందరినో చూశాను. వారు పార్లమెంటులో అడుగుపెట్టగానే వారినోళ్ళు మూతబడిపోయాయి. ఎందుకని అడిగితే వారి వద్ద సమాధానమే లేదు. జె.పి. గారు అన్న మాట నాకు ఎప్పుడూ మదిలో మెదులుతూ ఉంటుంది. పార్లమెంటులో కూర్చున్న వారు అందరూ కుక్కల్లాగా ఎండిన ఎముకలను నాకుతూవున్నారు అని.

ఆ పని చెయ్యను గనుక నేను పార్లమెంటుకు వెళ్ళదలుచుకోలేదు. నా విశ్వాసం ఏమిటంటే మనదేశంలో ఉద్యమమం అంటూ చెలరేగితే అదిపార్లమెంటు భయటే ప్రారంభం అవుతుంది. కానీ లోపల మాత్రం జరిగే అవకాశమేలేదు. ఇందుకు గాను ఎంతో అవసరం లేదు. మృత్యువును లెక్కచేయని నవయువకులు బయలుదేరితేచాలు. ఎక్కువమంది కూడా అవసరంలేదు. ఒకటీ రెండు లక్షల మంది చాలు ఈ దేశం యొక్క వ్యవస్థని అంతటిని మార్పు చేయవచ్చు.

ఇది కష్టతరమైన పని ఏమీకాదు. ప్రపంచ చరిత్రలో మనం చూశాం గుప్పెడు మంది మనష్యులే చరిత్రను మార్చివేశారు. ఫ్రాన్స్ విప్లవం జరిగింది. 17 మందిమాత్రమే ఉన్నారు. ఈ 17 మందే ఫ్రాన్స్ అంతటినీ మార్చివేశారు. జర్మనీలో ఏం జరిగింది. హిట్లర్ ఒక్కడే దేశం అంతటినీ ఒక్కటిగా నిలబెట్టాడు. ప్రపంచంలో ఎక్కడైనా చూడండి. కమిట్‌మెంట్ ఉన్న కొందరు వ్యక్తులు, నియమం ఒక్కటే మృత్యువుకు భయపడకూడదు. అటువంటి కమిట్‌మెంట్ ఉన్న వ్యక్తులు కావాలి. ఈ పార్లమెంటు ఏమిటి. ప్రపంచమంతటి వ్యవస్థను మార్చివేయవచ్చు. ఆవిప్లవం పార్లమెంటు భయటే జరుగుతుంది. పార్లమెంటు లోపల జరుగదు.

కాంగ్రెస్ ఎటువంటిదో జనతాదళ్ ఎటువంటిదో C.P.I ఎటువంటిదో C.P.M. ఎటువంటిదో భారతీయ జనతాపార్టీ కూడా అటువంటిదే నా ఉద్దేశ్యంలో ఆ పార్టీకీ ఇతర పార్టీలకు ఏవిధమైన మార్పులేదు. ఇతర పార్టీలు అధికారం కోసం ఎలా పోరాడుతూ ఉన్నాయో అదేవిధంగా ఆ పార్టీ కూడా అధికారం కోసం అలాగే మునిగిపోయింది. వారూ ఇప్పుడు అధికారం కోసం మాత్రమే చూస్తూ వున్నారు. పూర్వం వారు ఇచ్చిన మాటలు కానీ వారి ఆదర్శాలు కానీ వినబడటంలేదు. పార్లమెంటుకు వెళ్ళిన తరువాత వారూ మారిపోయారు. మీరు చూశారు కద. ఈవిషయంలో వారికీ ఇతర పార్టీలకు భేదంలేదు. మరొక విషయం మీరు ఎంతకాలం ఈ పార్టీల ఉచ్చులో చిక్కుకుని ఉంటారో అంతకాలం మీకు మీరూ హాని చేసుకుంటారు. ఈ దేశానికీ హానిచేసిన వారు అవుతారు. ఈపార్టీల గురించి ఆలోచించడం మానివేయండి. దేశాన్ని గురించి ఆలోచించడం మొదలుపెట్టండి.

ఈరోజువీళ్ళకు పార్టీ ఎంత ముఖ్యమో దేశం అంతముఖ్యం కాదు. దేశం ముక్కలు అయినా పర్వాంలేదు. కానీ పార్టీమాత్రం ముక్కలు కాకూడదు. ఒప్పందాలన్నీ కుదుర్చుకునేది ఎందుకు పార్టీ విచ్చిన్నంకాకుండటానికి ఆ ఒప్పందాలు ఎంత పనికిరానివైనా పర్వాలేదు. అధికారం కోసం ఎటువంటి షరతులనైనా అంగీకరిస్తారు. కనుక వీరికీ ఇప్పుడు దేశం ప్రధానం కాదు. సమాజం ప్రధానం కాదు. పార్టీయే ప్రధానం అధికారం ఇంకా ప్రధానం. అర్థం చేసుకోండి. పార్టీ ఎన్నటికీ ప్రధానమైనదికాదు. దేశమే గొప్పది. ఈ దేశం ఉంటేనే మీరు ఉంటారు దేశమే లేకుంటే మీరు ఉండరు. అందుకే ఈ పార్టీల ఉచ్చునుండి బయటకు రండి. మీరు ఇప్పుడు మాట్లాడవలసింది. పాలిటిక్స్ గురించి కాదు. ఉద్యమాన్ని గురించి మీరు రాజకీయాల గురించి ఆలోచించినంతవరకూ మీలో నిరాశయే ఉంటుంది. అందకు భిన్నంగా మీరు ఎంతకాలం ఉధ్యమాన్ని గురించి ఆలోచించిస్తారో అంతకాలం మీరు ఆశావాదులు అవుతారు. మీకు ఉత్సాహం కలుగుతుంది. మీలో ఉత్తేజం పొంగుతుంది. అంతే ఇదే నా సమాధానం.

గుజరాత్‌లో కాశ్మీర్

ప్రశ్న: పరమ లోభులైన మన నాయకుల భారినుంచి మనం భయట పడాలంటే మనం ఏమి చెయ్యాలి.

నేను ఈ ప్రసంగం చివరలో సంకేతాత్మకంగా ఈ విషయాన్నే చెప్పాను. వీరి భారినుండి మనం తప్పించుకోవాలంటే మనందరం ఒక్కొక్కరూ ఒక్కొక్క రాయి తీసుకుని విసిరితే సరిపోతుంది. నేటి ఈ అవినీతినాయకుల భారినుండి తప్పించుకునేందుకు అది ఒక్కటే మార్గం, నేను చెబుతున్నా ఈ మాటల్లో ఎంతో గంభీరమైన విషయం ఉన్నది. అది ఏమిటంటే ఈ నాయకులను పూలమాలలు వేసి సత్కరించేది. మనమే వీరికి జయ జయ ధ్వానాలు పలికేది. మనమే ఈ నాయకులకోసం చందాలు వసూలు చేసేది మనమే, ఈ నాయకులను ఓట్లు వేసిగెలిపించేది మనమే, మీరు ఈ పనులన్నీ చేయటం ఆపితే వీరు ఆకాశం నుండి ఖచ్చితంగా భూమిపైకి దిగివస్తారు. ఇది నిజం.

దీనికి ఈమధ్యనే జరిగిన చిన్న ఉదాహరణ చూద్దాం. కార్గిల్ పేరుతో ఒక కంపెనీ ఉండేది. ఉప్పు తయారుచేయటానికని, వీరు గుజరాత్ వచ్చారు. మాకు తెలిసింది. కొందరు గాంధేయ వాధులు కంపెనీకి వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టారు. నేనూ అందులో పాల్గొన్నాను. నేను గుజరాత్‌లో ఎవరికీ తెలియదు. నాకూ అక్కడ ఎవ్వరూ తెలియదు. అయినా కార్గిల్‌కు వ్యతిరేకంగా ఉద్యమం అనే సరికి నేనూ అక్కడికి చేరుకున్నాను. అక్కడి వారిని అడిగాను. మీరు ఏం చేస్తున్నారు అని, వారు అన్నారు. మేం ఉద్యమం చేసి ఈ కంపెనీని ఇక్కడ నుండి వెళ్ళగొడతాము అని. అయితే ఇందులో నాపేరు కూడా వ్రాసుకోండి. అని చెప్పాను. ఉద్యమంలో భాగంగా మేము అహ్మదాబాద్‌లో ప్రారంభమై గాంధీధామ్ చేరుకున్నాము. అక్కడ కార్గిల్ వారి సంస్థ ఏర్పడునున్నది. ఇంతకీ కార్గిల్ ఎక్కడ స్థాపిస్తున్నారు. అని నేను కనుక్కున్నాను. గాంధీ ధామ్ దగ్గర ఖండాలా ఓడరేవు వుంది. దాని దగ్గరలో ఒక లంక ఉంది. సబ్‌సైడాలంక అది దాదాపు 70 వేల హెక్టార్ల విస్తీర్ణం ఉంది. **చిమన్ భాయ్ పటేల్** గారి ప్రభుత్వం మొత్తం లంకని అంతటినీ అప్పగించేసింది. అదీ ఎంతధరకు ఇచ్చిందో తెలుసా. చదరపు అడుగు 15 పైసలకు దీని వెనుక రహస్యం ఏమిటా అని మేము అన్వేషించగా అన్వేషించగా తెలిసింది ఏమంటే. చిమన్ భాయ్ పటేల్ గారికి ఒక కొడుకు ఉన్నాడు. తను కార్గిల్ కంపెనీతో ఒక జాయింట్ వెంచర్ చేశాడు. దానితో 15 పైసలు ఒక స్క్వేర్‌ఫీట్ ఇచ్చేశారు. ఆస్థలంలో కార్గిల్ కంపెనీ వారి కర్మాగారం ఏర్పాటు చేయబడుతుంది.

ఇంతకీ ఈ కార్గిల్ కంపెనీ ఏమిటి. అని దీని గురించి తెలుసుకున్నాం. అప్పుడు తెలిసింది. ఏమిటంటే అది అమెరికాలో పెద్ద ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఎటువంటి అధికారాలు ఉంటాయంటే మీరు ఆ కంపెనీ ఏమి చేస్తుందో తెలుసుకోవాలనుకుంటే, ఆ కంపెనీకి ఇష్టం లేకుంటే మీరు అవి తెలుసుకోలేరు. మీరు ఏమి చేస్తున్నారని అడగడం కూడా చెయ్యలేము. నేను అడిగాను బాబూ ఈ లంకకే కార్గిల్ కంపెనీ ఎందుకు వస్తుంది. ఎన్నో రోజులు ఆ విషయం గురించి ఆలోచించినా మాకు అర్థం కాలేదు. చివరికి

అర్థమైంది. సబ్‌సైడాలంకలోనుంచి పాకిస్థాన్‌లోని కరాచీ కేవలం 100 నాటికల్స్ మైళ్ళ దూరంలో ఉంది. ఆరోజు మాకు పూర్తిగా అర్థమైంది. వీరు కచ్‌లోకే ఎందుకు రావాలను కుంటున్నదీ. వీళ్ళు రావడానికి కారణం గుజరాత్, పాకిస్థాన్ సంబంధాలు ఎంత బాగా కొనసాగుతున్నాయో అందరికీ తెలుసు. ఈ అమెరికా ప్రతిరోజూ పాకిస్థాన్‌కు ఆయుధాలు పంపిణీ చేస్తుంది. కార్గిల్ కంపెనీ అక్కడ ఏర్పాటు చేయడం వల్ల అది అమెరికాకు ఒక ప్రధాన కేంద్రంగా తయారవుతుంది.

ఆ కేంద్రం ద్వారా పాకిస్థాన్‌తో సంబంధాలు కొనసాగిస్తుంటారు. కరాచీ అక్కడకు కేవలం 100 నాటికల్స్ మైళ్ళ దూరంలో ఉండటం వల్ల పాకిస్థాన్‌కు వాళ్ళరాకపోకలు తేలికగా జరిగిపోతాయి. మరోవైపు ఆకంపెనీలో ఏమి జరుగుతున్నది. అని తెలుసుకునే అధికారం మనకులేదు. దీనితో నాకు అర్థం అయ్యింది. ఇది కచ్ ప్రాంతాన్ని మరో కాశ్మీర్‌గా తయారుచేయటానికి పన్నుతున్న పన్నాగం అని, నిజానికి పరిశీలించి చూస్తే భారత దేశం అంతటా వారు చుట్టు ముట్టుచున్నారు. నార్తీస్ట్‌లో చైనా కూర్చుంది. క్రింద శ్రీలంక అగ్నిగుండమై మండుతుంది. మరోవైపు నార్త్ ఈస్ట్‌కు కొద్దిగా క్రింది భాగంలో కూడా నిప్పురాజు కుంటుంది. ఇక కాశ్మీర్ పంజాబ్‌లైతే భగభగమండుతూనే ఉన్నాయి. కాశ్మీర్ వేరుపడాలి. పంజాబ్ వేరుపడాలి. అనేవారికి కొదవలేదు. ఇక మిగిలిన భాగమల్లా పశ్చిమ భారతం, అది కొద్దిగా ప్రశాంతంగా ఉన్నది. ఆ పశ్చిమ భారతీయ ప్రాంతంలో కూడా గుజరాత్ గుండెల పై కూర్చుంటే ఇక పశ్చిమ భారతాన్ని కూడా అల్లకల్లోలం చేయవచ్చు. ఈ విషయం నా మదిలో తట్టడంతోటే ఇకనేను దృఢంగా నిశ్చయించుకున్నాను. ఇక మరో చోటికి వెళ్లేదేలేదు. ఇక్కడ కచ్‌లోనే ఉండాలి. అని నిర్ణయించుకున్నాను.

నాకు గుజరాతీరాదు కచ్ భాష అయితే అసలు ఏమాత్రం అర్థం కాదు. అయినా వెళ్ళే వాడిని స్కూళ్ళకు వెళ్ళే వాడిని కాలేజీలకు వెళ్ళే వాడిని ఎక్కడా ఎవ్వరూ పరిచయంలేదు. ప్రిన్సిపల్‌ను కలిసి చెప్పేవాడిని నేను ఫలానా అని నేను ఈ ఉద్దేశ్యంతో వచ్చాను. విద్యార్థులతో ఫలానా విషయం చెప్పాలని ఏమి చెప్పాలనుకుంటున్నారు అని వారు అడిగితే, ఇక్కడికి ఒక విదేశీ కంపెనీ వస్తుంది.

అది నేరుగా మీ గుండెల్లో తుపాకీ గుండ్లను దింపడానికే వస్తుంది. అని ఈ విషయం చెప్పడంతో నాకు ఒక్క ప్రిన్సిపల్ కూడా అడ్డు చెప్పలేదు. అందరూ రాజీవ్‌భాయ్ ఖచ్చితంగా ఈ విషయం మా విద్యార్థులకు చెప్పండి అన్నారు.

విషప్రచారాలు

ఈ దుష్టనాయకులు పిలుచుకొచ్చిన ఈ విదేశీ కంపెనీల ఉత్పత్తులు కొనుగోలుచేస్తున్నది. ఎవరు మనమంతా వాటిని కొంటున్నాం. అంటే మనం కూడా చిన్న చిన్న మీర్‌జాఫర్‌లమే అవి తయారుచేసే వస్తువులను కొనుగోలు చేయగావచ్చిన ధనాన్ని మనము. ఆ విదేశీ సంస్థలు తమ దేశానికి తరలించుకుపోతాయి. ఉదయం నుంచి మొదలుగొని సాయంత్రం వరకు మనం ఉపయోగించే ఉత్పత్తులలో అత్యధిక శాతం ఉత్పత్తులు విదేశానికి చెందినవే, ప్రొద్దునే నిద్రలేవగానే మనం త్రాగే టీ. ఎన్నో విదేశీ కంపెనీలవే, టూత్‌పేస్టులు ఎన్నో విదేశీ కంపెనీలవే, గడ్డం చేసుకునే లోషన్, పామోలివ్ దీనికి తిరుగులేదు అనే కపిల్‌దేవ్ టెలివిజన్‌లో యాడ్ ఆయన దేశాన్ని అమ్మేపనిలో వున్నాడు. మీరు దానికి సహకరిస్తున్నారు. ఇలా ఇంటింటిలోనూ విదేశీ వస్తువులు నిండిపోయాయి. దానితోపాటే బ్లేడు విల్‌టేక్, విల్‌కిన్‌సన్, 7 ఓ క్లాక్, ఆఫ్టర్‌షేవ్‌లోషన్, ఓల్డ్‌స్పైస్ మొదలయినవి. ఎన్నెన్నో, ఆ తరువాత స్నానానికి వెళితే, సబ్బు వీటిలో ఎన్నో విదేశీ కంపెనీలు ఎందుకు కొంటారువీటిని అంటే, మాధురీదీక్షిత్ చెప్పింది కదా. అంటే మానసిక భానిసత్వం అంత ఎక్కువగా ఉంది. ఇక స్నానం చేసిన తరువాత బట్టలు ఉతకడానికీ విదేశీకంపెనీలవే, సర్ఫ్. రిన్, ఏరియల్, వీల్, మైక్రోసిస్టమ్, ట్రిపుల్‌ఫైవ్ ఇంకా ఎన్నెన్నో చెప్పలేం ఇక ఇంటినుండి బయటకు వెళ్ళటానికి బట్టలు తొడుక్కోవాలి. జీన్స్, అడిడాస్ షర్ట్, బ్లూమ్స్ ఇలాంటి కంపెనీలవి.

ఆ మధ్య ఒక ఫ్యాషన్ వచ్చింది. పూర్తిగా టైట్‌గా, బిగుతుగా ఉండే ప్యాంట్, షర్ట్‌లు అమ్మడం మొదలయ్యింది. దానితో దేశమంతా అదే ఫ్యాషన్ పాకిపోయింది. అవి ఎంత బిగుతుగా ఉండేవి అంటే. అసలు ఎక్కేవియే కాదు. దానితో ఏం చేసేవారు. మా హాస్టల్‌లో వుండే విద్యార్థులందరూ నేలమీద పడి


పొర్లుతూ దానిని ఎక్కించుకునే వాళ్ళు, ఇప్పటిపరిస్థితి ఏమిటి. ఇప్పుడు మరోవిదేశీకంపెనీ వచ్చింది. అది క్రొత్త ఫ్యాషన్ మొదలుపెట్టింది. పూర్తిగా వదులుగా ఉండే ఫ్యాంట్, అలాగే పూర్తిగా వదులుగా ఉండే షర్టు, అదీ ఎంత వదులుగా అంటే ఒక్కొదానిలో ఇద్దరు పట్టవచ్చు. ఇప్పుడు మీరు ఎవరినైనా అడిగితే బాబూ ఇంతకీ నీవు తొడుక్కున్నది ఏమిటి అంటే, బ్యాగీ అంటాడు. బ్యాగీ అంటే ఏమిటి. ఏమో మాకైతే తెలియదు వాళ్ళు తొడుక్కుంటారు అంతే. ఆంగ్లంలో ఒక మాట వుంది అది బెగ్గర్, బెగ్గర్ అంటే అర్థం బిచ్చగాడు అని. అమెరికన్ ఇంగ్లీషులో బెగ్గర్ అనే అర్థానికి సమాన అర్థంలో ఒక పదాన్ని వాడుతూ వుంటారు. అదే బ్యాగీ అంటే దానికి నిర్వచనం చూడటానికి బిచ్చగాడి లాగా కనిపించే వ్యక్తి అని అర్థం ఇక ఇప్పుడు మీరే ఆలోచించుకోండి. బ్యాగీ తొడుక్కుని మీరు మరింత అందంగా కనిపిస్తున్నారా, అంటే మనం ఏమి తొడుక్కుంటున్నామో దానిని గురించి ఆలోచించటానికి కూడా ఒక్క నిమిషం తీరికలేదు. ఎవరైనా యువకుడు బ్యాగీ వేసుకుని ఉంటే నేను అతనిని అడుగుతాను. బాబూ ఎందుకునువ్వు దీనిని వ్రేలాడేసుకుని తిరుగుతున్నావు అంటే. తను అంటాడు. రాజీవ్ భాయ్ షారుక్‌ఖాన్ తొడుక్కునేది ఇదే కదా. అని అంటాడు. నేను తిరిగి అడుగుతాను. షారుఖ్‌కాన్ ఏదో ఒకరోజు బావిలో దూకుతాడు. మరి నీవు అంటే. నేనూ దూకుతాను. అంటాడు. అంటే దానిని గురించి రెండునిముషాలు ఆలోచించే సమయం కూడా లేదు. భ్యాగీ తొడుక్కుని స్కూళ్ళకు కాలేజీలకు వెళుతుంటారు.

పని చేయటానికి పెన్నూ పెన్సిల్ కూడా విదేశాలవే ఇక స్కూళ్ళకు కాలేజీలకు బయలు దేరేటప్పుడు చాలా మంది అంటూ ఉంటారు. అరే బాబూ నేను చార్లీసెంట్ వేసుకోనేలేదు అని. మరొకడు అంటాడు. అరే నేను ఫెయిర్‌అండ్ లవ్లీ పూసుకునేలేదు. ఇక వీటన్నింటినీ పూసుకుని స్కూళ్ళకూ కాలేజీలకూ వెళతారు.

ఇకవాళ్ళు ఉపయోగించే పెన్నులూ పెన్సిళ్ళు కూడా విదేశాలవే, రేనాల్డ్స్, రాటోమేక్, ఎందుకు కొంటారయ్యా అంటే, రాస్తూ రాస్తూనే అన్ని పనులూ అయిపోతాయి. అని అంటారు. మీరే ఒక సారి చెప్పండి. ఆ T.V. ప్రకటనల్లో చెప్పినట్లు రాస్తూ రాస్తూనే అన్ని పనులూ అయిపోయేటట్లయితే ఇక స్కూళ్ళు,

కాలేజీల పరిస్థితి ఏమౌతుందో మీరే చూడండి. ఆతరువాత ఇంటికి వెళతారు. అల్పాహారమూ తేనీరు తీసుకుంటారు. అవి కూడ విదేశీ కంపెనీలవే, బిస్కెట్లు విదేశీ కంపెనీలవే, బ్రిటానియా, నెస్లే క్యాట్బరీస్, కాఫీ త్రాగితే అది కూడా విదేశీ కంపెనీలవే, కొంతమంది అయితే టీలు, కాఫీలు త్రాగరు, వాళ్ళకు కావలసింది. బూస్ట్ హార్లిక్స్, ప్రొటీనెక్స్, బోర్నవిటా, కాంప్లాన్, మాల్టోవా, ఎందుకు త్రాగుతారో తెలుసా దీని వివరం వెనుక చెప్పుకున్నాం కదా. ఈ మూర్ఖత్వానికి లోనై డబ్బు చెల్లించేది ఎవరు మనమే.

ఇదే మూర్ఖత్వం మీద ఆధారపడి విదేశీ వ్యాపారం సంస్థలు తమ వస్తువులను అమ్ముకుంటున్నాయి. సాయంకాలం ఎప్పుడైనా బజారు వెళితే దాహంవేస్తే పెప్సీ, కోకోకోలా, సిట్రా, ఇలా కేవలం నీళ్ళు, ఇక రాత్రికి ఇంటికి తిరిగి వస్తారు. బాగా ఆకలివేస్తుంది అనగానే. ఆమె అంటుంది. రెండు నిముషాలు ఆ మమ్మీ రెండు నిమిషాల్లో కుళ్ళిపోయిన మైదాతో మ్యాగీ తయారుచేసి ఇస్తుంది. ఆ మ్యాగీ తిని కడుపు నిండకపోతే చిప్స్, ఎన్నో కంపెనీలు ఇలా ఎన్ని రకాల వస్తువులు ఉదయం నుండి సాయంత్రం దాకా వాడేవన్నీ, విదేశీ కంపెనీలకు చెందినవే, మీ వంటిట్లోకి కూడా విదేశికంపెనీలు చొరబడ్డాయి. అంటే ఈ దేశం ఏస్థాయిలో పతనం అయ్యిందంటే మనం మన ఉప్పు నుండి తయారుచేసుకోలేం మన పిండినీ తయారుచేసుకోలేం మనం ఎన్ని వస్తువులు విదేశీ కంపెనీల నుండి కొనుగోలుచేస్తున్నాం. అంటే దీనివల్ల ఎంతటి పెను ముప్పు రానుందో మీకు అర్థం కావటం లేదు.



మిత్రులారా మీరు ప్రొద్దు ప్రొద్దున్నే విదేశీ కంపెనీల టీ త్రాగడం తోటే భారతదేశం దివాలా తీస్తూ వుంటుంది. మనము తీరికగా టీలు. కాఫీలు త్రాగుతూ ఉండటం వల్ల, భారతదేశం చెమటోడ్చి సంపాదించిన 5వేల 800కోట్లరూపాయలు విదేశాలకు తరలించబడుతూ వుంది. ఈ టీపొడులు కాఫీ పొడులు అమ్మే కంపెనీలు ఎంత లాభాలను గడిస్తాయో మీకు తెలుసా విదేశీ కంపెనీలు ఏదీ మనదేశంలో టీని ఉత్పత్తి చెయ్యదు. టీని ఉత్పత్తి చేసేది మన రైతులు. విదేశీ కంపెనీల వారు ఆ రైతులనుంచి తేయాకును కొంటారు. అలా కొన్న తరువాత ఉత్తమ కోవకు చెందిన తేయాకు ఏదైతే ఉంటుందో గ్రీన్‌లీఫ్ టీ అని దానిని అంటారు. ఒక్కో ఆకు అంగుళం పొడవు ఉండే ఆతేయాకు తో చేయబడే టీ పొడిని వారు డబ్బాలలో ప్యాక్ చేసి విదేశాలకు ఎగుమతి చేస్తారు. దానిని తయారుచేయడంలో మిగిలే డస్ట్ ఏదైతే ఉంటుందో నిజానికి దానిని అవతలపారవేయాలి. దానిని డబ్బాలలో ఫ్యాక్‌చేసి మనకు అమ్ముతారు. అంటే మీరు త్రాగేది తేనీరు కాదు. తేయాకుకు సంబంధించిన ధూళి మాత్రమే మేలు రకానికి చెందిన ఉత్పత్తి మీకు దొరకదు. అన్నిటి కంటే చెత్త రకం మాత్రమే మీకు దొరుకుతుంది.

పైగా ఈ టీడస్ట్ ఎంత ప్రమాదకరమో మీకుతెలుసా ఇది క్యాన్సర్ కారకం మీరు ఎప్పుడైనా వినే ఉంటారు. అక్కడక్కడా వ్రాయబడి ఉంటుంది. పొగత్రాగరాదు. అని ఎందుకంటే పొగత్రాగటం ఆరోగ్యానికి హానికరం అని. ఎందుకు హానికరం పొగత్రాగటం వల్ల క్యాన్సర్ వస్తుంది. క్యాన్సర్ ఎలా వస్తుంది. సిగరెట్‌లో ఒక విషపదార్థం ఉంటుంది. దానిని నికోటిన్ అంటారు. ఇది పొగతో పాటుగా మన శరీరంలోకి ప్రవేశిస్తే క్యాన్సర్ కారకం అవుతుంది. ఈ నికోటిన్ అనే విషపదార్థమే తేయాకు ధూళిలో కూడా వుంది. కాఫీలోనూవుంది. మనము ఎంత మోతాదులో విషపదార్థాన్ని తీసుకుంటున్నాం. మనం 3కప్పులు టీ త్రాగినట్లయితే ఒక సిగరెట్‌కు సమానంగా విషాన్ని తీసుకున్నట్లు, అదే ఒక కప్పు కాఫీ త్రాగినట్లుయితే ఒక సిగరెట్‌తా సమానంగా విషాన్ని తీసుకున్నట్లు ఈటీ, కాఫీ, త్రాగేవారి పరిస్థితి ఎలా తయారుయ్యిందంటే వారు రోజూ కాఫీ టీలు త్రాగుతూ వుంటే, ఒక్కరోజు వారు త్రాగకపోయినా తలనొప్పి, పెడుతుంది. ఒళ్ళునొప్పి వస్తుంది. పని

చేయాలనిపించదు. శరీరం అంతా జబ్బు బడిపోయినట్లుగా ఉంటుంది. ఎందుకో తెలుసా, రోజు నల్లమందు తినే వ్యక్తి కానీ గంజాయి తీసుకునే వ్యక్తిగానీ ఒక్క రోజయినా అవి తీసుకోకపోతే ఏపనిచేయలేక పోయినట్లుగా తయారయ్యింది.

ఈ టీ, కాపీలు వైద్యశాస్త్రాన్ని అనుసరించి మనదేశం విషయంలో ఇవి విషంతో సమానం ఎందుకంటే మనదేశం ఉష్ణదేశం వేడిమి ఎక్కువగా ఉండేదేశాలలో జనులలో సాధరాణ పరిస్థితిలోనే ఉష్ణం అధికంగా ఉంటుంది. అటువంటిది ఈ టీ.కాఫీలు తీసుకుంటే అది మరింత పెరుగుతుంది. అంటే మనమంతా క్రమక్రమంగా విషాన్ని తీసుకుంటూ క్యాన్సర్‌ను కొని తెచ్చుకుంటున్నాం. మరోవైపు మనదేహానికి చేటు తెచ్చుకుంటున్నాం. మరోవైపు మనదేశానికి చేటు తెచ్చుకుంటున్నాం. 5600 కోట్ల రూపాయలు ప్రతిఏటా ఈ టీ, కాపీ,ల పేరుతో విదేశాలకు అప్పగించుకుంటున్నాం. మరిప్పుడు మమ్మల్ని ఏమి చెయ్యమంటారు. అనిమీరు అడుగవచ్చు. పరిష్కారం అత్యంత సరళం మీరు క్యాన్సర్‌రోగులు కాకూడదు. అని భావించేటట్లయితే మీరు మత్తు పదార్థాలకు బానిస కాకూడదు. అని భావించే వారయితే, మీ తనువు మీమనసు మునుపటి కంటే మెరుగుగా ఉండాలని వాంచించేటట్లయితే నేటి నుంచే టీ కాఫీలను మానివేయండి.

మరి ఏమి త్రాగాలి. అంటే పాలు త్రాగండి. ఆవు పాలు త్రాగగలిగితే మరీ మంచిది. కొందరంటారు. పాలు మాత్రం తాగలేము అని ఉత్తమమైన నాణ్యమైన ఉత్పత్తిని మాత్రం తీసుకోము. విషాన్ని మాత్రం తీసుకుంటాము అంటారు సరే. పాలు త్రాగలేకపోతే మజ్జిగ త్రాగండి. లేకుంటే నిమ్మరసం త్రాగండి. లేదా కొబ్బరినీళ్ళు త్రాగండి. అది కాకుంటే బత్తాయిరసమో కమలారసమో తీసుకోండి. లేదా చెరకురసం త్రాగండి. ఇలా త్రాగటానికి యోగ్యమైన ఉత్తమమైన నాణ్యమైన, శరీరానికి మేలుచేసే పానియాలు ఎన్నో ఉన్నాయి. ఒకవేళ ఇవేవీ త్రాగలేకపోతే నీటిని వేడిచేసుకుని త్రాగండి. శరీరానికి ఎంతోమేలు చేసే ఉత్తమమైన నాణ్యమైన పానీయం అది గోరువెచ్చనినీళ్ళు త్రాగడం వలన రెండు వ్యాధుల నుండి **అయితే ఖచ్చితంగా బయటపడతారు. ఒకటి మూత్రపిండాలలో కానీ పిత్తాశయంలో కానీ రాళ్ళు సమస్య ఉండదు.** ఈ మధ్యకాలంలో ఈ సమస్య ఎంతగా ఉందంటే

అదే వేడి నీళ్ళు తాగేవారికి ఆ సమస్య రానేరాదు. కాబట్టి వేడినీరు త్రాగటంలో ఏ ఖర్చులేదు. మీ శరీరం కూడా ఆరోగ్యవంతంగా ఉంటుంది. మీ ఇంటికివచ్చిన అతిథులకు కూడా అదే ఇవ్వండి. భారతదేశం నుండి 5600 కోట్లరూపాయలను బయటకు వెళ్ళకుండా ఆపిన వారవుతారు.

ఈ విషయంలో ఒకసారి ఒక విద్యార్థి నన్ను అడిగాడు. బహుశా మీ మనసుల్లో కూడా ఆప్రశ్న ఉదయించవచ్చు. ఆయన అడిగాడు. రాజీవ్ భాయ్ ఒకవేళ మనమంతా టీ కాఫీలు మానివేసినట్లయితే ఆపంటలు పండించే రైతుల గతి ఏమిటి? దానికి నేనిచ్చే సలహా ఏమిటంటే మనదేశంలో పండుతున్న తేయాకు కాఫీ గింజలను నూటికి నూరుశాతం ఎగుమతి చేద్దాం. ఎందుకు చల్లటి దేశాలైన అమెరికా, జర్మనీ, ఫ్రాన్స్, వంటి దేశాల్లో ఈ టీ. కాఫీలు అవసరం వారికి టీ కాఫీలు లేకపోతే ఎంతో కష్టపడవలసి వస్తుంది. అయితే వారి వద్ద టీ, కాఫీలు పండవు. కాబట్టి మన దగ్గర పండిన, టీ. కాఫీలను పూర్తిగా ఎగుమతి చేసినట్లయితే మనకు పదివేలకోట్ల ఆదాయం వస్తుంది. 5600 కోట్లు మననుంచి బయటకు వెళ్ళడం తగ్గుతుంది. పైగా పదివేలకోట్ల ఆదాయం వస్తుంది. కాబట్టి నికరంగా 15600 కోట్లు ప్రతిఏటా భారతదేశానికి మిగులుతుంది.

నేటి ఆర్థిక వ్యవస్థలో చెప్పేది. ఏమిటంటే డబ్బును ఆదా చేసుకోవటమే డబ్బును సంపాదించుకోవటం కంటే ప్రధానం ఇలా మనకు 1500 కోట్లు మిగిలినట్లయితే ఒక్క కోటి రూపాయలతో ఒక్క కర్మాగారాన్ని స్థాపించినా అటువంటి ఒక్కో కర్మాగారంలో వందమందికి పనిలభించినా లక్షన్నరమందికి మనం ఉపాధి కల్పించిన వారం అవుతాం. అందుకే టీ. కాఫీలను మానివేయండి. భారతదేశానికీ మేలు జరుగుతుంది. మీదేహానికీ మేలు జరుగుతుంది.

ఇటువంటిదే మరొకచిన్న సలహా మనమూ బ్రెష్ చేస్తూ వుంటాము కోల్గేట్, క్లోజ్‌అప్, లాంటివి ఎందుకు, దంతాలు శుభ్రం చేసి రక్షించు కోవటానికి అయితే కోల్గేట్ లేని రోజుల్లో అందరి దంతాలు బాగుండేవి కావా. అందరి నోటి నుండి దుర్వాసన వస్తూవుండేది ఏమో, మన నాయనమ్మ తాతయ్యకాలంలో కోల్గేట్ ఎలాగూ లేదు. మీరే మీ నాయనమ్మలను తాతయ్యలను అడగండి. మీ కాలంలో

కోల్గేట్ లేదు కదా. మరీ మీరందరూ ఒక చోటకూర్చొని మాట్లాడుకోగలిగే వారా కాదా, అని అప్పుడు మీకు వాళ్లే తెలియజేస్తారు. మన నాయనమ్మలు తాతయ్యలు వేపపుల్లతో పళ్ళు తోముకునే వారు. తుమ్మపుల్లతో పళ్ళుతోముకునేవాళ్ళు. ఎందుకిలాచేస్తారు. వేప పుల్లతో పళ్ళుతోముకోవటం వెనుక ఎంతో గొప్ప వైజ్ఞానిక రహస్యం ఉంది. కారణం ఏమిటో తెలుసా మొదటి కారణం ముందే చెప్పుకున్నాం. వేపచెట్టు, ఆక్సిజన్‌ను ఇస్తుంది. ఇంకొక కారణం ఉంది. మీరు వేపపుల్లను నమిలినపుడు మీనోటిలో ఎక్కువ లాలాజలం ఊరటం మీరుగమనిస్తారు. లాలాజలం ఎంత ఎక్కువగా తయారైతే జీర్ణవ్యవస్థ అంత చక్కగా పనిచేస్తుంది. దీనివల్ల మనకు రోగనిరోధకశక్తి ఎక్కువగా ఉంటుంది. మీ జీర్ణవ్యవస్థ బాగుంటే రోగాలు కూడా అంతే దూరంగా ఉంటాయి. ఎందుకంటే 90 శాతం రోగాలు జీర్ణవ్యవస్థ సక్రమంగా లేకపోవటం వల్లనే వస్తాయి. ఆహారం సక్రమంగా జీర్ణం అవ్వాలంటే ఆహారాన్ని బాగా నమిలితినాలి. ఎందుకు అంటే అలా బాగా నమలడం వలన లాలాజలం బాగా ఊరుతుంది. తిన్న ఆహారాన్ని జీర్ణం చేసే పని లాలాజలమే అధికంగా చేస్తుంది.

ఈ వేపపుల్ల ఎంత అద్భుతమైన దంటే దానిని మీరు ఎంతసేపు నమిలితే అంత సేపు నోటిలో లాలాజలం తయారవుతూవుంటుంది. ఇదొక విచిత్రమైన ప్రకృతి వింత లాలాజలం ఎంత ఎక్కువగా తయారయితే మీకు అంత మంచిది. మరో ముఖ్యవిషయం అమెరికాలోనూ, జర్మనీలోనూ, క్యాన్సర్‌కు చాలా సమర్థవంతమైన ఔషధం వేపచెట్టునుంచి తయారవుతుంది. ఆరెండు దేశాల్లోనూ వేప చెట్టు మొలవదు. దానితో అమెరికాలోని ఒక కంపెనీ వేపచెట్టు మీద పేటెంటు పొందింది. అంటే స్వామ్యమును పొందింది. ఎందుకు అంటే బవిష్యత్తులో ఎవరైనా వేపను అమెరికాకు తీసుకువెళ్ళాలంటే దానికి సంబంధించి ఏదైనా చట్టం ఉండాలి కదా. అందుకే ఈ పేటెంటు సంపాదించుకుంది. మనదేశంలో ఇంటింటికీ ముందున్న ఈ వేపచెట్టు ఈ విశ్వంలోనే ఎంత అద్భుతమైన వృక్షమో మూర్ఖులమైన మనకు అర్థంకాదు. మీ ఇంటి ప్రాంగణంలో ఒక వేపచెట్టు ఉంది. అంటే 200 నుంచి 250 రకాల బ్యాక్టీరియా వైరస్‌లనుంచి

మీరు పూర్తిగా సంరక్షించబడినట్లే అవిమీ దరిదాపులమీదకు కూడా రాలేవు. అంత గొప్ప కాపలా దారులా వ్యవహరిస్తుంది. ఈ వేపచెట్టు.

ఈ అద్భుత ఔషధగుణములున్న వేపపుల్లను వేల సంవత్సరాలుగా మనం పళ్ళు తోముకోవటానికి వాడుతున్నాం. గత కొద్దికాలంగా మాత్రం టెలివిజన్‌లో ప్రచారం మొదలయ్యింది. కోల్గెట్‌తో పళ్ళుతోముకోండి అని. అది విని మనం కోల్గేట్‌తో పళ్ళుతోముకోవటం మొదలపెట్టాము. ఇక మనకు వేపపుల్లతో పళ్ళుతోముకునే వాళ్ళు మూర్ఖులుగా కనిపిస్తున్నారు. కోల్గెట్‌తో పళ్ళు తోముకునేవారు తమను తాము తెలివిగల వారమని అనుకుంటున్నారు. కానీ వాస్తవం ఇందుకు విరుద్ధం వేపపుల్ల పళ్ళుతోముకునే వారు. ఎంతో గొప్ప మేధావులు కోల్గేట్‌తో పళ్ళుతోముకునేవారు మహామూర్ఖులు. ఎందుకంటే చెప్పాలంటే కోల్గేట్ ఎలా తయారవుతుందో మీకు తెలుసా ఎవ్వరికీ తెలియదు. ఎందుకంటే ఆ కంపెనీ ఆపేస్ట్‌ను ఎలా తయారుచేస్తుందో చెప్పదు. వాళ్ళుడబ్బా మీద ఎప్పుడూ ఆవిషయాలు రాయదు. పైగా కోల్గేట్ డబ్బామీద ఐ.యస్.ఐ మార్కు కూడా ఉండదు. అగ్ మార్క్‌కూడా ఉండదు. ఎందుకంటే అది అన్నిటికంటే చెత్త కనుక దానికి ఐ.యస్.ఐ మార్కు దొరికే అవకాశమే ఉండదు. మరి ఏ మార్కు లేని దానిని ఎలా కొనుకుంటున్నారు. కోల్గేట్‌టూత్‌పేస్టు ప్రపంచంలో చెత్త రకమైన టూత్‌పేస్టు ఎందుకంటే అది జంతువుల ఎముకల పొడితో తయారుచేయబడుతుంది. కనుక నేనెవరితో నైనా రోజూ ప్రొద్దునే లేచి జంతువుల ఎముకల పొడితో పళ్ళుతోముకోండి. అని చెప్పాననుకోండి. ఏమంటారు. పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడకండి. అంటారు. అదే నేను కోల్గేట్‌తో పళ్ళు తోముకోండి, అని చెబితే అందరూ చేస్తునదదే.

జంతువుల ఎముకల పొడితోబాటుగా దానిలో ప్రమాదకరమైన మరో పదార్థం ఉంది. అదే ఫ్లోరైడ్ ఫ్లోరో అనే విషపదార్థం ఉంది. అదే ఫ్లోరైడ్ సిస్ అనే భయంకరమైన వ్యాధికి కారణం అవుతుంది. భారతదేశంలో నీటిలో అసలు మొదలే ఫ్లోరైడ్ ఎక్కువ అందుకే భారతదేశంలో ఈ పేస్టలన్నింటినీ ఆపివేయాలి. ఇక దానిలో మూడువ ప్రమాదకర పదార్థం ఒకటి ఉంది. మనం మనకుంటామంటే

ఏపేస్టుతో ఎక్కువగా నురగవస్తుందో అది చాలామంచిది. అనుకుంటాము ఈ నురగ దేనితో తయారవుతుంది. అంటే నురగ ఎక్కువగా తయారయ్యేది. రిన్‌లోనూ సర్ఫ్‌లోనూ ఎందుకు నురగ ఎక్కువ గా వస్తుంది. ఎందుకంటే దానిలో సింథటిక్ డిటర్జెంట్ అనే దానిని కలుపుతారు. దీనిని బట్టలు ఉతికే సబ్బులో కలుపుతారు. దానినే కోల్గేట్‌లో కూడా కలుపుతారు. నురగ పట్టించటానికి ఇక మనదేశంలో అయితే కొంతమంది అరగంట వరకూ తెగరుద్దుతూ వుంటారు. నురగబయటకి తియ్యటానికి ప్రపంచంలోనే అన్నింటికంటే చెత్తరకమైన టూత్ పేస్ట్‌ను మీరు వాడుతున్నారు. ఇక దీనికే సంబంధించిన మరో ముఖ్యవిషయం.

నేను ఐరోపాదేశాలలో తిరుగుతున్నప్పుడు, నాకు తెలిసి వచ్చినది. ఏమిటంటే ఐరోపాదేశాల్లోనే ఎక్కువగా చెడిపోయిన పళ్ళతోటి జనులు ఉన్నారు. ప్రతి ఇద్దరు ముగ్గరులో ఒకరికి దంత సమస్యలు ఉంటాయి. ప్రపంచంలో కెల్లా ఎక్కువ దంతవైద్యులు అక్కడే ఉన్నారు. అమెరికాలో కూడా ఇదే పరిస్థితి ఒకసారి జకర్సన్ అనే ఒక డాక్టరుని నేను అడిగాను. మీదేశంలో ఎందుకు ఇంతగా పంటి సమస్య వుంది. అని ఆయన అన్నాడు. మాదేశంలో ఇంతగా దంతసమస్యలు ఉండటానికి కారణం పేస్టును ఉపయోగించటమే మరి పళ్ళతోముకోవటానికి ఉత్తమమైన పద్దతి ఏమిటి. అని నేను అడిగితే దానికి ఆయన చెప్పారు. అది మాదేశంలో లేదు. మీదేశంలోనే ఉన్నది అదే వేపపుల్లతో పళ్ళుతోముకునే పద్ధతి అని చెప్పారు. మరి మీరు ఎలా పళ్లు తోముకుంటారు. అని అడిగితే నాకీ విషయం తెలిసినప్పటినుంచీ భారతదేశం నుండి వేపపుల్ల తెప్పించుకుంటున్నాను. అని అన్నారు. అంటే వేప పుల్ల ఇక్కడ నుండివెళితే వాళ్ళు పళ్ళు తోముకుంటున్నారు. మనము మూర్ఖులులాగా ఈపనిచేస్తూ ఉన్నాం.

పైగా ఈ దేశంలో అమ్మబడుతున్న ఈ కోల్గేట్ పేస్ట్ అమెరికాలో అమ్మబడదు. ఈ కంపెనీ అమెరికాకు చెందినది. కానీవారు ఫ్లోరైడ్‌తో కూడిన టూత్‌పేస్టును మనదగ్గర అమ్ముతారు. కానీ అమెరికాలో మాత్రం అమ్మరు. ఎందుకంటే అక్కడ దానిని అనుమతించరు. అక్కడివైద్యులు ఎప్పుడూ సూచిస్తు వుంటారు. ఇటువంటి పేస్ట్‌లు ఉపయోగించకండి. మీకు ఫ్లోరోసిస్ అనే వ్యాధి

వస్తుంది. కాని అక్కడనిషేధించబడిన టూత్‌పేస్టు మనదేశంలో అత్యధికంగా అమ్మడు పోతుంది. అందుకే మీతో చివరగా మరో విషయం విన్నవించుకుంటున్నాను. నేటినుంచి ఈటూత్‌పేస్టుని మానివేయండి. మరి ఏమి చేయమంటారు. అంటే వేప, తుమ్మపుల్లలతో పళ్ళుతోముకోండి.

ఉత్తమమైన క్వాలిటీ ఎక్కడ దొరుగుతుంది. అంటారేమో, కొందరు పేదవాళ్ళు అమ్ముతూ వుంటారు. మీరు వాటినే కొనుగోలుచేసినట్లయితే మీ ధనం ఆ పేదలకు చేరుతుంది. అలా ఈ దేశంలో పేదలకు ఉపాధి దొరుకుతుంది. ఇక వారి దగ్గర కొనేపుల్లలు ఒక్కొ పుల్ల వారం రోజులు వరకూ వస్తుంది. ఎలా అంటే మీరు నమలండి ఎంతవరకు నమిలితే అంతవరకు ఆ భాగాన్ని కోసివేసి మిగిలిన భాగాన్ని నీటిలో వేసి ఉంచండి. తరువాతి రోజు కూడా పనికివస్తుంది. ఒకసారి నేను ఇలా చెబుతూ ఉంటే ఐ.ఐ.టి.లో ఒక కుర్రాడు లేచి అడ్డుపడ్డాడు. ఏమిటి రాజీవ్‌భాయ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఒకేవేలపుల్లను మేము ఎన్నిసార్లు ఉపయోగిస్తాం. అని అన్నాడు. నేను తిరిగి అతనిని ప్రశ్నించాను. నువ్వు ఒకే టూత్‌బ్రెష్‌ను ఎన్నిసార్లు ఉపయోగిస్తారు. ఒకరోజు వాడతారు. కడిగిప్రక్కన పెడతారు. మళ్ళీ వాడతారు. ఇలా సంవత్సరంపొడుగునా ఒకే బ్రెష్‌ను ఉపయోగిస్తారు. అయినా అదిమురికి అనిపించదు. కానీ ఒక్కవేపపుల్లని వారం రోజులు వాడుకోమని చెప్పితేమాత్రం అది మురికి అనిపిస్తుంది. ఈజవాబు విని ఆ కుర్రావాడు నిజమే రాజీవ్‌భాయ్ మా బుర్రలు తలక్రిందులుగాపనిచేస్తున్నాయి. అన్నాడు. నేను అన్నాను. ఈ బుర్రలని ఇలా తప్పు త్రోవలో పెట్టినది. ఏమిటో తెలుసా టెలివిజన్ మీరు దానిని టెలివిజన్ అంటారు. నేను దానిని ఈడియట్ బాక్స్ అంటాను. అది ఏస్థాయిలో మూర్ఖత్వాన్ని చూపెడుతుందంటే భార్యాభర్తలు ఇద్దరూ కలిసినడుస్తూ ఉంటారు. కొంతసేపు తరువాత భార్యముఖం తిప్పుకుంటుంది. ఎలా చెప్పను. ఈయన నోటిలో దుర్వాసన వస్తుంది అని. ఇక వెంటనే ఆమెస్నేహితురాలు నాతోరా అంటుంది. ఇద్దరూ డాక్టరు దగ్గరకు వెళతారు. ఆడాక్టర్ అంటుంది. ఏంటీ కోల్గేట్ రక్షణ చక్రాన్ని మీరు పొందలేదా మరైతే మీకు నోటిదుర్వాసన తప్పకుండావస్తుంది. అప్పటివరకూ నోటిదుర్వాసన వస్తున్న అమె

మొగుడు కోల్గెట్‌తో తోముతాడు తరువాత ఆయన భార్య ఆమెకు దగ్గరగా వస్తుంది. క్రింద ఒక వాక్యం వ్రాస్తారు. దూరాలు దగ్గరఅయ్యాయి అని అంటే దీని అర్థం ఏమిటో తెలుసా దీని అర్థం భార్యాభర్తలు కోల్గేట్‌ను వాడకపోతే వారు దూరంగానే ఉంటారు. ఇక మీరే చెప్పండి. ఇంతకంటే మూర్ఖత్వం ఇంకేమైనా ఉంటుందా. భారతీయ సంస్కృతిలో భార్యాభర్తల సంబంధం కాదు. కోల్గేట్ పేస్ట్ పైన ఆధారపడి ఉంది అని టెలివిజన్ నేర్పిస్తూ ఉంది.

అందుకే ఈ నూటికి నూరుపాళ్ళు మూర్ఖత్వం నుంచి బయటికిరండి. దానివల్ల కలిగే ప్రయోజనం ఏమిటో తెలుసా మనమంతా వేపపుల్లను వాడటం మొదలుపెట్టేటట్లయితే, మనం ఒక సంవత్సరానికి ఎంత పేస్ట్‌ను వాడతామో తెలుసా దేశమంతటా ప్రతి ఏటా 200-250 కోట్ల రూపాయల పేస్ట్‌ను కొనటం జరుగుతుంది. ఇదే 250 కోట్లరూపాయలు మనం వేపపుల్లని కొనటానికి ఉపయోగించినట్లయితే మనదేశంలో మనం ఎంతో మందికి ఉపాధికల్పించిన వారం అవుతాము. మీలో ఒక సందేహం కలుగవచ్చు. మనమంతావేపపుల్లను వాడితే ఇక మనదేశంలో వేపచెట్టే మిగలవు. అని భావించవచ్చు. ఇందుకుగాను మీకు మరో పరిష్కారం చెబుతున్నాను. మీ పుట్టినరోజు జరుపుకుంటారు. కదా ఆరోజు ఏం చేస్తూ వుంటారు. ఒక కేక్ తీసుకొస్తారు. దానిపై క్రొవ్వొత్తిని ఉంచుతారు. ఫూ...ఫూ అంటూ దాన్ని ఆర్పుతారు మన భారతీయ సంస్కృతిలో దీపాన్ని ఆర్పేది ఎప్పుడు, ఎవరైనా మరణించినపుడు మనం ఏమి చేస్తున్నాం. పట్టినరోజునాడే దీపాన్ని ఆర్పుతున్నాం. అంటే చావటానికి సిద్ధపడుతున్నాం. మరియూ పుట్టిన రోజును ఎలా జరుపుకోమంటారు. అని మీరు నన్నుఅడగవచ్చు. అందుకై మీకొక ఉత్తమమైన మార్గాన్ని చెబుతున్నాను.

మీ ప్రతిపుట్టిన రోజుకీ మీరొక వేపచెట్టుని నాటడం నేర్చుకోండి. అంటే 50 పుట్టిన రోజులు మీరు జరుపుకున్నట్లుయితే మీరు 50 వేపచెట్లు నాటిన వారు అవుతారు. ఒక్క వేపచెట్టు పెరిగి పెద్దయిన తరువాత సంవత్సరానికి 15 లక్షల రూపాయల ఆక్సిజన్ ఇస్తుంది. అటువంటిది. మనం 50 వేపచెట్టు నాటినట్లయితే ఏడున్నర కోట్లు విలువ చేసే ఆక్సిజన్ ఎవరిచ్చారు. మనం

నాటిన వేపచెట్లు, ఇప్పుడు నేను మిమ్మల్ని ఏడున్నర కోట్లు దేశాని కోసం దానం చెయ్యండి. అంటే మీరే మంటారు. మా దగ్గర లేనేలేవు అంటారు. అదే నేను మమ్మల్ని ఏడున్నర కోట్లు ఆక్సిజన్‌ని ధానం చెయ్యమని అడిగితే అదిమనం అంతా చెయ్యగలిగిన పనే ఒకొక్క వేపచెట్టును నాటుకుంటూ పోతే ఇక మీ దేశంలో వేపపుల్లలకు కొదవే ఉండదు. అంతేకాక ఆక్సిజన్ ఎంత భారీ మొత్తంలో విడుదల అవుతుందంటే వాతావరణంలో కాలుష్యం మాయమవుతుంది. కాబట్టి ఇది ఒక ఉత్తమమైన సూత్రం పళ్ళుతోముకోవటానికి వేపపుల్లని ఉపయోగించండి. వేపు పుల్లలకోసం వేపచెట్టుని నాటండి. భారతదేశం యొక్క వాతావరణ కాలుష్యం తగ్గుతుంది. ప్రతి ఏటా మన డబ్బు 250 కోట్లు ఆదా అవుతుంది.

అలాగే మరో సలహా ఒక విదేశీ కంపెనీ వచ్చింది. అదినీటిని అమ్ముతుంది. పెప్సీ, కోకోకోలా, థమ్స్‌అప్ సిట్రా ఇలాంటి పాకియాలన్నింటి గురించి చెప్పుకున్నాం కదా వాటిలో కార్బన్‌డైఆక్సైడ్ ఉంటుంది అని. అదేవిధంగా ఇంకో రెండు విషపదార్థాలు ఉన్నాయి. అవి సోడియం గ్లూటామిట్ మరియూ పొటాషియం సార్బెట్ ఇవి చాలా ప్రమాదకర విషపదార్థాలు, క్యాన్సర్ కారకాలు అవి ఎంతప్రమాధకరమైనవో మీకొక ఉదాహరణ తెలియజేస్తాను. నేను ఒక ఏడాదిక్రితం గ్రాంట్ రోడ్ కాలేజీలో ఒక ప్రసంగం చేశాను. అక్కడి ప్రధాన అధ్యాపకులు నాతో చెప్పారు.రాజీవ్ భాయ్ మేము ఒక పోటీ ఏర్పాటు చేశాం. అది ఏమిటంటే పెప్సీ త్రాగే పోటీ ఏమి ఫలితాలు వచ్చాయి అంటే, వారు అన్నారు. మా కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు చివరి రంగానికి చేరుకున్నారు. ఆ తరువాత ఏం జరిగింది. ఒక అబ్బాయి ఒక గంటలో తొమ్మిది సీసాలు త్రాగాడు. మరొక అబ్బాయి ఒకగంటలో ఎనిమిది సీసాలు త్రాగాడు. ఆ తరువాత ఏం జరిగింది. ఆవిద్యార్థులు ఇద్దరూ చనిపోయారు. తరువాత ఇద్దరినీ డాక్టరు వద్దకు తీసుకువెళితే ఆడాక్టరు చెప్పాడు. వీళ్ళుఎంతో ఎక్కువస్థాయిలో కార్భన్‌డయాక్సైడ్‌ను తీసుకున్నారు. ఆస్థాయిలో తీసుకుంటే ఇక బ్రతికే అవకాశమే లేదు. అన్నారు. మరి మీరు ఏం చేశారు. అని అడిగితే ప్రిన్సిపల్‌గారు చెప్పారు. మేము ఆరోజు నుంచీ కాలేజ్ క్యాంటీన్‌లో పెప్సీ, కోకోకోలాలు అమ్మడం మానివేశాం

అన్నారు. నేను అన్నాను. మీరు గుణపాఠమైతే నేర్చుకున్నారు. కానీ దానికోసం ఇద్దరు విద్యార్థులు తమ ప్రాణాలు కోల్పోవలసి వచ్చింది కద, అన్నాను.

ఇవి అంత ప్రమాధకరమైనవి. ఒకసారి నేనూ ప్రయోగం చేశాను. పెప్సీ కోలాపైన, ఒకసారి నా పన్ను విరిగింది నేను నా పన్నును పెప్సీకోలాసీసాలో వేశాను. తొమ్మిది రోజులలో ఆ పన్ను మొత్తం డిజాల్వ్ అయిపోయింది. కరిగిపోయింది. ఈ పన్ను నిజానికి ఎంత గట్టిపదార్ధమంటే, దీనిని మీరు భూమిలో పాతివేసి సంవత్సరం తరువాత తీసినా యధాతథంగా ఉంటుంది. కానీ అలాంటి పన్ను కేవలం 9 రోజులలో పెప్సీ కోలాలో కరిగిపోయింది. ఎందుకంటే అందులో విషం ఉంది. మరిపన్నే కరిగిపోయినపుడు ఇకదాన్ని మీరు కడుపులో పోస్తూవుంటే కడుపులో ఏవేవి కరిగిపోతూవుంటాయో మీరే ఊహించండి.

నేను ఎవరైనా పెప్సీ, కోకోకోలా త్రాగుతుంటే వారిని అడుగుతాను. నేనెప్పుడూ త్రాగలేదు. అవి త్రాగినపుడు ఎలా ఉంటుంది. అని నామిత్రులను అడిగితే వాళ్ళు చెబుతారు. రాజీవ్ భాయ్ మాకు ముక్కులో ఒక కలకలం రేగినట్లు ఉంటుంది. మస్తిష్కంలో ఏదో కలకలం రేగినట్లు ఉంటుంది. పులిత్రేన్పులు వస్తూ వుంటాయి. నేనడిగాను. ఇంతకీ మీరు అది త్రాగేది ఎందుకని ఇంత చికాకు కలిగిస్తూన్నా. సీసామీద సీసా త్రాగుతూనే పోతున్నారు. ఎందుకు త్రాగుతున్నారో తెలుసా సచిన్ టెండుల్కర్ చెప్పాడు. కనుక, అజారుద్దీన్ చెప్పాడు, కాబట్టి, అమీర్‌ఖాన్ చెప్పాడు, కాబట్టి, జూహీ చావ్లా చెప్పింది, కాబట్టి, ఐశ్వర్యారాయ్ చెప్పింది కాబట్టి, వీళ్ళంతా ఎందుకు చెబుతారో మీకు తెలుసా లక్షలు కోట్లల్లో వీరికి డబ్బులు ముట్టుతూ ఉంటాయి. పెప్సీ కోలాలనుంచి సచిన్ టెండుల్కర్ ప్రతి ఏటా 70 లక్షలు తీసుకుంటాడు. అందుకే దానిని ప్రచారం చేస్తాడు. ఈ షారూఖాన్, అమీర్ ఖాన్ ఒక్కొక్కరూ కోటి కోటి రూపాయలు చొప్పున తీసుకుంటారు. అందుకే వీళ్ళు ఈ వ్యాపారం చేస్తారు. మీరు జాతీయ ఆటగాళ్ళుగా పిలుచుకునే ఈ క్రికెట్ ఆటగాళ్ళందరూ విదేశీ కంపెనీల ఎజెంట్లు మాత్రమే.

మిత్రులారా ప్రతి క్రికెట్ ఆటగాడూ తొడుక్కునే టీషర్టుపైన పెప్సీ అని వ్రాయబడి ఉంటుంది. విల్స్ అని వ్రాసి ఉంటుంది. ఇప్పుడు మీరే అడుగండి

మీరు భారతీయులు కదా, మరి విదేశీ వ్యాపార ప్రకటనలు ఎందుకు ఇస్తున్నారు అని. అప్పుడు మీకు తెలుస్తుంది. వీళ్ళూ దేశ ద్రోహులేనని, సచిన్ టెండుల్కర్‌కు ప్రతినెలా 50- వేలరూపాయలజీతం లభిస్తుంది. మనం చెమటోడ్చి సంపాదించిన ధనం నుంచి ఈ జీతం ఆయనకు ఇచ్చేది. ఎందుకు క్రికెట్ ఆడుతున్నందుకు అయినా ఈడబ్బుతో ఆయన కడుపునిండదు. కనుక విదేశీకంపెనీల ప్రచారం చేస్తూ ఉంటాడు. కేవలం మన రాజకీయ నాయకులే కాదు. మన క్రికెట్ ఆటగాళ్ళు కూడా మనదేశాన్ని అమ్మకానికి పెట్టారు. రాత్రింబవళ్ళు ఈ క్రికెట్ ఆటగాళ్ళు రెండే పెద్ద కంపెనీల గురించి ప్రచారం చేస్తుంటారు. పెప్సీ కోలా మరియూ విల్స్ ఇవి రెండు కంపెనీలు భారతదేశానికి ఎంత చేటు తెస్తున్నాయో తెలుసా.

పెప్సీ కోలా భారతదేశం నుంచి ప్రతి ఏటా 240 కోట్లు అమెరికాకు తీసుకువెళుతుంది. ఇక్కడ విషాన్ని అమ్ముతారు. మనదేశంలో నేటికీ త్రాగునీరు అందక దాహార్తులై ఉన్నారు. గుజరాత్‌లో, నేను నా కళ్ళారా చూశాను కచ్‌లో నీటి కొరత ఎంత ఎక్కువగా ఉన్నదంటే ఒక్క కుండెడు నీళ్ళకోసం మహిళలు 15 కిలోమీటర్లవరకూ కాళినడకన వెళుతుంటారు. ఒక్కొక్క గ్రామంలో నేను చూశాను. నాలుగురోజులకు ఒక బిందె నీళ్ళు అందేవి త్రాగటానికి, తమిళనాడు, కర్నాటక, రాష్ట్రాలలో నీటికొరత ఎంత ఉంటుంది. ఆ రెండు రాష్ట్రాలు నీటి కోసం ఒకరి నొకరు **కత్తులు దూసుకుంటున్నాయి.** కావేరి జలాలు నాకు కావాలంటే నాకు కావాలని దేశ వ్యాప్తంగా రెండు లక్షల గ్రామాలలో దారుణమైన నీటికొరత తాండవిస్తూ ఉంటే మన ప్రభుత్వాలు ఏమి చేస్తున్నాయి. ఆ రెండు లక్షల గ్రామాలలో త్రాగునీటి వసతి లేదుగానీ పెప్సీ కోలామాత్రం ఊరురా అమ్ముడు పోతూవుంది. ఈ పెప్సీ కోలాలకోసం మనం ఏధనాన్ని వెచ్చిస్తున్నామో ఆ 240 కోట్ల ధనం మనదేశంలోనే ఉంటే లక్షల గ్రామాలకు త్రాగునీటి వసతి కల్పించవచ్చు. ఇది నేడు మనదేశంలోని వాస్తవ పరిస్థితి.

నేను మీకొక సూక్ష్మ విషయం చెబుతాను. మీ చేతిలోకి ఎప్పుడైనా పెప్సీ కోకోకోలా వస్తే మీరు భారతదేశంలో కనీసం త్రాగునీరు కూడా లేని లక్షల మంది దీనజనులను గుర్తుతెచ్చుకోండి. మీ చేతులు కంపిస్తాయి. నేను

ఎంతదారుణమైన జాతిద్రోహానికి పాల్పడుతున్నానంటే నేను పెప్సీ కోకోకోలాలు త్రాగికోట్లాది రూపాయలను అమెరికాకు పంపిస్తున్నాను అని. ఇప్పుడు కూడా మీకు పెప్సీ కోలాలు త్రాగాలనిపిస్తే ఇక మీకంటే దేశద్రోహులుండరు. మీకు మరోవిషయం చెబుతున్నాను. ఈదేశంలో పెప్సీ కోకోకోలా అమ్మే వారిని ప్రోత్సహించేవారందరినీ మహామహాదేశ ద్రోహులుగా నిర్ణయిస్తారు. మనజాతీయ ఆటగాళ్ళందరూ అదే పనిలో ఉన్నారు. కాబట్టి మీరు కనీసంవారికి ఒకలేఖ అయినా వ్రాయండి.

ప్రియమైన సచిన్ టెండుల్కర్ నువ్వు క్రికెట్ ఆడతావని నిన్ను కెప్టెన్ చేస్తే, నువ్వు పెప్సీకోలా అమ్మకాల్లో మునిగిపోయావేమయ్యా. పెప్సీ అమ్ముతూ అమ్ముతూ ఇక చెప్పులు కూడా అమ్మడం మొదలు పెట్టాడు. తను యాక్షన్ చెప్పులు ఎంత సిగ్గుచేటో చూడండి. మీదేశం యొక్క జాతీయ క్రికెట్ నాయకుడు చెప్పులు అమ్ముతూ వున్నాడు. పైగా ఆ చెప్పుల వ్యాపార ప్రకటనలో అవి శ్వాస తీసుకునే చెప్పులు అని చెబుతారు. చెప్పులు కూడా శ్వాస తీసుకుంటాయా. ఈ చెప్పులు శ్వాస తీసుకోవటం ఏమోగానీ వాటి అమ్మకాలతో భారతమాత శ్వాసకు మాత్రం ఇబ్బంది కలుగుతోంది. భారత దేశంలో చెప్పులు అమ్ముకోవటానికి వచ్చిన కంపెనీలు ఇక్కడ నుండి వందలాది కోట్లాది రూపాయలు తీసుకువెళుతూ వుంటాయి. వీటి పరిణామం ఏమి జరుగుతూ వుందో తెలుసా. భారతదేశంలోని లక్షలాది మంది చెప్పులు కుట్టేవారికి ఉపాధి లేకుండా పోయింది. వారు తయారు చేసిన చెప్పులు కొనేవారే లేరు.

నేను నా స్వంత నగరమైన ఇలహాబాద్ విషయం చెబుతాను. నేను సర్వే చేయించాను. నేనుండే నగరంలో బాటా చెప్పుల అమ్మకాలు మొదలయిన దగ్గర నుంచి 1400 మంది చెప్పులు కుట్టేవాళ్ళు ఉపాధి లేని వారయ్యారు. ప్రతి గ్రామంలోనూ చెప్పులు తయారు చేసేవారు ఉంటారు. వాళ్ళు అమ్ముతూ వుంటారు. ఇప్పుడు వాళ్ళు చేసిన చెప్పులు ఎవరూ కొనడం లేదు. విదేశీ కంపెనీలు చెప్పులు అమ్మటానికి ప్రకటనలు ఇస్తారు. ఈ కపిల్‌దేవ్,టెండుల్కర్ వంటి వాళ్ళు, ఇంకా ఈ దేశ ద్రోహుల ముఖ దారుణమైన విషయం ఏమిటంటే మనం మన గదుల్లో

చిత్రాలనే తగిలించుకుని మురిసి పోతూ వుంటాం. మనం, అంటే మనజాతి పట్ల ద్రోహానికి పాల్పడేవారిని హీరోలుగా చేసుకుని కూర్చున్నాం. నేను మరో విషయం చెబితే వీళ్ళు దేశం పట్ల ఎంతటి ద్రోహానికి పాల్పడుతున్నారో మీకు అర్థమైపోయిద్ది.

సిగరెట్ చిట్టా

ఒక కంపెనీ ఉంది, దాని పేరు ఐ.టి.సి. ఇది అమెరికాకు చెందిన కంపెనీ. అది సిగరెట్‌ను తయారు చేస్తుంది. సిగరెట్‌కు చెందిన వ్యాపార ప్రకటన భారతదేశంలో టెలివిజన్‌లో రాకూడదు. ఇలా చట్టం ఉంది. దానితో ఈ కంపెనీ ఏం చేస్తుంది. ఈ కంపెనీ సిగరేట్ గురించి నేరుగా ప్రకటన ఇవ్వకూడదు. గనుక ఇదీ క్రికెట్ సిరీస్‌ను స్పాన్సర్ చేస్తుంది. అంటే క్రికెట్ ఆటల శృంఖలాన్ని అది నిర్వహిస్తుంది. లేదా పెప్సీకప్‌ను నిర్వహిస్తుంది. ఇలా చేయడం వలన ఏమి జరుగుతుంది. టెలివిజన్‌లో మళ్ళీ మళ్ళీ ఆ సంస్థ ప్రకటన లేవనెత్తబడుతుంది. ఎలా వస్తుంది మీరు చూసే వుంటారు. క్రికెట్ మైదానంపై ఉంచబడే వికెట్లపైన విల్స్ అని వ్రాసి వుంటుంది. ఎందుకు బాబూ, అంతర్జాతీయ క్రికెట్ నియమావళి ప్రకారం వికెట్‌పై ఏ విధమైన అక్షరాలుగానీ చిహ్నాలుగానీ వుండకూడదు. ఖాళీగా ఉండాలి కానీ ఆ వికెట్లపైన విల్స్ అని స్టిక్కర్ అతికించబడి ఉంటుంది. ఎందుకంటే మీరు చూస్తున్నంతసేపూ విల్స్,విల్స్,విల్స్ అని మళ్ళీ మళ్ళీ చదవబడుతుంది కనుక. ఇక ఏముంది బౌలర్ బాల్ విసిరే వైపు నుంచి వికెట్లపై విల్స్ అని వ్రాసే వుంటుంది. మరో వైపు నుంచీ అలాగే వ్రాసి వుంటుంది. మైదానంలో నలుదిశలా విల్స్,విల్స్ అని వ్రాసి వుంటుంది. ఆపైన ఆటగాడు భ్యాట్‌ను తీసుకుని వస్తే దానిపైన విల్స్ అని వ్రాసి వుంటుంది. అంటే మీరు ఒక్కసారి ఆట చూశారంటే వందసార్లు మీకు విల్స్ గుర్తుకొస్తుంది. వాళ్ళు వ్యాపార ప్రకటనల ద్వారా ఈ పని చేయించలేదు. అందుకే వారు ఏం చేస్తారు. క్రికెట్ సిరీస్‌ను స్పాన్సర్ చేస్తారు. దీని పరిణామం ఏ జరిగింది. దేశమంతటా విల్స్ సిగరేట్ అమ్మకాలు పెరిగాయి.

ఈ కంపెనీ ఎన్ని సిగరెట్లు తయారు చేస్తుంది ఒక సంవత్సరానికి 9 వేల కోట్ల సిగరెట్లు తయారు చేస్తుంది. 9వేల కోట్ల సిగరెట్లు తయారు చేయడంతో

దేశానికి కలిగే నష్టం ఏమిటి ఈ కంపెనీ **500 సిగరెట్లు తయారు చేయటానికి ఒక చెట్టు నరకబడుతుంది.** ఒక చెట్టు నరకబడటం అంటే 15 లక్షల విలువ చేసే ఆక్సిజన్‌ను నష్టపోవడం అని, ఈ కంపెనీ 9 వేల సిగరెట్లు తయారు చేసే ప్రక్రియలో ఈ సిగరెట్లు తయారు చేసే కర్మాగారాల కోసం 1400 కోట్ల వృక్షాలు ప్రతి ఏటా ఖండించబడతాయి. ప్రతి చెట్టు కనీసం 10–15 లక్షల విలువ చేసే ఆక్సిజన్‌ను ఇవ్వగలిగేవే, ఇలా వేల కోట్ల ఆక్సిజన్ అంతమయిపోతుంది. ఈ తతంగం ఇంతటితో ఆగదు. ఈ 9వేల కోట్ల సిగరెట్లు కాలినపుడు కార్బన్‌డైయాక్సైడ్ వెలువడుతుంది. సల్ఫర్ డయాక్సైడ్ వెలువడుతుంది.ఎంత మోతాదులో ఇవి వెలువడుతాయి. 9 వేల కోట్ల సిగరెట్లను కాల్చినట్లయితే 46 వేల మెట్రిక్ టన్నుల విష వాయువులు బయల్పడుతుంటాయి. ఒక ప్రక్కన ఆక్సిజన్ లేకుండా పోవటం, మరొక ప్రక్కన 46 వేల మెట్రిక్ టన్నుల విషవాయువులను పీల్చేది మనమే, సిగరెట్ త్రాగేవాడు చస్తున్నాడు. ఆ ప్రక్కనున్న వాడూ చస్తున్నాడు. ఇంత పెద్ద తతంగం జరుగుతుంది.



అమెరికాలో ఇదే సత్యం బయట పడిన తరువాత సిగరేట్ తయారీదారులపై కఠోరమైన నిబంధనలను విధించారు. వారు పన్ను ఏస్థాయిలో పెంచారంటే, ఇక వారికి సిగరెట్ అమ్మడమే కష్టం అయిపోయింది. అవే సిగరెట్ కంపెనీలు భారతదేశంలో మాత్రం విచక్షణా రహితంగా సిగరెట్లను తయారు చేస్తున్నాయి. అమ్ముకుంటూ ఉన్నాయి. వారి అమ్మకాలను పెంచే పనిలో

మనజాతీయ క్రికెట్ ఆటగాళ్ళు అందరూ నిమగ్నమై ఉన్నారు. వీళ్ళు అసలు భారతీయులేనా పైగా వీరు మన జాతికి ప్రతినిధులా వీరు తాము భుజిస్తున్నపాత్రకే చేటు పెట్టేవాళ్ళు.

దౌర్భాగ్యం ఏమిటంటే వీళ్ళ ఆటను చూడటానికే మనం టికెట్ కొనుక్కుని వెళుతూ వుంటాం. ఈ క్రికెట్ ఆటలో మనదేశానికి ఎంత చెడు జరుగుతుందో మీరు గ్రహించలేరు. ఒక్కరోజు అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ జరుగతూ వుంది అంటే, దేశమంతటా పని చతికిల పడిపోతుంది. కార్మికులు పనికివెళ్ళరు, విద్యార్థులు విద్యాలయాలకు వెళ్ళరు, ఏపనీ జరుగదు. టి.వి. ముందన్నా కూర్చుని వుంటారు లేదా కామెంట్రీ అన్నా వింటూవుంటారు. ఇలా టి.వి. ముందు కూర్చోలేని వాళ్ళు నేరుగా మైదానానికే వెళ్ళిపోతారు. ఇలా ఆట జరిగిన ప్రతి రోజూ దేశానికి 250 కోట్ల నష్టం వాటిల్లుతుంది. ఇతరత్రా వేల కోట్ల రూపాయల నష్టం ఉంటుంది. అటువంటిది 5–5 రోజుల పాటు మనం మ్యాచ్ చూస్తూ వుంటాం. ఆ మ్యాచ్ చూడడంలో వాళ్ళకు వచ్చే ఆనందం ఏమిటో నాకు అర్థం కాదు. నేను ఎన్నోసార్లు అందరితో అంటూ ఉంటాను. ఈ ఆటను చూసేకంటే మీరే కనీసం అడేటట్లయితే శరీరానికి వ్యాయామం అన్నాదక్కుతుంది. చేతకాని వారిలా కూర్చుని చూస్తూ ఉంటారు. పైగా కబుర్లు అరేపిచ్చాడు అవుట్ అయిపోయాడు,నేను అయితే ఇలా కొట్టేవాడిని, మరయితే ఆ బ్యాట్ తీసుకుని నువ్వే అక్కడకి వెళ్ళవచ్చు కదా? ఇక దీనికే సంబందించిన మరొక విషయం.

క్రికెట్ కహాని

ఈ క్రికెట్‌ను మనదేశానికి తీసుకువచ్చినది ఎవరు? ఆంగ్లేయులు, వీరు ఈ క్రికెట్‌ను ఇక్కడ ఎందుకు ప్రచారం చేశారు. మనదేశాన్ని నాశనం చెయ్యటానికి, ప్రపంచంలో తెలివిగల దేశాలు ఏవీ ఈ క్రికెట్‌ను ఆడవు. అమెరికాలో క్రికెట్ ఉండదు. జర్మనీలో క్రికెట్ ఉండదు. ఫ్రాన్స్‌లో క్రికెట్ ఉండదు. జపాన్‌లో క్రికెట్ వుండదు. చైనాలో క్రికెట్ ఉండదు. దక్షిణ కొరియాలో క్రికెట్ ఉండదు. మలేషియా, ఇండోనేషియాలో క్రికెట్ ఉండదు. ఏఏ దేశాలలో ప్రస్తుతం

క్రికెట్ లేదో ఆయా దేశాలు అభివృద్ధి పథంలో ముందుకు పోతున్నాయి. వ్యవస్థ దృష్ట్యా, క్రికెట్ అడబడుతున్న దేశాలన్నీ దివాలాదీస్తూ వున్నాయి. ఆర్థిక ప్రపంచంలో కేవలం 12 దేశాలలో మాత్రమే క్రికెట్ అడబడుతూ వుంది. ఆర్థిక పరిస్థితి చూడండి. ఒకదానికంటే ఒకటి దారుణంగా ఉంటుంది. ఆదేశాల ఏమిటి మీరు చేస్తున్నది. ఎందుకు క్రికెట్ పట్ల ఇంత వ్యామోహం అందుకే మరి నేను మీతో చెబుతాను. ఈ పెప్సీ,విల్స్. వీటిని మాత్రమే బహిష్కరించటం కాదు. ఈ క్రికెట్ ఆటగాళ్ళను కూడా బహిష్కరించండి.. కనీసం వీరికి ఒక లేఖ వ్రాయండి మీరు. మేము మిమ్మల్ని మా దేశం తరపున క్రికెట్ ఆడమని ఎంచుకున్నాం. అటువంటిది మీరు మాదేశం పట్ల ద్రోహానికి పాల్పడుతున్నారు.

ఇంకా ఇందులో మీరు గ్రహించవలసిన విషయం మరొకటి వుంది. ఈ క్రికెట్ ఆటలో గెలుపు ఓటములు వాటంతట అవే జరుగవు. ఈ గెలుపు ఓటముల వెనుక ఎంతో పెద్దమొత్తాలు మారుతూ వుంటాయి. ఈ కథలన్నీ బయటకు వచ్చాయి కూడా. మనదేశానికే చెందిన ఒక క్రికెట్ ఆటగాడు మనోజ్ ప్రభాకర్ ఈ విషయాలన్నింటినీ బయటపెట్టాడు. తను అన్నాడు నేను డబ్బు తీసుకుని ఆడేవాడిని నాలాగే భారతదేశ జట్టులో ఎంతోమంది డబ్బు తీసుకుని ఆడేవాళ్ళు ఉన్నారు అని, ఎలా ఆడతారు మీరు రాజకీయ నాయకులు అవినీతికి పాల్పడేది వినేవుంటారు. అంతకు మించిన అవినీతికి ఈ ఆటగాళ్ళు అడుతూ వుంటారు. ఎలాగంటే ఒకసారి వెస్టిండీస్‌కు, ఇండియాకు మధ్య కాన్పూర్‌లో ఆట జరిగింది. ట్రయాంగులర్ క్రికెట్ సిరీస్‌లో సెమీ ఫైనల్స్ మ్యాచ్, అందులో వెస్టిండీస్ జట్టు మొదట ఆడింది, 236 పరుగులు చేసింది. తరువాత భారత జట్టు బ్యాటింగ్‌కు దిగింది. 34 ఓవర్ల ఆట ముగిసింది. 6 వికెట్లకు 194 పరుగులు చేసారు. 4గురు ఆటగాళ్ళు మిగిలి ఉన్నారు, 15 ఓవర్లు మిగిలి ఉన్నాయి. నెమ్మది నెమ్మదిగా ఆడినా భారత జట్టు గెలుస్తుంది. అప్పుడు క్రీజ్‌లో ఉన్నవారు మనోజ్‌ప్రభాకర్ మరియూ నయన్‌మొంగియా. వీళ్ళిద్దరూ ఏం చేశారో తెలుసా టక్కు టక్కుమంటూ ఆడుకుంటూ 15 ఓవర్లు కానిచ్చేశారు. 12 పరుగులు మాత్రం చేశారు. గెలవలసిన భారతజట్టు మాత్రం ఓడిపోయింది. సాయంత్రం క్రికెట్ కంట్రోల్ బోర్డు సమావేశం

అయ్యింది. అందులో ఐ.యస్.బింద్రా అని ఒక అధికారి ఉన్నాడు. ఆయన ఒక కమిటీ ఏర్పాటు చేశాడు. ఈ మ్యాచ్ ఎందుకు ఓడిపోయిందో విచారణ చేయమని. కమిటీ విచారణలో తేలింది ఏమిటంటే ఆటగాళ్ళకు లంచం ఇవ్వబడింది.

ఏ ఏ ఆటగాళ్ళకు లంచమిచ్చారు. ఎంత లంచమిచ్చారు. మీకు తెలుసా? ఈ స్పాన్సర్ చేసే కంపెనీలన్నీ జూదంలో కోట్లకొద్దీ రూపాయలు పెడుతూ వుంటాయి. మిత్రులారా ఇప్పుడు క్రికెట్ ఆటగా మిగలలేదు. అదొక జూదంగా మిగిలిపోయింది. ఆజూదంలో కోట్లకొద్దీ రూపాయలు చేతులు మారుతూ వుంటాయి. అలా కోట్ల రూపాయలు పెట్టాయి. పెప్సీ మరియు ఇతర కంపెనీలు ఏవిషయం మీద పందెం కాశాయి. ఫైనల్‌కి వెస్టిండీస్ జట్టు చేరుకుంటుందని ఆ మ్యాచ్‌లో భారతేశం గెలిచి ఉంటే వారికి కోట్లలో నష్టం వాటిల్లి వుండేది. ఆందుకే వారు ఇద్దరు ఆటగాళ్ళకూ లంచం ఇచ్చారు. ఇక వీళ్ళు కావాలనే మ్యాచ్‌ను ఓడించారు. ఆ తరువాత వీరిద్దరినీ టీం నుండి తొలగించటం జరిగింది. ఆ తరువాత కాలంలో నయన్‌మొంగియా అయితే ఆడుతున్నాడు కానీ, మనోజ్ ప్రభాకర్ బయటే ఉన్నాడు. బయటకు వచ్చిన తరువాత తను ఈ బండారం అంతా బయట పెట్టాడు. ఇక ఈ కథనం బయటకు వచ్చిన తరువాత చంద్రచూడ్ గారి అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటు చేయబడింది. వారి నివేదిక బయటకు వస్తే ఈ దేశంలో ఇలా జరుగుతుందా అని మీ కళ్ళు పేలిపోతాయి. మనం వినోదంగా భావిస్తున్న ఈ ఆట కోటానుకోట్ల మన జాతీయ ఆదాయాన్ని నాశనం చేస్తుంది. అందుకే నేనుమీకు మరొక విషయాన్ని విన్నవిస్తున్నాను. ఈ క్రికెట్‌ను బహిష్కరించండి. ఈ క్రికెట్ ఆటగాళ్ళనూ బహిష్కరించండి. వాటితో పాటుగా ఈ విదేశీ కంపెనీలను కూడా బహిష్కరించండి.

క్రైస్తవ ప్రచారం ఎలా మొదలైంది?

మొదట్లో ఆంగ్లేయులు వచ్చినపుడు ఈస్టిండియా కంపెనీ వారు వచ్చినపుడు వారు మనదేశానికి కేవలం వ్యాపార నిమిత్తమే వచ్చారు. అని అందరూ అనుకున్నారు. కానీ వారు వచ్చింది. భారతదేశాన్ని క్రైస్తవ దేశంగా మార్చటానికి ఆంగ్లేయులు, వారితో వచ్చిన అధికారులందరూ భారతదేశాన్ని క్రిస్టియనైజ్ చేయటానికి వచ్చారు. 1813లో బ్రిటీష్ పార్లమెంటులో, హౌస్ ఆఫ్ కామన్స్‌లో ఒక చర్చ జరిగింది. ఆ చర్చలోని అంశం (హౌటూ క్రిస్టియనైజ్ ఇండియా) భారతావనిని క్రైస్తవీ కరించడం ఎలా 1813 లోనే బ్రిటన్ పార్లమెంటులో ఈ విషయం మీద చర్చజరిగింది అంటే దాన్ని బట్టే మనం అర్థం చేసుకోవచ్చు. ఆంగ్లేయులూ ఈస్టిండియా కంపెనీ వారు మనదేశానికి వచ్చింది. వ్యాపారం కోసం కాదు అని. వారి ప్రధాన ఉద్దేశ్యం వారు భారతదేశాన్ని క్రైస్తవ దేశంగా మార్చటమే, ఆంగ్లేయులు భారతదేశానికి పంపించిన మొట్టమొదట రాయభారి థామస్‌రో ఇతనిని పంపించటంలోని ఉద్దేశ్యం భారతదేశాన్ని పూర్తిగా క్రైస్తవ దేశంగా మార్చటానికి ఉన్న అవకాశాలను తెలుసుకోమని. నేడు స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా అదే ఉద్దేశ్యంతో వారు రాణీని మన దగ్గరకు పంపిస్తున్నారు.

భారతదేశం క్రైస్తవ దేశంగా మారటానికి పరిపూర్ణంగా సంసిద్ధమై ఉందో లేదో తెలుసుకోవాలని 1913లో బ్రిటన్ పార్లమెంటు భారత దేశాన్ని క్రైస్తవదేశంగా మార్చివేసే చట్టాన్ని ఆమోదించింది. 1813 జూన్ 24 వ తేదీన ఇంగ్లాండ్‌లోని హౌస్ ఆఫ్ కామన్స్‌లో భారతదేశాన్ని క్రైస్తవ దేశంగా మార్చేచట్టం ఆమోదించబడింది. ఈ సంఘటనకు సంభంధించిన దస్తావేజులు మా దగ్గర ఉన్నాయి. నేను ఒక పుస్తకం వ్రాయబోతున్నాను. ఆ పుస్తకం పేరు (ఆజాదీకేపఛాస్ సాల్ యాగులామీకే పాంచ్‌సౌసాల్) స్వాతంత్ర్యానికి యాభై ఏళ్ళా, భానిసత్వానికి 500 ఏళ్ళా అందులో నేను ఆ దస్తావేజును ఉన్నది. ఉన్నట్లుగా ముద్రించబోతున్నాను. అది 1813లో బ్రిటన్‌లోని హౌస్ ఆఫ్ కామన్స్‌లో చర్చలు జరిగిన అనంతరం ఆమోదించబడిన చట్టం ఆ బిల్లుకు వారు పెట్టినపేరు

హౌటూ క్రిస్టియనైజ్ ఇండియా భారతదేశంలో క్రైస్తవాన్ని ప్రచారం చేయడం ఎలా అని.

కాబట్టి. ఆంగ్లేయులు భారతదేశానికి వచ్చింది. వ్యాపారం కోసం కాదు. క్రైస్తవ ప్రచారం చెయ్యటానికి 1813లో ఆ చట్టం ఆమోధించిన తరువాతనే క్రైస్తవ గురువులు భారతదేశానికి రావడం మొదలయ్యింది. క్రైస్తవ మత ప్రచారం కోసం ప్రతిచోటా వారి పాఠశాలలు తెరువబడ్డాయి. ప్రతిచోటా క్రైస్తవ మతానికి చెందిన బోధనా పద్ధతులు ప్రవేశపెట్టారు. పలుచోట్లకు వారి మత గురువులు రావటం మొదలుపెట్టారు. చివరికి 1820 తరువాత ఒక లైసెన్స్‌ను ఇచ్చి అధికార పత్రాన్ని ఇచ్చి ఇంగ్లాండ్ నుంచి మతగురువులను భారతదేశానికి పంపిస్తూ ఉండేవారు. 1813లోని ఆ చట్టాన్ని అనుసరించే ఆ తరువాత కాలంలో ఆంగ్లేయులు రూపొందించిన పథకాలన్నీ భారతీయులను క్రైస్తవులుగా మార్చడం ఎలా అని దృష్టిలో ఉంచుకునే ఆమోధించబడ్డాయి. భారతీయుల మతాన్ని మార్చడం ఎలా అనే విషయాన్ని దృష్టిలో ఉంచుకునే ఆ పథకాలన్నీ రూపొందించబడ్డాయి. భారతీయులలో మత మార్పిడి చేయటం ఎంతో కష్టం అని వారు నిరంతరం చర్చిస్తూ ఉండేవారు.

ఈ చర్చలలో భాగంగా భారతీయులను మత మార్పిడి చేయడం కష్టం అని నిర్ణయానికి వచ్చినవారు భారతీయ ప్రజలను మత మార్పిడి చెయ్యాలంటే వారిని పేదవారిని చెయ్యడం కటిక దురిద్రులని చెయ్యటం తప్పని సరి అన్న నిర్ణయానికి వచ్చారు. భారతీయులంతా పేదవారైతే వారంతా నిరుధ్యోగులైతే వారికి పనిలేకుండా పోతే అటువంటి పేదవ్యక్తికి ధనాన్ని ఎరగా చూపి మతాన్ని మార్చవచ్చు. అన్న నిర్ణయానికి వచ్చారు. ఇవన్నీ ఆంగ్లేయుల కాలంలో జరిగేవి. 1820 ప్రాంతంలో ఆంగ్లేయులు పరస్పరం ఈవిధంగా చర్చించుకుంటూ ఉండేవారు. ఈరోజుకూడా మీరు చూడండి మతాన్ని మార్చుకునే వారు ఎవరు అందరికంటే బీదవారే మొట్టమొదట తమ మతాన్ని మార్చుకుంటారు. భారతదేశంలో, నేడు క్రియాశీలకంగా ఉన్న క్రైస్తవ మిషనరీలన్నీ మొట్టమొదటగా పేద ప్రజలున్న స్థానాలకే వెళతాయి. అక్కడ మకాం వేస్తాయి. వారు వెనుకబడిన

జాతుల వారి దగ్గరకీ వెనుకబడిన తెగల దగ్గరికీ ఆదిమవాసుల దగ్గరకీ వెళుతూ వుంటారు. ఎక్కడ జనులకు ఉపాధి లేదో ఎక్కడ జనులకు ఆధాయం లేదో అటువంటి ప్రదేశాలనే ఎంచుకుని వారు వారి మిషనరీ కార్య క్రమాలను నిర్వహిస్తూంటారు.

దాని వెనుక వారి ఉద్దేశ్యం ఏమిటి. అది 1820 నాటి ఉద్దేశ్యమే వారిది. పేద వ్యక్తి తన మతాన్ని తేలికగా మార్చుకుంటాడు. నేడు కూడా భారతదేశంలో ఏఏ ప్రదేశాలలో పేదరికం ఎక్కువగా ఉందో ఆ ప్రదేశాలలో పేదరికం ఎక్కువగా ఉందో ఆ ప్రదేశాలలోనే క్రైస్తవ మిషనరీలు కూడా క్రియాశీలంగా వ్యవహరిస్తూవున్నాయి. మీరే పరిశీలించి చూడండి. ఒరిస్సాలో చూడండి. బీహార్, బెంగాల్, దక్షిణ భారతదేశంలో చూడండి. ఎక్కడెక్కడైతే పేదరికం ఉందో ఆయా ప్రదేశాలలోనే క్రైస్తవ మిషనరీలు పనిచేస్తున్నాయి. ఈ పద్దతి ఈనాటిది కాదు. ఈ పద్ధతి రెండు వందల సంవత్సరాల క్రితానిది, నాడే ఆంగ్లేయులు భారతదేశాన్ని పూర్తిగా క్రైస్తవ దేశంగా మార్చాలనుకున్నారు. కాబట్టి భారతీయులను పేదలను చేయాలి. నాశనం చేయాలి. ఇదే ఉద్దేశ్యంతో వారు పథకాలన్నీ రూపొందించారు. అందుకోసమే వారు భారతదేశంలో వ్యాపారం మొదలుపెట్టారు. భారతదేశంలో వారు వ్యాపారాలను ఎందుకు మొదలుపెట్టారు. ఇక్కడి వ్యాపారాలన్నీ మూత బడటానికి, ఆంగ్లేయులు తమ కంపెనీని ఎందుకు పంపించారు. భారతదేశంలో నడుస్తున్న సంస్థలన్నీ మూత బడవేయటానికి ఆంగ్లేయులు ఉత్పత్తులపై ఎటువంటి సుంఖం వేశేవారు కాదు, మరోప్రక్క భారతీయ వస్తువులన్నింటి పై అనేక రకాల పన్నులు విధించేవారు. దానితో భారతీయ సంస్థలు ఉత్పత్తి చేసే వస్తువుల ధరలు క్రమక్రమంగా పెరగుతూ వుండేవి. ఆంగ్లేయులు తయారుచేసే వస్తువుల ధరలు తగ్గుతూ ఉండేవి. ఇలా పెరుగుతున్న ధరల వల్ల భారతీయ సంస్థలు క్రమక్రమంగా మూతబడుతూ వస్తాయి. దానితో వాటిలో పనిచేస్తున్న వారందరూ నిరుద్యోగులవుతారు. అలా వేలు లక్షల సంఖ్యలో జనులు నిరుద్యోగులు పేదవారు అయిన తరువాత వారినే ఆంగ్లేయులు క్రైస్తవులుగా మారుస్తారు. ఇదీ వారి ప్రణాళిక.

నేడుకుడా అదే ప్రణాళికతో దేశం పరిపాలించబడుతూ వుంది. ఏవిధంగా అయితే ఈస్టిండియా కంపెనీ యొక్క ఉత్పత్తులు టాక్స్‌ఫ్రీగా దిగుమతి అయ్యేవో వాటి పై ఏవిధమైన సుంకము వేసేవారు కాదు. భారతీయులు తయారుచేసే ఉత్పత్తులపై అనేక రకాల పన్నులు విధించబడేవి, అదే పని గత ఆరు సంవత్సరాలుగా కొనసాగుతూ వుంది. ఉదాహరీకరణ పేరుతో లిబర్‌లైజేషన్ పేరుతో విదేశాలనుంచి దిగుమతి అయ్యే ఉత్పత్తులను టాక్స్‌ఫ్రీగా ప్రకటిస్తున్నారు. భారతదేశంలో తయారుచేసే వస్తువులపై అనేక రకాల పన్నులను విదిస్తున్నారు. దానితో విదేశీ వస్తువుల ధరలు తక్కువగా ఉన్నాయి. స్వదేశీ వస్తువుల ధరలు ఎక్కువగా అయ్యాయి. దీని పరిణామం ఏమి జరుగుతోంది. వేల సంఖ్యలో సంస్థలు మూతబడుతున్నాయి. లక్షల సంఖ్యలో జనులు నిరుద్యోగులు అవుతున్నారు. వారంతా పేదవారు అయిపోతున్నారు. ఇదే పేదవారిని బ్రిటన్ నుంచి వచ్చిన ధనంతో క్రైస్తవులుగా మార్చే ప్రయత్నాలు జరుగుతూ వున్నాయి. 1820 లో ఇదే పని జరిగింది. అందుకే మనకి ఏవిధమైన స్వాతంత్ర్యమూ రాలేదని నేనంటున్నాను. ఎంతకాలం మీరు మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని మనది స్వతంత్ర్య దేశమని భ్రమలో కూడుకుని ఉంటారో, అంతకాలం మనదేశానికి చేటు చేసిన వారే అవుతారు. ఆ భ్రమలో ఉన్నంత వరకూ అవే అరాచకాలు జరుగుతూనే ఉంటాయి. ఆంగ్లేయులు మన ఆర్థిక వ్యవస్థను నాశనం చేసి భారతదేశాన్ని ఒక దరిద్ర దేశంగా మార్చారు. పేద దేశంగా మార్చారు. సర్వనాశనం చేశారు. అలా పేద వారైన వారిని క్రైస్తవులుగా మార్చారు. నేడు కూడా అదే జరుగుతుంది.

గత ఆరేళ్ళుగా గ్లోబలైజేషన్, లిబరలైజేషన్ అన్న పేరుతో ప్రవేశ పెట్టబడిన విధానాల వల్ల మన దేశంలో వేలాది కంపెనీలు మూతబడ్డాయి. దీనితో 8 కోట్ల మంది అధనంగా పేద వారయ్యారు. 1991 లో మనదేశంలోని పేదవారి సంఖ్య 32 కోట్లు 1997 లో మనదేశంలో 40 కోట్లు, నేడు మనదేశంలో 40 కోట్ల మంది దారిద్ర్య రేఖకు దిగువన వున్నారు. ఆ 40 కోట్లమందినీ క్రైస్తవులుగా మార్చే పనులు జరుగుతూవున్నాయి. కాబట్టి ఉద్దేశ్య పూర్వకంగా మనదేశంలో పేదరికం పెంచబడుతూవుంది. దీనికి కారణం, కేవలం బీద వారినే క్రైస్తవం

లోని మత మార్పిడి చేయవచ్చు. ఇప్పుడు కూడా అదే ఉద్దేశ్యంతో అదే కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆంగ్లేయులు భారతీయులను క్రైస్తవులుగా మార్చటానికి ఇక్కడ పేదరికం పెంచారు. నిరుద్యోగులను పెంచారు. ఆకలి చావులను పెంచారు. ఒక ప్రక్క ఇలా చేస్తూ మరోప్రక్క భారతీయ సంస్కృతిని నాశనం చేయడానికి ప్రయత్నించారు. అందుకే వారి నాగరికతను ఇక్కడ ప్రవేశపెట్టారు.

మనదేశంలో ఇలా ఆంగ్లేయత అభివృద్ధిచెందుతున్న కొద్దీ భారతీయులు వీరి సంస్కృతికీ, సంప్రదాయాలకీ, దూరమవుతూ వుంటారు. మెకాలే అంటూ వుంటాడు. ఆంగ్లేయ విద్యనేర్చుకున్న వారు వారి ధర్మాలనే ఎక్కువగా విమర్శించే వారిగా అవుతారు. దూషించేవారుగా అవుతారు. ఈ భారతీయ పరంపరలను, ధార్మికతను మూఢ విశ్వాసాలుగా పరిగణిస్తారు. అనేవాడు. మరో ప్రక్క ఆంగ్లేయులను శాస్త్రీయమైన పద్ధతులుగా భావిస్తారు. ఇదే అభిప్రాయంతో తాను కాన్వెంటు స్కూళ్ళను నడిపాడు. భాధాకరమైన విషయం ఏమిటంటే ఆంగ్లేయులు తమ పరిపాలనా కాలంలో కూడా కాన్వెంటు స్కూళ్ళను సక్రమంగా నడుపలేకపోయారు. ఎందుకంటే భారతీయులు ఎవ్వరూ తమ పిల్లలను ఆ కాన్వెంటు స్కూళ్ళలో చేర్పించేందుకు ఇష్టపడే వారు కాదు. అందుకే ఆంగ్లేయుల కాలంలో కూడా సఫలీకృతం కాలేకపోయిన కాన్వెంట్ స్కూళ్ళు, ఆంగ్లేయులు వెళ్ళిన తరువాత మనదేశంలో పూర్తిగా సఫలీకృతం అయ్యాయి.

ఆంగ్లేయుల కాలంలో మనదేశంలో మొత్తం 300-400 స్కూళ్ళు మాత్రమే ఉండేవి. కానీ నేడు మనదేశంలో కాన్వెంటు స్కూళ్ళ సంఖ్య వేలకు వేలలో పెరిగింది. మనము ఉద్దేశ్య పూర్వకంగా మన పిల్లలను మన సంస్కృతినుంచి వేరు చేయడానికి **మన పిల్లలను క్రైస్తవ సంస్కృతిలో** పెంచటానికీ కాన్వెంటు **స్కూళ్ళకు పంపిస్తువున్నాం. మీరు చేస్తున్న ఈ ఘోరానికి ఫలితం** మీరు **అనుభవించవలసినపుడు మీరు నిలువునా వణికిపోతారు. మన చేతులతో మనమే స్వయంగా మన ధర్మాన్ని చంపటం** మనచేతులారా మన పిల్లలను కాన్వెంటు స్కూళ్ళకు పంపించడం ఈ ఘోర దుష్కృత్యానికి మీరు బహుశా ఎన్నడూ సంజాయిషీ ఇవ్వలేరు. నేను ఎప్పుడూ ఒక విషయం చెబుతుంటాను **చరిత్ర** ఎప్పుడూ ఎవ్వరినీ

క్షమించదు. తప్పు చేసిన వారిని చరిత్ర విస్మరించకుండా ప్రశ్నిస్తుంది. ఇందుకు కారణం చెప్పమని నిలదీస్తుంది. మనదేశంలో యువత పెరిగి పెద్దవారయిన తరువాత వారు తమ జీవితంలో ఏమీ కోల్పోయారో వారికి తెలిసి వచ్చినపుడు మిమ్మల్ని నిలదీస్తారు. ఎందుకు మా జీవితాలని ఇలా తప్పుత్రోవ పట్టించారని ప్రశ్నిస్తారు. అక్కడ కేవలం క్రైస్తవమతానికి చెందిన ప్రార్థనలే చేస్తారని తెలిసినప్పటికీ క్రైస్తవ మతానికి అనుకూలమైన పాఠాలనే అక్కడ బోధిస్తారని తెలిసినప్పుటికీ క్రైస్తవ మతం నుంచి పుట్టుకొచ్చిన బైబిల్‌లోని విషయాలనే బోధిస్తారని మీకు తెలిసినప్పటికీ మీరెందుకు మీ పిల్లల్ని పంపిస్తున్నారు. మీ ధర్మాన్ని మీ చేతులతోటే హత మార్చటానికా మీసంస్కృతిని మీరే స్వయంగా గొంతునులిమి చంపటానికా మీ పరంపరను అంతం చేయటానికా.

అదే కాన్వెంటు స్కూళ్ళ నుంచి బయటకు వచ్చిన విద్యార్థులు మన ధర్మాన్నే భాహాటంగా విమర్శిస్తూ ఉంటే మీరు ప్రేక్షకుల్లా నిశ్చష్టులై చూస్తూ ఉండవలసి వస్తుంది. ఎంతటి దారుణమైన పాపాన్ని చేస్తున్నాం మనం. మీ ధర్మంలో రెండు రకాల పాపాలు, ప్రత్యక్షమైన పాపం, మరొకటి పరోక్ష పాపం, ఈ పాపానికి కూడా ప్రత్యక్ష పాపానికి లాగే ఫలితం వస్తుంది. భారతదేశాన్ని క్రైస్తవ దేశంగా మార్చటానికి ఆంగ్లేయులు ఈ కాన్వెంటు స్కూళ్ళ పరంపరను తెరిచారు. అటువంటిది. వారి పాలనలో విజయవంతం కాని స్కూళ్ళు నేడు అడ్డూ అదుపూలేకుండా కొనసాగుతున్నాయి మన స్వతంత్ర్యదేశంలో, ఇంకా మీరు మరొక పాపం కూడా చేస్తున్నారు. ఈ కాన్వెంట్ స్కూళ్ళలో మీ పిల్లలను చేరుస్తూ వేలకొద్దీ ఫీజులు డొనేషన్‌లు కడుతున్నారు. అంటే క్రైస్తవులమతాన్ని ప్రోత్సహించటానికి మనం మన ఇళ్ళ నుండి డబ్బు పంపిస్తూన్నాం. 10.20.30 వేలకుపైగా మన ధర్మానికి విరుద్ధంగా పనిచేస్తున్న క్రైస్తవ మతాన్ని ప్రోత్సహిస్తూ సహకరిస్తున్నాం. నేను మీకు తెలియజేసేదిఏమిటంటే మీరు ఇంతే పెద్దమొత్తాలలో మీమీ మాతృభాషను నేర్పేపాఠశాలలకు డొనేషన్‌లు కట్టి, ఉంటే ఈ రోజు ఆయా పాఠశాలలు కూడా ఉన్నత పాఠశాలలుగా వెలసిల్లుతూ వుండేవి. కానీ మనం అలా చేయటం లేదు. ఎందుకంటే మనమస్తిష్కాలు కూడా క్రమక్రమంగా క్రైస్తవం వైపే అడుగులు వేస్తున్నాయి.


మీరు జైన ధర్మాన్ని పాటిస్తున్నవారైనా మీ పిల్లలు కాన్వెంటు స్కూళ్ళల్లో చదువుతున్నారంటే. మీ పిల్లలు కూడా క్రైస్తవ పిల్లలు కంటే ఏ మాత్రం భిన్నం కాదు. అని నేను భావిస్తాను. ఎందుకంటే నిజంగా జైన్ ధర్మాన్ని పాటించేవారు. నిజంగా హైందవ ధర్మాన్ని అనుసరించేవారు. ఇతర సంస్కృతిని పాటించే పాఠశాలలకు ఆ పిల్లల్ని పంపించరు. ఒకవేళ అలా పంపిస్తున్నారు. అంటే నా దృష్టిలో వారిని మించిన క్రైస్తవులు మరొకరు లేరు. ఒక రకం క్రైస్తవులు ఉంటారు. వారు తమ మెడలో సిలువను ధరించి కనిపిస్తూ ఉంటారు. మరొక రకం క్రైస్తవులుంటారు. వారు తమ మెడలో శిలువను ధరించినప్పటికీ క్రైస్తవ మతానికి పరోక్షంగా సహకరిస్తూ వుంటారు. ఏవిధంగా మీ ధర్మంలో ప్రత్యక్ష, అప్రత్యక్ష పాపం గురించి చెప్పబడిందో అదేవిధంగా ప్రత్యక్ష క్రైస్తవులు అప్రత్యక్ష క్రైస్తవులు కూడా వుంటారు. ఒక్కసారి మీ పిల్లలను అటువంటి విధ్యావిధానంలో చదివింపచేశారంటే, వారు క్రైస్తవులుగా తయారవుతారు. ఆ పైన మీ ఇంట్లో వాడబడే ప్రతివస్తువు క్రైస్తవమతాన్ని పెంపొందించేదే అయ్యి వుంటుంది.

ఐరోపాదేశాలలోని వ్యాపారసంస్థలు విదేశీ వ్యాపార సంస్థలు తయారుచేసే ఉత్పత్తులన్నింటిలోనూ మాంసాహారం వినియోగించబడుతుంది. మీ చేత మాంసాహారంతో కూడిన ఉత్పతులను తినిపింపచేసి మిమ్మల్ని క్రమంగా క్రైస్తవులు జంతువుల ఎముకలతో చేసిన టూత్‌పేస్ట్‌ను వినియోగింప చేస్తూంటారు. క్రమక్రమంగా మీరు శాఖాహారాన్ని మాని, మాంసాహారాన్ని తినేలా తయారుచేస్తారు. మీ పిల్లలను పెప్సీ, కోకోకోలాల వంటి మత్తు పదార్థాలను త్రాగింపచేస్తూ ఉంటారు. ఎందుకంటే వారు రాబోయే కాలంలో, క్రమక్రమంగా మధ్యపానానికి బానిసలు కావాలని మీ పిల్లలను సిగరెట్ వంటి అనేక రకాలైన చెడు ప్రకటనలను చూపిస్తూంటారు. క్రమక్రమంగా వారు సిగరెట్‌లకు అలవాటుపడటానికి మీకు అనేక రకాలైన సౌందర్య సాధనాలకు చెందిన ప్రకటనలను చూపిస్తూ వుంటారు. ఆ సౌందర్యసాధనాలను తయారుచేయ్యటంలో లక్షల మూగజీవాలను చంపటం జరుగుతోంది. ఏవిధమైన క్రీమ్‌లు, లిప్‌స్టిక్‌లు, నైల్‌పాలీష్‌లు తయారుచేయటానికి లక్షల సంఖ్యలో జీవరాసులను చంపటం జరుగుతోందో అటువంటి ఉత్పత్తులను

మనం కొనుగోలు చేసి మన ఇంటికి తీసుకొస్తూ వుంటే మనకు క్రైస్తవులకు తేడా ఏమి వుంటుంది. ఇలా క్రమక్రమంగా క్రైస్తవ సంస్కృతిని ఇంటిలోకి చొప్పింపచేస్తూవున్నారు. ఇదే క్రైస్తవ నాగరికతను మీ చేత పాటింపచేయటానికి వారు చేసే చివరి అంశం మీరు అనుసరించే మత పెద్దలచేతనే మాసాహారం తిని పించినట్లయితే ఇక ఈదేశంలో ఎవరు మిగులుతారు. క్రమక్రమంగా వారిని కూడా క్రైస్తవులుగా మారిస్తే, ఇక ఈ దేశంలో మిగిలేది ఎవరు, అందుకే వారు చివరగా ఆ దిశలో ప్రయత్నాలు సాగిస్తున్నారు.

ఈ విషయాన్ని గురించే మన సాధుపుంగవులు ప్రస్తావించారు. మనదేశంలో పూర్తిశ్రద్ధతో, సాధనతో, ధర్మాన్ని ఆచరించే వారిని మైనారిటీగా ప్రకటించి అల్ప సంఖ్యాకులుగా ప్రకటించి, వారిని ధర్మం నుండి పూర్తిగా విడగొట్టే ప్రయత్నం జరుగుతుంది. మీరు మైనారిటీగా పరిగణించబడ్డారంటే, ఇక 1935లో ప్రవేశపెట్టిన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూల్‌ను అనుసరించి, మీ పరిభాష నిర్ణయించబడుతుంది. ఇక మీరూ మైనారిటీ కోవగా నిర్ణయించ బడేటట్లయితే మీరూ అల్ప సంఖ్యాక వర్గంగా నిర్ణయించబడేటట్లయితే భారతదేశంలో జైనులూ అల్ప సంఖ్యాక వర్గానికి చెందిన వారౌతారు. క్రైస్తవులూ అల్ప సంఖ్యాకవర్గానికి చెందిన వారుఅవుతారు. ఆ రకంగా వారిద్దరునే ఒకే కోవకు చెందిన వారిగా పరిగణించబడుతారు. ఎంతలోతైన కుట్రజరుగుతుందో మీరే గమనించండి. నేడు మీరు విశాలమైన హిందూధర్మంలో భాగం అటువంటి హిందూ ధర్మం నుంచి మీరు విడిపడి మిమ్మల్ని క్రైస్తవులుగా ఇంకా మైనారిటీగా చెప్పబడే ముస్లీంల కిందకుచేర్చబడుతుంది. వారికి సమానంగా నిలబెట్టడం జరుగుతుంది. మీరు అందుకు సంసిద్ధంగా లేరు. మీరూ అదే క్రైస్తవులూ మహ్మదీయులుతో కలసి నిలబడేటట్లయితే భారతదేశంలో మీ సమాజానికి ఉండే అధికారాలు కూడా క్రైస్తవులకు ఉండే అధికారాలుగానే ఉంటాయి. మహ్మదీయులకు ఉండే అధికారాలుగానే ఉంటాయి. అటువంటి పరిస్థితుల్లో మీ స్థాయి ఎలా ఉంటుందో మీరే ఆలోచించండి. దేశమంతటికీ ధానం చేసే వర్గం ఒక యాచకుని లాగా బిచ్చగానిలాగా నిలబడబోతుంది,

క్రైస్తవులకు రిజర్వేషన్లు వర్తిస్తాయి. కనుక మాకూ రిజర్వేషన్లు వర్తింపచేయమని అర్థిస్తారు. మీ వర్గానికి చెందినవారిలోనే కొందరు రాజ్యసభలోనూ లోక్‌సభలోనూ మైనారిటీ వర్గానికి చెందిన వారికింద మీ వర్గానికి ఒక సీటును కేటాయించమని పోరాడేవారున్నారు. ఈరోజు క్రైస్తవులూ అదే స్థితిలో ఉన్నారు. ఇక ఆరోజు మీకు క్రైస్తవులకూ ఏభేధమూ ఉండదు. ఏ రోజైతే భారతదేశంలో జైనులకు క్రైస్తవులకూ ఏభేధం ఉండదో హైందవ ధర్మంలోని అంశగా జైనధర్మాన్ని శ్రద్ధతో అనుసరించే వారందరూ హైందవ ధర్మం నుంచి విడగొట్టబడతారు. ఇదే వారికి కావలసింది. ఇంతటి భారీస్థాయిలో మనదేశంలో కుట్రలు జరుగుతూ వున్నాయి. బ్రిటన్‌రాణి ఊరికే రావటంలేదు. ఇటువంటి ఎన్నోదారుణమైన కుట్రలను పూనుకుని వస్తూ వుంది. మీరంతా ఆ ఒక్కొక్క కుట్రను గమనించవలసిన అవసరం ఉంది. ఆంగ్లేయులు రెండు ముఖ్య ఉద్దేశ్యాలతో మనదేశంలో కుట్రలు అమలు చేశారు. మొదటిది భారతదేశాన్ని ఆర్థికంగా దెబ్బకొట్టడం భారతీయులు క్రమక్రమంగా పేదలవుతున్న కొద్దీ క్రమక్రమంగా క్రైస్తవులుగా మారటం జరుగుతోంది.


20-1-14

గుంటూరు 3

జైనులను మైనారిటీలుగా గుర్తించండి: రాహుల్

న్యూఢిల్లీ: జైన్ మతస్థులను మైనారిటీలుగా గుర్తించాలని ప్రధాని మన్మోహన్ సింగ్‌ను ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ కోరారు. కేంద్ర మంత్రి ప్రదీప్ జైన్ ఆధ్వర్యంలోని జైన ప్రతినిధులు ఆదివారం రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. దీర్ఘకాలంగా ఉన్న తమ డిమాండును నెరవేర్చడానికి రాహుల్ మద్దతు కోరారు. అనంతరం రాహుల్ గాంధీ ఈ విషయమై ప్రధాన మంత్రితో మాట్లాడారు.

20-01-14 నాటి ఈనాడు పత్రిక ఆధారంగా1997 లోని శ్రీ రాజీవ్ దీక్షిత్ గారిమాటలు నిజమయ్యాయా?

రెండవది ఆంగ్లేయుల క్రైస్తవుల సంస్కృతిని ప్రచారం చేయడం ఈ ప్రచారం పెరుగుతున్న కొద్దీ మనదేశంలో క్రైస్తవుల సంఖ్య కూడా పెరుగుతూ పోతుంది. ఈరోజు జరుగుతున్న ప్రయత్నం కూడా అదే మిమ్మల్ని ఆర్థికంగా దెబ్బ తీయటానికి **విదేశీ కంపెనీలు వస్తున్నాయి. అవి మీ దేశానికి చెందిన కంపెనీలను కొనుగోలు చేస్తాయి.** జాతి సంపదను కొనుగోలు చేస్తున్నాయి. దేశానికి చెందిన బంగారు గనులు, దేశానికి చెందిన వెండిగనులు, దేశం యొక్క వజ్రపు గనులు, దేశంలోని పెట్రోలియం వనరులు, అన్నీ విదేశీయులచేతుల్లోకి వెళుతున్నాయి. క్రమంగా పెద్ద పెద్ద కర్మాగారాలన్నీ వారిచేతిలోకి వెళుతున్నాయి. ఇలా నెమ్మదిగా స్వదేశీయత అంతరించి పోతూ వుంది. పేదరికం పెరుగుతూ పోతుంది. నిరుద్యోగం పెరుగుతూ పోతుంది. దానితో క్రైస్తవ మతం విస్తరిస్తూ పోతుంది.

ఇక మరోవైపు ఈ దేశంలో వారి సంస్కృతిని ప్రచారం చెయ్యటానికి వారు టెలివిజన్‌ను పంపించారు. ఈసారి వారు నలుదిక్కులనుండీ దాడి చేస్తున్నారు. మీ ఇంటింటిలోనూ టెలివిజన్‌ను చొప్పించటం జరిగింది. భారతీయ సంస్కృతికి విరుద్ధమైన క్రైస్తవ సంస్కృతిని ప్రచారం చెయ్యటానికి మీరు మళ్ళీ మళ్ళీ అదే సంస్కృతికి చెందిన కార్యక్రమాలు చూస్తూ ఆ సంస్కృతికి చెందిన కార్యాలను చూస్తూ వుంటే, మీ మనసుల్లో వున్న ఆసంస్కృతిపైన హీనభావం తొలగిపోతుంది. బ్రిటన్‌లోనూ ఐరోపా దేశాలలోనూ క్రైస్తవ మతాన్ని అనుసరించి ఫ్రీసెక్స్ అనుమతించబడింది. అదే లైంగిక విశృంకలతను వారు, మీ ఇంటింటిలోనూ ప్రవేశపెడుతున్నారు. టెలివిజన్ చూస్తున్న నేటి కార్యక్రమాలన్నింటిలోనూ ప్రధానమైన అంశం ఒక్కటే వివాహేతర సంబంధాలు, అంటే వివాహానికి ముందు సంబంధాలు, వివాహానికి తరువాత సంబంధాలు, వారికి అందులో ఏదోషమూ కనిపించదు. ఎందుకంటే యూరప్‌లో అది మామూలు విషయమే అమెరికాలో ఇది మామూలే క్రైస్తవ దేశాలలో ఇది కొనసాగుతూనే ఉంటుంది. ఆ దేశాలలో ఈ వివాహేతర సంబంధాలు చాలా సాధారణంగా కొనసాగుతూవుంటాయి. భారతదేశంలో అలా కాదు. అందుకే వారు ఏం చేస్తున్నారు. రాత్రింబవళ్ళు మనకి మళ్ళీ మళ్ళీ చూపించినట్లయితే మనలో వున్న ఆ విషయం పైన వ్యతిరేకత తొలగిపోతుంది.

ఆ సంబంధాలపై జనుల కున్న పాపభావం తొలగిపోతుంది. అలా క్రమంగా వారు కూడా అటువంటి పనులు విచ్చలవిడిగా చేయడం మొదలుపెడతారు.

అదే మొదలైనట్లయితే ఇక మీరూ క్రమక్రమంగా ఐరోపా సంస్కృతిలోకి చేరినట్లే ఇక భారతీయ సంస్కృతిలో మీరు నిలువలేరు. ఆపైన వారు రిమోట్ కంట్రోల్‌లా మిమ్మల్ని మీ మీ ఇళ్ళల్లో ఉంచి, మీ చేతనే మీ మతాన్ని మార్పిస్తారు. ఇకవారు తుపాకులు, కత్తులు ఉపయోగించనవసరం లేదు. వారు తమ సైన్యాన్ని పంపించనవసరం లేదు. మీరు మీ ఇంట్లో కూర్చునే వారి సంస్కృతికి భానిసలైపోతారు. అందుకే వారు ఇంటింటికీ టెలివిజన్ పంపించారు. అనేక ఛానెల్స్‌ను మీ ఇంటికి పంపించారు. మను సంస్కృతిపై జరుగుతున్న ఈదాడిని మనం సమర్ధవంతంగా ఎదుర్కోవాలి. అందుకుగాను మనం అంతా కంకణ బద్ధులంకావాలి.

జనగణమన

భగవత్ స్వరూపులైన సాధు పుంగవులారా సాధ్వీమణులారా మరియూ సజ్జనులారా నేటి వార్తాపత్రికలన్నింటిలోనూ ఒక ప్రధానమైన వార్తవుంది. గత వారం రోజులుగా ఈ అంశానికి చెందిన వార్తలు వస్తూ వున్నాయి. బ్రిటన్ రాణి ఎలిజిబెత్ రేపు భారత దేశానికి వస్తూ వుంది. ఇలా రావటంలో ఒక గంభీరమైన విషయం ఉంది. ఇతర దేశాల వారు మనదేశానికి వస్తూ వుంటారు. పోతూ వుంటారు. ఇది అటువంటి ఒక పర్యటన కాదు. ఒక లోతైన కారణం చేత, బ్రిటన్ రాణి ఎలిజిబెత్ భారతదేశానికి వస్తూ వుంది. ఆ కారణం ఏ మై ఉండవచ్చు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు పూర్తి అయ్యాయి. దానితో ఈ బ్రిటన్ రాణి 50 సంవత్సరాల క్రితం మీకు తానుస్వాతంత్ర్యాన్ని ఇచ్చిన విషయాన్ని గుర్తుచేయటానికని వస్తూ వుంది. ఆంగ్లేయులు 50 ఏళ్ళ క్రితం స్వాతంత్ర్యం ఇచ్చారన్న విషయం గుర్తుకుతేవటానికి బ్రిటన్ రాణి మనదేశానికి వస్తూంది..

ఇక బ్రిటన్ రాణి పర్యటన గురించి మన కొస్తున్న వివరాలు ఏమిటంటే ఆమె భారతదేశానికి వచ్చి మొదలు అమృత్‌సర్ వెళుతుంది. ఎక్కడైతే 1919

ఏప్రిల్ 13 వ తేదీన జెలియన్ వాలా బాగ్ హత్యోదంతం జరిగిందో ఏ దారుణహత్య ఖాండలో భారతదేశానికి చెందిన రెండువేలకు పైగా స్వాతంత్ర్యోద్యమ వీరులు అశువులు భాశారో వారి పట్ల తమ మనస్సులో ఒక సదుద్దేశ్యాన్ని కలిగి ఉండి రాణీగారు విచ్చేస్తున్నారు. అని ప్రచారం జరుగుతోంది. ఇది అంత తేలికైన విషయం ఏమీకాదు. బ్రిటన్ రాణి భారతదేశానికి వచ్చి భారతదేశంలోని అమర వీరుల పట్ల శ్రద్ధాంజలి గటించడం అంటే దీనికి వెనుక బ్రిటన్ వారి దయాగుణం ఏమీ లేదు. నిజానికి ఇందుకు విరుద్ధంగా మరో విషయం వుంది ఏమిటి ఆ విషయం, నేడు 1997లో బ్రిటన్ రాణి మనదేశానికి రావడం ఎటువంటిదంటే

1911లో సరిగ్గా ఇదే విధంగా జార్జ్ పంచమ్ మనదేశానికి రావడం వంటిది. జార్జ్‌పంచమ్ అప్పట్లో బ్రిటన్ రాజుగా పరిగణించబడుతూ వుండేవాడు. ఇక 1911లో ఈ దేశం ఆంగ్లేయుల బానిసత్వంలో మ్రగ్గుతూ వుండేది. 1911లో జార్జ్‌పంచమ్ వస్తూ వుండటంతో భారతదేశంలో ఆంగ్లేయుల పరిపాలన మరింత సువ్యవస్థితంగా జరగటానికి ఏర్పాట్లు జరుగుతూ వుండేవి. ఆయన మనదేశానికి వచ్చిన తరువాత మనదేశంలో ఆంగ్లేయత మరింత పతిష్టమైనది. అని చెప్పుకుంటారు. ఏవిధంగా అయితే జార్జ్‌పంచమ్ మన దేశానికి వచ్చి ఆంగ్లేయత మరింత పతిష్టంగా రూపొందించాడో ఎలాగైతే వలస రాజ్య విధానాన్ని మరింత వృద్ధి చేశాడు. అదే విధమైన ఉద్దేశ్యంతో రేపు ఎలిజిబెత్ రాణి మన దేశానికి వస్తూ వుంది.

ఆ కాలంలో కూడా భారతదేశంలో ఆంగ్లేయుల పాలన కొనసాగుతూ ఉండేది. దానితో ఆంగ్లేయ ప్రభుత్వం జార్జ్‌పంచమ్‌ను ఆయన అడుగులకు మడుగులొత్తుతూ తివాచీలు పరిచి సాధరంగా ఆహ్వానించడం జరిగింది. ఆ జార్జ్‌పంచమ్‌ను స్వాగతిస్తూ మనదేశంలో ఒక గీతాన్ని గానం చేయడం జరిగింది. “జనగణ మన అధినాయక జయహే” ఆ జనగణమన గీతాన్ని జార్జ్‌పంచమ్ యొక్క రాక సందర్భంగా తనకు ఆహ్వానం పలుకుతూ గానం చేయబడింది. ఎందుకంటే అప్పట్లో మన ప్రభుత్వం ఉండేది కాదు. ఆంగ్లేయుల ప్రభుత్వం కొనసాగుతూ ఉండేది. ఈస్టిండియా కంపెనీ పరిపాలిస్తూ ఉండేది

ఇక ఆంగ్లేయులు చెప్పినది మనం చేయవలసి వచ్చేది. దానితో ఆంగ్లేయులు రవీంధ్రనాథ్‌ఠాగూర్ ద్వారా జార్జ్‌పంచమ్‌ను స్తుతిస్తూ రచించిన, ఆయనను స్వాగతించటానికి రచించిన జనగణమన అధినాయక జయహే అనే గీతాన్ని ఆలపించాలని నిర్ణయించారు. ఈ గీతంలోని పదాలను మీరు శ్రద్ధగా పరిశీలిస్తే మీకే అర్థం అవుతుంది.



రవీంద్రనాధ్‌ఠాగూర్ జార్జ్ పంచమ్

జనగణమన్ అంటే భారతదేశం యొక్క జన సమూహముల మనసుల యొక్క అధినాయకుడు, అంటే భారతీయ ప్రజలయొక్క మహారాజా జార్జ్‌పంచమ్ మీకు స్వాగతం పలుకుతున్నాం. నీకు జయం అగుగాక, జనగణమన అధినాయక జయహే అంటే భారతదేశ ప్రజలతరపున జార్జ్‌పంచమ్‌కు జయ జయ ధ్వానాలు పలుకబడుతున్నాయి ఏమని, జనగణ మన అధినాయక జయహే, భారతభాగ్యవిధాత అంటే మీరు భారతదేశానికి భాగ్యవిధాతలు ఇలా భారతీయులకు జార్చ్‌పంచమ్‌ను సంభోధించడం జరుగుతూ వుంది. మీరు భారతీయులకు అధినాయకులు, భారతదేశానికి భాగ్యవిధాతలు, పంజాబ్, సింధూ, గుజరాత్, మరాఠా, ద్రావిడ, ఉత్కల్, వంగ, వింధ్య హిమాచల, యమునా, గంగ, ఉచ్ఛల, జలధితరంగ, అంటే భారతదేశం లోని నదులన్నింటి తరపున భారతదేశంలోని పర్వతాలన్నింటి తరపున, ప్రాంతాలన్నింటి తరపున బ్రిటన్‌రాజైన జార్జ్‌పంచమ్‌కు ప్రణామాలు అర్పించటం జరుగుతూ వుంది. ఇక ఆ గీతం పూర్తయిన తరువాత చివరకు జయహే, జయహే, జయహే, అంటూ ఆయనకే జయ జయధ్వానాలు

పలకడం జరుగుతూ వుంటుంది. ఇదీ భారతదేశం, బానిసత్వంలో మగ్గుతున్న కాలంలో ఇలా చేయబడింది అంటే అర్థం చేసుకోవచ్చును 1911లో, ఇక ఈ పాటని ఎవరు వ్రాసినప్పటికీ ఇది మొత్తం దేశమంతటినీ ప్రతిధ్వనిస్తుందీ అని నేను భావించను ఇది భారతీయుల భానిసత్వాన్ని ప్రతిబింబించే గీతం. భారతీయులు బానిసలుగా ఉండేవారు. ఆంగ్లేయులు వారికి ప్రభువులుగా ఉండేవారు. దానితో ఆ ఆంగ్లేయులకు స్వాగతం పలుకుతూ ఈ గీతాన్ని రచించడం జరిగింది.

జాతీయ గీతం

— రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్యవిధాతా !
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, వంగా !
వింధ్య, హిమాచల, యమునా, గంగా !
ఉచ్ఛల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జన గణ మంగళ దాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !!

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు పూర్తయినా, ఇప్పటికీ మనం అదే గీతాన్ని ఆలపిస్తున్నాం. ఆనాడు జార్జ్‌పంచమ్‌ను ఆహ్వానిస్తూ మనం ఈ గీతాన్ని ఆలపించామో, బహుశా అదేవిధంగా రేపు ఎలిజిబెత్‌రాణిని ఎలాగైతే కూడా ఇదే గీతాన్ని ఆలపిస్తామేమో, రేపు ఆమే ఢిల్లీకి వస్తున్న సందర్భంగా ఢిల్లీలో ఆమె అడుగుపెట్టినంతనే ఆమెకు పట్టువాచీలు పరుస్తూ నేటికి దాదాపు 50 ఏళ్ళ క్రితం భానిసత్వంలో మగ్గుతున్న భారతదేశానికి ప్రభువైన జార్జ్‌పంచమ్‌ను స్వాగతిస్తూ తలపించిన గీతాన్నే రేపు రేపు ఎలిజిబెత్ రాణిని కూడా స్వాగతిస్తూ ఆలపిస్తున్నాం. జార్జ్‌పంచమ్ భారతదేశానికి వచ్చి భారతదేశం యొక్క భానిసత్వాన్ని మరింత బలోపేతం చేశాడు. అదేవిధంగా రేపు ఎలిజిబెత్ రాణి కూడా భారతదేశం యొక్క భానిసత్వాన్ని మరింత బలోపేతం చేయటానికే వస్తూవుంది. నావంటి వ్యక్తులు ఎంతోమంది అభిప్రాయం ఏమిటంటే ఎలిజిబెత్ రాణికి ఇలా స్వాగతం పలకడమన్నది. ఆంగ్లేయుల సామ్రాజ్య వాద వ్యవస్థను వ్యతిరేకిస్తూ ఆ పోరాటంలో అశువులు బాపిన ఎందరో అమరవీరుల పాలిట ఘోరమైన అవమానం, ఏ ఆంగ్లేయులను తరిమి కొట్టడమే లక్ష్యంగా లక్షలాది కోట్లాది భారతీయ అమరవీరులు ప్రాణాలు కోల్పోయారో, ఏ ఆంగ్లేయులను తరిమి కొట్టడానికి 1942లో లక్షలాది కోట్లాది మంది పోరాడారో, ఏ ఆంగ్లేయులను తొలగించటానికి దేశంలో అనేక విధాలైన పోరాటాలు సలిపారో, అదే ఆంగ్లేయుల రాణిని భారతదేశానికి స్వాతంత్ర్యమొచ్చిన 50ఏళ్ళు పూర్తయిన తరువాత సాధరంగా ఆహ్వానించడమన్నది. వారిని హృదయ పూర్వకంగా సన్మానించడమన్నది. మనదేశంలో ఇంకా కొనసాగుతున్న భానిసత్వానికి ప్రతీకగా నేను భావిస్తాను.

ఇక భారతప్రభుత్వం సిగ్గులేకుండా అభిమానాన్ని అవతల పారేశి ఆ బ్రిటన్ మహారాణి సత్కారానికి ఏలోటూ జరగకుండా అన్ని జాగ్రత్తలూ పడుతోంది. మీకు బహుశా తెలియకపోవచ్చు. బ్రిటన్ రాణి పర్యటన సందర్భంగా బ్రిటన్ రాణికి సన్మానం పలుకుతూ ఢిల్లీలోని జాతీయ సంగ్రహాలయం నేషనల్ మ్యూజియం వారు ఒక ఆహ్వాన పత్రికను ముద్రించారు. ఆ పత్రికలో బ్రిటన్ రాణిపేరు పైన ఉంచబడింది. క్రింద భారత రాష్ట్రపతి పేరు ఉంచబడింది. ఇది ఒక స్వతంత్రదేశం.

స్వతంత్ర్యదేశంలో రాష్ట్రపతియే ప్రథమ పౌరుడిగా భావించబడతాడు. అటువంటి రాష్ట్రపతిని ఎవరైనా మనదేశంలో అపకీర్తి పాలు చేసినా అవమాన పరచినా అతనిపై కఠినమైన చర్యలు తీసుకోబడుతుంది. వారికి శిక్ష కూడా పడే అవకాశం ఉంది. కానీ బ్రిటన్ రాణిని స్వాగతిస్తూ భారత ప్రభుత్వమే స్వయంగా అటువంటి రాష్ట్రపతి పేరును క్రింద ఉంచి, బ్రిటన్ రాణి పేరు పైన ముద్రించింది. అంటే ఏమిటి దీని అర్థం దీనిలోని అర్థం సుస్పష్టం నేటికీ భారతప్రభుత్వం బ్రిటన్ రాణినే తమ ప్రభువుగా భావిస్తున్నారు. ఎందుకంటే ఇటువంటి సంఘటనలు 1911లో ఆంగ్లేయుల పాలనలో జరుగుతూ వుండేవి. అప్పట్లో ఆంగ్లేయుల రాజు ఇక్కడికి వచ్చినప్పుడు ఆంగ్లేయులు ముద్రించే పత్రాలలో ఆయన పేరు ప్రథమంగా ప్రచురించబడుతూ వుండేది. జార్జ్‌పంచమ్ పేరుతో ముద్రించబడిన అన్నింటిలోనూ ఆయన పేరు అందిరికంటేపైన ముద్రించబడుతూ వుండేది. ఈ దేశం భానిసదేశం కావడం వలన ఈ దేశానికి ప్రభువు జార్చ్‌పంచమ్ కావడం వలన జార్చ్‌పంచమ్ పేరును అన్నింటికీ పైన ముద్రించడం జరిగింది అని అప్పట్లో అనుకుంటూ ఉండేవారు. కానీ ఇప్పుడు మాత్రం మనం స్వతంత్రులం అని చెప్పుకుంటున్నాం. 1947నుండీ మనం స్వతంత్రులం మరి స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు పూర్తిఅయినా మన ఆహ్వాన పత్రికల్లో బ్రిటన్ రాణి పేరును పైన ఉంచి మనరాష్ట్రపతి పేరును క్రింద ఉంచే పరిస్థితి ఎందుకు ఎదురు అయ్యింది.

ఇది ఒకే దుస్థితిని సూచిస్తూ వుంది. అది ఏమిటంటే నేటికీ ఈ ప్రభుత్వం 1947కు పూర్వంవలెనే బానిసత్వంలోనే ఉంది. లేకుంటే ప్రపంచంలోనే ఏదేశంలో ఇలా జరుగదు. ప్రపంచంలో ఏ స్వతంత్ర్యదేశంలో అయినా ఆ దేశం యొక్క రాష్ట్రపతిపేరు ప్రధానమంత్రిపేరు పైన ముద్రించబడతాయి. వాటికి క్రింద ఆ దేశానికి విచ్చేసిన అతిథిపేరు ముద్రించబడుతూ వుంటుంది. బ్రిటన్ రాణి మనకు కేవలం అతిథి మాత్రమే అయితే ఆమె పేరును క్రింద ఉంచాలి. కానీ ఆమె పేరు అందరికంటే పైన ఎందుకు ఉంచారు. పైగా ప్రభుత్వానికి చెందిన కార్యదర్శిలు సిగ్గువిడిచి బాహాటంగా ప్రకటించుకున్నారు. బ్రిటన్ రాణిపేరు అందరికంటే పైన ఉంచాము అని మనకిప్పుడు కనిపిస్తున్నది. ఏ స్వతంత్ర్య

భారత ముఖచిత్రమో మనకు అర్దం కావటం లేదు. జార్జ్‌పంచమ్ విషయంలో జరిగినట్లుగానే నేడు బ్రిటన్ రాణివిషయంలోనూ జరుగుతుంది. ఇక మనదేశం స్వతంత్ర్యం అయ్యినదని ఎలా భావించడం నిజంగా స్వాతంత్ర్యం వచ్చి ఉంటే మన దేశంలో ఇటువంటి పనులు జరుగవు. పైగా ఏ దేశమూ కూడా ఎవరి వల్ల తమ దేశము భానిసత్వంలో మ్రగ్గిపోయిందో అటువంటి వారినీ గౌరవించదు. ఏ ఆంగ్లేయుల వల్ల మనం భానిసలం అయ్యామో ఏ ఆంగ్లేయుల వలస రాజ్య విధానం వల్ల మనదేశం సర్వనాశనం అయ్యిందో ఏ ఆంగ్లేయులకు సంస్కృతి వల్ల మనదేశ సంస్కృతి అడుగంటి పోయిందో అటువంటి సామ్రాజ్య వాదానికి ప్రతీక అయిన రాణిని మనదేశంలో సత్కరించడం బహుశా తిరిగి అదే భానిస వ్యవస్థను వెనుకకు రప్పించడమే.


పైగా రాణీగారు ఆ అమరవీరులను క్షమించమని అర్థించటానికి వస్తున్నారు. అని ప్రచారం చేస్తూ వున్నారు. అయితే నేనేమి క్షమాపణలు అర్థించటానికి రావడంలేదు. అని రాణీగారు సుస్పష్టంగా చెప్పారు. ఇక ఈ దేశంలో భానిసత్వపు దుస్థితిని మీరే గమనించండి. స్వయంగా ఈ దేశ ప్రధానమంత్రి బ్రిటన్ రాణికి, అమృత్‌సర్ వెళ్ళవలసిన అవసరమే లేదు. అని ప్రకటిస్తారు. తరువాతి రోజే లండన్‌లో కలకలం చెలరేగుతుంది. దానితోటే మన ప్రధాన మంత్రి ప్రకటన మారిపోతుంది. ఆ తరువాతి రోజే మనదేశ ప్రధాన మంత్రి. బ్రిటన్ రాణికావాలనుకుంటే భారతదేశంలో ఏ గ్రామానికైనా వెళ్ళవచ్చు. ఏ గ్రామాన్నైనా పర్యటించవచ్చు. అని ప్రకటిస్తారు. అంటే ఏమిటి దీని అర్థం. మనం నేటికీ రాజకీయంగా ఆంగ్లేయుల పరిపాలనలో వలెనే అదే భానిసత్వంలో మ్రగ్గుతూ ఉన్నాం. ఎందుకంటే జార్జ్‌పంచమ్ మన దేశానికి ప్రభువుగా ఉన్నపుడు తాను ఏ గ్రామానికైనా వెళ్ళగలడు. ఏ మారుమూలకైనా వెళ్ళగలడు. ఎందుకంటే భారతదేశం ఆంగ్లేయుల పాలనలో ఉంది. స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు అయినా నేటికీ అదే మాట విని పిస్తున్నారంటే బ్రిటన్ రాణి భారతదేశంలో ఏ గ్రామానికైనా వెళ్ళవచ్చు. అని మననేతలు ప్రకటనలు చేస్తున్నారంటే నేటికీ మననాయకులు ఎటువంటి మానసిక బానిసత్వంలో ఉన్నారో మీరే అర్థం చేసుకోండి.

వారు చూడటానికి మాత్రం శారీరకంగా భారతీయులుగా కనిపించవచ్చును గానీ మానసికంగా మాత్రం 1911లో మనదేశాన్ని ఏలిన ఆంగ్లేయుల వలెనే వీరూ ఆంగ్లేయులే, ఒకవేళ అమృత్‌సర్‌లో రాణి అడుగు పెడితే, జలియన్ వాలా భాగ్‌కు రాణి వెళుతుందంటే, అది నాటిరెండు వేలమంది నవ యువకుల త్యాగాలను అవమానించినట్లే బ్రిటన్ సామ్రాజ్య వాధానికి వ్యతిరేకంగా పోరాడి అశువులభాసిన అమర వీరుల త్యాగాలను అగౌరవపరచినట్లే, అమృత్‌సర్‌లో జలియన్ వాలాబాగ్ మనదేశంలో ఒక పవిత్ర స్థలం. మీకు తెలియదు 1919లో ఏప్రిల్ 13న అమృత్‌సర్‌లోని జలియన్ వాలాభాగ్‌లో ఒక దారుణ ఉదంతం చోటుచేసుకుంది.

జలియన్ వాలాభాగ్ ఉథమ్‌సింగ్

ఏప్రిల్ 13-1919న ఏమీ జరిగింది. అమృత్‌సర్‌లోని జలియన్ వాలాభాగ్‌లో 20 వేలమంది సమావేశం అయ్యారు. ఆ 20 వేల మందితో అక్కడ ఒక సభ జరిగింది. ఆ సభలో ఆంగ్లేయులను మన దేశం నుంచి ఎలా తరిమి కొట్టాలో, ఆంగ్లేయులపైన సహాయ నిరాకరణను ఎలా పాటించాలో, ఈ విషయమై సభ జరుగుతూ వుంది. ఆ సభలో పాల్గొన్న 20 వేల మంది ఉద్యమ వీరులపై తూటాలను గురిపెట్టడానికి డైయ్యర్‌ను పిలిపించడం జరిగింది. డైయ్యర్ ఒక పోలీసు అధికారి, అప్పట్లో డైయ్యర్ పోస్టింగ్ అమృత్‌సర్‌లోని ఒక ప్రాంతంలో వుండేది. ఆ డయ్యర్‌ను పిలిపించి అమృత్‌సర్‌లోని జలియన్ వాలాభాగ్‌లో సమావేశమైవున్న ఈ 20 వేలమందికి తగిన గుణపాఠం. చెప్పాలి అని, డైయ్యర్ తన సైన్యాన్ని వెంటబెట్టుకుని ఆ భాగ్‌ను చుట్టుముట్టాడు. మీలో ఎంతమంది అక్కడ జలియన్ వాలాభాగ్‌ను చూశారో నాకు తెలియదు. నేను ఇప్పటికి 3 సార్లు ఆ పవిత్ర స్థలాన్ని సందర్శించాను. ఆ భాగ్ నాలుగువైపులనుంచీ చుట్టుముట్టబడింది. ఆ భాగ్‌కు ఎత్తైన ప్రహారీ గోడ వుంది. భాగ్‌లోనికి ప్రవేశించటానికి కేవలం ఒక చిన్న ద్వారం మాత్రమే ఉంది. అది కూడా కేవలం 31/2 అడుగుల వెడల్పు మాత్రమే డైయ్యర్ ఏమి చేశాడు. జలియన్ వాలాభాగ్

ముఖద్వారం దగ్గర ఫిరంగిని అమర్చాడు. లోన ఉన్న ఏ భారతీయ ఉద్యమ కారుడు. దానినుంచి బయటకు వెళ్ళనీయకుండా, ఆ తరువాత భాగ్‌లోనికి డైయ్యర్ సైన్యం జొరబడింది. వీరు ఉద్యమ వీరులపైన ఎటువంటి హెచ్చరిక లేకుండా విచక్షణ రహితంగా తూటాలను పేల్చింది. 18-20 నిముషాల పాటు నిరాటకంగా వారిపై తుపాకీ గుండ్ల వర్షం సాగింది.



అప్పుడు ఆగుండ్ల వర్షం ఆగింది. అవి ఆగడానికి కారణం డైయ్యర్ మనసులోని కనికరం కలగడం వలన కాదు. వారివద్ద ఉన్న మందుగుండు అంతా అయిపోయింది. డైయ్యర్ దగ్గర ఇంకా తుపాకీ గుండ్లు ఉండి ఉంటే మరో గంటసేపైనా దాడిచేసి ఉండేవాడు. ఫైరింగ్‌లో భారతదేశానికి చెందిన 2 వేల మంది ఉద్యమవీరులు ప్రాణాలు కోల్పోయి పోలీసుల తూటాలకు గురియైన ఉద్యమ వీరులు 2వేల మంది కాగా, వారి నుంచి తప్పించుకోవటానికి అందరూ చేసిన ప్రయత్నం యొక్క తొట్కి సలాటలో మరెందరో చనిపోయారు. ఆ జలియన్‌వాలా భాగ్‌లో ఒక బావి ఉంది. మరికొందరు తమ ప్రాణాలను రక్షించుకోవటానికి ఆ బావిలోనికి దూకారు. కానీ అలా బావిలోనికి దూకి వారూ మరణించారు. మరికొందరు ఆ గోడను ఎక్కి దూకడానికి ప్రయత్నించి చనిపోయారు. ఇలా రెండు వేలమంది తూటాలకు బలి అయితే అంతకు మించి మరెన్నో వేల మంది తొక్కిసలాటలో చనిపోయారు. అలా చనిపోయిన వారి సంబంధీకులలో ఒక 14 సంవత్సరాల బాలుడు కూడా ఉన్నాడు. తన పేరే ఉథమ్‌సింగ్.



తమ ప్రాణరక్షణకై అమరవీరులు దూకి చనిపోయిన జలియన్‌వాలాభాగ్ బావి

ఉథమ్‌సింగ్ అలా తమ కళ్ళ ఎదుట చనిపోతున్నవారిని చూస్తూ వున్నాడు. వారందరూ అలా ప్రాణాలు కోల్పోవటం చూస్తున్నప్పటికీ తన కంట ఒక్క కన్నీటి చుక్క కూడా రాలేదు. పోలీసుల తూటాలకు గురి అయ్యి ఒక్కొక్క ఉద్యమకారుడు, మరణిస్తున్న కొద్దీ తన హృదయంలో ఒక్కొక్క సంకల్పం చెలరేగ సాగింది. ఆ ఉథమ్‌సింగ్ యొక్క తల్లీ తండ్రీ ఇద్దరూ ఆ ఉదంతంలో చంపబడ్డారు. 14 ఏళ్ళ ఆ కుర్రవాడు తన తల్లి తన కళ్ళ ఎదుట చావటం, చూశాడు. తన తండ్రితన కళ్ళ ఎదుట ప్రాణాలు విడువటం చూశాడు. తన అన్నలూ అక్కలూ అందరూ తన కళ్ళ ఎదుట చావటం తనలో ఒక్కొక్క సంకల్పం పెల్లుబక సాగింది. 14 ఏళ్ళు అనేది ఒక వయస్సే కాదు. కానీ ఉద్యమవీరులకు వయస్సుతో సంబంధం లేదు. తన హృదయంలో నాటి నుంచీ ఉద్యమజ్వాల ప్రజ్వలించ సాగింది. ఆ రోజే తాను సంకల్పించుకున్నాడు. రెండు వేలమంది తన తోటి భారతీయులను చంపిన డైయ్యర్‌ను తాను ఊరికే వదిలిపెట్టేది లేదు. ఇక తన ఉథమ్‌సింగ్ తక్కిన జీవితం అంతటినీ డైయ్యర్‌ను చంపడం అనే ఉద్దేశం కోసమే కేటాయించాడు.


డైయ్యర్‌ను చంపినపుడే తను జీవితానికి సార్థకత అని భావించాడు. 14 ఏళ్ళ వయసులో ఈ దారుణ ఘటన జరిగిన చోటే ఉన్న ఉథమ్‌సింగ్. డైయ్యర్ అరాచకానికి బలి అయిన ఒక్కోశవాన్ని తీసి ప్రక్కకు పేరుస్తూ ఉండేవాడు తరువాత ఆ శవాలను నెమ్మదిగా భయటకు తీసుకువెళ్ళేవాడు. 14 ఏళ్ళ వయసుగల ఆ

పిల్లవాడు హఠాత్తుగా జరిగిన ఈ సంఘటనలో ఇలా స్పందించాడంటే తన మేధా సంపత్తు ఎటువంటిదో అర్థం చేసుకోవచ్చు 14 ఏళ్ళ వయసున్న బాలుడు మనదేశంలో ఎంతటి మహోన్నతమైన ఉద్యమకారుడు కాగలడో ఈ సంఘటన తెలియజేస్తుంది. ఈ కాల్చివేత జరిగిన మీదట, అమృత్ సర్ నగరమంతా ఆంగ్లేయుల భానిసత్వంలోకి జారిపోయింది. ఆంగ్లేయ ప్రభుత్వం అంతటితో ఆగిపోలేదు. అక్కడ సమావేశంలో పాల్గొని ప్రాణాలతో బయటపడ్డవారందరినీ మోచేతులు నేలకాన్చి రోడ్డుపై ఈడ్చుకెళ్ళమని ఆంగ్లేయ ప్రభుత్వం ఆర్డరు ఇచ్చింది. డైయ్యర్ చేసిన అరాచకాలు అంతటితో ఆగలేదు తన తూటాలకు బలి కాని ఉధ్యమ వీరులందరినీ అమృత్‌సర్ వీధులలో దారుణంగా ఈడ్చుకెళ్ళాడు. వారిని బలవంతంగా మోచేతులను నేలకాన్చి అటువంటి నీచుడైన డైయ్యర్‌ను చంపే బాధ్యతను ఉథమ్‌సింగ్ తన భుజాలపై కెత్తుకున్నాడు. 14 ఏళ్ళ వయస్సులో ఈ దారుణమైన ఘటనను చూసిన యుకుడు మనసులో నిరంతరం ఒకే సంకల్పం చెలరేగుతూ ఉండేది. డైయ్యర్‌ను హతమార్చాలని. ఆ ఒకే ఒక్క ఉద్దేశ్యానికి ఆ జీవితం అంకితం చేశాడు. తాను పెరిగిపెద్దయిన తరువాత యువకుడైన తరువాత కొంతకాలం ఉద్యోగం కూడా చేశాడు. కేవలం తన ఉద్దేశ్యాన్ని నెరవేర్చుకోవటానికి భారతదేశంలో ఉద్యోగం చేశాడు. వడ్రంగి పనిచేస్తూ కొంతధనం సంపాదించాడు. ఆ డబ్బుతో తను నేరుగా లండన్ వెళ్ళాడు. లండన్ వెళ్ళిన తరువాత తాను రివాల్వర్ కొనవలసి ఉండింది. రివాల్వర్ కొనడానికి తన దగ్గర డబ్బులు లేవు. అందుకోసం అని తను లండన్ ఒక హోటల్‌లో నౌకరుగా పనిచేశాడు. అలా నౌకరుగా పనిచేసి కూడబెట్టిన ధనంతో ఒక రివాల్వర్ కొన్నాడు. రివాల్వర్ కొన్న తరువాత ఉథమ్‌సింగ్ డైయ్యర్ అడ్రస్సు తెలుసుకున్నాడు. ఇక్కడి కాల్చి వేత ఉదంతం జరిగిన తరువాత డైయ్యర్‌ను ఇంగ్లాండ్‌కు వెనుకకు పంపించడం జరిగింది. అలా తిరిగి డైయ్యర్ తిరిగి లండన్ వెళ్ళాడు. ఉథమ్‌సింగ్ కూడా. డైయ్యర్ వెనుకనే లండన్ చేరుకున్నారు. లండన్‌లో డైయ్యర్ ఇంటికోసం వెతికాడు డైయ్యర్ ఉండే చోటును తెలుసుకున్నాడు. ఉథమ్‌సింగ్ కావాలనుకుంటే డైయ్యర్‌ను తన ఇంటిలోనే చంపివేసేవాడు. ఎందుకంటే తన జేబులో రివాల్వర్ ఉంది. ఎదురుగా డైయ్యర్ ఉన్నాడు కానీ ఎలాగైతే భారతదేశంలో వేలమంది నడుమ తను తన

భారతీయ సోదరులను చంపాడు. అదేవిధంగా అందరి మధ్యనే డైయ్యర్‌ను గడ్డి కరిపించాలని భావించాడు. తరువాత ఆంగ్లేయ ప్రభుత్వం డైయ్యర్‌ను సత్కరిస్తూ పెద్ద సభ ఏర్పాటు చేసింది. భారతీయ ఉద్యమవీరులను తూటాలతో దారుణంగా అణచివేసిన కారణంగాను డైయ్యర్‌ను సత్కరించడం జరుగుతుంది. బిరుదులు ఇవ్వసాగారు. ప్రభుత్వం తరపున సత్కరించసాగారు. డైయ్యర్ పై వేసిన కేసులు కూడా కొట్టివేశారు. ఆ దావాను కొట్టివేయడం వెనుక ఆంగ్లేయులు చూపిన కారణం ఏమిటంటే డైయ్యర్‌కు చంపే అధికారం ఇవ్వబడింది. అంటే జనులను ఇష్టం వచ్చినట్లు విచక్షణారహితంగా తుపాకీతో పేల్చే అధికారం డైయ్యర్‌కు ఉంది. కానీ తనచేతిలో చనిపోయే వారికి మాత్రం డైయ్యర్‌చేతి నుంచి తప్పించుకునే అధికారం ఏ మాత్రం లేదు. ఇదే వాదనతో డైయ్యర్‌ను ఆ కేసునుండి విడిపించడం జరిగింది. డైయ్యర్‌కు ఏ శిక్ష పడలేదు. డైయ్యర్‌ను విడిచిపెట్టారు.

తరువాత ఆంగ్లేయ ప్రభుత్వం తనను సత్కరించాలని అనుకుంది. లండన్‌లో ఒకరోజు ఒక ముఖ్య స్థానంలో డైయ్యర్ సన్మాన సభ జరుగుతుంది. అక్కడికే ఉథమ్‌సింగ్ కూడా వెళ్ళాడు. అక్కడే కూర్చుని చూస్తూ ఉన్నాడు. ఆ సన్మాన సభలో డైయ్యర్‌ను ప్రశంసిస్తూ పాటలు పాడుతున్నారు. డైయ్యర్‌ను ప్రశంసిస్తూ 2 వేలమంది భారతీయ ఉధ్యమకారులను చంపినందుకు గాను అతనిని గొప్ప ధైర్యవంతుడని సాహసం చేశాడని పొగుడుతున్నారు. అది చూసి ఉథమ్‌సింగ్ తట్టుకోలేపోయాడు ప్రేక్షకుల మధ్య నుంచి వచ్చి వేదిక దగ్గరకు వచ్చాడు. జేబులో నుంచి రివాల్వర్‌ను తీసి సూటిగా డ్రైయర్ పై కాల్పులు జరిపాడు. ఉథమ్‌సింగ్ కాల్పులకు డైయ్యర్ అక్కడికక్కడే కుప్పకూలాడు. ఉథమ్‌సింగ్ కాల్పులకు డైయ్యర్ అక్కడికక్కడే చనిపోవడంతో ఉథమ్‌సింగ్ తన చేతిలోని రివాల్వర్‌ను అక్కడే పడవేసి పోలీసుతో ఇక నన్ను మీరు అదుపులోకి తీసుకోండి. అని చెప్పాడు. మీ ఇష్టం వచ్చిన న్యాయస్థానానికి తీసుకుపోండి. అని చెప్పాడు. అది చూసిపోలీసు అధికారులు ఆశ్చర్యపోయారు. మొదట్లో వాళ్ళు సాహసించలేకపోయారు. అయితే ఉథమ్‌సింగ్ తన చేతిలోని రివాల్వర్‌ను ప్రక్కన పడేసిన వెంటనే ఆ పోలీస్ అధికారి తనకు సంకెళ్ళు వేశాడు.

తనను న్యాయస్థానానికి తీసుకెళ్ళినప్పుడు న్యాయమూర్తి, ఉథమ్‌సింగ్‌ను ప్రశ్నించాడు. డైయ్యర్‌ను చంపిన తరువాత నువ్వు కావాలంటే తప్పించుకుపోవచ్చు. అయినా నువ్వు అందుకు ప్రయత్నించకపోవటానికి కారణం ఏమిటి అని ప్రశ్నించారు. అందుకు ఉథమ్‌సింగ్ ఇలా అన్నాడు. నేను భారతదేశంలో పారిపోవడమంటే తెలియని వీరుడుని మేము తూటాలకు ఛాతీ చూపించి ఎదుర్కొంటామేగానీ వెను తిరిగి పారిపోతూ తూటాలకు బలికావడం మా చరిత్రలో లేదు **నేనుపుట్టిన పుణ్యభూమిలో వెన్ను చూపి పారిపోవడం అన్నది తెలియదు.** పిరికిపందలే అలా చేస్తారు. న్యాయమూర్తి మరొక మాట అన్నాడు. ఉథమ్‌సింగ్ నీవు పారిపోయి పారిపోయి భారతదేశానికి చేరుకుంటే నీవంటి ఎంతో మంది ఉథమ్‌సింగ్‌లను తయారుచేయగలిగే వాడివి కథ, ఈ మాటలకు ఉథమ్‌సింగ్ మీరు అందుకు చింతించనవసరం లేదు. మీరు ఏ రోజైతే నన్ను ఉరికంభం ఎక్కిస్తారో అదే రోజు భారతదేశంలో కొన్ని వేల మంది ఉథమ్‌సింగ్‌లు పుట్టుకొస్తారు. అందుకే నేను పారిపోను. నేను పిరికివాడిని కాను నేను మీదేశంలో ఉరికంబం ఎక్కుతాను. ఆనందంగా ఉరికంబం ఎక్కుతాను. ఎందుకంటే నా జీవితంలో వెనుక వున్న ఏకైక లక్ష్యం నెరవేరింది. ఆ న్యాయ స్థానంలో వాదోపవాదాలు జరిగాయి. ఉథమ్‌సింగ్‌కు ఉరి శిక్ష పడింది. **ఉథమ్‌సింగ్‌కు** వేసిన ఉరి శిక్ష **గురించి ఇలా చెప్పుకుంటారు. ఉరి కంబంపై ఉరితాడును స్వయంగా తనే మెడకు తగిలించుకున్నాడు.** మరొక తలారి ఎవరూ తన మెడకు ఉరిత్రాడు బిగించవలసిన అవసరం లేదు. ఉథమ్‌సింగ్ తానే మెడకు ఉరితాడు తగిలించుకున్నాడు. భారత మాతకు జై అంటూ అమరవీరుడు అయ్యాడు.


ఉథమ్‌సింగ్

అటువంటి ఉద్యమవీరుడిని పుట్టించిన **"పుణ్యభూమి అమృత్‌సర్"** అటువంటి ఉద్యమ వీరుడిని తయారు చేసిన **"పుణ్యభూమి జలియన్ వాలాభాగ్"** అటువంటి ఉద్యమ వీరుల పుణ్యభూమిపై, ఆ అపవిత్రమైన రాణి అడుగులు పడితే అది భారతదేశానికి

ఎంతో దురదృష్టకరం ఎంతో సిగ్గుచేటు నేటి వార్తా పత్రికలో కార్యక్రమం ప్రచురించబడింది. రాణీ గారు భారతదేశంలో అమృత్‌సర్‌కు వెళ్ళనున్నారని ఎక్కడైతే భారతీయ ఉద్యమవీరులను నిరాయుధులను చేసి ఎటువంటి హెచ్చరికా లేకుండా దారుణంగా చంపారో అదే జలియన్ వాలాభాగ్‌కు వెళుతున్నారని అదేచోట బ్రిటీష్ రాణి అడుగుపడటం అంటే అది భారతీయులకు సిగ్గుచేటు భారతీయ పౌరుషానికి అది ఒక సవాలు వంటిది. భారతీయ నవ యువకులకు ఇదొక సవాలు భారతదేశంలో సామ్రాజ్య వాదానికి అంకురార్పణ చేసిన దేశానికి ప్రతి నిధి అయిన ఆ రాణి అదే సామ్రాజ్యవాధానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ఉధ్యమవీరులపై కాల్పులు జరిపి రెండువేల మందిని పొట్టనబెట్టుకుని ఆ అమరవీరుల రక్తంతో తడిసిన ఆ భూమిని సందర్శించటానికి వెళుతూ వున్నది అంటే. ఇంత కంటే తలదించుకోవలసిన పరిస్థితి మరేమి ఉంటుంది.

అదీ ఈ సిగ్గుమాలిన పనిని తలపెట్టినదెవరు, స్వయంగా భారతదేశపు ప్రభుత్వమే. రాణిని పిలుచుకొచ్చిన దెవరు, మన దేశాన్ని పరిపాలిస్తున్న ప్రభుత్వాలే, ఇదే రాణినీ ఆంగ్లేయులను పిలుచుకురావటానికి 1996లో అక్టోబర్ నెలలో భారతదేశ ఆర్థికమంత్రి వెళ్ళారు. అతని పేరే చిదంబరం, ఈ చిదంబరం 1996 అక్టోబర్ మాసంలో లండన్ వెళ్లాడు. అక్టోబర్ రెండవ తేదీన తను ఒక పత్రికా సమావేశం ఏర్పాటు చేశాడు. ఆ విలేకరుల సమావేశంలో చిదంబరం ఇలా అన్నాడు. ఆంగ్లేయులు మరియూ ఈస్టిండియా కంపెనీ భారతదేశాన్ని రెండు వందల సంవత్సరాలుగా ఊడిగం చేయించటానికి వచ్చాయి. అలాగే భారతదేశాన్ని రెండు వందల ఏళ్ళు దారుణంగా దోచుకున్నాయి. నేను మీకు మళ్ళీ ఆహ్వానం పలకటానికి వచ్చాను. మీరు తిరిగి మా దేశానికి రండి మరొక రెండు వందల సంవత్సరాల పాటు మా దేశాన్ని సమూలంగా దోచుకోండి. ఇలా సిగ్గులేకుండా 1996 అక్టోబర్‌లో మనదేశ ఆర్థిక మంత్రే స్వయంగా వారిని పిలిచాడు. ఆ ఆహ్వానాన్ని మన్నించే రాణీ మన దేశానికి వచ్చింది.

ఇంగ్లాండ్ రాణి భారతదేశానికి రావటాన్ని సరిక్రొత్త బానిసత్వం భారతదేశంలోకి వచ్చినట్లుగా భావించవచ్చు. రాణి ఒక్కరే రావటంలేదు. ఆమెతో


పాటుగా బ్రిటన్‌కు చెందిన పెద్దపెద్ద అధికారులందరూ వస్తున్నారు. ఎలాగైతే మొదట్లో ఈస్టిండియా కంపెనీ వచ్చిందో ఆ కంపెనీ అధికారులు వచ్చారో ఎలాగైతే వారు భారతదేశం అంతటా ఆర్థిక సామ్రాజ్యాన్ని స్థాపించారో అలాగే నేడు కూడా రాణీగారు వస్తున్నారు. వారి అధికారులందరూ వస్తున్నారు. బ్రిటన్‌కు చెందిన ఆ బహుళ జాతీయ సంస్థల అధికారులందరూ భారతదేశానికి చెందిన సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకోవటానికి వస్తున్నారు. ఇక భారతదేశానికి చెందిన ప్రభుత్వాలు ఆ రాణీగారికి వంధనాలర్పించి తివాచీలు పరిచి స్వాగతించటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇది స్వతంత్ర్యపు భారతదేశానికీ మాయని ఒక భానిసత్వపుమచ్చ ఒక ప్రక్క మీతో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు పూర్తయ్యాయని స్వతంత్ర భారతదేశం స్వర్ణజయంతి జరుపుకుంటుందని చెప్తున్నారు. మరొక ప్రక్క మనం ఎవరివల్ల భానిసలం అయ్యామో ఎవరికారణంగా మన సుసంపన్నమైన దేశం పేదదేశంగా పరిణమించిందో వారిని స్వాగతించటానికి సన్నాహాల్లో నిమగ్నమై ఉన్నారు.

ఈ సంఘటనని మనం భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు పూర్తయినట్లుగా భావించాలా, లేదా నాటి ఆంగ్లేయ ప్రభుత్వం చేతిలో బానిసత్వంలో మ్రగ్గిన విషయం తిరిగి ప్రయత్నం జరుగుతున్నట్లుగా భావించాలా, ఒకసారి అలా కూడా జరిగింది. ఇదే బ్రిటన్ రాణి రెండు సంవత్సరాల క్రితం 1995లో న్యూజిలాండ్ పర్యటించటానికని వెళ్ళింది. న్యూజిలాండ్‌కు రాణి ఎందుకు వెళ్ళింది. ఒక కాలంలో ఆంగ్లేయులు భారతదేశాన్ని భానిసలుగా చేసి పాలించినట్లుగానే న్యూజిలాండ్‌ను క్ూడా భానిసలను చేసి పాలించారు. 1863లో ఆంగ్లేయులు న్యూజిలాండ్‌ను ఆక్రమించుకున్నారు. 1863 లో తరతరాలుగా న్యూజిలాండ్‌లో నివసిస్తూ వస్తున్న మావోరీ తెగకు చెందిన వారిని ఇదే ఆంగ్లేయులు లక్షల సంఖ్యలో ఊచకోత కోశారు. వాస్తవంగా అక్కడివారైన మావోరీ తెగవారిని లక్షలమందిని ఊచకోత కోసి, మిగిలిన వారిని క్రిస్టియన్లుగా మార్చారు. క్రైస్తవులుగా మార్చారు. ఆ తరువాత ఆంగ్లేయులు న్యూజిలాండ్‌పై ఎన్నో ఏళ్ళపాటు పరిపాలన కొనసాగించారు. తరువాత న్యూజిలాండ్ స్వాతంత్ర్యాన్ని పొందింది. ఆ తరువాత


1995లో ఇదే రాణి అక్కడ పర్యటించటానికని వెళ్ళింది. ఆ సందర్భంగా మావోరీ జాతికి చెందిన వేల సంఖ్యలోని జనులు వెలింగ్‌టన్ విమానాశ్రయాన్ని



ఉద్యమ వీరులను మోచేతులపై ఈడ్చుకువెళ్ళిన డయ్యర్



జలియన్ వాలాభాగ్ గోడలపైన ఆనాటి కాల్పుల్లో తూటాల గుర్తులు



ఇప్పుడు జలియన్ వాలాభాగ్

చుట్టుముట్టారు. వారు ఆ రాణిని తమదేశంలోకి అనుమతించలేదు. న్యూజిలాండ్‌ను బానిసదేశంగా మార్చి సర్వనాశనం చేసినది ఇదే ఆంగ్లేయులు. కారణం 1863 నాటి ఆ పరిస్థితులు తిరిగి మీ మనసుల్లో మొదలవటం మాకిష్టంలేదు. ఇలావారు ఆమెపై వొత్తిడిలిచ్చారు. చివరికి ఆమె క్షమించమని అడుగువలసివచ్చింది. అయినా వారు సమ్మతించలేదు.

మీకు బహుశా ఈరోజు వార్తా పత్రిక చదివితే మీకు తెలిసిఉంటుంది. పాకిస్థాన్‌లో కూడా కలకలం చెలరేగింది. ఈ రోజువార్తా పత్రికల్లోని ప్రధానమైన వార్త ఏమిటంటే పాకిస్థాన్‌కు చెందిన గొప్ప గొప్ప మౌల్వీలందరూ గొప్ప గొప్ప ధర్మాది కారులందరూ నవాజ్ షరీఫ్ ప్రభుత్వం పై ఎంత ఒత్తిడి తీసికొచ్చారంటే ఆయన పొరపాటునకూడా రాణిని తమ దేశానికి అనుమతించవద్దని తెలియజేశారు. ఎందుకంటే ఎలిజిబెత్ పర్యటనలో పాకిస్థాన్‌ను సందర్శించటం కూడా ఒక భాగం. భారతదేశాన్ని సందర్శించిన తరువాత ఆమె పాకిస్తాన్ వెళ్ళవలసి ఉంది. దానితో పాకిస్తాన్‌లో ఇప్పటినుంచే ప్రజలు నిరసన తెలియజేయటం మొదలుపెట్టారు. నిన్న కరాచీలోనూ ఫైజల్‌బాద్‌లోనూ లాహోర్‌లోనూ భారీ ప్రదర్శనలు జరిగాయి. ఇక అక్కడి ప్రభుత్వంపై అక్కడి ప్రజలు ఎంతటి వొత్తిడిని తీసుకువచ్చారంటే బహుశా వీరు ఆ దేశంలోకి చొరబడే సాహసం చేయలేరు. తక్కిన ప్రపంచ దేశాలన్నిటిలోనూ ఇటువంటి వాటికి వ్యతిరేకత పెల్లుబుకుతోంది. సమస్త భారతదేశం మాత్రం చేతలుడిగి కూర్చుని ఉంది.

మా ఆజాదీబచావ్ ఆంధోళన తరపున స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకునే మా ఉద్యమం తరపున వేలమంది కార్యకర్తలు గత మాసం 26వ తేదీన బ్రిటీష్ హైకమీషన్ ఎదురుగా ఒక భారీనిరసన ప్రదర్శనను నిర్వహించారు. పోయిన నెల 26వ తేదీన మా కార్యకర్తలు నిర్వహించిన ఈ నిరసన ప్రదర్శన ఒకే ఉద్దేశ్యంతో ముందుకునడిచింది. బ్రిటన్ రాణి ఎలిజిబెత్‌ను భారతదేశానికి పంపించవద్దని మేము బ్రిటన్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. మీరు రాణిని భారతదేశానికి ఆహ్వానించవలసిన అవసరమే లేదు. అంతేకాదు. కానీ మన భారతప్రభుత్వం ఆ నిరసన ప్రదర్శన చేస్తున్న వారిపై లాఠీచార్జిచేయటమే కాదు.

వారిని అరెస్ట్ కూడా చేసింది. మా కార్యకర్తలను అరెస్ట్ చేసి జైళ్ళలో పెట్టారు. అంటే మనదేశంలో, మన దేశం గురించి మాట్లాడితే మనదేశ పరువు ప్రతిష్టలగురించి మనం మాట్లాడితే మావంటి వారిపైన లాఠీ చార్జ్‌లు జరుగుతాయి. మావంటి వారిని జైళ్ళలో వేస్తారు. అరెస్ట్ చేసి కేసులు పెడతారు. మరోవైపు మనదేశాన్ని భానిసత్వంలోకి నెట్టినవారిని మన భానిసత్వాన్ని గుర్తుకుతేవడానికి వస్తున్నవారిని సాదరంగా ఆహ్వానించే కార్యక్రమాలలో ప్రభుత్వం అంతా నిమగ్నమై ఉంది.

మీరు ఒక్క సారి ఆలోచించండి. ఈ ప్రభుత్వం మనందరిదీనా లేదా రాణీ ఎలిజిబెత్ ఆంగ్లేయులకు సంబంధించినదా స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు అయినా మనదేశంలో మన ప్రభుత్వమే కొనసాగుతుందని నాకైతే అనిపించటంలేదు. ఈ ప్రభుత్వాలన్నీ భారతదేశాన్ని 250-300 ఏళ్ళపాటు భానిసత్వపు చీకట్లలోకి నెట్టిన వారికోసం పనిచేస్తున్నాయా ఈ రోజు కూడా నేను ఇక్కడ బొంబాయిలో ఉన్నప్పటికీ మా వందలాది కార్యకర్తలు ఢిల్లీలో ఉన్నారు. డిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద రోజంతా నిరాహార దీక్షను చేపట్టారు. వారు ప్రాయశ్చిత్తానికి ప్రతీకగా ఉపవాస ధీక్షను పాటిస్తున్నారు. వారి మౌనవ్రతం ఉపవాస దీక్ష వెనుక ఉద్దేశ్యం, దేశమంతా మేలుకోవాలని గాఢ నిద్రలో మునిగి ఉన్నాం మనం. మన అలసత్వానికి అంతులేకుండా పోయింది. దేశంలో ఎక్కడా చైతన్యమే కనిపించడం లేదు. దేశమంతా స్థబ్దంగా చైతన్యవిహీనంగా ఈ వార్తలను చూస్తూవుంది. మనకంటే ఆ పాకిస్తానీయులే మేలు, రాణిరావటానికి మునుపే ఇంతటి కల్లోలాన్ని పుట్టించారు. మనకంటే న్యూజిలాండ్ ప్రజలు ఎంతో నయం, వారందరూ కలిసి కట్టుగా రాణీగారి రాకను ఎయిర్ పోర్టులోనే ఆపి వేశారు. కానీ మన భారతీయులలో మాత్రం అశువులు ఆరిపోయాయి. మనం ఇంకా భానిసత్వంలో మునిగి ఉన్నామనటానికి ఇంతకుమించిన రుజువు మరొకటిలేదు.

దేశమంతా ఈ విషయాన్ని గురించి అసలు ఆలోచించడమేలేదు. ఏ రాజకీయ పార్టీ కూడా ఈవిషయాన్ని ప్రధానాంశంగా లేవనెత్తలేదు. రాణి వస్తున్నప్పటికీ భారతదేశం నుండి ఏ రాజకీయ పార్టీకూడా ఏవిధమైన ప్రకటనా

వెలువడలేదు. తమను తాము భారతీయ సంరక్షకులం అని చెప్పుకునే తాము జాతీయ పార్టీలం అని చెప్పుకునే పార్టీలనుంచి సరియైన ప్రకటన కోసం ఎదురు చూస్తున్నాను. కొన్ని పార్టీలయితే ఏకంగాదేశాన్ని అమ్మకానికి పెట్టాయి. కానీ ఈ దేశంలో మరికొన్ని పార్టీలు మాత్రం మేము భారతీయ సంస్కృతిని గౌరవించే వాళ్ళమని చెప్పుకుంటున్నాయి. మేము భారతీయ సమాజాన్ని సంరక్షించటానికి పోరాడే వారమని చెప్పుకుంటున్నాయి. భారతీయ ధర్మానికి మేమూ ప్రతినిధులం అని చెప్పుకుంటున్నాయి. హైందవ ధర్మానికి మేము ప్రతి నిధులం అని చెప్పుకుంటున్నాయి. అటువంటి పార్టీలన్నీ నోరు మెదపకుండా చూస్తూకూర్చున్నాయి. రాణి పర్యటనకు వ్యతిరేకంగా ఒక్కరి నుంచి ఒక్క ప్రకటన కూడా రాలేదు. మీ పట్ల ఎంత భారీస్థాయిలో మోసం జరుగుతుందో గుర్తించండి.

భారతీయ సంస్కృతిని పట్టించుకోనివాళ్ళు హైందవ ధర్మాన్ని లెక్కచేయనివాళ్ళ గురించి ఎలాగూ మాట్లాడి ఉపయోగంలేదు. కానీ భారతీయ సంస్కృతికి ప్రతినిధులం అని చెప్పుకునేవాళ్ళు కూడా వెలువడలేదంటే ఏమిటి దీని అర్థం వాళ్ళు కూడా భానిసలైపోయారు. వారు చూపించే దంతాలు వేరు. వారు తినడానికి ఉపయోగించేదంతాలు వేరు, వారికీ భారతదేశంలోని ఇతర పార్టీల వారికీ ఏ విధమైన తేడా లేదు ఎంతకాలమైతే మీరు మనదేశంలో హైందవ ధర్మాన్ని రక్షించే పార్టీలు ఉన్నాయని భారతీయ సంస్కృతిని పరిరక్షించటానికి పూనుకునే పార్టీలు ఉన్నాయనే అపోహలో ఎంతకాలం ఉంటారో అంతకాలం మీరు భారతదేశానికి ఎటువంటి మేలు చేయలేకపోగా భారతదేశ నాశనానికే కారకులౌతారు. మావంటి వారికి ఇటువంటి అపోహ ఉండి ఉండకపోతే బహుశామేము ఇంతకంటే భారీ ఏర్పాట్లు చేసుకునే వాళ్ళం రాణీ భారతదేశానికి వస్తుందన్న వార్త వినగానే హైందవ సంస్కృతిని గౌరవించే వారందరూ భారతీయ పరిరక్షణకు పాటుపడేవారందరూ ముక్తకంఠంతో నిరసన తెలియజేస్తారని మేమూ ఆశించాం. కానీ అందుకోసం ఏపార్టీ ముందుకు రాలేదు.

మనల్ని ఏస్థాయిలో మోసం చేస్తున్నారో మీరే గమనించండి. జీవితాంతం హైందవ ధర్మాన్ని భారతీయ సంస్కృతిని గురించి మాట్లాడినవాళ్ళు, జీవితాంతం

గురించి మాట్లాడిన వారు జీవితాంతం భారతదేశం యొక్క సార్వభౌమత్వం, గురించి భారతీయుల మధ్య సామరస్యం గురించి మాట్లాడినవాళ్ళు, వారందరి ముఖాలు ఒక్కసారి పరికించి చూడండి. వాళ్ళు మౌనంగా నిలబడి ఉన్నారు. నాడుధృతరాష్ట్రుడు మౌనంగా కూర్చున్నట్లే మీరూ నేడు మౌనంగా కూర్చున్నారు. మహాభారతంలోని సంఘటన నేడు నేను మన దేశంలో చూస్తున్నాను. మహాభారతకాలంలో కూడా గొప్ప గొప్ప జ్ఞానులుఉన్నారు. మహా మహామేధావులు ఉన్నారు. అయితే వారంతా నాడు కౌరవసభలో నోటికితాళాలు వేసుకు కూర్చున్నారు. వారికళ్ళ ఎదుటనే ద్రౌపది దేవికి వస్త్రాపహరణం జరుగుతుంటే వారి కంట్టెదుటనే ఒక మహిళ అభిమానం నేల రాచుకుపోతుంటే వారి కళ్ళముందే దేశమంతటి మన ఆత్మగౌరవం అడుగంటి పోతుంది. అయినా వారంతా మౌనంగా కూర్చున్నారు. మౌనంగా కూర్చున్న వారిని చరిత్ర ఎప్పుటికీ క్షమించదు. మౌనంగా ఉన్న ధృతరాష్ట్రుడు అంతకంతా అనుభవించవలసి వచ్చింది. మౌనంగా ఉన్న ద్రోణుడికి తగిన ఫలమేదక్కింది. మౌనంగా ఉన్న కృపాచార్యుడు తాను చేసిన తప్పువల్ల తనకు వచ్చిన దుష్ఫలితం నుంచి తప్పించుకోలేకపోయాడు. నేడు కూడా భారతీయ సంస్కృతిపైన రాణితో జరుగుతున్న ఆ కృత్యాన్ని ప్రేక్షకుల్లా చూస్తున్న అందరూ తమ తమ తప్పిదాలను అనుభవించవలసి వస్తుంది. నేడు కాకపోతే దాని ఫలితం ఏడాది తరువాత రావచ్చు. రెండేళ్ళ తరువాత రావచ్చు. 5 ఏళ్ళ తరువాత రావచ్చు. ఎప్పటికైనా నేటి వారి ఉదాసీనతలకు తలదించుకోవలసి వస్తుంది. భారతీయులంతా వీరిని నిలదిస్తారు. భారతీయులంతా వీరిని నిలదీసినపుడు వారి దగ్గర సమాధానమే ఉండదు. ఆరోజు వీరికి కూడా ధృతరాష్టునికి పట్టిన గతే పడుతుంది. ద్రోణుడుకి పట్టినగతే పడుతుంది. కృపాచార్యునికి పట్టిన గతేపడుతుంది. ఈ రాణి భారతదేశానికి రావటం ఒక పెను ప్రమాదాన్ని సూచిస్తుంది.

మన ఖద్దరు

మనము ధరించే వస్త్రాల విషయంలో కూడా జాగ్రత్త వహించాలి. భారతదేశంలో అమ్ముడు అవుతున్న వస్త్రాలలో కేవలం ఒక్కశాతం మాత్రమే ఖద్దరు వస్త్రాలు ఉన్నాయి. ఒకే ఒక్క శాతం .99 శాతం వస్త్రాలు సింథటిక్ వస్త్రాలు అమ్ముడు అవుతున్నాయి. ఇంపోర్టెడ్‌యాన్ ద్వారా తయారుచేయబడిన వస్త్రాలు ఒక్కశాతం ఖద్దరు బట్టలు అమ్ముడు పోవటం వల్ల భారతదేశంలో 15 లక్షలమందికి ఉపాధిలభిస్తుంది. నేను కలలు గంటూ ఉంటాను. నూటికి నూరుశాతం ఖద్దరు బట్టలే అమ్ముడు అయినట్లయితే మనదేశంలో 15 కోట్ల మందికి ఉపాధికలిపిస్తుంది. మొత్తం 12 కోట్లమంది నిరుద్యోగులు ఉన్నారని భారతీయ ప్రభుత్వం ప్రకటిస్తుంది. అంటే మనం ఖద్దరువస్త్రాలనే వాడటం ప్రారంభిస్తే 15 కోట్లమందికి ఉపాధిని కల్పించినవారము అవుతాము. కనుక మీరు ఖద్దరు ధరించటానికి మొదటి కారణం 15 కోట్లమందికి ఉపాధికల్పించటం అయితే.

రెండవ కారణం అత్యధికంగా అహింసాయుత పద్దతులలో తయారయ్యే వస్త్రం ఇది ఒక్కటే ఎందుకంటే ప్రత్తి పంటతో దూదిని తీసి దానితో దారం తీసి వస్త్రాన్ని చెయ్యడం అనేది పూర్తిగా అహింసాయుతమైన పద్దతి. మరోవైపు ఈటెరిలీన్, టెరీకాటన్, సింథటిక్, వస్త్రాలు హింసాయుత పద్దతుల్లో తయారుచేయబడుతాయి. కనుక మనసంస్కృతి సంరక్షించబడుతుంది. 15 కోట్లమందికి ఉపాధి లభిస్తుంది. దీనిని మించి మరొక కారణం ఖాదీతో పాటుగా మనం గ్రామాలలో తయారయ్యే కుటీర పరిశ్రమలలో తయారు చేసే వస్తువులను కొనుగోలు చేసినట్లయితే మరొక 15 కోట్ల మందికి మనం ఉపాధికల్పించిన వారం అవుతాము. ఖద్దరు మరియూ గ్రామీణ పరిశ్రమలలో 30 కోట్ల మందికి ఉపాధి కల్పించే సామర్థ్యం ఉన్నది. కనుక మీరూ ఇంటింటా ఖద్దరు వస్త్రాలనే ధరించండి. అయితే ఒకేసారి ఈ మార్పును తేలేకపోవచ్చు. అటువంటి పరిస్థితులలో కనీసం ఒక్క ఖాధీ వస్త్రాన్నైనా తీసుకోండి. మీరు ఖనీసం ఒక్క ఖాదీవస్త్రం ధరించినా కనీసం 50 లక్షల మందికి

ఉపాధిలభిస్తుంది. ఈవిధంగా లక్షలాది మందికి ఉపాధిని కల్పించే అవకాశం మనదేశంలోనే ఉన్నది. మరే దేశంలోనూ లేదు.

చట్టం తన పని తాను

నావంటి ఒక వ్యక్తి ఈ మార్గంలోకి అడుగు పెట్టవలసి వచ్చిందింటే ఇది ఆనందంతో ఎంచుకున్న మార్గం కాదు. దేశంలోని పరిస్థితులు స్థితిగతులు దేశంపై పెరుగుతున్నది. అంతర్జాతీయ వత్తిడి, పెరుగుతున్న భానిసత్వం ముక్కలవుతున్నది సమాజం, బలహీనులవుతున్న జనావళి, పెరుగుత్ను పేదరికం, నిరుద్యోగం ఇవన్నీ నా వంటి ఒక యువకుని అంతర్యాన్ని కలచి వేసిన అంశాలు, ఆవేదనతోటే నేను ఈ పనిని ఎంచుకున్నాను.నా ఆలోచనా విధానం కొద్దిగా భిన్నంగా ఉంటుంది.ఏదైనా సమస్యని గురించి నేను పరిశీలిస్తే ఆ సమస్య యొక్క లోతుల్లోకి వెళటానికి ప్రయత్నిస్తాను. అందుకు కారణం బహుశా నేను విజ్ఞాన శాస్త్రానికి, సాంకేతిక శాస్త్రానికి సంబంధించిన విద్యార్థిని కావడం ఏమో ఈ విధంగా ఏ సమస్య యొక్క పరిష్కారాన్నైనా కనిపెట్టాలంటే ఆ సమస్యకు చెందిన చారిత్రక నేపథ్యం పరిశీలించినంత వరకూ ఆ సమస్య నాకు పూర్తిగా అర్థం కాదు. మనదేశంలో ప్రస్తుతం ఉన్న సమస్యలను కూడా నేను ఇదే దృక్పథంతో అర్థం చేసుకోవటానికి ప్రయత్నించాను. ఈ దేశ సమస్యలను అర్థం చేసుకోవటానికిగాను గత కొన్నేళ్ళుగా నేను దాదాపు 20 వేల దస్తావేజులను సేరించాను. ఇందులో కొన్ని లండన్‌లోని ఇండియా ఆఫీస్ లైబ్రరీకి చెందినవి, బ్రిటీష్ హౌస్ ఆఫ్ కామన్స్‌కు చెందినవి. మరెన్నో ఇతర దేశాల గ్రంధాలయాలు, ప్రాచీన దస్తావేజుల బలపరచే ఆర్కైవ్‌లను స్వీకరించిన దస్తావేజులు కొన్ని భారతదేశానికి చెందిన ఆర్కైవ్‌ల నుంచి సేకరించాను.వాటి ఆధారంగా నాకు కలిగిన అవగాహనలే మీతో పంచుకుంటాను.

నా భావాలు సరియైనవి కావచ్చు లేదా నా భావాలలో లోపాలు ఉండవచ్చు. నా భావాలలో ఏవైనా దోషాలు మీకు గోచరిస్తే దయచేసి వాటిని నాకు తెలియజేసి, నేను సరిదిద్దుకునే అవకాశాన్ని నాకు ఇవ్వమని మిమ్మల్ని అర్థిస్తున్నాను.నేను

చేపట్టగలిగిన ఈ కార్యం దేశ హితం కోసం జరిగే ఒక మహోద్యాయానికి సంబంధించినది. నావల్ల ఏమైనా పొరబాటు జరిగితే దాని ప్రభావం దేశం మీద పడుతుంది. అందుకే నాలోని లోపాలను సరిదిద్దటం మీ భాధ్యత దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. వచ్చి 50 ఏళ్ళు పూర్తయ్యాయి. దేశమంతటా రాజకీయముగా ఒక పండుగ వాతావణం ఏర్పడింది. వాస్తవానికి ఈ దేశము యొక్క ఆత్మ చనిపోయింది. పరిస్థితులు ఎలా ఉన్నాయంటే, మనకు స్వాతంత్ర్యం వచ్చింది, 50 ఏళ్ళు పూర్తయ్యాయి. ఈ దేశం గణతంత్రం అయ్యింది. మన పార్లమెంటులో 1947 అర్ధరాత్రి 12 గంటలకు ఏవిధమైన సన్నివేశాలు జరిగాయో మీరు చూసే ఉంటారు. స్వాతంత్ర్యం వచ్చిన సందర్భముగా గొప్ప ఉత్సవం జరుపుకున్నారు. ఈ దేశంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కూడా ఒక ప్రత్యేకమైన రీతిలో జరుపుకోవడం అలవాటయి పోయింది.

ఉదాహరణకు మనదేశంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకోవటానికి అమెరికాకు చెందిన ఒక సంగీతజ్ఞుడు, యానిని పిలవడం జరిగింది. భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకొవడానికి అమెరికా నుంచి సంగీతజ్ఞుడుని పిలిపించడం నాకేమాత్రం అర్ధంకాని విషయం. ఆ యానీకి భారతదేశ స్వాతంత్ర్యం గురించి ఆ యానీకి ఏమర్ధమవుతుంది. మరొక రోజు పత్రికలో ఒక ప్రకటన చూశాను. భారతదేశంలో స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోవటానికి అమెరికాలోని నాటకాల వాళ్ళని పిలిపిస్తున్నారు అని, ఆ కంపెనీ పేరు పాల్‌టేలర్ కంపెనీ. ఇది భారతదేశంలో 10-12 చోట్ల ప్రదర్శనలిచ్చింది. ఆ పాల్‌టేలర్ నాటకం ద్వారా భారతదేశానికి ఎన్నో విషయాలు తెలియజేయాలని చూశాడు. కానీ తనకు ఝాన్సీలక్ష్మీబాయి ఎవరు ఆమె ఏమి చేసిందో తెలియదు. భారతదేశపు స్వాతంత్ర్యం గురించి ఏదో చెప్పాలనుకునేవాడు నాటకాల ద్వారా, అయితే తన ప్రయత్నం అంతా అమెరికా వాళ్ళు భారతదేశాన్ని ఏ దృష్టితో చూస్తారో అదే దృష్టిపై ఆధారపడి ఉండేది. ఇంకా దురదృష్టకర విషయం ఏమిటంటే భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలన్నీ విదేశీ కంపెనీల ద్వారా నిర్వహింప బడుతున్నాయి. అంటే ఏ విదేశీ కంపెనీల వల్ల మనదేశానికి స్వాతంత్ర్యం దూరం

అయ్యిందో ఏ ఈస్టిండియా అంగ్లేయ కంపెనీల వల్ల మనం బానిసలం అయ్యామో అవే దేశాల కంపెనీలకు మనదేశ స్వాతంత్ర్యం అంటే ఇంత ప్రేమ ఎందుకు పుట్టుకొచ్చింది. టెలివిజన్‌లో రాత్రి పగలు వచ్చే వ్యాపార ప్రకటనలను మీరు గమనిస్తే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న కంపెనీలన్నీ విదేశీ కంపెనీలవే. ఇలా మనదేశాన్ని అపహాస్యానికి గురి చేస్తున్న కొన్ని సంఘటనలు జరుగుతూవున్నాయి. వీటి మధ్యనే కొన్ని నా మనసులోని మాటలు మీకు చెబుతాను.

ఈ స్వాతంత్ర్యం వచ్చిన 50 ఏళ్ళలో మనం ఎక్కడికి చేరుకున్నాం. గత 50 ఏళ్ళలో జరిగినది ఏమిటి? ఇది అర్ధం చేసుకోవాలంటే నావంటి విజ్ఞాన శాస్త్రానికి చెందిన విధ్యార్థి గత 500ల ఏళ్ళుగా భారతదేశం పట్ల జరిగిన సంఘటనలను గ్రహిస్తాడు. గత 500ల సంవత్సరాలలో ఇక్కడ ఏమి జరిగింది అనేది మీకూ అర్ధమైతే ఈ 50 ఏళ్ళలో కూడా ఏం జరిగిందో మీకు తెలుస్తుంది. నేను ఈ వాఖ్యానాన్ని ఒక వాస్తవం పరిచయం చేస్తూ ప్రారంభిస్తున్నాను. అది ఏమిటంటే మన దేశానికి స్వాతంత్ర్యం రాలేదు. ఇది మనం చప్పట్లు చరచవలసిన విషయం కాదు. ఇది నా హృదయంలోని ఆవేదన. మన దేశానికి ఏవిధమైన స్వాతంత్ర్యమూ రాలేదు. ఈ దేశం ఆంగ్లేయుల బానిసత్వంలో ఎంత బానిసత్వంలో ఉందో అదే బానిసత్యంలో ఇప్పుడూ ఉంది. ఇంకా ఒక అడుగు ముందుకు వేసి చెప్పాలంటే ఈ దేశం ప్రస్తుతం ఆంగ్లేయుల బానిసత్వం కంటే ఎక్కువ బానిసత్వంలో ఉన్నది. దేశంలోని విధివిధానాలు గమనిస్తే అలాగే అనిపిస్తుంది.

1813లో లండన్‌హౌస్ అఫ్ కామన్స్‌లో భారతదేశం యొక్క విధివిధానాలను నిర్ణయించే చర్చలో జరిగిన మరో విషయం విల్బర్‌ఫోర్స్, వారి వ్యాపారాల గురించి మాట్లాడేటప్పుడు అంటాడు. భారతదేశంలోని ముడి సరుకు ఏదైతే ఉందో నూలుకు చెందినది, గనులలో దొరికేది ఇలాంటి ముడిసరుకు పైసా ఖర్చు లేకుండా మనకు రావాలి అని అన్నాడు. ఈ చర్చ ముగింపు దశకు వచ్చే సరికి ఈ చర్చలోని అంశాలు కార్యాచరణకు వచ్చే విధంగా విధివిధానాలు రూపొందించబడుతున్నాయి. అందులో మొదటి పాలసీ ఏమిటీ ఈ ఈస్టిండియా కంపెనీకి, చార్టర్. అధికార పత్రాన్ని జారీ చేయడం జరిగింది. ఈ కంపెనీ

మన దగ్గరకు వచ్చినపుడు, 20 సం.రాలకు సరిపడా చార్టర్ దానికి ఇవ్వబడుతూ ఉండేది. మొదటి చార్టర్ 1601లో ఇవ్వబడింది. రెండవ చార్టర్ 1621లో ఇవ్వబడింది. ఇలా 20 సం.రాలకు ఒకసారి చార్టర్ జారీచేయబడుతూ వుండేది. చార్టర్ అంటే అధికార పత్రం ఈ విధంగా 1813లో ఈ చర్చ ముగింపుకు వచ్చేసరికి కామన్స్ సభ తరపున ఈస్టిండియా కంపునీకి ఒక ప్రత్యేక అధికార పత్రం ఇవ్వబడింది. అదే చార్టర్ అఫ్ ఫ్రీటేడ్, స్వేచ్ఛా వాణిజ్యానికి చెందిన అధికార పత్రం, ఈ అంశం మీద ప్రతేకించి దృష్టి పెట్టాలి.

ఈ స్వేచ్ఛా వాణిజ్యం అన్న పదం క్రొత్తది ఏమీ కాదు. ఇది 200-300 సం.రాల క్రితానిదే మీరు ఈ మధ్య వార్తాపత్రికల్లో చదువుతూ వుంటారు. ఉదారీకరణ జరుగుతుందీ ప్రపంచీకరణ జరుగుతుందీ అని ఎందుకు జరుగుతున్నాయి. అవి స్వేచ్ఛా వాణిజ్యం కోసమే జరుగుతున్నాయి. అవి ఇదే స్వేచ్ఛా వాణిజ్యాన్ని మనదేశంలో ఆంగ్లేయులు కూడా సాగించారు. ఆంగ్లేయుల ప్రభుత్వం మనకు వచ్చింది 1858లో అప్పటి దాకా ఈస్టిండియా కంపెనీ ప్రభుత్వమే నడిచింది. వీరే మన మీద చట్టాలను విధించేవారు. మనల్ని నాశనం చెయ్యటానికి, మనదేశంలో వస్తువులు తయారు చేస్తే దానికి పన్ను, ఆ వస్తువు బజారులో అమ్ముకుంటే అమ్మకం పన్ను అమ్మగా వచ్చిన లాభాలపై ఆదాయపన్ను విదేశాల నుంచి వచ్చే వారి ఏ వస్తువులకు ఎటువంటి పన్నులు వేయరు. ఇంతే కాక మనదేశంలోని వస్తువులు రవాణాపై కూడా పన్ను విధించింది. అంతే కాక ఈ కంపెనీ ప్రభుత్వం అక్కడక్కడ వంతెనలు నిర్మించేది. ఆ వంతెన మీదుగా మీరు సరుకు రవాణా చేసేటట్లయితే అందుకు మీరు పన్ను చెల్లించ వలసి వుంటుంది. దీనికి పెట్టిన పేరు టోల్‌ట్యాక్స్.

ఇలా కంపెనీ ప్రభుత్వం ఎన్ని పన్నులు విధించింది. సెంట్రల్‌ఎక్సైజ్ ట్యాక్స్, సేల్స్‌ట్యాక్స్, ఇన్‌కంట్యాక్స్, టోల్‌ట్యాక్స్ మరియూ ఆక్టాయిడ్‌టాక్స్, ఆంగ్లేయులు మనదేశ పారిశ్రామిక వ్యాపారులపై ఇన్ని రకాల టాక్సులు వెయ్యటానికి కారణం మనదేశ పారిశ్రామిక వేత్తలందరూ రోడ్డున పడాలని మరో ప్రక్క బ్రిటన్ నుంచి వచ్చిన అన్నింటిపైనా అన్నిరకాల సుంకాలను

ఎత్తివేయటం జరిగింది. ఇలా మన వ్యాపారులపైన వేసిన పన్నులు మొత్తం ఎంత అని చూస్తే అప్పట్లో ప్రతి వంద రూపాయల మీద అన్ని రకాల ట్యాక్సులు కలిపి 127 రూపాయలు అయ్యేది. ఇక మన వారి పరిస్థితి ఏమిటి? ఈ విషయం మీద హౌస్ ఆఫ్ కామన్స్‌లో చర్చవస్తే ఒక యం.పి. అన్నాడు ఇలా వంద రూపాయల మీద 127 రూపాయలను పన్ను వేస్తే ఆ వ్యాపారులు నాశనం అయిపోతారు కదా అని, దానికి వారు మనకు కావలసినది అదే కదా అన్నారు. మరొకరు అన్నారు **ఇంత ట్యాక్స్ వేసినపుడు అయితే నాశనం అయ్యిపోతాడు లేదా అవినీతి పరుడు అవుతాడు.** ఇది చాలా గంభీరంగా ఆలోచించండి. మనదేశంలో పన్నుల విధానం ప్రవేశ పెట్టింది ఎందుకు మన వ్యాపారస్తులను, పెట్టుబడిదారుల్లో అవినీతిపరులుగా చెయ్యటానికి, లేదా పూర్తిగా అంతం చేయటానికి, నిజాయితీగా వ్యాపారం చేస్తే అంతమయి పోతారు. వ్యాపారాన్ని కొనసాగించాలాంటే పన్ను ఎగవేయాలి, పన్ను ఎగవేస్తే ఆంగ్లేయు ప్రభుత్వంకు లోబడి బానిసలుగా ఉంటారు. ఎందుకంటే దొంగతనం చేసే వ్యక్తి ఎప్పుడూ కళ్ళలోకి సూటిగా చూస్తూ ధైర్యంగా మాట్లాడలేడు. ఇందుకోసమే వారు అనేక శాఖలను అనేక డిపార్టుమెంటులను ఏర్పాటు చేయడం జరింది.

ఆదాయపు పన్ను శాఖ, సెంట్రల్ ఎక్సైజు శాఖ, అలాగే టోల్‌టాక్స్ డిపార్టుమెంటు, సేల్స్ ట్యాక్స్ డిపార్టుమెంటు, ఆక్ట్రాయిడ్ డిపార్ట్‌మెంటు ఇక మీరు తెలుసకోవలసిన వాస్తవం ఏమిటంటే ఈ అయిదు డిపార్టుమెంట్లు స్వాతంత్ర్యం వచ్చిన యాభై ఏళ్ళయినా అవి కొనసాగుతునే ఉన్నాయి. ఆంగ్లేయులు ఇవి ప్రవేశ పెట్టినదే మనదందరినీ నాశనం చేయటానికి, మరి 1947లో మనకి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ అయిదు డిపార్టుమెంట్లను మూసి వేయవలసింది. కానీ అవి నేటికీ కొనసాగుతున్నాయి. ఇక అదే విషయానికి చెందిన మరో విషయం చెబుతున్నాను. ఆంగ్లేయుల ఆదాయపు పన్ను మొదటిసారిగా విధించినపుడు ఎంత శాతం విధించారు అంటే 97శాతం. అంటే మీకు 100 రూపాయల ఆదాయం వస్తే 97 రూపాయలు పన్నుగా చెల్లించవలసి ఉండేది. మరి మీకు మిగిలేది 3 రూపాయలే. ఇక బహుశా మీకు

గుర్తుండే ఉంటుంది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దాదాపు 20-25 ఏళ్ళ వరకూ 97 శాతం పన్ను మనదేశంలో విధించబడుతూ వుండేది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత విషయం ఇది. 1970-1972 వరకూ అలాగే కొనసాగింది. 1947లోనే మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ.

అందుకే నా మొట్టమొదటి గంభీరమైన నా ప్రశ్న ఏమిటంటే ఆంగ్లేయులు విధించిన పన్ను విధానాన్ని నేటికీ కొనసాగించడం ఎందుకు. ఆంగ్లేయులు మనల్ని నాశనం చేయటానికి విధించారు. అలాగే చేశారు కూడా. 1835-1840 ప్రాంతంలో మనదేశంలో వ్యాపార స్థితిగతులను తెలిపే గణాంకాలు ఉన్నాయి. వీటిని కామన్స్ సభలో జరిగిన చర్చల నుంచి నేను సేకరించాను. కామన్స్ సభలో ఒక సభ్యుడు ఇలా ప్రశ్నిస్తున్నాడు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి చెందిన వ్యాపారం ఎంత? దీనికి సంబందించి సర్వే జరిగింది. ఆ సర్వే చేసిన వారు ఆంగ్లేయుల చేత మనదేశంలో నియమించబడిన రెవిన్యూ అధికారులు వారి ప్రధాన అధికారి పేరు విలియంఆడమ్. వీరు ఎంతో మంది రెవిన్యూ అధికారులను నియమించి భారతదేశంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న వాణిజ్య వివరాలు తెలుసుకోమని నియమించాడు. ఆయన తెలిపిన గణాంకాల ప్రకారం 1835-1840 మధ్య కాలంలో ఇదే పరిస్థితి దాదాపు 1850 వరకు కొనసాగింది.ఆ కాలంలో భారతదేశంలో జరిగే మొత్తం వాణిజ్యం విశ్వవ్యాప్తంగా జరిగే వాణిజ్యంలో మూడవ వంతు, అంటే విశ్వవ్యాప్తంగా 100 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతుంది అనుకోండి. దానిలో 33 బిలియన్ డాలర్ల వాణిజ్యం కేవలం భారతదేశానికి చెందినది.దీనిని మరో విధంగా కూడా చెప్పవచ్చు. నేటికి 150 ఏళ్ళ క్రితం మనదేశంలో జరిగిన మొత్తం వాణిజ్యం అప్పట్లో ప్రపంచం మొత్తంలో జరిగిన వాణిజ్యంలో 33 శాతం.

ఇదే విషయాన్ని మూడవ విధంగా చెప్పాలంటే 1850 ప్రాంతంలో ప్రపంచవ్యాప్తంగా జరిగిన ఎగుమతులలో 33 శాతం ఎగుమతులు కేవలం భారతదేశం నుంచి జరిగేవి. అటువంటిది స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు పూర్తి అవుతున్నా విశ్వవ్యాప్తంగా జరుగుతున్న వాణిజ్యంలో భారతదేశం యొక్క భాగం

ఎంతో తెలుసా? భారతీయ రిజర్వు బ్యాంకు తెలియజేసిన వివరాలివి. నా సొంతం కాదు, గత సంవత్సరం తెలిపిన ప్రకారం విశ్వవ్యాప్త వాణిజ్యంలో మనదేశం పాత్ర 0.01 పర్సెంట్.మనం ఆంగ్లేయులకు బానిసలుగా ఉన్న కాలంలో ఆంగ్లేయులు మన దేశాన్ని సర్వనాశనం చేయటానికి సర్వశక్తులు ఒడ్డుతున్న కాలంలో అదీ కేవలం 150 ఏళ్ళ క్రితమే అప్పుడు మనదేశంలో ఉన్న హైటెక్ సాంకేతిక నైపుణ్యం ఇప్పుడు పిలవబడుతున్న హైటెక్ వంటిది కాదు. నాటి పారిశ్రామిక వ్యవస్థ కూడా భారీ పరిశ్రమలతో కూడినది కాదు. అటువంటిది అప్పట్లో విశ్వవ్యాప్తంగా జరుగుతున్న కాలంలో మనవంతు 33 శాతం, మరి ఈ రోజు లక్షల కోట్ల పెట్టుబడి తరువాత 244 జాతీయ పబ్లిక్ సెక్టార్స్ ఉన్నప్పటికీ ఎన్ని విదేశీ కంపెనీలను తీసుకొచ్చినప్పటికీ భారతదేశంలో ఇంత ఇంత గొప్ప ధనవంతులున్నప్పటికీ ఇంత గొప్ప సాంకేతిక పరిజ్ఞానాన్ని తెచ్చుకున్నప్పటికీ మొత్తం వ్యాపారం యొక్క పరిమాణం ఎంత? 0.01 శాతం.మరి మనం ముందుకేగుతోంది అభివృద్ధి దిశగానా? లేక అంతమయ్యే దిశగానా? మీరెంతో అభివృద్ధిని సాధిస్తున్నారు అని ప్రచారం చేస్తున్నారు. నిజంగానే అభివృద్ధిని సాధించేటట్లయితే 33 శాతం నుంచి 50 శాతం కావాలి,70 శాతం కావాలి. అప్పుడే నిజంగా అభివృద్ధిని సాధించినట్లు భావించాలి కానీ అది తగ్గుతూ పోయి పాయింట్ సున్నా ఒకటి శాతం అనేది పురోగమనమా? తిరోగమనమా?

ఇక దీనికి సంబందించి మరో విషయం చెబుతున్నాను. విలియమ్ ఆడమ్ చేయించిన సర్వేలో కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలు బయటపడ్డాయి. అవి వింటే మీరు నివ్వెర పోతారు. విలియం అడమ్ రాశాడు. 1835-1840 ప్రాంతంలో భారతదేశంలో 10 వేలు స్టీలు తయారు చేసే కర్మాగారాలు ఉన్నాయి. 150 సంవత్సరాల క్రితం ఇక ఆ 1850 ప్రాంతంలో ఈ పదివేల కర్మాగారాలలో తయారు చేయబడే ఉక్కు ఆ స్టీలు ఎంత నాణ్యమైనదంటే మీరు దానిని ఏళ్ళ తరబడి నీళ్ళలో ఉంచినా దానికి తుప్పు పట్టదు. ఇందుకు ఉదాహరణగా అప్పట్లో నిలబెట్టిన మెహరోలీస్ స్థంబాన్ని చెప్పుకోవచ్చు. ఇన్నేళ్ళుగా ఆ స్థంబంపై ఏమాత్రం తుప్పు పట్టలేదు. ఇక నేడు ఆధునిక పరిజ్ఞానంతో చేసిన ఏ స్టీలునైనా మీరు మీ

ఇంటి ప్రాంగణంలో బయట పడవేసి చూడండి. మూడు నెలల పాటు అది వర్షంలో తడచిందంటే చూడండి దానికి తప్పకుండా తుప్పు పడుతుంది. ఇక మనవాళ్ళ నాణ్యత ఏమిటో చూడండి అప్పట్లో ఎంత ఉక్కు తయారయ్యేదో మీరే ఊహించండి.

ఇంకొన్ని విషయాలు చూద్దాం. 1850లో ఒక్క సంవత్సరంలో భారతదేశం మొత్తం మీద తయారు చేయబడిన ఉక్కు దాదాపు 80 నుంచి 90 లక్షల టన్నులు, మరి ఈరోజు మనదేశంలో స్టీలు ఉత్పత్తి ఎంతనో తెలుసా? సంవత్సరానికి అతి కష్టం మీద 72 నుండి 75 లక్షల టన్నులు ఇంతటి భారీ స్థాయి ప్రాజెక్టులు ఉన్నాయి. ఇంత పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టబడింది. ఇంతటి భారీ కర్మాగారాలను మనం నిర్మించిన తరువాత మన స్టీలు ఉత్పత్తులు దాదాపు 70 లక్షల టన్నులు. కానీ అప్పట్లో దాదాపు పదివేల స్టీలు తయారు చేసే కర్మాగారాలు ఉండేవి. అవి ఉత్పత్తి చేసిన స్టీలు పరిమాణం 80 నుంచి 90 లక్షల టన్నులు. 1850లో భారతదేశం ఉక్కును ఎగుమతి చేసే దేశంగా వెలసిల్లినది. నాటి బ్రిటన్ చట్ట సభలలోని పత్రాల నుంచి మనకు ఈ వాస్తవాలు తెలుస్తున్నాయి. ఒక యం.పి. తెలియజేస్తునాడు. **ఈస్టిండియా కంపెనీల నౌకలన్నింటినీ భారతదేశం నుంచి ఎగుమతి చేసే ఉక్కుతోటి తయారు చేయబడింది.** 1850 దరిదాపుల్లో అత్యంత నాణ్యమైన ఉక్కు భారతదేశంలో అన్నా తయారయ్యేది, లేదా మరోదేశంలో అన్నా తయారయ్యేది. అదే డెన్మార్క్, డానిష్ స్టీలు డెన్మార్క్‌కు చెందిన ఉక్కు ఆకాలంలో భారతదేశానికి చెందిన ఉక్కుతో పోల్చినట్లయితే దానికి 19 అంకెలు వేస్తే భారతదేశానికి చెందిన ఉక్కుకు 21 అంకెలు వెయ్యవచ్చు. ఉక్కును తయారు చేసే 10వేల కర్మాగారాలు ఉండి అంతమొత్తంలో అంత నాణ్యమైన ఉక్కుని తయారు చేసే వ్యవస్థ ఉన్నది. అంటే దాని వెనుక ఒక అద్భుతమైన సాంకేతికత ఏదో ఉండే ఉండాలి. దానిని గురించి మనకెవ్వరికీ తెలియదు. ఎందుకంటే దానికి సంబందించిన దస్తావేజులు ఆంగ్లేయులు నాశనం చేశారు. అది వేరే విషయం.

అదే ఆంగ్లేయుల దస్తావేజులను అనుసరించి మనకు తెలిసే మరో వాస్తవం ఏమిటంటే 1850 దరిదాపుల్లో భారతదేశంలో అత్యధికంగా ఉక్కు ఉత్పత్తి సర్గుజాలో

జరిగేది. మధ్యప్రదేశ్‌లో ఒక ప్రాంతం సర్గుజా. ఈ సర్గుజా మొత్తంలో స్టీలు తయారు చేసే కర్మాగారాలు అత్యధికంగా ఉండేవి. ఎందుకు అంటే ఈ విషయం అందరికీ తెలుసు. సర్గుజాలో ముడి ఇనుము ఎక్కువగా లభిస్తుంది కనుక, మరి అక్కడ ఈ పని చేస్తున్నది ఎవరు. ఎవరినైతే మీరు నేడు వెనకబడిన తెగలుగా పిలుస్తున్నారో వారే అప్పట్లో ప్రధానంగా ఉక్కును ఉత్పత్తి చేసే వారు వాళ్ళకు డిగ్రీ లేదు కనుక వాళ్ళను విద్యలేని వారి కింద జమకడుతూ వుంటాం. వాళ్ళు డిగ్రీ చేయలేదని బీ. టెక్. యం. టెక్. చెయ్యలేదని వారిని వెనుకబడిన వారిగా చూస్తున్నాం. వాస్తవం ఏమిటంటే వారు భారతదేశంలోనే అత్యధికంగా ఉక్కును ఉత్పత్తి చేసిన నైపుణ్యం కలవారు. ఇక నేడు కూడా సర్గుజా పరిసర ప్రాంతాల్లో నా కళ్ళారా చూశాను. స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు అయినా స్టీలు తయారుచేసే సాంకేతికత, నైపుణ్యం తెలిసినవారు కొందరు మిగిలి ఉన్నారు. కానీ దురదృష్టం ఏమిటంటే ఆ తరువాత వారికి ఆ సాంకేతిక పరిజ్ఞానం చేరటం లేదు. అసలు ఆ సాంకేతిక పరిజ్ఞానం ఎలా అంతమైంది. ఆంగ్లేయులు మన కర్మాగారాలన్నింటినీ మూతపడేలా చేశారు ఎలా, అంటే వాళ్ళు ఒక చట్టం రూపొందించారు. అది ఏమిటంటే అప్పట్లో స్టీలు తయారు చేసే తెగలవారు అడవులలోని గనుల నుంచి ముడి ఇనుమును తీసుకువచ్చి స్టీలును తయారు చేస్తూ ఉండేవారు. ఆంగ్లేయులు ఈ స్థానికులెవ్వరూ అక్కడి గనులలోని ఇనుమును తీసుకోకూడదు అని చట్టాన్ని రూపొందించారు. ఆ చట్టాన్ని కఠినంగా అమలు చేశారు కూడా. ఎవరైనా గనుల్లో నుండి ఇనుమును తీసినట్లయితే వారికి 40 కొరడా దెబ్బలు శిక్షగా విధించబడేది. ఆ దెబ్బలకు కూడా అతను చావకపోతే తుపాకీతో కాల్చి చంపాలి. ఇంతటి కాఠిన్యంతో ఆ చట్టం ఈ దేశంలో అమలు చేయబడింది. ఇలా క్రమక్రమంగా ఆదిమవాసులు ఈ ముడి ఇనుమును సేకరించకుండా కట్టుదిట్టమైన నిషేద ఆజ్ఞలు విధించబడ్డాయి. అలా స్టీలును తయారు చేసే నైపుణ్యం అంతమయిపోతూ వచ్చింది. కాలక్రమంలో పూర్తిగా కనుమరుగై పోయింది. మీకొక వాస్తవం చెబుతాను. ఆదిమవాసులు స్థానికంగా లభిస్తున్న ముడి ఇనుమును వాడకూడదు అని ఆంగ్లేయులు రూపొందించిన చట్టం నేటికీ కూడా అమలులో ఉంది. నేడు కూడా మనవాళ్ళు ఆ ముడి ఇనుము ఉపయోగించకోకూడదు కానీ విదేశీ కంపెనీలు దానిని త్రవ్వి త్రవ్వి తీసుకుపోతున్నాయి.

జపాన్‌కు చెందిన ఒక కంపెనీ వుంది. దానిపేరు నిప్పండెన్నో. ఆ సంస్థ ఇదే పనిలో నిమగ్నమై ఉంది. కాబట్టి జపాన్‌కు చెందిన సంస్థ భారతదేశంలోని ఖనిజాన్ని తీసుకువెళ్ళటానికి మాత్రం పూర్తిగా స్వేచ్ఛ ఉంది. మరో వైపు భారత దేశానికి ఆదిమజాతికి చెందిన తెగవారు ఆముడి సరుకుతో స్టీలు తయారు చేయగలిగినప్పటికీ వారికి మాత్రం అనుమతి లేదు. స్వార్ధంతో మనదేశాన్ని నాశనం చేయటానికి వచ్చిన ఆంగ్లేయులు ఇటువంటి చట్టాన్ని రూపొందించారంటే అర్దంచేసుకోవచ్చు. కానీ స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు అయినా ఇదే చట్టం అమలులో ఉంది అంటే దీన్ని ఎలా అర్ధం చేసుకోవాలి. ఇప్పుడున్నది మన ప్రభుత్వం కాదా. ఇప్పుడు చట్టసభల్లో ఉన్నది మన మనుషులే కదా. ఈ దేశం ఆంగ్లేయుల బానిసత్వం నుంచి విముక్తి పొందినది అని నమ్ముతున్నాం కదా. మరి ఆంగ్లేయులు మనల్ని నాశనం చేయటానికి రూపొందించిన చట్టాలనే ఇంకా మనమెందుకు అమోదిస్తున్నాం. దీని గురించి ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా ఎందుకని ప్రస్తావించదు. జపాన్‌కు చెందిన కంపెనీ నిప్పండెన్నో మనకు చిల్లర పైసలు విధించి మన దగ్గర నుంచి ఈ ముడి ఇనుమును తీసుకువెళుతుంది. తిరిగి ఆదే కంపెనీ స్టీలును తయారు చేసి అత్యధిక ధరకు అమ్ముతుంది. అలా రెండో సారీ మనదేశం నుంచి లాభాలు గడిస్తుంది. ఆంగ్లేయుల కాలంలో జరిగిన ఈ వ్యవహారం ఇప్పటికీ జరుగుతుంది. మరి మన దేశం స్వాతంత్ర్యం పొందిందని విశ్వశించేది ఎలా?

ఇదేరీతిలో ఆంగ్లేయులు మనదేశానికి చెందిన వృత్తి విద్యా నిపుణులందరినీ పూర్తిగా సర్వనాశనం చేశారు. దీనికి సంబందించినదే మరో కధను మీరు ఫినే ఉంటారు. ఈ స్టీలు తయారీ నిపుణులను ఎలా నాశనం చేశారో మీరు తెలుసుకున్నారు. అలాగే మరొక రంగం వారి గురించి తెలుసుకుందాం. భారతదేశంలో అత్యంత నాణ్యమైన అద్భుతమైన వస్త్రాలు తయారు చేసే నిపుణులు ఉన్నారు. వారి చేతితో తయారు చేసిన వస్త్రము దేశమంతటికీ తెలుసు. ఒక చిన్నరింగులో మొత్తం తాను అంతా పడుతుంది. ఢాకాలోని మల్‌మల్ మనదేశంలో

తయారు చేయబడేది. ఢాకా ఆకాలంలో మనదేశంలోని అంతర్భాగమే. బంగ్లాదేశ్ 1972లో పుట్టింది. అంతకు పూర్వం కొంత కాలం పాకిస్తాన్‌లో అంతర్భాగమై ఉండేది. 47కు పూర్వం మనదేశంలో ఆంతర్భాగమై ఉండేది. ఇకనేను మీకు చెబుతున్న విషయం 1750 నుంచి 1850 మధ్య కాలంలోనిది ఎంతటి వస్త్ర తయారీ నిపుణులు ఉండేవారంటే వారు తయారు చేసిన వస్త్రాలును చూస్తే అసలు యంత్రాలు ఇలాంటి వాటిని తయారు చేయగలవా అని ఆశ్చర్యపోయేవారు. అటువంటి సూక్ష్మమైన సునిశితమైన సాంకేతిక నైపుణ్యంతో వారు బట్టలను తయారు చేసేవారు. విశ్వవ్యాప్తంగా ఆ వస్త్రాలు అమ్ముడుపోయేవి. భారతదేశానికి చెందిన వస్త్రాలు ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరెన్నికగన్నవి. ఎగుమతుల ద్వారా మనకు అత్యధికంగా అందే లాభం రెండింటివల్ల లభించేది ఒకటి మన మసాలాలు, రెండవది మన వస్త్రాలు. ఇటువంటి వస్త్రాలను చేసే వృత్తివిద్యా నిపుణలతో ఆంగ్లేయులకు పెద్ద చిక్కు వచ్చిపడింది. ఏమిటి వాళ్ళ సమస్య లంకాషైర్ మరియూ మాంచెస్టర్లకు చెందిన వస్త్రములు మన దేశంలో అమ్ముడు పోయేవి కావు.

ఎందుకంటే మనదేశంలో ఇంత ఉత్తమకోవకు చెందిన వస్త్రాలు తయారవుతుంటే ఇక అవి ఎవరు కొంటారు. మరి **ఆంగ్లేయులు ఏమి చేశారు. ఫ్రీట్రేడ్ పేరుతో భారతదేశంలో అత్యంత నైపుణ్యంతో బట్టలు తయారు చేసే వృత్తి విద్యా నిపుణుల చేతి వ్రేళ్ళను చేతులను దారుణంగా నరికించారు.** నా దగ్గర దస్తావేజులు ఉన్నాయి. సూరత్ ప్రాంతంలో లక్ష మందికి పైగా వృత్తి విద్యా నిపుణుల చేతులను నరకబడ్డాయి. ఆంగ్లేయుల కాలంలో బీహార్‌లో ఒక ప్రాంతం వుంది. దాని పేరు మధుభని. మధుభని ప్రాంతంలో ఆంగ్లేయుల దాదాపు రెండున్నర లక్షల నుంచి మూడు లక్షల మంది చేతులను నరికించారు. ఆంగ్లేయుల ఈస్టిండియా కంపెనీ ఈ నీచమైన పనిని సగర్వంగా చేసింది. కంపెనీ అధికారులు ఈ వివరాలను ఇంగ్లాండుకు పంపించారు. దానిలో ఈ చేతి కార్మికుల చేతులు నరికితేకాని చేతివ్రేళ్ళను నరికితేకానీ వారు ఈ బట్టలను నేయటం ఆపరు. ఆ విధంగా వీరి చేత ఈ బట్టలు నేయటం ఆపించినట్లయితే ఇక లాంకాషైర్, మాంచెస్టర్ల బట్టలు విరివిగా అమ్ముడు పోతాయి. ఈ వస్త్రాలు భారతదేశంలో

అమ్ముడుపోవడం జరిగితే ఇక భారతదేశానికి చెందిన చేనేత వస్త్ర పరిశ్రమ ధ్వంసమవుతుంది. భారతదేశానికి ఎగుమతుల ద్వారా అత్యధిక ఆదాయాన్ని తెచ్చిపెట్టే ఈ చేనేత పరిశ్రమ ధ్వంసమైనట్లయితే ఇక భారతీయ ఆర్థిక వ్యవస్థ మొత్తం పతనమయిపోతుంది. ఇలా ఇంగ్లాడు చట్ట సభలలో చర్చలు జరుగుతూ ఉండేవి. వాటి ఫలితంగానే వీరిలా చేశారు. తరువాత ఏమి జరిగింది. లాంకాషైర్ మరియూ మాంచెస్టర్లపై వచ్చే లాభాలపై పన్ను ఎత్తి వేయబడింది. భారతదేశంలో వస్త్రాలు తయారు చేసే వారి చేతులు వ్రేళ్ళు నరికించి వేయటమే కాకుండా ఆ బట్టలు వర్తకం చేసే వ్యాపారులపై విపరీతమైన పన్నుల భారం మోపబడింది. సూరత్‌లోని వస్త్ర పరిశ్రమపై 1840 తరువాత 1000 శాతం పన్నును అదనంగా విధించారు. ఈ వస్త్ర పరిశ్రమ పూర్తిగా మూతపడాలని మరోవైపు లాంకాషైర్ మరియూ మాంచస్టర్ల నుంచి వచ్చే వస్త్రాలపై పన్నును పూర్తిగా ఎత్తివేశారు. మనదేశంలో ఊరూరా ఆ వస్త్రాలు అమ్ముడుపోయే విధంగా చేశారు.

ఇదికాక వాళ్ళు ఇక్కడ నుండి ముడిసరుకును తీసుకుపోయే వారు, వస్త్రాలకోసమని ముడిసరుకు నూలు రూపంలో వెలుతూ ఉండేది. ఈ ముడి సరుకు రవాణా వారికి పెద్ద సమస్య అయ్యి కూర్చుంది. అందుకోసమే వాళ్ళు ఏం చేశారంటే మనదేశంలో రైళ్ళను నడిపారు. నా మిత్రులు కొంత మంది అనుకుంటూ ఉంటారు. ఆంగ్లేయులు మన దేశానికి వచ్చి ఉండకపోతే మనదేశంలో రైళ్ళు ఉండేవి కావు అని, వాళ్ళు ఇంతకీ రైళ్ళను నడిపిందెందుకు? మన దేశంలో ప్రతి ఊరి నుండి నూలును సేకరించి దానిని రైలు ద్వారా ముంబాయికి చేర్చి అక్కడ నుండి నౌక ద్వారా లండన్‌కు తీసుకువెళ్ళేవారు. అదీ వారు చేసిన పని. మనదేశంలో మొదలైన మొట్టమొదటి రైలు అహ్మదాబాద్ నుండి బొంబాయి వరకు. ఇది మనదేశంలో అత్యంత పురాతనమైన రైలు మార్గం. ప్రయోగాత్మకంగా ఆంగ్లేయులు రైలును ప్రయోగించి చూసినది బొంబాయి నుంచి థానా వరకు. ఈ ప్రయోగం విజయవంతం కావడంలో వాళ్ళు మొట్టమొదటగా వేసిన రైలు మార్గం అహ్మదాబాద్ నుంచి బొంబాయి వరకు మధ్యలో ఉండే ప్రాంతాలన్నీ అత్యధిక నూలు ఉత్పత్తికి పేరుగాంచిన ప్రాంతాలు.

ఇలా ఇక్కడ ఏమి జరుగుతోంది. నూలును నింపి, నింపి రైళ్ళు బొంబాయికి తీసుకువస్తాయి. బొంబాయి ఓడరేవు నుంచి ఓడలో ఆ నూలు ఇంగ్లాండ్‌కు చేరవేయబడుతుంది. ఇక్కడ నుంచి నూలును తీసుకెళ్ళిన ఓడలు మళ్ళీ తిరిగి ఇక్కడ నుండి నూలును తీసుకువెళ్ళటానికి ఇంగ్లాండ్ నుండి ఖాళీగా తిరిగి వస్తూ వుండేవి. అవి ఖాళీగా వస్తున్న ఓడలు మార్గమధ్యంలో కొన్ని మునిగిపోతూ ఉండేవి. ఎందుకంటే ఖాళీగా ఉన్న ఓడ సముద్రయానంలో మునిగే అవకాశాలు ఎక్కువగా ఉండేవి. వాళ్ళ ఈ సమస్యకు వాళ్ళు ఒక పరిష్కారం కనుగొన్నారు. ఏమిటంటే అక్కడ నుంచి ఉప్పును నింపి ఓడలను మన దేశానికి పంపిస్తూ ఉండేవారు. అలా ఉప్పును నింపుకుని మనదేశానికి వచ్చిన ఓడల నుంచి ఆ ఉప్పును తీసి నూలుతో ఆ ఓడను నింపి తిరిగి పంపిస్తూ ఉండేవాళ్ళు. ఇలా జరుగుతూ ఉండటంతో పరిణామం ఏమి జరిగింది. బొంబాయి ఓడరేవులో ఉప్పుగుట్టలు గుట్టలుగా పేరుకు పోయేది. ఆంగ్లేయుల ఈస్టిండియా కంపెనీకి ఇదొక సమస్యగా పరిణమించింది. మరి ఈ ఉప్పును ఏం చెయ్యాలి? దీనికి పరిష్కారంగా వాళ్ళు అక్కడ నుండి వచ్చిన ఉప్పును మనదేశంలో ప్రతి ఊరులోనూ అమ్మడం మొదలు పెట్టారు. ఈ అమ్మకాలు సజావుగా సాగాలని వాళ్ళు ఏమి చేశారు? భారతదేశంలో తయారయ్యే ఉప్పుపైన పన్ను విధించారు.

ఇంగ్లాండ్ నుంచి వచ్చే ఉప్పుపైన ఏ పన్నూ లేదు. దీని పరిణామం ఏం జరిగింది? భారతదేశంలో ఊరి ఊరిలోనూ ఆంగ్లేయుల ఉప్పే అమ్మబడుతూ ఉండేది. ఇది గాంధీజీ సహించలేక పోయారు. గాంధీగారి వయస్సు అప్పట్లో, నేను 1890 నాటి విషయం చెబుతున్నాను. మహా అంటే 20-21 సంవత్సరాలు ఉండేది. ఆ వయస్సులో ఆయన లండన్‌లో ఉండేవారు. విజిటేరియన్ కౌన్సిల్‌లో సభ్యులుగా ఉండే వారు. అప్పుడు 1890లో లేఖ వ్రాశారు. ఆ లేఖ యొక్క ఫోటో కాపీ నాకు లభించింది. అందులో ఈ ఆంగ్లేయులు ఎంతటి క్రూరులు వారు భారతదేశంలో చివరికి ఉప్పుపై కూడా పన్ను విధించారు. దీనితో ప్రతి చోట భారతీయుల ఉప్పు ధర పెరిగింది. వారి పథకం ఏమిటంటే ఊరూరా ఆంగ్లేయుల ఉప్పే అమ్ముడు పోవాలని ఈ విషయాన్ని ఉదహరిస్తూ ఆయన

వ్రాస్తున్నారు. ఇప్పుడు ఇంగ్లాండ్‌కు ఎటువైపు చూసినా లాభమే. ఒక వైపు భారతీయుల ఉప్పుపై పన్ను విధించడం వల్ల దాని నుంచీ ఆంగ్లేయుల ప్రభుత్వానికి ఎంత ఆదాయం వస్తూవుంది. మరో ప్రక్క ఆంగ్లేయుల ఉప్పు భారతదేశంలో అమ్ముతూ ఉండటం వల్ల దీని లాభాలనూ గడిస్తూ వున్నారు. గాంధీజి ఆ లేఖలో వ్రాశారు. ఎంత క్రూరమైన చట్టమంటే దీనికి వ్యతిరేకంగా ఖచ్చితంగా ఏదో ఒకటి జరగాలి. గాంధీ గారి వయస్సు అప్పట్లో కేవలం 20-21 సంవత్సరాలు మాత్రమే. కానీ ఈ విషయమై మధనం పెరిగీ పెరిగీ 1930లో ఉప్పు సత్యాగ్రహం రూపంలో బయటపడింది. గాంధీజీ ఉప్పు సత్యాగ్రహం ఎందుకు చేశారు. దానికి కారణం ఆంగ్లేయులు తమ ఉప్పును మనదేశంలో అమ్ముతూ ఉన్నారు. భారతీయులు తమఉప్పును తయారుచేసుకోకుండా అనేక నిబంధనలు విధించారు.

ఆంగ్లేయులు మాత్రం మనదేశంలో ఉప్పును తయారు చేస్తారు, అమ్ముతారు. ఈ చట్టాన్ని నేను వ్యతిరేకిస్తాను. దీనికి వ్యతిరేకంగా నేను సత్యాగ్రహం చెయ్యాలి. గాంధీజీతోపాటు రావటానికి అప్పట్లో ఎవ్వరూ సిద్ధపడలేదు. గాంధీజీ నేను ఒక్కడినే వెళతాను అన్నారు. అప్పట్లో పండిట్ మోతీలాల్ నెహ్రూ గాంధీజీని ఎగతాళి చేశారు. బాపూజీ ఒకవేళ ఉప్పు సత్యాగ్రంతోటే మనకు స్వాతంత్ర్యం వచ్చేటట్లయితే మరి అందరూ అదే పని చేస్తారు కదా. గాంధీజీ సమాధానం ఒక్కసారి ఈ చట్టాన్ని అతిక్రమించి చూడు స్వాతంత్ర్యం వస్తుందో రాదో నీకే తెలుస్తుంది అన్నారు. ఇక మనదేశంలో ఉప్పు సత్యాగ్రహం స్వాతంత్ర్యానికి ప్రతీకగా నిలుచుంది. ఇక ఆ గాంధీ అన్న వ్యక్తి దండీ సముద్ర తీరంలో ఉప్పును గుప్పిట పట్టుకుని 1930 ఏప్రిల్ 6వ తేదీన శపథం చేశాడు. నేటి నుంచి ఈ దేశంలో ఆంగ్లేయుల ఉప్పు అమ్మకూడదు. ఊరూరా వీధి వీధిలోనూ మన ఉప్పును మనమే తయారు చేసుకుందాం. అందుకుగాను మనం ఈ ఉప్పు చట్టాన్ని అతిక్రమించవలసి వస్తే అతిక్రమిద్దాం. ఈ ఉప్పు చట్టాన్ని వ్యతిరేకించటంలో దేశవ్యాప్తంగా లక్షలాది మంది జైళ్ళకు వెళ్ళారు. లక్షలాది మంది ఆంగ్లేయుల లాఠీ దెబ్బలు తిన్నారు. అందులో వేలాది మంది చనిపోయారు. చివరికి ఆంగ్లేయుల ప్రభుత్వం దిగి రాక తప్పింది కాదు. తరువాత ఆ చట్టాన్ని ఎత్తివేసింది.

కానీ నేను భాదాతప్త హృదయంతో మీకు విన్నవించేది ఏమిటంటే మహాత్మాగాంధీ ఏ విదేశీ ఉప్పుకు వ్యతిరేకంగా 1930 ఏప్రిల్ 6వ తేదీన, ఇకపై మనదేశంలో విదేశీ ఉప్పు అమ్మబడకూడదు అని ప్రతిజ్ఞ చేశారో ఆదే దేశంలో స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు అయిన తరువాత కూడా విదేశీయుల ఉప్పే వీధి వీధిలోనూ అమ్మబడుతూ వుంది. క్యాప్టెన్ కుక్ మరియూ అన్నపూర్ణ. ఇది చప్పట్లు కొట్టవలసిన విషయం కాదు. స్వాతంత్ర్యానికి పూర్వం ఆంగ్లేయుల ఉప్పు అమ్ముడుపోతూ వుండేది. భారతీయులు చేసిన ఉప్పుపై పన్ను విధించబడుతూ వుండేది. స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు పూర్తయిన తరువాత నేడూ మనదేశంలో అదే దృశ్యాన్ని మనం చూస్తూ ఉన్నాం. ఏమిటది భారతీయ ప్రభుత్వాలు ఉప్పును తయారు చేసి అమ్మటానికి పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. ఉప్పును తయారు చేయటంలో ఏమి హైటెక్నాలజీ ఉందో మీరే చెప్పండి. సూర్యకాంతి ఉంటుంది. సముద్రజలం ఉంటుంది. సముద్రంలోని ఉప్పు సూర్యకాంతి చేత వేరు చేయబడుతుంది. ఇది భారతదేశంలో వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న సాంకేతిక విజ్ఞానం. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలలో ఉప్పును తయారు చేయటానికి ఇదే పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ ఉంటారు. ఈ పని చెయ్యటానికి కూడా విదేశీ కంపెనీలను పిలుచుకు వచ్చేటట్లయితే ఇక మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్లు నేను ఎలా విశ్వసించగలను. ఇదే దృశ్యాన్ని గాంధీ గారి ఆత్మస్వర్గం నుంచి వీక్షిస్తున్నట్లయితే వారు భోరుభోరున విలపిస్తూ వుంటారు. విదేశీ కంపెనీకి చెందిన ఉప్పును మనదేశంలో తిన కూడదు అని నేను ఉప్పు సత్యాగ్రహం చేపడితే నేడు ఆదే దేశంలో జనులంతా విదేశీ కంపెనీకి చెందిన ఉప్పునే తింటున్నారు. మనం మనజాతి పట్ల ఎంతటి దారుణమైన చర్యకు పాల్పడుతున్నామో. మనకర్థం కావటం లేదు. అందుకే మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది అని నేను అనుకోవటం లేదు. 1947కు పూర్వం దేశంలో ఏ విధివిధానాలు ఉన్నాయో అవే నేడూ కొనసాగుతూ ఉన్నాయి. ఈ విధివిధానాలతోటే ఆంగ్లేయులు మనదేశాన్ని సర్వనాశనం చేశారు.

ఆంగ్లేయుల పద్ధతుల గురించి ఇంకా కొన్ని చూద్దాం. 1865లో ఆంగ్లేయులు మనదేశంలో ఒక చట్టాన్ని రూపొందించారు. దీని పేరు ఇండియన్ ఫారెస్ట్ యాక్ట్. భారతీయ అరణ్యముల చట్టం. ఈ చట్టాన్ని ఎందుకు రూపొందించారు. భారతదేశంలో నాటి వరకూ ఈ అడవులు గ్రామముల యొక్క సంపదగా పరిగణిచబడుతూ వుండేవి. అలా పరిగణించినంత కాలం ఆ అడవుల యొక్క సంరక్షణ భాధ్యత కూడా గ్రామ ప్రజలపై ఉండేది. గ్రామ ప్రజలు అడవులు తమ సంపత్తిగా భావించేవారు. కనుక వాటిని సంరక్షించుకోవటానికి వారు అనేక పద్ధతులను అవలంబిస్తూ ఉండేవారు. భారతదేశంలో రాజస్థాన్‌లో నేటికీ అటువంటి జాతి ఒకటి వుంది. ఆ జాతి పేరు విష్ణోయి. ఒకసారి నేను విష్ణోయి జాతికి చెందిన జనుల గ్రామానికి వెళ్ళి చూసాను. ఆళ్వర్ జిల్లా దరిదాపుల్లో ఆ జాతివారు ఎంతో మంది ఉంటారు. ఒకసారి నేను ప్రసంగం కోసమని వారి గ్రామానికి వెళ్ళాను. ప్రసంగానికి ముందు ఆ గ్రామ పెద్దతో ముందుగా మీరు మీ గ్రామము యొక్క వైశిష్ట్యాన్ని విశిష్టతని చెప్పండి అని అడిగాను.

అప్పుడు ఆ గ్రామ పెద్ద చెప్పాడు. రాజీవ్ భాయ్ 1865లో ఆంగ్లేయుల ప్రభుత్వం మా విష్ణోయి జాతివారిని వేలాది మందిని హతమార్చింది. ఎందుకు అంటే ఆంగ్లేయులు అప్పట్లో ఒక చట్టాన్ని రూపొందించారు. ఆ చట్టం పేరే ఫారెస్ట్ యాక్ట్. ఆ చట్టాన్ని అనుసరించి నాటి వరకూ గ్రామ సంపదగా భావిస్తున్న అడవులను నాటి నుంచీ ప్రభుత్వం యొక్క సంపదగా గుర్తించడం అయింది. ఉన్నపాటున ఒకే చట్టంతో ఈ అడవులను ప్రభుత్వ సంపదగా గుర్తించడానికి పూర్వం ఆంగ్లేయులు వృక్షాలను నరుకుతూ ఉంటే వారి చర్యను ఆపడానికి వచ్చే ఆధిమవాసులతో పోరాడవలసి వస్తూ వుండేది. ఆదిమవాసులు చెట్లను నరకనిచ్చేవారు కాదు. ఆంగ్లేయులు చెట్లను నరికేవారు ఆగ్రామ ప్రజలు చెప్పారు. ఆంగ్లేయులు చెట్లను నరకటానికి వచ్చినపుడు మా మహిళలు చెట్టును గట్టిగా పట్టుకుని నిలబడేవారు. దానితో వారి మెడ ముందు తెగి తరువాత వృక్షం నరుకబడేది. మా యువకులు చెట్టును గట్టిగా పట్టుకుని నిలబడేవారు. ముందు

ఆ యువకుల శరీరం నరకబడేది. తరువాత చెట్టు నరకబడేది. వేలాది వృక్షాలను సంరక్షించుకోవటానికి ఇలా మా జాతికి చెందిన ఎందరో ప్రాణ త్యాగాలు చేశారు.

ఆంగ్లేయులు ఈ దుశ్చర్యలు అన్నీ 1865లో నాటి ఫారెస్ట్ యాక్ట్ క్రింద చేశారు. 1865లో ఆ చట్టం ఆమోదించబడిన వెంటనే ఆంగ్లేయులు ప్రకటించారు. ఇక భారతదేశంలోని అడవులన్నీ ఆంగ్లేయుల ప్రభుత్వం సంపద అని, కాబట్టి ఆ ప్రభుత్వం అడవుల్ని ఎలా కావాలంటే అలా వాడుకోవచ్చు. గ్రామ సమాజంలోని వారికి ఆ అడవులపై ఏ అధికారమూ లేదు. ఇక ఆంగ్లేయులు పని చేసే విధానం ఎలా ఉండేది. ఎవరినైనా చంపాలన్నా నాశనం చేయాలన్నా దానికిగాను చట్టాన్ని రూపొందించటం. అందుకే వారేమంటారు మేము చట్టాన్ని పాటిస్తున్నాం అని అంటే ఒక ప్రక్క మీకు ఘోరమైన నష్టం వాటిల్లుతోంది. సర్వనాశనం అయిపోతున్నారు, అంగ్లేయులు చెప్పేది మాత్రం వాళ్ళు చట్టాన్ని అమలు చేస్తున్నామని ఇలా వాళ్ళు 1865లో ఒక చట్టాన్ని రూపొందించారు. ఆ చట్టాన్ని అమలు చేసే పేరుతో వేలాది మంది ఆదిమవాసులను అంతమొందించారు. వారు అడవులను రక్షించుకోవడానికి నిలబడుతున్నారన్న ఏకైక కారణంతో ఆచట్టంలో ఒక వెసులుబాటు ఉంది ఏమిటది? 1865 నాటి ఆ చట్టం ఏమి చెబుతుందంటే ఏ ఆదిమవాసి వారైనా లేదా ఏ భారతీయుడైనా అడవిలోని వృక్షాన్ని నరకకూడదు. అడవులనుంచి కట్టెలు కొట్టి తెచ్చుకోకూడదు. తన వ్యక్తిగత అవరాల కోసమైనప్పటికీ.

మరో వైపు ఆంగ్లేయుల గుత్తేదార్లు కావాలనుకుంటే వాళ్ళ ఇచ్చ వచ్చినట్లు అడవులను నరకవచ్చు. ఎవరైనా అన్నం వండుకోవటానికని అడవి నుంచి కట్టెలు తెచ్చుకుంటే వాళ్ళకు జైలు శిక్ష విధించబడేది. ఇదే పని చేయటం కోసం ఆంగ్లేయులు ఒక పదవిని తయారు చేశారు. డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ (డి.యఫ్.ఓ.). జిల్లా అటవీ అధికారి. ఈ పోస్టు ప్రారంభమైంది 1865 నుంచి ఈ అధికారి విధులేమిటి. ఎవరైనా భారతీయుడు అడవి నుంచి కట్టెలు కొట్టి తెస్తూవుంటే, తనపై కేసుపెట్టి జైలులో వెయ్యడం తీవ్రంగా దండించటం, చంపటం మరో వైపు ఆంగ్లేయ గుత్తేదారులు అడవులు నరుక్కోవడానికి అనుమతిని అడిగితే వారికి లైసెన్సులు

జారీ చేయడం. 1865లో ఆంగ్లేయులు ఈ చట్టాన్ని రూపొందించారు. సరే 1947లో ఆంగ్లేయులు వెళ్ళిపోయారు కదా.కానీ ఇప్పటికీ ఆదే చట్టం అమలులో వుంది. నేడు కూడా మనదేశంలో 1865లో తయారుచేయబడిన అదే చట్టం అమలులో వుంది.అందులోని ప్రొవిజన్ ఏదైతే వుందో భారతీయులు అడవులలో కట్టెలు కొట్టకూడదు. అదే ఆంగ్లేయులు అయితే మాత్రం అడవులలో చెట్టు నరక వచ్చు అన్న ప్రొవిజన్ మాత్రం నేటికీ అదే విధంగా యదాతథంగా వుంది.ఇప్పుడు మీ జనావాసాలలో ఏదైనా చెట్టునాటబడితే ఆ చెట్టు బాగా పెరిగి మీ ఇంటి గోడను కూడా కూల్చి వేసే పరిస్థితి వచ్చినా, మీకు ఆ చెట్టును నరికే అధికారం లేదు. మీరొక వేళ ఆచెట్టును నరికి వేసినట్లయితే ఎవరైనా డి.యఫ్.ఓ.తో మీపైన ఫిర్యాదు చేస్తే మీరు శిక్షార్హులవుతారు. నేటికీ ఈ చట్టం అమలులో వుంది.

మరోవైపు మనదేశంలో కొన్ని విదేశీ కంపెనీలు ఉన్నాయి. మన చెట్లను కోట్లకొలదీ నరుకుతున్నాయి. సర్వనాశనం చేస్తున్నాయి. వారికి మాత్రం లైసెన్స్ ఇవ్వబడింది. అటువంటిదే ఒక కంపెనీ వుంది. దానిపేరు ఐ.టి.సి. ఇండియన్ టుబాకో కంపెనీ పేరు చూస్తే ఇదేదో భారతీయ కంపెనీలాగా అనిపిస్తుంది. కానీ ఇది మౌలికంగా పనిచేసేది. అమెరికా మరియూ బ్రిటన్‌ల డబ్బుతో ఈ కంపెనీ చేసే పని ఏమిటి? సిగరెట్లు తయారు చేస్తుంది. ఈ కంపెనీకి కాగితం అవసరమౌతుంది. ఎందుకంటే సిగరెట్లోని పొగాకు మాత్రం పొలంలో పండించబడుతుది గానీ ఆ పొగాకును చుట్టే కాగితాన్ని మాత్రం తయారు చేయవలసి ఉంటుంది. అలా చేయడిన సిగరెట్లను ఒక ప్యాకెట్‌లో ఉంచవలసి ఉంటుంది. ఆ ప్యాకెట్ కోసం కూడా కాగితం అవసరం అవుతుంది. ఆ కంపెనికి చెందిన వ్యాపార ప్రకటనల కోసం పోస్టర్లు ముద్రించబడుతుంటాయి. వాటికి కూడా కాగితం అవసరం అవుతుంది. ఇలా ఈ కంపెనీ సరాసరిన 500 సిగరెట్లు తయారు చెయ్యటానికిగాను ఒక చెట్టును నరుకుతుంది. ప్రతి ఏటా 1400 కోట్ల చెట్లను నరుకుతుంది. ఆ పనిచెయ్యటానికి ఆ కంపెనీకి లైసెన్సు ఉంది. ఈ చట్టం మీరు ఒక్క చెట్టును నరికినా మీపై కేసు నమోదు చేయబడుతుంది. ఈ చట్టం ఎప్పటిది ఆంగ్లేయుల కాలం నాటిది. మరి ఇప్పటికీ ఎందుకు కొనసాగుతుంది.

ఈ ప్రశ్నకు సమాధానం ఎవరిస్తారు. 1947లో మనకు స్వాతంత్ర్యం వచ్చినట్లయితే మరి ఈ చట్టం అంతమయిపోవలసి వుండింది. మరి ఇప్పటికీ ఈ చట్టం ఎందుకు కొనసాగుతూ వుంది. స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు పూర్తయినా నాటి వరకూ గ్రామ సంపదగా పరిగణించబడుతున్న అడవులను ఆంగ్లేయులు వారి చేతి నుంచి లాక్కుని ప్రభుత్వానికి చెందిన సంపదగా ప్రకటించినట్లయితే 1947లో మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన ప్రభుత్వం గ్రామ సంపదగా తిరిగి ప్రకటించవలసింది. కానీ ఆ పని నేటివరకూ జరగలేదు. మరి ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని నేను ఎలా విశ్వసించను.

1894లో ఆంగ్లేయులు ఒక చట్టాన్ని రూపొందించారు. దాని పేరు ల్యాండ్ ఎక్విజేషన్ యాక్ట్. భూ అధిగ్రహణ చట్టం. ఈ చట్టం గ్రామాలలో ఉండే వారి భూములను కబళించటానికి ఆంగ్లేయులకు ఒక చట్టం కావలసి వచ్చింది. ఆంగ్లేయ పోలీసు అధికారులు ఊరూరుకి వెళ్ళే వారు అక్కడి ప్రజలను కొట్టి,దండించి అక్కడి భూములను లాక్కునేవారు. వాళ్ళు కేవలం భూములను లాక్కోవటమే కాదు. భారతదేశంలోని పెద్దపెద్ద రాజ్యాలనే లాక్కున్నారు. దీనికి సంబందించినదే కథ మీరు వినే వుంటారు. ఝాన్సీ రాణీ లక్ష్మీ భాయ్ రాజ్యాన్ని కూడా కబళించారు ఆంగ్లేయులు. ఝాన్సీలక్ష్మీబాయ్ రాజ్యాన్ని ఆంగ్లేయులు జప్తు చేసుకోవటాన్నే ఈ దుశ్చర్యను వ్యతిరేకిస్తూ ఝాన్సీలక్ష్మీ బాయ్ యుద్ధం చేసింది. తరువాతి కాలంలో ఝాన్సీలక్ష్మీ భాయ్‌ని హత్యచేయించారు. మనదేశానికి చెందిన కొందరు దేశ ద్రోహులు ఆంగ్లేయులతో చేతులు కలిపి కుట్ర పన్ని ఝాన్సి లక్ష్మీబాయ్‌ని మోసపూరితంగా హత్య చేయించారు. అదే దేశ ద్రోహుల వంశం నేటికీ మనదేశంలో కొనసాగుతూ వుంది. ఝాన్సీ లక్ష్మీ బాయ్ హత్య చేయబడింది ఏ విషయంలో?

ఝాన్సీలక్ష్మీ బాయ్ రాజ్యాన్ని ఆంగ్లేయులు జప్తు చేసుకోవటం జరిగింది. అప్పట్లో ఒక అంగ్లేయ అధికారి ఉండేవాడు. అతని పేరు డల్హౌసి. ఆయన తరచుగా ఇలా అంటూ ఉండేవాడు. మనం ఈ రాజ్యాలను జప్తు చేసుకోవలసి వస్తుంది. మనం గ్రామలలోని భూములను బలవంతంగా జప్తు చేసుకోవలసి

వస్తుంది. అందుకుగాను ఎన్నో హింసాయుత పద్దతులను అవలంబించవలసి వస్తుంది. ఆ ప్రయత్నంలో ఆంగ్లేయులకూ ఎంతో నష్టం వాటిల్లుతుంది. ఇలా జప్తు చేసుకోవటానికి సంబంధించిన ఒక్క చట్టాన్ని రూపొందిస్తే ఎలా వుంటుంది. ఈ ఉద్దేశ్యంతో తను గ్రామాలలోని భూములను కబళించటానికిగాను ఒక చట్టాన్ని రూ పొందించారు.దాని పేరే ల్యాండ్ ఎక్విజేషన్ యాక్ట్. భూ అధిగ్రహణ చట్టం ఈ యాక్ట్‌ను 103 సంవత్సరాల క్రితం ఆంగ్లేయులు రూపొందించారు. ఊరూరిలోనూ కనబడ్డ భూమినల్లా సొంతం చేసుకోవటానికి అలా వారి నుంచి లాక్కున్న భూమిని ఆంగ్లేయ ప్రభుత్వం ఈస్టిండియా ప్రభుత్వానికైనా అమ్మవచ్చు. లేదు మరో విదేశీ కంపెనీకైనా అమ్మవచ్చు. నాటి ఆంగ్లేయు ప్రభుత్వం ఇదే వ్యాపారం చేస్తూ ఉండేది.

ఇక మీరు తెలుసుకోవలసిన విషయం. మన దౌర్భాగ్యం ఏమిటంటే 103 సంవత్సరాల క్రితం ఆదే చట్టం నేటికీ మనదేశంలో అమలులో వుంది. నాటికి నేటికీ ఉన్న వ్యత్యాసమల్లా ఒక్కటే. అప్పట్లో ఆంగ్లేయ ప్రభుత్వం మన రైతుల భూములను స్వాధీనం చేసుకొని విదేశీ కంపెనీలకు అమ్మగా, నేడు మన ప్రభుత్వమే మన రైతుల భూములను స్వాధీనం చేసుకొని విదేశీ కంపెనీలకు అమ్ముతోంది. ఇదొక్కటే తేడా. ఈ పని చేయడానికి ఈ ప్రభుత్వాలు చూపుతున్న హేతువు ఏమిటి? దేశ ప్రగతి కోసం దేశం యొక్క పురోభివృద్ధి కోసం దేశంలోని రైతుల భూములను స్వాధీనం చేసుకొని విదేశీ కంపెనీలకు ఇవ్వడం తప్పనిసరి. దీని వల్ల ఏం జరిగింది? గత 5 సంవత్సరాలలో 1991 నుండి 1996 మధ్యకాలంలో మహారాష్ట్రంలోని వేల హెక్టార్లలోని భూమి విదేశీ కంపెనీలకు అమ్మడం జరిగింది. గుజరాత్‌లో గత 5 సంవత్సరాలల్లో వేల హెక్టార్ల భూమి రైతుల నుంచి జప్తు చేసుకొబడి విదేశీ కంపెనీలకు అమ్మబడింది. ఈ విషయంలో భారతదేశంలోని ఏ ప్రభుత్వానికీ మినహాయింపు లేదు. కర్ణాటకలో అయితే వేల హెక్టార్ల అడవులు నరకబడి విదేశీ కంపెనీలకూ వారి కర్మాగారాల స్థావరాల కోసమని అప్పగించబడ్డాయి. కొజంట్రిక్స్ యొక్క విద్యుదుత్పత్తి స్థాపన కోసం పశ్చిమ కర్ణాటకలోని దట్టమైన అడవులను నరకడానికి, అక్కడ విదేశీ కంపెనీలు

స్థాపించబడడానికి రంగం సిద్దమవుతోంది. ఈ దేశంలో అప్పుడు ఇటువంటి వ్యాపారాలను ఆంగ్లేయ ప్రభుత్వం చేసేది అదే వ్యాపారాన్ని స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు అయినా భారత ప్రభుత్వం కూడా చేస్తుందంటే దీనిని ఆంగ్లేయుల ప్రభుత్వం అనాలా? లేక భారత ప్రభుత్వం అనాలా? ఇటువంటి పరిస్థితుల్లో మనది స్వతంత్ర్య ప్రభుత్వం అనేది ఎలా? పనులన్నీ అదే విధంగా జరుగుతున్నాయి. దేశం ఆదే మార్గంలో పాలించబడుతూవుంది. ఆంగ్లేయులు నడచిన మార్గంలోనే మన ప్రభుత్వాలు నడుస్తున్నాయి.

1860లో ఆంగ్లేయులు ఒక చట్టాన్ని చేశారు. దాని పేరు ఇండియన్ పోలీస్ యాక్ట్. భారతీయ పోలీసు చట్టం 1860లో ఆంగ్లేయులు ఈ చట్టాన్ని ఎందుకు రూపొందించారు. అందుకు కారణం 1857లో మనదేశంలో గొప్ప విప్లవం జరిగింది. దేశమంతటా తిరుగుబాటు జరిగింది. మంగల్‌పాండేకి, బైరక్‌పూర్ సైనిక స్థావరంలో శిక్ష విధించబడింది. దానితో దేశమంతా బగ్గుమంది. ప్రతి గ్రామంలోనూ ప్రతి ఒక్కరూ ముందుకొచ్చారు. యువకులంతా కలసి ఒక కూటమిగా కలిసొచ్చారు. ఆ యువకుల మండళ్ళతో ప్రభుత్వానికి ప్రమాదం ముచ్చుకొచ్చింది. ఈ కారణం చేత ఆంగ్లేయుల ప్రభుత్వం భారతీయ విప్లవ వీరులను దండించడానికి, దారుణంగా శిక్షించటానికి వారిని యధేచ్ఛగా చంపటానికి ఒక ప్రత్యేక చట్టాన్ని రూపొందించింది. దానిపేరు ఇండియన్ పోలీస్ యాక్ట్.

ఈ యాక్టులో వారు ఏం చేశారు. ప్రతి ఆంగ్లేయ రక్షక భటుని చేతికి ఒక లాఠీని అప్పజెప్పారు. నువ్వు భారతీయ విప్లవ వీరులపై లాఠీ చార్జ్ చెయ్యి అంటూ ఆ చట్టాన్ని ఏ విధంగా రూపొందించారంటే, ప్రతి ఆంగ్లేయ పోలీసు అధికారికీ భారతీయ విప్లవ వీరులపై లాఠీ చార్జ్ చేసే అదికారం ఉంటుంది. దీనినే సాంకేతిక పరిభాషలో చెప్పాలంటే ప్రతి ఆంగ్లేయ అధికారికి దాడి చేసే అవకాశం ఉంటుంది.కానీ దెబ్బలు తినే వ్యక్తికి తనను తాను రక్షించుకునే అవకాశం ఉండదు. ఇప్పుడు ఒక ఆంగ్లేయ సిపాయి నిష్కారణంగా ఎవరినైనా దండిస్తుంటే ఆ వ్యక్తి తట్టుకోలేక తిరిగి ఆ సిపాయి మీద దండిస్తే, ఆంగ్లేయ సిపాయిని దండించినందుకుగాను ఆ వ్యక్తిపై కేసు నమోదు చేయబడుతుంది. కానీ ఆంగ్లేయ


సిపాయిపై కాదు. ఇదే పనికోపం ఆంగ్లేయులు ప్రతి సిపాయి చేతికి లాఠీని ఇచ్చారు. ఆ లాఠీల ద్వారా మనదేశంలో ఇష్టం వచ్చినట్లు లాఠీ ఛార్జీలు జరుగుతుండేవి. ఆంగ్లేయులు 1860లో చేసిన అదే చట్టం నేటికీ మనదేశంలో కొనసాగుతుంది. భారతదేశంలో నేడు ప్రతీ కానిస్టేబుల్ చేతిలో కర్ర పుచుకుని ఎందుకు తిరుగుతున్నాడని మీకు బహుశా తెలియదేమో. భారతదేశంలో ప్రతి కానిస్టేబుల్‌కీ చేతిలో కర్రనిచ్చినదెవరు? ఆ చట్టం ఏమిటి ఆ చట్టం ఆంగ్లేయులు 1860లో రూపొందించిన చట్టం వారు ఆ లాఠీని అప్పగించినది ఎందుకు? భారతీయులను దండించమని తమ సోదరులనే దండించమని అప్పట్లో ఎంతో మంది భారతీయులు ఆంగ్లేయుల ప్రభుత్వంలో పనిచేసేవారు. ఆంగ్లేయుల పోలీసు శాఖలోనూ పని చేసేవారు. అలా భారతీయ అధికారులతోటే భారతీయులనే దండింపచేసేవారు. ఆంగ్లేయ అధికారులు తరువాత వచ్చేవారు. మొదట భారతీయ సోదరుడే మరో భారతీయ సోదరుడను దండించేవారు. 1860లో ఆంగ్లేయుల పరిపాలనా కాలంలో ఇటువంటి సన్నివేశాలు చోటు చేసుకునేవి అంటే మనం అర్థం చేసుకోవచ్చు. కానీ మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు అయినా నేటికీ అదే సన్నివేశాలు మన కళ్ళ ముందు కనిపిస్తున్నాయంటే ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్లు విశ్వసించేది ఎలా? 1860లో రూపొందించిన ఈ చట్టాన్ని అనుసరించి ఏ చట్టాన్ని బట్టీ అయితే ఆంగ్లేయ అధికారికి దాడిచేసి శిక్షించి చంపే హక్కు ఉంటుంది. కానీ ప్రాణాలు పోగొట్టుకుంటున్న వ్యక్తికి తనను తాను సంరక్షించుకునే హక్కు లేదు. అదే ఇండియన్ పోలీస్ యాక్ట్.

దీనిని అనుసరించే 1919 ఏప్రిల్ 13వ తేదీన జలియన్‌వాలా బాగ్‌లో కాల్చివేత ఉదంతం జరిగింది. అక్కడ ఏవిధమైన ఉద్రిక్తత చోటు చేసుకునే అవకాశమే లేదు. ఒక ఉద్యమకారుడి చేతిలోనూ ఏవిధమైన ఆయుధమూ లేదు. ఆ ఉద్యమకారులపై కాల్చివేతకు ఆదేశాలిచ్చారు. అంతటి ఘోరమైన హత్యకు ఉపక్రమించిన 20 వేల మందిపై కాల్పులు జరిగినా ఆ అధికారికి కోర్టులో శిక్ష పడలేదు. ఎందుకంటే న్యాయమూర్తి అన్నాడు 1860 నాటి పోలీసు చట్టం పోలీసు అధికారికి చంపే అధికారం ఇస్తుంది. కానీ అక్కడి వారికి తమను తాము

సంరక్షించుకునే అధికారాన్ని మాత్రం ఇవ్వదు. అందుకే ఈ జలియన్‌వాలాబాగ్ విషయంతో పోలీస్ అధికారి డైయ్యర్ తప్పేమీ లేదు. ఇలా భారతీయ వీరులను సర్వనాశనం చేయటానికి ప్రజల హక్కులను కాలరాచటానికి రూపొందించబడిన పోలీసు చట్టం స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్ళు అయినా నేటికీ మనదేశంలో అమలులో ఉంది. అందుకే మిత్రులారా నేను అంటాను. మన దేశానికి ఇంకా స్వాతంత్ర్యం ఇంకా రాలేదు. నిజమైన స్వాతంత్ర్యం కోసం మనమంతా ఉద్యమించవలసి వుంది.

అదే మొట్టమొదటిది స్వదేశీ ఉద్యమం

అలాగే స్వాతంత్ర్య ఉద్యమం



వందేమాతరం

డాక్టర్‌గారూ ప్లీజ్

మీరొక వాస్తవాన్ని తెలుసుకుంటే నవ్విపోతారు. భారతదేశంలో తమ అమ్మకాలను కొనసాగిస్తున్న అమెరికా దేశానికి చెందిన ఎన్నో మందుల కంపెనీలలో ఒక కంపెనీ ప్రత్యేకించి ఒక మందును ఇక్కడ అమ్ముతూ ఉంది. దాని పేరు విక్స్. భారతదేశంలో మేము ఒక చిన్నపాటి సర్వే చేపట్టాము. ఆ సర్వే ఏమిటంటే, ఏదైనా మందుల దుకాణములో డాక్టరు సూచించకుండా కూడా అత్యధికంగా అమ్ముడుపోయే మందు ఏమిటి? దీనికి సంబంధించి ఒక చిన్నపాటి సర్వే నిర్వహించాం. మేమంతా ఒక బృందంగా ఏర్పడి ఈ దిశలో పనిచేశాం. మాకు తెలిసిన దేమిటంటే డాక్టర్ యొక్క ప్రిస్క్రిప్షన్ లేకుండానే, వైద్యుని చేత సూచించబడకుండానే ప్రతీ మందుల దుకాణంలోనూ అత్యధికంగా అమ్ముడుపోయే ఏకైక బ్రాండ్ విక్స్. గొంతులో గరగరా విక్స్ తీసుకోండి. జలుబు, పడిశం, దగ్గా, విక్స్ తీసుకోండి. ఇది వస్తే విక్స్ తీసుకోండి. అది వస్తే విక్స్ తీసుకోండి. ఇలా అత్యధికంగా వీళ్ళు వ్యాపార ప్రకటనలు ఇస్తూ ఉంటారు. ఇక దేశమంతా జనుల మానసిక స్థితి ఏ స్థాయికి చేరిందంటే గొంతులో గరగరగా ఉంటే విక్స్ తీసుకోండి. జలుబు చేస్తే విక్స్ తీసుకోండి. దగ్గొస్తే విక్స్ తీసుకోండి. ఏమొచ్చినా విక్స్ తీసుకోండి. ఇలా ఈ ఒక్క బ్రాండ్ నేమ్ మాత్రమే అత్యధికంగా అమ్ముడుపోతూ ఉంది. ఆ తరువాత మేము మా సర్వేలో మరొక విషయాన్ని గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించాం. అమెరికా దేశానికి చెందిన ఏ కంపెనీ అయితే మన దేశంలో ఈ విక్స్‌ను తయారుచేసి అమ్ముతుందో ఆ కంపెనీ పేరు ప్రోక్టరాండ్ గాంబుల్. ఇదే కంపెనీ అమెరికాలో కూడా ఈ మందును తయారుచేసి అమ్ముతుందా? ఐరోపా దేశాలలో కూడా అమ్ముతూ ఉందా? ఎందుకంటే ఈ ప్రోక్టరాండ్ గాంబుల్ యొక్క బజారు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో ఉంది. 56 దేశాలలో ఈ కంపెనీ వ్యాపారం చేస్తూ ఉంది. ఆ తరువాత మాకు తెలిసిన దేమిటంటే ఈ మందు అమెరికాలో అమ్ముడు పోదు. ఐరోపాలోనూ అమ్ముడుపోదు. ఫ్రాన్స్‌లో పోదు. జర్మనీలో పోదు. స్వీడన్‌లో పోదు. స్విట్జర్లాండ్‌లో పోదు. డెన్మార్క్‌లో పోదు. నార్వేలో పోదు. ఐర్లాండ్‌లో లేదు. స్కాట్‌లాండ్‌లో

లేదు. ఇంగ్లాండ్‌లోను లేదు. ఏ దేశంలోనూ లేని వారి బ్రాండ్ భారతదేశంలో అత్యధికంగా వారికి లాభాలు ఆర్జించి పెడుతుంది. ప్రోక్టరాండ్ గాంబుల్‌కు చెందిన ఒక అధికారిని నేను అడిగా చూశాను. మీరు తయారుచేసే ఎన్నో ఉత్పత్తులు భారతదేశంలో విఫణిలో అమ్ముడుపోతున్నాయి కదా, వీటిలో అత్యధికంగా లాభాలు అర్జించి పెట్టేది ఏది అని అడిగితే, వేరే మందుల వల్ల మాకు పెద్దగా లాభం లేదు. మాకు లాభాలు గడించి పెడుతున్నదల్లా విక్స్ మాత్రమే అని చెప్పాడు. ఇతరములైన మందులు నష్టాన్నిస్తూ ఉంటే ఒక్క విక్స్ మాత్రం లాభాలనర్జించి పెడుతుంది. అంటే ఇతరములైన మందుల అమ్మకాలలో వచ్చే నష్టాన్ని ఈ విక్స్ మందుల అమ్మకాలు భర్తీ చేస్తూ ఉన్నాయి. ఇలా బాహాటంగా దేశంలో ఇవి అమ్ముడు పోతూ ఉన్నాయి. ఇలా భారతీయ విఫణిలో ఎన్నో మందులను టెలివిజన్‌లో వ్యాపార ప్రకటనల ద్వారా, రేడియోలో వ్యాపార ప్రకటనల ద్వారా, వార్తాపత్రికల్లో వ్యాపార ప్రకటనల ద్వారా ఆయా కర్మాగారాలు అమ్ముతూ ఉంటాయి.

మీరొక సత్యం తెలుసుకోండి. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో మందులకు సంబంధించి వ్యాపార ప్రకటనలు ఇవ్వకూడదు. అది టెలివిజన్‌లోనైనా కావచ్చు. రేడియోలోనైనా కావచ్చు. వార్తాపత్రికల్లోనైనా కావచ్చు. వీటిద్వారా అసలు వ్యాపార ప్రకటనలు ఇవ్వనే కూడదు. కానీ భారతదేశంలో మాత్రం ఈ విషయమై ఎటువంటి నియంత్రణా లేదు. భారతదేశంలో మందులకు సంబంధించి టెలివిజన్‌లోనూ, రేడియోల్లోనూ, వార్తాపత్రికల్లోనూ అనియంత్రితముగా వ్యాపార ప్రకటనలు వెలువడుతూనే ఉంటాయి. నిజానికి దీనికి సంబంధించిన చట్టం ఉంది. అయినప్పటికీ ఇలా జరుగుతూ ఉంది. మీరీ విషయం తెలుసుకుంటే ఆశ్చర్యపోతారు. ఇలా చేయకూడదు అని చట్టం కూడా ఉంది. అయినప్పటికీ ఇలా జరుగుతూ ఉంది. కొన్ని దేశాలలో చట్టాలు పటిష్ఠంగా అమలు చేయబడుతుంటాయి. సింగపూర్ అన్న చిన్నదేశం ఒకటి ఉంది. అది మన పొరుగుననే ఉంది. అక్కడ ఈ చట్టం ఉంది. అయితే సింగపూర్‌లో ఈ ఉల్లంగించి టెలివిజన్‌లో మందులకు సంబంధించి వ్యాపార ప్రకటనను ఇచ్చే సాహసానికి

ఎవ్వరూ ఒడి గట్టలేరు. ఆ ప్రశ్నే ఉత్పన్నం కాదు. చిన్న దేశమైనా ఆ చట్టాన్ని ఎంతో పటిష్ఠంగా అమలు చేస్తోంది. కానీ మనది ఇంత పెద్ద దేశమైన, ఇంత పెద్ద ప్రజాస్వామ్యమైన, ఇంత పెద్ద ప్రభుత్వమున్న మన అధికార యంత్రాంగంలో ఇంత మంది జనబలమున్నా దీనిని అమలే చేయలేకపోతూ ఉంటారు. కనుక ఇలా ఎన్నో మందులు వేల సంఖ్యలో నిరర్థకముగా మన మందుల బజారులో అమ్ముడుపోతూ ఉన్నాయి.

మరిప్పుడు మేమేమి చేయగలము అని మీరు అడుగుతారేమో. ఈ విషయంలో మీరు పోషించవలసిన పాత్ర ఎంతో ముఖ్యమైనదని నేను భావిస్తాను. మీరు పోషించవలసిన పాత్ర ఏమిటంటే ఒక సహృదయత కలిగిన వైద్యునిగా, ఒక వివేకవంతుడైన వైద్యునిగా మీరు చిత్త శుద్ధితో ఒక దృఢ సంకల్పం చేయాలి. అది ఏమిటంటే, నేను వైద్యునిగా ఎప్పటికీ నేను వ్రాసే మందుల చీటీపై అనవసరమైన మందుల పేర్లు నేను వ్రాయను. **ఏ మందులైతే భారతదేశంలో రోగులకు ఉపకరించడానికి బదులు కేవలం లాభాలు గడించడానికి మాత్రమే బజారులో ఉన్నాయో అటువంటి మందుల పేర్లు నేను ఎన్నటికీ నా మందుల చీటీలో వ్రాయను** అని మీరు దృఢసంకల్పం చేసుకోవాలి. మీరు ఈ మాత్రం చిన్న పని చేశారంటే భారతదేశంలో జనుల వేల కోట్ల రూపాయలు వ్యర్థం కాకుండా రక్షించిన వారవుతారు. జనుల డబ్బు ఎలాగో ఆదా అవుతుంది. దానితోపాటు అది భారతీయుల ప్రాణాలకు కూడా సంరక్షణను కల్పిస్తుంది. వారి జీవితాన్ని నిలబెట్టినదవుతుంది. కనుక మీరు మీ హృదయంలో ఇటువంటి సంకల్పం చేసినట్లయితే ఇది ఎంతో పవిత్రమైన సంకల్ప మవుతుంది. ఇది మీ గౌరవాన్ని ఎంతో పెంపొందిస్తుందే, తప్ప తరిగించదు. రోగుల హృదయాలలో మీరు మరింత పూజనీయులవుతారు. ఇలా చేసినట్లయితే రోగులందరు మిమ్మల్ని ఆరాధ్యులుగా తమ హృదయాలలో శాశ్వతంగా నిలుపుకుంటారు. ఈ చిన్న పని మీరు చేసినంత మాత్రముననే.

నేనొక ఉదాహరణ ద్వారా మీకీవిషయాన్ని వివరిస్తాను. స్వీడన్ అని ఒక చిన్న దేశం ఉంది. స్వీడన్ దేశంలో 1980వ దశకంలో చట్టం అమలులో

కొద్దిపాటి పటిష్ఠత లోపించింది. దానితో విదేశీ కంపెనీలు తమ మందులతో అక్కడి బజారును నింపి వేశాయి. స్వీడన్ యొక్క బజారులో అనవసరమైనా, నిరర్థకములైన మందులు భారీ సంఖ్యలో వచ్చి పడ్డాయి. ఏ మందులు జనుల మృత్యువుకు కూడా కారణాలవుతున్నాయో అటువంటి మందులు కూడా ఏ విధమైన నియంత్రణ లేకుండా అమ్ముడు పోసాగాయి. ఒక మందుంది. దాని పేరు క్విలోక్వినాల్. ఈ మందు అత్యధికంగా 1980వ దశకంలో స్వీడన్ మరియు పొరుగు దేశాలలో అమ్ముడుపోతూ ఉండేది. ఒక పెద్ద విదేశీ కంపెనీ ఈ మందు యొక్క వ్యాపారాన్ని కొనసాగిస్తూ ఉండేది. స్వీడన్‌లో ఒక సున్నిత హృదయుడైన వైద్యుడు దీనికి వ్యతిరేకంగా తిరుగుబావుటు లేవనెత్తాడు. ఎంతో సహృదయుడైన వైద్యుడు. అతను దీనిని వ్యతిరేకించాడు. తన పేరు డా॥ ఓలె. స్వీడన్ ఒక చిన్న దేశం. అక్కడి జనసంఖ్య కూడా చాలా తక్కువ. భారతదేశంలో ఒక జిల్లాతో సమానంగా ఉంటుంది అక్కడి జనాభా. కానీ జనసంఖ్య కూడా చాలా తక్కువ. భారతదేశంలో ఒక జిల్లాతో సమానంగా ఉంటుంది అక్కడి జనాభా. కానీ అక్కడ ఈ సున్నితమనస్కుడైన డా॥ ఓలె, నా దేశ ప్రజలు ఇటువంటి పనికిమాలిన మందులు తీసుకోవలసి రావడం, వారి లివర్ పాడైపోవడం, కిడ్నీస్ పాడైపోవడం, వారు మృత్యుముఖంలోకి పోవడం, పైగా లక్షల కోట్ల రూపాయలు స్వీడన్ నుంచి ఇతర దేశాలకు తరలిపోవడం, నేను ఇదంతా జరుగుతుంటే చూస్తూ ఊరుకోలేను, నేను దీనిని తప్పకుండా నిరోధిస్తాను అని ఆ స్వీడన్‌లోని వైద్యుడు తన తోటి వైద్యులందరికీ ఈ విషయాన్ని వివరించడం మొదలుపెట్టాడు. క్రమక్రమంగా ఒక సంస్థ ఏర్పాటయింది. ఆ సంస్థలో మూడు వేల మంది సభ్యులయ్యారు. ఈ మూడు వేల మంది వైద్యులు కలిసి డా॥ ఓలేతో కూడి ఒక సంకల్పం చేశారు. ఆ మూడు వేల మంది వైద్యులు డా॥ ఓలేతో కలిసి చేసిన సంకల్పమేమిటంటే మేము ఎన్నడూ కూడా ఒక ఔషధాన్ని కేవలం అది మార్కెట్లో లభిస్తున్న కారణం చేతనే రోగి కోసం వ్రాయము. మేము ఎప్పుడైనా రోగికి అత్యవసరమైన కారణంగానే ఒక మందును రోగికి సూచిస్తాము. అసలు మందులు వ్రాయవలసిన అవకాశమే లేకపోతే మేమే స్వయముగా రోగులకు వివరిస్తాం. మీరు ఎటువంటి మందులు తీసుకోవలసిన అవసరం లేదు. మీరు జీవితంలో

ఈ ఈ జాగ్రత్తలు తీసుకోండి చాలు అని. ఇలా వారు కేవలం అవసరమైనటువంటి మందులను మాత్రమే ప్రిస్క్రైబ్ చేస్తాము తప్ప అనవసరములైన, నిరర్థకములైన మందులను మేము ఎన్నడూ ప్రిస్క్రైబ్ చేయము అని సంకల్పం చేశారు. ఇలా వాళ్ళు క్విసోక్వినాల్ నుంచి మొదలు పెట్టారు. క్విసోక్వినాల్‌కే సన్నిహితంగా మరొక మందుంటుంది. అది మీకు తెలుసు మాక్సోఫామ్. మరొకటి ఆంట్రోబయోఫామ్. ఇలా మాక్సోఫామ్, ఆంట్రోబయోఫామ్, క్విలోక్వినాల్ ఇలా ఒక జాబితాను వారు తయారు చేశారు. ఈ మూడువేల మంది వైద్యుల క్లినిక్‌లన్నింటిలోను ఆ జాబితా గోడకు అతికించబడింది. వైద్యులందరితోనూ మీరు ప్రిస్క్రిప్షన్ వ్రాసే ముందు, రోగులకు మందులను సూచించే ముందు ఈ జాబితాను దృష్టిలో ఉంచుకోవాలి అని చెప్పబడింది. తత్ఫలితంగా ఏం జరిగిందంటే 1980లో ఈ ఉద్యమం మొదలయ్యింది, 1984 వచ్చేసరికి స్వీడన్‌లోని మందుల బజారులో అనవసరమైన మందుల అమ్మకం పూర్తిగా ఆగిపోయింది. ఒక్క వైద్యుడు ముందడుగు వేశాడు, తాను తన తోటి వైద్యులను సన్నద్ధులను చేశాడు, వారి సున్నితత్వాన్ని మరింత పెంచాడు. వారిని మరింత సంవేదనాశీలురుగా మార్చాడు. మేధస్సు అయితే వైద్యులందరికీ ఉంటుంది కేవలం సున్నితత్వం మాత్రమే మరింత పెరగవలసి ఉంటుంది. వారిలో ఈ సున్నితత్వం పెరిగి పెరిగి ఒక రోజు వారు ఈ దృఢసంకల్పం చేశారు. ఇక వారు చేసిన రెండవ సంకల్పం, మూడువేల మంది వైద్యులతో కూడిన మన ఈ సంస్థ రాబోయేకాలంలో ఇదే మార్గంలో చరించడానికి ఇష్టపడే మరింత మంది వైద్యులను తమలో కలుపుకోవాలి. ఇలా భావించటంతో క్రమక్రమంగా వారి సంఖ్య పెరుగసాగింది. రాను రాను మరింత విస్తరించి ఈ ఉద్యమం స్వీడన్ దాటి డెన్మార్క్‌కు చేరింది. డెన్మార్క్‌ను దాటి నార్వేను చేరింది. ఆ తరువాత జర్మనీ, ఫ్రాన్స్‌లకు విస్తరించింది. ఇలా అదొక బృహత్ సంస్థగా మారింది. నేటికి ఆ సంస్థ ఆయా దేశాలలో విజయవంతంగా పని చేస్తూ ఉంది. ఆ సంస్థ పేరు డాక్టర్స్ వితౌట్ ఫ్రాంటియర్స్. సంకుచితత్వపు పరిధులు లేనివైద్యులు. వీరంతా కలిసి ఐరోపా ఖండం మొత్తంలోనూ ముఖ్యంగా ఈ నార్డిక్ కంట్రీస్‌గా పిలువబడే దేశాలలో ఏకైక లక్ష్యంతో ఉద్యమాన్ని కొనసాగిస్తూ ఉన్నారు. ఆ ఉద్యమం ఎంతగానో

విజయవంతమైంది. వారు సాధించినవిజయం వల్ల అనవసరములైనా, నిరర్థకములైన మందులు ఒక్కటి కూడా అక్కడి బజారులో అమ్ముడుపోయే అవకాశమే లేదు, ఎందుకంటే అసలు వారటువంటి మందులను రోగులకు సూచించనే సూచించరు. ఆయా మందుల కంపెనీలన్నీ ఆ వైద్యులను ప్రలోభ పెట్టడానికి నానాప్రయత్నాలు చేసి విఫలమయ్యాయి. ఎన్నో రకాలైన ప్రలోభాలతో ఆ వైద్యులను లొంగదీసుకోవాలని అవి ప్రయత్నించాయి. కానీ ఆ వైద్యులు ఎన్నడూ లొంగలేదు. ఆ వైద్యులపట్ల గౌరవము, వారి ప్రతిష్ఠ రోజు రోజుకి అక్కడి రోగులలో మరింతగా పెరిగింది. ఇక్కడ మీకు మరో గొప్ప విషయం చెప్పాలి, ఈ డాక్టర్లు చేసే ప్రాక్టీస్‌ను గురించి. వారిని మళ్ళీ ప్రశ్నించడం జరిగింది. మరీ మీ ప్రాక్టీస్ ఎలా గడిచింది. మీ ఈ అనవసరములైన, పనికిమాలిన మందులను గురించి వ్రాసినపుడు ఆయా కంపెనీలు కూడా మీకు కమీషన్ ఇవ్వడం ఆపివేసి ఉంటాయి కదా, తద్వారా మీ సంపాదన తగ్గిపోయి ఉంటుంది కదా, అంటే డాక్టర్లందరూ అంటారు- నిజానికి మా సంపాదన మునుపటి కంటే ఎక్కువయ్యింది. ఎందుకు? ఎందుకంటే మొదట్లో ఏ రోగులైతే మమ్మల్ని సంశయ దృష్టితో చూసేవారో, మమ్మల్ని అనుమానించే వారో వారిలో మాపై విశ్వాసం పెరిగింది. అందుకే మునుపటి కంటే ఎక్కువగా మా వద్దకు రోగులు రావడం మొదలయ్యింది. ఈ సంస్థను ప్రారంభించిన డా॥ ఓలే ప్రస్తుతం స్వర్గస్థులయ్యారు. వారు స్వర్గస్థులు కావడానికి పూర్వం వారితో జరిగిన సుదీర్ఘమైన ఇంటర్వ్యూ ఒకటి వచ్చింది. ఆ ఇంటర్వ్యూలో వారిని ఇలా అడగడం జరిగింది. మీరు ఇలా అనవసరమైనా, నిరర్థకములైన మందులను బహిష్కరించే ఉద్యమాన్ని ప్రారంభించిన తరువాత మీ వ్యక్తిగత ఆదాయం ఏ స్థాయిలో ఉండింది అని అడిగితే, ఆ ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ నా వ్యక్తిగత ఆదాయం మూడున్నర రెట్లు పెరిగింది అని చెప్పారు. ఎందుకంటే నా దగ్గరకు వచ్చేవారో ఇపుడు అంతకంటే ఎన్నో రెట్లు ఎక్కువమంది నా దగ్గరకు వస్తూ వున్నారు. పైగా నాకు ఇతర దేశాల వారు కూడా ఆహ్వానం పలుకుతూ ఉన్నారు. ఎందుకంటే నేను ఈ ఉద్యమానికి నాయకుడిగా పేరు ప్రతిష్ఠలు గడించాను. కనుక దగ్గరలోని 22 నుంచి 25 దేశాలకు నా రాకపోకలు జరుగుతూ ఉంటాయి. వారిలో

కొందరైతే నన్ను సాక్షాత్తు దేవుడిగా భావిస్తూ ఉంటారు. ఇటువంటి నిజాయితీ పరులైన వైద్యులు ప్రపంచానికి ఎంతో అవసరం అని వారు కొనియాడుతూ ఉంటారు.

నేను మీకు విన్నవించేదేమిటంటే స్వీడన్ డా॥ ఓలే వంటి వారు ఉండే అవకాశం ఉన్నప్పుడు భారతదేశంలో కూడా డా॥ ఓలే వంటి వైద్యులు వందల్లో, వేలల్లో, లక్షల్లో ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే మనమూ ఆయన లాంటి వాళ్ళమే. మన సున్నితత్వం కూడా ఆయన సున్నితత్వంతో పోల్చదగినదే. మన మేధస్సు కూడా వారి మేధస్సుకు సమానమే. మనం కేవలం ఒక దిశానిర్దేశం చేసుకొని పనిలో నిమగ్నం కావలసిన అవసరం ఉంది అంతే. తక్కినదంతా ఎలాగో వెనువెంటనే అనుసరిస్తుంది.

వైద్యులైన సోదరి సోదరులతో నా విన్నపం ఒక్కటే. మీరు మీ జీవితంలో ఒక చిన్న ముందడుగు వేయండి. ఆ ముందడుగు ఇక్కడి నుంచే వేయండి. అనవసరములైనా, నిరర్ధకములైన మందులను మేము ఏ రోగులకు వ్రాయము. ఎవరైనా ఆ మందుల ప్రాధాన్యతను గురించి మనతో వాదించినట్లయితే మేము వారిని నిరుత్సాహపరుస్తాము, వారిని డిస్కరేజ్ చేస్తాము. ఇలా చేసినట్లయితే ఈ కంపెనీల యొక్క ఇంతటి విశాలవంతమైన యంత్రాంగం, వేలకోట్ల లాభాలతో సాగుతున్న వారి పన్నాగం, దేనిద్వారా వారు వేల శాతంలో లాభాన్ని కొల్లగొడుతున్నారో ఇదంతా ఒక్క దెబ్బకు కుప్ప కూలిపోతుంది. మన ప్రభుత్వమైతే ఈ విషవలయాన్ని ఛేదించలేదు. ఎప్పుడైనా భవిష్యత్తులో ఒక నిజాయితీతో కూడుకున్న, అవినీతిని కూకటి వేళ్ళతో పెకిలించడానికి కంకణ బద్ధమైన ప్రభుత్వం వస్తే అటువంటి ప్రభుత్వం ఒక్క దెబ్బకు ఇటువంటి విషవలయాన్ని కుప్పకూల్చగలదు గాని అటువంటి ప్రభుత్వం వచ్చే వరకు మనం చేతులు ముడుచుకొని కూర్చోకూడదు. మనం మన స్థాయి నుంచే ఒక మార్పుకు అంకురార్పణ చేయగలం.

కనుక మీకు నేను చేయదలచుకున్న ఒక విన్నపం. అనవసరమైన మందులను నేను ఏ రోగికి ఎన్నడూ వ్రాయను. **రోగికి మందులు సూచించే**

ముందు మీ అంతరాత్మను మీరే ప్రశ్నించుకోండి. ఏ మందునైతే నేను నా భార్య కొరకు వ్రాసి ఇవ్వనో, ఏ మందును నా పిల్లలకు నేను వ్రాయనో, ఏ మందును నా సోదరిడికి నేను సూచించనో, ఏ మందులను నా తల్లిదండ్రుల కోసం నేను కొనాలనుకోనో అటువంటి మందులను నేను ఇతర రోగుల కోసం ఎందుకు వ్రాయాలి అని ప్రశ్నించుకోండి. మనం అనుక్షణం ఇదే కొలబద్ధతో ముందుకే గాలి. ఏ మందులు మన సొంత మనుషులు తినడం మనమిష్టపడమో అటువంటి మందులను మనమువెన్నడూ ఇతర రోగులకు వ్రాయకూడదు. అంతేకాదు. ఆ మందులు మీరయితే స్వయంగా తీసుకుంటారా? ఇవి ఒక్కసారి ఆలోచించండి. మిమ్మల్ని మీరు ఎలా చూసుకుంటారో ఇతరులను కూడా అదే విధంగా చూసుకున్నట్లయితే, అందరిని మీ కుటుంబ సభ్యులుగా భావించినట్లయితే ఎదురుపడ్డ అందరిలోనూ మన ప్రతిబింబాన్నే చూసుకునేటట్లయితే, సమాజ మంతటిని సొంత కుటుంబంగా భావించేటట్లయితే, ఈ రోగులు కూడా నా సోదరి సోదరుల వంటి వారే, ఈ రోగులు కూడా నా పిల్లలవంటి వారే, ఈ రోగులు కూడా నా సోదరిసోదరుల వంటి వారే, ఈ రోగులు కూడా నా పిల్లల వంటి వారే, ఈ రోగులు కూడా నా తల్లిదండ్రుల వంటి వారే అని మీరు భావించినట్లయితే ఇక మీ చేతులు కదలవు. మీరు ఆ విధమైన తప్పుడు ప్రిస్క్రిప్షన్ ఇక వ్రాయలేరు. నాటి నుంచే ఇక మీ జీవితంలో ఒక వినూత్నమైన అధ్యాయం ప్రారంభమైనట్లు. బహుశా అటువంటి మార్పుతోటే మీరు భారతదేశానికి చెందిన ఒక డా॥ ఓలే గా మారతారేమో. భారతమాత సంక్షేమం కోసం పరితపించే ఒక ఉద్యమ వీరునిగా మీరు అవతరిస్తారేమో. దీనిని ఎక్కడి నుంచి ప్రారంభించాలి అన్న విషయమైన ఒక సామాన్యమైన సంకేతమివ్వాలనుకుంటున్నాను.

మన భారతదేశంలో నిష్కారణంగా అమ్మబడుతున్న ఔషధాలలో ఎక్కువ భాగం హెల్త్ టానిక్‌లకు సంబంధించింది. వాటి బ్రాండ్ నేమ్స్ కొన్ని ఉన్నాయి. బూస్ట్ ఉంది. హార్లిక్స్ ఉంది. ప్రోటినెక్స్ ఉంది. బోర్నవిటా ఉంది. మాల్టోవా ఉంది. ఫుడ్స్ సప్లిమెంట్స్ రూపంలో వాటికున్న వేరు వేరు పేర్లు మీకు తెలుసు. ఇక్కడి నుంచే ప్రారంభించండి. ఎందుకంటే వీటిలో ఏ ఒక్కటి మనదేశ పౌరులకు

అవసరమే లేదు. ఎందుకనడుగుతారేమో. ఈ బూస్ట్‌లో ఉన్నదేమిటో, బోర్న్‌విటాలో ఉన్నదేమిటో, మాల్టోవాలో ఉన్నదేమిటో, ప్రోటినెక్స్‌లో ఉన్నదేమిటో మీకు తెలుసు కదా. దాని ధర 300 రూపాయలకు కి. కిలో 250 రూపాయలు ఒకటి, కిలో 280 ఒకటి. కిలో 300 రూపాయలు ఒకటి. 350 రూపాయలకు కిలో ఒకటి. 400 రూపాయలు కిలో ఒకటి. 350 రూపాయల విలువ జేసే లేదు 400 రూపాయల కిలో విలువజేసే హెల్త్ టానిక్‌ను మీరు ఎవరి కోసమైనా ప్రిస్క్రైబ్ చేస్తున్నట్లయితే అందుకు బదులుగా 30,40 రూపాయలకు కిలో లభించే వేరుశనగ పప్పులను తినమనండి. వేరుశనగతో పాటుగా మొక్కజొన్న తీసుకోండి. లేదా యవలు తీసుకోండి. లేదా శనగలు తీసుకోండి. శనగలు 20 రూపాయలు కిలో చొప్పున దొరుకుతున్నాయి. వేరుశనగ 40 రూపాయలకు కిలో చొప్పున దొరుకుతోంది. బార్లీ బియ్యం భారతదేశంలో 15,17 రూపాయలకు కిలో చొప్పున దొరుకుతోంది. వీటితో పాటు బెల్లం కూడా తీసుకోండి. బెల్లము వేరుశనగ కలిపి తినండి. బెల్లము శనగలు కలిపి తినండి. బెల్లము యవలపిండి కలిపి తినండి. లేదు బెల్లము, శనగపప్పు, వేరుశనగలు మూడు కలిపి తినండి. ఇవన్నీ ఎంతో తేలికగా దొరుకుతున్నాయి. ఇవి పెద్ద ఖరీదైనవేమి కాదు. ఇవన్నిఎంతో తక్కువ ధరకు లభించేవే. లేదు ఎవరైనా 400 రూపాయలకు కిలో చొప్పున హెల్త్ టానిక్‌ను కొనే తాహత్తు కలవారైతే వారిచేత 400 రూపాయలకు కిలో చొప్పున బాదం పప్పునే కొనుక్కొని తినమనండి. 200 రూపాయలకు కిలో చొప్పున దొరికే జీడిపప్పు తీసుకోండి. జీడిపప్పు, బాదంపప్పు, ఎండుద్రాక్ష కిస్‌మిస్ ఇటువంటి బలోపేతమైన ఆహారం మీకు ఏది మంచిదనిపిస్తే దానిని సూచించండి.

అలాగే అనవసరంగా ఎన్నో టానిక్‌లు మనదేశంలో అమ్ముడుపోతూ ఉన్నాయి. వాటిలో డెక్స్‌రేంజ్ అన్న టానిక్ భారీ స్థాయిలో మనదేశంలో అడ్డు లేకుండా అమ్ముడు పోతూ ఉంది. రక్తం తక్కువగా ఉండే రోగులకు ఈ టానిక్ వ్రాయబడుతూ ఉంది. ఇంతకు మునుపే ఎవరిచేతనైనా సూచించబడి అది వాడుతున్న రోగులెవరైనా మీ దగ్గరకు వస్తే, వారికి నచ్చజెప్పండి. బాబూ, నీకు

రక్తం లోపమే ఉంటే దానిమ్మ రసం త్రాగు. అది మనదేశంలో డెక్స్‌రేంజ్ కంటే ఎంతో తక్కువ ధరకు లభిస్తుంది. అలాగే ఉసిరి రసం తీసుకో. కలబంద రసం తీసుకో. తిప్పతీగ యొక్క కషాయాన్ని తయారుచేసుకొని త్రాగు. తిప్పతీగ వేరు తీసుకో. ఇవన్నీ రక్తలోపాన్ని నయం చేస్తాయి. అలాగే క్యారెట్ తీసుకోండి. ఇక జామలో ఎంత ఐరన్ ఉందో అంత ఆపిల్‌లో కూడా లేదు. అరటిపండు, జామ. భారతదేశంలో మనకున్న అనుకూలత ఏమిటంటే ఏ పండు ఎంత చౌకగా లభిస్తే దానిలో అంత ఎక్కువగా విటమిన్‌లు మరియు అంతే ఎక్కువగా పోషక విలువలు అందులో ఉంటూ ఉంటాయి. అరటిపండు చౌకయే. జామ కూడా చౌకయే. ఉసిరి కూడా చౌకైనదే. మీరు కేవలం రోగుల యొక్క దిశను కొద్దిగా మరలించండి. వారి దృక్కోణంలో మార్పు తీసుకురండి. ఎందుకంటే వాళ్ళ మనస్సులో దయ్యం పట్టినట్లుగా బూస్ట్ వల్లనే వాళ్ళ పిల్లలకు బలం లభిస్తుంది అన్న అపోహ పడిపోయింది. దానికి కారణం వారు ప్రతీరోజు టి.వి.లో ఈ వ్యాపార ప్రకటనలు చూస్తూ ఉంటారు. సచిన్ టెండుల్కర్ యొక్క శక్తి బూస్ట్. రాహుల్ ద్రావిడ్ యొక్క శక్తి బూస్ట్. మరో వీరేంద్ర సెహ్వాగ్ యొక్క శక్తి బూస్ట్. ధోని యొక్క శక్తి కూడా బూస్ట్. రోజు ఈ విషయాన్ని తాను టి.వి.లో చూస్తూనే ఉన్నాడు. క్రికెట్ చూస్తున్నంతసేపు ఈ వ్యాపార ప్రకటనలు వస్తూనే ఉంటాయి. తన కొడుకును కూడా టెండుల్కర్ లాగానే తయారు చేయాలనుకుంటున్నాడు. బూస్ట్ తింటే మాత్రమే అది సాధ్యం అని తాననుకుంటున్నాడు. ఇక్కడ చమత్కారవంతమైన విషయమేమిటంటే ఆ టెండుల్కర్ కూడా చిన్నప్పుడు బూస్ట్ తినలేదు. సెహ్వాగ్ కూడా బూస్ట్ తినలేదు. ధోని కూడా చిన్నప్పుడు బూస్ట్ తినలేదు. వీళ్ళు పుట్టినది రైతుల ఇళ్ళలో. పైగా వీరు పేదవారు. వీరు సామాన్యమైన పదార్థాలు తినే ఇంతటి శక్తిమంతులయ్యారు. అందువల్లనే వీరు ఇంతటి బలోపేతమైన షాట్లు కొట్టగలుగుతున్నారు. వీరిలో ఏ ఒక్క క్రికెట్ ఆటగాడు కూడా చిన్నప్పటి నుంచే బూస్ట్ తాగేటంతటి ధనవంతుల కుటుంబంలో పుట్టినవారు కారు. వీళ్ళందరు మధ్య తరగతి కుటుంబంలో మరియు అంతకంటే కూడా తక్కువ స్థాయి ఆర్థిక స్తోమత కలిగిన కుటుంబాల్లో పుట్టిన వారే. వారి జీవితాలను గురించి మీరు తెలుసుకుంటే మీకే అర్థమవుతుంది.

అప్పుడు మీకు అర్థమవుతుంది. వీళ్ళు అరటిపళ్ళు తిని, జామకాయలు తిని, శనగలు తిని, బార్లీ బియ్యం తిని ఇంతటి శక్తిమంతులయ్యారని.

అందుకే మీరు కూడా మీ దగ్గరకు వచ్చే రోగులకు ఇటువంటి వృత్తాంతాలనే వివరించండి. వారికి వాస్తవాలు తెలియజెప్పండి. ఇలా మనకు కనిపిస్తున్న క్రికెట్ క్రీడాకారులను గురించి కూడా వీరందరూ వారి చిన్నతనంలో ఎంతో సాధారణమైనటువంటి పదార్థాలను తినే ఇంతటి అసాధారణమైనటువంటి స్థాయికి ఎదిగారు అని తెలియజెప్పండి. ప్రాకృతికమైన పదార్థాలు ఎంత తక్కువ ధరకు లభిస్తే వాటిలో అంతగా పోషక విలువలు ఉంటూ ఉంటాయి. కేవలం ధర ఎక్కువగా ఉంటేనే దానిలో పోషక విలువలున్నట్లు కాదు. మనదేశంలో సామాన్య జనుల అదరి మనస్సులలోనూ ఒక అపోహ వైరస్‌లా తిష్ట వేసింది. ఆ వైరస్‌ను వైద్యులైన మీరందరు ఎంతో తొలగించగలుగుతారు. ఏమిటా వైరస్ అంటే మందు ఎంత ఖరీదైనదైతే అంత మంచిది. శక్తినిచ్చే టానిక్‌గా చెప్పబడేది ఎంత ఎక్కువ ఖరీదైనదైతే అంత మంచిది. అలాగే ఎంత ఎక్కువగా ఫీజు తీసుకుంటే అంత గొప్ప డాక్టర్. ఇలా మనదేశ ప్రజల బుర్రలలో ఒక వైరస్ చొరబడి పోయింది. ఎక్కువ ఫీజు తీసుకుంటే చాలా గొప్ప డాక్టర్. ఎక్కువ మందులు వ్రాస్తూ ఉంటే, ఒక సామాన్యమైన రోగానికి కూడా 15,20 మందులు రాసేస్తే అతను చాలా గొప్ప డాక్టర్. ఆపైన ఇంజక్షన్ కూడా చేశాడంటే ఇంకా గొప్ప డాక్టర్. ఈ వైరస్‌ను మీరు తొలగించాలి. ఈ వైరస్‌ను తొలగించడంలో మీరు ఎంతో సహకరించగలరు.

మనదేశంలో అతిసామాన్య కుటుంబానికి చెందిన రైతుగానీ, శ్రామికుడు గానీ డాక్టర్ దగ్గరకి వెళ్ళినపుడు నేను చూశాను. డాక్టర్ గారు ఇంజక్షన్ అవసరం లేదయ్యా బాబు అని డాక్టర్ చెబుతున్నా, లేదు లేదు మీరు ఇంజక్షన్ చేయండి, అవసరం లేకపోయినా చేయండి. ఇక వాళ్ళు తృప్తి పడాలంటే మీరు నీళ్ళనైనా ఇంజక్ట్ చేయాలి. ఎందుకంటే వాళ్ళ బుర్రల్లో వైరస్ అలా జొరబడి పోయింది.

నేను మిమ్ములను సవినయముగా ప్రార్థించేదేమిటంటే మీరు కేవలం రోగులకు చేయడం లేదు. చికిత్సతో పాటుగా వారికి కొద్దిగా శిక్షణను కూడా

అందించవలసిన బాధ్యత మీ భుజాలపై ఉంది. వారికి పరిజ్ఞానాన్ని కూడా అందించినట్లయితే చాలా గొప్ప కార్యం సిద్ధిస్తుంది.

భారతదేశం విషయంలో నాకొక్కోసారి అనిపిస్తూ ఉంటుంది మనదేశంలో రోగులకు చికిత్స అందవలసిన అవసరం కంటే ఎక్కువగా మనదేశ పౌరులకు వాస్తవాలకు సంబంధించిన శిక్షణ నివ్వవలసిన అవసరం ఇంకా ఎక్కువగా ఉంది. హెల్త్ ఎడ్యుకేషన్ ఎంతో అవసరం. వైద్య విషయమై పరిజ్ఞానం ఎంతో అవసరం. హెల్త్ ఫెసిలిటీస్ ఆరోగ్య సౌకర్యాలు మాత్రం ప్రస్తుతం మన దేశంలో చాలినంతనే ఉన్నాయి. ఎన్నో చికిత్సాలయాలు ఉన్నాయి. ఎందరో వైద్యులు ఉన్నారు. ఎన్నో మందుల దుకాణాలు ఉన్నాయి. కానీ ఆరోగ్య విజ్ఞానానికి సంబంధించి మాత్రం మనదేశంలో తీవ్రమైన లోటు కనిపిస్తూ ఉంది. దీనికి సంబంధించి ఒక ఉదాహరణ నేను మీకు చెబుతాను.

మన ప్రభుత్వం పోయిన సంవత్సరం ఒక విషయానికి సంబంధించి గణాంకాలను వెలిబుచ్చింది. నిజంగా అవి హృదయవిదారకములైన గణాంకములు. గత సంవత్సరం భారతదేశంలో డయేరియా అతిసారం కారణంగా 50 లక్షల మంది పిల్లలు మృత్యువాత పడ్డారు. అతిసార వ్యాధి కారణంగా గత సంవత్సరం 50 వేల మంది పిల్లలు చనిపోయారని ప్రభుత్వం చెబుతూ ఉంది. అంతేకాదుఅతిసారం కారణంగా ఏటా మరణించే పిల్లలు సరాసరి 50 లక్షలు ఉంటుంది అని భారత ప్రభుత్వం చెబుతోంది. ఒక సంవత్సరం 46 లక్షలుంటే మరో సంవత్సరం 54 లక్షలు. ఇంకో సంవత్సరం 52 లక్షలుంటే మరో సంవత్సరం 48 లక్షలు. ఎన్నో సంవత్సరాలుగా ఈ సగటు పరిశీలించినట్లయితే మృతులైన శిశువుల సంఖ్య 50 లక్షలుగా ఉంది. వైద్యులందరికీ తెలిసిన ఒక సామాన్యమైన విషయం ఏమిటంటే ఈ అతిసార వ్యాధి ఎంతో వేగంగా మరియు ఎంతో తేలికగా నయమయ్యే వ్యాధి. ఈ విషయంలో కేవలం పరిజ్ఞానం మాత్రం అవసరం. బహుశా ఇందులో మందుల అవసరం అంతగా లేదు. కేవలం వైద్య పరిజ్ఞానం మాత్రం అవసరం. బహుశా ఇందులో మందుల అవసరం అంతగా లేదు. కేవలం వైద్య పరిజ్ఞానం కొద్దిగా ఉండడం ఎంతో అవసరం.

అందించవలసిన వైద్య పరిజ్ఞానము ఎంతో సరళమైనదే. ఈ రోగంతో బాధపడుతున్న పిల్లల తల్లిదండ్రులకు మీరు చెప్పండి. మీ బిడ్డకు డయేరియా సోకింది నిమ్మకట్టును తయారుచేసి అందులో కొద్దిగా ఉప్పువేసి, ఐదైదు నిముసాల కొకసారి, పదిపది నిముషాల కొకసారి బిడ్డకు రెండురెండు చెంచాల-చొప్పున త్రాగిస్తూ ఉండు అని చెబితే, వారలా చేసినట్లయితే అతిసారము నయమవుతుంది. బిడ్డ మృత్యువాత కూడా పడదు. అంత తేలికైన విషయం. పరమ పూజ్య స్వామిజీ ఒక చిట్కావైద్యం చెబుతారు, దానిని కూడా మీరు తప్పకుండా పాటించండి. పచ్చిపాలలో నిమ్మకాయ కలిపి ఆ పాలు విరగడానికి ముందే వెంటనే త్రాగించాలి. ఒక్కసారి వేసుకోవడం తోటే ఎంత గొప్ప ప్రభావం ఉంటుందంటే ఇక వారికి మందుల అవసరమే రాదు. ఏ దేశంలో అయితే పచ్చిపాలలో నిమ్మరసం కలిపి త్రాగించే వ్యవస్థ ఉన్నదో ఏ దేశంలో నిమ్మకట్టులో ఉప్పు కలిపి ఐదైదు నిముషాల కొకసారి రెండు రెండు చెంచాలు చొప్పున త్రాగించే సౌకర్యం ఉన్నదో ఆ దేశంలో అతిసారవ్యాధి కారణంగా సంవత్సరానికి 50 లక్షల పిల్లలు చనిపోతూ ఉన్నారంటే ఇది **మన దేశంలో వైద్య సౌకర్యాల కంటే వైద్య విజ్ఞానం యొక్క అవశ్యకత జనులకు ఎంతో ఉంది అన్న సత్యానికి నిదర్శనం.**

భారత ప్రభుత్వం పోయిన సంవత్సరం ఇటువంటిదే మరొక విషయానికి సంబంధించిన గణాంకాలు ఇచ్చింది. అవి చూస్తే మనకు మరింత బాధ కలుగుతుంది. **మన భారతదేశంలో ప్రతి సంవత్సరం 40 వేల మంది పిల్లలు విటమిన్ ఎ లోపం వల్ల గ్రుడ్డివారై పోతున్నారు.** ప్రతి సంవత్సరం 40 వేల మంది పిల్లలు కేవలం విటమిన్ ఎ లోపం వల్ల అంధులైపోతున్నారంటే ఖచ్చితంగా ఈ విషయంలో వైద్య సౌకర్యాల కంటే వైద్య విజ్ఞానం యొక్క ఆవశ్యకత ఎంతో ఉంది అని మనకు స్పష్టంగా తెలుస్తుంది. ఏ దేశంలో క్యారెట్ విస్తారంగా పండుతూ ఉంటుందో, ఏ దేశంలో పాలు పుష్కలంగా లభిస్తాయో, ఏ దేశంలో పెరుగు చక్కగా లభిస్తుందో, ఏ దేశంలో పనీర్ లభిస్తుందో, ఏ భారతదేశంలో వేరుశనగ పుష్కలంగా లభిస్తుందో అటువంటి భారతదేశంలో పిల్లలకు విటమిన్ ఎ లోపమా. పైగా ఆ విటమిన్ ఎ లోపంవల్ల పిల్లలు గ్రుడ్డివారుగా మారిపోవడమా. అది ఒకళ్ళో, ఇద్దరో కాదు సంవత్సరానికి 40 వేల మంది., పైగా ఈ గణంకాల

విషయంలో మీరు మరొక వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. ఈ 40 వేలు అనేవి ప్రభుత్వం దృష్టికి వచ్చిన రోగుల వివరాలు. అలాగే అతిసారం నుంచి సంవత్సరానికి 50లక్షలు మరణించడం అనేది కూడా నమోదు చేయబడ్డ వివరాలు. అనధికారికంగా ఎక్కడా నమోదు చేయబడనటువంటి రోగులసంఖ్య ఇంకా ఎక్కువగా ఉండవచ్చు. ఈ విషయాన్ని చదివినపుడు నా మనసు వికలమై పోయింది. క్యారెట్ పుష్కలంగా పండుతోంది. పైగా విటమిన్ "ఎ"కు సంబంధించిన ప్రతీ పదార్ధం మనదేశంలో లభిస్తోంది. ప్రపంచంలో ఎన్నో దేశాలలో క్యారెట్ పండకపోవచ్చు. ప్రపంచంలో ఎన్నో దేశాలలో వేరుశనగ పండక పోవచ్చు. ప్రపంచంలో మరెన్నో దేశాలలో పాడి లేని కారణంగా పాలు లభించక పోవచ్చు. పెరుగు గానీ, పనీర్ గానీ దొరకని దేశాలుండవచ్చు. ఎందుకంటే ఆయా దేశాలలో పాడిపరిశ్రమ అభివృద్ధి చెంది ఉండకపోవచ్చు, అటువంటి దేశాలలో విటమిన్ ఎ లోపం వల్ల వేల సంఖ్యలో పిల్లలు గ్రుడ్డివారై పోతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. అంతేగాని విటమిన్ ఎ పుష్కలంగా లభిస్తూ అతితక్కువ ధరకే లభిస్తూ ఉన్న భారతదేశంలో వేలసంఖ్యలో సంవత్సరానికి 40 వేల మంది అందులుగా మారిపోతున్నారంటే ఆ విషయం గుండెను పిండేస్తుంది. ఈ విషయంలో మీరు ప్రధానమైన పాత్ర పోషించగలరు. మన దేశంలో ఉత్పన్నమవుతున్న ఇటువంటి సమస్యల విషయంలో వైద్యులైన మీరంతా ఎంతో ముఖ్యమైన పాత్రను పోషించవచ్చు.

అలా భారతదేశంలో విటమిన్ సి లోపంతో బాధపడే వారున్నారు. మీకు తెలుసు మన దేశంలో విటమిన్ సి పుష్కలంగా ఉండే ఉసిరి విస్తారంగా లభిస్తుంది. ఎంతో తక్కువ ధరకు లభిస్తుంది. 10,12,15 రూపాయలకు కిలో చొప్పున లభిస్తుంది. అనుకూలమైన ఋతువు వచ్చినపుడు మీరు వాటిని సేకరించి ఉంచుకోవచ్చు. వీటిని సంవత్సరాల కొద్దీ ఉపయోగించుకోవచ్చు. మన పతంజలి యోగపీఠం తరఫున అయితే ఉసిరితో తయారుచేయబడి ఎన్నో ఉత్పత్తులున్నాయి. అయినా జనులు కావాలనుకుంటే వీటిని తమ ఇళ్ళలోనే తయారుచేసుకొని సిద్ధంగా ఉంచుకోవచ్చు. ఇలా మనకు ప్రకృతి ప్రసాదించిన, భగవంతుడు ప్రసాదించిన విటమిన్ సి యొక్క సంపద పుష్కలంగా ఉంది. అలాగే విటమిన్

ఎ కూడా పుష్కలంగా లభిస్తుంది. ఇక విటమిన్ బి 12 అయితే భారతదేశంలో ఎన్నడు తక్కువయ్యే అవకాశమే లేదు. ఎందుకంటే ఇక్కడి జనులు ఎన్ని రకాల పళ్ళుతింటూ ఉంటారో ఆయా ఋతువులకు సంబంధించిన పలురకాల పళ్ళు తింటూ ఉండటం వల్ల భారతదేశంలో విటమిన్ బి 12కు లోపం వచ్చే అవకాశమే లేదు. ఇలా మన భారతదేవంలో ప్రకృతి ప్రసాదించిన ఎన్నో విలువైన పదార్థాలు లభిస్తూ ఉన్నాయి. అవి ఎంతో తక్కువ ధరకు లభిస్తూ ఉన్నాయి. పైగా విస్తారంగా ఎంతో తేలికగా అన్ని ప్రదేశాల్లోనూ లభిస్తూ ఉన్నాయి. అన్నిటికంటే ప్రధానమైన విషయమేమిటంటే ఉసిరి భారతదేశంలో అన్ని ప్రాంతాల్లోనూ తేలికగా లభిస్తుంది. క్యారెట్ అన్ని ప్రాంతాల్లోనూ తేలికగా దొరుకుతుంది. టమోట కూడా భారతదేశంలో అన్ని చోట్ల అవలీలగా దొరుకుతుంది. మరి అటువంటప్పుడు ఆయా పళ్ళ యొక్క వైశిష్ట్యాన్ని గురించి ప్రాధాన్యతను గురించి మీరు రోగులకు ఎందుకు చెప్పకూడదు. రోగులలో ప్రకృతి ప్రసాదించిన ఇటువంటి అమూల్యమైన సంపద పట్ల అవగాహన పెరిగినపుడు అనవసరమైన మందులను కొనడం దానంతటదే తగ్గిపోతుంది. కాల్షియం లోపంతో మీ దగ్గరకు ఎంతో మంది రోగులు రావచ్చు. కాల్షియం ఏయే పదార్థాలలో పుష్కలంగా లభిస్తుందో మీరు వారికి సవివరంగా తెలియజేయాలి. భారతదేశంలో ఎంతో చవకగా దొరికే అనేక పదార్థాలలో ఉండే కాల్షియమును వారు ఉపయోగించుకునేలా మీరు సహకరించవచ్చు. మన వద్ద అత్యధికంగా కాల్షియం దొరికేది సున్నపురాయి రూపంలో. 50 పైసలకు మీరు బజారులో ఒక సున్నపురాయిని కొని నీటిలో నానబెట్టి ఉంచితే ఎంత కాల్షియం తయారవుతుందంటే మన కుటుంబ మంతటికి 2 సంవత్సరాలు, 5 సంవత్సరాలు, 10 సంవత్సరాల పాటు కావలసినంత కాల్షియంను ఆ మిశ్రమం అందిస్తుంది.

నేను మీకు సవినయంగా మరొక విషయం విన్నవిస్తూ ఉన్నాను. భారతదేశంలో సాధారణంగా కాల్షియం లోపంతో బాధపడే రోగులు ఎంతో ఖర్చు చేసి కాల్షియం సాండోస్ మాత్రలు తీసుకుంటూ ఉంటారు. వాటి ధర వందల్లో ఉంటుంది. పాపం పేదవాళ్ళయితే వాటిని గురించి ఆలోచించే బాధ పడిపోతూ ఉంటారు. పైగా ఇటువంటి మందులు తీసుకొని వారు మరింత

పేదరికంలోకి జారిపోతూ ఉంటారు. గర్భిణీ స్త్రీలలో కాల్షియం లోపాన్ని భర్తీ చేయడానికి తరచుగా మీరు కాల్షియం మాత్రలు తీసుకోమని చెబుతూ ఉంటారు. వారిని సున్నం తినమని చెప్పండి. ఎవరికీ సున్నం పూయకండి. సున్నంతినండి. సున్నమున్నది పూయడానికి కాదు తినడానికి. ఇలా ఇతరులకు సున్నం పూయడమనే అలవాటు మనకు ఆంగ్లేయుల ద్వారా సంక్రమించింది. అంతకు మునుపు ఎవ్వరూ ఎవ్వరికీ సున్నం పూసేవారు కారు. ఇలా మోసం చేసేవారు కారు. కనుక జనులకు సున్నం పూయవద్దు. సున్నం తినమని అయితే మీరు మరొక విషయాన్ని సవినయంగా వారికి విన్నవించాలి. ఆ సున్నాన్ని తంబాకుతో కలిపి తినవద్దనండి. సున్నాన్ని తినాలంటే పెరుగులో కలుపుకొని తినండి. లేదూ దానిని పప్పులో కలుపుకొని తినండి. లేదా త్రాగాలంటే నీటిలో కలుపుకొని త్రాగండి. అతి తక్కువ మోతాదులో జీలకర్ర గింజంత, జీలకర్ర అంత మోతాదులో పెరుగులో గాని, కూరలో గాని, పప్పులో గాని లేదు, నీటిలో గాని తేలికగా తీసుకోవచ్చు. పైగా అది కాల్షియం ఎంతో పుష్కలంగా ఉన్న పదార్థం. భగవంతుడు కాల్షియం ఎంత పుష్కలంగా ఉన్న పదార్థాన్నిచ్చాడంటే బహుశా ఇంత భారీ స్థాయిలో భారతదేశానికి ఇచ్చినట్లుగా మరో దేశానికి భగవంతుడు ఇచ్చి ఉండడు. ఈ సున్నపురాయి తోటే మనం సిమెంటు తయారు చేస్తూ ఉన్నాం. ఈ సున్నపురాయినే ఎన్నో రకాల పరిశ్రమలలో ఉపయోగిస్తూ ఉన్నాం. అదే సున్నం మన రోగుల యొక్క కాల్షియంను భర్తీ చేయడంలో కూడా ప్రధానపాత్ర పోషించగలదు. ఇటువంటి సరళమైనా, సాధారణమైన విషయాలు సగటు మనుషుల మనస్సుల్లో తేలికగా స్థిరపడిపోతాయి. అయితే మీరు చెబితేనే చాలా మంచిది. అదే ఇతరులు చెప్పారనుకోండి, నువ్వేమైనా వైద్యుడివా నీకేం తెలుసు అని ఎదురు ప్రశ్నిస్తారు. అదే డాక్టరు చెబితే మాత్రం ఎంతో శ్రద్ధతో తాను ఆలకిస్తాడు. తన పరంపరలో ఉన్న విషయమే అది. తన తాతగారు తింటూ ఉండేవారు సున్నాన్ని. తన తాతగారి తాతగారు తింటూ ఉండేవారు. వారితాతగారు తింటూ ఉండేవారు సున్నాన్ని. దానికి మీరు ఇది కాల్షియం పుష్కలంగా ఉన్న పదార్థం అన్న సమాచారాన్ని జోడిస్తే చాలు. ఆ విషయం

వారి మనసుల్లో స్థిరపడి పోతుంది. ఇక మీరు చెప్పిన దానిననుసరించి తాను తన జీవన విధానాన్నే మార్చుకుంటాడు. ఎందుకంటే సాండోస్ మాత్రలు కొని కొని వేల కోట్ల రూపాయలు విదేశీ కంపెనీలకు ఇచ్చే కంటే, ఎందుకంటే మీకు తెలుసు సాండోస్ ఒక విదేశీ కంపెనీ తయారుచేసే మాత్ర ఆ కంపెనీ యొక్క కోట్ల రూపాయల వ్యాపారం ఈ మాత్రలకు చెందినదే. ఈ వ్యాపారం ఇంతటి స్థాయిలో జరుగుతుండడానికి కారణం భారతీయుల తెలియనితనం మాత్రమే. భారతీయులకు వాస్తవాలను తెలియపరచినట్లయితే మీరంతా కలిసి ఎంతో మహత్కార్యాన్ని సాధించినవారవుతారు. నేను మిమ్మల్ని సవినయంగా ప్రార్థించేది ఒక్కటే. మీరు ఎడ్యుకేషన్, రోగులకు కావలసిన కనీస పరిజ్ఞానాన్ని కూడా దయచేసి అందిస్తూ ఉండండి. ఇటువంటి కనీస పరిజ్ఞానంతోటే వారు స్వయంగా దారుణమైన రోగాల బారిన పడకుండా ఉంటారు. వారి కుటుంబాన్ని కూడా తీవ్రమైన రోగాల బారిన పడకుండా సంరక్షించుకోగలుగుతారు.

మరొక బాధాకరమైన విషయమేమిటంటే భారతదేశంలో 60 నుంచి 70 శాతానికి పైగా వ్యాధులు స్వచ్ఛమైన నీరు లేకపోవడం వల్ల దోషపూరితమైన నీటివల్ల వస్తూ ఉన్నాయి. ఇప్పుడు రోగులకు మరియు భారతదేశంలోని ఎందరో సామాన్యులకు బాబు మీరు మంచినీటిని త్రాగండి, నీటిని వడకట్టుకొని త్రాగండి, వేడి చేసుకొని చల్లార్చుకొని త్రాగండి అన్న విషయం చెప్పవచ్చు. కలుషితమైన నీటిని తీసుకోవడం వల్లనే మీకు ఇన్ని రోగాలు వస్తున్నాయి. అన్న వాస్తవాన్ని వారికి ఎరుక పరచవచ్చు. మీకు తెలుసు అతిసారవ్యాధి సోకేది కలుషితమైన నీటివల్లనే. అలాగే కలరా కూడా కలుషితమైన నీటివల్లనే సోకుతుంది. అలాగే మీకు తెలుసు కాలేయానికి చెందిన ఎన్నో జబ్బులు వాటిలో చాలా వరకు కలుషితమైన, మలినపూరితమైన నీటివల్ల వచ్చేవే. ఇటువంటి సామాన్యమైన, సాధారణమైన విషయాలను మీరు రోగుల దృష్టికి తీసుకువచ్చి వారిని ఎడ్యుకేట్ చేసినట్లయితే వారిలో ఆయా విషయాల పట్ల కనీస పరిజ్ఞానాన్ని పెంచినట్లయితే మీరొక మహత్కార్యాన్ని సాధించినవారవుతారు.

మరొక గంభీరమైన విషయం వైపుకు నేను మీ దృష్టిని మరలించాలనుకుంటున్నాను. ఆ గంభీరమైన విషయమేమిటంటే మన దేశ ప్రభుత్వం కొన్ని సంవత్సరాల క్రితం ఒక చట్టంలో ఒక పెద్ద మార్పు తీసుకు వచ్చింది. ఆ మార్పు వల్ల ఒక పెనుప్రమాదం ముంచుకువచ్చింది. మనదేశంలో ఇండియన్ పేటెంట్ ఆక్ట్ అన్న పేరుతో ఒక చట్టం ఎంతో కాలంగా అమలులో ఉండేది. 1970లో నేను మీకు చెప్పినట్లుగా శ్రీమతి ఇందిరాగాంధీ మనదేశంలో వైద్యరంగంలో ఎన్నో మంచి పనులు చేశారు. అదే సమయంలో ఇండియన్ పేటెంట్ ఆక్ట్ అన్న పేరుతో ఒక చట్టాన్ని రూపొందించారు. ఆ చట్టంలో ఎటువంటి ప్రకరణాలను ఉంచారంటే ఉదాహరణకు పేటెంట్ వ్యవస్థ ఏదైతే ఉన్నదో, పేటెంట్ అంటే ఏమిటో మీకు తెలుసు చట్టబద్ధమైన హక్కు ఏదైనా కంపెనీకి గానీ, వ్యక్తికి గానీ ఒక ప్రత్యేకమైన ఔషధంపైన ఉండే చట్టబద్ధమైన హక్కు. 1970లో శ్రీమతి ఇందిరాగాంధీ రూపొందించిన ఆ పేటెంట్ చట్టంలో జోడించిన ప్రకరణాలను అనుసరించి ఏదైనా కంపెనీ ఒక ఔషధాన్ని గురించి తమ చట్టబద్ధమైన హక్కుల కోసం, పేటెంట్ కోసం అర్జీ పెట్టుకున్నట్లయితే ఆ మందులపై వారికి ఎటువంటి పేటెంట్లు ఇవ్వబడవు. కేవలం ఆ మందు తయారీ ప్రక్రియపై మాత్రమే పేటెంట్లు ఇవ్వబడతాయి.

ఉదాహరణకు ఒక మందుందనుకోండి. దానిపేరు && అనుకుందాం. ఆ మందును తయారుచేయడానికి ఒక ప్రక్రియ ఉంటుంది. ఆ ప్రక్రియపై చట్టబద్ధమైన అధికారాన్ని ఒక వ్యక్తికి గానీ, కర్మాగారానికి గానీ ఇస్తారు తప్ప ఆ మందుపైననే చట్టబద్ధమైన అధికారాన్ని ఎవ్వరికీ ఇవ్వరు. ఈ విధంగా చట్టసభలో శ్రీమతి ఇందిరాగాంధీ చట్టాన్ని రూపొందింపజేశారు. ఈ చట్టంపై ఎంతో చర్చ జరిగింది. చివరికి చట్టసభ మాత్రం దీనిని ఆమోదించింది. ఈ చట్టంలో జోడించబడిన మరొక ప్రకరణం ఏమిటంటే వ్యక్తికి గానీ కర్మాగారానికి గానీ ఆ మందుపై ఎటువంటి చట్టబద్ధమైన హక్కులు కల్పించబడవు. చట్టబద్ధమైన హక్కులు కేవలం ఆ మందు తయారీ ప్రక్రియ పైనేకల్పించబడతాయి. అవికూడా అత్యధికంగా 5 నుంచి 7 సంవత్సరాల వరకు మాత్రమే ఆ మందు తయారీ

ప్రక్రియపై ఆయా వ్యక్తులకు గానీ, కర్మాగారానికి గానీ చట్టబద్ధమైన హక్కులు ఉంటాయి. ఆ తరువాత ఉండవు. 7 సంవత్సరాల తర్వాత ఆ పేటెంట్ దానంతటదే సమసి పోతుంది. ఆ తరువాత ఎవ్వరైనా ఆ ప్రక్రియ ననుసరించి ఆ ఔషధాన్ని తయారుచేయవచ్చు.

ఈ చట్టంలో జోడించబడిన మూడవ అంశం ఏమిటంటే ఏ కంపెనీకయితే ఆ మందును తయారుచేసే ప్రక్రియపై పేటెంట్ అప్పగించబడుతుందో ఆ కంపెనీ పేటెంట్ పొందిన 2 సంవత్సరాల వరకు ఆ ఔషధాన్ని ఉత్పత్తి చేయకపోతే ఆ కంపెనీ యొక్క పేటెంట్ రద్దు చేయబడి ఏదైనా మరొక కంపెనీకి ఇవ్వబడుతుంది. అందులో ఉన్న నాలుగవ సౌకర్యం ఏమిటంటే ఏదైనా మందు తయారుచేసే ప్రక్రియపై ఒక వ్యక్తికి గానీ కర్మాగారానికి గానీ చట్టబద్ధమైన అధికారాన్ని అప్పగించిన తరువాత ఆ వ్యక్తి గానీ కర్మాగారం గానీ విదేశాల నుంచి అదే మందును దిగుమతి చేసుకుంటున్నట్లయితే వారి పేటెంట్లు, వారి చట్టబద్ధమైన అధికారాలు రద్దు చేయబడతాయి. అందులో మన దేశంలో అత్యుత్తమమైన మరొక వ్యవస్థ కూడా జోడించడింది. సాధారణంగా రెండు విషయాలుంటాయి. ఒకటి డిస్కవరీ, రెండవది ఇన్వెన్షన్. డిస్కవరీ అంటే ఉన్నది కనుక్కోవడం. ఇన్వెన్షన్ అంటే లేనిది కనిపెట్టడం. అయితే భారతదేశంలో రూపొందించబడిన ఈ చట్టాననుసరించి డిస్కవరీస్‌కి ఎన్నడూ పేటెంట్ ఇవ్వబడదు. ఇన్వెన్షన్స్‌కు మాత్రమే పేటెంట్ ఇవ్వబడుతుంది. కనుక డిస్కవరీస్‌ని చట్టబద్ధమైన హక్కులు కలిపించే విషయంలో మినహాయించడం జరిగింది. ఇక ఇన్వెన్షన్స్, నూతన ఆవిష్కరణలకు మాత్రమే పేటెంట్ ఇవ్వడం జరిగింది. ఈ విధంగా 1970లో చాలా గొప్ప చట్టం రూపొందించబడింది.

మీకో సంశయం రావచ్చు. 1970లో ఈ చట్టం రూపొందించబడిం దంటున్నారు కదా. మరి అంతకు పూర్వం ఏముండేది. 1970కి పూర్వం భారతదేశంలో ఆంగ్లేయుల చేత తయారు చేయబడిన చట్టం అమలులో ఉండేది. ఆంగ్లేయులు మన దేశాన్ని పరిపాలించారు. వారు ఒక పేటెంట్ చట్టాన్ని రూపొందించారు. మొట్టమొదటిసారిగా వారు 1856లో ఈ పేటెంట్ చట్టాన్ని

రూపొందించారు. దాని పేరు ఇండియన్ పేటెంట్ అండ్ డిజైన్ అక్ట్. 1856లో అదే చట్టంలో 1911లో ఒక సవరణ చేశారు. మరల చట్టాన్ని రూపొందించారు. 1970 వరకు భారతదేశంలో ఆంగ్లేయులు రూపొందించిన చట్టాన్ని అనుసరించే కార్యకలాపాలన్నీ కొనసాగుతూ ఉండేవి. 1970లో శ్రీమతి ఇందిరా గాంధీ గారన్నారు, ఆంగ్లేయులు రూపొందించిన ఈ చట్టాన్ని నిజానికి 1947లోనే మార్చవలసి ఉండింది కానీ అపుడు ఆ పని జరుగలేదు. అందువల్ల మనం ఇపుడా చట్టాన్ని మారుద్దాం. 1966లో శ్రీమతి ఇందిరా గాంధీ భారతదేశపు ప్రధానమంత్రి అయినపుడు వారు చట్టసభల్లో ఇలా చెప్పారు. ప్రధానమంత్రిగా నేను తప్పక చేయవలసిన కార్యాలు కొన్ని ఉన్నాయి. అందులో భాగంగా ఆంగ్లేయులు రూపొందించిన కొన్ని చట్టాలను నేను రద్దు చేయాలనుకుంటున్నాను. వాటిలో మొట్టమొదటి చట్టం 1911లో రూపొందించబడిన ఇండియన్ పేటెంట్ అక్ట్. ఇలా 1911 నుంచి కొనసాగుతున్న పేటెంట్ అక్ట్, చట్టబద్ధమైన హక్కుల చట్టాన్ని శ్రీమతి ఇందిరాగాంధీ రద్దు చేశారు. ఎందుకంటే 1911లో రూపొందించిన ఆ చట్టం ప్రకారం ఉత్పత్తులపైన కూడా ఆయా కంపెనీలకు లేదా వ్యక్తులకు చట్టబద్ధమైన అధికారం ఉండేది. తయారీ ప్రక్రియపై కూడా చట్టబద్ధమైన అధికారం ఉండేది. రెండవది 1911 నాటి అక్ట్‌లో ఆ పేటెంట్ కనీసం 20 సంవత్సరాలపాటు ఉండేది. అంటే ఏదైనా మందుపై ఏదైనా కంపెనీకి పేటెంట్ లభించినట్లయితే 1970కి పూర్వం 20 సంవత్సరాల పాటు ఆ మందును తయారుచేసే హక్కు కేవలం ఆ కంపెనీకి మాత్రమే ఉండేది. ఆ ఉత్పత్తిపై ఆ కర్మాగారం యొక్క ఏకస్వామ్యత ఉండేది. మోనోపోలి కొనసాగేది. 20 సంవత్సరాల వరకు మరే ఇతర కంపెనీ ఆ మందును తయారుచేసే అవకాశం లేదు. 1911 నాటి పేటెంట్ అక్ట్‌లో ఉన్నటువంటి మరొక అంశం ఏమిటంటే ఎవరైనా ఒక మందుపై పేటెంట్ స్వంతం చేసుకొని ఉంటే వారు ఆ మందును భారతదేశంలోనే ఖచ్చితంగా ఉత్పత్తి చేయాలి అని నిబంధన లేదు. వారు ఆ మందును కావాలంటే విదేశాల నుంచి కూడా దిగుమతి చేసుకోవచ్చు. అంటే అన్ని విరుద్ధమైన అంశాలు 1911 నాటి అక్ట్‌లో ఉండేవి. శ్రీమతి ఇందిరా

గాంధీ దాన్ని రద్దు చేశారు. భారతదేశానికి అనువైన, అవసరమైన రీతిలో పేటెంట్ ఆక్ట్‌ను రూపొందించి అమలు చేశారు. ఆ పేటెంట్ ఆక్ట్ కారణంగానే భారతదేశంలో మందుల యొక్క వైద్యరంగం యొక్క ప్రగతి ఇంత గొప్పగా విస్తరించింది.

ప్రస్తుతం దేశం ముందు ఒక గంభీరమైన స్థితి నెలకొని ఉంది. ఇప్పుడున్న పరిస్థితి ఏమిటంటే ఇతర దేశాల నుంచి వచ్చిన విదేశీ కంపెనీల వారు 1970 నాటి పేటెంట్ ఆక్ట్‌ను మార్పించారు. మరియు భారతప్రభుత్వం ఈ విదేశీ కంపెనీ ఒత్తిడికి తలొగ్గి ఒక క్రొత్త పేటెంట్ ఆక్ట్‌ను మన దేశంలో అమలు చేస్తోంది. ఇలా క్రొత్తగా రూపొందించబడిన పేటెంట్ ఆక్ట్‌లో నాడు 1911లో ఆంగ్లేయుల పేటెంట్‌లో ఉన్న అంశాలన్నీ ఉన్నాయి. ఉదాహరణకు ఇప్పుడు క్రొత్తగా రూపొందించిన పేటెంట్ ఆక్ట్‌ను అనుసరించి ఏ డిస్కవరీకైనా, ఏ ఇన్వెన్షన్‌కైనా క్రొత్త ఆవిష్కరణకైనా లేదూ కనుగొన్నదానికైనా భారతదేశంలో చట్టబద్ధమైన హక్కు సొంతం చేసుకోవచ్చు. పేటెంట్లు పొందవచ్చు. దానిలో ఉన్న రెండవ అంశం పేటెంట్‌కు సంబంధించిన కాల వ్యవధి 20 సంవత్సరాల పాటు ఉంటుంది. ఇక మూడవ అంశం ఏమిటంటే ఏ మందు అయినా ఆ ఉత్పత్తికీ పేటెంట్ చేయబడుతుంది. ఆ తయారీ ప్రక్రియకు పేటెంట్ చేయబడుతుంది. ఇక ఈ క్రొత్తగా రూపొందించబడిన పేటెంట్ చట్టంలో రూపొందించబడిన నాల్గవ అంశం, ఏదైనా విదేశీ కంపెనీ ఒక మందుపై పేటెంట్ తీసుకొని ఉంటే ఆ కంపెనీ ఆ మందును ఖచ్చితంగా భారతదేశంలోనే తయారు చేయాలి అన్న నియమమేమీ లేదు. వారు విదేశాల నుంచి కూడా ఆ మందును దిగుమతి చేసుకోవచ్చు. భారతదేశంలో అమ్ముకోనూ వచ్చు. అంటే నాడు ఆంగ్లేయులు రూపొందించిన చట్టంలో ఉన్న అంశాలన్నీ ప్రస్తుతం మన ప్రభుత్వం రూపొందించిన చట్టంలో ఉన్నాయి. అదే చట్టం ప్రస్తుతం అమలులో ఉంది. ఇదే మన దేశం యొక్క వ్యవస్థను మార్చడం మొదలుపెట్టింది. దీనివలన ఇక్కడి వ్యవస్థలో వచ్చిన మార్పు ఏమిటంటే ఇంతకు పూర్వం ఏ మందులైతే అతి తక్కువ ధరకు ఎంతో తేలిక ధరలో లభిస్తుండేవో ఆ మందులన్నీ ఇప్పుడు

విదేశీ కంపెనీల చేతుల్లోకి వెళ్ళిపోయిన కారణంగా ఆయా కంపెనీలు ఆయా మందుల ధరలను రాత్రికి రాత్రే విపరీతంగా పెంచి ఈ క్రొత్త పేటెంట్ ఆక్ట్ కారణంగా వాటిపై తమ మోనోపొలిని కొనసాగిస్తూ ఉన్నారు.

ఈ విషయాన్ని మీకొక ఉదాహరణతో వివరిస్తాను. క్యాన్సర్ చికిత్సలో ఉపయోగపడే మందులు భారతదేశంలో లభించే మందులు అన్ని కొన్ని రోజుల క్రితం వరకు 1970 నాటి పేటెంట్ ఆక్ట్ నియంత్రణలో ఉండేవి. ఇప్పుడు ప్రభుత్వం ఆ 1970 నాటి చట్టాన్ని మార్చి వేసింది. ఇప్పుడవే మందులు ఆంగ్లేయుల సిద్ధాంతాలకు అనుగుణమైన క్రొత్త చట్టం పరిధిలోకి వెళ్ళిపోయాయి. ఈ పేటెంట్ చట్టం అమలులోకి రావడం తోటె నాటివరకు 8,10,12 వేలకు లభిస్తూ వచ్చిన ఈ క్యాన్సర్ మందుల ధర లక్షన్నర, రెండు లక్షలకు చేరింది. ఈ విషయమై ఎందరో పెద్ద పెద్ద వైద్యులు బాధపడుతూ ఉండడం నేను చూశాను. మొదట్లో ఏ క్యాన్సర్ మందులైతే 8, 10 వేలకే మన బజారులో లభిస్తూ ఉండేవో ఇప్పుడు అవే మందుల కోసం సామాన్యులు లక్షన్నర, రెండు లక్షల వరకు ఖర్చు పెట్టవలసి వస్తుంది. ఎందుకంటే ఆ మందులను తయారుచేసే హక్కు మరియు అమ్మే హక్కు కొన్ని కంపెనీల చేతుల్లోకే వెళ్ళిపోయింది. అన్ని కంపెనీలు ఆ మందులను తయారు చేయలేవు, అమ్మనూ లేవు. ఎందుకంటే పేటెంట్ లేదు. మొదట్లో ఆ మందులపై ఎవరికీ పేటెంట్ లేదు. దీనినే ఆంగ్లంలో ఆఫ్ పేటెంటెడ్ లంటారు. అటువంటి మందులన్నీ ఇప్పుడు పేటెంట్ పరిధిలోకి వచ్చాయి.

మన భారతదేశంలో ఒక చిన్న సర్వే నిర్వహించడం జరిగింది. ఈ విధంగా ఎన్ని మందులు పేటెంట్ పరిధిలోకి వచ్చాయో తెలుసుకోవడానికి ఈ సర్వే నిర్వహించడం జరిగింది. ఆయా వివరాలను వర్గీకరించి నేను మీకు వివరిస్తాను. ఆంటి బయోటిక్ మందులలో, అన్ని ఆంటి బయోటిక్ మందులలోనూ 40 శాతం మందులు ఇప్పుడు పేటెంట్ పరిధిలోకి వచ్చాయి. ఆ తరువాత బజారుల్లో దొరుకుతున్న మందుల్లో ఆంటి బ్యాక్టీరియల్ మందులు 98 శాతం మందులు ప్రస్తుతం పేటెంట్ పరిధిలోకి వచ్చాయి. ఆ తరువాత ఆంటి ఫంగల్ మందుల

విషయం గమనిస్తే వాటిలో 69 శాతం మందులు ప్రస్తుతం పేటెంట్ పరిధిలోకి వచ్చాయి. ఇక ఆ తరువాత గుండె జబ్బులకు సంబంధించిన మందులు కార్డియో వాస్క్యులర్ మెడిసిన్స్ విషయం గమనిస్తే ఆ మందులలో దాదాపు 74 శాతం మందులు పేటెంట్ పరిధిలోకి వచ్చాయి. ఆ తరువాత పెయిన్ కిల్లర్స్. నొప్పిని నివారించి నియంత్రించే మందుల విషయం గమనిస్తే వాటిలో 78 శాతం మందులు ప్రస్తుతం పేటెంట్ పరిధిలోకి వచ్చాయి. ఆ తరువాత ఆంటి బయోటిక్. మధుమేహ నివారణకు సంబంధించిన మందుల్లో 55 శాతం మందులు ప్రస్తుతం పేటెంట్ పరిధిలోకి వచ్చాయి. ఇక ఆస్తమాను. ఉబ్బస వ్యాధిని నియంత్రించే ఆంటి ఆస్తమాటిక్ మందుల విషయానికొస్తే వాటిలో 47 శాతం మందులు పేటెంట్ పరిధిలోకి వచ్చాయి. ఇక గర్భ నిరోధక ఔషధముల గురించి చూస్తే వాటిలో 88 శాతం మందులు పేటెంట్ పరిధిలోకి వచ్చాయి. అలాగే అల్సర్ నియంత్రించే మందులలో 65 శాతం మందులు పేటెంట్ పరిధిలోకి వచ్చాయి. ఇక ల్యుకేమియా వ్యాధి చికిత్సలో ఉపయోగించే మందులలో 32 శాతం మందులుపేటెంట్ పరిధిలోకి వచ్చాయి. అంటే ప్రస్తుతం పేటెంట్ పరిధికి బయట ఉన్న మందులు కొన్ని మాత్రమే. ఆంటిబాక్టీరియల్ మందులలో అయితే కేవలం 2 శాతం మందులు మాత్రమే ఈ పేటెంట్ పరిధికి బయట ఉన్నాయి. ఇక ఇతర వర్గాలలో అయితే కొన్నింటిలో 20 శాతం, కొన్నింటిలో 30 శాతం, కొన్నింటిలో 40 శాతం వరకు మాత్రమే పేటెంట్ పరిధికి బయట ఉన్నాయి. దీనర్థం ఏమిటంటే ఏ మందులైతే పేటెంట్ పరిధిలోకి వచ్చాయో ఆ మందులపై ఒకే కర్మాగారం యొక్క ఏకస్వామ్యం కొనసాగుతూ ఉంటుంది.

నేనొక చిన్న ఉదాహరణతో మీకీ విషయాన్ని వివరిస్తాను. నా చేతిలో బాల్‌పెన్ ఉంది. ఈ బాల్‌పెన్ పై నాకీ పేటెంట్ లభించదనుకోండి. అంటే దానర్థం 20 సంవత్సరాల వరకు ఈ పెన్నును తయారుచేసి అమ్మే అధికారం నాకు మాత్రమే ఉంటుంది. మరెవ్వరూ ఇటువంటి పెన్నును తయారుచేసి అమ్మకూడదు. మరేదయినా కంపెనీ గానీ, వ్యక్తి గానీ ఈ ఉత్పత్తిని తయారు చేయడానికి ప్రయత్నిస్తే నేను వారికి వ్యతిరేకంగా న్యాయస్థానంలో దావా వేస్తాను.

ఖచ్చితంగా నాదే గెలుపై తీరుతుంది. నాకు నష్టపరిహారం చెల్లించడానికి గానూ ఆ కంపెనీ మూత పడవలసి వస్తుంది. కనుక ఈ ఉత్పత్తిని నాకు పోటీగా మరెవ్వరూ తయారు చేయలేరు. ఒక ప్రక్క ప్రపంచమంతా ఒక విషయమై గగ్గోలు పెడుతూ ఉన్నారు. గ్లోబలైజేషన్ చేయండి, తద్వారా కాంపిటీషన్ పెరుగుతుంది. ప్రపంచీకరణ ద్వారా పోటీ పెరుగుతుంది. ఉదారీకరణ ద్వారా పోటీ పెరుగుతుంది అని గట్టిగా నినదిస్తూనే మరోవైపు ఈ పేటెంట్ చట్టాన్ని ఉపయోగించుకొని పూర్తిగా తమ గుత్తాధిపత్యాన్ని చెలాయించే ప్రయత్నమూ, పన్నాగము మనదేశంలో జరుగుతూ ఉన్నాయి. ఇక ఈ పేటెంట్ వ్యవస్థలో ఉన్న అతిదారుణమైన అంశం ఏమిటంటే ఎవరు ముందుగా వస్తే వారికి ముందుగా అప్పగించడం అంటే చట్టబద్ధమైన హక్కులకు సంబంధించి ఎవరి దరఖాస్తు ముందుగా చేరుతుందో వారికే ఆ చట్టబద్ధమైన హక్కులు సమర్పించబడతాయి. వారికి అవసరం ఉన్నా లేకున్నా, వారి యొక్క పేటెంట్ క్లేమ్ సక్రమంగా ఉన్నా లేకున్నా అప్లికేషన్ మొదట ఇచ్చేస్తే మాత్రం వారికే దొరుకుతుంది.

ఉదాహరణకు నేను భారతదేశంలో పేటెంట్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏదైనా ఉత్పత్తికి సంబంధించి పేటెంట్ హక్కుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లయితే నాకంటే ఒక గంట ముందు మరొక వ్యక్తి అదే ఉత్పత్తి కోసం దరఖాస్తు చేసుకున్న పక్షంలో తనకే ఆ చట్టబద్ధమైన హక్కులు చెందుతాయి తప్ప నాకు కావు. నా క్లేమ్ ఎంత జెనైన్‌గా ఉన్నా, నా అభ్యర్థన ఎంత సమంజసంగా ఉన్నా అక్కడ లెక్కలేదు. ఇటువంటి నేపథ్యంలో భారతదేశంలోని బజారులో క్రమక్రమంగా ఈ విదేశీ కంపెనీల గుత్తాధిపత్యం పెరిగిపోయింది. వీరు ఈ దేశంలో ప్రధానంగా చేసిన పని ఏమిటంటే మందుల ధరలను ఇష్టం వచ్చినట్లు పెంచడం. మందుల ధరలు ఎంతగా పెంచారంటే ప్రస్తుతం చికిత్స అనేది సగటు మనిషి చేయి దాటిపోయింది. మరియు ఈ కంపెనీల అంతిమలక్ష్యం ఏమిటి? పేటెంట్‌ను స్వంతం చేసుకొని 20 సంవత్సరాల వరకు ఆ ఏకస్వామ్యాన్ని తమ వద్ద నిలుపుకోడం. అంటే 20 సంవత్సరాల వరకు వారే ఆ మందును తయారు

చేయాలి, వారే అమ్మాలి, లాభాలన్నీ వారే గడించాలి. మరొకరు ఆ మందును తయారుచేసే అధికారం లేదు, అమ్మే అధికారమూ లేదు. దీని యొక్క దుష్పరిణామం ఏం జరిగిందో మీకు తెలుసా! భారతదేశంలో మందులు తయారు చేస్తున్న పబ్లిక్ సెక్టార్ కంపెనీలు, ప్రభుత్వ రంగ సంస్థలు మూతబడ్డాయి. అతిచౌకధరలకే ఆంటిబయోటిక్స్‌ను తయారు చేయడానికి మనదేశంలో ఒక కంపెనీ తయారు చేయబడింది. ఐ.డి.పి.ఎల్.ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మసూటికల్స్ లిమిటెడ్. ఈ చట్టం వచ్చిన తరువాత ఐ.డి.పి.ఎల్ కు చెందిన ఎన్నో శాఖలు మూతబడ్డాయి. ఎందుకు ఐ.డి.పి.ఎల్ తయారు చేసినది ప్రతీది తక్కువ ధరలకు బజారులో తక్కువ ధరకు బజారులో అమ్ముతూ ఉండేది. ఇప్పుడు ఆ మందులపై విదేశీ కంపెనీల పేటెంట్ వచ్చింది. ఇప్పుడు ఐ.డి.పి.ఎల్ ఆ మందులను తయారుచేయలేదు. అమ్మనూ లేదు. ఆ పేటెంట్‌లు ఎవరి చేతిలో ఉన్నాయో వారికి మాత్రమే ఆయా మందులను తయారుచేసే అధికారం ఉంది. ఐ.డి.పి.ఎల్ వద్ద ఆ మందును తయారుచేయడానికి 20 ప్రాసెస్‌లు ఉండవచ్చు. అయినా అవన్నీ ఉన్నవి ఉన్నట్లుగా నిలిచిపోయాయి. అందుకు కారణం ఆ తయారీ ప్రక్రియకు సంబంధించిన పేటెంట్లన్నీ విదేశీ కంపెనీలకు వెళ్లిపోయాయి. ఇప్పుడు సమస్య ఏమిటంటే అత్యవసరములైన మందులు, ప్రాణప్రదాయినులైన మందులు క్రమక్రమంగా బజారు నుంచి మాయమైపోతూ ఉన్నాయి. అనవసరమైన మందులు, నిరర్థకమైన మందులు బజారులో నింపబడుతూ ఉన్నాయి.

మీకు కేవలం ఒకే విషయం చెప్పాలి. ఆ విషయం నాది కాదు. మాది కాదు. మహాత్మాగాంధీ చెప్పిన విషయం. మహాత్మాగాంధీ అంటూ ఉండేవారు బానిసత్వం రోజురోజుకి పెరిగి పెరిగి మరింత బలోపేతమై పర్వతరూపం దాల్చితే అటువంటి బానిసత్వమనే పర్వతాన్ని ముక్కలు ముక్కలు చేయగల డైనమైట్ బహిష్కరణ అంటుండేవారు గాంధీజీ. 1942లో వారన్నారు దేశ ప్రజలనుద్దేశించి ప్రస్తుతం ఆంగ్లేయులు మనలను బానిసలుగా చేసి వారి ఆధిపత్యాన్ని విపరీతంగా పెంచుకున్నారు. మనపై వారి నిరంకుశ పాలన శిఖరాగ్రానికి చేరుకుంది. వారిని

మరలా నేల మట్టం చేయాలంటే అందుకుగానూ మనం చేయవలసిన దల్లా మీరు ఆంగ్లేయులను మరియు ఆంగ్లేయుల ఉత్పత్తులను బహిష్కరించండి. ఆ తరువాత ఈ బానిస సంకెలలు తెగిపోతాయి. భారతీయులు ఆ మాటలనే అనుసరించారు. తమ బానిస సంకెళ్ళను తెంచుకున్నారు. 1947 ఆగస్టు 15న స్వతంత్రులయ్యారు.

నేను మీకు అవే మహాత్మాగాంధీ గారి మాటలను మరలా గుర్తు చేయదలచాను. ఈ విదేశీ కంపెనీల గుత్తాధిపత్యం విపరీతంగా పెరిగిపోయింది. వారి దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోయింది. భారతదేశం నుంచి వారు దోచుకొని తీసుకుపోతున్న సొమ్ము రోజురోజుకి పెరిగిపోతుంది. మొదట్లో 1970లో 60,70 కోట్ల రూపాయలు మనదేశం నుంచి తీసుకుపోతూ ఉండేవారు ఇక ప్రస్తుతం ప్రతి సంవత్సరం వారు మనదేశం నుంచి దోచుకుపోతున్న ధనం విలువ అధికారికంగానే 32 వేల కోట్ల రూపాయల నుంచి 35 వేల కోట్ల వరకూ ఉంది. ఫైజర్, గ్లాక్సో, అలిలిలీ, స్మిత్‌క్లైన్ బీచమ్ అలాగే నేను మీకు చెప్పినట్లుగా సీబగాయగి, సాండోస్, బ్రోస్ బెల్‌కమ్ ఇలా యాభై వరకూ కంపెనీలున్నాయి. ఇవి మీకు కూడా బాగా తెలుసు ఎందుకంటే మీరు ప్రతిరోజు వైద్యరంగంలో ఈ కంపెనీల పేర్లు వింటూనే ఉంటారు. నేను మీకు సవినయంగా విన్నవించెదేమిటంటే ఈ కంపెనీలూ ప్రభుత్వాన్నయితే కొనేశాయి. మన నాయకులనూ కొని వేశాయి. చట్టసభలలోని మన ప్రజా ప్రతినిధులను కొనివేశాయి. వారికి అనుకూలమైన చట్టాన్ని మన చట్టసభలో ఆమోదింపజేసుకున్నాయి. భారతదేశంలో ఏ రాష్ట్రానికి చెందిన విధానసభ ఈ బిల్లును వ్యతిరేకించకూడదు అన్న ఉద్దేశ్యంతో ముందుగానే ఆయా విధాన సభల నుంచి అనుమతిని తీసుకున్నాయి. ఈ పనులన్నీ చేసి వాటి ఆట మొదలు పెట్టాయి. అయితే నా విన్నపమేమిటంటే వైద్యులైన మీరంతా ఒక్కటై దృఢ సంకల్పం చేసుకుంటే అందరూ కంకణ బద్ధులతో మీరంతా కలిసి ఈ పెద్ద పెద్ద కంపెనీల దారుణ క్రీడకు చరమవాక్యం పలుకగలుగుతారు. వీరి కుట్రలనూ నిష్ఫలం గావించగలుగుతారు. మీరు చేయవలసినదల్లా ఒక్కటే. బహిష్కరణ,

బహిష్కరణ, బహిష్కరణ. నేను మీకు ప్రారంభంలో అనవసరమైన మందులు వ్రాయవద్దని, పనికిమాలిన మందులు వ్రాయవద్దని, అలాగే నిరర్థకములైన హెల్త్ టానిక్‌లు మీరు రోగులకు సూచించవద్దని విన్నవించాను.

దానితోపాటు నేను చేసే మరో విన్నపమేమిటంటే మీరు దయచేసి విదేశీ కంపెనీలలో తయారైన మందులను ఏ మాత్రం వ్రాయకండి. ఎందుకంటే మేము భారతదేశంలో బజారునంతా పరిశోధించి చూశాం, భారతదేశంలో తయారు కాకుండా కేవలం విదేశాలలోనే తయారయ్యే మందులు గానీ, భారతదేశంలో మరో ప్రత్యామ్నాయం లేకుండా ఉన్న విదేశీ మందులు గానీ ఒక్కటి కూడా లేవు. విదేశీ సంస్థలు తయారుచేసే మందులన్నీ క్యాన్సర్ మందులతో మొదలుకొని సాధారణమైన జలుబు, దగ్గుల వరకు అన్నీ భారతదేశంలో తయారు చేయబడిన మందులు కూడా లభిస్తూ ఉన్నాయి. ఆ విదేశీ మందులకే స్వదేశీ ఉత్పాదకులు ఉన్నారు. స్వదేశీ ప్రత్యామ్నాయమూ ఉంది. కనుక విదేశీ కంపెనీలకు ప్రత్యామ్నాయంగా భారతదేశంలో స్వదేశీ కంపెనీలు ఉత్పత్తి చేసిన మందులు లభిస్తూ ఉంటే మీరు చేయవలసినదల్లా కేవలం స్వదేశీ మందులను మాత్రం వ్రాయడమే. ఇంతటి మాత్రం చేత దేశమంతటా ఒక నవీన చైతన్యం ఆవిష్కరించబడుతుంది. ఒక నవయుగం ఆరంభమవుతుంది.

కనుక వైద్య సోదరీ సోదరులైన మీ అందరికీ నా విన్నపం ఒక్కటే. మీరు ప్రిస్క్రిప్షన్ వ్రాసే సమయంలో శ్రద్ధ వహించండి. ఫైజర్ కంపెనీకి చెందిన మందు ఒక్కటి కూడా మీ ప్రిస్క్రిప్షన్‌లో ఉండకూడదు. గ్లాక్సోకి చెందినది ఉండకూడదు. స్మిత్‌క్లైవ్ బీచమ్‌కి చెందినది ఉండకూడదు. బ్రోస్ బాల్‌కమ్‌ది ఉండకూడదు. సాండోస్‌ది ఉండకూడదు. ఏ విదేశీ కంపెనీది కూడా ఉండకూడదు. ఎలిలిలీది ఉండకూడదు. ఈ అలిలిలీ అమెరికా నుంచి భారతదేశానికి వచ్చిన ఎంత ప్రమాదకరమైన కంపెనీ అంటే దీని లక్ష్యం భారతదేశంలోని ప్రతిపెద్ద కంపెనీ ఏది కొనసాగకుండా ఉండేటట్లు చేసి చివరికి దానిని తాను ఆక్రమించుకోవడమే.

మీకు తెలుసా భారతదేశంలో ఒక పెద్ద స్వదేశీ మందుల కంపెనీ ఉండేది రాన్‌బాక్సీ. మీకు తెలుసా! రాన్‌బాక్సీ. ప్రపంచ ప్రఖ్యాతి చెందినది. తక్కువ ధరకే మందులు. నాణ్యమైన మందులు. అవి భారతదేశం నుంచి ఎగుమతి చేసి భారతదేశం యొక్క గౌరవాన్ని పెంచింది ఈ కంపెనీ. అటువంటి రాన్‌బాక్సీ కంపెనీని ఈ అలిలిలో రాత్రికి రాత్రే కొనుగోలు చేసింది. అందుకు కారణమేమిటి అని మీరు ప్రశ్నించవచ్చు. కారణం స్పష్టమే. ఈ అలిలిలీ కంపెనీ అమెరికా నుంచి వచ్చింది. వాళ్ళ పెట్టుబడి సామర్థ్యం రాన్‌బాక్సీ కంటే వేల రెట్లు ఎక్కువ. ఎలిలిలీ కావాలంటే భారతదేశంలో 20 పెద్ద కంపెనీలను కొనుగోలు చేయగలదు. కారణం దాని పెట్టుబడి సామర్థ్యం చాలా ఎక్కువ. మరి వారి మూలధనం అంత పటిష్టంగా ఉండడానికి కారణం ఏమిటి? వారు చాలా సంపన్నులై ఉండడం కాదు. వారి మూలధన సామర్థ్యం అంత గొప్పగా ఉండడానికి ఒకే ఒక కారణం మన దురదృష్టం. ఏమిటా దురదృష్టం అంటే ఎలిలిలీ భారతదేశానికి ఒక్క డాలర్ తీసుకువస్తే అది భారతదేశంలో 50 రూపాయలై పోతుంది. ఇదే మన దౌర్భాగ్యం.

మనకు స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో 1947లో డాలర్ మరియు రూపాయిల విలువ దాదాపు సమానంగా ఉండేది. కానీ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ 63 ఏళ్ళలో రూపాయి విలువ ఎంతగా పతనమైందంటే ప్రస్తుతం ఒక్క డాలర్ విలువ 50 రూపాయలు. కాబట్టి ఎలిలిలీ భారతదేశంలో ఒక్క డాలర్ పెట్టుబడి పెట్టినట్లయితే అది నేరుగా 50 రూపాయలుగా మారిపోతుంది. ఇక మన దేశానికి చెందిన రాన్‌బాక్సీ వంటి కంపెనీలకు వాళ్ళ ఒక్క రూపాయి డాలర్‌తో సమానం కాదు. ఒక్క డాలర్ కోసం యాభై రూపాయలు వెచ్చించవలసి వస్తుంది. దీనిని బట్టి మీరే అంచనా కట్టవచ్చు. ఎలిలిలీ కేవలం ఒక్క యూనిట్‌కు చాలినంత పెట్టుబడితో భారతదేశంలో యాభై యూనిట్‌లను కొనుగోలు చేయగలదు. ఆ తరువాత మరొక యూనిట్‌కు చాలినంత పెట్టుబడి పెట్టి ఇంకో యాభై యూనిట్లు సొంతం చేసుకోవచ్చు. వారి మూలధనం యొక్క సామర్థ్యం ఇంతటి భారీ స్థాయిలో ఉండడానికి ఇదే కారణం. ఇలా ఒక్క డాలర్‌కు యాభై

రూపాయలు అన్న ఆలంబన ఉన్నంత వరకు అవి భారతదేశంలో ఎప్పుడైనా, ఎంత పెద్ద కంపెనీనైనా అతితక్కువ ధరకే కొనగలుగుతాయి.

ఇప్పుడు మీరు తలచుకుంటే భారతదేశాన్ని ఈ ఆర్థిక దుస్థితి నుంచి గట్టెక్కించ గలుగుతారు. ఎందుకంటే ఈ విదేశీ కంపెనీలు ఎలాగు తెగ దోచుకొని పోయేవే. నేను మీకు ముందే చెప్పినట్లుగా అవి కేవలం రెండు లక్షల పెట్టుబడితో వచ్చి మొదటి సంవత్సరంలోనే వందల రెట్ల లాభాన్ని మనదేశం నుంచి తీసుకుపోయాయి. ప్రస్తుతమయితే వారి దోపిడీ మరింత పెరిగిపోయింది. ఇలా వీరి సంఖ్య పెరుగుతూ పోతే, వీరి లాభాలు పెరుగుతూ పోతే మన బజారుపై వీరి గుత్తాధిపత్యం పెరుగుతూ పోతే అది భారతదేశపు ఆర్థిక రంగానికి ఎంతో ప్రమాదకరం. ఇక రోగులకు మరింత ప్రమాదకరం. కనుక మీరు ఇందులో ఒక గొప్ప సహాయాన్ని అందించవలసి ఉంది. ఎందుకంటే దేశానికి ప్రస్తుతం మీ అవసరం ఎంతో ఉంది. మీ సున్నితత్వం, మీ వివేకం, మీ చాతుర్యం దేశంలోని ఆర్థిక వ్యవస్థలోని ఒక పెద్ద భాగాన్ని సంరక్షించడానికి ఉపయోగపడితే అది నిజంగా మహోన్నత విషయమవుతుంది. మీరొక ప్రక్క రోగులను రక్షించిన వారవుతారు. వారి ప్రాణాలు కాపాడినవారవుతారు. వారి స్తోమతకు తగిన స్థాయిలోనే వారికి వైద్యం చేసి వారిని తిరిగి నిలబెట్ట గలిగినవారవుతారు. ఈ పనిలో అయితే మీరెలాగో నిమగ్నులై ఉన్నారు. దీనితో పాటుగా దేశం యొక్క ఆర్థిక వ్యవస్థలోని ఒక ప్రధాన భాగాన్ని మీరు సంరక్షించిన వారు కూడా కాగలరు. అంటే నేను స్పష్టంగా చెబుతున్నాను. ప్రతి సంవత్సరం ఈ విదేశీ కంపెనీలు వైద్యరంగంలో ఎంత సొమ్మును దోచుకొని తీసుకువెళుతున్నాయో దానిని మీరు రక్షించగలుగుతారు. మీరు ఆదా చేసిన ఆ సొమ్ము ఎన్నో ఉత్తమమైన కార్యాలకు దేశంలో ఉపయోగపడుతుంది.

మీరు ప్రతి సంవత్సరం 35 వేల కోట్ల రూపాయలు ఆదా చేసి మన దేశానికి అందించగలిగితే ఇది నిజంగా దేశానికి చాలా పెద్ద మొత్తమవుతుంది. 35 వేల కోట్లతో ఎన్నో రాష్ట్రాల బడ్జెట్టే తయారవుతుంది. కనుక ఈ విషయంలో మీరు ప్రధాన పాత్ర పోషించవలసి ఉంది. మీరు పోషించవలసిన పాత్ర ఏమిటంటే మీ క్లీనిక్‌లో, మీ కార్యాలయంలో ఈ విధమైన 50 విదేశీ కంపెనీల పేర్లేవైతే

ఉన్నాయో వాటి జాబితాను తయారుచేసి ఉంచుకోండి. ఎప్పుడు ప్రిస్క్రిప్షన్ మీ కలం కదిలినా ఈ విధమైన బహుళ జాతీయ సంస్థ యొక్క విదేశీ సంస్థ యొక్క మందుల పేరు మీరు ఏ మాత్రం వ్రాయకుండా ఉండే విధంగా జాగ్రత్త పడండి. వాటికి బదులుగా జాతీయమైన, స్వదేశీయమైన భారతీయ కంపెనీలకు చెందిన మందుల పేర్లు వ్రాయండి.

మరి అన్ని మందులకు ప్రత్యామ్నాయం లభిస్తోందా అని మీరు అడుగుతారేమో. అవును, అన్ని మందులకు ప్రత్యామ్నాయముంది. ఒక్క మందు విషయంలో కూడా లోటు లేదు. అయితే ఈ విషయంలో మీరు మేము కలిసి ఒక జాబితాను తయారు చేయవచ్చు. నా వద్ద ఈ యాభై కంపెనీల పేర్లు ఉన్నాయి. మీకు కావలసినపుడల్లా నేను దీనిని మీకు పంపిస్తాను. ఈ కంపెనీలకు చెందిన ఏ ఏ మందులు బజారులో ఏ ఏ బ్రాండ్ పేర్లతో అమ్మబడుతూ ఉన్నాయో ఆ వివరాలు కూడా మేము అందించగలుగుతాం. వాటికి ప్రత్యామ్నాయంగా అంతే నాణ్యమైన భారతీయ మందులకు చెందిన మందుల వివరాలు కూడా మీకు అందించగలుగుతాం. ఈ మొత్తం జాబితాను తయారుచేసి మీకు పంపించగలుగుతాం. దాని ననుసరించి మీరు కేవలం ఆచరించవలసి ఉంటుంది. ఈ నియమాన్ని మీరు అమలు చేయవలసి ఉంటుంది. తద్వారా ఈ దేశానికి ఒక ఉన్నతమైన ఆదర్శాన్ని స్థాపించవలసి ఉంటుంది.

నేను మీకు సవినయముగా విన్నవించేదేమిటంటే మీరు భారతీయులైతే మీరు భారతీయ ఉత్పత్తులనే ఉపయోగించండి. ఇదే విషయాన్ని మేము మాటిమాటికీ చెబుతూ ఉంటాం. అవే మాటలకు భారతీయ ఔషధాల ప్రిస్క్రిప్షన్‌ను మాత్రమే మీరు వ్రాయండి అన్న మాటలను జోడిస్తూ ఉన్నాను. ఈ మాటలతో నేను మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మరియు ఈ సంకల్పంపై మీరు ముందడుగు వేసేటట్లయితే మీరు మేము కలిసి ఒక మహోద్యమానికి నాందీ పలికినవారమవుతామని విన్నవిస్తూ ఉన్నాను. హృదయ పూర్వక ధన్యవాదములు. కృతజ్ఞతలు.

మద్యం

మెకాలే మనదేశానికి వచ్చినట్లుగానే మరొక ఆంగ్లేయుడు కూడా వచ్చాడు. అతని పేరు బ్రేకెన్ ఫ్రాన్సిస్ బ్రేకెన్. అతను ఆంగ్లేయ అధికారి. భారతదేశానికి వచ్చాడు. ఈ ఆంగ్లేయ అధికారి ఈస్టిండియా కంపెనీతోపాటు వచ్చాడు. ఈస్టిండియా కంపెనీతో పాటు వచ్చిన తర్వాత కలకత్తాలో ప్లాసీ యుద్ధం అనంతరం ఈస్టిండియా కంపెనీ చేసిన దోపిడీలో ఈ అధికారి కూడా పాల్గొన్నాడు. ఆ తరువాత తను ఇంగ్లాండు తిరిగి వెళ్లాడు. భారతదేశానికి సంబంధించిన విషయాలపై వివిధ సమయాలలో ఇంగ్లాండు పార్లమెంటులో జరిగే చర్చలలో తను పాల్గొంటు ఉండేవాడు. 1832లో ఒకసారి బ్రిటిష్ పార్లమెంటులో ఒక చర్చ జరిగింది. నాడు వారు చర్చకు చేపట్టిన అంశం భారతదేశంలో మన ఆంగ్లేయ పాలనను సుస్థిరం చేసుకొనే క్రమంలో, భారతీయుల శీలాన్ని పతనం చేయడానికిగాను, వారిని చరిత్ర హీనులను చేయడానికి గాను మనం ఏఏ కార్యక్రమాలను చేపట్టాం అన్న అంశంపై వారు చర్చిస్తూ ఉన్నారు. భారతీయులను నైతికంగా దెబ్బ తీయడానికి వారు ఏమేమి చేశారన్న విషయాలను చర్చించుకుంటున్నారు. ఈ చర్చలలో భాగంగా బ్రేకెన్ లేచి నిలబడి 1832లో బ్రిటీష్ పార్లమెంటులో చెబుతున్నాడు. "మేము భారతీయుల యొక్క సమున్నతమైన చారిత్రకతలోనూ, నైతికతలోనూ ఒక రంధ్రాన్ని ఏర్పరచిగలిగాం. వాటిని కొంత వరకైనా ఛిద్రం చేయగలిగాం. వారి నైతిక ఔన్నత్యాన్ని పరిపూర్ణంగా అయితే పతనం చేయలేనప్పటికీ, అందులో ఒక చిన్న రంధ్రాన్ని మాత్రం ఏర్పరచగలిగాం" అని తాను చెప్పినప్పుడు బ్రిటీష్ పార్లమెంటులో "ఇంతకూ తను చేసినదేమిటి" అని ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు సమాధానంగా సుదీర్ఘమైన చరిత్రను వివరిస్తూ ఇలా అన్నాడు. "1760లో ప్లాసీ యుద్ధం జయించిన తర్వాత తాము కలకత్తాలో ఒక మద్యం దుకాణాన్ని తెరవడం జరిగింది. ఆ మద్యం దుకాణం ద్వారా మద్యం అమ్మకాలు ప్రారంభించారు. 1760లో అక్కడ మద్యం కొనుగోలు చేయడానికి భారతీయులు ఎవరూ వచ్చేవారు కాదు. మన దుకాణానికి ఎవరూ వచ్చేవారు కారు. దుకాణం అలాగే ఉండేది.

ఇలా ఆంగ్లేయులు 1760లో కలకత్తాలో మొట్టమొదటిసారిగా మద్యం దుకాణాన్ని తెరిచారు. ఇది భారతదేశంలో మొట్టమొదట తెరవబడిన మద్యం దుకాణం. అంతకు పూర్వం భారతదేశంలో మద్యం దుకాణాలు ఉండేవి కావు.

ఇదే విషయాన్ని మరో మాటలో చెప్పాలంటే ఆంగ్లేయులు మనదేశంలో మద్యం అమ్మకానికి సంబంధించిన మొట్టమొదటి లైసెన్సును ఈస్టిండియా కంపెనీకి ఇవ్వడం జరిగింది. ఈస్టిండియా కంపెనీ తిరిగి ఒక కాంట్రాక్టరుకు ఇవ్వడం జరిగింది. ఆ కాంట్రాక్టర్ ఆ దుకాణాన్ని నడుపుతున్నాడు. బ్రేకెన్ ఆ కాంట్రాక్టర్‌తో చర్చించి ఈ విషయాన్ని చెబుతున్నాడు. బ్రేకెన్ ఆ కాంట్రాక్టర్‌ను అడిగాడు "భారతీయులు కలకత్తా నగరవాసులు మద్యాన్ని సేవిస్తారా?" ఈ ప్రశ్నకు సమాధానంగా ఆ కాంట్రాక్టర్ "లేదు, భారతీయులు మద్యం సేవించరు" అని చెప్పాడు. మరి ఈ విషయంలో మన ఉద్దేశం ఏమిటి. మన ఉద్దేశం భారతీయుల ద్వారా సాధ్యమైనంత ఎక్కువగా మద్యం సేవింపజేయడం. ఇదే మన కార్యాచరణ ప్రణాళిక. మరి దీనిని అమలు చేయడానికి ఏమేమి చేస్తున్నావు? అంటే తను చెబుతున్నాడు – "నేను మద్యం సేవించడానికి గాను భారతీయులను రకరకాలుగా ప్రలోభ పెట్టడానికి ప్రయత్నిస్తున్నాను. వారు ఏదో ఒక విధంగా ఈ మద్యం దుకాణానికి వచ్చి, తమ డబ్బును ఖర్చుచేసి, మద్యం తాగి వెళ్లేట్లు చేయడమే నా ప్రయత్నం." తరువాత బ్రేకెన్ అతనిని అడిగాడు. "భారతీయులు సాధారణంగా అత్యధికంగా ధనాన్ని ఏ విషయానికై ఖర్చు చేశారు" ఈ ప్రశ్నకు సమాధానంగా బ్రేకెన్‌కు ఆ దుకాణాన్ని నడిపే వ్యక్తి చెబుతున్నాడు "భారతీయులు తమ ధనాన్ని అత్యధికంగా ఖర్చు చేసేది దానధర్మాల కోసం. అందులో భాగంగా వారు ధనాన్ని మందిరాలకు సమర్పిస్తుంటారు, పేదలకు దానం చేస్తుంటారు, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి ఖర్చు చేస్తుంటారు. ఇలా భారతీయులు అత్యధికంగా తమ ధనాన్ని సమాజసేవలోనూ, ధర్మకార్యాలలోనూ ఖర్చు చేస్తూ వుంటారు. అంతేకాని వారు మద్యం సేవించడానికి ఎప్పుడూ ధనం ఖర్చు చేయరు. ఎందుకంటే వారికి మద్యం సేవించే అలవాటు లేదు. అంతేకాదు, ఇక్కడి గాలి, నీరు ఇక్కడి వాతావరణ స్థితిగతులు కూడా" ఇప్పుడు ఈ చర్చ

1760 ప్రాంతంలో జరిగింది. ఈ చర్చ జరిగినది ఫ్రాన్సిస్ బ్రేకెన్ అనే ఒక ఆంగ్లేయ అధికారికి మరియు వారు మొట్టమొదటిసారి తెరిపించిన మద్యం దుకాణం యొక్క యజమానికి మధ్య.

ఆ తరువాత 1832లో జరిగిన మరొక చర్చను గురించి చెబుతున్నాను వినండి. ఇదే మద్యం దుకాణం క్రమక్రమంగా పెద్దదైంది. ఈ దుకాణానికి సంబంధించిన ఎన్నో శాఖలు కలకత్తాలో తెరవబడ్డాయి. ఇలా ఎన్నో శాఖల ద్వారా మద్యం అమ్మకాలు మొదలయ్యాయి. 1832లో మొట్టమొదటిసారి ప్రారంభించిన యజమాని చనిపోయి ఆ స్థానంలో మరొక వ్యక్తి ఆ మద్యం దుకాణాన్ని నడుపుతుంటాడు. అతనితో 1760 నుంచి 1832 మధ్యలో జరిగిన పరిణామాలను గురించి చర్చించడం జరిగింది. తాను ఏం చెబుతున్నాడో వినండి. అతను అంటాడు "ప్రస్తుతం కలకత్తాలోని భారతీయుల ద్వారా మద్యం యొక్క వినియోగం అత్యధికంగా జరుగుతూ వుంది." మీరు ఈ విషయాన్ని కొంత జాగ్రత్తగా పరిశీలించండి. 1760 వరకూ కలకత్తాలో ఏ భారతీయుడు మద్యాన్ని సేవించలేదు. ఏ ఒక్క భారతీయుడు కూడా భారతదేశంలో మద్యం సేవించేవాడు కాదు. అటువంటిది 1832 వచ్చేసరికి ఆ మద్యం దుకాణం యజమాని చెబుతున్నాడు "ఇప్పుడు భారతదేశంలో మద్యం యొక్క వినియోగం చాలా ఎక్కువగా జరుగుతోంది. డబ్బు ఎక్కువగా ఖర్చు పెట్టగలిగే భారతీయులందరూ ప్రస్తుతం మద్యం సేవించడానికే ధనాన్ని ఎక్కువగా వ్యయం చేస్తున్నారు. మా దుకాణం నుంచి భారతీయులు మద్యం కొనుగోలు చేస్తూ వున్నారు. బ్రాంది కొంటూ వున్నారు, బీర్ కొంటూ వున్నారు, శాంపెన్ కొంటూ వున్నారు మరియు ఇతర రకాలైనటువంటి మద్యం కూడా మా దగ్గర పుష్కలంగా అమ్ముడుపోతూ వుంది. "తరువాత ఆ ఆంగ్లేయుడు ఈ మద్యం దుకాణపు యజమానిని అడుగుతున్నాడు "భారతీయులు ఈ బ్రాంది, బీర్, శాంపెన్‌లలో ఎక్కువగా దేనిని త్రాగుతారు." అంటే తను భారతీయులు ఎక్కువగా శాంపెన్ తాగుతారు అని సమాధానం ఇస్తున్నాడు. తరువాత ఆ ఆంగ్లేయుడు చివరిగా తనను మరొక ప్రశ్న అడిగాడు "మొదట్లో కూడా భారతీయులు ఇలా మద్యం సేవించేవారా?"

అంటే ఆ యజమాని చెబుతున్నాడు "నాకు ముందు ఈ దుకాణానికి ఉన్న యజమాని అంటే లైసెన్సు ముందు ఎవరికి ఇవ్వబడిందో తాను చనిపోయాడు. అతని తరువాత తన స్థానంలో రెండవసారి లైసెన్సు స్వీకరించి వచ్చినవాడు చెబుతున్నాడు "నాకు పూర్వము ఉన్న యజమాని అంటూ వుండేవాడు. ఇక్కడికి ఎప్పుడూ భారతీయులు వచ్చేవారే కారు. ఎప్పుడైనా వస్తే ఆంగ్లేయుల అధికారులే బానిసలుగా చేసి వారు నైతికముగాను, చారిత్రకముగాను పతనమయ్యేటట్లు, దిగజారేటట్లు ఒక భయంకరమైన కుట్రను, పన్నాగాన్ని పన్నారు.

నాకు బాధ కలిగించే విషయం మరొకటి ఉంది. ఆంగ్లేయులైతే ఈ దుష్టపన్నాగాలు పన్నారు కుట్రలు చేశారు. వారు మనల్ని తాగుబోతులుగా మార్చారు. అందుకుగాను వారు చేయవలసినదంతా చేశారు. మనల్ని మద్యంలో ముంచెత్తారు. దాని నుంచి బయటపడే ఏ అవకాశం లేకుండా చేశారు. అయితే ఆంగ్లేయులు వెళ్లిన తర్వాత ఏం జరిగింది. మనకు అనిపించవచ్చు ఆంగ్లేయులు – 1947 ఆగష్టు 15వ తేదీన వెళ్లిపోయినపుడు మన దగ్గర మద్యం దుకాణాలు మూసివేయబడి వుండాలి. తాగుబోతులు ఆ దుర్వ్యసనం నుంచి బయట పడేటట్లు ప్రయత్నించి వుండాలి. వారిని తిరిగి నైతికముగాను, చారిత్రకముగాను ఉన్నతులుగా తీర్చిదిద్దగలిగి వుండాలి. వారి ఆధ్యాత్మిక, ధార్మిక ఔన్నత్యంకోసం ప్రయత్నాలు జరిగి వుండాలి. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇలాగే జరిగి వుండాలి కదా అని మీ మనసులో సహజంగానే సందేహం ఉదయించవచ్చు. కానీ నాకు బాధ కలిగించే విషయం ఏమిటంటే, ఆంగ్లేయులు వెళ్లిన 62 ఏళ్ల తరువాత కూడా ఆంగ్లేయుల ద్వారా పన్నబడిన ఈ పనానగాలు, ఈ కుట్రలు నిరాటంకంగా కొనసాగుతూ వున్నాయి. భారతదేశము క్రమక్రమంగా మద్యంలో మునుగుతూనే పోతుంది. మరి దీనికి కారణం ఏమిటి అని ప్రశ్నించవచ్చు. సమాధానం సరళం. అప్పట్లో తెల్లటి ఆంగ్లేయులు భారతదేశాన్ని నాశనం చేయడానికి మద్యం యొక్క తంత్రాన్ని అమలు చేస్తే నేడు నల్ల ఆంగ్లేయులు అలాగే భారతదేశాన్ని పతనం చేయడానికి అదే మద్యం యొక్క తంత్రాన్ని అమలు చేస్తున్నారు. నల్లటి ఆంగ్లేయులు అంటే ఎవరు? నల్లటి ఆంగ్లేయులు అంటే నా

ఉద్దేశంలో ఆంగ్లేయుల లాగానే భారతదేశాన్ని పాలిస్తూ, ఆంగ్లేయుల వలనే భారతదేశంపై ఆధిపత్యం చెలాయిస్తున్న వారు. వారు ఇక్కడి ముఖ్యమంత్రి కావచ్చు, ఇక్కడి ఆర్థికమంత్రి కావచ్చు, లేదు ఇతర శాఖలను నిర్వహించే మరే మంత్రులైనా కావచ్చు. వారి విధి విధానాలు కూడా ఆంగ్లేయుల విధి విధానాలకంటే ఏ మాత్రం భిన్నంగా లేవు. వీరి ఉద్దేశాలు అవే. భారతీయులను నైతికముగాను, చారిత్రకముగాను, ధార్మికముగాను, ఆధ్యాత్మికముగాను పతనం చేస్తూ, చేస్తూ చేస్తూ దిగజారేటట్లు చేయడం. చివరికి భారతీయులు ఏ స్థాయిలో పతనం కావాలంటే, వారు ఈ నల్ల ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఏ తిరుగుబాటు చేయలేని స్థితిలో, ఎటువంటి ప్రయత్నానికి పూనుకోని చేతన విహీనమైన స్థితిలోకి దిగజారాలి. తద్వారా ఈ నల్లటి ఆంగ్లేయుల అధికారం చేజారకుండా వారు నిలబెట్టుకోవాలి.

నేను తగిన గణాంకాలతో ఈ విషయాన్ని మీకు వివరించదలచాను. ఆంగ్లేయులు మన దేశాన్ని విడచి వెళ్లే సమయానికి మనదేశంలో 3500 మద్యం దుకాణాలు ఉన్నాయి. ఆంగ్లేయుల ద్వారా లైసెన్సు ఇవ్వబడినవి. ఇక ఆంగ్లేయులు వెళ్లిపోయిన 62 సంవత్సరాల తర్వాత మన ప్రభుత్వం లైసెన్సులిచ్చిన మద్యం దుకాణాల సంఖ్య అక్షరాల 24,400. మరోమాటలో చెప్పాలంటే, మన ప్రభుత్వం అనుమతి ఇచ్చిన మద్యం కాంట్రాక్టుల సంఖ్య 24,400. ఆంగ్లేయులు వెళ్లే సమయానికి 3500లుగా వున్న మద్యం దుకాణాల సంఖ్య స్వాతంత్ర్యం వచ్చి 60-62 ఏళ్ల తర్వాత ప్రస్తుతం, 24,400కు చేరింది. ఇవి భారత ప్రభుత్వం చేత లైసెన్సు ఇవ్వబడిన మద్యం దుకాణాల సంఖ్య. ఇక భారత ప్రభుత్వం చేత లైసెన్సు పొందకుండా మద్యం అమ్మకాలు జరిపే సంఖ్యను గురించి మీరు ప్రశ్నించినట్లయితే వాటి సంఖ్య భారత ప్రభుత్వానికి కూడా తెలియదు. అవి రెండు రెట్లు అధికం కావచ్చు, మూడురెట్లు అధికం కావచ్చు లేదా లైసెన్సు పొందినమద్యం దుకాణాల సంఖ్య కంటే నాలుగురెట్లు అధిక సంఖ్యలో వుండి వుండవచ్చు.

మీరు సాధారణంగా వార్తాపత్రికల్లో చదువుతూ వుంటారు. విషపూరితమైన మద్యం సేవించడం వల్ల వంద మంది మృతి, నకిలీ మద్యం సేవించి 150 మంది మృతి, నకిలీ లేదా విషపూరితమైన మద్యం త్రాగి 300 మంది మృతి. ఈ వార్తల నుంచి మనకు ఏమి అర్థమవుతుంది. ఒకవైపు ప్రభుత్వము నుంచి లైసెన్సు పొందబడిన దుకాణాల ద్వారా మద్యం అమ్మబడుతూ వుంది, మరోవైపు అనుమతి లేని మద్యం దుకాణాల నుంచి కూడా మద్యం అమ్మకాలు కొనసాగుతూ ఉన్నాయి. ఆ మద్యం నకిలీది మరియు విషపూరితమైనది. అటువంటి మద్యం త్రాగి వేలమంది మనదేశంలో చనిపోతూ వున్నారు. నేను నేషనల్ క్రయిమ్ బ్యూరో నుంచి కొన్ని దస్తావేజులను, కొన్ని రికార్డులను వెలికితీసి పరిశీలించి చూస్తే తెలిసినది ఏమిటంటే, ప్రతి సంవత్సరం మనదేశంలో నకిలీ, విషపూరితమైన మద్యాన్ని సేవించి 65,00 మంది చనిపోతూ వున్నారు. ప్రతి సంవత్సరం మనదేశంలో అంటే అధికారికముగా అనుమతిని పొంది మద్యం అమ్మకాలు కొనసాగుతూ వుంటే, మరోప్రక్క విషపూరితమైన నకిలీ మద్యం యొక్క అమ్మకాలు కూడా కొనసాగుతూ ఉన్నాయి. మీరు అంచనా కట్టినట్లు అయితే 24,400 లైసెన్సు పొందిన మద్యం దుకాణాలు మనదేశంలో కొనసాగుతూ వుంటే, దాదాపు 50,000 సంఖ్యలో లైసెన్సులేని నకిలీ మద్యాన్ని అమ్మే దుకాణాలు కానీ, కేంద్రాలు కానీ మనదేశంలో కొనసాగుతూ వున్నాయి. ఇలా విచ్చలవిడిగా మనదేశంలో మద్యం అమ్మకాలు జరుగుతూ ఉన్నాయి. మన ప్రస్తుత ప్రభుత్వ గణాంకాల ప్రకారం సంవత్సరానికి మనదేశంలో దాదాపు 7 కోట్లా 60 లక్షల లీటర్లు - ఏడు పాయింట్ ఆరు... సెవెన్ పాయింట్ సిక్స్ కోట్ల లీటర్ల బీర్ - మనదేశంలో ఉత్పత్తి చేయబడుతుంది. ఇది ప్రభుత్వం చెబుతున్నమాట మరియు ప్రభుత్వం తెలియజేసే వివరాల ప్రకారం దాదాపు కోటి లీటర్లు బీర్ కాక, ఇతర మద్యపానీయాలు ఉత్పత్తి చేయబడుతున్నాయి. అంటే ఎనిమిదిన్నర కోట్ల లీటర్ల మద్యం ప్రతి సంవత్సరం ఉత్పత్తి చేయబడుతుంది. ఇవి 2003, 2004 సంవత్సరానికి సంబంధించిన గణాంకాలు. ప్రభుత్వం యొక్క అంచనాల ప్రకారం ప్రతి సంవత్సరం మద్యం యొక్క గిరాకీ

15 శాతం పెరుగుతూ వుంటుంది. ఆ 15 శాతం పెరుగుదలను కూడా జోడించినట్లయితే ప్రస్తుతం, సంవత్సరానికి పదికోట్ల లీటర్ల మద్యం ఉత్పత్తి చేయడుతూ వుంది, అమ్మబడుతూ వుంది. 115 కోట్ల జనాభా ఉన్న దేశం మనది. అటువంటి దేశంలో 10 కోట్ల లీటర్ల మద్యం ప్రతి సంవత్సరం ఉత్పత్తి చేయబడుతూ, అమ్మబడుతూ ఉంది అంటే, దీని నుంచి మనం నేరుగా గ్రహించగలిగినది ఏమిటంటే, భారతీయుడు ఒక్కడికి 10 లీటర్ల మద్యం ఉత్పత్తి చేయబడుతూ, అమ్మబడుతూ ఉంది. ఈ మద్యం ఉత్పాదనలో దాదాపు 20 వేల కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుంది. 20 వేల కోట్ల రూపాయలలో ఈ మద్యం తయారవుతుంది మరియు భారతీయులకు అమ్మబడుతుంది. మరి ఈ మద్యం ఉత్పత్తిని, అమ్మకాలను ఇంతగా ప్రోత్సహించడంలో మన ప్రభుత్వం ఆశిస్తున్న ప్రయోజనం ఏమిటి? ఈ ప్రశ్నకు సమాధానంగా ప్రభుత్వం చెప్పేది ఏమిటంటే మద్యం అమ్మకాల ద్వారా ట్యాక్స్ ఎక్కువగా లభిస్తుంది. అధిక మొత్తం పన్ను రూపంలో అందుతుంది. తద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది. అందుకే ప్రభుత్వం మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తుంది.

ఇక రెండవది రెండవ కారణం నేను ముందే చెప్పాను. ఆంగ్లేయుల కాలంలో ఆ కారణం ప్రారంభమైంది. మద్యం సేవించేవాడు నైతికంగా దిగజారి వుంటాడు. చారిత్రకముగా పతనమై వుంటాడు. ధార్మికముగా, ఆధ్యాత్మికముగా దుర్బలుడై, బలహీనుడై వుంటాడు. ఇలా అవలీలగా పతనమైనటువంటి ఆ వ్యక్తి ప్రభుత్వముతో పోరాడలేదు, పతనమైనవాడు వ్యవస్థలో పరివర్తన తీసుకురాలేడు. దిగజారిన వ్యక్తి అన్యాయాన్ని ప్రతిఘటించలేడు. అలా పతనమైనవాడు ప్రతిరోజూ అన్యాయాన్ని, అక్రమాన్ని సహిస్తూనే పోతూ వుంటాడు. కాబట్టి భారతీయుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించకుండా వారిని పతనం చేయడం రెండవ కారణం. ఇలా పతనమవుతూ మనం ఏ స్థితికి దిగజారామంటే, ఈ విషయం చెప్పడం నాకు ఎంతో బాధాకరంగా వుంటుంది. 1760కి పూర్వం ఈస్టిండియా కంపెనీ మన దేశానికి రావడానికి పూర్వం ఒక్క భారతీయుడు కూడా మద్యం సేవించని పరిస్థితి ఉంటే, ప్రస్తుతం

క్రమక్రమంగా మనదేశంలో మద్యం సేవించేవారి సంఖ్య మొత్తం జనాభాలో 20 శాతానికి చేరింది. ఇది ఎంతో బాధాకరమైన విషయం. 1760 సంవత్సరంలో ఒక్క తాగుబోతు కూడా లేనటువంటి భారతదేశంలో ప్రస్తుతం మొత్తం జనాభాలో 20 శాతం మంది తాగుతూ వున్నారంటే దీనర్థం ఏమిటి? దాదాపు 22 కోట్ల మంది భారతీయులు మద్యం సేవిస్తున్నారు. ఈ 22 కోట్లమంది భారతీయులలో దాదాపు 5 నుంచి 7 శాతం మంది భారతీయులు ఏ స్థితిలో ఉన్నారంటే, వారికి ప్రతిరోజూ మద్యం కావలసిందే. వారు త్రాగకుండా ఒక్కరోజు కూడా ఉండలేరు. త్రాగకపోతే వారికి రాత్రి గడవదు. వారు పనిచేయలేరు. త్రాగనిదే వారి రోజువారి జీవితం సక్రమంగా కొనసాగదు. ఇలా 5 నుంచి 7 శాతం మంది భారతీయులు తయారయ్యారు. అంటే కోట్లసంఖ్యలో భారతీయులు ఏ స్థితిలో ఉన్నారంటే వారికి ప్రతిరోజూ మద్యం కావలసిందే. త్రాగకపోతే వారికి తలనొప్పి వస్తుంది. ఒళ్ళునొప్పులు వస్తాయి. వారు పని చేయలేకపోతారు. వారి మనసు స్థిమితంగా వుండదు. వారు అలసత్వంతో కూడుకొని వుంటారు. నిసత్తువుగా వుంటారు. అంతటి దారుణమైన స్థితిలో వారు మద్యానికి బానిసలయ్యారు. ఇక మీరే ఆలోచించండి – మన జనాభాలో 22 కోట్ల మంది మద్యంలో మునిగితేలుతూ వుంటే, ఇక వారి ప్రవర్తన ఎట్లాగూ పతనమే అవుతుంది. వారి నైతిక విలువలు ఎలాగో క్షీణించిపోతాయి. ధార్మికంగా వారు దృఢంగా వుండే అవకాశమే లేదు. అటువంటి వారిలో ఆధ్యాత్మిక శక్తి ఇమడనేలేదు. ఇలా 20,22 కోట్ల మంది భారతీయులను ప్రభుత్వం తీయటి నిద్ర మత్తులో ముంచి వేసింది. ఒకనాడు ఆంగ్లేయులు చేసిన పనినే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ నల్లదొరలు అమలు చేస్తూ వున్నారు. కొద్దిసేపటి క్రితం స్వామిజీ మీతో చెప్పినట్లుగా, ఈ వ్యాఖ్యానం ప్రారంభంలో నేను మీతో చెప్పినట్లుగా, మనల్ని నైతికముగాను, ప్రవర్తన పరముగాను పతనం చేసే కుట్రలో భాగంగా మనల్ని నైతికముగాను, ప్రవర్తన పరముగాను బలహీనులను చేసే పన్నాగంలో ప్రధానమైన అంశం ఈ మద్యం. మద్యం సేవించిన వారి అందరి జీవితాలు అధోగతిపాలే.

మనమంతా భారతావనిలోని 680 జిల్లాలో విస్తరించి వున్నాం. మనమంతా ముందుకు వచ్చి ఒక్కొక్క కార్యకర్త 10 మందినైనా చైతన్యపరచ గలిగితే కోట్లమంది ఈ ఉద్యమంలో భాగస్వాములు అవుతారు. ఎందుకంటే మద్యాన్ని గురించి భారతదేశంలో చదువు, సంస్కారాలు వున్న ఏ వ్యక్తి అయినా ఈ మద్యంచేసే కీడును గురించి తెలిసినవారే. ఇది ఏ విధంగాను త్రాగవలసింది, త్రాగించవలసినది కానేకాదు. దీనిని పూర్తిగా నిషేధించవలసినదే అని అంగీకరిస్తారు. ఏఇంటిలో అయితే మద్యం సేవించబడుతూ ఉంటుందో ఆ ఇంటిని తల్లులు, చెల్లెళ్లు,కూతుర్లు చాలా దారుణమైన పరిస్థితులను ఎదుర్కొనవలసి ఉంటుంది. ఏ వ్యక్తి యొక్క ధనం మద్యం కోసం వెచ్చించబడుతుందో ఆ వ్యక్తి ఇంట్లో అన్నపానాలకై కరువుకాలం ఏర్పడుతుంది. ఏ వ్యక్తి యొక్క ధనం మద్యంలో మునిగిపోతుందో ఆ వ్యక్తి సంతానం విద్యకు నోచుకోకుండా పోతుంది. తాగుడుకోసం డబ్బు ఖర్చు చేయబడే ఇంట్లో ఆ కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యాలు లభించవు. త్రాగుడుకే డబ్బు ఖర్చు చేసే వ్యక్తికి సమాజంలో ఏ పరువు, ప్రతిష్ఠ మిగలదు. వారి బంధుమిత్రులో కూడా గౌరవాన్ని కోల్పోతారు. అన్నింటిని మించిన కష్టం ఎవరైనా ఎదుర్కోవలసి వస్తే వారు ఆ ఇంట్లోని తల్లి, ఆ ఇంట్లోని చెల్లి, ఆ ఇంట్లోని బిడ్డ. ఎవరి సంతానమైన విద్యకు నోచుకోకపోతే, ఎవరి సంతానమైన రోగం వచ్చినప్పుడు చికిత్సకు నోచుకోకపోతే, ఎవరి సంతానమైన చుట్టుప్రక్కల వారి చేత అవమానించబడితే దానికి చెందిన కష్టం అత్యధికంగా ఆ తల్లిని వేదనకు గురి చేస్తుంది. అందుకే అటువంటి తల్లుల మనసులలో ఎల్లప్పుడూ ఇటువంటి ఉద్యమం లేవనెత్తాలని, జనులను చైతన్యపరచాలనే ఉద్దేశ్యం ఉండనే వుంది. అందుకే భారత స్వాభిమాన్‌కు చెందిన తల్లులను, చెల్లెళ్లను నేను అభ్యర్థిస్తున్నాను. మద్య నిషేధానికై దేశవ్యాప్తంగా ఒక ఉధృతమైన మహోద్యమానికి మీరు నాంది పలకాలి. మీరు ముందు నడిస్తే మీ సోదరులమైన మేమంతా కలసికట్టుగా భుజం భుజం కలిపి మీవెంట నడుస్తాం. మనమంతా కలసి చారిత్రకముగాను, నైతికముగాను పతనమైన 22 కోట్ల మంది భారతీయులను సంరక్షించుకొనే ప్రయత్నం చేద్దాం.

వేశ్యాగృహాలు

మరొక చిన్న విషయం చెప్పదలచుకున్నాను. ఆంగ్లేయుడు మనల్ని చారిత్రకముగాను, నైతికముగాను కించపరచడానికి, తక్కువ వారిగా చూపడానికి మద్యంతో పాటుగా మరొక ప్రయత్నం కూడా చేశారు. ఆ రెండవ ప్రయత్నంలో కూడా భారతీయులు చిక్కుకున్నారు. వారు చేపట్టిన రెండవ పని భారతీయులను వేశ్యవృత్తిలోకి నెట్టడం. ఇది ఆంగ్లేయులు చేసిన మరొక దారుణ అకృత్యం. మీరు వింటే ఆశ్చర్యపోతారు. **1760కి పూర్వం ఏ విధంగా అయితే భారతదేశంలో ఎవరూ మద్యం సేవించేవారు కారో, అదే విధంగా అప్పటి రికార్డులు, దస్తావేజుల ప్రకారం మనదేశంలో వేశ్యగృహం అనేది లేదు. భారతదేశంలో ఎక్కడా లేదు.** ఆంగ్లేయులే మొట్టమొదటిసారిగా 1760 తర్వాత ప్లాసీయుద్ధం అనంతరం కలకత్తాలో మొట్టమొదటి వేశ్యాగృహాన్ని తెరిపించారు. కలకత్తాలో నిందనీయమైన చోటు ఒకటి ఉంది. భారతప్రభుత్వం దాన్ని రెడ్‌లైట్ ఏరియా అని పిలుస్తుంది. దానిపేరు సోనాగాచి. మీరు ఈ నిజాన్ని తెలుసుకుంటే ఎంతో బాధపడతారు. సోనాగాచికి చెందిన రెడ్‌లైట్ ఏరియాను ఆంగ్లేయులు మొదలుపెట్టారు. ఆంగ్లేయులు ఏర్పాటు చేశారు. ఆంగ్లేయుల దస్తావేజులను, రికార్డులను నేను గత కొన్ని సంవత్సరాలుగా పరిశీలిస్తున్నాను, అర్థం చేసుకుంటూ ఉన్నాను. 1760కి పూర్వం భారతదేశంలో ఏ నగరంలోనూ, ఏ గ్రామంలోనూ వేశ్యగృహం అనేదే ఉండేది కాదు. మరి మీరు అడుగవచ్చు - మహమ్మదీయుల పాలన ఏం జరిగింది? మొగల్ చక్రవర్తులు మనదేశంలోఉన్న కాలంలో మొగల్ పాలకులు ఉన్న కాలంలో మహమ్మదీయ మతాన్ని అనుసరించేవారు వున్న కాలంలో ఏం జరిగి ఉండేది అని మీరు ప్రశ్నించవచ్చు. ముస్లిం పాలకులు పరిపాలించిన 700 కాలంలో మనదేశంలో ఒక్కవేశ్యాగృహం కూడా నిర్మించబడలేదు. ఒకరిద్దరు ముస్లిం కాలంలో మాత్రం వారిని మినహాయింపుగా స్వీకరించవచ్చు. ఆ దర్మాన్ని అనుసరించే వారుకూడా వారిని నిందిస్తూ వుంటారు. వారు మాత్రం కొన్ని దుష్కృత్యాలకు పాల్పడ్డారు. వారు తల్లులను, చెల్లెళ్లను, కూతుళ్లను వారివారి ఇళ్ల నుండి ఎత్తుకుపోయి ఒక మహల్‌లో ఉంచేవారు. ఆ మహల్‌కు హరం

అనే పేరు పెట్టేవారు. ఆ హరంలో ముస్లిం పాలకులు తమ వినోద విలాసాల కోసం, కాలక్షేపం కోసం ఆ తల్లులు, చెల్లెళ్లు, కూతుళ్ల చేత నృత్యాలు చేయిస్తూ వుండేవారు. ఇలా కొంతమంది ముస్లిం పాలకులు చేసినప్పటికీ వేశ్యాలయాలు, వేశ్యాగృహాలు మాత్రం భారతదేశంలో ఎప్పుడూ లేవు. మరి మీరు అనవచ్చు – మేము కొన్ని చరిత్ర పుస్తకాల్లో చదివాం, కొన్ని నవలల్లో చదివాం. బహుశా మీరు కూడా ఒక నవల చదివి వుండవచ్చు. వైశాలి పుర వధువు అన్న పేరుగల నవల. ఇది అశోకచక్రవర్తి కాలానికి సంబంధించినది. విక్రమాదిత్యుడు, చంద్రగుప్త మౌర్యులకు సంబంధించినది. అప్పట్లో నగర వధువు అన్న పేరుతో స్త్రీలు ఉండేవారు కదా అని మీరు అడుగవచ్చు. నిజమే అప్పట్లో నగర వధువులు వుండేవారు. కాని వారి వృత్తి వేశ్యావృత్తి కాదు. నగర వధువుగా ఉండే స్త్రీ ఆ నగరంలో ఎంతో గౌరవప్రతిష్ఠలు ఉన్న వ్యక్తిగా ఆదరనీయురాలై వుండేది. ఆ నగరవధువు యొక్క శరీరాన్ని ఏ పురుషుడూ తమ కామవాంఛను తీర్చుకోవడానికి తాకే అర్హత ఉండేదికాదు. నియమాలు, చట్టాలు ఎంత కఠినంగా ఉండేవి అంటే నగర వధువు యొక్క శరీరాన్ని ఎవ్వరూ తాకను కూడా తాకలేరు. మరి ఈ నగర వధువు వున్నదెందుకు అని మీరు అడుగవచ్చు. ఈ నగర వధువు సమాజంలోని వ్యక్తులకు సంగీతం, నృత్యాలలో శిక్షణ ఇవ్వడానికి ఉండేది. వారికి గానం నేర్పించడానికి, వారికి నృత్యం నేర్పించడానికి, మరేవైనా సంగీత వాయిద్యములు నేర్పించడానికి వారు ఉండేవారు. వారు సంగీత కళలో ఎంతో నిపుణులై ఉండేవారు. వారి ద్వారా సంగీతం అభ్యసించడం, నేర్పించడం జరుగుతుండేది.

అశోకచక్రవర్తి సమయంలోనూ, చంద్రగుప్తమౌర్యుని సమయంలోనూ, చంద్రగుప్త విక్రమార్కుని సమయంలోనూ, హర్షవర్ధుని కాలంలోనూ, ఇలా అనేక చక్రవర్తులు, సామ్రాట్టుల కాలంలో వున్న నగర వధువులు సంగీతకళలో శిక్షణ నిచ్చేవారై, సమాజంలో ఉన్నతమైన స్థాయిలో గౌరవ ప్రతిష్ఠలు, ఆత్మాభిమానం కలిగినవారై ఉండేవారు. వారు వేశ్యలవలె తమ శరీరంతో వ్యాపారం చేసేవారు కారు. నగర వధువుల స్థితి వేరు, హరంలో ఉన్న మహిళల స్థితి వేరు. అయితే

ఆంగ్లేయులు ఏం చేశారు? భారతీయుల శీలాన్ని పూర్తిగా అంతం చేయడానికి మొట్టమొదటిసారిగా ఒక వేశ్యాగృహాన్ని తెరిచారు. అదే కలకత్తాలోని సోనాగాచలోని వేశ్యాగృహం అయింది. ఆంగ్లేయులు అక్కడ ఏంచేశారు? 1757లో జరిగిన ప్లాసీ యుద్ధం తరువాత రాబర్ట్‌క్లయివ్ కలకత్తాను దోచుకున్నాడు. మీరు చరిత్ర పుస్తకాల్లో చదివే వుంటారు. ఆ రాబర్ట్‌క్లయివ్ కలకత్తాకు చెందిన ధన సంపదలను దోచుకోవడమే కాకుండా తను ఏ ఏ ఇంటికి వెళ్లాడో ఆ ఇంట్లోని తల్లులు, చెల్లెళ్లు, కూతుర్ల మాన ప్రతిష్ఠలను దోచుకున్నాడు. ఆంగ్లేయులు జొరబడి మన తల్లులు, చెల్లెళ్లు, కూతుర్లపై అత్యాచారం జరిపిన ఇండ్లు వందల సంఖ్యలో ఉన్నాయి. అలా అత్యాచారానికి గురైన ఆ తల్లులు, చెల్లెళ్లు, కూతుర్లను ఎవ్వరూ ఆదరించలేదు. ఇంటివాళ్లు వెళ్లగొట్టారు, సమాజం వారిని తిరస్కరించింది. ఆంగ్లేయులు వారి జీవితాలను కాలరాశారు. అటువంటి తల్లులు, చెల్లెళ్లు, కూతుర్లను ఏరిఏరి ఆంగ్లేయులు వేశ్యాగృహాలకు పంపించారు. ఆంగ్లేయుల సైనికులు తమ శారీరక వాంఛలను తీర్చుకోవడానికి ఆ వేశ్యాగృహాలకు వెళుతూ వుండేవారు. క్రమక్రమంగా ఈ వేశ్యాగృహాలు కలకత్తాను దాటి భారతదేశంలోని ఇతర నగరాలలో కూడా ఏర్పాటవడం మొదలైంది. ఆంగ్లేయులు ఏఏ ప్రాంతాలను ఆక్రమించుకున్నారో, ఉదాహరణకు కలకత్తాలో, పూనాలో, పట్నాలో, ఢిల్లీలో, ముంబాయిలో, మద్రాసులో, బెంగుళూరులో, హైదరాబాదులో, సికింద్రాబాదులో ఇలా 350 పెద్ద నగరాలలో ఆంగ్లేయులు ఆక్రమించుకొని తమ సైనిక స్థావరాలను ఏర్పాటు చేశారు. ప్రతి సైనిక స్థావరంలోనూ ఆంగ్లేయులు ఒక్కో వేశ్యాగృహాన్ని మొదలు పెట్టారు. మొదట్లో ఏం జరిగేది? ఈ వేశ్యాగృహాలలో ఇతర దేశాల నుంచి బానిసలుగా మార్చి తెచ్చిన స్త్రీలన ఉంచేవారు. తరువాత కాలంలో ఆంగ్లేయుల చేత అరాచకానికి గురైన భారతీయ తల్లులు, చెల్లెళ్లు, కూతుర్లను వుంచడం మొదలుపెట్టారు. క్రమక్రమంగా ఈ పని పెరుగుతూ పోయింది. ఇంక ఎంతో వేదనకు, దుఃఖానికి గురిచేసే విషయం ఏమిటంటే? వేలాది సంఖ్యలో భారతీయ తల్లులు, చెల్లెళ్లు, కూతుర్లు తమ మాన మర్యాదలను పోగొట్టుకొని ఇలా ఆంగ్లేయుల

క్రౌర్యానికి బలి కావలసి వచ్చింది. ఆంగ్లేయుల కామదాహానికి బలి కావలసి వచ్చింది. ఇక తప్పనిసరి పరిస్థితుల్లో ఈ వేశ్యావృత్తిని స్వీకరించవలసి వచ్చింది. దీని పరిణామము ఏం జరిగింది? ఇటువంటి వేశ్యల సంఖ్య పెరుగుతూ పోయింది. అలాగే వేశ్యాగృహాల సంఖ్యా పెరుగుతూ పోయింది. ఇది నా హృదయాన్ని ఎంత పరితాపానికి గురిచేస్తుందంటే, 1947 ఆగష్టు 15న ఆంగ్లేయులు మనదేశాన్ని విడిచిపెట్టి వెళ్లినప్పుడైనా ఈ వేశ్యావృత్తి అంతమై పోయి వుండాలి. నాడే ఈ అకృత్యం ఆగిపోయి వుండాలి. ఎందుకంటే ఆంగ్లేయులు తమ శారీరక వాంఛను తీర్చుకోవడానికి ఈ దుష్కృత్యాలకు పాల్పడ్డారు. మరి ఆంగ్లేయులు వెళ్లిపోయిన తర్వాత వాటిని కొనసాగించడంలో అర్థం లేదు. కానీ త్రీవ వేదనకు గురిచేసే విషయం ఏమిటంటే, ఆంగ్లేయులు వెళ్లిపోయిన 62 సంవత్సరాల తర్వాత కూడా భారతీయుల యొక్క నైతిక, చారిత్రక పతనానికి కారకమైన ఈ వేశ్యావృత్తి మరింత వేగంగా పెరిగింది, మరింత వేగంగా శాఖోపశాఖలై విస్తరించింది. మరింత భారీ స్థాయిలో వేశ్యాగృహాలు తెరవబడుతూ వున్నాయి. మరింత విస్తృతస్థాయిలో మన తల్లులు, చెల్లెళ్లు, కూతుర్లు దిక్కు లేక ఈ వ్యాపారంలోకి నెట్టబడుతున్నారు. గణాంకాలతో ఈ విషయాన్ని వివరిస్తే మీరు విని ఆశ్చర్యపోతారు. 1760లో ఆంగ్లేయులు మొట్టమొదటగా తెరచిన వేశ్యగృహంలో దాదాపు 200 మంది వేశ్యలు ఉండేవారు. ఇక స్వాతంత్ర్యం వచ్చి 62 సంవత్సరాలైన తర్వాత, ఈ దేశంలో తెల్లదొరలు వెళ్లి నల్లదొరల పరిపాలన కొనసాగుతున్న ఈ కాలంలో - అంటే పతిత భారతీయ నేతల పరిపాలన కాలంలో - ప్రభుత్వ గణాంకాల ప్రకారమే దాదాపు 20 లక్షల 80 వేల తల్లులు, చెల్లెళ్లు వేశ్యావృత్తిలో నిమగ్నమై వున్నారు. ఆంగ్లేయుల కాలంలో అతికష్టంమీద 200 మంది మాత్రమే ఈ పనిలో ఉండేవారు. అటువంటిది ఆంగ్లేయులు వెళ్లిపోయిన 62 సంవత్సరాల తర్వాత 20 లక్షల 80 వేల మంది మహిళలు ఈ వేశ్యావృత్తిలో జీవిస్తున్నారు. ఇక ప్రభుత్వేతర సంస్థలు అందించే గణాంకాల గురించి చర్చించినట్లయితే ఏ సంస్థలైతే వేశ్యల సముద్ధరణ కోసం పనిచేస్తూ వున్నాయో, వేశ్యలను ఈ వేశ్యావృత్తి నుండి బయట

పడవేయడానికి గాను భారతదేశంలోని ఏఏ సంస్థలు పని చేస్తూ వున్నాయో, వారి గణాంకాలు చెప్పినట్లయితే వారి మాట ప్రకారం భారతదేశంలో దాదాపు ఒక కోటి యాభై లక్షలమందికి పైగా తల్లులు, చెల్లెళ్లు దిక్కులేని స్థితిలో నేడు వేశ్యావృత్తిని స్వీకరించవలసి వస్తున్నది. ఏమిటి అంతగా వారికి వచ్చిన విపత్తు. వారి సమస్య ఒకటి - వారి భర్త తాగుబోతు కావడం. ఇక వారు ఎదుర్కొనవలసి వచ్చే రెండవ సమస్య - భర్త భార్యను తీవ్రంగా కొట్టడం, హింసించడం. మీకు తెలుసా! మన దేశానికి చెందిన తల్లులు, చెల్లెళ్లు, కూతుర్లపై గృహ హింస చాలా దారుణమైన స్థాయిలో జరుగుతూ వుంటుంది. భర్త తాగుబోతు అయితే భార్యను ఎంతగా కొట్టి కొట్టి హింసిస్తాడంటే, ఇక ఆ భార్య తన ప్రాణాలను కాపాడుకోవడం కోసం ఇంటిని వదలి పారిపోవలసి వస్తుంది. ఇలా మరొక దారిలేక ఇంటిని వదలిన తల్లులు, చెల్లెళ్లలో అత్యధిక శాతం మంది తెలిసో, తెలియకో వేశ్యాగృహాలకు చేరుతుంటారు. ప్రభుత్వేతర సంస్థల గణాంకాల ప్రకారం మనదేశంలో ఏ ఒక కోటి యాభై లక్షలమంది మహిళలు వేశ్యావృత్తిలో జీవిస్తూ వున్నారో, వారిలో 34 శాతం మంది తమ త్రాగుబోతు భర్తల దుష్కృత్యాలను తాళలేక, వారి వేధింపులను భరించలేక దిక్కులేని పరిస్థితులలో ప్రాణాలు అరచేత పట్టుకొని ఇంటిని వదిలిపెట్టి వచ్చినవారు - అటువంటి వారు ఈ వృత్తిలోకి ప్రవేశించారు. అంటే దీని అర్థం వారి ఇష్టపూర్వకంగా ఈ వృత్తిలోకి వచ్చినవారు కాదు. అంటే వారికి వేశ్యావృత్తిని స్వీకరించాలనే ఉద్దేశం లేదు. వారు ఎదుర్కోవలసి వచ్చిన తీవ్రమైన ఇబ్బందులే వారిని ఈ వృత్తిని స్వీకరించేటట్లు చేశాయి. ఇక అంతకంటే బాధాకరమైన విషయం ఏమిటంటే, ఈ కోటిన్నరమంది తల్లులు, చెల్లెళ్లలో 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్నవారి సంఖ్య 30 శాతానికి పైగా ఉంది. 18 సంవత్సరాల లోపు వయసున్న 30 శాతానికి పైగా చెల్లెళ్లు, కూతుర్లు ఈ వేశ్యావృత్తి రాకెట్ ఉచ్చులోకి లాగబడ్డారు. మీకు తెలుసా! చాలా పెద్దస్థాయిలో ఈ రాకెట్ పనిచేస్తూ ఉంటుంది. నేను ఒడిస్సాలో ఎన్నో సార్లు పర్యటించాను. ఒడిస్సాలో కొన్ని ప్రాంతాలు భారతదేశంలోనే ఎంతో పేదప్రాంతాలుగా పేరొందాయి. భారతదేశంలోనే

అన్నింటికంటే పేద ప్రాంతాలలో ఒకటైన కలహండి, భారతదేశంలోనే అన్నింటికంటే వెనుకబడిన ప్రాంతాలలో ఒకటైన బోలాంగీర్, భారతదేశంలోనే దారిద్ర్యంలో అగ్రస్థానంలో వుండే ఢెంకనార్ - ఇటువంటి ఎన్నో జిల్లాలు - ఆరు ఏడు జిల్లాలు. మీకు తెలుసా ! భారతదేశంలో అన్నింటికంటే పేదజిల్లాలలో ఏడు జిల్లాలు ఒడిస్సాలోనే ఉన్నాయి. ఈ ఏడు జిల్లాలలోనూ పరిశీలనార్థం నేను ఎన్నోగ్రామాలలో పర్యటించాను. ఆ గ్రామాలలో పరిస్థితి ఏమిటంటే పేదరికం కారణంగా ఏ తండ్రి అయినా, ఏ తల్లి అయినా డబ్బు కోసం తన కొడుకును కాని, కూతురుని కాని అమ్మటానికి కూడా వెనుకాడరు. కూతురు అమ్ముడుపోతే వేశ్యాగృహానికి చేరుకుంటుంది; కొడుకు అమ్ముడుపోతే ఎవరైనా ఇంట్లో పనివాడిగా ఉండిపోతాడు. ఇలా ఒడిస్సాలో పేదరికంతో అలమటిస్తున్న ప్రాంతాల నుంచి, జార్ఖండ్‌లో పేదరికంతో అలమటిస్తున్న ప్రాంతాల నుంచి, బెంగాల్‌లో పేదరికంతో అలమటిస్తున్న ప్రాంతాల నుంచి, అస్సాంలోని పేదప్రాంతాల నుంచి, అలాగే ఈశాన్యం రాష్ట్రాలలోని పేదప్రాంతాలలో నుంచి, భారతదేశంలోని ఇతర పేదప్రాంతాల నుంచి ఏ తల్లులు, చెల్లెళ్లు, కూతుర్లను మరో దారిలేక తల్లిదండ్రులు అమ్ముకుంటున్నారో, వారిని దళారీలు కొనుగోలు చేసి వేశ్యాగృహాలకు తీసుకువచ్చి పడవేస్తున్నారు. ఇది మనదేశంలో సాగుతున్న రెండవ భయంకరమైన విషవలయం.

ఇక మనదేశంలో కొనసాగుతున్న మూడవ విషవలయం ఏమిటంటే ఎంతోమంది తల్లులు, చెల్లెళ్లు, కూతుర్లు ఎంతటి ధనాశాపరులు అయ్యారంటే, కొద్దిపాటి ధనంతో వారి అవసరాలను తీర్చుకోలేకపోతున్నారు. వారికి తమ జీవన నిర్వహణ కోసం చాలా ఎక్కువ డబ్బు కావాలి. వారు ఖర్చు చేయడానికి చాలా డబ్బు కావాలి. ఎవరి ఖర్చులకైతే వెయ్యి, రెండు వేలు, ఐదు వేలు సరిపోవో, ఎవరి రోజువారి ఖర్చులే వేలలో వుంటాయో, పది, పదిహేను, ఇరవై వేలకు లోపులో ఎవరు జీవితాన్ని గడపలేక పోతున్నారో,అటువంటి తల్లులు, చెల్లెళ్లు, కూతుర్లు ఇష్టపూర్వకంగా ఈ వృత్తిలోకి ప్రవేశిస్తున్నారు. వారిని మనం ఒక ఆంగ్లపదంతో సంబోధిస్తూ వుంటాం. కాల్‌గర్ల్స్ ! తమ ఇష్టపూర్వకముగానే

ఈ వృత్తిని ఎంచుకున్న చెల్లెళ్లు, కూతుర్లు ఇలా కాలగర్ల్స్‌గా పిలవబడుతుంటారు. వీళ్లు కేవలం డబ్బు కోసం ముస్తాబై ఒళ్లమ్ముకొని జీవిస్తుంటారు. ఇలా మూడు స్థాయిలలో భారతదేశంలో ఈ దుష్కృతం జరుగుతూ ఉంది. ఇది కోటానుకోట్ల భారతీయుల నైతికతను, ప్రవర్తనను, ఛిన్నాభిన్నం చేసింది. మొదట్లో ఏ వేశ్యాగృహాలకు ఆంగ్లేయులు తమ దేహతాపాన్ని తీర్చుకోవడానికి వెళుతూ ఉండేవారో, నేడు అవే వేశ్యాగృహాలకు భారతీయులు తమ దేహవాంఛను తీర్చుకోవడానికి వెళుతూ వున్నారు. అలా వెళుతూ ఉన్నవారు తమ ప్రవర్తనపరంగాను, నైతికముగాను పతనం అవుతూనే ఉన్నారు, మునిగిపోతూనే ఉన్నారు. సమాజంలో ఇతర జనులతో అడుగులో అడుగువేసి కలసి ముందు నడిచేంత సామర్థ్యం వారి అడుగులలో లేదు. వారి సంకల్పానికి ఆ దృఢత్వం లేదు. ఇలా భారతదేశాన్ని పతనానికి గురిచేస్తున్న రెండవ విషవలయం - మద్యం తరువాత ఈ వేశ్యావృత్తి. కోట్లమంది భారతీయులు వీటిలో చిక్కుకొని అలమటిస్తున్నారు.

నేను భారతస్వాభిమాన మహోద్యమం తరఫున మీ అందరినీ అభ్యర్థిస్తున్నాను. మనం మద్య నిషేధానికై ఉద్యమాలు నడుపుతున్నట్లే ఈ వేశ్యావృత్తిని సమూలముగా అంతం చేయడానికి కూడా నేడో, రేపో, ఎల్లుండో ఉద్యమించవలసిన అవసరం ఉంది. మద్యం మత్తులో మునిగిపోయిన 22 కోట్ల మంది భారతీయులను మనం ఎలాగైతే దాని నుంచి బయట పడేటట్లు చేసి వారిని నీతిమంతులుగా, శీలవంతులుగా తీర్చిదిద్దడానికి సంకల్పించామో, అలాగే ఈ నీచమైన వేశ్యావృత్తిలో మునిగిన చెల్లెళ్లు, కూతుర్లను కూడా మనం కాపాడాలి. ఈ నీచవృత్తికి పాల్పడుతున్న సోదరులను కూడా దీనినుంచి సంరక్షించుకోవాలి. అందుకుగాను భారీస్థాయిలో నడుంబిగించి, మనం పూర్తి సామర్థ్యంతో ఈ పనికై ఉపక్రమించవలసి వుంటుంది. కనుక భారతస్వాభిమాన మహోద్యమానికి చెందిన మీరందరూ శిక్షకులను, కార్యకర్తలను, సైనికులను నేను అభ్యర్థించేది ఏమిటంటే, మీరు మరొక మహోన్నత ఆదర్శాన్ని మీ ముందు ప్రతిష్ఠించుకోవలసి ఉంది. మీ ముందు వున్న మొదటి ఆదర్శం వ్యసన విముక్తమైన

భారతవనిని నిర్మించడం. వ్యసనం యొక్క బానిసత్వం నుంచి బయటపడ్డ దేశాన్ని తయారుచేయడం. అయితే మీరు మీ ముందు ఉంచుకోవలసిన మరొక ఆదర్శం కామలోలుకత నుంచి బయటపడ్డ భారతావనిని నిర్మించడం. ఈ రెండవ గొప్ప ఆదర్శానికై కూడా మనం పాటుపడవలసి ఉంది. అప్పుడు మాత్రమే మనమొక గొప్ప సామాజిక పరివర్తనను తీసుకురాగలం. ఆర్థిక విప్లవం తీసుకురావడం తేలికైన పనే. రాజకీయ విప్లవం తీసుకురావడం కూడా తేలికైన పనే. కానీ సామాజిక విప్లవం తీసుకురావడం, నైతిక చైతన్యాన్ని తీసుకురావడం, శీలాన్ని చైతన్యవంతం చేయడం చాలా కఠినమైన పని. చాలా ఉన్నతమైన పని అందుకై ప్రయత్నించేవారు కూడా చాలా అరుదుగా ఉంటారు. వారి సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది. కనుక మీ అందరికీ సవినయముగా విన్నవించేది ఏమిటంటే, మీరు ఇలా కామలోలురై అలమటిస్తున్న భారతీయ సోదరులను, ఈ కామపంకిలంలో చిక్కుకొని విలవిలలాడుతున్న భారతీయ తల్లులను, చెల్లెళ్లను, కూతుర్లను సాధ్యమైనంత త్వరగా వెలికి తీయడానికి నడుంబిగించి మీమీ స్థానాలలో ఉద్యమాలు నడపండి. ఆ ఉద్యమాలు సార్థకములు, సఫలీకృతములు అయ్యేటట్లు ప్రయత్నించండి.

ఇక మూడవ మరియు చివరి విషయం మరొకటి నేను మీతో విన్నవించదలచుకున్నాను. ఆంగ్లేయులు చారిత్రకముగానూ, నైతికముగానూ దిగజార్చడానికి చేపట్టిన ఎన్నో పనులలో మరొకటి అశ్లీలతను మనదేశంలో బాగా విస్తరింపజేయటం, ఎంతో ప్రోత్సహించడం. ప్రతిరంగములోనూ అశ్లీలతను వ్యాపింపచేశారు, ప్రోత్సహించారు. తల్లులు, చెల్లెళ్లు, కూతుర్ల శరీరాలను రెచ్చగొట్టే విధంగా ప్రదర్శించి ఆంగ్లేయులు మనదేశంలో ఎటువంటి పరంపరకు నాంది పలికారంటే అది నేడు మనకు ఉరిత్రాడై తగులుకుంది. ఈ అశ్లీలతను ఆంగ్లేయులు కేవలం తమ స్వార్థం కోసం పుట్టించారు. వారి స్వార్థం ఏమిటో నేను మీకు ముందే తెలియజేశాను. ఆంగ్లేయులు కోరినదల్లా భారతీయులు నైతికముగా పతనం కావాలి, శీలపరంగా పతనం కావాలి. ఆధ్యాత్మికంగా పతనం కావాలి. అప్పుడు మాత్రమే వారిని బానిసలుగా వుంచగలం. అందుకే వారు

అశ్లీలతను ప్రేరేపించడం ప్రారంభించారు. జూదాన్ని ప్రేరేపించడం మొదలు పెట్టారు. జూదగృహాలు మనదేశంలో ఆంగ్లేయుల కాలంలో ప్రారంభమయ్యాయి. అశ్లీలతకు విపరీతమైన ప్రచారం కూడా ఆంగ్లేయుల కాలంలో జరిగింది. ఆంగ్లేయుల కాలంలో అలా పెరిగి పెరిగి అవి 1947 నాటికి భారీస్థాయిలో విస్తరించాయి. దేశ శ్రేయస్సును కాంక్షించిన వారందరూ ఆశించినది ఒక్కటే. 1947 ఆగష్టు 15న ఆంగ్లేయులు భారతదేశాన్ని విడిచి వెళ్లిన తర్వాత ఈ జూదరికము, ఈ అశ్లీలత అంతమొంది ఉండవలసింది. కానీ స్వాతంత్ర్యం వచ్చి 62 ఏళ్లు దాటిన తర్వాత కూడా ఇది ఇంకా మరింతగా విస్తరిస్తూ పోతూనే వుంది. ఇది అంతం కానే కావడం లేదు. ఈ విషయం పైన కూడా మనం గంభీరముగా ఆలోచించవలసి ఉంది. ఈ అంశంపైన కూడా మనం నడుంబిగించి, ఒక మహోన్నత సామాజికోద్యమానికి నాంది పలకవలసి ఉంది. అశ్లీలత మనదేశంలో చాలా వేగంగా వ్యాపిస్తూ పోతూ వుంది.

మీకు తెలుసా! ఇందుకు ప్రధానమైనటువంటి కారణం ఏమిటో ? అది భారతదేశంలో నిర్మించబడుతున్న సినిమాలు. సినిమాలు గత యాభై, అరవై సంవత్సరాలలో అశ్లీలతను ఎంత విస్తృతంగా ప్రచారం చేశాయంటే, నేడు అది అతితేలికగా పది, పన్నెండు, పదిహేను సంవత్సరాల పిల్లలకు కూడా అందుబాటులోకి వచ్చింది. ఆ తరువాత విదేశాలకు చెందిన పత్రికలు కూడా ఈ అశ్లీలతను విస్తృతంగా ప్రచారం చేశాయి. మీరు వింటే ఆశ్చర్యపోతారు. 1992కు పూర్వం కూడా భారతదేశానికి విదేశీ పత్రికలు కూడా వచ్చేవికావు. చట్టాన్ని ఏర్పరచి, వాటిని నిషేధించడం జరిగింది. 1992లో భారత ప్రభుత్వం కొన్ని విధి విధానాలను ప్రవేశపెట్టింది.

గ్లోబలైజేషన్, లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్ – ప్రపంచీకరణ, ఉదారీకరణ, ప్రయివేటీకరణ – ఈ విధివిధానాలు తలుపులన్నీ తెరచిపెట్టాయి. విదేశీ పత్రికలకు, విదేశీ సినిమాలకు దానితో విదేశీ సినిమాలు, విదేశీ పత్రికలు, విదేశీ దినపత్రికలు మనదేశంలోకి వెల్లువలా ముంచుకొచ్చాయి. మరికొన్ని రోజుల తర్వాత భారతప్రభుత్వం ఒక ఇంటర్నెట్ ప్రపంచాన్ని మొదలుపెట్టింది. ఇంటర్నెట్

విషయం మీకు తెలుసు. ఇంటర్నెట్‌లో అత్యధికంగా చూపించబడే విషయం ఏమైనా వుంటే అది సెక్స్, అశ్లీలత మరియు వల్గ్యారిటీ. మనదేశంలో చిన్నచిన్న పిల్లలతో మొదలుకొని, పన్నెండు, పదిహేను సంవత్సరాల పిల్లలతో మొదలుకొని పెద్దపెద్ద వృద్ధులవరకూ ఎన్ని వెబ్‌సైట్స్ మనదేశంలో తెరవబడుతూ ఉంటాయో, సర్చింగ్ కోసం, చూడటం కోసం వాటిలో అత్యధిక సంఖ్యలో వెబ్‌సైట్స్ సెక్స్‌కు సంబంధించినవి, అశ్లీలతకు సంబంధించినవి. కంప్యూటర్ మౌజ్‌ను మీరు క్లిక్ చేయండి మీ స్క్రీన్‌పై సెక్స్‌కు సంబంధించిన వందలాది వెబ్‌సైట్స్ తెరువబడతాయి. అందులో మన చిన్నచిన్న పిల్లలు, నవ యువకులు పూర్తిగా మునిగిపోతున్నారు. ఆ కూపంలో, ఆ ఊబిలో చిక్కుకుపోతూ వున్నారు. మన భారతదేశంలో కళాశాలలో చదివే పదిహేను, ఇరవై, ఇరవైఅయిదు సంవత్సరాలకు చెందిన బాలబాలికలు సెక్స్ మరియు అశ్లీలతల ఉచ్చులో ఎంతగా మునిగిపోతున్నారంటే, అదే వారు ఇష్టపడేదిగా అయిపోయింది. కొన్ని రోజుల క్రితం మనదేశంలో ఒక చర్చ జరిగింది. స్వలింగ సంపర్కానికి సంబంధించి. స్వలింగ సంపర్కము ఆమోదయోగ్యమా, కాదా? ఈ ప్రశ్నకు సమాధానంగా గత పది, పదిహేను ఏళ్లుగా ఈ సెక్స్ మరియు అశ్లీలతలో మునిగితేలుతున్న నవయువకులు అందరూ ఈ సమలైంగికతను సమర్థిస్తూ ముందుకు వచ్చారు. మన సొంత ఇంటిపైకి ఎంతటి పెనుముప్పు దాపురించిందంటే, మన సొంత కొడుకులు, కూతుర్లు, మన సొంత అన్నలు, చెల్లెళ్లు ఎప్పుడు ఏ తప్పుతోవ పట్టిపోతారో అని తెలియకుండా వుంది. నేను ఎన్నోసార్లు ఎంతోమంది ఇళ్లకు వెళుతూ వుంటాను.

ఆంగ్లమాధ్యమంలో విద్యను అభ్యసించిన వారి ఇండ్లకు వెళుతూ వుంటాను. వారు నాతో అంటూ వుంటారు. రాజీవ్‌భాయ్ మా పిల్లలు తమకు కంప్యూటర్ కొనివ్వమని అడిగితే – మా మనసులో మొట్టమొదటగా తలఎత్తే సంకోచం వీరు ఈ కంప్యూటర్‌ను సద్వినియోగం చేసుకుంటారా? దుర్వినియోగం చేసుకుంటారా అన్నదే. ఎందుకంటే కంప్యూటర్ రావటంతోటే దానితోపాటుగా ఇంటర్నెట్ కూడా వస్తుంది. ఇక ఇంటర్నెట్ వచ్చిందంటే అశ్లీలత మొత్తం

విచ్చలవిడిగా మన నవయువకుల ముందు కరాళ నృత్యం చేస్తుంది. ఈ అశ్లీలతతో నిండిపోయిన పత్రికలు, ఈ అశ్లీలతతో నిండిపోయిన సినిమాలు, అడ్డు అదుపు లేకుండా భారతదేశానికి దిగుమతి చేయబడుతున్నాయి, తీసుకురాబడుతూ ఉన్నాయి. మనదేశంలో సినిమా థియేటర్లలో ప్రదర్శించబడుతూ వున్నాయి. ఎంతో సిగ్గుతోనూ, బాధతోనూ నేను ఒకవిషయం చెప్పవలసి వస్తుంది. మనదేశంలోని పెద్దపెద్ద నగరాలలోని సినిమాథియేటర్ల అన్నింటిలోనూ ప్రొద్దుప్రొద్దునే ఒక షో ప్రదర్శించబడుతూ ఉంటుంది. 9,10 గంటల సమయం నుంచి దాదాపు 12 గంటల వరకూ అవి ఇటువంటి అశ్లీలమైనటువంటి చలనచిత్రాలకు సంబంధించినదై ఉంటుంది. వాటిని దొంగతనంగా విదేశాల నుంచి తీసుకువస్తారు మనదేశంలోని నవయువకులకు చూపెడుతూ వుంటారు. ఇక మనదేశానికి చెందిన నవయువకులు తమ పాఠశాలలు వదిలిపెట్టి, కళాశాలలు వదిలిపెట్టి, తమ తరగతులను వదిలిపెట్టి, తమ చదువును ప్రక్కనబెట్టి ఎక్కువ సంఖ్యలో సినిమాలు చూడటానికి వెళ్లేది ఇలా ఉదయంపూట 10 నుంచి 12 గంటల మధ్యలో చూపించే అశ్లీల చలనచిత్రాలను చూడటానికే.

మీరే ఆలోచించండి. భారతదేశం యువతకు సంబంధించిన దేశం. ప్రపంచంలోనే అత్యధికంగా యువత ఉన్న దేశం భారతదేశమే. భారతీయ జనాభాను లెక్కించినట్లయితే, మన మొత్తం జనాభా 115 కోట్లు. ఈ 115 కోట్ల జనాభాలో దాదాపు 60 కోట్ల మంది యువతీ, యువకులే. అటువంటి కోట్లమంది యువతీ, యువకులను మీ అశ్లీలత అనే అగాధంలోకి తోసివేసినట్లయితే, అశ్లీలతలో మీరు వారిని ముంచివేసినట్లయితే, సెక్స్ యొక్క వల్గారిటీలో మీరు వారిని వెళ్లనిచ్చినట్లయితే ఇక భారతావని యొక్క భవితవ్యం అస్తవ్యస్థం కాకతప్పదు. అందుకే ఈ అశ్లీలతకు వ్యతిరేకంగా కూడా మనమొక పెద్ద ఉద్యమాన్ని, గొప్ప సంఘర్షణను కొనసాగించవలసి వుంది. మేము ఏమి చేయగలము అని మీరు ప్రశ్నించవచ్చు. నేను మిమ్మల్ని సవినయంగా ప్రార్థించేదేమిటంటే, మీ ఇంట్లో మీ కొడుకుకాని, కూతురుకాని యౌవావస్థలో ఉన్నట్లయితే, మీ తమ్ముడుకాని, చెల్లెలు కాని యవ్వనంలో ఉన్నట్లయితే వారు

ఎప్పుడూ కంప్యూటర్ లోకంలో ఉంటూ ఇంటర్నెట్ ఉపయోగిస్తున్నట్లయితే, మీరు ఎల్లప్పుడూ మీ పర్యవేక్షణలోనే వారు ఇంటర్నెట్‌ను వినియోగించడానికి అనుమతి నివ్వండి. వారు నిరంతరం మీకనుసన్నలలో ఉండేటట్లు జాగ్రత్త పడండి. ఎందుకంటే, మీయొక్క నైతికపరమైన ఒత్తిడి తప్పినంతనే వారు మౌస్‌మీద క్లిక్ చేయడంతోటే ఇక వారు ఏ లోకంలోకి వెళ్లిపడతారో చెప్పలేం. మీ పర్యవేక్షణలోనే వారు కంప్యూటర్‌ను కాని, ఇంటర్నెట్‌ను కాని ఉపయోగించేటట్లు చూడండి. వారు కంప్యూటర్‌ను కాని, ఇంటర్నెట్‌ను కాని ఉపయోగించేది విజ్ఞానం కోసం, విజ్ఞానానికి చెందిన విషయాల కోసం. తమ పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవడం కోసం మాత్రమే అయివుండేటట్లు జాగ్రత్త పడండి. అంతేకాని, వారు కేవలం కాలక్షేపం కోసమే కంప్యూటర్‌ను వినియోగించడం అనేది జరుగకుండా ఈ ఒక్క విషయంలో జాగ్రత్త పడండి.

ఇక రెండవ విషయం ఏ నవయువకులు ఈ అశ్లీలత అనే పంకిలంలో పూర్తిగా మునిగిపోయారో వారిని వెలికితీసి సంరక్షించడానికి కూడా మనం నడుంబిగించి ఉద్యమించాల్సి వుంది. అందుకుగాను మనం కంకణబద్ధులమై పరిశ్రమించవలసి ఉంది. మనం ఈ పనిని చేపట్టాలంటే అది దేనితో ప్రారంభించాలి. మొదట సినిమాలతో ప్రారంభించండి. మనదేశంలో ఏ చలన చిత్రాలు తల్లులు, చెల్లెళ్లు, కూతుర్లను తప్పుడు పద్ధతుల్లో చిత్రకరిస్తుంటాయో, ఏ సినిమాలు అశ్లీలతను ఎక్కువగా ప్రచారం చేస్తూ వుంటాయో అటువంటి సినిమాలను బహిష్కరించడానికి పూనుకోవాలి. ఎందుకంటే బహిష్కరణ అనేది ఎంతటి బలీయమైన ఆయుధమంటే, అది ఎటువంటి డైనమైట్ అంటే అది పెద్దపెద్ద బానిసత్వపు కొండలను కూడా పిండి చేయగలదు. మీరు మీ మనసులో బహిష్కరించగలిగే సామర్థ్యాన్ని కలిగి వుంటే, మీలో బహిష్కరించాలి అనే పట్టుదల వుంటే, మీరు కుటుంబ స్థాయిలో ఇటువంటి సినిమాలను బహిష్కరించవచ్చు. అనంతరం సామాజిక స్థాయిలోను ఇటువంటి సినిమాలను బహిష్కరించవచ్చు. అలాగే జాతీయ స్థాయిలోను ఈ సినిమాలను బహిష్కరించవచ్చు. కాబట్టి ఏ తప్పుడు సినిమాలు తల్లులు, చెల్లెళ్లు, కూతుర్లను తప్పుడుగా చిత్రీకరిస్తుంటాయో,

అశ్లీలతను రెచ్చగొడుతూ వుంటాయో, సెక్స్ మరియు వల్గారిటీలో మన యువతను ముంచెత్తుతుంటాయో, అటువంటి సినిమాలను బహిష్కరించండి. అలాగే మన టీవీ ఛానళ్లలో ఏ సీరియల్స్‌లు వస్తూ వున్నాయో, ఏ సీరీయల్‌లో అయితే ఈ అంశం తప్ప మరొక అంశం లేనేలేదో, వివాహేతర సంబంధాలు, పరస్త్రీ గమనం, పర పురుష గమనం, ఒకరి భార్య మరొక భర్తతో పారిపోవడం, ఒకరి భర్త మరొకరి భార్యను తీసుకెళ్లిపోవడం - ఇలా ఒకటి, రెండు కాదు 20, 30 ఛానళ్లలో ఇటువంటి సీరియల్స్ వస్తూ వున్నాయి.

ఇటువంటి సన్నివేశాలను చూపెడుతున్న ఛానళ్లను కూడా మీరు శక్తివంచన లేకుండా బహిష్కరించడం మొదలుపెట్టండి. టెలివిజన్ యొక్క రిమోట్ కంట్రోల్ మీచేతిలోనే ఉంది. అది నొక్కడానికి కావలసిన బలాన్ని కూడ తీసుకోండి. రిమోట్ మీ చేతులో వుంది అంటే, స్విచ్ మీ చేతిలో ఉంది అంటే, ఆ రిమోట్ కంట్రోల్‌ను ఆఫ్ చేయడం కూడా మీ చేతిలోనే ఉంది. ఆ స్విచ్‌ను ఆఫ్ చేయడం కూడా మీ చేతిలోనే ఉంది. మీకు కావలసినదల్లా కేవలం సంకల్ప శక్తి మాత్రమే. మీలోని సంకల్పశక్తిని పెంపొందించుకోండి, మీ కుటుంబంలోని కొడుకులు, కూతుర్ల సంకల్పశక్తిని పెంపొందించండి. మీ ఇంటిలోని సోదరి, సోదరుల సంకల్పశక్తిని వృద్ధి చెందించండి. ఈ రిమోట్ కంట్రోల్ యొక్క స్విచ్‌ను ఆఫ్ చేయడం నేర్చుకోండి. ఇటువంటి పనికిమాలిన చెడిపోయిన సీరియల్‌లు ఏ ఛానల్‌లో వస్తూవున్న, ఆ ఛానలన్నింటినీ బహిష్కరించడం మొదలుపెట్టండి. మీకు తెలుసా! ఛానల్స్ నడుపబడేది వ్యాపార ప్రకటనల ద్వారా ఆ వ్యాపార ప్రకటనలు టిఆర్‌పి ఆధారంగా ఇవ్వబడుతుంటాయి. మీరు ఎక్కువగా ఒక ఛానల్‌ను చూసినప్పుడే ఆ ఛానల్ యొక్క టి.అర్.పి. పెరుగుతోంది. ఎక్కువమంది ఒక ఛానల్‌ను చూస్తున్నట్లు అయితే ఆ ఛానల్ యొక్క టి.అర్.పి. పెరుగుతుంది. దానితో ఆ ఛానల్‌కు వచ్చే వ్యాపార ప్రకటనల సంఖ్య పెరుగుతుంది. ఇక ఆ ఛానల్‌కు వచ్చే వ్యాపార ప్రకటనల సంఖ్య పెరగడంతో ఇక ఆ ఛానల్ చేసే దుశ్చర్యలు అన్నీ మొదలౌతాయి. దానితో వారు అన్ని రకాలైన అశ్లీలత, పలురకాలైన దుష్టభావాలను క్రిందకు దిగజార్చుతూ ఉంటారు. అటువంటి ఛానళ్ళకు బుద్ధి

చెప్పడం కోసం అతితేలికైనటువంటి పద్ధతి – మీరు ఆ ఛానల్లను బహిష్కరించండి. ఆ ఛానళ్ళ స్విచ్ ఆఫ్ చేయడం మొదలుపెట్టండి. వీలైతే మీ ఇళ్ల నుంచి ఆ ఛానల్‌ను తొలగించడానికి ప్రయత్నించండి. తద్వారా మీ ఇంటిలోని కొడుకులు, కూతుర్ల యొక్క ప్రవర్తనను వారి నైతికతను, వారి సంకల్ప శక్తిని, వారి ఔన్నత్యాన్ని సంరక్షించి సమాజంకోసం ఒక మంచి వ్యక్తిని తయారుచేసి సమాజానికి అందించడం అలవరచుకోండి. ఆంగ్లేయులు మనదేశంలో ఏ కుట్రలైతే పన్నారో మన ప్రవర్తనను పతనంచేసి, మన నైతికతను పతనంచేసి, మన ఔన్నత్యాన్ని నీచత్వంగా దిగజార్చి మనల్ని పతితులను చేయాలన్న వారి కుట్రను పూర్తిగా అంతం చేయడానికి మనమంతా నడుంబిగించి ఉద్యమించవలసి వుంది. భారత స్వాభిమాన్ ఈ ఉద్దేశ్యం కోసమే ఏర్పడింది. ఆంగ్లేయులు ఏఏ విధివిధానాలను ప్రవేశపెట్టారో, ఆంగ్లేయులు మన స్వార్థం కోసం ఏఏ పద్ధతులు అమలుచేశారో, కేవలం తమ స్వార్థం కోసం ఆంగ్లేయులు మనదేశంలో ఏవేవి స్థాపించారో వాటిని అన్నింటిని మనం తొలగించాలి, మార్పు తీసుకురావాలి. అప్పుడు మాత్రమే భారతదేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు; భారతదేశం నిజంగా స్వేచ్ఛాదేశం అయినట్లు భారతదేశానికి నిజమైన స్వాతంత్ర్యం రావాలంటే ఆంగ్లేయులు రూపొందించిన ఈ విధివిధానాలను మనము సమూలంగా తొలగించాలి. మన దేశంలో మన ద్వారా తయారుచేయబడిన విధివిధానాలను, నీతినియమాలను మన సామర్థ్యంతో అమలు చేయాలి.

వందే మాతరం

బానిసత్వం వైపు అడుగులేస్తూ వ్యవసాయం

ఇటీవలి కాలంలో బహుళ జాతి కంపెనీలు దేశంలో ఒక నినాదాన్ని ప్రముఖంగా లేవనెత్తాయి. 'ఖేతీ కో ఉద్యోగ్ బనావో' అంటే... వ్యవసాయాన్ని వ్యాపారం చెయ్యండి... అని నినదించడం మొదలు పెట్టాయి. అంటే ఇక మీదట దేశంలో పొలాలన్నీ ఫ్యాక్టరీలుగా మార్చే కుతంత్రం నడవబోతోందన్న మాట! ఇప్పటికి సంపాదించింది చాలక ఈ కంపెనీలు ఇంకా లబ్ధి పొందాలని బంగారు కలలు కంటున్నాయి. 45 ఏళ్ల క్రితమే ఈ కంపెనీలు మన దేశంలో హరిత విప్లవం తెస్తామని అన్నారు. వ్యవసాయాభివృద్ధి, వికాసం అనే నినాదంతో వచ్చిన ఈ విప్లవం భారతదేశంలో పారంపరిక వ్యవసాయ వ్యవస్థని అతలాకుతలం చేసి వదిలిపెట్టింది. ఇప్పుడు మరోసారి అదే విధంగా, వ్యవసాయోభివృద్ధి పల్లవి అందుకున్నాయి. ఈ బహుళజాతి కంపెనీలు ! పొలాలకు పరిశ్రమల హోదా ఇప్పించే ఉద్దేశ్యాలు వెల్లడిస్తూ భారతదేశంలో బహుసంఖ్యాకులైన సామాన్య, నిరుపేద రైతులకు ఉన్న ఈ కాస్త ఆధారం కూడా దూరమైతే, దేశానికి కూడా పెద్ద విపత్తే వచ్చి పడుతుంది.

కొన్ని కంపెనీలు మాటి మాటికీ విదేశీ పెట్టుబడుల అవసరాన్ని గురించి నొక్కి వక్కాణిస్తున్నాయి. అవి కాకుండా వ్యవసాయం అభివృద్ధి చెందజాలదని చెబుతున్నాయి. ఇది పచ్చి అబద్ధం. అసలు వ్యవసాయమే కావలసినన్ని పెట్టుబడులు అందించగలిగిన రంగం కాగా, 'హరిత విప్లవం' పేరుతో వ్యవసాయం చేయడానికి పెట్టుబడులు అవసరమయ్యే పరిస్థితి కల్పించారు. ఇక పొలాలనే పరిశ్రమలుగా మార్చే పల్లవి అందుకుని వ్యవసాయంలో జరగవలసిన రోజువారీ పనులను కూడా పెట్టుబడులు లేకుండా జరగనిచ్చేటట్లు లేరు.

పంటకోసం ముఖ్యంగా రైతు, పశుసంపద కష్టం, భూమి, విత్తనాలు, ఎరువులు, నీరు వంటి ప్రాకృతిక వనరులు అవసరం. ఇవి బయట నుంచి తెచ్చిపెట్టే అవసరమే లేని విషయాలు. ఈ విధంగా చూస్తే వ్యవసాయం స్వావలంబన ఇవ్వగలిగిన వృత్తి.

రైతు ఒక విత్తనం నాటుతాడు. ఆ విత్తనం పంటగా మారి మళ్లీ విత్తనాలను ఇస్తుంది. ఈ రకంగా వ్యవసాయం స్వభావగతంగా, మనం నాటిన దానికి కొన్ని వందల రెట్లు తిరిగి ఇస్తూ సమాధానం చెబుతూ ఉంటుంది. ఏ వస్తువునైనా ఫ్యాక్టరీలో ఎలా తయారవుతుంది? అందులో ఏ వస్తువూ నిజంగా తయారు కాదు. దానికి స్వభావం ఉండదు. కార్ఖానాలో కేవలం ముడిసరుకు రూపాంతరం చెందుతుంది. కొత్త ఉత్పత్తి ఏమీ జరగదు. కార్ఖానాల్లో ముడిసరుకు కూడా చాలా వరకూ పొలాల నుంచే తీసుకుంటారు.

అత్యంత విషాదం ఏమిటంటే, వాస్తవంగా ఉత్పత్తి చేసే ఉత్పత్తిదారూ, పెట్టుబడిదారూ అయిన రైతులు ఎరువులూ, విత్తనాలూ, క్రిమిసంహారక మందుల కోసం బహుళజాతి కంపెనీలకు గులాం అవుతున్నాడు. తన కష్టం, అన్నిచోట్లా విస్తారంగా లభించే ప్రకృతి సంపదా... వెరసి బ్రహ్మాండమైన ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉన్న కృషీవలుడికి బహుళ జాతి కంపెనీల ఎదుట మోకరిల్లవలసి వస్తున్నది. వాస్తవానికి వ్యవసాయం వ్యాపారమేమీ కాదు. అది జీవించేందుకు సహజమైన జీవన విధానం. వ్యవసాయాన్ని వ్యాపారంగా మార్చాలనుకుంటున్న వారు జీవితాన్ని స్వావలంబనతో కాక పరావలంబనగా చెయ్యాలని సంకల్పించారు. అప్పుడు రైతునీ, పొలాన్ని బాగా కబళించవచ్చు. పొలానికి పరిశ్రమ హోదా ఇవ్వడానికి అర్థం ఏమిటంటే రైతుని బానిసగా చేయడం. పొలాన్ని పరిశ్రమగా చూడాల్సి వస్తే, రైతు ఎక్కువ ఆహారం పండించడానికి విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, నీరు అధికాధికంగా కొనాల్సి వస్తుంది. మళ్లీ దీని కోసం అప్పుకి వెళ్లాలి. మళ్లీ ఆ ఋణం చెల్లుబాటు కోసం ఆ పంటని అతణ్ణించి లాక్కోవాలి. ఈ విధంగా అతడు మొత్తం మొత్తంగా బహుళజాతి కంపెనీల చేతుల్లో పడి రైతు ఒక వెట్టి చాకిరీ చేసే బానిస రూపం దాలుస్తాడు. పెద్ద పెద్ద కంపెనీలు నిర్మించాలంటే, చిన్న చిన్న రైతుల నుంచి భూమి కొనుగోలు చేస్తుంటారు. ఈ విధంగా యజమాని తన భూమిని అమ్ముకుని ఆ కంపెనీల పుణ్యమా అని మెల్లగా కూలీ స్థాయికి దిగుతాడు. ఇక ఆ తర్వాత అతడు రైతుగా ఉండడు.

విత్తనాల వ్యాపారం

పశ్చిమ దేశాలు తమ దృక్పథాన్ని ప్రపంచంలోని ఇతర బలహీన దేశాలపై రుద్దుతున్నాయి. అభివృద్ధి ఒక కొత్త రకపు గులామీ మంత్రంగా తయారయింది. హరిత విప్లవం ఈ విధంగా వికాసానికి ఒక లజ్జాహీనమైన ఉదాహరణగా నిలుస్తుంది. విప్లవంగా పిలువబడుతున్న ఈ తంతు ఆరంభం రసాయనిక ప్రక్రియల ద్వారా అధికోత్పత్తి చేసే విత్తనాలు తయారీ దగ్గర నుంచి మొదలవుతుంది. అందుకే ఈ కంపెనీలన్నీ అటువంటి సంకర విత్తనాలు తయారు చేయడం మొదలుపెట్టాయి. ఈ విత్తన తయారీలో బహుళజాతి కంపెనీలకు లాభం కూర్చే రెండు ప్రముఖ కోణాలు ఉన్నాయి. ఒకటి, ఈ సంకర విత్తనాల నుంచి అధిక ఉత్పత్తి పొందడానికి ఎక్కువ మోతాదులో ఎరువులూ, క్రిమి సంహారక పదార్థాలూ అవసరం అవుతాయి. ఈ విత్తనాల నుంచి వచ్చే పంటను పురుగు త్వరగా ఆశిస్తుంది. పురుగు పుట్టడం ఎక్కువగానే పుడుతుంది. ఎప్పుడైతే మనం ఎక్కువ రసాయనిక ఎరువులూ, క్రిమి సంహారకాలూ వాడాల్సి వస్తుందో, అలాంటి అవకాశం కోసమే చూస్తున్న ఈ కంపెనీలు ఎరువులూ, మందులూ తయారుచేసి, అమ్మడం మొదలు పెట్టాయి. హరిత విప్లవ సమయంలో పోగు చేసుకున్న లాభాలన్నీ పంచుకున్నాయి. ఈ హైబ్రీడ్ విత్తనాలలో ఉన్న రెండో విశేషం ఏమిటంటే, ఇది ఒకసారికే పండుతుంది. ఈ విత్తనం నుంచి మొలకెత్తే విత్తనాలు మళ్లీ మొలకెత్తే సామర్థ్యం కలిగి ఉండవు. అందుకని రైతు ప్రతిసారీ కొత్త విత్తనాలు కొనుగోలు చెయ్యాలి. హైబ్రీడ్ విత్తనాల వాడకం ఎక్కువవుతుంటే, విత్తన మార్కెట్లో విదేశీ కంపెనీలు ఎక్కువవుతూ వచ్చాయి.

విత్తనాల మార్కెట్‌లో ఈ విదేశీ కంపెనీలకు సహాయంగా ఉండే.కంపెనీలు కూడా రైతులను లూటీ చేస్తున్నాయి. ఏ విదేశీ కంపెనీ దగ్గర విత్తనాలు అమ్మేందుకు ఎన్ని కంపెనీలను తనవైపు నుంచి నడుపుతున్నవి...

ఇది కాకుండా 16 సెప్టెంబరు 1988న ప్రభుత్వం ప్రకటించిన 'నూతన విత్తన విధానం' క్రింద కొన్ని భారీ విదేశీకంపెనీలు విత్తన వ్యాపారం ఆరంభించినాయి. ఆ కంపెనీలు ఇవీ – కార్గిల్ సీడ్స్ కంపెనీ

నేషనల్ ఆర్గానిక్ లి.

బయో శీతల్ సీడ్ కంపెనీ

ఐ.టి.సి.

హిందుస్తాన్ లివర్

క్రిమి సంహారకాల విపత్తు

ఉత్తరప్రదేశ్‌లోని బస్తీ జిల్లా రాయ్‌పురా అటవీ గ్రామంలో 15 ఏప్రిల్ 1990 నాటి రాత్రి ఒక వేడుకలో విషపూరిత భోజనం తిని దాదాపు 200 మందికి పైబడి మరణించారు. ఈ విషాద మరణాలకు కారణం పరిశోధనల తర్వాత వెల్లడైంది. అత్యంత భయానకమైన క్రిమి సంహారక మందు పెరాథియాన్, ఐ.ఎన్.పి. కారణంగా మరణాలు సంభవించాయి. ఈ రెండు క్రిమి సంహారక మందుల మీద పశ్చిమ దేశాలన్నీ నిషేధం విధించాయి. ఈ రెండు క్రిమి సంహారక మందుల మీద ఐక్యరాజ్యసమితి కూడా నిషేధం విధించింది. కానీ మన దేశంలో మాత్రం ఈ రెండు క్రిమిసంహారక మదులనూ కొన్ని విదేశీ కంపెనీలు తయారు చేస్తున్నాయి. యథేచ్ఛగా అమ్ముకుంటున్నాయి.

బహుళ జాతి కంపెనీల వలలో పడి పొలంలో పంట బాగా పెరగాలంటే రకరకాల రసాయనాలు వాడకపోతే, పురుగు ఆశించి పంట అంతా నాశనం చేస్తుందనీ, మానవాళి అంతా తిండి లేక మలమల మాడిపోతుందనీ రైతాంగం భ్రమిస్తోంది. ఈ బహుళ జాతి కంపెనీలు చేసే అభివృద్ధి ప్రకృతి, పర్యావరణ ప్రేమికుల స్వప్నాన్ని ఎగతాళి చేస్తున్నట్టే ఉంది.

మృత్తికా సంరక్షణలో మనదేశం పరంపరాగతంగా ఎన్నో సాంప్రదాయిక పద్ధతులు పాటించేది. సేంద్రియ ఎరువులు, ఇంట్లో వచ్చిన చెత్తంతా కంపోస్టు ఎరువుగా చెయ్యడం, జంతువుల మలమూత్రాదులతో కూడిన ఎరువు, పరస్పర సహకారం చేసుకోగలిగిన పంటలు దఫ దఫాలుగా నాటుకోవడం, అంటే పంట చక్రం పాటించడం... ఇలాంటి పద్ధతులన్నీ విదేశీ కంపెనీలు రావడంతో కనుమరుగై పోయాయి. మట్టి, గాలి, నీరు, పంటల మధ్య ఉండవలసిన సరైన

సంబంధం పనికి మాలినదై పోయింది. ఆ స్థానే పస లేని నేల, విషపూరిత రసాయనాలూ ఉపయోగించి వ్యవసాయం చెయ్యాల్సి వస్తోంది.

'హరిత విప్లవం' తర్వాత పొలం రసాయనిక సారం పెంచే ఎరువులూ, క్రిమి సంహారక మందులపై పూర్తిగా ఆధారపడుతోంది. ఫలితంగా, క్వాలిటీ పడిపోయి, అనారోగ్యకరంగా మారిన వరి ధాన్యం మన పాలిట జీవనప్రదాయిని కాక, ప్రాణఘాతకిగా మారింది. 'హరిత విప్లవం' సమయంలో వరి ఉత్పాదనలో వీళ్లు చెప్పే ధాన్య ఉత్పాదన గణాంకాలు కూడా ఇంకో అద్భుత కల్పన ! మనకి లభ్యమయ్యే లెక్కల ప్రకారం 1947కి ముందూ, తర్వాత దశాబ్దాల్లో, వరి ఉత్పత్తి ప్రతీ యేటా 3.5 శాతం చొప్పున అభివృద్ధి సాధించింది. మరి తర్వాత దశాబ్దాల్లో అంటే ఆరవ దశాబ్దంలో ఈ రేటు కేవలం 2.25 శాతంగా మాత్రమే ఉంది. ఈ రేటు రెండు దశాబ్దాల వరకూ అలాగే ఉంది. కేవలం గోధుమలు మాత్రమే సంవత్సరానికి 4.5 శాతం చొప్పున అభివృద్ధి చెందుతూ ప్రతీ యేటా 7.62 శాతం ఉత్పత్తి స్థాఇంచాయి. కానీ రెండో వైపు మిగతా అన్ని రకాల ధాన్యాల ఉత్పత్తీ తగ్గిపోతూనే వచ్చింది. ఈ లెక్కల ప్రకారం, హరిత విప్లవ ప్రభావం ముఖ్య ఆహార పంటలమీద ఎంత బాగా పడిందో మనకి అర్థమవుతుంది. హరిత విప్లవ సమయంలో గోధుమల ఉత్పాదన పెరిగింది. కానీ మిగతా జొన్న వంటి పంటలు, పప్పులు, నూనె గింజలు మొదలైన పంట ఉత్పత్తులు తగ్గిపోయాయి. ఈ కారణం చొప్పున భోజనంలో ప్రొటీన్స్ శాతం తగ్గిపోయింది. కొత్త ధాన్యాల ప్రభావాన్ని పశువులు కూడా సహించవలసి వచ్చింది. ఎందుకంటే, ఎక్కువ ఉత్పత్తినిచ్చే పంటల నుంచి లభ్యమయ్యే ఎండు గడ్డి పోషక తత్త్వాల పరంగా చూస్తే చాలా బలహీనంగా ఉంటుంది. నేడు ధాన్యం, పళ్లూ, కాయగూరలూ, పప్పుగింజలూ, నూనెగింజలూ, పాలూ, మాంసమూ-చేపలూ వరకూ అన్నీ విషపూరిత తత్త్వాలతో నిండిపోయి, సకల ప్రాణులనీ మెల్లగా మృత్యు ముఖంలోకి తోస్తూ ఉన్నాయి. అయినా సరే, రసాయనిక ఎరువులూ, క్రిమి సంహారక మందులూ ఇంకా వాడుతూనే ఉన్నాం. వాడకం మరింత ఎక్కువ చేశాం. గణాంకపరంగా, 1960 నుంచి 1980 వరకూ భారతదేశంలో క్రిమి సంహారక మందుల వాడకం 20 రెట్లు వృద్ధి అయింది. ఈ సమయంలో క్రిమి సంహారక మందుల ఉత్పాదనలో 14 శాతం పెరిగింది. వీటి దిగుమతి

ఈ మధ్య 14 శాతం పెరిగింది. వీటి దిగుమతీ ఈ మధ్య కాలంలో 7 రెట్లు పెరిగింది.

1989 నుంచి 1990 మధ్యలో క్రిమి సంహారక మందుల వాడకం 1 లక్ష 20 వేల టన్నులుగా ఉంది. ఈ మోతాదులో 2/3 భాగం పొలాల్లో వినియోగం అయింది. ఒక లెక్క ప్రకారం గత 20 సంవత్సరల క్రిమి సంహారక మందుల వినియోగంలోనూ కేవలం 10 శాతం పంటని మాత్రమే రక్షించగలిగారు. వీటిని ఇలా కాపాడడానికి అయిన ఖర్చే ఎక్కువ. కానీ క్రిమిసంహారక మందుల రూపంలో దేశవాసుల శరీరాల్లోకి ప్రవేశించిన విషపూరిత రసాయనాలు చేసిన హానితో పోల్చుకుంటే ఈ 10 శాతం పంటలూ చాలా విలువైనవిగా కూడా కనిపిస్తాయి.

ఈ క్రిమి సంహారకాల కారణంగా దేశంలో ఎన్ని శరీరాలు విషపూరితంగా మారిపోయాయో, వీటికి సరైన లెక్కలు లేవు. క్రిమిసంహారక మందులు కలిసిన భోజనం, అజాగ్రత్తగా ఉండడం వల్ల క్రిమి సంహారకాల బారిన పడి మరనించిన సంఘటనలూ దేశంలో వేలల్లో కనిపిస్తున్నాయి. అలాగే ఈ క్రిమి సంహారక మందుల వల్ల ఉత్పన్నమయ్యే జబ్బులు కూడా సాధారణమయి పోయాయి. వీటి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ రిపోర్టు ప్రకారం ప్రతీ యేటా క్రిమి సంహారకాల వినియోగంలో ప్రపంచంలో భారతదేశం మూడవ స్థానంలో ఉందిటౌ మరి ఇక్కడ వీటి వినియోగం వల్ల ప్రతీ యేటా జరిగే ఘాతుకలూ సహజంగానే ఎక్కువగా ఉన్నాయి.

క్రిమి సంహారక మందులతో ముడిపడిన మరో అంశం కూడా ఉంది ఏమిటంటే భారతదేశం వంటి అభివృద్ధి చెందే దేశంలో వాడే 70 శాతం క్రిమి సంహారక మందులు అభివృద్ధి చెందిన దేశాల్లో నిషేధానికి గురయిన మందులు, డి.డి.టి. మన దేశంలో సాధారణంగా వినియోగించే క్రిమి సంహారక మందు, కానీ చాలా దేశాల్లో దీని వినియోగం నిషేధించబడింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం దీని ఘాతుక విష ప్రభావం చాలా కాలం వరకూ ఉంటుంది. క్రిమి సంహారక మందులు ఎంత ప్రాణహాని తెచ్చి పెడతాయో ఈ 'హరిత క్రాంతి' జండాలు మోసేవారికి తెలియజేయడానికి ఇంకెన్ని 'భోపాల్ గ్యాస్' వంటి విషాదాలు రావాలో మరి....!

భారతభారతి పుస్తకమాల (పిల్లల కోసం)

1. ఛత్రపతి శివాజీ
2. గురుగోవిందసింగ్
3. ఝాన్సీలక్ష్మీబాయి
4. బాలగంగాధర్ తిలక్
5. వీరసావర్కర్
6. భగత్‌సింగ్
7. నచికేతుడు
8. ఖుదీరాంబోస్
9. సీతాదేవి
10. తెనాలి రామకృష్ణ
11. మహాసాధ్వి ద్రౌపది
12. తాంతియా తోపే
13. అభిమన్యుడు
14. సమర్థ రామదాసు
15. భీష్మ పితామహుడు
16. వీరపాండ్య కట్టబొమ్మన
17. రాంప్రసాద్ బిస్మిల్
18. శ్రీనివాస రామానుజం
19. చాణక్య
20. మహారాణా ప్రతాప్
21. లవకుశ
22. కర్ణ
23. లాచిత్ బడపుకాన్
24. అల్లూరి సీతారామరాజు
25. బీర్బల్ సహానీ
26. కాళిదాసు
27. ధృవుడు
28. పరశురాముడు
29. కేలడి చెన్నమ్మ
30. వాసుదేవ బలవంత్ ఫడ్కే
31. మదన్‌లాల్ ఢీంగ్రా
32. సర్దార్ పటేల్
33. లాలాలజపతిరాయ్
34. అష్ఫాఖుల్లాఖాన్
35. మేడం కామా
36. రాంసింగ్ కూకా
37. శ్రీకృష్ణదేవరాయలు
38. ఛత్రసాల్
39. భగీరథుడు
40. శంకరాచార్య
41. దీనదయాళ్ ఉపాధ్యాయ
42. డా॥హెడ్గేవార్
43. శ్రీగురూజీ
44. స్వామి వివేకానంద
45. లాల్ బహదూర్‌శాస్త్రి
46. డా॥సి.వి.రామన్
47. డా॥ యం.విశ్వేశ్వరయ్య
48. బంకించంద్ర
49. నారాయణగురు
50. నివేదిత
51. బాబూరాజేంద్రప్రసాద్
52. భగవాన్ వేదవ్యాసుడు
53. మదన్‌మోహన్ మాలవ్య
54. ఖారవేలుడు
55. మహాత్మాగాంధీ
56. జీజాబాయి
57. బసవేశ్వరుడు
58. సతీసావిత్రి
59. మహర్షి వాల్మీకి
60. రామమనోహర లోహియా
61. మీరాబాయి
62. రమణమహర్షి
63. డా॥ప్రఫుల్లచంద్ర రే
64. స్వామి రామతీర్థ
65. అనంతలక్ష్మణ కన్హారే
66. భక్త ప్రహ్లాదుడు
67. ఫతేసింగ్, జొరావర్‌సింగ్
68. దయానంద సరస్వతి
69. విక్రమ్ సారాభాయ్
70. గురు తేగ్‌బహదూర్
71. నందలాల్ బోస్
72. తులసీదాస్
73. సుభాశ్ చంద్రబోస్
74. గురునానక్
75. హోమీబాబా
76. సతీసక్కుబాయి
77. అగస్త్య మహర్షి
78. డా॥ జగదీశ్ చంద్రబోస్
79. తుకారాం
80. రాజా రామమోహనరాయ్
81. డా॥బి.ఆర్.అంబేద్కర్
82. శకుంతల
83. గణేశుడు
84. లక్ష్మీదేవి
85. ఉద్ధంసింగ్
86. త్యాగయ్య
87. రాజాజీ
88. కార్తికేయుడు
89. హనుమంతుడు
90. సత్యేంద్రనాథ్ బోస్
91. నారదమహర్షి
92. తిరువళ్లువార్
93. ఆర్యభట్ట
94. చంద్రశేఖర ఆజాద్
95. రామకృష్ణ పరమహంస
96. అరవింద ఘోష్
97. బాజిప్రభు
98. నందనార్
99. రాఘవేంద్రస్వామి
100. జయప్రకాశ్ నారాయణ్
101. కుంతి
102. శ్రీకృష్ణుడు
103. భక్తరామదాసు
104. కందుకూరి వీరేశలింగం
105. టంగుటూరి ప్రకాశం
106. రాణీరుద్రమదేవి
107. భక్తపోతన
108. భీమసేనుడు
109. శ్రీరాముడు
110. గరుత్మంతుడు
111. బందా బహద్దూర్
112. శాంతి స్వరూప్ భట్నాగర్
113. అన్నమాచార్య
114. బ్రహ్మనాయుడు
115. కావ్యకంఠ గణపతిముని
116. గౌతమ బుద్ధుడు
117. కనకదాసు
118. నరసీ మెహతా
119. పట్టాభి సీతారామయ్య
120. సరోజినీ నాయుడు
121. సూరదాసు
122. విశ్వనాథ సత్యనారాయణ
123. రామానుజాచార్యులు
124. మధ్వాచార్యులు
125. యుధిష్ఠిరుడు
126. విద్యారణ్యస్వామి
127. ఆనంద కుమారస్వామి
128. విభీషణుడు
129. అంబరీషుడు
130. హరిహరరాయలు-బుక్కరాయలు
131. అశోకుడు
132. ధోండే కేశవ కార్వే

భారతీయుని గా జీవించు...
భారతీయ ఉత్పత్తులనే వినియోగించు...



శ్రీ రాజీవ్ దీక్షిత్ వారి ఉపన్యాసములు

తెలుగు పుస్తక రూపములో

1) ఆరోగ్యరహస్యములు
2) ఆరోగ్యరహస్యములు-2 (గోధన్ - ఉత్తమ్ మాహేశ్వరి)
3) గణపతి ఉత్సవాలు ఎందుకు?
4) స్వాతంత్ర్యమా? బానిసత్వమా?
5) విషరహిత ఆహారము

భారతీయులారా! పై గ్రంథాలను ప్రచారం చేయండి పైరసీ చేయకండి...